Samaj Foundation Chennai

మహాభారతము: [illegible]

వెల: రూ. 80/-

Domain. Gurukul Kangri Coll

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

మహాభారతము - కరుణరస పోషణము

డా॥ గంగాప్పురం హరిహరనాథ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri D-7481

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాభారతము :
కరుణరసపోషణము

07481

ఉస్మానియా విశ్వవిద్యాలయము వారి
డాక్టరేట్ పట్టము పొందిన సిద్ధాంత

DONATION

"Forwarded free of Cost, and with the compliments of the Dept. of Education, Govt. of India, New Delhi."

पुस्तकालय

డా॥ గంగాపురం హరిహరనాథ్
ఎం.ఏ; పి.ఎచ్.డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

MAHABHARATAMU : KARUNARASA POSHANAMU
by Dr. G. Hari Hara Nath, Lecturer, S. V. Govt. Oriental College, Palem - 509 215, Mahabubnagar Dist.

ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి, 1987

ప్రతులు : 1000

© రచయితవి

ప్రతులకు :

జి. ఆనందవర్ధన్
7-34
పాలెం - 509 215.
మహబూబ్‌నగర్ జిల్లా.

వెల : రూ. 80-00

ముఖపత్ర చిత్రణ : శ్రీ శీలా వీర్రాజు

ముద్రణ :
పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్
హైదర్‌గూడ, హైదరాబాద్ - 500 029.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ బి. రామరాజు
ఆంధ్ర శాఖాధ్యక్షులు (రిటైర్డ్)
ఉస్మానియా విశ్వవిద్యాలయం

నా పర్యవేక్షణమున 'మహాభారతము : కరుణరసపోషణము' అను నీ సిద్ధాంత గ్రంథమును రచించి పి.హెచ్.డి. ఉపాధి నందుకొన్న డా. హరిహరనాథ్ నాకు మిక్కిలి కూర్చు మిత్రుడు. ఆతనికి నేను పర్యవేక్షకుడ నగుట ఒక లాంఛనము. హరిహరనాథ్ మంచి వ్యుత్పన్నుడు. కీ.శే. పూజ్యులు గుండేరావు హర్కారే గారి అంతేవాసిత్వ మాతని ప్రతిభాపాండిత్యములకు వన్నెలు దిద్దినది. ఆ గౌరవము నాకు కూడ కొంత దక్కించి నన్ను కృతార్థుని జేసిన యాతని సహృదయతకు మెచ్చుచు ఈ గ్రంథము సారస్వతవ్రతులందరకు ఉపాదేయము కాగలదని ఆశించుచున్నాను. పరాత్పరుడు డా॥ హరిహరనాథ్‌కు దీర్ఘాయురారోగ్యములు ప్రసాదించవలెనని ప్రార్థించుచు, హరిహరనాథ్ మునుముందు ఇతోధిక కృషి యొనర్చి ఇట్టి యుత్తమ గ్రంథములు రచించుగాతమని ఆశీర్వదించుచున్నాను.

బి. రామరాజు
9-1-1987

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం,
తెలుగు శాఖాధ్యక్షులు,
హైదరాబాదు విశ్వవిద్యాలయం.

మంచిమాట

"మహాభారతము: కరుణరసపోషణము" - ఎంత ఆసక్తికరమైన పేరు! పుస్తకం అందగానే ఎంతో ఉత్సుకతతో చదివాను. మహాభారతంలోని శాంతరస పోషణాన్ని గురించీ, ధర్మవీరరసపోషణాన్ని గురించీ విశేషంగా విమర్శ వచ్చింది. కరుణరసం మీద అంతగా రాలేదు. నేటికి డా॥ హరిహరనాథ్‌గారి గ్రంథం వచ్చిందని నా ప్రాణం లేచివచ్చింది. మంచి గ్రంథాన్ని చదివానన్న సంతృప్తి కలిగించింది.

డా॥ హరిహరనాథ్‌గారు నాకు ఆప్తమిత్రులు. హర్కారే గుండేరావుగారి వద్ద అలంకారశాస్త్రం క్షుణ్ణంగా చదువుకున్నవారు. చదవటమే కాకుండా గాఢమైన అవగాహనను పెంచుకొన్నవారు. చెప్పేదాన్ని స్పష్టంగా ప్రతిపాదించే ప్రజ్ఞను సాధించినవారు. ప్రాచ్యపాశ్చాత్యదృక్పథాల సమన్వయాన్ని సాధించాలనే సాహస దృష్టి ఉన్న సహృదయ పండితులు వారు. వారి రచన ప్రామాణికంగా ఉంటుం దనటంలో విప్రతిపత్తి లేదు.

"మహాభారతము : కరుణరసపోషణము"- అనే అంశాన్ని వివేచించటం మొదలుపెట్టదలచుకొంటే ఎన్నో పద్ధతులున్నాయి. కాని, సంప్రదాయ పద్ధతిలో చదువుకొన్నవారు కాబట్టి లక్షణం - లక్ష్యం - సమన్వయం అనే వరుసలోనే ఈ సిద్ధాంత వ్యాసాన్ని నిర్వహించారు. వీరి గ్రంథములో ప్రథమాధ్యాయం "రస స్వరూప స్వభావములు'' వివరించింది. ఇది ప్రధాన ప్రతిపాద్యాంశానికి పూర్వ రంగంగా పనికివస్తుంది. సిద్ధాంత వ్యాసంలో అంతగా అవసరం లేదు కాని, విడిగా గ్రంథంగా చదువుకొనే విద్యార్థులకు అవగాహన నందించే అత్యవసర సామగ్రి యిందులో పొందుపరచబడింది. అయితే, ప్రాచ్యపాశ్చాత్య దృక్పథాలలో విశేషించి మానసిక శాస్త్ర సంబంధులైన వానిని పరిశీలించి సంచారిభావాలనూ, స్థాయిభావాలనూ నిరూపించిన భాగం విద్యార్థులకు బాగా లాభిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ అధ్యాయంలో "కరుణరసస్వరూప'' చర్చ చేయబడింది. రచయిత విషయసేకరణం విస్తృతంగా చేసి విశ్లేషణాత్మకంగా వ్యక్తీకరించింది ఈ అధ్యాయం. కరుణరసానికి స్థాయిభావాలను పేర్కొనటంలో లాక్షణికుల దృష్టి భేదాలను చెప్పటంలోనూ, స్థాయిభావం ప్రభవంగా కరుణరసాన్ని పరిగణించటం లోనూ, కరుణరసోత్పత్తిని గురించి కథనం చేయటంలోనూ డా॥హరిహరనాథ్‌గారు స్పష్టతతో కూడుకొన్న లాక్షణికాభిమతవ్యక్తీకరణం సాధించారు. ఆ తరువాత భవభూతి ప్రతిపాదితమైన ''ఏకోరసః కరుణ ఏవ'' అన్న వాదాన్ని సమీక్షించారు.

ఒక విధంగా ఈ చర్చ అయ్యేసరికి కరుణరస స్వరూప స్వభావాలే కాక, అనుశీలన ప్రమాణ సూత్రాలు కొన్ని నిర్దిష్టంగా ఏర్పడవలసి ఉంటుంది. డా॥హరిహరనాథ్‌గారు ఈ అధ్యాయాలలో పూర్వులభావాలను కూర్చటానికి యత్నం చేసినంతగా, వాటికి అన్వయ సూత్రాలను అందించటానికి ప్రయత్నం చేసినట్లు కానరాదు. ఉదాహరణకు ఈ క్రింది ఫలితాంశాలను గమనిద్దాం.

1) "ఉత్పత్తిదృష్ట్యా పరిశీలించినచో కరుణరసము ప్రకృతి రసములందు కాక జన్యరసములందు చేరుచున్నది. పురుషార్థముల దృష్ట్యా చూచినను రౌద్రము వలన నిది జనించుటచే అర్థపురుషార్థముతో పరోక్ష సంబంధము కలదిగా మాత్రమే కనిపించుచున్నది. అయినను ఉత్పత్త్యాదులనుబట్టియే ఆయారసముల ప్రాధాన్యమును నిర్ణయించు పద్ధతి నిలువలేకపోయినది." (పుట 83) ఇదే ఫలితార్థమైతే "కరుణ రసోత్పత్తి'' అనే చర్చయే అనవసరమౌతుంది. అయితే, నిలిచే దేది? అది ఎలా నిలుస్తుందిఅన్న ప్రశ్నకు సమాధానం లేదు.

2) "భవభూతికి పూర్వమైనను, అనంతరమైనను లాక్షణికు లెవ్వరును కరుణమును మూలరసముగ అంగీకరింప లేదు. భరతుడు కరుణమును ముఖ్య రసముగా భావింపక రౌద్రము నుండి పుట్టినదనెను. తర్వాతి లాక్షణికులలో అధికులు మహాకావ్యమునను నాటకమునను కరుణమును అంగిరసముగా పోషించు కొనుటకు ఒప్పుకొనలేదు. అయినచో భవభూతి ఇట్లు స్థాపించుటకు కారణమేమి? భవభూతి గంభీర స్వభావము జీవితమందలి బాధల వలన మిక్కిలి సంవేదన శీలమై యుండి కరుణపక్షము వహించి యుండును. అతని నాటకమునకు వస్తువు కరుణరస ప్రధానమైన రామచరితము. కరుణాస్థాయికమైన వ్యాపకార్థము కూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతని కాలమున ప్రచలితమై యుండుటయు దీనికి మరియొక కారణము కావచ్చును." (పు 96) డా॥హరిహరనాథ్‌గారు కరుణరసాన్ని మూలరసంగా వివేచించే విధానాన్నీ, అంగిరసంగా, అంగరసంగా, జన్యరసంగా అన్వయించే విధానాన్ని విడమరచి చెప్పకపోవటం, భవభూతి వాదాన్ని లోతులలోకి పోకుండా వదలివేయటం చూస్తే మహాభారతంలో పోషింపబడిన కరుణరసాన్ని వివేచించటానికి కొన్ని సమర్థవంతాలైన అనుశీలన సూత్రాలు ఏర్పడకుండా పోయాయేమో ననిపిస్తుంది. సాహిత్యశాస్త్ర విచార చర్చల్లో వాటిని గురించిన మరికొంత సమాచారం సేకరించి వ్యాప్తిలో నున్న మరికొన్ని భావాలను సమన్వయించి ఉంటే బాగుండేది. ఈ ఫలితాంశాలు కరుణరసాన్ని గురించి వివరాల నిచ్చినంతగా వివేచనను అందించటం లేదు. అలంకార శాస్త్రంలోని అవసరమైన అంశాలను అన్వయించటంలో ఇంక కొంత చొరవ అవసరమని ఈ ఫలితాంశములు స్పష్టం చేస్తున్నాయి.

కరుణ రసాస్వాదనం గురించి వ్రాసిన మూడవ అధ్యాయం విలువైంది. ఇందులో వివేచన వెలుగు నింపింది ఆనందవాదం నుంచి విషాదరూపకాల్లోని కెథార్సిస్‌తో కరుణరసాన్ని అన్వయించటం వరకూ సాగిన ఈ చర్చ ఆధునికంగానూ, అర్థవంతంగానూ ఉంది. "ట్రాజడీ వలన భయకరుణల మిశ్రమానుభూతి కలుగగా శోకస్థాయిభావ మూలమున కరుణరసానుభూతి మాత్రమే కలుగును"- (పుట. 115) వంటి ఫలితాంశాలు అనుశీలనకు అనువుగా ఉపయోగపడతాయి.

ఈ గ్రంథంలో లక్షణ విచార భాగం 116 పుటలైతే, మహాభారతంలో కరుణరసపోషణాన్ని సమీక్షించిన భాగం 300 పుటలు వ్యాపించి ఉంది. ఈ పరిమాణం ఔచిత్యవంతంగానూ, సార్థకంగానూ ఉన్నది. కరుణరసానుశీలనంలో పరిశోధకుడు ఏర్పరచుకొన్న పద్ధతిని ఈ క్రింది మాటల వలన మనం తెలుసుకోవచ్చు. "సద్గుణము లొక వంక ఆత్మోద్ధరణకు, లోక కల్యాణమునకు దారితీయుచుండ, దుర్గుణము లొక వైపు ఆత్మవినాశమునకు, సమాజ విచ్ఛేదమునకు త్రోవ చూపుచుండును. మంచిచెడ్డలకు జరుగు నీ సంఘర్షణలో ఎందరో ఉత్తములు, ధార్మికులు, వీరులు, ఉదారులు బాధలకు, వినాశమునకు గురి యగుచుందురు. ఇట్టి విపత్తులే లోకమున శోకమునకు హేతువులు. కావ్యములందు పోషింపబడు ఇట్టి శోకమే కరుణవ్యపదేశమున సామాజికులచే ఆస్వాదింపబడుచున్నది"- (పు.119) ఇటువంటి శోకం మహాభారతంలోని ఆయా ప్రధాన ఘట్టాలలో, ఉపాఖ్యానాలలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోషింపబడిన విధానాన్ని వివరించే యత్నమే ఈ గ్రంథ పరమార్థం. చక్కని కథా కథన వైఖరితో సాగిన ఈ భాగం పఠితకు ఆసక్తిని అందిస్తుంది; కరుణరస భుక్తిని ప్రసాదిస్తుంది.

నా దృష్టిలో ఈ సిద్ధాంత వ్యాస రచనమంతా ఒక యెత్తు, 'అంగాంగి రస పోషణము' అనే చివరి అధ్యాయం ఒక్కటీ మరొక యెత్తు. అందులోనూ ఈ క్రింది ముచ్చటైన మూడు పేరాలూ ఈ గ్రంథానుశీలన పరమార్థం యొక్క చివరి ఫలితార్థాన్ని ప్రతిపాదించేవి.

"మహాభారతమున కరుణము శాంతమునకు ప్రధానమైన అంగముగా పోషింపబడినది. దుర్యోధనుడు పాండవుల అభ్యుదయము గాంచి మత్సరగ్రస్తుడైన నాటినుండి వారికి కష్టములు మొదలైనవి మాయాద్యూత వస్త్రాపహరణములు, అరణ్యాజ్ఞాతవాసములు, యుద్ధాదులు వారి జీవితమున శోకనిర్భరములైన సన్నివేశములు."

"యుద్ధమున జరిగిన సర్వపక్ష వినాశము, కౌరవకాంతల విలాపములు ధర్మజుని శోకసముద్రమున ముంచివైచినవి. ఈ శోకమే స్వావమానమునకు దారితీసి, ధర్మజునకు తత్త్వజ్ఞాన జన్యమైన నిర్వేదము కలిగించినది. మహాప్రస్థానాంతము వరకును ఈ శోకము ఏదో రూపమున ధర్మనందనుని వెనుదగులుచునే యుండినది."

"మహాభారత మిట్లు శాంతమున పర్యవసించుటకు ప్రధాన కారణము కరుణమే యని నిశ్చయమగుచున్నది." (పు. 426)

మహాభారతంలో అంగిరసం శాంతమని నమ్మితే ఇంతకంటే చెప్పేది ఉండదు. మరి శాంతం కాకపోతే అది వేరేమాట!

డా॥ హరిహరనాథ్ గారు గడుసరివారు కూడా. వారి అభిప్రాయంలో రామాయణంలో అంగిరసం కరుణం; మహాభారతంలో శాంతం. నే నీ వాదానికి చెందినవాణ్ణి కానని వారికి తెలుసు నా వాదానికి సంబంధించిన గ్రంథాలన్నీ ఈ వ్యాసంలోని 'ఉపయుక్త గ్రంథ సూచిక'లో లేకపోయినా వారు చదివే ఉంటారని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుకుంటున్నాను. దృక్పథాలు భిన్నమైనా ఇరువురమూ సహృదయులమే. అందే డా॥ హరిహరనాథ్‌గారు శాంతరసపోషకంగా కరుణరసాన్ని సమన్వయించిన పద్ధతి నాకు అంగీకారం కాకపోవచ్చు. కానీ, అంగిరసం శాంతమైనా, ధర్మవీర మైనా మహాభారతంలో పోషింపబడిన అంగరసాల్లో అగ్రస్థానం కరుణరసానిదని ఒప్పుకోవటంలో విప్రతిపత్తి లేదు. నే నంగీకరించని విషయాలను పేర్కొని వాదించటానికి కాదు ఈ ముందుమాట! డా॥ హరిహరనాథ్‌గారు సంప్రదాయ బద్ధంగా సాగించిన పరిశోధనలోని చిత్తశుద్ధిని అభినందించటానికే ఈ మంచి మాట!

పరిశోధనకు శ్రీకారం సిద్ధాంత గ్రంథం. అందులో చెప్పినవన్నీ శిలాక్షరా లనీ, పరమసత్యాలనీ సంతృప్తి చెంది ఊరుకోవటం జిజ్ఞాసువు లక్షణం కాదు. సత్యాన్వేషణం, పురోగమనం, విజ్ఞానపరిధి విస్తరణం పరిశోధకుని సాహితీసవనం. డా॥ హరిహరనాథ్‌గారు భవిష్యత్తులో మరెన్నో విలువైన గ్రంథాలను రచించి సాహితీజగత్తుకు క్రొత్త వెలుగులు ప్రసాదిస్తారని ఆశిస్తున్నాను, ఆకాంక్షిస్తున్నాను. చేసిన కృషికి మిత్రునిగా అభినందిస్తున్నాను.

హైదరాబాదు, -జి. వి. సుబ్రహ్మణ్యం
18-2-1987

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DR. S. LAXMANA MURTHY
Professor and Head,
Department of English.

Kakatiya University
Warangal - 506 009

Dr. Harihara Nath has brought forth a very incisive study of **Mahabharata** evidencing deep reflection on the delineation of **Karuna Rasa** in the great epic. He has analysed the chief episodes of the epic which indubitably bear on the thesis that **Mahabharata** has for its theme the enunciation of **Santa** of which **Karuna** is an inalienable component. The story of **Mahabharata** with all its twists and turns in the form of its many episodes leads to the conclusion that composure of mind is the result of total abnegation of all limiting impulses like love, hate and pride. Yudhisthira reached the state of **Santa** towards the end. This alone is the ultimate concern of the epic.

Soka is inescapable in life, and its unavoidable presence is indeed a causative factor for man's involvement and disengagement in life process. He will in the end realise the fact of desire as the source of all misery, and reach after the state of desirelessness. Tragic sense is manifest unto the last. Its transcendence is experienced in **Santa**.

There is a similar note on the function of tragedy in the explication that I. A. Richards provided years ago in **Principles of Literary Criticism.** He wrote :

> Pity, the impluse to approach, and Terror, the impluse to retreat, are brought in tragedy to a reconciliation which they find nowhere else, and with them who knows what other allied groups of equally discordant impluses. Their union is an ordered single response in the **Catharsis** by which tragedy is recognised, whether Aristotle meant

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

anything of this kind or not. This is the explanation of that sense of release, of repose in the midst of stress, of balance and composure, given by tragedy, for there is no other way in which such impluses, once awakened, can be at rest without suppression.

The cathartic function and the consequent composure cannot be missed in **Mahabharata** in its majestic comprehensive approach to life.

Dr. Harihara Nath has rendered his thesis lucid with a clear prespective. He has made use of all the significant notes and commentaries on **Mahabharata.** The thesis is learned, informed by genuine scholarly commitment to the subject of study. Every student of the great epic in Telugu would find this work as an invaluable aid to study and recognise it as a model of impeccable research.

I am grateful to Dr. Nath for asking me to read through the scholarly thesis. My benefit thereof is great.

S. LAXMANA MURTHY.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

పరిశోధన దృష్టిని ప్రసాదించినవారు ప్రాతః స్మరణీయులు, సర్వతంత్ర స్వతంత్రులు, వాచస్పతి గుండేరావు హర్కారే మహోదయులు.

బాల్యమున వేద విద్యను బోధించినవారు పితృపాదులు నృసింహదీక్షితులు, చిన్నాయనగారు శ్రీ నృహరిదీక్షితులవారు.

నన్ను పెంచి పెద్దజేసిన అవ్యాజ కరుణామూర్తులు మా మేనత్తలు కమలమ్మ, లక్ష్మమ్మ, సరస్వతమ్మగారలు.

సంస్కృత సాహిత్యముతో పరిచయము కావించిన ఉత్తమ కవులు గంగాపురం హనుమచ్ఛర్మ అన్నగారు.

నా యీ పరిశోధనను పర్యవేక్షించి సఫలము కావించిన ప్రజ్ఞామూర్తులు, గురువర్యులు డా॥ బి రామరాజుగారు.

పరిశోధన ప్రారంభమున పర్యవేక్షకులుగ నున్న గురువర్యులు స్వర్గీయ డా॥ పాటిబండ మాధవశర్మగారు.

కార్యాంతర వ్యాపృతులై యుండియు 'మంచిమాట'ను ప్రకటించిన ప్రసిద్ధ విమర్శకులు ఆచార్య జి వి సుబ్రహ్మణ్యంగారు.

ఆంగ్లమున తమ అమూల్యాభిప్రాయము వెలయించిన ప్రాక్ప్రతీచీ సాహిత్య తత్త్వవిదులు ఆచార్య లక్ష్మణమూర్తిగారు.

గ్రంథమును ప్రకాశింపజేయుటకు ప్రోత్సహించిన మా ప్రిన్సిపల్, సాహిత్య శిరోమణులు శ్రీ తెలుకపల్లి విశ్వనాథశర్మగారు, పరిశోధక మిత్రులు, డా వల్లపురెడ్డి బుచ్చారెడ్డిగారు.

ముద్రణ వ్యవహారమును తమదిగా చూచుకొన్న ఆత్మీయులు, తెలుగు విశ్వవిద్యాలయోద్యోగులు శ్రీ పాండురంగయ్యగారు.

ప్రూఫులు చూచిన పండితులు శ్రీ సి వి. శేషాచార్యులు. శ్రీ చీమకుర్తి శేషగిరిరావు గారు, సకాలమున ముద్రణ పూర్తిచేసిన వారు పద్మావతి ఆర్ట్ ప్రింటర్స్ అధిపతులు శ్రీ పి శ్రీనివాస్‌గారు.

గ్రంథ ముద్రణకై రూ. 5000 ఆర్థిక సహాయము చేసినవారు తెలుగు విశ్వవిద్యాలయము వారు.

వీరందరికి హృదయపూర్వకమైన కృతజ్ఞతాంజలులు సమర్పించుచున్నాను.

—గంగాపురం హరిహరనాథ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూమిక

లోక స్వభావము సుఖదుఃఖ సమన్వితమైనది. ఇదియే ఆంగిక సాత్త్వికాది చతుర్విధాభినయోపేతమై నాట్యమని పిలువబడుచున్నది. ఈ నాట్యమునందే రసము ప్రతిష్ఠితమై యుండును. నాట్యాయమానమైనపుడు కావ్యము రసనిష్యందమగును. రసమునకు ఆధారము స్థాయిభావములు. రత్యుత్సాహభయక్రోధాదులగు నీ భావములు మానవుని వక్రమార్గమున నడిపి అతని పతనమునకు హేతువులగును. కాన వీనిని ప్రతిపాదించు కావ్యనాట్యములు హేయములని ప్రాచ్యపాశ్చాత్య దార్శనికులు పూర్వము నిరసించియుండిరి.

రతిశోకాదిభావములు కవిప్రతిభాబలమున సాధారణీకృతములై, తద్గతములైన తీక్ష్ణతామాలిన్యములు నశించి, దేశకాలస్వపరాది వైయక్తిక రాగద్వేషాదుల వలన విముక్తములై, రసరూపమున ఆస్వాదయోగ్యములై ఆనందము నొసగి, చతుర్వర్గవ్యుత్పత్తిని కల్గింప సమర్థములై ఉపాదేయము లగుచున్నవని సాహిత్య తత్త్వవిదులు ప్రతిపాదించిరి.

కరుణమునకు స్థాయియైన శోకము మానవ జీవితమునందు అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహించుచున్నది. ఈ శోకము ప్రవృత్తి నివృత్తి మార్గములకు రెంటికి ప్రేరకము. జీవితము దుఃఖబహుళమైనది. మానవుడు సుఖాభిలాషియై అడుగడుగున ఎదురగు దుఃఖము నధిగమించుటకు సర్వదా ప్రయత్నించుటయే కాక ధర్మార్థకామము లనెడు పురుషార్థముల యెడ ప్రవృత్తుడై అభ్యుదయమును పొందుచున్నాడు. ఎంత కష్టపడి సాధించినను సుఖము క్షణికమైనదని తెలిసికొని తృష్ణయే దుఃఖమునకు మూలమని యెంచి తృష్ణాక్షయాత్మకమైన తత్త్వజ్ఞాన జన్యమగు నిర్వేదము పొందుచున్నాడు.

శోకమగ్నమైన లోకము నుద్ధరించుటకు ఎందరో కారుణ్యమూర్తులు అవతరించిరి. ఎన్నియో శాస్త్రము లుదయించినవి. శోకము హృదయము నార్ద్రమొనర్చి కరుణ, ప్రేమ, అహింసాది లోకోపకారములైన సద్గుణములను వృద్ధిచేసి వ్యక్తిని మానవతామూర్తిగా తీర్చి దిద్దుచున్నది. క్రౌంచద్వంద్వవియోగోత్థమైన శోకమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్లోకరూపమును ధరించి కరుణరసప్రధానమైన లోకోత్తరమగు రామాయణ మహాకావ్యముగ అవతరించినది. ఇది భారతీయులకు ఆది కావ్యమైనది.

కవిత్రయకృతమగు మహాభారతమున ప్రతిపాదింపబడిన శోకము కరుణరస రూపమున సహృదయునిచే నెట్లు ఆస్వాదింపబడుచున్నదో భరతముని రససిద్ధాంతము ననుసరించి విశ్లేషించి చూపుటయే ఈ పరిశోధనకు గల ప్రయోజనము.

మహాభారతము ఇతిహాసము * కర్మఫల సంబంధములగు వేదార్థములను ప్రత్యక్ష పరిదృశ్యమానము చేయుట ఇతిహాస వైశిష్ట్యము. వేదోక్తములైన ధర్మముల అనుష్ఠానము వలనను, అననుష్ఠానము వలనను కలుగు ఫలాఫలములను ప్రత్యక్షముగ నిరూపించుటకై వ్యాసభగవానుడు పాండవోత్తముల చరిత్రను ఇతిహాసముగ నిర్మించెను.

మహాకవులగు నన్నయ తిక్కన ఎఱ్ఱాప్రెగడలు జగద్ధితార్థము ఆంధ్ర మహాభారతము రచించి అందు 'వ్యాసముని ప్రణీతపరమార్థము'ను నిబంధించిరి.

భారతేతిహాసము కవివృషభులకు మహాకావ్యము. ఐతిహాసికులకు ఇతిహాసము. ధర్మతత్త్వజ్ఞులకు ధర్మశాస్త్రము, ఆధ్యాత్మవిదులకు వేదాంతము; కావున శాస్త్రము యొక్కయు కావ్యము యొక్కయు ఛాయతో కూడిన దీమహాభారతమని ఆనందవర్ధనుడు నిర్వచించెను. మహాభారతము శాస్త్రమువలె తత్త్వ నిర్ణాయకము, కావ్యమువలె చమత్కారకారణము అని దీని భావము.

సమగ్ర మానవ స్వభావ చిత్రణమైన మహా భారతము సమస్త రస భావములకు నిధానము.

ఈ సిద్ధాంతవ్యాసము పదునొకండు ప్రకరణములలో విభక్తమైనది.

* 'ఇతి' రేవమర్థే ప్రత్యక్షనిర్దేశం ద్యోతయతి. 'హ' శబ్దో నిశ్చయార్థః. 'ఇహ' ఆగమ పరః, ఆసనం ఆసః, ఏవం ప్రకారా ప్రత్యక్ష పరిదృశ్యమానా ఆగమికార్థాః కర్మఫలసంబంధ స్వభావా యత్రాసతే.

—అభినవభారతి. పుట 87.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు మొదటి మూడు ప్రకరణములు భరతాదుల రసలక్షణములను ప్రతిపాదించునవి. తక్కిన ఎనిమిది ప్రకరణములు లక్ష్యవిభాగమునకు చెందినవి.

పాండవుల అభ్యుదయమును గాంచి దుర్యోధనుడు మత్సరగ్రస్తుడగుటతో వారికి దుఃఖములు ప్రారంభమగుటచే మొదటి ప్రకరణమునకు మాత్సర్యోదయమని పేరు పెట్టబడినది. మాయాద్యూతాదులు మాత్సర్యప్రభావము వలన ప్రవృత్తములైనవి మాత్సర్యద్వేషాదుల ప్రభావమే యుద్ధపర్యవసానము వరకు గోచరించును. కరుణరసవిభావములను దృష్టియందుంచుకొని మాయాద్యూతము మొదలు యుద్ధపర్యవసానము వరకు గల ప్రకరణములు విభజింపబడినవి. పదియవ ప్రకరణమున ఉపాఖ్యానములందు పోషింపబడిన కరుణరసము ప్రదర్శింపబడినది. పదునొకండవ ప్రకరణమున నాయకాశ్రయమైన శాంత రసమునకు కరుణ మెట్లు అంగరసముగ పోషింపబడినదో నిరూపింపబడినది.

గమనిక :- అచ్చు తప్పుల 'సవరణలు' గ్రంథము చివర నీయబడినవి గమనింప ప్రార్థన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మాత్ సతామత్ర న దూషితాని
మతాని తాన్యేవతు శోధితాని
పూర్వప్రతిష్ఠాపిత యోజనాసు
మూలప్రతిష్ఠాఫల మామనన్తి."

—అభినవగుప్తపాదులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచి

విషయము		పుట సంఖ్య
భూమిక	....	xii
రసస్వరూప స్వభావములు		**(1-68)**
రసశబ్దార్థ పరిణామము	....	3
భావము	....	6
విభావము	....	10
స్థాయిభావములు	....	15
వ్యభిచారి భావములు	....	21
నూత్న సంచారి భావములు	....	24
అనుభావములు	....	29
సాత్త్విక భావములు	....	32
రసనిష్పత్తి	....	35
ఉత్పత్తివాదము	....	41
అనుకరణ వాదము	....	45
సాంఖ్యమతము	....	51
భుక్తివాదము	....	58
అభివ్యక్తి వాదము	....	61
రసదర్శనము	....	65
కరుణరస స్వరూపము		**(69-96)**
కరుణరస స్వరూపము	....	71
కరుణము స్థాయిభావ ప్రభవము	....	79
కరుణరసోత్పత్తి	....	81
కరుణరస వర్ణము	....	84
కరుణరస దేవత	....	85
కరుణరస భేదములు	....	86
కరుణరసాభాసము	....	89
ఏకోరసః కరుణ ఏవ	....	94
కరుణరసాస్వాదము		**(97-116)**
కరుణరసాస్వాదము	....	99
ఆనందవాదము	....	99
దుఃఖవాదము	....	102
విషాదరూపకములందు భయకరుణముల ఆస్వాదము	....	105

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరేచన సిద్ధాంతము 105
ఉపభోగానందము 106
రూసో మతము 107
సానుభూతి సిద్ధాంతము 108
ఉత్తేజనవాదము 109
నైరాశ్యవాదము 109
రెపెక్ అభిప్రాయము 110
NICTSCHE : అభిరుచివలని ఆనందము 111
నికెల్ అభిప్రాయము 111
I A. RICHARDS - ఆంతర్వృత్తుల సామంజస్యము 111
ట్రాజెడీ ప్రభావము : కరుణరసము 115
మాత్సర్యోదయము (117-128)
మాయాద్యూతము (129-152)
వస్త్రాపహరణము 139
అరణ్యావాసము (153-180)
వనగమనము 155
ద్రౌపది కృష్ణునితో తన పరాభవము చెప్పుట 158
ద్రౌపదీ ధర్మజుల సంవాదము 161
గంధమాదన గమనము 164
ధృతరాష్ట్రుడు పాండవుల వనవాసక్లేశమునకు వగచుట 166
దుర్యోధనుని ప్రాయోపవేశము 171
కర్ణుని జననము 174
యక్షప్రశ్నలు 178
అజ్ఞాతవాసము (181-203)
కీచకుడు ద్రౌపదిని పరాభవించుట ... 188
ద్రౌపదిని ఉపకీచకులు బంధించుట 201
యుద్ధము (205-284)
భీష్ముడు యుద్ధమున గూలుట 207
అర్జునవిషాదము 213
భీష్మవిజృంభణము 215
వంచనతో పితామహుని చంపవలసి వచ్చుటకు
ధర్మజాదుల శోకము 217

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌరవుల శోకము	....	220
భీష్మునికై కర్ణుని దుఃఖము	....	221
ద్రోణుని మరణము : ధృతరాష్ట్రుని విలాపము	....	223
అభిమన్యు మరణము	....	229
ధర్మజుని శోకము	....	227
అర్జున విలాపము	....	238
సుభద్ర శోకము	....	243
కర్ణునికై ధృతరాష్ట్రుని పగపు	....	246
కర్ణుడు ధర్మజుని పరాభవించుట	....	253
కర్ణవధ	....	255
దుర్యోధనుని మరణము : ధృతరాష్ట్రుని శోకము	....	258
దుర్యోధనుని అంత్యదశ	....	268
దుర్యోధనుని అశ్వత్థామాదులు దర్శించుట	....	269
సౌప్తికవధ	....	272
సౌప్తికవధము : పాండవుల శోకము	....	278
యుద్ధపర్యవసానము		**(285-406)**
స్త్రీ పర్వము	....	287
ధృతరాష్ట్రుని శోకము	....	290
స్త్రీల విలాపములు	....	296
పాండవులు శోకార్తులగు ధృతరాష్ట్ర గాంధారుల దర్శించుట	....	300
కుంతీ దర్శనము	....	305
యుద్ధభూమి దర్శనము - గాంధారి శోకము	....	308
దుర్యోధనుడు	....	317
భానుమతీదేవి శోకము	....	321
దుశ్శాసనుని కళేబరము	...	324
వికర్ణుడు	....	326
దుర్ముఖుడు	....	327
వివింశతి : దుష్ప్రహుడు	....	328
అభిమన్యుడు	....	329
ఉత్తర శోకము	....	330
విరాటుడు	....	333
కర్ణుడు	....	334

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణపత్ని శోకము	 335
బాహ్లికుడు	 336
సైంధవుడు	 336
శల్యుడు	 339
భీష్ముడు	 340
ద్రోణాచార్యుడు	 341
కృపి శోకము	 342
భూరిశ్రవస్సోమదత్తులు	 344
మాతృశోకము	 345
భార్యశోకించుట	 347
శకుని	 349
కోసలాధిపతి	 350
గాంధారి క్రోధము	 351
ఔర్ధ్వదైహిక క్రియలు	 353
ధర్మజ నిర్వేదము	 357
స్వచ్ఛంద మరణము	 367
అశ్వమేధ సంకల్పము	 368
పరీక్షిజ్జననము	 369
అశ్వమేధము	 377
బభ్రువాహనార్జునుల యుద్ధము	 381
ఆశ్రమవాసము	 385
యాదవ క్షయము	 390
మహాప్రస్థానము	 404
ఉపాఖ్యానములు	**(407-419)**
వసిష్ఠుని పుత్త్రశోకము	 409
నలోపాఖ్యానము	 412
రామోపాఖ్యానము	 414
లుబ్ధకపోతోఖ్యానము	 416
అంగాంగిరస ఘోషణము	**(421-426)**
సంకేతముల వివరణము	 427
ఉపయుక్త గ్రంథములు	 429
సవరణలు	 433
ఉదాహృతపద్య సూచి	 435

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసస్వరూప స్వభావములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసశబ్దార్థ పరిణామము

భారతీయవాఙ్మయమున రసశబ్దము అతిప్రాచీనకాలమునుండియు వినబడుచున్నది. ఋగ్వేదమున నిది వనస్పతిరసము, దుగ్ధము, జలము అను నర్థములందు ప్రయుక్తమైనది ఋక్సంహితయందలి పవమాన మండలము సోమరసప్రశంసకు ఆలవాలము. సోమరసాస్వాదము అపూర్వమైనది. దీనికి మనశ్శరీరములందు స్ఫూర్తిని, శక్తిని, మదమును సంచరింపజేయు గుణము లుండెను.[1] సోమరససంసర్గమున నిట్లు రసశబ్దార్థపరిధిలో శక్తి, మదము, ఆహ్లాదము సమావిష్టమైనవి. ఈ యర్థమింకను సూక్ష్మమై వైదికయుగముననే జీవితాహ్లాదమునుండి ఆత్మానందముగ పరిణమించినది.

అంతర్ముఖములు, తత్త్వప్రవణములునైన ఉపనిషత్తులందు ద్రవ్యమువలన గలుగు ఆహ్లాదము, ఆస్వాదము, తన్మాత్ర[2] మున్నగు అర్థములు గోచరించుచున్నవి. "భౌతికార్థమందే ఆ పరతత్త్వము ఆ రసము కాని పరమార్థమున నది సర్వరస"మని కఠోపనిషత్తు, ఛాందోగ్యము[3] చెప్పుచున్నవి.

"రసో వై సః. రసం హ్యేవాయం
లబ్ధ్వానందీ భవతి" —తై. ఉ. 2-7.

1. స్వాదిష్ఠయా మదిష్ఠయా పవస్వ సోమధారయా......ఋ. IX-1-1
2. యేన రూపం రసం గంధం......కఠ. ఉ. 4-3.
8. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్యమగంధవచ్చ యత్
కఠ. ఉ. 3-15

......సర్వగంధ స్సర్వరసః—ఛాందోగ్య. 3-2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అను వాక్యమువలన భౌతికార్థమున నున్న రసశబ్దము ఆధ్యాత్మికార్థమున పరిణమించుట స్పష్టమగుచున్నది.

కావ్యరసపరమైన శాస్త్రీయార్థమున నీ శబ్దము వైదికవాఙ్మయమున కనిపింపకున్నను చిరవంద్యయైన వాగ్రూపముగను, స్వాదు మధ్వాది విశేషణముల రూపముననుప్రయుక్తమైనది.

"పిబత్వస్య గిర్వణః" —ఋగ్వేదము. VIII-1-26
గీతరసికుడవగు నో దేవా! ఈ గీతరసమును పానము చేయుము.

"వచః స్వాదో స్వాదీయో రుద్రాయ వర్ధనమ్." -ఋ. I-114-6
రుద్రుని ప్రసన్ననిచేయుకొఱకు మిక్కిలి స్వాదువగు వచన మీ గీతము.

"వాచో మధు పృథివి దేహి మహ్యమ్." — ఋ. 12-1-16
ఓ పృథివీ! నాకు వాఙ్మధువును ప్రదానము చేయుము.

ఋక్కులందు ప్రయుక్తమైన 'పాన' క్రియవలన, స్వాదుమధుర విశేషణముల వలన వాక్చమత్కారమును మధురము పేయము అగు రసరూపమున వైదికఋషులు భావించినటుల స్పష్టమగుచున్నది.

వాక్చమత్కారపరముగ 'ఆస్వాద' శబ్దము ఆస్వాద్యమైన రస శబ్దముగ లాక్షణికార్థమున ప్రయోగించుటకు బీజము లిందు కానవచ్చుచున్నవి. ఋషులు వాణిని పానము సేయుచుండిరి. మధురమైన పేయ రూపమున వారు దానిని కామించిరి.[1] దర్శనములందు ద్రవ్యార్థమునను, కామసూత్రములందు - కామశక్త్యాద్యర్థములందును ఇది వాడబడినది శృంగారాదిరసపరముగ నీ శబ్దము ప్రయుక్తమగుట అనంతర లౌకిక సాహిత్యమున స్పష్టముగా కానవచ్చుచున్నది.[2]

1. ఋగ్వేదము. IX-63-31, 32.
2. రామాయణము. బాల. 4-9.
కా. సూ. 2-1-65; 6-1-35.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామాన్య వ్యవహారమున మధురామ్లాదిపదార్థగతమైన రసముగను, పాదరసముగను, శృంగారాదిరసములుగను నిది వాడుకలో నున్నది. పదార్థసారము, ఆస్వాదము అని దీనికి రెండర్థములు. రానురాను ఈ రెండర్థములు స్వతంత్రరూపమున వికాసము నందినవి. పదార్థమందలి రసము ఆస్వాదప్రధానము. ఆయుర్వేదమందలి రసము శక్తిప్రధానము. శరీరధాతువునకును రస మను పేరున్నది. సాహిత్యమందలి రసము కావ్యసౌందర్యము, కావ్యాస్వాదము, కావ్యానందము, ఆత్మానందము, బ్రహ్మానందము అనువానికి వాచకము. రసగ్రహణసాధనము జ్ఞానేంద్రియమగు రసనయైనను, మనస్సైనను, బుద్ధియైనను, ఆత్మయైనను పై రసవిషయకములైన అర్థములన్నింటను ఆస్వాదమందలి అంతరార్థము గోచరించుచునే యున్నది.

వేదోపనిషత్తులందు వనస్పతిద్రవముగను, వాక్చమత్కారముగను, ఆత్మానందబ్రహ్మానందపరముగను పరిణమించిన రసశబ్దము రామాయణభారతరచనల యనంతరము కామసూత్ర ప్రభావమున క్రీ. పూ. 4, 5 శతాబ్దములు మొదలుకొని క్రీ. పూ. 2వ శతాబ్దమువఱకు శాస్త్రీయార్థమున వికసింప దొడగినది. ఈ కాలముననే భరతపూర్వవర్తులైన ఆచార్యులు రసశాస్త్రపరంపరను ప్రతిష్ఠించుచుండిరి. నాట్యశాస్త్రము నందలి అనువంశశ్లోకములే దీనికి ప్రమాణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావము

నాట్యశాస్త్రమందలి సప్తమాధ్యాయమునకు భావాధ్యాయమని పేరు. ఇందు భావస్వరూపము పలువిధముల వ్యాఖ్యానింపబడినది.

'భూ' ధాతువు వలన భావశబ్దము నిష్పన్నమైనది. దీనికి రెండు వ్యుత్పత్తులు గలవు. 1. స్థితి 2. హేత్వర్థకమైన 'భావింపజేయునది', 'వ్యాపింపజేయునది'. రససిద్ధాంతమున ఈ రెండవ యర్థము గ్రహింపబడినది.[1]

"వాగంగసత్త్వోపేతాన్ కావ్యార్థాన్ భావయన్తీతి భావాః"[2]

అనునది దీని సమగ్రవివరణము. వాచికాంగికసాత్త్వికాభినయములద్వారా కావ్యార్థమును సహృదయులచే భావింపజేయునవియే భావములు. తర్వాత 3 ఆనువంశ్యశ్లోకములు భావము నిట్లు వివేచించినవి.

(i) విభావములద్వారా నిష్పన్నమై ఆంగికవాచికసాత్త్వికాభినయరూపములగు అనుభావముల ద్వారా ప్రతీతియోగ్యమగు అర్థము భావము.

(ii) చతుర్విధాభినయముల ద్వారా కవిహృదయగత భావమును సామాజికుని చిత్తమున వ్యాప్త మొనర్చునది భావము.

(iii) నానావిధములగు అభినయములతో సంబద్ధములగు రసములను సామాజికుని హృదయమున వాసిత మొనర్చునవి భావములు.[3]

1. నాట్యశాస్త్రము. పుట 367
2. ,, ,, ,,
3. ,, ,, 368, 371, 373.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు మొదటిది కావ్యార్థమునకును, రెండవది కవిభావమును సహృదయుని చిత్తమున వ్యాప్తమొనర్చు తత్త్వమునకును, మూడవది కావ్యార్థమును సహృదయుని మానసమున వ్యాప్తమొనర్చుటకును సూచకములు. 'సామాజికుని ద్వారా రసములను భావింపజేయునవి భావములు' అను లక్షణము భరతునికి మిక్కిలి అభిమతమైనది.

కావ్యార్థమును, రసములను భావింపజేయునది అనుటవలన భావ శబ్దము మిక్కిలి వ్యాపకమైన యర్థమున ప్రయుక్తమైనట్లు స్పష్టమగుచున్నది. స్థాయివ్యభిచారిరూపచిత్తవృత్తులే కాక విభావానుభావములును ఇందు అంతర్భవించుచున్నవి. దీనివలన సర్వరసవ్యంజక సామగ్రియు భావ శబ్దమునకు వాచకమగుచున్నది. భరతుడు విభావానుభావములను వేరు చేసి 8 స్థాయిభావములను, 33 వ్యభిచారులను, 8 సాత్త్వికభావములను ఒకచో జేర్చి మొత్తము 49 భావములను పరిగణించెను.[1] దశరూపకాలోకకర్త ధనికుడు సాత్త్వికభావములను గూడ అనుభావవర్గమున చేర్చి "తే చ స్థాయినో వ్యభిచారిణశ్చేతి వక్ష్యామః" యని భావపరిధిని సంకోచపరచి స్థాయిసంచారులనే భావములని పేర్కొనెను. నాట్యశాస్త్రదృష్టి క్రమముగా తొలగిన కొలది రసతత్త్వము కేవలము సహృదయపరమైనటుల భావము కూడ సహృదయగత కవిగత మనోభావము అను నర్థమునందు ప్రసిద్ధమైపోయినది. మమ్మట విశ్వనాథ జగన్నాథాదులు భావమును కేవలము చిత్తవృత్తి విశేషమనియే నిర్వచించిరి. అభినవగుప్తుడు భావసంబంధి మనస్తత్త్వమును శాస్త్రపద్ధతి నిట్లు వివేచించెను.

"కవియందలి ఈ భావము లౌకికకారణములచే ఉత్పన్నమగు వైయక్తికమనోవికారము కాజాలదు. ఇది ప్రతిభవలన ప్రకాశించి

1. తత్రాష్టౌ భావాః స్థాయినః, త్రయస్త్రింశద్వ్యభిచారిణః, అష్టౌ సాత్త్వికా ఇతి భేదాః, ఏవమేతే కావ్యరసాభివ్యక్తిహేతవః, ఏకోనపంచాశద్భావాః ప్రత్యవగన్తవ్యాః.
నాట్యశాస్త్రము : పుట 376

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆస్వాదింపబడు కావ్యార్థము. దేశకాలాదిసీమలకంటె పరమైన సాధారణీకృతభావమే యిది. ఇది విభావాదులవలన అభివ్యక్తమై ఆస్వాదయోగ్య మగుచున్నది."[1]

మనస్తత్త్వశాస్త్రానుసారము భావము(Emotion) ఇట్లు నిర్వచింపబడినది:

"The word 'emotion' is derived from the Latin 'e' (out) and 'movere' (to move), Originally the word meant a moving out from one place into other, in the sense of a migration. The word came to mean a moving, stirring, agitation perturbation and was so used in a strictly physical sense. Finally the word came to be used to designate any agitated vehement or excited mental state of the individual "[2]

ఒకచోటునుండి మరియొక చోటికి పోవుట, నిష్క్రమించుట, స్థానాంతరము చేరుట అని దీని యర్థము. రానురాను ప్రచలనము, ఉత్తేజన, వ్యగ్రత మున్నగు కేవల భౌతికార్థమున వ్యవహరింపబడినది. తుదికి వ్యక్తి ఉత్తేజితము, క్షుబ్ధము అయిన మానసికస్థితిని సూచించుటకు ప్రయుక్తము కాదొడగినది.

'ఉద్దీప్తమైన మానసికావస్థ' యని Emotion తాత్పర్యము.

బాహ్యజగత్తుకు చెందిన సంవేదనల వలన మనుష్యుని హృదయమున లేచు వికారములే భావములు

1. అభినవభారతి : పుట 345.

2 Murray. J A.H. - A new English Dictionary on Historical Principles :- Emotion is a moved or stirred up state of feeling

Psychology : Woodworth - P. 308.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవియందలి భావము - రసవ్యంజకములగు విభావాదులు-సుఖ దుఃఖముల అనుభూతి - చిత్తవృత్తి విశేషము - సంవేదన జన్య మనో వికారము మున్నగు రీతిని రసలక్షణవేత్తలు భావమును వ్యాపకార్థమున నిర్వచించిరి.

మనస్తత్వశాస్త్రానుసారము వ్యాపకార్థమున భావమున సర్వ విధములైన భావాత్మకప్రవృత్తులు, అనుభూతులు చేరుచున్నవి.

మనోవిజ్ఞానానుసారము భావాత్మక ప్రవృత్తులు (emotional tendencies) లో అనేక భేదము లున్నవి. అవి :

1. సహజప్రవృత్తి (Instinct)
2. భావన (Sentiment)
3. మనోవృత్తి (Temperament)
4. భావాత్మకదృష్టికోణము (Attitude)
5. మనోదశ (Mood)
6. మూలభావము (Primary emotion)
7. మిశ్రితభావము (Complex emotion)
8. వ్యుత్పన్నభావము (Derived emotion)
9. అనుభూతి (Feeling)

పై భావాత్మకప్రవృత్తులను రెండువర్గములుగా విభజింప వచ్చును. మొదటి నాలుగు ఒకవర్గము, తర్వాతి ఐదు రెండవవర్గము.

మొదటివర్గము మనస్సునందు అత్యంతదీర్ఘకాలము వరకు స్థిరముగా నుండును కావున ఇందు స్థాయిభావములు చేరుచున్నవి. రెండవ వర్గము స్వల్పకాలీనములు, అస్థిరములు కావున వ్యభిచారి భావములు ఇందు అంతర్భవించును.[1]

1. డా॥ గణపతి చంద్రగుప్త : రససిద్ధాంత్ కా పునర్వివేచన్. పుట 287.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభావము

రసము అలౌకికమని ప్రతిపాదింపబడుటవలన లోకమున ప్రచలితమైన హేత్వాదులే విభావాదులని పేర్కొనబడినవి. విశిష్టజ్ఞాన హేతువైనది విభావము. నిమిత్తము, హేతువు అనునవి దీనికి పర్యాయ పదములు.[1] ఆంగికవాచికసాత్త్వికాభినయములు దీనివలన విభావ్యము లగును కాన దీనికీ పేరు వచ్చినది. చిత్తవృత్తుల ఉద్భవమున కిది హేతువు. స్థాయివ్యభిచార్యాద్యనేకార్థములు దీనివలన విశేషముగా భావింపబడును. విభావముచే ఆహృతమైనప్పుడు మాత్రమే భావములు అనుభావముల చేతను వాగంగసత్త్వాభినయములచేతను అభివ్యక్త మగును. విభావము లేకున్న భావమునకు అస్తిత్వమే యుండదు. కావున నిది భావమునకు హేతువని ప్రసిద్ధమైనది.

విభావానుభావముల అంతమందు భావశబ్దమున్నను భరతుడు పేర్కొన్న 49 భావములలో నివి చేరవు. అభినయమునకు కారణము లనేకము లుండవచ్చును. హర్షాదులును, ఘర్మధూమరోగాదులును బాష్పములకు కారణము. ఈ బాష్పాదులవలన ప్రతీయమానమగున దేదియో విభావమునుబట్టియే నిర్ణయింపవలసియుండును. ఇష్టజనవధా దులు విభావములైనచో శోకమువలని బాష్పములనియు, వికృతవేషాలం కరణాదులు విభావములైనచో హర్షమువలని బాష్పము లనియు తెలియ వచ్చును. ఇట్లు ఏ కారణములవలన భావము ఉద్బుద్ధము, పుష్టము, అభివ్యక్తము అగునో అది విభావమని నిశ్చయమగుచున్నది. కార్యగత విభావములు లోకప్రసిద్ధమైనవియే యుండవలెను; కాని అసహజములును

1. నాట్యశాస్త్రము : VII-6

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికృతములునై యుండరాదు. ఇవి స్వాభావికముగ నున్నప్పుడే సాధారణీ కరణమున సహకరింపగలవు.

భరతముని ఆ యా రసముల విషయమై పేర్కొన్న విభావముల స్వరూపస్వభావములను పరిశీలించి అభినవగుప్తాదులు 1. ఆలంబనము 2. ఉద్దీపనము అని విభావమును రెండుగా విభజించిరి. వేనిని అవలంబించి భావములు ఉత్పన్నములగునో అవి ఆలంబనవిభావములు. వేని వలన స్థాయిభావములు ఉద్దీపితములగునో అవి ఉద్దీపనవిభావములు. లాక్షణికులు విభిన్నరసములకు చెందిన ఆలంబనభేదముల విషయమై విభిన్నవ్యక్తులను గూర్చియు, ఉద్దీపనభేదములందు దేశకాలములకు చెందిన విశేషములను గూర్చియు విపులముగ చర్చించిరి. ఏ వ్యక్తి కారణమున భావము ఉద్బుద్ధమగునో అది ఆలంబనమనియు, ఏ విశిష్ట దేశకాలాదుల కారణమున భావము ఉద్దీప్తమగునో అది ఉద్దీపనమనియు దీనివలన స్పష్టమగుచున్నది. పుత్త్రమరణము గాంధారి శోకమునకు ఆలంబనము. పౌలికలను, కురుకాంతల విలాపములు ఆమె శోకమున కుద్దీపనములు.

ఆలంబనోద్దీపనములు మరల ఉపభేదములు కావింపబడినవి. 1. విషయము 2. ఆశ్రయము అని ఆలంబనము రెండు విధములు.* రత్యాదిభావములు జాగృతమగుటకు కారణము విషయాలంబనము. శకుంతల దుష్యంతుని రతిభావము ఉద్బుద్ధమగుటకు విషయము. రతికి ఆశ్రయము దుష్యంతుడు. కాని యిట్టి విభజన విభావలక్షణమునకే గొడ్డలిపెట్టు. ఆశ్రయము భావమునకు కారణము కాక హృదయమున భావోద్వేలనము కలిగిన వ్యక్తియే అగుచున్నాడు. ఇట్టి స్థితిలో ఆశ్రయమును విభావమున చేర్చుటకు వీలుండదు.†

* ఆనందప్రకాశదీక్షితకృత రససిద్ధాంత స్వరూప విశ్లేషణ.

† రససిద్ధాన్ కా పునర్వివేచన్ : డా॥ గణపతి చంద్రగుప్త : పుట 260.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్రయముతో సామాజికుడు తాదాత్మ్యము పొందినపుడే పూర్ణమగు రసము నిష్పన్నమగునని కొందర మతము. దీనివలన ఆశ్రయ తాదాత్మ్యమునకే ప్రాధాన్యము కలుగును. దీని కపవాదము లనేకములు. ద్రౌపదీ వస్త్రాపహరణ ఘట్టమున దుశ్శాసనునిపై క్రోధము ప్రకటించు భీముడు క్రోధభావమునకు ఆశ్రయము. ఇట సహృదయుడు ఆశ్రయమైన భీమునితో తాదాత్మ్యము పొంది రౌద్రరసము నాస్వాదించును. కాని, శకుంతలపై దుర్వాసుడు ప్రకటించు క్రోధము నెంత చక్కగ వర్ణించినను ఆశ్రయమగు దుర్వాసునితో సామాజికుడు తాదాత్మ్యము పొందజాలడు.[1]

విభావతత్త్వము వ్యాపకమైనది. దీనిని అతిసూక్ష్మముగ విశ్లేషించుటచే ఆయా విభాగముల లక్షణములు పొసగక వాప్త్యవ్యాప్తులకు గురి కావలసివచ్చెను. కావున వాచికాద్యభినయముల ద్వారా కావ్యార్థములు విశేషముగ భావింపబడునను విభావలక్షణము లక్ష్యోన్ముఖమును, సమగ్రము నైనది.

ఉద్దీపనవిభావములు కూడ అనేకవిధముల విభజించు ప్రయత్నము జరిగినది. శారదాతనయుడు ఎనిమిది రసములకు అనుకూలములైన ఉద్దీపనములను సూచించెను. శృంగారమునకు లలితము, హాస్యమునకు లలితాభాసము, వీరమునకు స్థిరము, అద్భుతమునకు చిత్రము, రౌద్రమునకు రూక్షము, కరుణమునకు ఖరము, బీభత్సమునకు నిందితము, భయానకమునకు వికృతము[2] అని విభిన్నరసముల స్వభావబోధకములైన ఉద్దీపనములను పేర్కొనెను. కాని ఈ నిర్ణయము సర్వదా శిరోధార్యము కాదు. రూక్షవాతావరణముననే రౌద్రము, వికృతమువలననే

1. రసమీమాంసా : ఆచార్య రామచంద్ర శుక్ల. పుట : 126
2. భావప్రకాశనము : IV-5.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భయానకము ఉద్దీప్తము కావలెనను సార్వకాలికనియమము చెల్లనేరదు. ఇవి వ్యత్యస్తమగుటకును వీలున్నది. కొందరు లాక్షణికులు వేఱొక దృష్టితో ఉద్దీపనములు నాలుగు విధములని వక్కాణించిరి.[1] 1. ఆలంబన గుణములు 2. ఆలంబనచేష్టలు 3. ఆలంబనాలంకారములు 4. తటస్థములు. ఇందలి మొదటి మూడు విభాగములు కేవలము ఆలంబనమునకు చెందినవే యగు చారిత్రికప్రవృత్తులు, బాహ్యాలంకారములు. నాలుగవ విభాగము దేశకాలవాతావరణమును సూచించునది. ఈ విభజనను అంగీకరించినచో శకుంతలను ఆలంబనముగను, ఆమె చేష్టలు, కుసుమాద్యలంకరణములు ఉద్దీపనమున చేర్చవలసివచ్చును. దీని ననుసరించి కేవల శరీరము మాత్రమే ఆలంబనము కావలసివచ్చును. వ్యావహారికముగనైనను, కావ్యదృష్ట్యా అయినను వ్యక్తిత్వము, వేషభూషలు, వైయక్తికగుణములు, ప్రవర్తన మున్నగువానికంటె భిన్నముగా 'వ్యక్తి' కెట్టి మహత్త్వమును గోచరింపదు. ఇన్ని కూడియుండుటయే వ్యక్తికి గల వ్యక్తిత్వము. శృంగారరసమున నాయిక హావభావములకు, అలంకారములకు ఎక్కడలేని ప్రాధాన్య మొసగుటవల్లనే యిట్టి అనవసరవర్గీకరణము ప్రచలితమైనది. ఉద్దీపనమున, భావోద్వేలనమున, పోషణమున, అభివ్యక్తమున సహకరించు దేశకాలసంబంధము గల సర్వపరిస్థితులును అంతర్భవించును. ఇట్టి సమస్యలను దృష్టియం దుంచుకొనియే కాబోలు పండితరాయలు నిర్వేదాదివ్యభిచారులును విభావము లగుననుటను సూచించి, నిర్వేదమునకు ఈర్ష్యయు, నిద్రకు చింతయు విభావము లనెను.[2]

శారదాతనయుడు భావమందలి ఈ వ్యాపకత్త్వమును గ్రహించియే— "కవి వర్ణనాచాతుర్యము ననుసరించిన తత్తదవస్థావిశేషమున

1. రససిద్ధాంత్ : స్వరూప విశ్లేషణ్ : పుట. 21.
2. రసగంగాధరము : పుట 98.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభావ మనుభావ మగును. అనుభావము విభావ మగును. ఒకప్పుడు విభావానుభావములు రెండును వ్యభిచారిభావము లగును. వ్యభిచారిభావములును విభావానుభావము లగును. ఒకే విషయమున విభావ మనుభావము కాదు. అనుభావము భావమును కాదు. స్థలభేదమున, విషయభేదమున పరస్పర మవి మారుట కలదు. రసభేదవశమున వానిలో నిట్టి యుపకార్యోపకారిత యుండును. ఒకే రసవిషయమున మాత్ర మట్టివి కావు. చరభావములని, స్థిరభావములని విభాగ మొనరించుట ఆనుషంగికము. భావములు రసములలో నుపాదానములు"--అని విశదపరచెను.[1]

1. విభావోఽప్యనుభావః స్యాదనుభావో విభావవత్,
తే పునశ్చారిణః స్యాతాం తే చ తే స్యుః పరస్పరమ్.
రసభేదవశాదేవ ముపకార్యోపకారితా,
చరస్థిరవిభావత్వ మానుషంగిక మీరితమ్. -భావప్రకాశనము I-294, 295.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థాయిభావములు

నరులలో నృపతి, శిష్యులలో గురువువలె సర్వభావములలో స్థాయిభావము శ్రేష్ఠమైనది. రాజు విరోధులచేతను, అనుయాయుల చేతను భంగపడక కులశీలాదిగుణములచేత నధికుడై ప్రజాపాలనము సేయుచు అతిరస్కృతమూర్తియై వారందరి సేవలను గొనుచు రాజ్యాధికారము నెరపుచుండునట్లు స్థాయిభావము నానాభావోపగతమై సజాతీయ విజాతీయభావములచే భంగపడక రసాభివ్యక్తిపర్యంతము సామాజికుని హృదయమున నిలచియుండును.[1]

స్థాయిభావములు జన్మజాతములు. వాసనారూపములై ప్రాణిమాత్రమున పుట్టుకతోడనే నిలిచియుండును.[2] వీనికి పురుషార్థోపయోగిత్వము కలదు.[3] నానాభావోపగతములై రసత్వమును పొందునవి ఈ భావములే.[4] ఇవి వ్యాపకమైనవి. ప్రబంధాంతము స్థిరముగా నుండుట వలన వీనికి స్థాయిభావములని పేరు కలిగినది.[5]

స్థాయిభావములు ఇతరరసములందు వ్యభిచారులుగా కూడ వచ్చుట కలదు. భరతుడు కరుణాదిరసములందు భయాదిస్థాయిభావములను వ్యభిచారులుగా పరిగణించెను. నాట్యశాస్త్రమున పేర్కొనబడిన 49 భావములలో సంచారిసాత్త్వికములతోపాటు స్థాయిభావములు

1. నాట్యశాస్త్రము : పుట 377; దశరూపకము.
2. అభినవభారతి : పుట 479.
3. అభినవభారతి : పుట 480.
4. నాట్యశాస్త్రము : పుట 377.
5. రసగంగాధరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8 మాత్రమే చేరుచున్నవి. శమస్థాయిభావము పాఠాంతరమున నున్నది. స్థాయి భావముల సంఖ్యానియమమును అభినవగుప్తపాదుడు ఇట్లు సమర్థించెను.

'జన్మించిన ప్రతిప్రాణియందును ఈ వాసనలు మాత్రమే యుండుటచే స్థాయిపరిగణనము దీని నతిక్రమింపదు.'[1]

దుఃఖసంశ్లేషవిముఖుడు సుఖాస్వాదనతత్పరు డగును. ఈ న్యాయానుసారము—

1. ప్రతివాడును తనయందలి యుత్కర్షచే రమింప కోరిక గలవా డగును (దీనిచే రతిభావము సూచింపబడినది.)
2. రమణేచ్ఛచే ఇతరుల నుపహసించును (హాసము)
3. ఇష్టవస్తువియోగము వలన శోకము పొందును
4. ఆ వియోగకారణముల యెడల క్రోధము ప్రకటించును.
5 అశక్తుడై భయపడును.
6. ఇష్టార్థమును పొందగోరి ఉత్సహించును.
7. అనుచితవస్తురూపవిముఖుడై జుగుప్స వహించును.
8. తనవియు, పరులవియు నగు ఆశ్చర్యము గొలుపు కార్యముల గాంచి విస్మయము ప్రదర్శించును.
9. కొన్నింటి యెడల త్యాగమును జూపును.

ఈ చిత్తవృత్తిసంస్కారములు లేని ప్రాణి యుండదు. కొందరిలో నీ చిత్తవృత్తులు ఎక్కువగను, మరికొందరిలో తక్కువగను ఉండవచ్చును. కొందరిలో నివి నియంత్రితమై యుండిన అన్యులలో

1. అభినవభారతి : పుట 480.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విపరీతముగా నుండును. కావున కొన్ని చిత్తవృత్తులే యిందు ధర్మార్థ కామమోక్ష పురుషార్థములందు ఉపయుక్తము లగుటచే ఉపదేశ యోగ్యములు. ఈ విభాగానుసారమే చిత్తవృత్తిభేదమునుబట్టి రామాద్యుత్తమ ప్రకృతులు వ్యవహృతు లగుదురు.[1]

పురుషార్థనిష్ఠత్వమును బట్టి కొన్ని స్థాయిభావములే ప్రాధాన్యము పొందినవి. ఎట్లన రతి ముఖ్యరూపమున కామము తోడను, గౌణరూపమున తత్సంబంధి ధర్మార్థములతోడను సంబంధము కలది. క్రోధము అర్థనిష్ఠము కామమునందును, ధర్మమునందును పర్యవసించు ఉత్సాహము కూడ ధర్మాదు లన్నింటియం దుండును. తత్త్వజ్ఞానమువలన కలుగు నిర్వేదప్రధానమైన విభావముగల శాంతము మోక్షోపాయము.[2] కావున రతిక్రోధోత్సాహనిర్వేదములకు ప్రబంధములందు ప్రాధాన్యమేర్పడినది.

ఈ నాల్గింటిలో పరస్పరము గుణభావమున్నను ఆ యా రసములకు ప్రాధాన్యమున్న రూపకములందు అట్టివానికే ప్రాధాన్యముండును. రూపకభేదమును బట్టి వీని ప్రాధాన్యవివక్ష. సూక్ష్మవివేచకులకు ఒకే రూపకమునందు ఈ భావములకు అట నట ప్రాముఖ్యము గోచరించును.[3] హాస శోక భయ జుగుప్సా విస్మయములు సాధారణులందరిలో కనిపించు విభావముల ద్వారా ఉపరంజకత్వము పొందును. కాన వీనికి ప్రాధాన్యము లేదు. ఉత్తమప్రకృతులగు రామాదులందు హాసాదు లెక్కువగా వర్ణింపబడవు. అనుత్తమప్రకృతులందు హాసాదు లెక్కువ. వీరలు నవ్వుదురు, శోకింతురు, భయపడుదురు, ఇతరుల నిందింతురు.

1. అభినవభారతి : పుట 478.
2. అభినవభారతి : పుట 478.
3. ,, : పుట 478.

2)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల్పసుఖానుభవము కలవారు కాని అధికసుఖవైభవముల గాంచి విస్మితులగుదురు. కావున ఈ ఐదు స్థాయిభావములకు ప్రాధాన్యము లేదు. రత్యాదులకు అంగములైనచో నివి పురుషార్థములందు ఉపయుక్తము లగును. వీని గౌణప్రధానకారణముగనే దశవిధములగు రూపక భేదము లేర్పడినవి.

అభినవుడు స్థాయిసంచారులకు భేదము సూచించుచు స్థాయిత్వము నింకను ఇట్లు సమర్థించెను. ఒకనికి 'గ్లాని కలిగినది' యన్నచో 'దేని వలన' యను హేతువిషయకప్రశ్న కలుగును. దీనివలన వ్యభిచారి యైన గ్లాని యొక్క అస్థాయిత్వము, పరాశ్రయత్వము అవగతమగు చున్నది. 'రాముడు ఉత్సాహవంతుడు' అనునెడ హేతువిషయకప్రశ్న కలుగదు. కావున ఉత్సాహము స్థాయిభావము.

భారతీయసాహిత్యశాస్త్రము, ఆధునికమనస్తత్వశాస్త్రము వాని వాని క్షేత్రముల పరిధిలో మానవుని మనఃప్రవృత్తిని విపులముగ చర్చించినవి. కావున రససిద్ధాంతమును మానసికశాస్త్రానుసారము వివేచించుటకు చాలా అవకాశమున్నది. విభిన్నమానసికప్రవృత్తులను, స్థాయివ్యభిచారిభావాదులతో వానికి గల భేద సాదృశ్యములను పరిశీ లించుటకై స్వతంత్రమైన పరిశోధన అవసరమున్నది.

1. 'భావ' శబ్దము రససిద్ధాంతమున వ్యాపకమైన అర్థమున ప్రయుక్త మైనది. మనస్తత్వశాస్త్రదృష్ట్యా దీనిని సామాన్య భావాత్మక ప్రవృత్తి (**Emotional tendency**) కి పర్యాయముగా గ్రహింప వచ్చును.

2. స్థాయిభావముల పరంపరాగతలక్షణము మనస్తత్వశాస్త్రము నందు నిరూపింపబడిన సహజప్రవృత్తుల (**Instincts**) కు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనురూపముగ నున్నది. కాని ఈ రెండిటి నామావళిలోను సంఖ్యలోను చాల భేదము కలదు.

3. నామావళి దృష్ట్యా స్థాయిభావములు మూలభావముల (Primary emotions) కు అనురూపముగ నున్నవి. కాని ఈ రెంటి లక్షణములందు చాలా భేదము గోచరించును. వస్తుతః Primary emotions స్థాయియైనవి కావు. కావున వీనికి స్థాయిభావముల స్థాన మిచ్చుటకు వీలులేదు.

4. లక్షణానుసారము స్థాయిభావములకు భావనల (Sentiments)కు చాలా సామ్యము గలదు. కాని Sentiments సంఖ్య, రూపభేదము స్థాయిభావముల సంఖ్యకు, రూపభేదమునకు అనుకూలము కావు.

5. స్థాయిభావముల పరంపరాగతనామకరణము దోషయుక్తము. అన్యధా రతిభావమును ప్రణయభావనలో, జుగుప్సను ఘృణా భావనలో, భక్తివాత్సల్యములను అవే పేర్లుగల భావనలందు చేర్పవలసియుండును.

6. క్రోధము, భయము, హాస్యము మున్నగువాని సంజ్ఞలు మూల భావము (Primary emotion) లకు ద్యోతకములు. వీనిని భావనలు (Sentiments) అనుటకు వీలులేదు. కాని వ్యావహారిక దృష్టితో రౌద్రభయానకహాస్యాదులందు వీని 'భావనాత్మక' (Sentimental) రూపము క్రమముగా ద్వేషము, భీరుత్వము, వినోదముగా చిత్రింపబడును.

7. మనోదశ (mood), మూలభావములు (Primary emotions), వ్యుత్పన్నభావములు (derived emotions) మున్నగువానికంటె స్థిరములు, దీర్ఘకాలికములైన భావాత్మకప్రవృత్తులు (emoti-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

onal tendencies) అన్నియు వస్తుతః స్థాయిభావములందు సమాహారమగును.

8. పరంపరాగతమైన రసవివేచనయందలి స్థాయిభావముల స్వరూపమునకు సంబంధించి మనోవిజ్ఞానము దృష్ట్యా ఉన్న ప్రముఖమైన అసంగతి యేమనగా - స్థాయిభావముల వర్గీకరణము సహజ ప్రవృత్తుల (Instincts)పై ఆధారపడియున్నది. వాని వ్యావహారికరూపము భావనల (Sentiments) కు అనురూపముగ నున్నది. వాని నామకరణము వానికి సంబంధించిన మూలభావముల (Primary emotions) ఆధారముగా చేయబడినది. అనేక మూలభావములు నిర్దేశించిన రూపమున స్వయముగా సంచారి భావములు.[1]

1. డా॥ గణపతి చంద్రగుప్త : రససిద్ధాంత్ కా పునర్వివేచన్: పుట 228.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

007481

వ్యభిచారిభావములు

'వి', 'అభి' యను ఉపసర్గలతో కూడిన 'చర్' అను గత్యర్థక ధాతువువలన వ్యభిచారిశబ్దము నిష్పన్నమగుచున్నది. 'వి' వివిధత్వమునకు, 'అభి' అభిముఖత్వమునకు, 'చర్' సంచరణమునకు ద్యోతకములు. వాచికాంగికసాత్త్వికాభినయముల ద్వారా వైవిధ్యముతో రసానుకూలముగ సంచరించుటచే వీనికి వ్యభిచారిభావములని పేరు కలిగినది.[1] 'చరించుట' యనగా 'తీసికొనివచ్చుట' యను నర్థమున గ్రహింపబడినది కావున వ్యభిచారిభావములు స్థాయిభావములను పోషించి వానిని రసావస్థకు తీసికొనిపోవునని తాత్పర్యము.

భరతుడు 'చర్' ధాతువునకు గల ఆనయనార్థము నిట్లు స్పష్టపరచెను. భుజముపై నిడికొని గాని, చేతిని పట్టుకొని గాని ఎవరినైన తీసికొనివచ్చునట్లు సంచారిభావములు స్థాయిభావమును కొనివచ్చునని అనుకొనరాదు. 'సూర్యుడు దినమును కొనివచ్చునట్లు సంచారులును స్థాయిభావమును కొనివచ్చును' - అని అర్థము చెప్పుకొనవలెను. సూర్యోదయముతోబాటు దినము అగునట్లు విభావాదుల కారణముగా సంచారులు ఉదయించుటతో స్థాయిభావములు స్వయముగా బహిర్గతములై వాని ప్రకాశము వ్యాపించును - అని దీని అభిప్రాయము.

విభిన్నరసముల అనుభూతి కలుగునప్పుడు ప్రేక్షకునికి అభిముఖ (ప్రత్యక్ష) మగునవి కాన వ్యభిచారులని పిలువబడె ననియు అర్థము చెప్పికొనవచ్చును.

1. వివిధ మాభిముఖ్యేన రసేషు చరన్తీతి వ్యభిచారిణః...

—నాట్యశాస్త్రము. పుట 390.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతుని యనంతరము సంచారిభావముల స్వరూపమును అతి స్పష్టముగ, సూక్ష్మముగ నిర్వచించినవాడు అభినవగుప్తపాదుడు. ఇతడు స్థాయిభావమును వివేచించునప్పుడు వ్యభిచారులను తులనాత్మకముగ పరిశీలించెను.[1]

సంచారిభావములు స్థాయిభావములవలె జన్మజాతములై వాసనా రూపమున నుండవు. విభావాదులు తొలగినంతనే యివి నశించును, కాని స్థాయిభావమువలె సంస్కారరూపమున నుండవు.

రత్నహారమున ఒకే సూత్రమున అనేకరత్నములు గ్రుచ్చబడి యుండునట్లు స్థాయిభావరూపమైన ప్రచ్ఛన్నసూత్రమున సంచారిభావ రూపములైన అనేకరత్నములు కట్టబడియుండును. సంచారిభావములు స్థాయిభావమువలె స్థిరముగా నుండక ఉదయాస్తమయముల పొందుచుం డును; ఒకేరూపమున నుండక చిత్రవిచిత్రములను పొందుచుండును. ఇవి స్థాయిభావముల నాశ్రయించియున్నను స్థాయిభావములపై నెట్టి ప్రభావమును వేయవు. ఇవి స్వయముగా ప్రకాశించుచు తమ వర్ణరూప ములద్వారా స్థాయిభావమును ప్రకాశింపజేయును.

ధనంజయుడు వ్యభిచారిభావములను క్రొత్తపద్ధతిలో వ్యాఖ్యా నించెను. సముద్రమున తరంగములు పైకెగయుచు విలీనము లగుచుండు నట్లు వ్యభిచారిభావములు విశేషముగా అభిముఖమై స్థాయిభావమున పైకెగయుచు మునిగిపోవుచుండును. సముద్రమున తరంగములు ఉత్ప న్నములై విలీనమగునట్లు రత్యాదిస్థాయిభావములందు నిర్వేదాది సంచా రులు ఆవిర్భవించి తిరోహితమగుచుండునని ధనికుడు వివరించెను.[2]

1. అభినవభారతి : పుటలు 480, 481.
2. విశేషాదాభిముఖ్యేన చరన్తో వ్యభిచారిణః,
స్థాయి న్యున్మగ్ననిర్మగ్నాః కల్లోలా ఇవ వారిధౌ.
— దశరూపకము IV - 7.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరంగములకు సముద్రమునకంటె స్వతంత్రమైన అస్తిత్వము లేదు. ఇవి సముద్రముయొక్క ఉద్వేలితరూపమును సూచించును. సంచారులును స్థాయ్యభిన్నములై దాని ఉద్దీప్తరూపమును ద్యోతకమొనర్చును. సంచారుల ఉదయాస్తమయములు స్థాయిశక్తిపై ఆధారపడియుండును. ఇవి స్థాయి వ్యక్తరూపమును ప్రకాశింపజేయును.

స్థాయిభావధర్మములపై ఆధారపడి తమ ధర్మమును అర్పించునవి వ్యభిచారిభావములని ఆచార్య హేమచంద్రుడు వచించెను.[1] ఇవి స్థాయిభావములకంటె వేరే స్వతంత్రమైన అస్తిత్వము కలవి కావని తాత్పర్యము.

రసప్రదీపకారుడు సంచారులు స్థాయిభావములకు ఉపకారకములనియు, గతికారకములనియు మమ్మటుడు సహకారులనియు అనేక రసములందు చరించుటచే నీ పేరు కలిగెననియు, చెప్పిరి.

ఈ లక్షణములన్నియు వ్యభిచారిభావముల పరతంత్రత, సహకారిత, అనేకోన్ముఖత్వాదులను సూచించునవై యున్నవి.

1. స్థాయిధర్మోపజీవనేన స్వధర్మార్పణేన... కావ్యానుశాసనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నూతన సంచారి భావములు

భరతుని యనంతరము లాక్షణికులు అనేకులు నవీనసంచారి భావములను సూచించిరి. అవి ఈర్ష్యాశమస్నేహములు[1]; దంభోద్వేగ క్షుత్తృష్ణలు[2]; శౌచ[3] ఛల[4] మాత్సర్య వివేక నిర్ణయ క్లైబ్య క్షమా ఉత్కంఠా కుతుక వినయ సంశయ ధార్ష్ట్యములు.[5]

భానుదత్తుడు దశ కామావస్థలను వ్యభిచారులందు అంతర్భవింప జేసెను. భోజాదులు హావాదులను ఇందు చేర్చు ప్రశ్నను లేవదీసిరి.[6] డా॥ భగవాన్‌దాస్ ప్రాచ్యమతానుసారమే 64 మనోవికారములను పేర్కొనెను. ఆచార్య రామచంద్ర శుక్ల - ఆశ, నిరాశ, విస్మృతి, సంతోషము, అసంతుష్టి, పటుత్వము, అధైర్యములను[7] సూచించెను. వీని నన్నిటిని 33 సంచారులందే అంతర్భవింపజేయు ప్రయత్నము మరొకవైపు సాగినది. ఈర్ష్యను అమర్షలోను[8], దంభమును అవహిత్థ లోను[9], ఉద్వేగమును నిర్వేదముననుు[10], క్షుత్తును గ్లానియందును[11], ఛలమును అవహిత్థలోను[12], మాత్సర్యమును అసూయలోను, వివేక నిర్ణయములను మతిలోను, వైక్లవ్యమును దైన్యమునందును, క్షమను ధృతిలోను, కుతుకోత్కంఠలను ఔత్సుక్యముననుు[13] అంతర్భవింప జేసిరి.

---

1. భోజుడు 2. హేమచంద్రుడు 3. సాగరనంది 4. భానుదత్తుడు
5. జగన్నాథుడు 6. రససిద్ధాన్త 7. రసమీమాంసా 8. జగన్నాథుడు
9. హేమచంద్ర జగన్నాథులు 10. హేమచంద్రుడు 11. హేమచంద్రుడు
12. భానుదత్తుడు 13. జగన్నాథుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వస్తుతః ఈ అంతర్భావప్రవృత్తి అంత ఉపాదేయమైనది కాదు. ఇం దనేకభావములు స్వతంత్రాస్తిత్వము గలవి. ఆధునికులు పరంపరకు భిన్నముగా అనేకనూత్నభావములను అన్వేషించు ప్రయత్నము పరిశోధనమార్గమున ప్రశంసింపదగినది.

జగన్నాథపండితుడు నూత్నసంచారులను కొన్నింటిని సూచించియు శాస్త్రాభిమతమును అధిగమించుట ఉచ్ఛృంఖలతకు దారి తీయునని వానిని ఇతరభావములందు అంతర్భవింప జేసెను.[1]

భరతముని భావసంఖ్యానియమమున అనుసరించిన ప్రమాణ మేదియో నేడు మనకు తెలియరాకున్నది. సమకాలికరూపకములందు వర్ణింపబడిన భావములను ఆధారముగా గ్రహించి ఈ వర్గీకరణము చేసెనని చెప్పుటకును సాధ్యముకాదు.

మనోభావములను లెక్కించుట, వానిని వేరువేరుగా వర్ణించుట కష్టమే కాక అసంభవము కూడ. మనోవికారము మనోవస్తుసంయోగము వలన నేర్పడు ప్రక్రియ. ఇది ప్రతివస్తువువిషయమునను మారు చుండును. మనస్సున తరంగములు అసంఖ్యాకములుగ లేచుచుండును. వీని పరస్పరమిశ్రణమున ఎన్ని మనోభావములు ఏర్పడునో తెలియ రాదు. మౌలికమనోవికారములను లెక్కించుటయే కష్టమైనప్పుడు మిశ్రమములు వ్యుత్పన్నములగు మనోభావములను గూర్చి చెప్పవలసిన దేమున్నది ?

మనస్తత్త్వ శాస్త్రానుసారము స్వల్పకాలీనములు, అస్థిరములు నైన భావాత్మక ప్రవృత్తులు (Emotional tendencies) క్రింది విధముగా విభక్తములైనవి.

1. అథ కథమస్య సంఖ్యానియమః ? ...మునివచనానుపాలనస్య సంభవ ఉచ్ఛృంఖలతాయా అనౌచిత్యాత్ - (రసగంగాధరము).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. మనోదశ (Mood) 2. మూలభావము (Primary emotion) 3. మిశ్రితభావము (Complex emotion) 4. వ్యుత్పన్నభావము (Derived emotion) 5. అనుభూతి (Feeling).

వీనిని వ్యభిచారిభావముల దృష్టితో అతి సంక్షిప్తముగ నిట్లు పరిశీలింపవచ్చును.

(1) వ్యభిచారిభావములందలి దైన్యగర్వనిర్వేద శ్రాసామర్షౌత్సు క్యములను ఏడును మనస్తత్త్వశాస్త్రమందలి 'మనోదశ' (mood) కు అనురూపములు.

(2) అసూయా మోహ చింతా వ్రీడా హర్ష విషాదములు మిశ్రిత భావములు (Complex emotions).

(3) గ్లాని వ్యాధి వ్యుత్పన్నభావము (Derived emotion) లందు చేరును.

(4) హర్షము విషాదము అనుభూతి (Feeling) శ్రేణిలో చేరును.

(5) మిగిలిన 18 సంచారిభావములలో కొన్ని శారీరికావస్థకు, కొన్ని మానసికావస్థకు సూచకములు. వీనిని సంచారు లనక అను భావము లనుట ఉచితము.

(6) మతి, స్మృతి, తర్కము, ధృతి, జడత, విబోధము బౌద్ధిక ప్రవృత్తులకు చెందిన క్రియలు. ఇవి విశేషపరిస్థితులందే సంచారిభావముల రూపమున దృష్టిగోచరమగును. లేకున్న నివి శుష్కబౌద్ధికక్రియలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(7) ఆవేగము, ఉగ్రత, చపలత భావముల ఆరోహణావరోహణములకు ద్యోతకములు. కావున వీనికి స్వతంత్రమైన అస్తిత్వము లేదు.[1]

అవశిష్టసంచారిభావములు :-

శారీరికావస్థాసూచకసంచారులు : శ్రమ, ఆలస్యము, నిద్ర, మరణము.

మానసికావస్థా - విశేషించి వికృతావస్థా - సూచకసంచారులు : మదము, ఉన్మాదము, స్వప్నము, అపస్మారము, అపహిత్థ.

సాహిత్యము, మానసికశాస్త్రము మౌలికముగా ఒకే శాఖకు చెందినవి కావు. సాహిత్యము కళలకు సంబంధించినది. మానసికశాస్త్రము విజ్ఞానశాస్త్రమందలి ఒక శాఖ. కావున ఈ రెండింటి లక్ష్యము, ప్రయోజనము, మార్గము భిన్నమైనవి. అయినను ఒక విధముగా ఈ రెండింటికి సన్నిహితసంబంధము నిర్ణయింపవచ్చును. సాహిత్యమునకును, మానసికశాస్త్రమునకును ఆధారభూతమైనది మానవుని మనస్సు-దాని క్రియాకలాపములు, అనుభూతులు, భావములు. ఈ కారణమువలన సాహిత్య విశ్లేషణమున, వివేచనమున కొంతవరకు మానసికశాస్త్రము సహాయము తీసికొనవచ్చును. అనేక సాహిత్య సిద్ధాంతములు మనస్తత్త్వముపై ఆధారపడియున్నవి. ఇందు ప్రత్యేకించి పేర్కొనదగినది రససిద్ధాంతము. రససిద్ధాంతమున కావ్యానుభూతి విశ్లేషణము, వర్గీకరణము భావానుభూతి ప్రక్రియను ఆశ్రయించియున్నది. మనస్తత్త్వశాస్త్రమునందును విభిన్న మానసికప్రక్రియలతోబాటు భావానుభూతివివేచన, వర్గీకరణ, విశ్లేషణ విస్తృతముగా గోచరించును.

1. డా॥ గణపతి చంద్రగుప్త : రససిద్ధాంత్ కా పునర్వివేచన్: పుట 256.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పరిశీలన వలన ఆధునికమనస్తత్త్వశాస్త్రము దృష్ట్యా రస సిద్ధాంతమందలి ఔచిత్యము, ఔన్నత్యము తేటపడగలదు. సౌందర్య తత్త్వము నన్వేషించుటలో సాహిత్యశాస్త్రము మనస్తత్త్వమునకు సహక రించు నవకాశము కూడ కలదు.

భరతుని భావనిర్వచనము వ్యాపకమైనది రసమును భావింప జేయు శారీరిక మానసిక బౌద్ధిక క్రియలన్నింటిని అతడు భావములందు పరిగణించెను. తరువాతివారు భావములను కేవలము చిత్తవృత్తి విశేషము లని నిర్వచించుటచే భావపరిధి సీమితమైపోయినది.

వ్యభిచారి భావములను, సాత్త్వికభావములను మనస్తత్త్వశాస్త్రాను సారము విశ్లేషించుటవలన ఇందు కొన్ని శారీరికావస్థలయందు చేరు చున్నవి. ఇవి చిత్తవృత్తివిశేషములు కానందున వీనిని కొందరు వ్యభిచారి భావాదుల పరిధినుండి తొలగించవలె ననిరి.

ప్రతి శారీరికావస్థ వెనుక మానసికక్రియ యుండితీరునని భార తీయ మతము. భరతుడు కావించిన భావవర్గీకరణము నాట్యరంగమును దృష్టియందుంచుకొని చేసినది. అభినయోపయుక్తములగు శారీరిక మాన సిక బౌద్ధిక వికారములను ఆతడు భావములందు చేర్చెను.

మనస్తత్త్వశాస్త్రదృష్టి దీనికి భిన్నమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుభావములు

విభావానుభావములు లోకప్రసిద్ధములు, లోకయాత్రానుగాములు. కావున వీనిని విశదముగా వ్యాఖ్యానించుట అనవసరమని భరతముని వచించెను. ఇవి వాగంగసత్త్వముల ద్వారా అభినయమును అనుభూతి యోగ్య మొనర్చును.[1] నాటకమున వాక్కు, శారిరకచేష్టలు, సత్త్వోద్రేకము మున్నగువాని ద్వారా విభిన్నపాత్రల మనోభావములను ప్రేక్షకునకు అనుభవయోగ్యము లగునట్లు చేయునవి అనుభావములని తాత్పర్యము 'అను' 'భావ'ముల కలయిక వలన 'అనుభావ' శబ్దము నిష్పన్నమైనది. 'అను' అనగా వెనుక. భావము తరువాత ఉత్పన్నమగునది. భావము ననువర్తించునదని దీని యర్థము. 'అనుభవమును కలిగించునది', 'భావమునకు అనువర్తి' అని అనుభావమునకు రెండర్థములు. ప్రేక్షకుని దృష్ట్యా - నాటకకారుని యొక్కయు, పాత్రల యొక్కయు మనోభావములను అనుభవగోచర మొనర్చునది. పాత్రల దృష్ట్యా - భావము అనంతరము భావవిశేషముయొక్క ప్రకృతి ననుసరించి భావముల అనువర్తిరూపముగనే బహిర్గతమగునది.

భరతుని లక్షణమున నుసరించి అనుభావములు మూడువిధము లని లాక్షణికులు. 1. వాచికములు 2. ఆంగికములు- అంగములద్వారా చేయు చేష్టలు 3. సాత్త్వికములు- సత్త్వోద్రేకమువలన గలుగు అశ్రుస్వేదకంపరోమాంచాదులు.

భరతుని అనంతరము కొందరు లాక్షణికులు అనుభావములకు చెందిన ఇతరవిశేషములను వెలికి తీయ ప్రయత్నించిరి. రత్యాదిస్థాయి

1. అనుభావ్యతేఽనేన వాగంగసత్త్వకృతోఽభినయ ఇతి. నాట్యశాస్త్రము. పు. 374

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావములను సూచించు వికారములని ధనంజయుడనెను ఇవిరసకార్యములు. వీనిని ప్రత్యక్షముగ చూడవచ్చును.[1] ఉద్బుద్ధములైన రత్యాదులను వెలికి ప్రకాశింపజేయునవి, లోకమున కార్యములని చెప్పబడునవి కావ్యములందు అనుభావములని పేర్కొనబడునని విశ్వనాథజగన్నాథాదులు తలచిరి.

అనంతరకాలికులైన కొందరు ఆలంకారికులు అనుభావములను క్రొత్తరీతిలో వర్గీకరింపదొడగిరి. భానువత్తుననుసరించి 1. కాయికములు 2. మానసికములు 3. ఆహార్యములు 4. సాత్త్వికములు [2] ఇందలి కాయికములు, సాత్త్వికములు ఆంగికసాత్త్వికములకు పర్యాయములు. మిగిలిన రెండును క్రొత్తవి. శారదాతనయుడు, సింగభూపాలుడు అనుభావముల నన్నింటిని మూడువర్గములందు విభజించిరి. 1. మన ఆరంభానుభావములు 2. వాగారంభానుభావములు 3. బుద్ధ్యారంభానుభావములు.[3] మన ఆరంభానుభావములు స్త్రీలకు సంబంధించినవి. దీనికి 10 ఉపభేదములు: భావహావ హేలాశోభాకాంతి దీప్తి మాధుర్యప్రాగల్భ్య ధైర్యౌదార్యములు. వాణి ద్వారా ప్రకటింపబడునవి వాగారంభానుభావములు. ఇవి 11 భేదములు : ఆలాప ప్రలాప విలాప-అనులాప-అపలాప సందేశ-అతిదేశ నిర్దేశ-ఉపదేశ - అపదేశ వ్యపదేశములు. బుద్ధ్యారంభానుభావములు: రీతివృత్తి ప్రవృత్త్యాదులు

పై మూడు వర్గములే కాక శారదాతనయసింగభూపాలులు గాత్రారంభానుభావములను పేర చతుర్థభేదమును కల్పించిరి. దీనికి మరల రెండు ఉపభేదములు కలవు. 1. స్త్రీలకు చెందినవి. 2. పురుషులకు చెందినవి.

స్త్రీలకు సంబంధించినవానిలో లీలా విలాస విచ్ఛిత్తి విభ్రమ కిలికించిత మోట్టాయిత కుట్టమిత బిబ్బోక లలిత విహృతము లని పది గలవు.

1. దశరూపకము. IV - 3.
2, 3. రససిద్ధాంత్ - రసస్వరూప్ విశ్లేషణ్ : పుట 43.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పౌరుషగాత్రారంభానుభావములలో శోభావిలాసమాధుర్య ధైర్యౌదార్యలలితాదులు చేరును.[1]

ఈ వర్గీకరణను పరిశీలించినచో శృంగారరసమును దృష్టియందుంచుకొని చేసినట్లు స్పష్టమగుచున్నది. పై ఆలంకారికులు పేర్కొన్న నాయికానాయకుల మానసిక శారీరికానుభావములను అన్యులు నాయిక యొక్క హావములందును అలంకారములందును చేర్చిరి. నాయికకు చెందిన హావాలంకారములు విభావములందు చేరునా? అనుభావములందు చేరునా? యను ప్రశ్న అనంతరకాలమున వివాదమునకు దారితీసినది. ఈ వర్గీకరణము కేవలము శృంగారరసమును దృష్టియందుంచుకొని చేసినది కనుక అనుభావముల సామాన్యభేదముల నుండి వీనిని దూరముగా నుంచుటయే ఔచిత్య మనిపించుకొనును.

శృంగారలాక్షణికులు నాయికను ఆలంబనముగను, నాయకుని ఆశ్రయముగను భావించి నాయికాగతమైన భావాభివ్యంజకచేష్టలను ఉద్దీపనములనియు, నాయకగతమైన చేష్టలను అనుభావములనియు నిర్వచించిరి. దీనివలన నాయిక పురుషుని పాలిట క్రీడావస్తువుగ నిలిచిపోవుచున్నది. ఇది పాక్షికదృష్టికి ద్యోతకము. స్త్రీ యొక సౌందర్యప్రతిమ కాదు. ఆమెయందు సజీవము, పురుషుని కంటె సంవేదనశీలము, కోమలము అయిన హృదయ మున్నది. కనుక నాయికానాయకులు ఒకరి కొకరు ఆలంబనమును, ఆశ్రయమును అగుచున్నారు. కనుక భావాభివ్యంజకములైన చేష్టలు ఒకరి అనుభావములైన ఇంకొకరికి ఉద్దీపనవిభావములగుచున్నవి. హావములను నాయకుని దృష్ట్యా అలంకారములుగా భావించినను అవి భావసూచకము లగుటవలన అనుభావములందే చేర్చవలసివచ్చును.

1. రససిద్ధాంత్ కా పునర్వివేచన్ - డా॥ గణపతి చంద్రగుప్త - పుట 276.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాత్త్వికభావములు

మనస్సువలన ప్రభవించునది సత్త్వము. ఇది ఏకాగ్రమైన మనస్సు నుండి ఉత్పన్నమగును. మనస్సు సమాహితము కాకున్నచో రోమాంచ స్వేదాదులు స్వాభావికముగా కలుగజాలవు. వైవర్ణ్యాదుల అనుకరణము అన్యమనస్కతచే సలుప వీలులేదు. నాట్యప్రయోగసమయమున నాట్య ధర్మప్రవృత్తములైన సుఖదుఃఖాదిభావములు యథార్థరూపమగునట్లు సాత్త్వికభావముల ద్వారా ప్రదర్శింపవలెను. దుఃఖితుడు కానివాడు రోదనాత్మకమైన దుఃఖభావమును, సుఖము నెఱుగనివాడు హర్షాత్మక సుఖమును ప్రదర్శింపలేడు. సుఖదుఃఖితులగు నటులు రోమాంచాశ్రువు లను చక్కగా అభినయించుటయే యిట సత్త్వము.[1]

సాత్త్వికములు అనుభావములే యైనను సత్త్వప్రభవము లగుటచే భరతముని వీనిని వేరుగా పరిగణించెను. వ్యభిచారి ధర్మములు, అభి నయధర్మములు రెండును కలిగియుండుటచే నివి అభినయాదులకంటె వేరుగా పరిగణింపబడినవి.[2] సింగభూపాలుడు, శారదాతనయుడు భావము లన్నియు సత్త్వజములని ప్రతిపాదించి, సత్త్వమాత్రముచే సంబంధము కలవి కాన వీనికీ పేరు వచ్చినట్లు చెప్పిరి. సత్త్వగుణయుక్తమైన మనస్సువలన కలిగినవి సాత్త్వికభావములని సరస్వతీకంఠాభరణమున గలదు.[3] శృంగారప్రకాశమున సాత్త్వికములు బాహ్యవ్యభిచారులని పేర్కొనబడినవి. ఇవి ఇతర భావముల సహాయము లేకుండనే రసానుభ వము కలిగించు సామర్థ్యము కలవి.[4]

1. నాట్యశాస్త్రము : (శ్రీ బాబూలాల్ శుక్లా అనువాద సహితము) పుట 429.
2. వ్యభిచారివృత్తం చాభినయవృత్తం చోపజీవయ స్తితి పృథగభినయాదిభ్యో గణితాః. - అభినవభారతి : పుట 435.
3. స. కం. V - 20. 4. రత్నాపణము : పుట 160.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హేమచంద్రుడు సాత్త్వికవిషయమై క్రొత్త మార్గము త్రొక్కెను. వ్యభిచారిభావములతో వీనిని పోల్చుచు ఇట్లనెను :

"గ్లాన్యాలస్యశ్రమమూర్ఛాదులు కొన్ని బాహ్యకారణములవలన ఉత్పన్నమగును. సాత్త్వికభావములు ఎప్పటికిని ఆంతరికములు. కావున ఇవి సంచారులకంటె శ్రేష్ఠమైనవి. వీనికి రసములతోడ, విశేషించి శృంగారరసముతోడ అతిసమీపసంబంధమున్నది. రసముల విభావములే వీనికిని విభావములు.

సత్త్వమనగా ప్రాణము. స్థాయిభావము ప్రాణమువరకు చేరి అన్యరూపమును పొంది సాత్త్వికభావమని పిలువబడుచున్నది. ప్రాణమున పృథ్వీభాగము ప్రధానమైనచో స్తంభము, జలము ప్రధానమైనచో అశ్రువు, తేజస్సు ప్రధానమైనచో స్వేదము, తేజము తీవ్రతాశూన్యమగుటవలన వైవర్ణ్యము, ఆకాశభాగము ప్రధానమైనచో ప్రళయము, వాయువు మందమధ్యోత్కృష్టతల ఆవేశమున క్రమముగా రోమాంచ కంప స్వరభంగములు కలుగును. శరీరధర్మములైన స్తంభాది బాహ్యానుభావములే ఈ ఆంతరిక స్తంభాదులను వ్యక్తమొనర్చును."[1]

హేమచంద్రుని వివేచనపై అన్యశాస్త్రముల ప్రభావము అధికముగా కనిపించుట విశేషము. స్తంభాదులు ఆంతరికములని ప్రతిపాదించియు వాని బాహ్యాభివ్యక్తి నితడు ఒప్పుకొనుచునే యున్నాడు.

విశ్వనాథకవిరాజు సత్త్వమును స్వాత్మప్రకాశమని భావించెను. సత్త్వము ఆంతరధర్మము. దీనివలన సాత్త్వికభావములు ప్రకటింపబడును. కావున నివియు ఆంతరధర్మము కలవి. రసమును ప్రకాశింప

1. కావ్యానుశాసనము : పుట 145, 146.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జేయునవి కావున నివి అనుభవముల శ్రేణిలో చేరును. గోబలీవర్ద న్యాయానుసారము వీనిని వేరుగా వర్ణించిరి.

సాత్త్వికభావములు సుఖదుఃఖాదులకు అనుకూలములైనవి అగుటచే నిర్వేదాదులును సుఖదుఃఖాదులకు అనుకూలలక్షణము కలవియై సాత్త్వికములందు చేరవలసివచ్చును. 'సత్త్వ'శబ్దము ప్రాణివాచకము. జీవశరీరమని దీని యర్థము. జీవశరీరధర్మములే సాత్త్వికములని పిలువబడును. కావున నివి బాహ్యములు కాని ఆంతరములు కాజాలవు. ఈ కారణము వలననే వీనిని భావములనుట పొసగదు. పూర్తిగా శారీరకములైన అక్షిమర్దనాదులతో వీనికి గల భేదమును సూచించుటకై సాత్త్వికములను చేష్టలనియు, అక్షిమర్దనాదులను వికారములనియు పేర్కొందురు.[1] ఇది భానుదత్తుని మతము. ఇతడు 'జృంభ' యను క్రొత్త సాత్త్వికభావమును ప్రతిపాదించెను. ఇది ఆలస్యద్యోతకమగు అనుభావ మగుటచే సాత్త్వికములతోబాటు నిలువలేకపోయినది.

1. రసతరంగిణి : పుట 69.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసనిష్పత్తి

రసములేక విభావాదిసమస్తనాట్యాంగరూపమైన అర్థ మేదియు ప్రవర్తింప వీలులేదు.[1] రసములేక నాట్యమున ఆనందపూర్వకమైన ప్రయోజనము సిద్ధింపదు. రసాస్వాదనతత్పరులై ఆనందము ననుభవించు సామాజికులందు రసేతరమైన భావాద్యర్థము స్పష్టముగా గోచరింపదు. కావున నట సామాజిక వ్యాఖ్యాతల దృష్ట్యా రసము అత్యంతప్రధానమగుటవలన భరతుడు మొదట రసస్వరూపమును వివరింప బూనుకొనెను.

భరతముని ప్రతిపాదించిన రససూత్రమును ఆనంతరకాలికులగు ఆచార్యు లనేకులు తమతమ అభిమతానుసారము బహుముఖముల వ్యాఖ్యానించిరి. ఇట్టి విభిన్నములగు మతములను పదునొకండింటిని పండితరాయలు రసగంగాధరమున నిట్లు పేర్కొనెను.

అభినవగుప్త మమ్మటభట్టాదుల అభివ్యక్తివాదము
భట్టనాయకుని భుక్తివాదము
ప్రథమ నవ్యమతము
ద్వితీయ నవ్యమతము
భట్ట లోల్లటుని ఉత్పత్తివాదము
శ్రీశంకుకుని అనుమితివాదము
విభావాది సముదయవాది మతము
విభావాదిత్రయమున నేది చమత్కారమో అది రసమను మతము

1. న హి రసాదృతే కశ్చిదర్థః ప్రవర్తతే. నాట్యశాస్త్రము : పుట 238.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావ్యమానవిభావమే రసము
భావ్యమానమగు అనుభావమే రసము
భావ్యమాన వ్యభిచారియే రసము.

పండితరాజు మొదటి రెండు మతములను ప్రతిపాదించిన అభినవ గుప్త భట్టనాయకుల నామములను మాత్రము పేర్కొని తక్కినవారిని వదలివేసెను. అభినవగుప్త భట్టనాయకుల అభివ్యక్తివాద భుక్తివాదములు, ప్రథమ ద్వితీయ నవ్యమతములు రసగంగాధరమున విస్తృతముగా వివేచింపబడినవి. ఐదవ ఆరవ మతములు భట్టలోల్లట శ్రీశంకుకులవి. ఇవి మిక్కిలి సంక్షేపముగ ప్రతిపాదింపబడినవి. మిగిలిన ఐదు మతములు సూచనామాత్రములు. తొమ్మిది, పది, పదునొకండవ మతములు భరతసూత్రమునకు విరోధములు. ఈ మతములన్నియు నైతిహాసిక క్రమమున కాక వాని మహత్త్వక్రమమును బట్టి ప్రతిపాదింపబడినవి. చారిత్రికక్రమమున పరిశీలించినచో ఇందలి కొన్ని మతములు ధ్వనిపూర్వవర్తియుగమునకు చెందిన అలంకారవాదప్రాధాన్యకాలమున పొటమరించినవై యుండును.

ఈ వాదములకు ఆధారము ధ్వన్యాలోకలోచనమున కనిపించుచున్నది.[1] ఇన్ని మతవాదములకు దారి తీసినది అల్పాక్షరము విశ్వతోముఖ సారగర్భితము అయిన-

1. ...అపరే పునర్విభావానుభావమాత్రమేవ విశిష్టసామగ్ర్యా సమర్ప్యమాణం తద్విభావనీయానుభావనీయ స్థాయిరూప చిత్తవృత్త్యుచిత వాసనానుషక్తం స్వనిర్వృతి చర్వణావిశిష్టమేవ రసః. తన్నాట్యమేవ రసాః, అన్యే తు శుద్ధం విభావం, అపరే శుద్ధ మనుభావం, కేచిత్తు స్థాయిమాత్రం, ఇతరే వ్యభిచారిణం, అన్యే తత్సంయోగం, ఏకే అనుకార్యం, కేచన సకలమేవ సముదాయం రసమాహు రిత్యలం బహునా. —లోచనము 18౯.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తత్ర విభావానుభావవ్యభిచారిసంయోగాద్రసనిష్పత్తిః"

అను రససూత్రము. విభావానుభావవ్యభిచారిభావముల సంయోగము వలన రసము నిష్పన్నమగునని దీని యర్థము. ఇందలి 'సంయోగ' 'నిష్పత్తి' శబ్దముల యర్థము అస్పష్టముగా నుండుటచే అనంతరకాలికులగు లాక్షణికు లనేకులు వీనిపై గహనమగు శాస్త్రార్థము కావించిరి.

భరతుడు 'నిష్పత్తి' శబ్దము నిట్లు వ్యాఖ్యానించెను:

అనేకవిధములగు వ్యంజనములు, ఓషధులు, ద్రవ్యములు పరస్పరము కలియుటవలన భోజ్యరసము నిష్పన్నమగును. వ్యంజనములు, ఓషధులు సంయోగమగుటవలన షాడవాది రసములు సిద్ధమగును. ఇట్లే వివిధభావముల సంయోగమువలన స్థాయిభావములును రసత్వము పొందును.[1]

మూలమున నిట 'నిష్పత్తిర్భవతి', 'నిర్వర్త్యన్తే', 'ఆప్నువన్తి' అను పరస్పరసంబద్ధములైన మూడు క్రియలు ప్రయుక్తములైనవి. వీని ఆధారముగా 'నిష్పత్తి' యనగా ఏర్పడుట, అగుట, స్వరూపమును పొందుట. దీని సామాన్య కోశార్థము—నిస్ + పద్ (గతౌ) + క్తిన్ = నిష్పత్తి.

నిశ్శేషరూపమున స్థితిని పొందుట, అగుట, సంప్రాప్తించుట, అస్తిత్వమును పొందుట, సిద్ధి అని నిష్పత్తికి అర్థములు.

'సంయోగ' శబ్దము నింకను భరతు డిట్లు స్పష్టపరచెను:

నానావిధములగు వ్యంజనములచే సంస్కృతమైన అన్నమును భుజించుచు ప్రసన్నచిత్తులగువారు రసము నాస్వాదించి హర్షాదుల

1. నాట్యశాస్త్రము : పుట 282.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననుభవింతురు. ఇట్లే ప్రసన్నచిత్తులగు ప్రేక్షకులు వివిధభావముల చేతను, అభినయములచేతను, వ్యంజితములగు వాచికాంగిక సాత్త్వికాభినయములతో సంయుక్తములైన స్థాయిభావములను ఆస్వాదించి హర్షాదులను పొందుదురు.[1]

ఇందు నాట్యరసమునకు దృష్టాంతముగా పాకరసము గ్రహింపబడినది. పాకరసమున గుడాదిద్రవ్యములు, వ్యంజనములు, ఓషధులు, అన్నషాడవాదులు అను 4 పదార్థములు గలవు. గుడాదులు ద్రవ్యములు. ఏలకులు, మిరియాలు మున్నగునవి ఓషధులు. దధ్యాదులు వ్యంజనములు. వీనితో కలిసి అన్నము స్వాదిష్ఠమైన రసరూపమున పరిణమించును. ఇదేవిధముగా విభావానుభావ వ్యభిచారిభావము లను మూడు పదార్థములతో గలిసి స్థాయి భావము రసరూపమును పొందును.

భరతమతమున రసనిష్పత్తి యనగా రసోత్పత్తి యని అర్థము. "అథ కరుణో నామ...శాపక్లేశ ... ఉపఘాతజైర్విభావై రుత్పద్యతే" మున్నగు నాట్యశాస్త్రప్రమాణములవలన నిది స్పష్టమగుచున్నది.

భరతుని దృష్టి కేవలము అభినయపరమైనది. ఇతని రసనిష్పత్తి నాట్యగతమైన రసమును వ్యాఖ్యానించుట. నిష్పన్నమగు పాకరసమువలె నాట్యరసము కూడ అభినయమందలి ఏకదేశమున కేంద్రీకృతమైనది కాదు. వాసకతత్త్వములచే సమస్తనాట్యమున పరివ్యాప్తమైనది. ఈ రసవివేచన కావ్యముయొక్క పాఠ్యరూపమును ముందుంచుకొని చేసినదికాదు. కాపున "తన్నాట్యరసా ఇత్యభివ్యాఖ్యాతాః" అని వచించెను.

1. నాట్యశాస్త్రము : పుట 284.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాకరసాస్వాదనవలన కలుగు హర్షప్రాప్తికి ప్రసన్నమానసము కావలెను. దుఃఖము ననుభవించు మనస్సు స్వాదుభోజనము వలన సంతోషము పొందజాలదు. నాట్యరసాస్వాదమువలన హర్షము పొందవలె నన్నను ప్రేక్షకుని మనస్సు ప్రసన్నముగా నుండవలెను. భరతుడు సామాజికునియందు ఇట్టి విశేషయోగ్యత ఉండవలెనని భావించెను.

ప్రేక్షకుడు రసముల నాస్వాదించి హర్షాదులను పొందును. రసాస్వాదనము కారణము. హర్షాదులను పొందుట ఫలము. ప్రేక్షకుడు హర్షమాత్రమును పొందునని చెప్పక హర్షాదులనని భరతుడు వచించెను. భోజ్యపదార్థమున అనేకరసము లుండును. వాని మాధుర్య తిక్తాదుల కారణముగ ఫలరూపమైన అనుభూతియు వివిధము. అయినను వాని అనుభూతిలో హర్షముదే పైచెయ్యి. నాట్యరసాస్వాదనమునను రతిశోక విస్మయాది వివిధసన్నివేశము లుండును. వీనివలన ప్రేక్షకునకు సుఖ దుఃఖానుభూతులు కలుగవచ్చును. అయినను వీని యన్నింటిలో హర్షానుభవమే ప్రధానమని చెప్పవచ్చును. భరతుడు రసాస్వాదనవలన కలుగు అనుభవము తరువాతి దార్శనికవ్యాఖ్యాతలవలె విశుద్ధమైన ఆనందస్వరూపమని చెప్పలేదు.

రసాస్వాదజన్యమైన హర్షాదులను నాట్యశాస్త్రము దార్శనిక ఫక్కిలో వ్యాఖ్యానింపలేదు. మధురాదిరసములను రసనేంద్రియము ఆస్వాదించినటుల నాట్యరసమువలన కలుగు హర్షాదులను మానసేంద్రియము అస్వాదించును.[1] ఈ యనుభూతి మనోమయకోశమునకు సీమితమైనది. తరువాతివారగు అభినవగుప్తపాదాది దార్శనికులు ఈ యనుభవము ఆత్మానంద బ్రహ్మాస్వాదాత్మకమని వ్యాఖ్యానించిరి. భరతుడు దర్శనముల ఘర్షణలో చిక్కుకొనక చక్కని వ్యావహారిక శైలిలో రసనిష్పత్తి రసాస్వాదములను వివరించెను.

1. ఆస్వాదయన్తి మనసా తస్మాన్నాట్యరసాః స్మృతాః. (నాట్యశాస్త్రము).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరవర్తి కాలమున రససూత్రముపై అనేక వ్యాఖ్యానములు వెలువడి రససిద్ధాంతము వికాసము పొంద దొడగెను. అభినవభారతి యందు భట్టలోల్లటాదుల మతములు ఉద్ధరింపబడినవి. బౌద్ధమతశాఖలైన శూన్యవాద విజ్ఞానవాదాదుల ననుసరించియు వ్యాఖ్యలు వెలుపడినట్లు చెప్పబడుచున్నది. కాని దీని యుద్ధరణలైనను గ్రంథాంతరములందు మన దురదృష్టము కొలది లభించుటలేదు. అభినవుడు లోల్లటాదుల మతములను చారిత్రకక్రమమున నుద్ధరించుటచే రసస్వరూప నిర్వచనములు కాలక్రమమున నెట్లు పరిణతి పొందెనో మనకు స్పష్టమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్పత్తివాదము

అభినవభారతియందు మొట్టమొదట భట్టలోల్లటుని మతము వివేచింపబడినది. లోల్లటుడు 9వ శతాబ్దమునకు చెందినవాడుగా భావింపబడుచున్నాడు. కావ్యప్రకాశమున గల లోల్లటమతము మిక్కిలి సంక్షేపమై అభినవభారతితో కొలది భేదించుచున్నది. మమ్మటుడు మూలగ్రంథము నైన చూచియుండవలెను. లేక అభినవభారతి యుద్ధరణమునే ఆధారముగా గ్రహించి తనకాలమువరకు రసవిషయమై జరిగిన వికాసమును దృష్టియం దుంచుకొని అభినవుని వ్యాఖ్యను కొంత సవరించియుండవలెను.

అభినవభారతి యుద్ధరణను పరిశీలించిన క్రింది విషయములు తెలియవచ్చును.[1]

రసము నిష్పన్నమగుటలో విభావాదులు నిర్వహించు విధులను, అనుకార్యానుకర్తల పాత్రను భట్టలోల్లటుడు విపులముగ వ్యాఖ్యానించెను.

(*i*) సంయోగ మనగా భరతుడు రససూత్రమున వచించినట్లు స్థాయిభావముతో విభావాదుల సంయోగము.

(*ii*) స్థాయిభావమునకు ఆశ్రయము అనుకార్యులగు రామాదులు.

(*iii*) సీతాద్యాలంబనములు అనుకార్యుని చిత్తముననే స్థాయిభావమును ఉత్పన్నము చేయును. ఈ స్థాయిభావము వాసనారూపమున నుండును. విభావాదులు దానిని ఉద్బుద్ధము చేయును.

1. అభినవభారతి : పుట 442, 448.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(iv) అనుభావము లనగా రసజన్యములగు చేష్టలని యర్థము కాదు. ఇవి శృంగారరసమున నిమగ్నుడైన రాముని చేష్టలు కాక అనుపచిత స్థాయిభావములయు, వ్యభిచారిభావములయు అనువర్తిపికారములు. ఉపచితస్థాయిభావమునకు చెందినవి కావని దీని యర్థము. ఉపచిత స్థాయిభావమే రసము కావున దీని ననుసరించియుండు వికారములు కార్యములుగాని కారణములు కానేరవు. అనుపచితస్థాయిభావ ముల, వ్యభిచారిభావముల అనంతరము కలుగు వికారములు స్థాయిభావముల ఉపచయమునకు కారణములు.

(v) వ్యభిచారిభావములు స్థాయిభావములకు సహచారులు. స్థాయి, వ్యభిచారులు రెండును చిత్తవృత్త్యాత్మకములే యగుచో రతి నిర్వే దాది భిన్నచిత్తవృత్తులు ఒకేసారి మనస్సున నుండున దెట్లు ? అన్నచో వ్యభిచారిభావములు సంస్కారరూపమున స్థాయిభావ ముతో కూడియుండును. కాని యుగపత్స్థితిలో నుండవు. స్థాయి భావము వాసనారూపమున నున్నచో సంచారులు ఉద్బుద్ధరూప మున నుండును. ఇట్లీరెండింటి సహభావము సిద్ధించుచున్నది.

(vi) రసము ప్రధానముగా అనుకార్యునియందును, అనుసంధానబల మున గౌణరూపముగ నటునియందును ఉండును.

అభినవు ననుసరించి నటుడే అనుసంధానకర్త. అనుసంధానము నకు ఆరోపాభిమానాద్యనేకార్థము లున్నవి. స్థూలదృష్టితో చూచిన ఈ అర్థములం దంత భేదము కానరాదు ఇవి 'తాదాత్మ్యము'నకు చెందిన సూక్ష్మ భేదములు.

అభినవభారతియందలి లోల్లటమతమున సామాజికుని ప్రసక్తి లేదు. మమ్మటుడు 'తద్రూపతానుసంధానాన్నర్తకేఽపి ప్రతీయమానో రస ఇతి' యని సామాజికునకు గలుగు రసప్రతీతిని చెప్పెను. రామాద్యనుకార్యుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వరూపము ననుసంధానించుటవలన నటునియందు ప్రతీయమానమగు స్థాయిభావమే రసమగునని దీని యర్థము. రసప్రతీతి సామాజికునకు కలుగునని ఈ వాక్యానుసారము సిద్ధమగుచున్నది. ఇందు అనుసంధాన కర్త సామాజికుడు. అయినను 'అనుసంధానము' నటునకును అన్వయించును.

లోల్లటుని వాదమున కొన్ని ముఖ్యములగు లోపములున్నవి. సామాజికుడు రసానుభూతిని పొందు విషయమున కిందు ప్రాధాన్యము లేదు. సామాజికుడు రసానుభవము పొందువాడుగా కాక ప్రతీతికర్తగా ప్రతిపాదింపబడినాడు. రసము కేవలము విషయగతముగ నుండిపోయినది. విషయిపక్షము పూర్తిగా అనున్మీలితమైనది.

లోల్లటుడు రసమును లౌకికభూమికపై వ్యాఖ్యానించెను. లౌకికానుభూతికిని, రసానుభూతికిని గల భేదమును సూచింపలేకపోయెను. దీని వలన జనసామాన్యమున ఉద్బుద్ధములగు రత్యాదులుకూడ రసములని పిలుచుటకు అవకాశము కలిగినది రోహితాశ్వుని మృతకాయముపై బడి శోకించు చంద్రమతి కరుణరసము నాస్వాదించుచున్నదను ప్రమాదమున కితని మతము గురికావలసి వచ్చుచున్నది. కావ్యగతులగు అనుకార్యులకును, లౌకికులగు రామాదులకును మధ్య విభాజకరేఖ ఈ వాదమున కనిపింపదు.

అభినవుడు లోల్లటమతమును స్వయముగా ఖండింపక శ్రీశంకుకుడు ఖండించిన విధమును ప్రతిపాదించెను. శ్రీశంకుకుడు భట్టలోల్లటునకు విరుద్ధముగా ఎనిమిది ఆక్షేపములు చేసెను.[1]

ఇందలి మొదటి 6 ఆక్షేపములు 'స్థాయ్యేవ రసః' అనుటను నిషేధించునవి. తుది రెండు 'స్థాయ్యేవ ఉపచితో రసః'-ఉపచితస్థాయిభావమే

1. అభినవభారతి : పుట 445.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసము-అనుటను ఆక్షేపించునవి. స్థాయిభావముల అస్తిత్వము విభావాదుల సంయోగమునకు పూర్వము కేవలవిచారగతముగనే యుండును. వాని జ్ఞానము కలిగినను సాక్షాత్కారాత్మక, రసనాత్మకప్రతీతి కలుగదు. విభావాదుల సంయోగమున స్థాయిభావము తనస్వరూపమును పొందునే కాని రసరూపమును పొందదు. స్థాయిభావమున తారతమ్యము కలదు. తదనుభూతియందు మంద మధ్యస్థ తీవ్రతాభేదము లుండును. రసమున నిట్టి తారతమ్యభేద ముండదు. కావున స్థాయిభావమును రస మనుటకు వీలులేదు. ఇది మొదటి ఆరు ఆక్షేపముల సారాంశము.

మిగిలిన రెండింటి సారాంశ మేమన స్థాయిభావము సర్వత్ర ఉపచయము పొందదు. శోకము స్వాభావికముగనే ఉపచయముకాక అపచయము పొందును. కావున స్థాయిభావము ఉపచితమై రసమగు ననుట సిద్ధింపదు.

విశిష్టత:- శ్రీశంకుకుడు లేవదీసిన ఈయాక్షేపము లన్నియు అంగీకారయోగ్యములు కావు. స్థాయిభావమే రసరూపమున పరిణమించు నను సిద్ధాంతము భరతుడు ప్రతిపాదించినదే.[1] తర్వాతి లాక్షణికు లందరు దీని నంగీకరించిరి. నాట్యసూత్రముపై శాస్త్రీయపద్ధతిని వ్యాఖ్యానము వెలయించినవారిలో భట్టలోల్లటుడు మొట్టమొదటివాడు.

రసము నాట్యస్థానమున కాక అనుకార్యానుకర్తలయం దుండుననుట స్థాయివ్యభిచారిభావములు వాసనారూపమున నుండు ననుట ఇతని నూత్న దృక్పథమును చాటుచున్నవి. దీనివలన రసతత్త్వము మనస్తత్త్వోన్ముఖమైనది.

విభావానుభావవ్యభిచారులప్రక్రియను, తత్క్రమమును స్పష్టపరచుట, రససూత్రమందలి 'సంయోగ'మును ఉత్పత్తి, ప్రతీతి, ఉపచితి యను ప్రక్రియలలో విశ్లేషించుట ఇతని సూక్ష్మపరిశీలనకు నిదర్శనము.

1. నానాభావోపగతా అపి స్థాయినో భావా రసత్వమాప్నువన్తి - నాట్యశాస్త్రము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుకరణవాదము

శ్రీశంకుకుడు క్రీ. శ. తొమ్మిదవశతాబ్ది ఉత్తరార్థమువాడని ఐతిహాసికులు తలచుచున్నారు. ఇతడు నాట్యశాస్త్రవ్యాఖ్యాత యని అభినవభారతివలన తెలియుచున్నది. ఈ యాచార్యుడు న్యాయశాస్త్రము ననుసరించి సామాజికరసప్రతీతిని ప్రతిపాదించి దార్శనికభూమికపై రససిద్ధాంతమును వివేచించు పద్ధతిని ప్రశస్త మొనర్చెను. అభినవభారతి ననుసరించి ఇతనిమతము నిట్లు ప్రతిపాదింపవచ్చును.

నటునిద్వారా అనుకృతమైన అనుకార్యగతమగు స్థాయిభావమే రసము.[1] స్థాయిభావము రామాద్యనుకార్యులందే యుండును. నటుడు తన అభినయకౌశలముద్వారా స్థాయిభావమును అనుకరించుటవలన నితడు కూడ స్థాయిభావమును అనుభవించుచున్నట్లు తోచును.

విభావానుభావములు, వ్యభిచారిభావములు నాట్యమునందే యుండును కాని, స్థాయిభావము మాత్రము ఉండదు. శబ్దాదులచే దీని జ్ఞానము కలుగవచ్చును. కాని ప్రతీతి కలుగజాలదు. అభినయము ద్వారా ఇది అనుకరింపబడును. కావుననే భరతముని రససూత్రమున స్థాయిభావమును భిన్నవిభక్తియందైనను పేర్కొనలేదు. సామాజికుడు విభావాదిలింగముల ద్వారా నటునిచే అనుక్రియమాణులగు రామాదుల స్థాయిభావమును అనుమానించును.

1. అనుకరణత్వాదేవ చ నామాంతరేణ వ్యపదిష్టో రసః.........అనుకర్తృస్థత్వేన లింగబలతః ప్రతీయమానః స్థాయిభావః ముఖ్య రామాదిగత స్థాయ్యనుకరణ రూపః. —అభినవభారతి : పుట 446.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుకరణ ప్రక్రియ :- విభావాదులు అనుకరింపబడుటకు కావ్యము ఆధారము. రూపకమున చిత్రింపబడినట్లు నటుడు విభావాదులను అనుకరించునని తాత్పర్యము. నటుడు తాను అభినయకళయందు పొందిన శిక్షణ ననుసరించి అనుభావములను కృత్రిమములైన అనుభావముల ద్వారా వ్యభిచారిభావములను అనుసరించును. లోకానుభవమున హర్షచింతాదుల ననుభవించువారు ప్రకటించు ముద్రలను దృష్టియందుంచుకొని హర్షాదుల వాస్తవికానుభవము కలుగకున్నను కృత్రిమముద్రలను ప్రదర్శించి వ్యభిచారిభావములను నటుడు అభినయించునని దీని భావము. ఈ విభావానుభావవ్యభిచారిభావముల యభినయము అనుకర్త నైపుణ్యము కారణముగా కృత్రిమమయ్యును సహజముగా గోచరించును. 'విభావా హి కావ్యబలానుసంధేయాః' అనుటవలన అనుకార్యులు ఐతిహాసికులగు రామాదులుకాక కవి నిబంధించిన రామాదులని స్పష్టమగుచున్నది. ఈ కవినిబద్ధరామాదులే నటునకు అనుకార్యులు.

నటగతస్థాయిభావము[1] వాస్తవికమైనది కానప్పుడు ప్రేక్షకుడు అనుమానించునదియు మిథ్యాజ్ఞానమే కావలసివచ్చును. ఈ మిథ్యాజ్ఞానము ఆధారముగా ప్రేక్షకుడు పొందు రసాస్వాదనము వాస్తవికము కాదు కావున బౌద్ధదార్శనికుడైన ధర్మకీర్తి శ్లోకముల నాధారము చేసికొని శ్రీశంకుకుడు తన వాదమును సమర్థించుకొనెను.

మిథ్యాజ్ఞానమువలన కూడ సమ్యక్ జ్ఞానమువలన కలుగు ఫలము సిద్ధించుచున్నది. రెండుదిక్కులందు ప్రకాశమును విరజిమ్ము రెండు వస్తువులు కనిపించినవి. అందు ఒకటి మణి, రెండవది దీపము. ఈ రెండింటి విషయమై సమ్యక్ జ్ఞానములేని ఇరువురు దర్శకులు మణులని భావించి వానిని పొందవలెనని పరుగెత్తుదురు. వీరలిద్దరును మిథ్యాజ్ఞానము కల

1. అభినవభారతి : పు. 449.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారైనను అందొకడు మణిని పొందును రెండవవాడు విఫలుడగును. ఇందొకని మిథ్యాజ్ఞానము కూడ అర్థక్రియాక్షమ మైనది. ఇట్లే నటుడు రామరూపమున ప్రతీతమగుట మిథ్యావర్గమున చేరియు ఫలప్రాప్తికి హేతువగుచున్నది.

శంకుకుడీ కళాజన్యప్రతీతిని చిత్రతురగన్యాయముద్వారా ఇంకను స్పష్టముచేయ యత్నించెను. నటుడు వాస్తవముగా రాముడు కానందున నటునియందు కలుగు రామప్రతీతి యథార్థమైనది కాదు. నటునిపై రామత్వారోపము రజ్జుసర్పభ్రాంతివలె మిథ్యాజ్ఞాన మనుటకును వీలులేదు. నాటకము చూచినపుడు ముందు దర్శనమిచ్చునది నటుడా, రాముడా యను సందేహముకూడ సామాజికునకు కలుగదు. సంశయగ్రస్త హృదయము ఆనందము ననుభవింపజాలదు. ముందున్నవాడు నటుడే. 'ఇతడు రామ సదృశుడు' అను సాదృశ్యజ్ఞానముకూడ కలుగదు. కావున నిది సమ్యక్ మిథ్యాసంశయసాదృశ్యప్రతీతులకంటె విలక్షణమైనది. నిపుణుడైన చిత్రకారుని తూలికచే ఉన్మీలితమైన అశ్వచిత్రము సామాన్యప్రతీతిభేదముల కంటె భిన్నమైన ప్రతీతిని కలిగించును. నాట్యగతమైన ప్రతీతియు నిట్టి వైలక్షణ్యము కలది.

ప్రేక్షకునకు రసముతోగల సంబంధమును శంకుకు డిట్లు వివరించెను - నాట్యశాలయందు ప్రదర్శింపబడు హేతువులైన విభావముల ద్వారా, కార్యములగు అనుభావములద్వారా, సహచారుల వ్యభిచారిభావ ములద్వారా సామాజికుడు నటునిచే అనుక్రియమాణమై శృంగారాదిరస వ్యపదేశముపొందు రత్యాదిస్థాయిభావమును అనుమానించును.

అనుమానము పరోక్షజ్ఞానమేయైనను కావ్యసౌందర్యబలముచేనను వాసనాబలమునను అన్యానుమానవిలక్షణమై సహృదయుని రసచర్వణ యందు తోడ్పడుటను మమ్మటుడు స్పష్టపరచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీశంకుకమతము అభినవభారతి యుద్ధరణమున రత్యాద్యను కరణప్రక్రియకు ప్రాధాన్యమొసగి నటపక్షమున వివేచించుట కాననగును. కావున, అనుకరణవాదమని ప్రసిద్ధమైనది. మమ్మటాదులు సహృదయ పక్షమునకు ప్రాధాన్యమొసగి అనుమానప్రక్రియను వివేచించిరి కావున, ఇది అనుమానవాదమని పిలువబడినది.

విశిష్టత:- భట్టలోల్లటుడు అనుకార్యులగు రామాదులు రసమును ప్రత్యక్షముగ ననుభవింతురని చెప్పుటచే నాట్యగతభావమునకు, లౌకిక భావమునకు మధ్య భేదము గోచరింపదు. నాట్యగతభావము ప్రత్యక్షాను భూతికాక తదనుకరణాత్మకమైన అనుభూతి యని స్పష్టపరచి శ్రీశంకు కుడు ఈ రెండింటికిగల భేదమును చూపించెను.

లోల్లటుడు అనుకార్యుల విషయమై ఐతిహాసికులగు రామాదులు కవినిబద్ధులగు రామాదులు ఒకరే యను భ్రాంతిని కలిగింపగా నాట్య మందలి అనుకార్యులు కవినిబద్ధపాత్రములే యని శ్రీశంకుకుడు స్పష్ట పరచెను. లౌకికప్రతీతికంటె కళాత్మకప్రతీతి విలక్షణమైనదని నిర్ణయించి సాహిత్యక్షేత్రమున నితడు అలౌకికవాదమును సమర్థించెను.

ఖండనము:- ప్రేక్షకు ననుసరించియు, నటన ననుసరించియు, తత్త్వవివేకి ననుసరించియు స్థాయిభావానుకరణము సిద్ధింపదని భట్ట తౌతుడు శ్రీశంకుకుని అనుకరణవాదమును మిక్కిలి అభినివేశముతో ఖండించెను.[1]

నటుడు రాముని అనుకరించుచున్నా డనుటకు ప్రమాణము లేనందున ప్రేక్షకు డిట్టి అనుభవమును పొందజాలడు. అనుకరణ ప్రతీతికై అనుకార్యునియొక్కయు అనుకర్తయొక్కయు జ్ఞాన

1. అభినవభారతి : పు. 451-460.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మవసరము. రామాద్యనుకార్యులను చూచినవాడే వారల రూపవ్యవహారాదుల ననుకరింప గలడు. కావున రామాదులను చూచినవా డెవడు? లోకమందలి స్త్రీపురుషవ్యవహారమును చూచుటచే రతిప్రతీతి కలుగునట్లు నాట్యరంగమున స్త్రీపురుషుల కృత్రిమవ్యవహారమును చూచుటవలన ప్రేక్షకునకు అనుకరణాత్మక రతిజ్ఞానము కలుగు ననుట భ్రాంతియే. ప్రేక్షకుడు నటీనటుల వ్యవహారమును కృత్రిమమని భావించినచో నతనికి గలుగు రతియు భ్రమాత్మకమని తోచును. ఇది అనుకృతమైన రతి ప్రతీతి కాజాలదు. సామాజికుడు నటీనటుల వ్యవహారమును వాస్తవికమైనదని భావించినచో నతనిది వాస్తవికమైన రతిగనే కాని రత్యనుకరణముగ తోపదు. నటుడు నిజముగా క్రుద్ధుడు కాకున్నను క్రుద్ధుని వలె కనిపించును. కావున స్థాయిభావముయొక్క ఈ సాదృశ్యప్రతీతియే అనుకరణప్రతీతి యని వాదించినను సత్యము సిద్ధింపదు. ఎందుకనగా, సాదృశ్యప్రతీతి యని ఒప్పుకొన్నచో నటునివిషయమై సామాజికునకు భావావేశరహిత మగు ప్రతీతియే కలుగును. కావున ప్రేక్షకుని దృష్ట్యా స్థాయిభావముయొక్క అనుకరణము కుదురదు.

నటపరముగను స్థాయిభావానుకరణము సిద్ధింపదు. సదృశకరణము, పశ్చాత్కరణము అని అనుకరణమునకు రెండర్థములు. సదృశకరణ మను అర్థమును గ్రహించినచో మూలవ్యక్తిని చూడనిది అనుకరణము సాధ్యపడదు. పశ్చాత్కరణమను అర్థమును గ్రహించినచో నటుడే కాక రత్యాదుల ననుభవించువా డెవడైనను స్థాయిభావము ననుకరింపగలడు. దీనివలన లౌకికానుభూతియు రసము కాగలదు. నటుడు శోకాదిస్థాయిభావము నే సాధనము ద్వారా అనుకరించును? స్వీయశోకాదులవలన అని ప్రత్యుత్తరము. ఐనచో ఈ యనుకరణము ప్రత్యక్ష శోకాద్యనుభూతికంటె భిన్నమైన దెట్లగును? అశ్రుపాతమువలన శోకాదుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననుకరించునన్నను పొసగదు. అశ్రుపాతము అనుభావము కావున ఇది అనుభావానుకరణమే కాని స్థాయిభావానుకరణము కాజాలదు.

'అనుకరణము' తరువాత ఘటిల్లునది కావున అనుకరణప్రతీతి అను సంవేద్యమానతత్త్వము రసముయొక్క సద్యఃపరనిర్వృతి రూపము. కావున రసము అనుకరణాత్మక మనుటకు వీలులేదు.

'సప్తద్వీపానుకరణం నాట్యమ్' అని నాట్యశాస్త్రము చెప్పుటచే స్థాయిభావానుకరణము సంభవమైనను స్థాయిభావానుకరణమే రసమని చెప్పుటకు వీలులేదు. ప్రత్యక్షమైనదే చమత్కారకారకము. అనుమితి జ్ఞానము పరోక్షమైనది. సుఖాదుల ననుమానించినంత మాత్రమున సుఖము కలుగదు కావున అనుమితి చమత్కారము కాదు. రస మనుభూత్యాత్మకము కనుక అనుకరణాత్మక మనుమితిరూపము కాజాలదు.

పాశ్చాత్యసాహిత్యశాస్త్రమున అరిస్టాటిల్ ప్రతిపాదించిన **Theory of Imitation** (అనుకరణ సిద్ధాంతము)సుప్రసిద్ధమైనది.బుచర్ మున్నగు కళావిదులు ఈ సిద్ధాంతమును మిక్కిలి అభినివేశముతో సమర్థించుచు వచ్చిరి. శ్రీశంకుకుడు ప్రతిపాదించిన అనుకరణవాదము అప్పటి దేశకాలపరిస్థితుల ననుసరించి అతితీవ్రమైన ఖండనకు గురియైనది. తరువాత దీని నెవ్వరును సమర్థింప యత్నింపలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాంఖ్యమతము

రసమునకు చెందిన విషయసామగ్రి యగు విభావానుభావవ్యభిచారి భావములు బాహ్యములైనవే. ఇవి ప్రాకృతికపదార్థములు కనుక సత్త్వ రజస్తమోరూపమైన ప్రకృతివలెనే సుఖదుఃఖమోహములను కలిగించు శక్తి గలవి విభావాదిబాహ్యవిషయసామగ్రి ప్రాకృతమైనది కనుక రసముకూడ ప్రాకృతికమైనదే; అనగా సుఖదుఃఖమోహాత్మకమే.[1] ఈ సామగ్రియందు విభావములు పప్పు మున్నగు వ్యంజనముల స్థానమున నుండదగినవి. అనుభావవ్యభిచారిభావములు వీనిని సంస్కరించునవి. విభావాదులే అనుభావవ్యభిచారిభావములచే సంస్కరింపబడి రసరూపము పొందును.

ఈ ప్రతిపాదన "స్థాయిభావాన్ రసత్వ ముపనేష్యామః" అను భరతమతమునకు భిన్నముగా నున్నదని సాంఖ్యవాది తెలిసికొనియే 'స్థాయిభావము రసత్వము పొందు' ననుటను ఔపచారికముగా భావించి తన మతమును సమర్థించుకొన యత్నించెను. రత్యాదిస్థాయిభావములు రసముయొక్క బాహ్యవిషయసామగ్రి యగు విభావములవలన ఉత్పన్నము లగును. ఇవి ఆంతరికములు, సుఖదుఃఖమోహాత్మకములు. పై రస సామగ్రిని దర్శించుటవలన సామాజికుని చిత్తమున రత్యాదిస్థాయి భావములు జనించును. ఇవి ఉత్పాదకసామగ్రివలెనే సుఖదుఃఖమోహాత్మకములు. స్థాయిభావములు రసమునకు ఆధారరూపములు కావు; ప్రభావరూపములు. రసము భావరూపము కాక పదార్థరూపము. దీని అనుభూతి ఆనందమయము కాక సుఖదుఃఖమోహాత్మకము.

1. యేన త్వర్థ్యధాయి సుఖదుఃఖజననశక్తియుక్తా విషయసామగ్రీ బాహ్యైవ, సాంఖ్య దృశా సుఖదుఃఖస్వభావో రసః....- అభినవభారతి : పుట 461.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట సంయోగమున కర్థము విభావాదులతో అనుభావవ్యభిచారి భావముల సంస్కారకసంస్కార్యసంబంధము. నిష్పత్తి యనగా సృష్టి. ఇది సాంఖ్యుల సత్కార్యవాదానుసారము విద్యమానతత్త్వములు నవీన రూపమున పరిణమించుట. అభావమునుండి భావమును కల్పించుట కాదు. ఉదా:- తిలలయందు మొదటినుండి యుండు తత్త్వమే తైలరూపమున పరిణమించును.

ఈ మతానుసారము రసము వస్తుపరముగా స్థూలముగా వివేచింప బడినది. భావతత్త్వమునకు ఇందు ప్రాధాన్యము లేదు.రంగమున ప్రదర్శిత మగు బాహ్యాభినయము మాత్రము రసముగా భావింపబడినది. చింతాది వ్యభిచారులును అభినీతములై దృశ్యరూపము పొందును. స్థాయిభావము రసమున కాధారమని చెప్పకుండుటచే నిది భరతమతమునకు విరుద్ధ మైనది.

ప్రేక్షకులకు నాటకదర్శనమువలన వారి వారి ప్రకృతుల ననుస రించి సుఖదుఃఖమోహానుభవము కలుగును. కావున, నిత్యజీవితానుభవ మునకు, కళానుభూతికిని మధ్య భేదము గోచరింపదు.

భోక్త యగు సామాజికుని స్థితి యెట్టిది ? విభావాదిసామగ్రిచే సామాజికు డెట్లు రసానుభూతి పొందును? అతని అంతకరణమందలి సత్త్వరజస్తమములు రసానుభూతిలో ఏ యనుపాతమున నుండును ? సత్త్వ మెట్లు ఉద్రేకము పొందును ? రసానుభూతి సుఖాత్మకమగున దెట్లు? లోకానుభూతికి, కావ్యానుభూతికి గల భేద మేమి ? అంతఃకరణ మునకు పురుషుని చైతన్యమునకు రసానుభూతియందు గల సంబంధ మెట్టిది?- మున్నగు సమస్యలను సాంఖ్యదర్శనదృష్ట్యా పరిశీలింపనందున ఈ మతమున వివేకబలము కొరవడినది. భట్టనాయకు డీ ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసగి రసమార్గమును ప్రశస్త మొనర్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భుక్తివాదము

భుక్తివాదమును ప్రతిపాదించిన భట్టనాయకుడు ధ్వనికారుని తరువాతివాడు. పదియవశతాబ్దమువాడని కొందరి అభిప్రాయము. మొదట నితడు లోల్లటాదుల మతములను ఖండించి తన సిద్ధాంతమును వివరించెను. ధ్వనిసిద్ధాంతమును కూడ నీతడు అంగీకరింపలేదు.

రసవిషయమై ప్రతీతివాదము, ఉత్పత్తివాదము, అభివ్యక్తివాదము భట్టనాయకునకు పూర్వము ప్రచలితమై యుండినవి. వీని నితడు పూర్వపక్షము చేసి క్రమముగా ఖండించెను.[1]

రసప్రతీతి పరగతమా? స్వగతమా ? పరగత మనగా అనుకార్యులగు రామాదులకును, నటులకును గలుగు ప్రతీతి. రసప్రతీతి పరగత మగుచో సామాజికునకు దానితో నేమి సంబంధము? ఇది సామాజికునకు కలుగు స్వగతప్రతీతి యని భావించినను పొసగదు. ప్రతీతి ప్రత్యక్ష మనియు, పరోక్ష మనియు రెండు విధములు. రసము ప్రత్యక్షప్రతీతి యగుచో కరుణాదిరసములందు నాయికానాయకులకు కలుగు శోకమును సామాజికుడు గూడ అనుభవింపవలసి వచ్చును. శృంగారాదిరసములందును నాయికానాయకుల ప్రేమకలాపసాక్షాత్కారము వలన సహృదయుని మనస్సున లజ్జాజుగుప్సాదు లుదయించి తన్మయత్వస్థితి తొలగిపోవును. తన్మయత్వము లేక రసానుభూతి కలుగజాలదు. నాటకదర్శనమువలన సామాజికునకు శోకలజ్జాదులు అనుభవమునకు వచ్చుట లేదు కదా.[2]

1. భట్టనాయకస్త్వాహ - రసో న ప్రతీయతే నోత్పద్యతే నాభివ్యజ్యతే.
2. స్వగతత్వేన హి ప్రతీతౌ కరుణే దుఃఖిత్వం స్యాత్. న చ సా ప్రతీతి ర్యుక్తా.

—అభినవభారతి : పుట 462

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీనికి కారణములు చూపవచ్చును. శోకమును, సంభోగాది సుఖమును అనుభవించు వాస్తవికులగు సీతారామాదులు ప్రేక్షకునకు సాక్షాత్కారము కారు. వారు రసమునకు విభావములు కారు. వారల కల్పనాత్మకరూపములే రసమునకు విభావములు. కావున ప్రత్యక్ష ప్రతీతి ద్వారా కలుగు దుఃఖమువలన దుఃఖము, రత్యాదులవలన లజ్జాదులు ఉదయింప వీలులేదు. కారణమే వాస్తవము కానప్పుడు కార్యము వాస్తవ మెట్లగును?

ప్రేక్షకునకు తన ప్రియురాలి స్మృతి కలుగుటవలన రసప్రతీతి కలుగునని ప్రత్యుత్తర మొసగవచ్చును. కాని ఇదియు పొసగజాలదు. దీనివలన సమాహితమనస్కత నశించును. అవివాహితులగు ప్రేక్షకులకు ప్రియాస్మరణము అసంభవము కదా!

కావ్యగతవిభావములైన సీతాపార్వత్యాదులయెడ సామాజికునకు పూజ్యబుద్ధి యుండును. వారలు అసాధారణస్త్రీలు కావున వారల విష యమై రతిభావము కలుగుటకు వీలు లేదు.

అలౌకికకార్యముల విషయము కూడ ఇంతియే. అలౌకికములు, అసాధారణములు అగు హనుమత్సముద్రలంఘనాదుల ప్రతీతియు సహృ దయునకు కలుగజాలదు. దేవతాద్యలౌకికపాత్రల సాధారణీకరణము అసంభవము. కావున ప్రత్యక్షప్రతీతి కుదురదు.

శబ్దార్థజ్ఞానము, స్మృతి యని పరోక్షప్రతీతి ద్వివిధము. అర్థబోధ మాత్రమున ఆస్వాదము కలుగదు కాన శబ్దార్థజ్ఞానముద్వారా సాక్షాత్కా రాత్మకమైన అనుభూతి కలుగజాలదు. ప్రత్యక్షముగ కనిపించునదే స్మృతికి వచ్చును కావున, స్మృతికల్పనము కూడ సార్థకము కాజాలదు. అశోకవనమున శోకతప్తయైన సీతనైనను, సీతావియోగతప్తుడైన రాము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నైనను మనము చూడని కారణముగ వారలు స్మృతికి వచ్చుట అసంభవము ఇట్లు పరోక్షప్రతీతియు సిద్ధింపదు.[1]

ఉత్పత్తివాదముకూడ పైయుక్తులద్వారా ఖండింపబడును.

అభివ్యక్తివాదనిరాసమునను స్వగతత్వపరగతత్వముల ప్రశ్న ఉదయించును. పూర్వస్థితమైన రసము అనుకార్యునియందును, నటుని యందును అభివ్యక్త మగు నన్నచో సహృదయునకు దానితో సంబంధమే యుండదు. సామాజికుని మానసమునందే రసాభివ్యక్తి కలుగు నన్నచో విభావాదిరూపమగు అభివ్యంజనకారణముల న్యూనాధిక్యము వలన రసాభివ్యక్తియందును తారతమ్యము కల్పింపవలసివచ్చును. అభివ్యంజకములగు దీపాదుల ప్రకాశము ప్రదీప్తమగుచో ఘటాదులు చక్కగా వ్యక్తమగును. ప్రకాశము మందగించినచో పదార్థములు బాగుగా వ్యక్తముకావు. కావ్యమునందును అభివ్యంజకములగు విభావాదుల తారతమ్యము వలన రసాభివ్యక్తియందు తారతమ్య మేర్పడును. దీనివలన రసముయొక్క అఖండత్వమునకు బాధ కలుగును కావున, అభివ్యక్తి వాదము నిలువజాలదు.

పరగతత్వాది ప్రతీతిని భట్టనాయకుడు నిరసించుటవలన భట్టలోల్లట శ్రీశంకుకుల మతములు ఖండితములైనవి. పరగత ప్రతీతి యనగా అనుకార్యులగు రామాదులందును, నటులందును రస ప్రతీతి. ముఖ్యముగా రసము అనుకార్యునియం దని లోల్లటుడును, నటునియం దని శ్రీశంకుకుడును వచించిరి.

1. సీతాదేరవిభావత్వాత్, స్వకాంతాస్మృత్యసంవేదనాత్, దేవతాదౌ సాధారణీకరణాయోగ్యత్వాత్, సముద్రలంఘనాదే రసాధారణ్యాత్, రామస్య స్మృత్యనుపలబ్ధత్వాత్......

—అభినవభారతి : పుట : 462 463

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభివ్యక్తివాదఖండనము ద్వారా ధ్వనిసిద్ధాంతము నిరసింపబడినది.

సిద్ధాంతము :- భట్టనాయకుడు రసవిషయమై పూర్వసిద్ధాంతములను అంగీకరింపక నూత్నముగా భుక్తివాదమును ప్రతిపాదించెను. ఈ సిద్ధాంతమును సమర్థించుటకై ప్రసిద్ధమైన అభిధావ్యాపారముతో బాటు భావకత్వ భోజకత్వ వ్యాపారములను క్రొత్తగా కల్పించెను.

(*i*) అభిధావ్యాపారమువలన కావ్యమందలి శబ్దార్థజ్ఞానము కలుగును. ఈ అభిధ ఇతిహాసపురాణములందును, శాస్త్రములందును, కావ్యములందును సమముగా వ్యాపించియుండును.

(*ii*) భావకత్వవ్యాపారము[1] : భట్టనాయకుడు వ్యంజనాశక్తిని ఒప్పుకొనకున్నను సామాన్యభాషకును, భావప్రవణమైన శైలికిని గల భేదమును చక్కగా తెలిసినవాడు కావున కావ్యనాట్యములందే భావకత్వ వ్యాపార ముండునని చెప్పెను. కావ్యమందలి దోషాభావము, గుణాలంకారసద్భావము నాటకమందలి చతుర్విధాభినయము శాస్త్రాదులకంటె విలక్షణమైన ప్రభావమును కలిగించును. శబ్దార్థమువలన అభిధద్వారా శాస్త్రములందు అర్థజ్ఞానము మాత్రము కలుగగా భావకత్వవ్యాపారము వలన క్రింది విశేషములు ఉత్పన్న మగును.

సహృదయుని చిత్తము వ్యక్తిగతరాగద్వేషములవలన జనించు అజ్ఞానమునుండి విముక్తమగును. ఆనందానుభూతిని నిరోధించుటలో ప్రముఖములైన స్వపరతటస్థభావములు అట్టి సమయమున నుండవు.

1. తస్మాత్ కావ్యం దోషాభావగుణాలంకారమయత్వలక్షణేన, నాట్యే చతుర్విధాభినయరూపేణ, నిజనిబిడమోహసంకటతానివారణకారిణా, విభావాదిసాధారణీకరణాత్మనా అభిధాతో ద్వితీయేనాంశేన భావకత్వవ్యాపారేణ భావ్యమానో రసః.
అభినవభారతి : పుట 465.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభావాదుల దేశకాలబద్ధమైన అసాధారణత్వము తొలగిపోయి సాధారణీకరణము జరుగును. స్థాయిభావము భావితమై రసత్వమును పొందును. ఇదియే రసనిష్పత్తి.

నిష్పత్తి యనగా స్థాయిభావము భావితమగుట. పై వివేచనవలన భావకత్వవ్యాపారమున రెండు ప్రక్రియలు కలవని తెలియుచున్నది. (అ) కావ్యపక్షము (ఆ) సహృదయపక్షము. శబ్దార్థములు దోషములేనివై గుణాలంకారయుక్తమై యుండుట- అనగా వ్యక్తిబద్ధమైన ప్రత్యక్షప్రతీతి కల్పనకు విషయమై, భావితమై - స్వతంత్రమై - విభావాదికావ్యసామగ్రి యంతయు సాధారణీకృతమగుట. ఇది కావ్యపక్షము. దీని పరిణామముగ సహృదయుని చిత్తము స్వపరతటస్థాదిభేదశూన్యమై వ్యక్తిగతరాగద్వేషములనుండి విముక్తి పొందును. ఈ ద్వివిధప్రక్రియాఫలముగ సహృదయుని స్థాయిభావము భావితమై రసరూపమున పరిణమించును.

(*iii*) భోజకత్వవ్యాపారము : ఈ వ్యాపారముద్వారా భావకత్వవ్యాపారమువలన నిష్పన్నమైన రసమును సహృదయుడు భోగించును. ఈ భోగము ప్రత్యక్షపరోక్షలౌకికానుభవమునకంటె విలక్షణమైనది. ఇట్టి సమయమున సత్త్వోద్రేకము కలుగుటవలన సహృదయుని చిత్తము చైతన్యప్రకాశముచే పరిపూర్ణమై ఆనందమున తేలియాడును. అయినను చిత్తము ఇట్టి స్థితిలో రజస్తమోగుణముల కలయికచే ద్రుతివిస్తారవికాసలక్షణము కలదగును. ఇది నిజసంవిద్విశ్రాంతి-ఆత్మసాక్షాత్కారమందలి యవస్థ రజస్తమోగుణస్పర్శ యుండుటచే బ్రహ్మసాక్షాత్కారాత్మకము కాక బ్రహ్మాస్వాదసహోదరము.

ఈ రసము ఆస్వాద్యము = ఆస్వాదింపదగినది కాని ఆస్వాదరూపము కాదు. భావితమైన సహృదయుని స్థాయిభావము రసము కాగా దాని నతడు ఆస్వాదించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు రసము, ఆనందము ఒకటి కావు. వీనికి అభేదసంబంధము లేదు. కారణకార్యసంబంధము కలదు. అభినవాదులు రసమును ఆస్వాద రూపముగ భావించి రసమునకు ఆనందమునకు భేదము లేదని సిద్ధాంతీ కరించిరి.

విశిష్టత :-

(*i*) అనుకార్యానుకర్తృనిష్ఠమని భట్టలోల్లటాదులు స్థాయిభావమును విషయగతముగ ప్రతిపాదించిరి. నాట్యగతమైన స్థాయిభావమును సహృదయుడు ఆస్వాదించునని వీరి మతము. భట్టనాయకుడు స్థాయిభావము భోగింపబడునని చెప్పినను అది విషయగతము కాదు. వ్యక్తిగతరాగ ద్వేషములవలన విముక్తుడైన సహృదయుడు సాధారణీకృతమైన స్వీయ స్థాయిభావమును-రసమును-ఆస్వాదించుటచే విషయియైన సహృదయుని స్థాయిభావమే రసమగుచున్నది.

(*ii*) అభిధాభూమికపై సీతాదులు సామాజికులకు విభావములు కారనియు, సముద్రలంఘనాదులు అసాధారణము లనియు, దేవతాదుల సాధారణీకరణము అసంభవమనియు ఖండించి భావకత్వవ్యాపారమును ప్రతిపాదించి తద్ద్వారా సహృదయుని చిత్తము వ్యక్తిగతరాగద్వేషాదుల నుండి విముక్తమగుటను విభావాదుల దేశకాలబద్ధమైన అసాధారణత్వము తొలగుటను సిద్ధపరచి సాధారణీకరణమును సిద్ధాంతీకరించెను.

(*iii*) రసాస్వాదస్వరూపమును గూర్చి తాత్త్విక వ్యాఖ్యానము కావించినవారిలో మొట్టమొదట నెన్నదగినవాడు భట్టనాయకుడు. భరతాది పూర్వాచార్యులు హర్షాహ్లాదప్రీతిచమత్కారాదిశబ్దముల ప్రయోగించుచు వచ్చిరే కాని, ఆస్వాదస్వరూపము నిదివర కెవ్వరును విశ్లేషించి యుండ లేదు. భట్టనాయకు డీ విషయమున సఫలప్రయత్ను డయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(iv) రసాస్వాద మనగా చిత్తము ఆత్మయందు విశ్రమించుట, సత్త్వోద్రేకము వలన రజస్తమములు శమించినను తదనువేధ కారణముగ రసము బ్రహ్మాస్వాదసవిధమే కాని బ్రహ్మాస్వాదము కాదనుట, ఆత్మానందరసానందముల సామ్యవైషమ్యముల స్పష్టపరచుటవంటి రసాస్వాద స్వరూపనిర్ణయములు భట్టనాయకుని అనంతరమును సమ్మానపాత్రము లగుచు వచ్చుచున్నవి.

(v) భట్టనాయకుడు రసము ఆనందస్వరూపమే యని శాస్త్రసమ్మతముగ సమర్థించి ఆత్మవిశ్రాంతి, సాధారణీకరణ సిద్ధాంతముల ద్వారా కరుణభయానకాది రసముల ఆనందాత్మకత్వమును సిద్ధపరచి సాహిత్యశాస్త్రేతిహాసమున అపూర్వమగు స్థానము నలంకరించెను.

అభినవుని ఆక్షేపణ :

(i) రసమునకు, రసభోగమునకు గల భేదము నభినవగుప్తపాదుడు అంగీకరింపలేదు. భావితస్థాయిభావము రసమను భట్టనాయక మతమునకు వీతవిఘ్నప్రతీతిగ్రాహ్యమగు స్థాయిభావమే రస మను అభినవుని మతమునకు భేదము లేనందున నిది ఆక్షేపణకు గురికాలేదు. రసము ఆస్వాదరూపము. ఆస్వాద్యము కాదు. రసము, రసభోగము వేరనుట భట్టనాయకుని కల్పనయే కాని వాస్తవము కాదనెను.

(ii) ప్రతీతికిని, భుక్తికిని భేదము కల దనుట అసంగతము. భుక్తి యనగా ప్రతీతియే. ప్రతీతి కానిది యే వ్యవహారముకూడ సాగదు. కావున రసప్రతీతిని ఖండించి రసభుక్తిని సమర్థించుట హేతుబద్ధము కాదు.

(ii.) భోగ మనగా సత్త్వోద్రేకస్థితిలో ప్రకాశానందమయమైన ఆత్మయందు చిత్తము విశ్రమించుట. ఈ స్థితియందు రజస్తమముల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్పర్శ కారణముగ చిత్తమున ద్రుతివిస్తారవికాసప్రవృత్తులు ఉండునని భట్టనాయకుడు. అభినవుడు రసభోగమున చిత్తమున ద్రుతివిస్తారవికాస రూపమైన లక్షణత్రయము మాత్రమే యుండు ననుటను తిరస్కరించి రస సంఖ్యానుసారము రసప్రతీతులు పెరుగుచుండు ననియు, రజస్తమో గుణముల అనుపాతభేదముచే ప్రతి భావానుభూతియందును చిత్తదశలు వేరు వేరుగానుండుటవలన రసాస్వాదనమున చిత్తమున ద్రుతివిస్తారవికాస రూపమైన దశలు మాత్రమే యుండుననుట అసంగత మని వచించెను.

(iv) రసవిషయమై ఉత్పత్త్యభివ్యక్తుల నంగీకరింపకున్నచో అది నిత్యపదార్థమో, అసత్పదార్థమో కావలసి వచ్చును. ఎందుకనగా నిత్య పదార్థమగుచో ఉత్పత్తి కాదు. అది స్వతస్సిద్ధము. అసత్పదార్థమైనచో అభివ్యక్తి కాజాలదు. సత్పదార్థమైనచో అభివ్యక్తము కావలెను. అసత్ప దార్థమైనచో ఉత్పత్తి కావలెను. ఉత్పత్త్యభివ్యక్తుల రెంటిని నిషే ధించినచో రసమునకు అస్తిత్వమే యుండదు.

(v) భావకత్వభోజకత్వకల్పన అప్రామాణికము. ప్రమాణసిద్ధ మైన వ్యంజనవల్లనే పీని ప్రక్రియ నెరవేరుచున్నది.[1]

1. అభినవభారతి : పుట 465-467.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభివ్యక్తివాదము

రసతత్త్వవిదులలో అగ్రగణి యైన అభినవగుప్తపాదుడు భట్టలోల్లటాదిమతములను తాను పరీక్షించిన విధమును ఖండనముగా భావింపక తన్మతపరిశోధనముగా తలచెను దీనికి కారణము రసతత్త్వము ఆమ్నాయ సిద్ధమైనది. ఇది ఖండిత మగునది కాదు. రసతత్త్వముయొక్క యథార్థ ప్రామాణికస్వరూపము ఈ పరిశీలనము వలన వ్యక్తము కాగలదు. వేరు వేరు ఆచార్యులు ప్రతిపాదించిన మతములు రసవిషయమును దర్శింపబోవు మార్గమున సోపానములవలె సహకరించునవి. పూర్వాచార్యుల సిద్ధాంతములందు సమన్వయము సాధించి సంగతి కూర్చుటలోనే మౌలిక సిద్ధాంతమును ప్రతిపాదించిన ఫలము లభించును-అని నిర్ణయమునకు వచ్చిన అభినవగుప్తుడు వ్యంజనాముఖమున రససిద్ధాంతమును సుప్రతిష్ఠితము చేసి నూత్నసిద్ధాంతప్రవర్తకులను మించిన గౌరవప్రతిష్ఠలకు పాత్రుడయ్యెను.

ధ్వన్యాలోకలోచనము, అభినవభారతి వ్యాఖ్యానము ఆధారముగా అభినవుని మతము నిట్లు వ్యక్తీకరింపవచ్చును:[1]

(1) లోకమున రత్యాదిస్థాయిభావములకు కారణములు, ద్యోతకములు, పోషకములు కావ్యనాటకములందు విభావములు, అనుభావములు, వ్యభిచారిభావములుగా పేర్కొనబడును. కావ్యనిబద్ధము లగుటవలన నివి కారణకార్యాదిసంబంధమువలన వైదొలగి లౌకికరూపము నశించి అలౌకికరూపము ధరించును.

1. అభినవభారతి : పు. 470-473.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) నాటకమునందలి గీతవాద్యలాస్యాదులవలనను, చతుర్విధాభినయము వలనను, కావ్యమందలి గుణాలంకారాది సౌందర్యమువలనను, నటనైపుణ్యము వలనను శకుంతలాదుష్యంతాదుల దేశకాలవ్యక్తివిశేషబద్ధమైన అసాధారణలౌకికరూపము నశించి సాధారణీకరణము జరుగును.

(iii) కావ్యానుశీలనాభ్యాసము వలనను, చతుర్విధాభినయాత్మకమైన నాట్యప్రేక్షణమువలనను విశదీభూతమైన సహృదయుని మనోదర్పణము వర్ణనీయమున తన్మయత్వము పొందును. దేశకాల స్వపరశత్రుమిత్రవ్యక్తిగత రాగద్వేషాదులవలన విముక్తములై రత్యాదిభావములు ఆస్వాదయోగ్యము లగును. ఇట్లు ఆస్వాద్యమగు భావమే, తత్సుఖమయ ప్రతీతియే రసము.

(iv) లౌకికానుభూతియందు దేశకాలబంధములు, వైయక్తిక రాగద్వేషములు తన్మయత్వమునకు అవరోధములై విఘ్నములుగ పరిణమించును. రస మట్టిది కాదు. సర్వథా ఆస్వాదాత్మకము, వీతవిఘ్నప్రతీతిగ్రాహ్యము అగు భావమే రసము. సుఖమయప్రతీతియే రసమైనను, సుఖమయప్రతీతికి విషయమైన సాధారణీకృతభావము కూడ రసమని పిలువబడును.

(v) రసాస్వాదమున ఆత్మ పూర్తిగా ఉపేక్షింపబడదు, విశేషముగా ఉల్లేఖింపబడదు. సహృదయుని ఆత్మకే రసప్రతీతి కలిగినను అట్టి ప్రతీతి వైయక్తికము కాదు.

(vi) స్థాయిభావములు సంస్కారరూపమున సహృదయుని చిత్తమున నుండును. సంస్కారరూపమున నుండుటచే నివి యన్నియు సమానములు. అనాదివాసనా చిత్రితమయిన చిత్తముగల సామాజికులందు ఈ వాసన యొకే తీరుగ నుండును. కావ్యనాట్యములందలి విభావముల కారణముగ స్థాయిభావము అభివ్యక్తమై రసరూపమున పరిణమించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(vii) కావ్యాత్మకశబ్దమువలన సహృదయునకు వాచ్యార్థముకంటె విశిష్టమగు వ్యంగ్యాత్మకమైన అర్థప్రతీతి కలుగును. ఈ ప్రతీతి వాక్యమందలి దేశకాలాదివిభాగమునకు కట్టుబడని సాధారణీకృతము, సాక్షాత్కారాత్మకము అగు ప్రతీతి.

(viii) శబ్దార్థములందు గుణాలంకారములు ఉచితరీతిని కలిగియుండుటయే ఈ వైశిష్ట్యమునకు కారణము. భట్టనాయకుడు దీనిని భావకత్వవ్యాపారమునకు అంగముగా భావించెను. ప్రతివ్యాపారమునను కరణము, ఫలము, ఇతికర్తవ్యత అను మూడంగము లుండును. ప్రస్తుత వ్యాపారమునకు ఫలము సాధారణీకరణము. ఉచితగుణాలంకారసమావేశము ఇతికర్తవ్యత. శబ్దార్థముల వ్యంజనాశక్తి కరణము. ఇట్లు భావకత్వవ్యాపారమునకు ప్రాణము వ్యంజనయే కావున, భావకత్వ వ్యాపారకల్పన క్రొత్తగా చేయ నవసరము లేదు.

(ix) భోజకత్వశక్తి శబ్దార్థములం దుండునది కాదు; ఇది చిత్తమునకు సంబంధించిన క్రియ. రసాస్వాదనకు, భోగమునకు భేదము లేదు. శబ్దార్థము లీ క్రియకు ప్రేరకములు మాత్రమే. ఈ శక్తియు వ్యంజన వలననే సిద్ధించును ఈ వ్యంజనాశక్తివలననే విభావాదుల సాధారణీకరణము జరిగి సహృదయుని చిత్తము 'నిజమోహసంకటము' నుండి వైదొలగి భావము భోగింప సమర్థమగును. ఈ యలౌకిక కార్యనిర్వహణమునకు వ్యంజనావ్యాపారమే ప్రధానకారణము కనుక భోజకత్వ ప్రతిపాదనము వ్యర్థము.

(x) రసము బ్రహ్మాస్వాదసహోదరము, ఆస్వాదాత్మకము, వీతవిఘ్నప్రతీతిగ్రాహ్యము అగు స్థాయిభావమే రసము. విభావాదులు వ్యంజకములు. రసరూపమున పరిణమించిన స్థాయిభావము వ్యంగ్యము. నిష్పత్తి అనగా అభివ్యక్తి. సంయోగ మనగా వ్యంగ్యవ్యంజక సంబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశిష్టత : అభినవుని మతము పూర్వాచార్యుల వాదములకంటె దృఢమైన దార్శనికభూమికపై ప్రతిష్ఠింపబడుటవలన అనంతరకాలమున పరమప్రామాణికమై ప్రశంసాపాత్ర మైనది.

అభినవుడే మొట్టమొదట రసమును సహృదయనిష్ఠ మని నిరూపించెను. భట్టనాయకుడును రసమును భోజ్య మని చెప్పుటచే దాని వస్తుపరమైన అస్తిత్వము తొలగిపోలేదు. అభినవగుప్తుడు దాని అస్వాదస్వరూపమును చక్కగా ప్రతిపాదించెను.

అద్వైతసిద్ధాంతమందలి ఆత్మానందముతో ఆనందవర్ధనుని వ్యంజనావాదమునకు సహజమైన సమన్వయము సంతరించి అభినవుడు రసానుభూత్యభివ్యక్తుల సంశ్లిష్టసిద్ధాంతమును ప్రతిపాదించెను.

ఇట్టి ప్రతిపాదనలవలన కొన్ని సమస్యలును పొడసూపినవి :

అభినవుని పునరాఖ్యానప్రభావమున భరతమతము పూర్తిగా అచ్ఛాదితమై పోయి పరవర్తిసాహిత్యశాస్త్రమున దాని వాస్తవికరూపము మృగ్య మయిపోయినది.

కావ్యాస్వాదము దాదాపు ఆత్మాస్వాద మనుటవలన సామాన్యుని బుద్ధికి అవగతము కాని స్థితి యేర్పడినది.

రసస్వరూపమును కేవలము ఆత్మపరముగా భావించుటవలన సహృదయతకు ప్రాధాన్యము పెరిగి కావ్యము అస్తిత్వము గౌణము కాజొచ్చినది. కవి ఆత్మతత్త్వము ఆధారముగా కావ్యపక్షమును వ్యాఖ్యానించినను అభినవుని తరువాత దాని కంత ప్రాముఖ్యము లభింపలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసదర్శనము

దుఃఖమును ఉపేక్షించుట, సుఖమును కాంక్షించుట మనుష్యుని నైసర్గికధర్మము. భౌతికాధ్యాత్మికదర్శనప్రపంచ మంతయు ఇట్టి సుఖము నుద్దేశించియే ప్రవర్తించుచున్నది. సుఖము అనుకూలవేదనీయము; ప్రతికూలవేదనీయము దుఃఖము. మనుష్యుని సామాజికధార్మికరాజకీయ ప్రాంతీయ పరిస్థితివిశేషములను బట్టి, వీని అనుకూల ప్రతికూలముల ననుసరించి సుఖదుఃఖముల నిర్ణయింపవలసియుండును.

పురుషుని ప్రకృతివిశేషానుసారమును, సాత్త్వికరాజసతామస స్వభావములవలనను ఒకే వస్తువు ఒకనికి సుఖము నొసగుచో మఱియొకనికి దుఃఖము కలిగించును. ఆరోగ్యవంతునకు పాలు శక్తి నిచ్చును. అవి వాని పాలిటి అమృతము. రోగగ్రస్తునకు ఆ క్షీరమే విషము. సాంసారికులకు దుఃఖము నిత్యము. తత్త్వవేత్తల కది అనిత్యము. అయినను దుఃఖాపనోదనప్రయత్నము ఈ ఇరువురును చేయవలసినదే. ఈ దుఃఖము ఇష్టనాశమువలనను, అనిష్టము దాపురించుటవలనను కలుగుచుండును.

ఇట్టి ఐహికదుఃఖమును దూర మొనర్చుటకు ఐహికోపాయము లెన్నియో యున్నవి. ఆత్యంతికదుఃఖనివారణకై, శాశ్వతసుఖప్రాప్తికై దుఃఖితుల చిత్తవృత్తి ననుసరించి ఆస్తికనాస్తికదర్శనములు ఉపాయముల అనేకముల నిర్దేశించినవి. దుఃఖములు మూడు విధములు. అవి: ఆధిభౌతికములు, ఆధిదైవికములు, ఆధ్యాత్మికములు. వారు నిర్దేశించిన దుఃఖనివారణోపాయము లనేకములు. భగవదనుగ్రహమువలనను, కర్మఫలము

5)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలనను, పురుషకారమువలనను, వేదచోదితకర్మాచరణమువలనను, తితిక్షవలనను దుఃఖము నివారింపబడును.

దుఃఖ మనునదియే లేదు. సచ్చిదానందరూపముపై భోక్తృత్వ త్వారోపణము అధ్యాస. అవిద్యాసాచివ్యమున భగవద్వివర్తమే దుఃఖ మయమైన జగత్తుగా భాసించుచున్న దను జ్ఞానము కలిగినంతనే దుఃఖము నశించునని అద్వైతము చెప్పుచున్నది.

ప్రత్యక్షప్రమాణము మాత్రము అంగీకరించు చార్వాకులు దుఃఖ నివారణకై లౌకికోపాయములనే అంగీకరించి నీతిని ఆచరించుటకు ప్రాధాన్య మొసగిరి. దుఃఖము స్వాభావికము; ఇది ఇతరులు సృష్టించునది కాదని వీరి మతము.

ప్రపంచమున దుఃఖ మున్నదనుట ఆర్యసత్యము. దుఃఖమునకు కారణ మున్నది. దుఃఖము నిరోధింపవచ్చును దుఃఖనిరోధమునకు ఉపాయము కలదు. దుఃఖమునకు కారణము తృష్ణ. అష్టాంగమార్గము ననుసరించి తృష్ణను ఛేదించినచో దుఃఖనివృత్తిరూపమగు నిర్వాణము ప్రాప్తించునని బౌద్ధమతము వక్కాణించుచున్నది. ఇట్లే ఇతరశాస్త్రములు కూడ తమ తమ పద్ధతిలో దుఃఖనివృత్తిని సూచించినవి.

సాహిత్యశాస్త్రవేత్తలు పండితపామరులు సామాన్యముగా ననుభ వించు దుఃఖమునే స్వీకరింతురు కాని, తామై దానికొక లక్షణము చెప్పరు. కవి ప్రతిభాబలమున ఈ శోకమందలి తీక్ష్ణతయంతయు నశించి సామా జికున కెట్లది ఆస్వాదయోగ్యమగునో వారు సూచింతురు. కావ్యాను శీలనమువలనను, చతుర్విధాభినయాత్మకమైన నాట్యదర్శనమువలనను విశదీభూతమైన సహృదయుని మనోదర్పణము వర్ణనీయమున తన్మయ త్వము పొందును. దేశకాలస్వపర శత్రుమిత్రవైయక్తికరాగద్వేషాదుల వలన విముక్తి పొంది వీతవిఘ్నప్రతీతిగ్రాహ్యమైన శోకాదిస్థాయిభావములు ఆస్వాద్యము లగును. ఇట్టి సుఖమయప్రతీతియే రసము. ఇదియే బ్రహ్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నందసహోదరము ఇదియే విభావాదుల నిమిత్తముగ ఆనందరూపమైన ఆత్మాస్వాదనము.

"రసో వై సః" అను ప్రభుసమ్మితాదేశమే కాంతాసమ్మితమైన సాహిత్యమున రసరూపమున ఉపదేశింపబడినది. బ్రహ్మతత్త్వదర్శనము నకై ముముక్షువు అధికారి కాగా 'విమలప్రతిభానశాలి' యగు సహృదయుడు రసాస్వాదమునకు అధికారి యగుచున్నాడు.[1] బ్రహ్మపదము పొందు మార్గము అతికఠినమును, దుస్తరము నైనది. రససాక్షాత్కారము కలిగించుమార్గము సుకుమారము, నార్ద్రము నైనది. ఆనందము కలుగుటయే రసమునకు గల పార్యంతికప్రయోజనము. ఉపదేశము ఆనుషంగికము. భారతీయమతానుసారము ఆత్మజ్ఞానమును పొందుటయేశాస్త్రములవలని పరమప్రయోజనము. ఆ యాత్మ ఆనందస్వరూపము.

రసాస్వాదన మనగా విభావముల నిమిత్తముగ ఆత్మాస్వాదమే కనుక ఆనందమునకు, ఉపదేశమునకు అభేదము సిద్ధించుచున్నది. అనగా శాస్త్రములు చేయు ఉపదేశము, సాహిత్యప్రయోజనమైన ఆనందము—ఈరెండును రసాస్వాదమువలన సహృదయునకు సిద్ధించుచున్నవి.

ఇట్టి రసతత్త్వమును జగన్నాథపండితు డిట్లు వ్యాఖ్యానించెను:

"ఇత్థం చాభినవగుప్త మమ్మటభట్టాది గ్రంథస్వారస్యేన భగ్నావరణచిద్విశిష్టో రత్యాదిః స్థాయిభావో రస ఇతి స్థితమ్. వస్తుతస్తు వక్ష్యమాణశ్రుతిస్వారస్యేన రత్యాద్యవచ్ఛిన్నా భగ్నావరణా చిదేవ రసః".[2]

1. అధికారీ చాత్ర విమలప్రతిభానశాలిహృదయః-అభినవభారతి.
2. రసగంగాధరము : పుట 96.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ఇట్లు అభినవగుప్తమమ్మటభట్టాదుల గ్రంథముల ననుసరించి అజ్ఞానరూపమైన ఆవరణముచే ముక్తమై, శుద్ధచైతన్యమునకు విషయమైన రత్యాదిస్థాయిభావము రసము అని సిద్ధమైనది. కాని 'రసో వై సః' అను శ్రుతి ననుసరించి వాస్తవముగా రత్యాదిస్థాయిభావములు విషయమై ఆవరణము తొలగిపోయిన శుద్ధచైతన్యమునే రస మనవలెను. చైతన్యవిషయిభూతమైన రత్యాదులను కాదు).

అభినవగుప్తుని రససిద్ధాంతము ప్రత్యభిజ్ఞాదర్శనమున ప్రతిపాదింపబడిన శైవాద్వైతము నాశ్రయించినది. ప్రత్యభిజ్ఞాసిద్ధాంతము ఆత్మతత్త్వముతోబాటు తదాభాసరూపమైన ప్రకృతియు సత్యము, ఆనందరూపమని ప్రతిపాదించినది. పండితరాయలు అభినవుని అద్వైతమును, ఆనందసిద్ధాంతమును గ్రహించియు దానికి శాంకరాద్వైతము రంగును అలదెను. ఈ భేదము నతడు పైన స్పష్టముగా పేర్కొనెను.

రసస్వరూపవిషయమై వీరలలో మౌలికమైన భేదము లేదు. ఈ రెండు మతములందును రసము నిత్యము, స్వప్రకాశము. భేద మేమన— అభినవుని మతమున చైతన్యము విశేషణము, స్థాయిభావము విశేష్యము. జగన్నాథుని మతమున స్థాయిభావము విశేషణము, చైతన్యము విశేష్యము. ఇదియే శైవాద్వైత శాంకరాద్వైతములకు గల భేదము.

శైవాద్వైతమున ప్రకృత్యంశమైన రత్యాదిస్థాయిభావములందును చైతన్యము ప్రతిభాసించుటచే ఆనందస్థితి అంగీకరింపబడినది. కాని అద్వైతసిద్ధాంతము కేవలచైతన్యమునే ఆనందరూపమని ఒప్పుకొన్నది.

ఈ విధముగా జగన్నాథపండితుడు పరమమాహేశ్వరుడైన అభినవగుప్తపాదుని మతమును తత్త్వరూపమున స్వీకరించినను తన వ్యాఖ్యానమున అద్వైతవేదాంతానుసారము సంశోధించెను.

రూపగోస్వామి మున్నగు భక్తిసిద్ధాంతవేత్తలు రససూత్రమునకు తమ ఇష్టానుసారము అర్థములు కల్పించి రసానుభూతిని కళాజన్యమైన అనుభూతిగా కాక ఆధ్యాత్మికానుభూతిగా ప్రతిపాదించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసస్వరూపము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసస్వరూపము

భరతుడు

కరుణము శోక మనెడి స్థాయిభావమువలన ప్రభవించును. శాపము, క్లేశము, ఇష్టజనవియోగము, విభవనాశము, వధ, బంధము, విద్రవము, ఉపఘాతము, వ్యసనము మున్నగు విభావములవలన కరుణరస ముత్పన్నమగును.

కన్నీరు కార్చుట, పరిదేవనము చేయుట, నో రెండిపోవుట, శరీరము వివర్ణమగుట, అంగములు శిథిలమగుట, ఉచ్ఛ్వాసనిశ్వాసము లధికమగుట, మరపు మున్నగు అనుభావములచే కరుణరసము అభిన యింపవలెను.

నిర్వేదము, గ్లాని, చింత, ఔత్సుక్యము, ఆవేగము, భ్రమ, మోహము, శ్రమ, భయము, విషాదము, దైన్యము, వ్యాధి, జడత, ఉన్మాదము, అపస్మారము, త్రాస, ఆలస్యము, మరణము, స్తంభము, వేపథువు, వైవర్ణ్యము, అశ్రువు, స్వరభేదము మున్నగునవి ఇందు వ్యభిచారిభావములు.[1]

1. అథ కరుణో నామ శోకస్థాయిభావప్రభవః. స చ శాపక్లేశవినిపతితేష్టజన వియోగవిభవనాశవధబంధవిద్రవోపఘాతవ్యసనసంయోగాదిభి ర్విభావైః సముప జాయతే. తస్య అశ్రుపాతపరిదేవనముఖశోషణవైవర్ణ్యస్రస్తగాత్రతానిశ్వాస స్మృతిలోపాదిభిరనుభావైరభినయః ప్రయోక్తవ్యః. వ్యభిచారిణశ్చాస్య నిర్వేద గ్లానిచింతౌత్సుక్యావేగభ్రమమోహశ్రమభయవిషాదదైన్యవ్యాధిజడతోన్మాదాపస్మార త్రాసాలస్యమరణస్తంభవేపథువైవర్ణ్యాశ్రుస్వరభేదాదయః.

ఇష్టవధదర్శనా ద్వా విప్రియవచనస్య సంశ్రవా ద్వాపి,
ఏభి ర్భావవిశేషైః కరుణరసో నామ సంభవతి.
సస్వనరుదితై ర్మోహాగమైశ్చ పరిదేవితై ర్విలపితైశ్చ
అభినేయః కరుణరసో దేహాయాసాభిఘాతైశ్చ. —నా. శా. పు 324, 326.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండి

ఇష్టనాశాదికారణమైన చిత్తవ్యాకులత్వమే శోకము.[1]

శారదాతనయుడు

'ఘృణి' ధాతువునకు దయ, దానము, గ్రహణము అను నర్థములు గలవు. దయ చూపుట, దానము చేయుట, గ్రహించుట యను కర్మఘృణశబ్దవాదులు 'ఘృణి' నిరూపణలో కరుణశబ్దము విధించిరి. కావున నైఘంటుకులు ఘృణ కరుణ పర్యాయపదము లనిరి. 'కరు' పదమునకు క్లేశమని యర్థము. క్లేశము సహింపలేనివాని ధీవృత్తి కరుణాత్మకము. 'కరు' పదమునకు ప్రత్యయము చేరగా కరుణపదము నిష్పన్నమగును. ఇతరుల క్లేశములను సహింపలేని మనోభావమునకు కరుణ మని పేరు.[2]

కరుణము శోకాత్మకము. కావుననే స్త్రీలలో నీచాదిప్రకృతులలో నుండును. అభీష్టవిరహము, శాపము, క్లేశము, వినిపాతము, ఇష్టవధము, పుత్రాదిమరణము, అర్థహాని, రాజ్యభ్రంశము, దేశపరిభ్రంశము, నానా విధములైన వ్యసనముల ఉత్పత్తి, దైవోపఘాతము, దారిద్ర్యము, వ్యాధి మొదలగువానివలన కలుగును. మానవులకు శ్రుతదృష్టానుభూతార్థముల వలన కలుగును. అశ్రుపాత, ముఖశోషణ, ఉరస్తాడనాదు లనుభావములు.

1. కావ్యాదర్శము : పు. 268.
2. 'ఘృణి' ధాతు ర్దయాదానగ్రహణేషు చ వర్తతే
గృహ్ణాతి దత్తే దయత ఇతి కర్మఘృణేరితమ్. —భావప్రకాశనము--II-280
అస్య కర్తృతయా ధీ ర్యా సా ఘృణే త్యుచ్యతే బుధైః
ఘృణేః కరుణశబ్దస్తు విహితః శబ్దవాదిభిః... ,, 281
కరుః క్లేశ ఇతి ఖ్యాతః క్లేశం న సహతే యతః ,, 282
యస్య ధీః కరుణా సా స్యాత్ ప్రత్యయే కరుణో భవేత్,
పరాశ్రితానాం క్లేశానా మసహిష్ణుత యోచ్యతే ,, 283
మనసో యాదృశో భావః స వై కరుణ ఉచ్యతే. ,, 284

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోహవిషాదనిర్వేదాదులు వ్యభిచారిభావములు. అనుభావములు దీప్యమానము లగుచో మాటిమాటికి ప్రవర్తమానము లగుచో దీపనము లగును. స్త్రీనీచాదులలో నీ శోకము మరణప్రయత్నము కూర్చును. మధ్యములకు శోకము కలుగునేని చనిపోవలె ననెడి కోరిక - ముమూర్ష- కలుగును. మరణ మేని కలుగును. ఉత్తముల శోక మతిప్రౌఢముగా నుండును. వారియం దది వివేకమువలన శమించును. శోకము కల యుత్తములకు పరుల నాశ్రయించుట వ్యసనప్రదము.[1]

ధనంజయుడు

ఇష్టనాశము, అనిష్టాప్తివలన శోకాత్మకమైన కరుణము జనించును. నిశ్వాసము, ఉచ్ఛ్వాసము, రోదనము, స్తంభము, ప్రలాపము మొదలగునవి అనుభావములు.[2]

భోజుడు

అభీష్టవిరహమువలన కలుగు చిత్తవైధుర్యము శోకము.

కరుణము మూర్ఛను కలిగించును. విలాపము నుత్పన్నము చేయును. మృత్యువునకై మనస్సున ప్రేరణ కలిగించును చిత్తమున దుఃఖము కలిగించును.[3]

హేమచంద్రుడు

ఇష్టనాశాదులు విభావములు, దైవనిందాదు లనుభావములు, దుఃఖమయవ్యభిచారులు కలది కరుణము.[4]

1. శోకాత్మా కరుణో యోషిన్నీదాదిప్రకృతిః స్వతః-భావప్రకాశము III-98-101
2. దశరూపకము IV-81
3. సరస్వతీకంఠాభరణము : పు. 575
4. కావ్యానుశాసనము. అ. 2. సూ. 12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వనాథకవిరాజు

ఇష్టనాశము, అనిష్టాప్తివలన కరుణము జనించును. కపోత వర్ణము, యమదైవతము, శోకస్థాయిభావము, శోచ్య మాలంబనము, దాహాదులు ఉద్దీపనములు; దైవనింద, భూపతనము, క్రందనము, వైవర్ణ్యము, ఉచ్ఛ్వాసము, నిశ్శ్వాసము, స్తంభము, ప్రళయము మున్నగునవి అనుభావములు. నిర్వేదము, మోహము, అపస్మారము, వ్యాధి, గ్లాని, స్మృతి, శ్రమ, విషాదము, జడత, ఉన్మాదము, చింత మున్నగునవి వ్యభిచారులు.[1]

వాగ్భటుడు

కరుణరసము శోకమువలన జనించును. భూపాతము, రోదనము, వైవర్ణ్యము, మోహము, నిర్వేదము, ప్రలాపము, అశ్రువు వ్యభిచారులు.[2]

రామచంద్రగుణచంద్రులు

మృత్యువు, బంధము, ధనభ్రంశము, శాపము, వ్యసనము కరుణమునకు కారణములు. అశ్రువు, వైవర్ణ్యము, దైవనింద మున్నగువానిచే నిది అభినయింపబడును. బాష్పవైవర్ణ్యములవలన నిశ్శ్వాసము, ముఖశోషణము స్మృతినాశము దేహశైథిల్యము మున్నగు అనుభావములు సూచితములు. ఆత్మనింద, పరనింద, దైవనింద యని నిందకు అర్థము. దీనివలన రుదితప్రలపితములు, ఉరస్తాడనాదులు గ్రహింపవలెను.

నిర్వేదము, గ్లాని, చింత, ఔత్సుకము, మోహము, శ్రమ, భయము, విషాదము, దైన్యము, వ్యాధి, జడత, ఉన్మాదము, అపస్మారము, ఆలస్యము, మరణము, స్తంభము, కంపము, వైవర్ణ్యము, స్వరభేదము మొదలగునవి వ్యభిచారులు.[3]

1. సాహిత్యదర్పణము
2. వాగ్భటాలంకారము : V-21
3. నాట్యదర్పణము : పు. 818

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగన్నాథపండితుడు

పుత్త్రాదుల వియోగము, మరణము మొదలగువానిచే ఉత్పన్నమగు చిత్తవ్యాకులతయే శోకము.[1]

భరతుని యనంతరము దండి మొదలుకొని జగన్నాథునివరకు గల లాక్షణికులు కరుణరసవిషయమై భరతలక్షణమునే తమ గ్రంథములందు సంక్షేపించి చేర్చిరి. కాని, తద్వివరణ, విశ్లేషణములను అంతగా చేసినవారు కానరారు. దీనికి అపవాదము అభినవగుప్తపాదుడు.

అభినవుడు భరతుని కరుణరసలక్షణము నిట్లు వివేచించెను :

శ్రీశంకుకు ననుసరించి 'సదయహృదయత'యే లోకమున 'కరుణ' యని ప్రసిద్ధము. ఇది దృశ్యమానమగు రోదనాద్యనుభావరూపలింగముల ద్వారా నటునియందు గల శోకమును అనుభవించు సామాజికుని హృదయమున నుండుటచే కరుణ యని పేర్కొనబడినది.[2] కరుణరసమున కరుణ (దయ) అనుకరింపబడును కావున, దీని కీ నామము సార్థకమైన దని తాత్పర్యము.

ఈ వివరణ వెనుక ముందు లాలోచింపక చేసినది. ఎందుకన 'కరుణ' శోకమునకు అనుకరణము. పరులను రక్షించు కోరికకు 'దయ' యని పేరు. ఐనచో నిది శోకానుకరణ మనుట తగదు. ఎవరినిగూర్చి సామాజికులు ప్రకటించు దయ కరుణరసమును జనింపజేయునో స్పష్టముగ తెలియరాదు. కావున ఈ మతము అసంగతమైనది.

1. రసగంగాధరము : పు. 141
1. సదయహృదయతా హి కరుణేతి లోకే ప్రసిద్ధా...యతః శోకానుకృతిః తస్యః కరుణా దయా చ నామ పరత్రాణేచ్ఛా. సా కథం శోకానుకరణమ్? కిం ప్రతి చ తేషాం దయేతి న విద్మః. —అభినవభారతి : పుట. 579.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధారణీకరణవ్యాపారము ద్వారా ఆస్వాద్యమానమగు శోకమునకే కరుణరస మని పేరు.

విభావములందు 'శాపము' గ్రహించుట అశక్యప్రతీకార హేతువునకు ఉపలక్షణము. శాపకారణముగ క్లేశగ్రస్తులగు ఆప్తుల వియోగాదుల వలన కరుణము కలుగునని యర్థము. విప్రయోగ మనగా వియోగము. విభవనాశము లోకప్రసిద్ధము. 'విద్రవ' మన దేశమునుండి ఉచ్చాటనము. ఇది కరుణతోబాటు విప్రలంభశృంగారమునను వచ్చును. అగ్న్యాదుల వలని మరణము 'ఉపఘాతము'.

శ్రీశంకుకుడు అగ్న్యాదులవలని హానిని 'విద్రవ' మనియు, చోరాదులవలని వినాశము 'ఉపఘాత' మనియు చెప్పెను. ఇది అసంగతము. ఇవి విభవనాశమందే అంతర్భావము పొందును 'వ్యసన' మనగా అక్షద్యూతమృగయాది అనర్థములతో సాంగత్యము. విభవనాశాదులవలన ఉత్తమప్రకృతులకు శోకము కలుగదు. మధ్యమాధమప్రకృతులకు శోకము కలుగును. ఇది సూచించుటకే 'ఆది' పదము విభావవివరణాంతమున గ్రహింపబడినది. ఇష్టజనుల వధశ్రవణము, విభవనాశాదుల శ్రవణముకూడ విభావములే.

అనుభావములందలి 'పరిదేవనము' ఆత్మదైవపరోపాలంభనకు సూచకము. 'నిశ్శ్వాస' పదమువలన తదనంతరము వచ్చు 'ఉచ్ఛ్వాస'యు గ్రహింపనగును. 'స్మృతిలోపము'వలన స్తంభప్రళయములు లక్షితములు.

భరతముని కరుణరసవ్యభిచారులందు సాత్త్వికభావములైన వైవర్ణ్యాశ్రువులను పేర్కొనెను. ఇవి చిత్తవృత్తిరూపములే యైనను అనుభావరూపమున బహిర్గతములై ప్రకాశించు స్వభావము కలవి కావున ఇందు చేర్పబడినవి. 'ఇతని కంఠము అశ్రువులతో నిండుకొన్నను కంట నీరు కనిపించుటలేదు.' అని యనుటయు కలదు. ఈ అశ్రువైవర్ణ్యాదులందలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూక్ష్మచిత్తవృత్తుల అభినయము ప్రదర్శించు నిచ్ఛతో నివి వ్యభిచారుల రూపమున పేర్కొనబడుటచే పునరుక్తిదోషము రాదు.[1]

భరతముని మొదలుకొని జగన్నాథపండితుని వరకు గల లాక్షణికుల కరుణరసలక్షణమును పరిశీలించినచో స్థాయిభావవిషయమై కనిపించు భేదము ప్రధానముగా పేర్కొనదగినది. భరతుడు కరుణరసమునకు స్థాయిభావము శోకమని చెప్పెను. నాట్యశాస్త్రవ్యాఖ్యాత యగు శ్రీశంకుకుని లక్షణము దీనితో భేదించుచున్నది. సదయహృదయతయే లోకమున కరుణ యని ప్రసిద్ధము. ఇది రోదనాద్యనుభావరూపలింగముల ద్వారా నటునియందుగల శోకమును అనుభవించు సామాజికులందుండుటచే కరుణ యని పేర్కొనబడినది యని శ్రీశంకుకుడు చెప్పెను. ఇతని మతమున శోకానుకరణమే కరుణ. అభినవగుప్తపాదుడు అనుకరణపక్షమును, దయ యను నర్థమును ఖండించి సాధారణీకృతశోకస్థాయిభావమే కరుణరస మని నిర్ణయించెను. శారదాతనయుడు కరుణశబ్దమునకు దయ యను వ్యుత్పత్తి చెప్పియు కరుణము శోకాత్మక మని తరువాత వచించెను.

ట్రాజెడీయందలి Pity (కరుణ)ని గూర్చియు పాశ్చాత్యవిమర్శకులు విపులముగ చర్చించిరి. ఇతరులు దుఃఖమున, ఆపదలో, దౌర్భాగ్యమున చిక్కుకొన్నప్పుడు Pity కలుగును. దుఃఖము కలిగించు విషయముల జ్ఞానమువలన మనస్సు ఆచ్ఛాదితమై మనుష్యునకు బాధ మిక్కిలి సన్నిహితమగును. కరుణ, ప్రేమ శుభాకాంక్షాభావనలతో మిశ్రితమై దుఃఖదస్థితులవలన నిది ఉత్పన్నమగును. అకారణముగ విపద్గ్రస్తులై బాధపడుటను చూచుటవలన మనస్సున ఈ భావము ఉబికి వచ్చును. కరుణ సామాన్యముగ ఇతరుల విపద్దౌర్భాగ్యముల సాక్షాత్కా

1. అభినవభారతి : పుట 581

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రమువలన ఉత్పన్నమగును. ఇది దుఃఖమును గూర్చును. మనుష్యుడు మానసికరూపమున స్వయముగ ఇతరులయందు ప్రవేశించి వారి పీడను అనుభవించుటయే కరుణ. జేమ్స్ జాయస్, డేకార్ట్, హేగెల్, హెన్రీ బెర్గ్సన్ అనువారి వీ యభిప్రాయములు. హేగెల్ మున్నగువారు Pity కై పేర్కొన్న విపద్దౌర్భాగ్యాదికారణములు భరతుడు కరుణరసమునకై పేర్కొన్న విభావములతో సంవదించుచున్నవి. పరదుఃఖదుఃఖిత్వము శోకకరుణలు రెండింటియం దుండుటచే వీని లక్షణములందు ఐక్యము కలుగుచున్నది.

విభావానుభావసంచారుల విషయమున ఆలంకారికులలో భేదము గోచరింపదు. శాపక్లేశవధబంధాదిసర్వవిభావములును ఇష్టనాశము, అనిష్టాప్తి యను లక్షణమున అంతర్భవించుచున్నవి.

కరుణశృంగారరసములు స్థాయిభావప్రభవములు; హాస్యాదిరసములు స్థాయిభావాత్మకములు-అను భరతలక్షణమునకు అభినవగుప్తపాదు డొసగిన వివరణము మిక్కిలి విశిష్టమైనది. అది ముందు నిరూపింపబడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణము స్థాయిభావప్రభవము

భరతుడు శృంగారాదుల లక్షణము చెప్పు సందర్భమున రసములను 1. స్థాయిభావప్రభవములు 2. స్థాయిభావాత్మకములు అను రెండు ప్రధానవర్గములలో విభజించెను. శృంగారకరుణములు రెండును స్థాయి భావ ప్రభవములు.[1] హాస్యాదులు స్థాయిభావాత్మకములు.[2] శృంగారము రతివలనను, కరుణము శోకమువలనను పుట్టునని దీని అర్థము.[3]

హాసాదిస్థాయిభావములు సజాతీయమైన హాస్యాత్మకప్రతీతిని మాత్రమే కలిగించుటచే స్థాయ్యాత్మకములని పేర్కొనబడినవి. రతి శోకములు రసముగా పరిణమించినపుడు శృంగారకరుణరూపమైన విజాతీయప్రతీతిని కలుగజేయుటచే స్థాయిప్రభవములని సూచింపబడినవి. లోకమున రతిదర్శనమువలన లజ్జాజుగుప్సలు కలుగును. ఆ రతియే రసరూపమున కావ్యమున పరిణమించినపుడు ఆనందము కలిగించును. దుఃఖాత్మకమైన శోకము కరుణరసరూపమును పొందినపుడు సుఖాత్మక ప్రతీతిని కలిగించును. ఇదియే స్థాయిభావముకంటె విజాతీయమైన ప్రతీతి.

విభావముల అసాధారణత్వ సాధారణత్వములును ఈ భేదమునకు కారణము. శృంగారకరుణముల విభావములు అసాధారణములు. కావ్య

1. తత్ర శృంగారో నామ రతిస్థాయిభావప్రభవః. నాట్యశాస్త్రము : పుట 298.
2. అథ హాస్యో నామ హాసస్థాయిభావాత్మకః. ,, పుట 316.
3. అథ కరుణో నామ శోకస్థాయిభావప్రభవః. ,, పుట 324.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకములందు మాత్రమే ఈ విభావములు రసప్రతీతికి కారణ మగుచున్నవి. లోకమున ప్రేయసీప్రియుల రతిక్రీడాదర్శనమున చూపరులకు లజ్జాదులు కలుగును. కాని రసానుభూతి కలుగదు. ఇట్లే లోకమున శోకసంఘటనను చూచుటవలన శోకమే కలుగును కాని కావ్యమునందు వలె ఆనందము కలుగుట లేదు. నాటకమున చారుదత్తాదుల విభవనాశాది విభావముల దర్శనమువలన ప్రేక్షకునకు ఆనందమే కలుగుచుండుట ప్రసిద్ధము.[1]

1. అభినవభారతి : పుట 570

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసోత్పత్తి

(అ) మౌలికములైన రసములు నాలుగు మాత్రమే కలవు. అవి శృంగారరౌద్రవీరబీభత్సములు. ఇతరరసములు వీనివలననే ఉత్పన్నమైనవి. శృంగారమునుండి హాస్యము, రౌద్రమువలన కరుణము, వీరమువలన అద్భుతము. బీభత్సమువలని భయానకము జన్మించినవి. శృంగారానుకృతి హాస్యము. రౌద్రకర్మవలన ఫలము కరుణము. వీరకర్మయొక్క ఫల మద్భుతము. బీభత్సదర్శనమువలన భయానకము కలుగును.[1]

(ఆ) పురుషార్థముల ప్రాధాన్యమును బట్టియు రసవిభజన జరిగినది. శృంగారము కామప్రధానము. వీరము ధర్మప్రధానము. రౌద్రము అర్థప్రధానము. శాంతము మోక్షప్రధానము.[2]

క్రోధప్రకృతులు యజ్ఞయాగాదుల ధ్వంసము చేయుట, శాపాదుల నొసగుట, ఉత్తముల వైభవము నశింపజేయుట, స్వజననాశము కలిగించుట వంటి రౌద్రకర్మలకు పాల్పడుటవలన కరుణము జనించుచున్నది.

(ఇ) రసభేదముల ననుసరించి రసాస్వాదమున చిత్తమున నాల్గు దశ లుండును. అవి (a) వికాసము (b) విస్తరము (c) విక్షోభము (d) విక్షేపము.

ఈ నాల్గుదశలు క్రమముగా శృంగారవీరబీభత్సరౌద్రములందుండును. ఈ ప్రకృతిరసములనుండి క్రమముగ హాస్యాద్భుతభయానకకరుణము లుద్భవించినవి.

1. నాట్యశాస్త్రము : పుట 294, 295.
2. అభినవభారతి : పుట 478

6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్తదశ

వికాసము	విస్తరము	విక్షోభము	విక్షేపము
↓	↓	↓	↓
శృంగారము	వీరము	బీభత్సము	రౌద్రము
↓	↓	↓	↓
హాస్యము	అద్భుతము	భయానకము	కరుణము

ఇది రసానుభవమున మనస్తత్త్వానుసారము చేసిన విభజనము.

(ఈ) శారదాతనయుడు ప్రకృతిరసములు నాలుగును వేదముల నుండి ఉదయించినవని వచించెను. సామవేదమునుండి శృంగారము, ఋగ్వేదమునుండి వీరము, అథర్వవేదమునుండి రౌద్రము, యజుర్వేదము నుండి బీభత్సము జనించినవి. ఈ శృంగారాదులవలన క్రమముగ హాస్యాద్భుతభయానకకరుణములు కలిగినవి[1]. సప్తస్వరబద్ధమై హృద్యమై రాగము నుద్దీపింపజేయు సామవేదమునుండి శృంగారము జనించె ననుట సమంజసముగా నున్నది. ఉత్సాహమూర్తులైన ఇంద్రాదుల వర్ణనలు బహుళముగ గల ఋగ్వేదమునుండి వీరరసము ఉద్భవించినదని భావింప వచ్చును. అభిచారాది రౌద్రకర్మలు ప్రతిపాదించు అథర్వవేదమునుండి రౌద్రరసమును, పశ్వాలంభాది జుగుప్సావహములైన అధ్వరకర్మ బహుళమైన యజుర్వేదమునుండి బీభత్సరసమును ఉద్భవించియుండ వచ్చునని ఊహింపవచ్చును.

రౌద్రకర్మవలన జనించునదే కరుణము.

1. భావప్రకాశనము : III అధికరణము, పుట 54, 55.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ఉ) గుణముల ననుసరించియు రసోత్పత్తి చెప్పబడినది.
సత్త్వమువలన శాంతబీభత్సాద్భుతములు,
రజస్సువలన శృంగారకరుణహాస్యములు,
తమస్సువలన రౌద్రవీరభయానకములు—జనించును.

(ఊ) పౌరాణికపద్ధతి ననుసరించియు రసోత్పత్తి వర్ణింపబడినది.

జగత్సంహారానంతరము శివుడు బ్రహ్మను సృజించి అతనితో సృష్టిరచన సేయుమని ఆదేశించెనట. సృష్టిరచనానంతరము బ్రహ్మదేవుడు పూర్వకల్పమందలి శివలీలలు చూడగోరెను. నందికేశ్వరుడు బ్రహ్మకు నాట్యవేదము నంతయు నేర్పి, తాను చూపిన పద్ధతిని రూపకము నొకదానిని లక్ష్యముగా రచించి భరతుల సహకారముతో ప్రదర్శింపుమనెను.

త్రిపురవిజయాదులు ప్రదర్శింపబడినవి. ఆ ప్రదర్శనమున వీరభద్రుడు దక్షాధ్వరము ధ్వంసముచేసి దేవతలను బహువిధముల దండించెను. దీనిచే భిన్నములైన కర్ణాక్షినాసికాదులు గల దేవతలు దీనులై ఆర్తులవలె విలపించుచుండగా వారలనుండి కరుణ జనించెను.[1]

ఉత్పత్తిదృష్ట్యా పరిశీలించినచో కరుణరసము ప్రకృతిరసములందు కాక జన్యరసములందు చేరుచున్నది. పురుషార్థముల దృష్ట్యా చూచినను రౌద్రమువలన నిది జనించుటచే అర్థపురుషార్థముతో పరోక్షసంబంధము కలదిగా మాత్రమే కనిపించుచున్నది. అయినను ఉత్పత్త్యాదులను బట్టియే ఆయారసముల ప్రాధాన్యమును నిర్ణయించుపద్ధతి నిలువలేకపోయినది.

ఆదికావ్యమైన రామాయణమును కవిలోకమూర్ధన్యుడైన వాల్మీకి కరుణరసప్రధానముగా నిబంధించి దానికి అతిలోకగౌరవప్రతిష్ఠలను సంతరించెను. ధ్వనిప్రస్థానప్రవర్తకుడైన ఆనందవర్ధనుడు మాధుర్యప్రకర్షకు, హృదయము నార్ద్రి మొనర్చుటకు కరుణమును మించిన రసము మరియొకటి లేదని వేనోళ్ళ ప్రశంసించెను.

1. భావప్రకాశనము: ప్ర. III

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణారసవర్ణము

భరతుడు కరుణరసమునకు కపోతవర్ణమును నిర్దేశించెను.[1] ఇది సప్తవర్ణములందు చేరదు. తెలుపు మున్నగు వర్ణములవలె నిది స్వతంత్ర వర్ణము కాదు. దీనిని మలినవర్ణ మనియు, బూడిదవర్ణ మనియు పిలువ వచ్చును. శోకము శృంగారాదులవలె ఉజ్జ్వలము కాక మలినవృత్తి గలది. ఆహార్యాభినయమున ఇష్టనాశాదివిభావములను ప్రదర్శించునపుడు నటులు శోకభావమును వ్యక్తముచేయుటకై ముఖాదుల కీ కపోతవర్ణము నలది కొనుచుండిరేమో! భావమును స్ఫుటముగా వ్యక్తీకరించుటకై, ప్రేక్షకుల దృష్టి నాకర్షించుటకై వర్ణప్రతీకలను ప్రవేశపెట్టుట కళారంగమున నేటి కిని ప్రసిద్ధమే.

1. ...కపోతః కరుణశ్చైవ —నాట్యశాస్త్రము IV-48

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసదేవత

శృంగారాదిరసములకు దేవతలను నిర్ణయించుచు భరతముని కరుణము యమదైవతమని వచించెను.[1] వర్ణదైవతములను నిర్ణయించుట ఆగమవిధానమని అభినవుడు సమర్థించెను. అకారాదివర్ణములు మొదలుకొని ఇంద్రియాదులకును, స్థూలసూక్ష్మభావద్రవ్యవర్గమునకును తత్తత్స్వభావానుసారము అధిదైవతముల నిర్ణయించుట ఆగమప్రసిద్ధము.

రౌద్రకర్మవలన స్వజననాశాదులు సంభవించి కరుణము ఉదయించును కావున, యముని అనిష్టమునకును, నాశమునకును, ప్రతీకగా గ్రహించుట సమంజసమే. అతడు లయకారుడని ప్రసిద్ధమే.

ఒకపదార్థము స్వరూపస్వభావములను సమగ్రముగా, స్పష్టముగా తెలియజేయుటకై తత్తద్రూపస్వభావయుక్తమైన ప్రసిద్ధద్రవ్యాదులను ప్రతీకలుగా గ్రహించుట సర్వత్ర వ్యవహారమున్నది.

1. ...కరుణో యమదైవతః. — ,, IV-46

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసభేదములు

రస మనునది ఒక్కటియే యైనను స్థాయిభావభేదముచే దీని సంఖ్య పెరిగిపోయినది. రసము లనంతము లైనను పార్షదప్రసిద్ధిని బట్టి రససంఖ్య సీమితమైనదని భట్టలోల్లటాదులు భావించిరి. ప్రకృతిరసములు నాలుగే యనియు, రౌద్రాదులవలన కరుణాదులు జనించినవనియు భరతుడు చెప్పెను. భరతుని తరువాత రససంఖ్య పెరుగజొచ్చినది. లాక్షణికులు కొందరు భక్త్యాదులను రసములుగా పరిగణింపగా ఆధునికులు కొందరు విప్లవాదులను రసము లని వాదించిరి. ఇట్లు కొందరు రససంఖ్యను పెంచుచు పోగా, మరికొందరు శాంతకరుణాదులందు సర్వరసములను అంతర్భవింపజేయ ప్రయత్నించిరి. అంతర్భావవాద మొకవైపునను అసంఖ్యాకవాదము మరియొకవైపునను నేటికిని కొనసాగుచునే యున్నది.

రసభేదముల స్థితి ఇట్లుండ కొందరు ఆలంకారికులు తమదృష్టిని ఉపభేదములవైపు ప్రసరింపజేసిరి.

భరతుడు స్వయముగా ప్రతిరసమునకు కొన్ని ఉపభేదములు సూచించెను. శాస్త్రప్రవర్తకులైన అభినవగుప్తాదులు భేదోపభేదముల పొంత బోక, రసస్వరూప, తదనుభూత్యాది మౌలికసిద్ధాంతములనుగూర్చి విశేషముగ చర్చించి యుండిరి. మధ్యయుగమునకు చెందిన లాక్షణికులు మౌలికవిషయముల స్పృశింపక ఉపభేదములు కల్పించుచు ప్రొద్దుపుచ్చిరి. ప్రత్యేకించి శృంగార రసోపభేదములపై వీరు చూపిన శ్రద్ధ అపనుమానమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతుడు కరుణమునకు 1. ధర్మోపఘాతము 2. అర్థాపచయోద్భవము 3. శోకకృతము అను మూడు ఉపభేదములను సూచించెను.[1] ఇవి క్రమముగా ధర్మహాని, అర్థనాశము, ఆత్మీయుల మృత్యువువలన ఉత్పన్నము లగును. అగ్నిపురాణకర్త చిత్తగ్లానిజన్యమును కరుణమునకు నాలుగవ ఉపభేదముగా చేర్చెను.

ధర్మోపఘాతజము ఉత్తమకారణమువలన కలుగునది కావున ఉత్తమప్రకృతులం దుండును. అగ్నిష్టోమాదులకు విఘాతము కలుగుట ఇందు చేరును. 'శోకకృతము' ఇష్టనాశాదులవలన జనించునది. ఇవి విభావముల నాధారముగ చేసికొని చేయబడిన విభాగములు.

భావప్రకాశకారుడు (i) వాచికకరుణము (ii) కాయికకరుణము (iii) మానసికకరుణ మను భేదముల నుల్లేఖించెను.[2] ఇది అనుభావముల నాధారముగా గొని చేసిన విభాగము. వాక్యార్థచింతనము, ఉచ్ఛ్వాస నిఃశ్వాసల దీర్ఘత, అనవస్థచిత్తత, విరక్తి మొదలగునవి మానసిక కరుణము. హాహాకారములు, ప్రలాపాదులు వాచికకరుణము.

భానుదత్తుడు 1. స్వనిష్ఠము 2. పరనిష్ఠము అను భేదములు చూపెను. స్వశాపక్లేశబంధనానిష్టవిభావములవలన కలుగు కరుణము స్వనిష్ఠము. పరులఇష్టనాశవధబంధనాదుల దర్శనస్మరణవిభావముల వలన కలుగు కరుణము పరనిష్ఠము.[3]

1. అభినవభారతి : పుట 606.
2. భావప్రకాశము : పుట 64.
3. 'రసతరంగిణి' నుండి 'రససిద్ధాంతస్వరూపవిశ్లేషణము'న ఉద్ధరింపబడినది. పుట : 374.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లే కారణములను దృష్టియం దుంచుకొని క్రిందిభేదములు చేయ బడినవి.

1. ఇష్టనాశజన్యము 2. అనిష్టస్మృతిజన్యము 3. అనిష్టశ్రుతి జన్యము - మాత్రాభేదమును బట్టి చేసిన విభేదములు.

1. కరుణ 2. అతికరుణ 3. మహాకరుణ 4. లఘుకరుణ 5. సుఖకరుణ సుఖకరుణము హర్షరూపమున పరిణమించునది. పూర్వ వియోగజన్యకరుణప్రాబల్యము హర్షమును ప్రభావితమొనర్చి మనుష్యుని శోకింపజేయును. హర్షాశ్రువులు ఇట్టివే యట.

సాధనభేదముచే ఏర్పడిన ఉపభేదములవలన రసస్థితిలో భేదము కనిపింపదు. కావున వీని నంగీకరించినను ప్రత్యవాయము రాదు. విభావా దులు అసంఖ్యాకములు కనుక తదాధారముగ చేసిన భేదముల సంఖ్యను నిర్ణయింప వీలుండదు.

సంఖ్యను చూచి తృప్తిపడదలచినచో భేదములను పెంచుచు పోవచ్చును. కాని, ప్రయోజనము మాత్రము శూన్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసాభాసము

రసాభాసమునకు హేతువు అనౌచిత్యము. పానకమున పుడక అడ్డు వచ్చినచో ఆస్వాదమున భంగము వాటిల్లునటుల రసానుభవమున అనుచితవిషయములు అడ్డువచ్చినచో రసభంగము కలిగి రసాభాస మగును. అనౌచిత్యము వ్యాపకమైనది దేశకాలస్థితివ్యవహారాదులు లోకమునకు శాస్త్రమునకు వ్యతిరిక్తముగ నున్నచో అనౌచిత్యము సంభవించును.

అనుచితవిభావాలంబనత్వము రసాభాసత్వ మను నొక లక్షణము కలదు. మునిగురుపత్న్యాదివిషయకమగు రతి అనుచితవిభావము కలదగుట వలన ఈ లక్షణము పొసగినను నాయికకు అనేకనాయకు లందు గల రతియు, నాయికానాయకులలో ఏకత్రైవానురాగమును దీనికి బాధకములు. ఇట విభావమున కాక రతియం దనౌచిత్యమున్నది. కావున రత్యాదిస్థాయిభావములు అనౌచిత్యముగ ప్రవృత్తము లగుటయే రసాభాస మను లక్షణ మేర్పడినది.[1]

విభావముల అనౌచిత్యమునుబట్టి రత్యాదుల అనౌచిత్యము, రత్యాదుల అనౌచిత్యమును బట్టి విభావముల అనౌచిత్యము నిర్ణయింప వలసివచ్చుటచే నివి రెండును సాపేక్షములని తెలియుచున్నది.

అనౌచిత్యమువలన వస్తువు నశించుట గాని, పూర్తిగా మార్పు చెందుట గాని జరుగదు. దోషయుక్తమగు అశ్వమును గాంచి అశ్వా

1. రసగంగాధరము పుట: 367

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాసమని యన్నను అది అశ్వము కాదనుటకు వీలులేదు. అట్లే రసము కలుషితమైనను రసము కాదనుటకు వీలులేదు. కావుననే రసాభాసమును గూడ లక్షణవేత్తలు కావ్యాత్మగా పరిగణించిరి.

అభినవుడు శుక్తియందు రజతాభాసమువలె రసాభాసము నంగీకరించెను. శుక్తియందు రజతత్వమును భావించి దానిని పొందుటకై పరుగిడునట్లు రావణుడు సీతయందు ఆలంబనత్వము భావించి ఆమెకై పరితపించును. ఆభాసాత్మకమైన రతి కిది ఆశ్రయగతమగు వివరణము.

అనౌచిత్యజ్ఞానము కలుగునంతవరకు సామాజికుడు రత్యాదులందు తన్మయుడగును. రత్యాదులు అనుచితాలంబనాదులు కలవని తెలియుటతో శృంగారాభాసచర్వణము కలుగును.

రసాభాసము రసధ్వనివర్గమున చేర్పబడినను విగళితవేద్యాంతరత్వము, తన్మయత్వము ఇందు కలుగవు. విభావాదులందును, భావమునందును అనౌచిత్యముండుటవలన సాధారణీకరణము అసంపూర్ణముగ నిలిచిపోవును. ఇట్టి స్థితిలో విభావాదులు సహృదయుని మానసపటమును చక్కగా ప్రభావితము చేయక విభిన్నప్రక్రియలకు దారితీయును.

రసాభాసము హాస్యరసముగ వ్యక్తమగుటయు కలదు. కాముకుడగు రావణాసురుడు సీతాదేవి తనను ఉపేక్షించుటను తెలిసికొనజాలక మోహించెను. ఇట రతిస్థాయిభావము కాక అభిలాషరూపమున వ్యభిచారిభావముగా నుండును. జానకీదేవి ఆలంబనముగా చింతామోహదైన్యాదులకు వశమగుట రావణుని వయోవస్థాస్వభావములకు విరుద్ధము. అబలయు, బందీకృతయు నగు సీతాదేవికిని, క్రూరుడు, అపారశక్తిశాలి, వయోవృద్ధుడు నగు రావణునకు పొత్తు కుదరక అనౌచిత్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలుగుచున్నది. సీతారూపవిభావాభాసమువలన అనుభవాభాసవ్యభిచార్యాభాసముల ద్వారా రతి వాస్తవికముగ పరిపాకము కాక రత్యాభాసము ప్రతీతియగుటవలన చర్వణాభాసము కలిగి శృంగారాభాస మగుచున్నది.

రావణుడు పతివ్రతయగు సీతాదేవినిగూర్చి అనురాగము ప్రదర్శించుట సీతారూపమగు ఆలంబనవిభావమునకు విపరీతము వయోవస్థాస్వభావములకు విరుద్ధముగా ప్రకటించు చింతాదైన్యమోహాదులగు వ్యభిచారులు, విలాసాద్యనుభావములు అనుచితము లగుటచే వికృతముగ తోచి రావణుడు హాస్యమునకు విభావమగును. దీనివలన హాస్యరసము వ్యక్తమగును.

సింహబలుడు సైరంధ్రియగు ద్రౌపదిని మోహించి వికృతముగ ప్రవర్తించు సన్నివేశము కూడ ఇట్లే రసాభాసము పాలై హాస్యమును కలిగించును.

దుర్యోధనసార్వభౌముడు అధికగర్వమున అరణ్యవాసక్లేశపీడితులగు పాండవులను బాధింప నెంచి ఘోషయాత్రనెపమున కర్ణాదులతో కూడి వారలున్న వనమునకు చేరుకొని చిత్రసేనగంధర్వునిచే సపరివారముగ బంధింపబడెను. ధర్మజుని యాజ్ఞానుసారము అర్జునుడు దుర్యోధమని బంధవిముక్తి గావించెను. ధర్మనందనుడు ఇట్టి దుశ్చేష్టలు ఇకముందు చేయవలదని మందలించి దుర్యోధనుని వదలిపెట్టెను. అతడీయవమానమును భరింపలేక రాజధాని ప్రవేశింప మొగము చెల్లక శోకాక్రాంతుడై ప్రాయోపవేశమునకు పూనుకొనెను. పాండవులు నీకు దాసులు కావున నిన్ను విడిపించిరని శకుని యోదార్చెను. సార్వభౌముడు శత్రువుల నవమానింపబోయి తా నవమానము పాలై శోకించుట అనౌ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్యము కావున రసాభాసమై హాస్యరస మభివ్యక్త మగును. శకుని సాంత్వనవచనములు ఈ హాస్యమునకు ఉద్దీపనములు.[1]

శోకమునకు ఆశ్రయమగు పాత్ర వాస్తవమగు శోకము ననుభవింపకున్న కరుణాభాసము కలుగుచున్నది. భరతుడు మాతులగృహము నుండి తిరిగి రాగా కైకేయి రాముడు అరణ్యమునకు వెళ్ళిన వృత్తాంతము చెప్పి శోకించుట ఆమె కపటస్వభావమునకు ద్యోతకము.

కౌసల్యాదేవి ఈ సందర్భమున శోకించిన కరుణ మభివ్యక్త మగును. త్రికాలదర్శియగు మహామునియందు ప్రదర్శింపబడు శోకము రసాభాసజనకము. శోకమునకు ఆలంబనము లౌకికవిషయ మగుచో ఆశ్రయముకూడ సాంసారికుడై యుండవలెను మహామునులు శోకించుట వారల వ్యక్తిత్వమునకు లోపము. వారు శోకమునకు తగు ఆశ్రయము కాజాలరు. త్యాగధనునియందు వర్ణింపబడు లౌకికశోకము అతని ప్రభావము క్షీణించుటకు కారణమై రసాభాసము కలిగించును.

బంధువులు, ఆప్తులు కానివారినిగూర్చి శోకించుటయు కరుణాభాసమే.

కలహశీలుడగు కుపుత్త్రునిగూర్చియు, వీతరాగునిగూర్చియు ప్రదర్శించు శోకము కరుణాభాసమగును. ఇందొకడు ఇంటిపై మోహము లేనివాడు; మరొకడు సంసారముపై మోహము లేనివాడు. ఇద్దరును క్షీణాలంబనములే. ఇట్టి శోకము భావదశకు చేరుకొన వీలున్నది.

1. కరుణాద్యాభాసేష్వపి హాస్యత్వం సర్వేషు మన్తవ్యమ్.

—అభినవభారతి : పుట 519.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తల్లి కలహశీలుడగు పుత్త్రునిగూర్చి శోకించుటకు పుత్త్రి వాత్సల్యము ఆలంబనము. వీతరాగునిగూర్చి కలుగు శోకమునకు శ్రద్ధ ఆలంబనము. దీనికి విపరీతముగ కలహశీలుడగు పుత్త్రుడును, సన్న్యాసియు శోకమునకు ఆశ్రయు లగుచో రసాభాస మేర్పడును. కుపుత్త్రుని శోకమునకు స్వార్థము మూలము. వీతరాగుని శోకము మిథ్యావైరాగ్యమునకు ద్యోతకము.

కరుణకు పాత్రులు గానివారిపై కరుణను ప్రదర్శించుటయు కరుణాభాసమే. లోకకంటకులు మరణించినచో లోకమునకు క్షేమము కలుగును. ఇట్టివానిపై అనుచితముగ కరుణను ప్రదర్శించినచో నది కరుణాభాస మగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఏకో రసః కరుణ ఏవ'

భారతీయాలంకారికులు కొందరు రసములు అనంతములని ప్రతిపాదింప యత్నింపగా మరికొందరు సర్వరసములను ఒకే రసమున సమాహార మొనర్ప ప్రయత్నించిరి. ఇట్టి సమాహారవాదమును మొదట ప్రతిపాదించినవాడు మహాకవి భవభూతి.

> "ఏకో రసః కరుణ ఏవ నిమిత్తభేదాత్
> భిన్నః పృథక్ పృథగివాశ్రయతే వివర్తాన్,
> ఆవర్తబుద్బుదతరంగమయాన్ వికారా
> నంభో యథా సలిలమేవ తు తత్సమగ్రమ్."
>
> —ఉత్తరరామచరితమ్ : III - 47.

ఆవర్తములు, బుద్బుదములు తరంగముల రూపమును పొందినను జల మంతయు నొకటే యైనట్లు కరుణరస మొక్కటియే. నిమిత్తభేదమున విభిన్నరూపములు ధరించును.

(*i*) నాటకమందలి యొక విశేషఘట్టమున 'తమస'యను పాత్ర నోటినుండి వెలువడిన భావమయమైన వాక్య మిది. నాటకమందలి వాతావరణమంతయు కరుణమయమై యుండినది. సీత, రాముడు, వాసంతి మున్నగువా రందరి హృదయములు కరుణార్ద్రము లైనవి. అట్టి పరిస్థితికి వాచికప్రతీక ఈ శ్లోకము కావున, దీనిని శాస్త్రవాక్యరూపమున గ్రహించుట తగదు.

(*ii*) ఇది పాత్రద్వారా కవి పలికించిన యభిప్రాయమే యని భావించినను ఈ యభిప్రాయము కరుణాప్లావితమైన నాటకమునందలి భావార్థమేకాని శాస్త్రీయనిర్ణయము కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(iii) భవభూతి తన ఈ సిద్ధాంతమును నాటకశైలిలో ప్రతిపాదించెను.

ఈ మొదటి రెండు అభిప్రాయములను ఒప్పుకొన్నను సంస్కృత విద్వాంసులు మూడవవికల్పమునే సామాన్యముగా గ్రహించిరి.

ఉత్తరరామచరితమునకు వ్యాఖ్య రచించిన వీరరాఘవుడును దీనినే సమర్థించెను. ఇతడు భోజుడు ప్రతిపాదించిన శృంగారరససిద్ధాంతమునకు విరుద్ధముగా కరుణరసపక్షమును బలపరచుచు రెండు బలమైన కారణములను చూపెను. (అ) ప్రాచుర్యాత్ = జీవితమున కరుణకు ప్రాచుర్యము కలదు. (ఆ) రాగివిరాగిసాధారణ్యాత్ = రాగులును, వీతరాగులును సమానముగా దీనిని అనుభవింతురు.

"ఈవ్యాఖ్యవలనను అభీష్టార్థము సిద్ధింపదు. కరుణరసమునకు స్థాయియైన శోకము ఇష్టనాశమువలన జనించును కాని ఇష్టవియోగము వలన కలుగునది కాదని లక్షణము చెప్పుచున్నది. నాటకాంతమున పునస్సమాగమము నిబంధింపబడినందున శాస్త్రానుసారము ఉత్తరరామచరితమందలి అంగిరసము విప్రలంభమగునే కాని కరుణము కాదు. ఇట్టి స్థితిలో దేశకాలములచే భిన్నుడైన భవభూతి పరంపరకు ఎదురు తిరిగి ఇష్టనాశమువరకే సీమితమొనర్పక బాధ అతితీవ్రమగుట, పునః సమాగమము ప్రాయికముగా క్షీణించుట వంటి విషమవియోగమును కరుణమున అంతర్భాగము చేసినట్లు భావింపవలెను లేదా, అంతమునకంటె అంతర్వ్యాప్తముగ నున్న కరుణమునే అంగీకరించియుండును.[1]"— అని సుప్రసిద్ధవిమర్శకులు డా. నగేంద్రగారు వివేచించిరి.

1. రససిద్ధాంత్ : పుట 254.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవభూతి కరుణరసమునకు స్థాయిభావముగా శోకమును కాక 'కరుణాభావ'మును స్వీకరించియైన ఉండవలెను. దీని వ్యాపకమైన అర్థము సహృదయత్వమునకు, హృదయద్రుతికి ద్యోతకము. శంకుకుడును ఈ అర్థమునే గ్రహించియుండెను.[1]

ఇట్లే ఆనందవర్ధనుడును కరుణరసమున ఆర్ద్రిత శృంగారరసమున కంటె ఎక్కువ యని చెప్పెను.

ఇట్టి వ్యాపకార్థముననే భవభూతి-కరుణరసమును మూలరసముగ భావించెను. చిత్తద్రుతి సర్వభావములందును వ్యాపించియుండుటయే దీనికి కారణము. ఈ వ్యాపకపరిభాష కారణముగనే సుఖాంతమైనను ఉత్తరరామచరితమునకు కరుణము అంగిరస మని చెప్పవచ్చును.

భవభూతికి పూర్వమైనను, అనంతరమైనను లాక్షణికు లెవ్వరును కరుణమును మూలరసముగ అంగీకరింపలేదు. భరతుడు కరుణమును ముఖ్యరసముగా భావింపక రౌద్రమునుండి పుట్టిన దనెను. తర్వాతి లాక్షణికులలో అధికులు మహాకావ్యముననను, నాటకముననను కరుణమును అంగిరసముగా పోషించుటను ఒప్పుకొనలేదు. అయినచో భవభూతి ఇట్లు స్థాపించుటకు కారణ మేమి?

భవభూతి గంభీరస్వభావము జీవితమందలి బాధలవలన మిక్కిలి సంవేదనశీలమై యుండి కరుణపక్షమును వహించియుండును. అతని నాటకమునకు వస్తువు కరుణప్రధానమైన రామచరితము. కరుణాస్థాయికమైన వ్యాపకార్థముకూడ అతని కాలమున ప్రచలితమై యుండుటయు దీనికి మరియొక కారణము కావచ్చును.

1. సదయహృదయతా హి కరుణేతి లోకే ప్రసిద్ధా. సా లింగై రనుకర్తరి శోకం ప్రతీయతో సామాజికానామితి తత్ర కరుణవ్యపదేశః ఇతి శ్రీశంకుకః.
అ. భా. పు. 571

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of Cost, and with the compliments of the Dept. of Education, Govt. of India, New Delhi."

కరుణరసాస్వాదము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరసాస్వాదము

ఆనందవాదము:

భయశోకాదిదుఃఖప్రధానములైన స్థాయిభావము లాధారముగా గల భయానక కరుణాదిరసములవలన కలుగు ప్రతీతి సుఖాత్మకమా, దుఃఖాత్మకమా? యను ప్రశ్న సాహిత్యశాస్త్రమందలి మౌలికసమస్యలలో నొకటి. ప్రాక్ప్రతీచీసాహిత్యవేత్త లనేకులు ఈ సమస్యకు విభిన్నములగు పరిష్కారములు సూచించిరి. భారతీయసాహిత్యశాస్త్రప్రవర్తకులైన అభినవగుప్తాదులు దీని నంత వివాదాస్పదమైన ప్రశ్నగా భావింపకున్నను సమయానుసారము దీనినిగూర్చి విశేషముగ చర్చించిరి.

(*i*) సుఖదుఃఖసమన్వితమైన లోకస్వభావము అంగాద్యభినయోపేతమై నాట్యమనియు, రసమనియు పేర్కొనబడును. ఇది శోకార్తులకు, శ్రమార్తులకు విశ్రాంతి నొసగునని భరతముని వచించెను.[1]

'నానాభినయవ్యంజితములు, వాగంగసత్త్వోపేతములు అగు స్థాయిభావములను సుమనస్కులగు ప్రేక్షకులు ఆస్వాదించి హర్షాదులను పొందుదు'రని నాట్యశాస్త్రము.[2] భరతు డీ వాక్యమున 'హర్ష' మని మాత్రము చెప్పక 'ఆది' శబ్దమును గ్రహించుటవలన కరుణాదిరసముల

1. దుఃఖార్తానాం శ్రమార్తానాం శోకార్తానాం తపస్వినామ్.
విశ్రాంతిజననం కాలే నాట్యమేత ద్భవిష్యతి. —నాట్యశాస్త్రము : పు. 28
2. ...వాగంగసత్త్వోపేతాన్ స్థాయిభావా నాస్వాదయన్తి హర్షాదీం శ్చానుగచ్ఛన్తి సుమనసః ప్రేక్షకాః.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలన శోకాదులును అనుభూతికి వచ్చు ననుటను సూచించెనని దుఃఖ వాదులు భావించిరి.

నాట్యశాస్త్రమున దృష్టాంతముగా గ్రహింపబడిన భోజ్యరసాస్వాదనవలన భోక్తకు హర్షప్రసన్నతాతృప్తిబలారోగ్యాదులు కలుగునట్లు నాట్యరసాస్వాదఫలముగా సహృదయునకు హర్షప్రధానములైన చతుర్వర్గవ్యుత్పత్తినైపుణ్యాదులు కలుగునే కాని తద్విజాతీయములైన శోకాదులు 'ఆది' శబ్దమువలన గ్రహింపరాదని అభినవగుప్తుడు సమాధానమొసగెను.

(*ii*) స్వగతపరగతప్రతీతులను ఖండించుచు భట్టనాయకుడు స్వగతప్రతీతి నంగీకరించినచో కరుణరసమున సామాజికునకు దుఃఖము కలుగునని తెలిపి, తర్వాత భావకత్వవ్యాపారకారణముగ కావ్యసౌందర్యమువలన సహృదయుని చిత్తము వ్యక్తిగతరాగద్వేషజన్యమైన అజ్ఞానమువలన విముక్తి పొంది స్వపరాదిభావన నశించి విభావాదులు సాధారణీకృతముకాగా కరుణరసమునందు ఆనందము ననుభవించునని సిద్ధాంతీకరించెను.

రససూత్రమును వ్యాఖ్యానించినవారిలో శోకాదిస్థాయిభావముల వలనకూడ ఆనందము కలుగునని మొదట శాస్త్రీయముగ నిర్ణయించిన వాడు భట్టనాయకుడు.

(*iii*) అభివ్యక్తివాదులు కరుణరసాస్వాదము నిట్లు వ్యాఖ్యానించిరి: ఆనందమయము, జ్ఞానస్వరూపము అగు ఆత్మాస్వాదనమే రసాస్వాదము. అందు దుఃఖమున కవకాశ మెక్కడిది? ఈ యానందమయమగు ఆత్మకు వైచిత్రి కల్పించుటకై మాత్రమే వాసనారూపముననున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రతిశోకాదుల వ్యాపారము. ఈ రతిశోకాదిస్థాయిభావములను ఉద్బుద్ధ మొనర్చుటకై అభినయాదివ్యాపారము.[1]

కరుణరసమున వైయక్తికశోకానుభవము కలుగదు. సాధారణీకృతమైన శోకము నిమిత్తముగా కలుగునది ఆనందస్వరూపమగు ఆత్మాస్వాదనము. కావ్యము రసోత్పాదకము కాజాలదు. అసత్పదార్థము మాత్రమే ఉత్పన్నమగును కాని, సత్స్వరూపము, ఆత్మానందరూపము నగు రసము ఉత్పన్నము కాదు. కావ్యము నిమిత్తమాత్రము. ఇది తన కళాసౌందర్యము ద్వారా వ్యక్తిగతమైన రాగద్వేషజన్యములగు విఘ్నములను పరాస్తము చేసి ఆత్మసహజమైన రసమయ స్వరూపమును అభివ్యక్తము చేయును.

(iv) కాశ్మీరశైవసిద్ధాంతానుసారము శారదాతనయు డిట్లు వచించెను: ప్రపంచము సుఖదుఃఖమోహాదులచే కలుషితమైనను, రాగవిద్యాకళాతత్త్వములద్వారా జీవాత్మ దీనిని భోగించును. రాగము సుఖత్వాభిమానము కలది. రాగమునకు ఉపాదానము విద్య. దీనివలన అవిద్యచే ఆచ్ఛన్నమైన పురుషుని జ్ఞానము అభివ్యక్త మగును. ఆత్మను ప్రదీప్తముచేయు హేతువు కళ. దీని ననుసరించి ప్రేక్షకుడును శోకభయాదులచే నిష్పన్నమైన కరుణభయానకాదిరసములను తనయందలి రాగాదితత్త్వత్రయముద్వారా చర్వణ గావించును.

ఆత్మ నిత్యము, ఆనందరూపము అని భావించుటయే దీని కాధారము. ఆత్మయొక్క ఈ ఆనందాత్మకప్రవృత్తి మిక్కిలి బలమైనది. ఇది సంసారమందలి దుఃఖమోహాదిమాయాజన్యకలుషములను రూపుమాపి

1. అస్మన్మతే తు సంవేదనమేవ ఆనందఘన మాస్వాద్యతే. తత్ర కా దుఃఖశంకా? కేవలం తస్యైవ చిత్రతాకరణే రతిశోకాదివాసనావ్యాపారః.

—అభినవభారతి : పుట 507.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వానిని భోగ్యముగ నొనర్చుకొనును. ఈ ఆనందమయప్రవృత్తియే కరుణరస మాస్వాద్యమగుటకు మూలము.[1]

(v) కావ్యసృష్టి నియతికృత నియమ రహితము, చమత్కార మయము, హ్లాదైకమయము. అనన్యపరతంత్రము.[2] రసము అలౌకికము కావున లౌకిక కార్యకారణ సంబంధము దీనికి పొసగదు. దుఃఖమువలన దుఃఖము కలుగుట లౌకిక నియమము. కవియొక్క అలౌకిక ప్రతిభాస్పర్శ కారణముగ శోకమువలన సుఖోత్పత్తి కలుగుట సహజము. ఇదియే కావ్యమందలి అలౌకికత్వము. సాహిత్యదర్పణకారుడును ఇట్టి అభిప్రాయ మునే వెలిబుచ్చెను.

(vi) లోకోత్తరమైన కావ్యవ్యాపారమగు వ్యంజనామహిమవలన అరమణీయములగు శోకాదులు కూడ అలౌకికానందమును కలిగించునని పండితరాజు జగన్నాథుడు వచించెను.[3]

దుఃఖవాదము :

రసము ఆనందస్వరూపమని అభినవాదులు సిద్ధాంతీకరింపగా, కొందరు లాక్షణికులు సుఖదుఃఖాత్మకమని ప్రతిపాదించిరి. సాంఖ్యవాది యొకడు రసము సుఖదుఃఖమోహాత్మకమని భరతసూత్రమును వ్యాఖ్యా నించుట అభినవభారతియందు కానదగును. ఆ మత మిట్లున్నది:

(i) యేన త్వభ్యధాయి సుఖదుఃఖజననశక్తియుక్తా విషయసామగ్రీ బాహ్యైవ సాంఖ్యదృశా సుఖదుఃఖస్వభావో రసః.[4]

....

1. భావప్రకాశనము : పుట 53.
2. కావ్యప్రకాశము : I-1.
3. అయం హి లోకోత్తరస్య కావ్యవ్యాపారస్య మహిమా యత్ప్రయోజ్యా అర మణీయా అపి శోకాదయః పదార్థాః ఆహ్లాద మలౌకికం జనయన్తి.
-రసగంగాధరము.
4. అభినవభారతి : పుట 461.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృతి సత్త్వరజస్తమోగుణాత్మకము. ఈగుణములు క్రమముగా సుఖ దుఃఖ మోహాత్మకములు. రసముయొక్క విషయసామగ్రి యగు విభావాదులు ప్రకృతికి సంబంధించినవి. కావున రసము కూడ సుఖదుఃఖ మోహాత్మకము.

(*ii*) ఆలంకారికుడగు వామనుడు తన కావ్యాలంకారసూత్రవృత్తి యందు ఓజఃప్రసాదగుణములు ఏకకాలమున ప్రయుక్తమగుటనుగూర్చి చర్చించుచు కరుణప్రసంగమున సుఖదుఃఖములు ఏకకాలమున అనుభూతము లగుట అనుభవసిద్ధమని తెలియజేసెను.[1]

(*iii*) విప్రలంభకరుణములందు ఎదురగు సమస్యను దృష్టియందుంచుకొని భోజుడు రసములు సుఖదుఃఖస్వభావము లని చెప్పెను.[2]

హరిపాలదేవు ననుసరించి విప్రలంభశృంగారము మలినము, దుఃఖాత్మకము.[3]

రసకలికాకర్త రుద్రభట్టుకూడ విప్రలంభమును దుఃఖాత్మకమని చెప్పుచు రసముల సుఖదుఃఖాత్మకత్వమును ప్రతిపాదించెను.[4]

కరుణాదులు దుఃఖమయములైనను అభినయమున తన్మయత్వము కలుగుటచే వానియెడల సామాజికునకు రుచి పుట్టుచున్నది.

(*iv*) రామచంద్రగుణచంద్రులు శాస్త్రీయపరంపరకు విరుద్ధముగా అత్యంతనిర్భయముగా 'సుఖదుఃఖాత్మకో రసః' అను మతమును స్థాపించిరి.

1. ...కరుణప్రేక్షణీయేషు సంప్లవః సుఖదుఃఖయోః. పుట 122.
2. రసా హి సుఖదుఃఖావస్థారూపాః. —శృం. ప్ర. II-369.
3. Number of Rasas P. 145.
4. Number of Rasas P. 146.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇష్టవిభావములుగల శృంగారహాస్యవీరశాంతాద్భుతములు ఐదును సుఖాత్మకములు. అనిష్టవిభావాదులు గల కరుణరౌద్రబీభత్సభయానకములు దుఃఖాత్మకములు.[1]

కరుణాదులు దుఃఖాత్మకము లగుచో సామాజికులు వానియెడల ప్రవృత్తు లెట్లగుదురు? - అను ప్రశ్నకు వీరల సమాధాన మిట్లున్నది :

కరుణరసమువలన గలుగు చమత్కారము కావ్యనాట్యనైపుణ్యములపై ఆధారపడియున్నది. సహృదయుడు కరుణరసమువలన ఆనందము ననుభవింపకున్నను దాని నభివ్యక్తమొనర్చు కవియొక్కయు, నటుని యొక్కయు కళానైపుణ్యమువలన చమత్కారమును పొందును. వీరత్వము నభిమానించువారు ఒకే ప్రహారమున శిరమును ఖండించివేయు ప్రహారకుశలుడైన శత్రువు కుశలతను గాంచి విస్మయమును, తజ్జన్య చమత్కారమును అనుభవింతురు. చమత్కృతివలననే కరుణరసమున ఆనందభ్రాంతి జనించును. కవులు సుఖదుఃఖాత్మకమైన జగత్తునకు అనురూపముగనే సుఖదుఃఖాత్మకములైన రసముల నిబంధించి రామాది చరిత్రలను చిత్రింతురు. పానకరసము మిరియాలు మున్నగు తీక్ష్ణపదార్థముల మిశ్రణవలన తదాస్వాదము మిక్కుటమైనట్లు కరుణాదుల తీక్ష్ణాస్వాదము కలిసి సుఖానుభూతియు, ఆనందాధిక్యము కల దగును.[2]

1. నాట్యదర్పణము : పుట 190.
2. నాట్యదర్పణము : పుట : 191.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషాదరూపకములందు భయకరుణముల ఆస్వాదము

విరేచన సిద్ధాంతము

పాశ్చాత్యసాహిత్యశాస్త్రము ప్రారంభకాలమునుండియు భయకరుణముల ఆస్వాదమును గూర్చిన విషమసమస్యను చర్చించుచునే వచ్చుచున్నది. ప్లేటో, అరిస్టాటిల్ మొదలుకొని ఆధునికదార్శనికులు, లక్షణవేత్తలు, కళావిదులు అనేకవిధముల **TRAGIC EXPERIENCE** ను గూర్చి సమీక్షించుట తప్పనిసరియై పోయినది.

వీరిలో మొదట పేర్కొనదగినవాడు అరిస్టాటిల్. ఈ విషయమై ఇతడు ప్రతిపాదించిన **theory of katharsis** అతిప్రసిద్ధమైనది. దీనినీ దార్శనికుడు **TRAGEDY** స్వరూపమును తెలియుజేయు సందర్భమున ప్రకటించెను. "గంభీరము, స్వయంసంపూర్ణము, సమగ్రమును, నియతపరిణామాత్మకమై రూపకమునందలి వివిధభాగములందు వేరువేరుగా కన్పట్టెడ కళాత్మకమైన భాషాలంకారములతో అలంకరింపబడి, కథనాత్మకము కాక క్రియాత్మకమై భయకరుణల ఉద్రేకము ద్వారా ఆ మనోవికారములను ఉచితరీతిని క్షాళనముచేయునది విషాదరూపకము."[1]

1. **Tragedy is an imitation of an action that is serious ... in the form of action, not of narrative; through pity and fear effecting the proper katharsis or purgation of these emotions.**

—ARISTOTLE's THEORY OF POETRY & FINE ARTS. P. 28

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Tragedy యందు భయకరుణాదిభావముల తీవ్రరూపము ననుభవించుటచే ప్రేక్షకునియందలి భయకరుణాదిభావములు ఉద్బుద్ధములై అభివ్యక్తము లగును. బాహ్యోత్తేజమువలన ఈ కటుమనోవికారములు వెంటనే ఉత్తేజితములయి అభివ్యక్తములగుటవలన వానియందలి కటుత్వము నశించి తత్ఫలముగ ప్రేక్షకుని మనస్సు విశదమగును.

Katharsis అనగా **Purgation**. విరేచనము, క్షాళనము, శోధనము అని అర్థములు చెప్పికొనవచ్చును.

అరిస్టాటిల్ ఇచ్చిన సమాధానమునకు ఆధారము వైద్యశాస్త్రము. రేచకౌషధము శరీరమందలి అస్వాస్థ్యకరములగు పదార్థములను బహిష్కరించి, రోగి శరీరమును శుద్ధము, స్వస్థము నొనర్చినటుల 'ట్రాజెడీ' చిత్తమందలి మనోవికారములను ఉద్బుద్ధము, అభివ్యక్తము చేసి ప్రేక్షకుని మనస్సున వైశద్యము కలిగించును. ఇట్లు విషాదరూపకము దర్శించుటవలన శ్రవణమననములవలన చిత్తము నిర్వికారమై శాంతిని పొందును.

కావ్యాస్వాదమువలన కలిగిన ఈ చిత్తశాంతి అభావాత్మకమైనది. కేవలము అభావాత్మకమైన ఈ చిత్తోపశమనము పొందుటకే సామాజికుడు నాట్యశాలకు వెళ్ళునా? - యనుట ఒక గొప్పసమస్య. దీని నాధారము చేసికొనియే "ప్రేక్షకుడు భావముల విరేచనార్థము కాక తదోపభోగార్థమై మాత్రమే నాటకమునకు వెళ్ళును. ప్రేక్షాగృహము వైద్యశాల కాదు గదా?"యని **F.L. Lucas** ఈ సిద్ధాంతమును విమర్శింపవలసి వచ్చినది.

ఉపభోగానందము :

సత్యము, గభీరము అగు ఆనందమును సృష్టించుటయే **Tragedy** యొక్క ఉద్దేశము. అనుభూతులకు భయపడకుండుటయే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవజీవితమునందలి విశేషము. మానవుడు నూత్నములగు అను భూతులను పొందుచు తద్వారా సారస్యము ననుభవించును. ఈ యను భూతుల ననుభవించుట అతని స్వభావము. నియతిగతమైన కఠోరత్వము నిత్యజీవితమున నూత్నానుభవముల ననుభవింపకుండ నిరోధించినపుడు కాల్పనికప్రపంచసహకారమున ఈ యభిలాషను తీర్చుకొనును. భావో ద్వేగములను క్షాళన మొనర్చుకొనుటకై సామాజికుడు Tragedyని చూచుటకు వెళ్ళు ననుట సరికాదు భావములను భోగించుటకే అతడు నాటకశాలను ప్రవేశించును.[1]

ఆనందము నొసగకున్నచో **Tragedy** కి అస్తిత్వమే లేదని **Aber Crombie** అభిప్రాయము.[2]

రూసోమతము :

విషాదరూపకమువలన సామాజికునకు ఒకవిధమైన ద్వేషజన్యా నందము కలుగును. స్వపీడపరపీడలు మానవప్రవృత్తియందు సహజము లగుట దీని కాధారము. మనకు ఇతరుల దుఃఖమువలన ప్రచ్ఛన్నమగు సుఖము లభించును. ఇది మానవుని ఆద్యమైన పాశవికసంస్కారము. దీని కారణమున నాటకమున నాయికానాయకులు విపద్గ్రస్తులైనపుడు సామా

1. **Life is fascinating to watch, whatever it may be to experience. And so we go to tragedies not in the least to get rid of emotions but to have them, more abundantly, to banquet, not to purge.**

   —F. L. Lucas : TRAGEDY. P. 52.

2. **Tragedy does not exist unless it is enjoyed.**

   —The idea of great Poetry. P. 169.

   (కైలాసపతి ఓఝా వ్రాసిన హిందీ గ్రంథము : సిద్ధాంత్ ఔర్ పరంపరా. పుట 41 లోని ఉద్ధరణ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జికునకు గలుగు ఆనందము సీతాకోకచిలుకయొక్క అందమైన రెక్కలను ఛేదించుచు బాలుడు పొందు ఆనందముతో పోల్పదగినది.

పరపీడనకు రెండవపక్షము స్వపీడనము. తనను తాను బాధించుకొనుటయందును మనుష్యు డొకవిధమైన ఆనందము పొందును. దుఃఖానుభవముకూడ ఒక విలాసమే.

రూసో ప్రతిపాదించిన ఈ ప్రవృత్తులు అసాధారణమనఃస్థితికి ద్యోతకములు సామాన్యము, స్వస్థము అగు చిత్తవృత్తియందు స్వపర పీడనలు అసంభవము. కావున కొంద రాలోచకులు వీని స్థానమున మానవసానుభూతిని కల్పించిరి.

సానుభూతిసిద్ధాంతము :

కారుణికదృశ్యములవలన సానుభూత్యాత్మకమైన సుఖము కలుగును. ఇది ఆత్మసానుభూతిదే యగు ఒక రూపము.

ఇది సంగతమే యైనను ఇందొక సమస్య యున్నది. వాస్తవ జీవితమున కరుణదృశ్యము చూచుటవలనను సానుభూతి కలుగును. అయినను ఇందు సుఖము లేదు. ఇట్టి సంఘటనలవలన ఉదాత్తభావనలు పైకి ఉబికివచ్చుటచే కర్తవ్యజ్ఞానము జాగృతమగును. వైయక్తికసీమల నధిగమించి చిత్తము సాత్త్వికమగును. ఇంతటితో ఈ యనుభవము సుఖమయ మనుటకు వీలులేదు. ఇది పునరావృత్తమైనచో దీనినుండి తప్పుకొనుటకు యత్నించుటయు కలదు. సుఖస్థితి దీనికి భిన్నమైనది. సుఖావృత్తిని కోరుట మనుష్యునకు స్వాభావికము.[1]

1. డా॥ నగేంద్ర : రససిద్ధాంత. పుట 128.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తేజనవాదము :

Hume మున్నగువారు నైతికజీవితమందలి నిస్సారతవలన విముక్తి పొందుటకు Tragedy ని అవలోకింతురని చెప్పిరి. భయ శోకములు ఆధారములైనను విషాదరూపకదర్శనమువలన జీవితమున ఒకవిధమైన ఉత్తేజన కలుగును. తప్పుకొనుటకన్న దుఃఖభోగమున రస మధికముగా నుండును.[1]

ఈ వాదముపై ఉత్తేజనసిద్ధాంతప్రభావము కలదు. కటుత్వ మున్నను ఉత్తేజనవలన ఒకవిధమైన ఆనందము కలుగును.

ఉత్తేజమునకు, ఆనందమునకు చాల భేద మున్నది. నిత్య జీవితమువలన వేసట జెంది ఉత్తేజమును పొందగోరుటలో సందేహము లేదు. కాని వాస్తవికోత్తేజము లభింపక కాల్పనికోత్తేజము నమభ వించుటకై ప్రేక్షాగృహమునకు వెళ్ళుదు మనుట పొరపాటు. శోక భయములవలన జనించు ఉత్తేజమున ఆనందమును కల్పించుట స్వస్థ మైన మానసికస్థితియందు మాత్ర మసంభవము.

నైరాశ్యవాదము :

Tragedy సాహిత్యప్రక్రియ లన్నింటిలో సర్వోత్తమమైనది. దీని వలన కలుగు మహత్తరప్రభావమువలనను, దుస్సాధ్యముల సాధించుట వలనను దీని కీ మహత్త్వము లభించినది.[2] ప్రపంచము స్వప్నసదృశ

1. THE WORLD AS WILL AND IDEA : Vol. I. P. 326
2. What gives to all tragedy, in whatever form it may appear, the peculiar tendency towards the sublime, is the awakening of the knowledge, that the world life can afford us not true pleasure, and consequently is not worthy of our attachment.
-THE WORLD AS WILL AND IDEA Vol. III. P.213.
(హిందీ ఆనువాదీ : సిద్ధాంత్ ఔర్ పరంపరా-పుట 68నుండి ఉద్ధరింపబడినది.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైనది. దీని యెడల జాగరూకులమై యుండవలెను. సాంసారిక జీవితము నిత్యమైన ఆనందము నొసగదు. ఇందలి భయానక దృశ్యములు జీవిత మందలి నిస్సారతను ప్రకటించి, జీవనసంఘర్షణ వ్యర్థమని బోధించును. ఇది **Tragedy** ఇచ్చు సందేశము.

వైరాగ్యమును కలుగజేసి, జీవనేచ్ఛను కుంఠిత మొనర్చుటయే విషాదరూపకముల ఉద్దేశము ఈ యభిప్రాయముల ప్రకటించినవాడు సుప్రసిద్ధ జర్మన్ తాత్త్వికుడైన షోపెన్ హవర్. బౌద్ధదర్శనము యొక్క దుఃఖవాదప్రభావ మితనిపై నున్నది. బౌద్ధమతానుసారము దుఃఖము ఆర్యసత్యములలో మొదటిది దీని సమ్యక్‌జ్ఞానమే సిద్ధి. సత్య జ్ఞానమువలన కలుగు ఆనందమే కరుణప్రధానమైన కావ్యమువలనను లభించును.

శెపెన్ అభిప్రాయము :

అహంకారము, అధికారలాలసత మానవజీవితమందలి ప్రబల దుర్గుణములు. ఈ రెండుగుణములను ఉపచారము చేయుటకై ట్రాజెడీ ఆవిష్కర్తలు మరి రెండు ఆవేగములను ఉత్తేజితమొనర్ప నెన్నుకొనిరి. భయకరుణలే ఈ ఆవేగములు. ఎంతటి ఉదాత్తచరితుడైనను వీనివలన తప్పుకొనలేడు కదా! అను విచారము కరుణను ఉద్రేకపరచును. అవ్యక్త రూపమున నిది ఆర్తులయెడ మార్దవము కలిగించి తత్సహాయార్థము ప్రేరేచును. ఈ గుణము నైతికగుణము లన్నిటికంటెను అభిజాత్యము, దైవతుల్యము నైనది.[1]

ఇది నీతిపరమైన వ్యాఖ్యానము. నైతికతత్త్వమునకంటె కళాత్మక మైన విషాదరూపకతత్త్వము భిన్నమైనది.

1. రస సిద్ధాంత్ ఔర్ సౌందర్య శాస్త్ర్ : నిర్మలా జైన్ : పుట 142

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

NICTSCHE : అభిరుచివలని ఆనందము :

మానవజీవితమున భయశోకముల వేధ నివారింపరాని సత్యము. కావున వాస్తవజీవితమునకును, మానవప్రకృతికిని దార్శనిక వ్యాఖ్యానమే tragedy. TRAGEDY జీవితమున అభిరుచిని ప్రతిష్ఠించు ఉదాత్తమైన కళ. ఇది మిక్కిలి కఠినము, అనివార్యమునగు ద్వంద్వముల సంఘర్షణ జ్ఞానము కలుగజేయుచునే తద్గతబాధలనుండి మనలను దూరముగా నుంచును.[1]

SCHOPENHAUER దుఃఖవాదమును ఖండించుచు NICTSCHE ఈ మతమును ప్రతిపాదించెను.

నికెల్ అభిప్రాయము :

TRAGEDY యందు మానవహృదయమందలి శౌర్యోదాత్తాది భవ్యగుణములు ప్రదర్శింపబడును. వీరత్వము పతనమగుటలోను ఒక గొప్పతనమున్నది. ఇది భయశోకములను దివ్యప్రకాశముచే వెలిగించును. ఇట్టి దృశ్యముల సాక్షాత్కారమువలన మనస్సున క్లేశము కలిగింపక ఒక ఉదాత్తమైన అనుభూతిని సృజించును. ఇది నిశ్చయముగా సుఖకర మైనది.

I. A. RICHARDS - అంతర్వృత్తుల సామంజస్యము :

ఇతని Harmony of Impulses సిద్ధాంతము సాహిత్యక్షేత్రమున మిక్కిలి ప్రసిద్ధము. అంతర్వృత్తులకు సామంజస్యము కూర్చుటయే సాహిత్యమునకు గల ఉద్దేశము. పరస్పరవిరుద్ధములైన గుణములు, భావ

1. THE BIRTH OF TRAGEDY : P. 194.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములమధ్య సమన్వయము సాధించుటలో ట్రాజెడీ (TRAGEDY) కంటె పరమరమణీయమైనది మరియొకటి లేదు.[1]

అంతర్వృత్తుల సామంజస్యముయొక్క న్యూనాధిక్యములను బట్టి ఒక కావ్యమందలి కళాత్మకమూల్యములను నిర్ణయింపవలసి యుండును.

TRAGEDY కి ఆధారభూతములైన అంతర్వృత్తులు భయ కరుణలు. ఇవి పరస్పరము విరుద్ధములైనవి. కరుణ ఆకర్షణధర్మము కలది. భయము వికర్షణధర్మము కలది. స్వాభావికముగా వీనిమధ్య సామంజస్యము కూర్చుట కష్టము. ట్రాజెడీయందు ఈ అంతర్వృత్తులలో సామంజస్యము కూర్చు శక్తి సర్వాధికము. ఈ అంతర్వృత్తుల సమన్వయమువలన నిశ్చయముగా పరితోషము కలుగును. కావున **Tragedy** వలని ప్రభావము క్లేశావహముకాక పరితోషకారకము.

విరుద్ధావిరుద్ధభావములచే పోషింపబడు స్థాయిభావము రసరూపమున ఆస్వాద్యమగునను భారతీయసిద్ధాంతమునకు, రిచర్డ్స్ అభిప్రాయములకు పరోక్షసామ్యము గోచరించుచున్నది. రసపరిపాకముననను **Harmony of emotions** గోచరించును.

Tragedy అంతర్వృత్తులలో సామరస్యము కూర్చి, చేతనను సమాహిత మొనర్చు ననుట సరియైనదైనను ఈ సామరస్య మెట్లు ఘటిల్లుచున్నది? దుఃఖము సుఖముగా నెట్లు పరిణమించుచున్నది?-యను నది ప్రధానసమస్య.

1. What clear instance of the balance or reconciliation of opposite and discordant qualities can be found than tragedy ?
— Principles of Literary Criticism. P. 245.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుఃఖమూలకములైన శోకభయకరుణాదిభావముల ఆస్వాదన విషయమై ప్రాచ్యపాశ్చాత్యదార్శనికులు, ఆలంకారికులు ప్రకటించిన సమీక్షలు, అభిప్రాయములు కొన్ని పైన ఉద్ధరింపబడినవి. ఇంకను అనేకులు ఈ విషమసమస్యను పరిష్కరింప ప్రయత్నించినవారు కలరు. వీరిలో కొందరు ఆనందవాదమును సమర్థింపగా మరికొందరు దుఃఖవాదమును పైకెత్తిరి. వీరల సమీక్షలను ప్రధానముగా మూడువర్గములందు విభజింపవచ్చును.

1. లౌకికదృష్టి 2. కళాదృష్టి 3. తాత్త్వికదృష్టి.

లౌకికదృష్టి యనగా శోకభయకరుణాది దుఃఖదములైన భావములను విశేషరూపమున కాక లోకమునం దున్నట్లుగనే కావ్యమునందు ననుభవించుట. కళాతాత్త్వికదృక్పథములు ప్రసిద్ధములే.

సామాన్యముగా పై యభిప్రాయము లన్నిటియందును కొద్దియో గొప్పయో సత్యాంశము గోచరించుచుండును. కొన్ని సిద్ధాంతములు అధికసంఖ్యాకుల మన్ననలకు పాత్రములైనవి.

ఆత్మ ఆనందస్వరూపమని విశ్వసించువారికి అభినవగుప్తుని సమాధానము సరిపోవుచున్నది.

సంవిద్విశ్రాంతి, సత్త్వోద్రేకములను విశ్వసింపకున్నను సామాన్య హేతువాదము, మనస్తత్త్వశాస్త్రము ఆధారముగా భట్టనాయకుని నిర్ణయములు ఉదాత్తములు, యుక్తియుక్తములు. ఇతడు ప్రతిపాదించిన సాధారణీకరణము (Universality), కళాత్మక సామంజస్యము అను సిద్ధాంతములు ఈ ప్రశ్నకు విశ్వజనీనము, సర్వాధికమైన సమాధానము కలిగింప సమర్థమైనవి. సుప్రసిద్ధ పాశ్చాత్య విమర్శకులు, కళావిదులు తమ తమ పద్ధతిని ఈ విషయములనే ప్రతిపాదించిరి.

8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జిజ్ఞాసాపరితోషమునకై అనేకసిద్ధాంతముల సహాయమున 'దుఃఖము సుఖముగా పరిణమించు' సమస్యకు సమాధానము నొకదానిని సూచింపవచ్చును.

కావ్యమునందలి శోకము ప్రత్యక్షానుభవమునకు విషయము కాక కల్పనాత్మకానుభవమునకు విషయ మగుటచే కల్పనాప్రభావమున దాని తీవ్రత తగ్గిపోవు ననుటలో సందేహము లేదు.

కావ్యగతమైన ఈ శోకము వైయక్తికము కాక సాధారణీకృతమైనది కావున, మమత్వజన్యమగు బాధ, నిరాశ ఇందుండవు. వ్యక్తిగతమగు రాగద్వేషముల వలన విముక్తి పొందుటచే చేతన వైశద్యము కలదగును. చిత్తవైశద్యము నిశ్చయముగ సుఖప్రదము.

కరుణరసకావ్యములందు సామాన్యముగా కరుణము మహనీయులతో సంబంధము కలదై యుండును. మహత్త్వసంసర్గమున శోకాదుల లఘుత్వము నశించి వారలు ఉదాత్తతచే వెలుగొందుదురు. కరుణదృశ్యములందలి మానవుని శౌర్యగరిమల నిదర్శనము సామాజికుల చేతనను ఉత్కర్షకు కొనిపోవును.

ఉత్తరరామచరితమందలి రామచంద్రుని ఉదాత్తకర్తవ్యపరాయణత వారల వ్యక్తిగతజీవితమును విశేషమహత్త్వముచే మండిత మొనర్చును. ఇట్టి సందర్భములు జీవితమందలి గభీరపక్షమును ముందుంచును. వీని వలన సహృదయుడు గహనతరజీవనసత్యములను సాక్షాత్కరించుకొను అవసరము కలవా డగును. ఈ సత్యదర్శనమువలన ఆత్మోత్కర్ష సిద్ధించును.

అంతమున కళాప్రక్రియ లేశమాత్రమైన దుఃఖమును నశింపజేయును. కళాప్రక్రియవలన కళాకారుడు వికీర్ణములైన సాధనములందు సామంజస్యము కూర్చి అనేకత్వమున ఏకత్వము ప్రతిష్ఠించును; విరూపమునకు రూపకల్పన కావించును.

ఇట్టి కళాత్మకప్రతీతివలన నిశ్చయముగా ఆనందము లభించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ట్రాజెడీప్రభావము : కరుణరసము

అరిస్టాటిల్ ప్రతిపాదించిన TRAGEDY ప్రభావమునకు, కరుణ రసమునకు సన్నిహితమైన సామ్యము గోచరించును. ట్రాజెడీప్రభావము నకు ఆధారభూతములగు భావములు భయకరుణలు. ఈ భావములు రెండును దుఃఖప్రధానములు. కరుణరసమునకు స్థాయియైన శోకము ఇష్టజనవియోగము, విభవనాశము, వధ, బంధము, దుఃఖానుభవము మున్నగు విభావములవలన ఉత్పన్నమగు నని భరతుడు వచించెను.[1] కరుణరససంచారులలో భయముకూడ చేరినది. భయానకరససందర్భము నను వధబంధాదులు విభావములుగా పేర్కొనబడినవి.[2]

శోకాంతర్గతముగ కరుణకు ప్రాధాన్యముండుటతోబాటు వధబంధా దుల కారణముగ భయమునకుగూడ స్థానము కలదు. కరుణరసపరిపాక మున శోకస్థాయిభావాంతర్గతముగ కరుణతోబాటు భయమునుకూడ మన సాహిత్యశాస్త్ర మంగీకరించినది.

ఇష్టనాశము శోకమునకు కారణము. దీనివలన భయకరుణలు రెండును జనించును. ఇష్టజననాశాదివిపత్తులవలన కరుణయు, ఇట్టి విపత్తు పునరావృత్తము కాగలదను శంకవలన భయమును కలుగును.[3]

TRAGEDY వలన భయకరుణల మిశ్రమానుభూతి కలుగగా శోకస్థాయిభావమూలమున కరుణరసానుభూతిమాత్రమే కలుగును. ఇదియే ఈ రెండుమతములందు గల మౌలికభేదము.

1. నాట్యశాస్త్రము : పుట 324
2. నాట్యశాస్త్రము : పుట 337
3. ARISTOTLE'S THEORY OF POETRY AND FINE ART : P. 253

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసకోవిదులు భయానకమును స్వతంత్రరసముగా నంగీకరించిరి. భయానకరసము కరుణమునకు మిత్రరసము. ఇది అంగరసముగా నుండి కరుణమును పోషింపవచ్చును. భయము కరుణరసమున ఉద్దీపకముగను, సంచారిగను ఉండగలదు కాని దానితో కలిసి మిశ్రరసమును ఉద్బుద్ధము చేయదు. ఇష్టజనవధమున తప్ప తక్కిన కరుణరసవిభావములందు భయము తప్పక నుండ నవసరము లేదు. కరుణమున వధ అనివార్యము కాదు. విభవనాశాదులవలనను కరుణము జనించును. మృత్యువు కరుణమున చేరినను, భయసాహచర్యము లేకున్నను మృత్యువు ఘటింప వీలున్నది.

సీతావివాసాదులందు భయస్పర్శలేని కరుణము ద్యోతకమగును. అరిస్టాటిల్ భయభావములేని విషాదరూపకమును ఆదర్శమైన tragedyగా పరిగణింపలేదు.[1]

మహత్తరమైన సీతాదేవిచరితమును మించిన కరుణఘట్టము భారతీయులకు మరియొకటి లేదు కదా!

ఆ యా దేశకాలపరిస్థితులే ప్రాక్ప్రతీచీదృక్పథములందు ఈ విషయమై భిన్నాభిప్రాయములకు కారణ మగుచున్నవి.

1. ARISTOTLE'S THEORY OF POETRY AND FINE ART : Butcher. P. 263.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్సర్యోదయము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవప్రకృతి అతివిచిత్రమైనది. అది సహనత్యాగాదిమహోదార గుణములకు, సత్యాహింసాదిపరమధర్మములకు నిలయము. అసూయా ద్వేషాదినీచగుణములకు, లోభాహంకారాది దుష్టప్రవృత్తుల కాలవాలము. సద్గుణము లోకవంక ఆత్మోద్ధరణకు, లోకకల్యాణమునకు దారి తీయుచుండ, దుర్గుణము లోకవైపు ఆత్మవినాశమునకు, సమాజవిచ్ఛేద మునకు త్రోవ చూపుచుండును. మంచిచెడ్డలకు జరుగు నీసంఘర్షణలో ఎందరో ఉత్తములు, ధార్మికులు, వీరులు, ఉదారులు బాధలకు, వినాశ మునకు గురియగుచుందురు. ఇట్టి విపత్తులే లోకమున శోకమునకు హేతువులు. కావ్యములందు పోషింపబడు ఇట్టి శోకమే కరుణవ్యప దేశమున సామాజికులచే ఆస్వాదింపబడుచున్నది.

భరతవంశీయుడగు విచిత్రవీర్యుని కుమారులు ధృతరాష్ట్రి పాండురాజులు. అన్న గ్రుడ్డివా డగుటచే పాండురాజు సింహాసనము నధిష్ఠించి దిగ్విజయము చేసెను. అన్నగారిచే అశ్వమేధము లనేకము చేయించి యతనిని వినయవిధేయతలతో సేవించుచుండెను. పాండురా జొకనాడు మృగయావ్యసనలోలుడై అరణ్యమున కేగి హరిణమిథున రూపమున కామకేళి దేలుచున్న మునిదంపతులను బాణముతో గొట్టెను. కిందముడను ఆ ముని పాండురాజు ప్రియురాలితో సంగమించినచో పంచత్వము నొందునని శపించెను. శాపవశమున జీవనమాధుర్యము నుండి దూరమైన పాండురాజు భోగభాగ్యములను, రాజ్యమును త్యజించి నిర్వేదము పొంది అరణ్యముల కేగి మునివృత్తి నవలంబించెను. సంతా నము లేనందున చింతితు డయ్యెను. దేవతాంశమున పుత్త్రిలు కలుగుదు రని మును లాతని దీవించిరి. భర్త్రాజ్ఞను పురస్కరించుకొని కుంతీదేవి దుర్వాసు డొసగిన మంత్రముల ననుష్ఠించి ధర్మజభీమార్జునులను కనెను. మాద్రికి నకులసహదేవులు జన్మించిరి. బాలురు పెద్దవారై వేదాధ్యయ నాదులను చేయుచుండిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండురాజు ఏకాంతమున నున్న మాద్రిని గాంచి రమించి ప్రాణములను కోల్పోయెను. మాద్రి సహగమనము చేసెను. పరమ తేజస్వులగు పాండుకుమారులను, కుంతీదేవిని తెచ్చి తపోవనమందలి మునులు కురువృద్ధుల కప్పగించిరి.

ఇంతకాలము దుర్యోధనాది ధార్తరాష్ట్రులకు ఆడినది ఆటగా నుండెను. పాండవుల రాకతో వారి ప్రభావము తగ్గుముఖము పట్టినది. ఆటపాటలందు మహాబలసంపన్నుడగు భీముడు దుశ్శాసనాదులను ముప్పతిప్పలు పెట్టుచుండెను. దీనికి సహింపక దుర్యోధనుడు శకుని దుశ్శాసనాదుల విచారించి-

ఉపాంశువధఁ జేసి మధ్యము మదోద్ధతుం జంపి ని
స్సపత్నముగ ధర్మనందను నశక్తు బంధించి యే
నపాండవముగా సముద్రవలయాఖిలక్షోణి మ
త్కృపాణపటుశక్తి నత్యధికకీర్తినై యేలెదన్. -ఆది V. 168.

అని పాపబుద్ధి గలవాడై భీష్మవిదురు లెఱుగకుండ భీముని గంగ మడువున ద్రోయించెను. విషోరగముల గరిపించెను. విషాన్నము పెట్టించెను. ఈ దుష్టయత్నము లన్నియు వ్యర్థము లయ్యెను. దీనికి సిగ్గుపడి దుర్యోధనుడు పాండవులకు అపాయముసేయ మార్గాంతరముల చింతించుచుండెను.

ద్రోణాచార్యుడు తన శిష్యులను పరీక్షించుసందర్భమున అర్జునుని అతిలోకపరాక్రమము లోకమునకు వెల్లడియైనది. కుమారాస్త్రవిద్యా ప్రదర్శన మప్పుడు భీమదుర్యోధనుల గదాయుద్ధము భావికురుపాండవ మహారణమును సూచించినది. గురుదక్షిణార్థము ద్రుపదుని బంధించి తెచ్చుటకు మహోత్సాహము చూపిన దుర్యోధనాదులు శత్రువుల ధాటికి తట్టుకొనలేక వెనుకంజ వేసిరి. భీమార్జునులు శౌర్యము మెరయ విజృం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భించి, ద్రుపదుని బంధించి గురుదక్షిణగ సమర్పించి ఆచార్యాదుల విశేషాభిమానమునకు పాత్రులైరి. పాండుపుత్త్రులముందు ధార్తరాష్ట్రులు వెలవెలబోయిరి.

పాండవులు ప్రజారంజకుడగు పాండురాజు పుత్త్రులుగ, తండ్రి లేని పిల్లలుగ, మహనీయరూపతేజోవిరాజితులుగ రాజధానిలో ప్రవేశించుటతోడనే ప్రజలదృష్టి వారలవైపు మరలినది.సానుభూతి పెరిగినది. దీనికితోడు యుధిష్ఠిరుని సత్యధర్మనిష్ఠ, భీముని గదాయుద్ధనైపుణ్యము, అర్జునుని కార్ముకకౌశలము, నకులసహదేవుల పరాక్రమము లోకమున ప్రాకిపోయినవి. దీనికి ధార్తరాష్ట్రులు మత్సరగ్రస్తులైరి.

ధృతరాష్ట్రుడు యుధిష్ఠిరుని రాజ్యభారధురంధరునిగా నెరింగి భీష్మవిదురులతో విచారించి అతనిని యౌవరాజ్యాభిషిక్తుని చేసెను. తమ్ములు దిగ్విజయము చేసి అమూల్యధనరాసులు తెచ్చి అన్న కర్పించిరి. ధర్మజుడు యౌవరాజ్యయుతుడైనను పెంపున సార్వభౌముడై ప్రకాశించెను.

యుధిష్ఠిరుని యౌవరాజ్యాభిషేకము, భీమార్జునుల శౌర్యపరాక్రమములు సహింపక దుర్యోధనుడు కర్ణదుశ్శాసనులతో మంతనములు ప్రారంభించి ఒకనాడు తండ్రి కడకు చేరి ఇట్లు విన్నవించెను: "వీరులగు పాండవులకు నేను వెరతును. ధర్మజుని యువరాజును చేసితివి. దీని వలన పౌరజానపదబ్రాహ్మణప్రధానవరులు ధర్మజున కనురక్తులై నిన్ను, భీష్ముని ఆదరింపక 'ప్రజ్ఞాచక్షుడు రాజ్యరక్షణ సేయ సమర్థుడు కాడు. భీష్ముడు సమర్థుడయ్యు రాజ్యభారము నిర్వర్తింపనని ప్రతిజ్ఞ పూనెను. కాన, పాండవజ్యేష్ఠుడైన యుధిష్ఠిరునకు రాజ్యాభిషేకము సేయుదము. అతడు తరుణుడయ్యు గుణవృద్ధుడు, ధర్మశీలుడు, పరాక్రమవంతులైన తమ్ములు గలవాడు. రాజ్యప్రతిష్ఠితు డయ్యేనేని వృద్ధుల, నమాత్యుల, బంధుమిత్రుల తొల్లిటికంటె మిక్కిలిగా పూజార్హుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెల్ల పూజించును. పితామహుడైన భీష్మునిని, సపుత్రికుడైన ధృతరాష్ట్రుని అతిభక్తి నభీష్టభోగానుభవపరుల జేయును. దీనికి విదురుడును ఒప్పుకొను'నని యెప్పుడు తమతో విచారింతురని వింటి. కర్ణశూలాయమానములైన మూర్ఖప్రజల పలుకులు వినలేను. పాండవుల నెట్లైన నగరమునుండి సాగనంపవలెను."

ధృతరాష్ట్రుడు తనను పాండురాజు భక్తితో సేవించినది స్మరించి ప్రజానురక్తులగు పాండవుల నెట్లు బాపనేర్తు ననెను. అట్లైనచో పైతృకమైన రాజ్యమును పాండవులు, వారివంశీయులు క్రమముగా ననుభవింప నర్హు లగుదురు. మే మన్యులను కొలచి బ్రదుకలేము. కావున పాండురాజుపై భక్తియు, పాండుపుత్రులయెడ దయయు దలపకు మని తండ్రికి దుర్యోధనుడు తెలియజేసెను. అందరు ధర్మజుని రాజ్యమునే కోరుదురు. దుష్టజనులు పక్షపాతవచనము లుడుగువరకు ఉపాయమున కుంతిని, పాండవులను తదీయభృత్యామాత్యవర్గముతో వారణావతమునకు బంపుదము. మనకు రాజ్యము సుప్రతిష్ఠితమగువరకు వా రచటనుండి తిరిగి వత్తు రనెను. నే నెల్లప్రొద్దు నీ యభిప్రాయమునే తలతును. ఇది దారుణము కావున ఈ మాట ఎవరిముందును పలుక నేరనని ధృతరాష్ట్రుడు కొడుకు మాటలకు తలయొగ్గెను.

'గంగాతీరమందలి వారణావతము సర్వసుఖాస్పదము. మీరు, కుంతియు సపరివారముగ అందు వసించి పాండురాజునకు హితముగ గోహిరణ్యాది మహాదానములు గావించి కొంతకాలమునకు తిరిగి వచ్చునది'యని ధృతరాష్ట్రు డాదేశింపగా పాండవులు దుర్యోధనాదులను ప్రేమపూర్వకముగ సంభావించి, భీష్మాదులకు ప్రణమిల్లి వారణావతోన్ముఖులైరి. దుర్యోధనుడు పురోచనశిల్పాచార్యునిద్వారా ముందే లాక్షాగృహము నిర్మించి పాండవుల నందు తుదముట్టించుటకు సన్నాహము చేసి యుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులు అమాయికముగ పెదతండ్రిమాట నమ్మి వారణావతమునకు ప్రయాణమై పోవుచుండ బ్రాహ్మణక్షత్రియప్రముఖానేక జనములు శోకసంతప్తహృదయు లయి,

ఇప్పాండుపుత్త్రుల నేలకో ధృతరాష్ట్రుఁ
డేకత మనుపంగ నిచ్చగించె
నిది యధర్మంబని యెఱిఁగి గాంగేయాదు
లేల వారింపరో యెఱుఁగరొక్కొ
పితృపితామహులచే భృతపూర్వమై క్రమా
గతమైన రాజ్యంబుఁ గరము నెమ్మిఁ
బాండుసుతజ్యేష్ఠు భరతకులశ్రేష్ఠు
ధర్మజుఁ బూన్పక ధర్మ వుడిపి

యేల వృద్ధరాజు లెడసేసిరో పార్థుఁ
డరుగు నెడక మనము నరిగి యతని
యున్నచోన ప్రీతి నుండుద మిందుండ
నేల యనుచుఁ బౌరులెల్లఁ దెరలి. —ఆది-vi-143.

పాండురాజుపై ప్రజలకు ఎనలేని గౌరవ ముండెను. కర్మవశమున నత డరణ్యములందు మునివృత్తి నవలంబించుట వారికి బాధ కలిగించెను. ధృతరాష్ట్రుని పాలన మెట్లో కొంతకాలము గడచిపోయెను. ఇంతలో పాండుపుత్త్రులు నగరము ప్రవేశించిరి. వారి తేజోమహిమ, బలపరాక్రమములు, ధర్మదృష్టి, ప్రజానురంజకత్వము ప్రజల నెక్కుడుగా ఆకర్షించెను. వారియెడ పూజ్యభావము కలుగజేసెను. యుధిష్ఠిరుడు యువరాజగుటలోను ప్రజాభిమానము చాల పని చేసినది. పాండవులపై గల ప్రజానురాగ మెంతటిదో దుర్యోధనుడు తండ్రితో పలికిన మాటల వలన తెలియగలదు. దీనివలన అతనికి వెరపుకూడ కలిగినది. ఈ వెర పే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పౌరజానపదులనుండి యుధిష్ఠిరాదులను వేరుచేసి వారణావతమునకు పంపుటకు కారణమైనది.

ధృతరాష్ట్రుడు పాండుపుత్త్రులను వారణావతమునకు పంపుటలో ఏదో మోసమున్నట్లు ప్రజలు గ్రహించిరి. ఇట్టి పని అధర్మమని తెలిసియు భీష్మాదులు వారింపకుండుట వారి కాశ్చర్యము కలిగించినది. పితృపితామహక్రమప్రాప్తమైన రాజ్యమునకు పాండుసుతజ్యేష్ఠుడు, భరతవంశశ్రేష్ఠుడు అగు ధర్మజుని పట్టాభిషేకము చేయవలసిన సమయమిది. దీనికి బదులు తమ్ములతోబాటు ఎక్కడికో పంపబడుచున్నాడు, ధర్మజుడు. ధర్మజ్ఞులైన కురువృద్ధు లుండియు ధృతరాష్ట్రు డధర్మకార్యమునకు పూనుకొనగా నిరోధింపక ఉపేక్షించి రెందులకో యని ప్రజలు విషాదసంశయవితర్కములకు లోనైరి. పౌరులెల్ల అర్జునాదు లెక్కడ ఉందురో అక్కడికి వెళ్ళి నివసింతమని నగరమును వదలి పాండవుల ననుసరించిరి.

'ఇందుండనేల' యనుటవలన దుశ్చర్యను ఖండించుచు ప్రజలు చేసిన సంఘబహిష్కారము గోచరించి తమ నాయకుని యెడల వారికున్న అభిమానము, అనురాగము వ్యక్తమగుచున్నవి. ఇది నేటి **Social boycott** ను జ్ఞప్తికి తెచ్చుచున్నది.

ప్రకృతిరంజకులగు పాండవులవలని వియోగము పురప్రజల శోకమునకు ఆలంబనము. యుధిష్ఠిరుని భరతకులశ్రేష్ఠత, సత్యధర్మనిరతి, ప్రజానురాగాదులు ఉద్దీపనవిభావములు. వీని సంయోగమున స్థాయిభావమైన శోకము కరుణరసరూపమున అభివ్యక్తమగుచున్నది.

ధర్మజుడు ప్రియపూర్వకముగ తమవెంట తరలివచ్చు ప్రజావాహినిని ఓదార్చి, పితృవచనముల వినకున్న ధర్మవిరుద్ధ మగునని చెప్పి వెనుకకు మరల్చెను. పరేంగితజ్ఞుడైన విదురుడు ధర్మనందనుని వెంట కొంతదూర మరిగి ధృతరాష్ట్రుని కులాభిమతమును తెలిపి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనునివలన కలుగు నుపద్రవములకు ప్రతీకారము తెలియజేయు చుందుననియు, విషాగ్నులవలన నప్రమత్తులై యుండుడనియు చెప్పి, వారిని కౌగిలించుకొని పాండురాజును తలచి కన్నీరు నించి వెడలి పోయెను.

పాండవులు కొంతకాలము వారణావతమునం దుండిరి. ఒకనాటి రాత్రి వారుండెడి పురోచన నిర్మితమైన లాక్షాగృహము దగ్ధమైపోయినది. ఐదుగురు కొడుకులతో ఒక స్త్రీ దగ్ధమై బూడిదలో కనిపింపగా కుంతీదేవి పుత్త్రులతోబాటు మరణించెనని పౌరులందరును శోకించిరి.

> బలవంతుల్ భరతాన్వయస్థితికరుల్ భాస్వద్భుజావీర్యని
> ర్దళితారాతులు భూరిభూభరమహాధౌరేయకుల్ పాండవే
> యులు నిష్కారణ మిట్లు వచ్చి ధృతరాష్ట్రోపాయమాయోత్థిత
> జ్వలనజ్వాలలఁ గ్రాఁగిరే యనుచు సంజాతార్తులై రెంతయున్.
> -ఆది-vi-167.

వీరులగు పాండవులు యుద్ధముననో, ప్రమాదమున చిక్కుకొనియో మరణించిన వేరుగా నుండెడిది. వీరు స్వీయాభిమతముననైన వారణావత మున ప్రవేశింపలేదు. కావున వీరి తప్పిందేమియు లేదు. దుష్టుడగు ధృతరాష్ట్రుని మాయోపాయము వలననే వారు అగ్నిలో పడి భస్మమై పోయిరని నగరవాసులు నిశ్చయించిరి. చనిపోయినవారు సామాన్యులైనచో నెవరును ఇంత పట్టించుకొనువారు కారు. బలవంతులు, భరత వంశమునకు స్థితిని గూర్చినవారు, బాహుబలమున శత్రువులను మర్దించిన వారు, ప్రజానురంజకముగ రాజ్యము సేయు సమర్థులు. – ఇన్ని సద్గుణ ములు ఏ ఒక్క రాజన్యునియందును ప్రోదిచేసి యుండవు. పాండవు లిట్టి అద్భుతము గొలుపు గుణములు కలవారు కావుననే ప్రజల కింత ఆదరాభిమానములు. ఒకరి కెట్టి కీడు చేయక నిష్కారణముగ భస్మ మగుట వారల కింకను బాధ కలిగించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులు లక్కయింట గాలుట పౌరుల శోకమునకు ఆలంబనము. భరతాన్వయస్థితికరత్వము, భూభరణధౌరేయత్వము మున్నగు వారల గుణస్మరణ ముద్దీపనము. క్రాగిరే యనుట అనుభావము. దీని వలన చింతావిషాదావేగములు వ్యక్తము. ధృతరాష్ట్రుని మాయోపాయ మనుటచే నిందాక్రోధములును పౌరుల దుఃఖమున సంచరించుచున్నవి. విభిన్నభావములచే పోషింపబడు నీ శోకము కరుణరూపమున సహృదయ వేద్య మగుచున్నది.

వారణావతవాసులందరు ఈ దారుణకృత్యము నిర్వహించినది దుర్యోధనుడే యని యెరింగి శోకించి, ఈ దుర్వార్తను ధృతరాష్ట్రునకు వచ్చి తెలియజేసిరి.

'మర్త్యాధము'లైన కర్ణశకునులు, దుర్యోధనాదు లున్న సభలో పాండవుల మరణ వార్త విని ధృతరాష్ట్రుడు ప్రలపించుచు ఆవరచిన ట్లరచెను. గాంధారి మున్నగు వారి రోదనధ్వనులు అంతఃపురమున వ్యాపించినవి. భీష్మాదికురువృద్ధులును, విప్రులును, పౌరులును శోకాక్రాంతులైరి. గంగాతీరమున ధృతరాష్ట్రాదులచే పాండవులకు పరలోకక్రియలు నిర్వర్తింపబడెను పాండవుల మరణమునకు దుర్యోధనుడు సంతసించి హితుడగు పురోచనుడు దగ్ధమైనందుకు దుఃఖించెను.

పాండవులు లాక్షాగృహమునుండి రహస్యముగ తప్పించుకొని భాగీరథిని దాటి మహారణ్యమున అధికక్షుత్పిపాసాపరవశులై నడవలేక యున్న తమ వారందర నెత్తికొని, భీముడు వాయువేగమున జని సాయాహ్నమున నొక వటవృక్షచ్ఛాయలో దింపెను. వృక్షముపై కెక్కి అటునిటు చూడగా ఒక కమలాకరము కనిపించెను. తాను నీరు ద్రావి కమలపత్రపుటముల నీళ్ళుగొని భీముడు మరలివచ్చుచుండగా సూర్యు డస్తమించెను. వృకోదరుడు తద్వటవృక్షముక్రింద నధికపథి శ్రాంతులై పైపుట్టములు పరచుకొని, తమ బాహుదండములు తల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గడలుగా నిద్రితులై యున్న సహోదరులను, తల్లిని జూచి పరమ దుఃఖితుడై ఆత్మగతమున నిట్లు తలపోసెను :

త్రిభువన సామ్రాజ్యశ్రీ
ప్రభుఁడగు ధర్మాత్మజుండు ప్రాకృతజను న
ట్లభిరూక్షతలంబున ని
ట్లభిభూతుం డగునె నిద్ర నతిఖిన్నుండై. -ఆది. VI-178.

ధర్మజుడు స్వర్గమర్త్యపాతాళరాజ్యలక్ష్మిని చేపట్టు సామర్థ్యము గలవాడు. మహార్హ శయనములపై విశ్రమించి అతిమృదులములైన ఉప ధానములను తలక్రింద నుంచుకొనువాడు. నేడు శత్రువుల మాయో పాయములచే తిరస్కృతుడై, వైభవమంతయు నశింపగా, రహస్యముగ ప్రాణములను కాపాడుకొనవలసివచ్చినది. ఆటవికునివలె విషమ రూక్ష తలమున పథిశ్రమమున తలక్రింద చేతుల నుంచుకొని నిదురింపవలసి వచ్చినది.

ధర్మజుని విభవనాశము భీముని శోకమునకు ఆలంబనము. త్రిభువన సామ్రాజ్య ప్రభుత్వము ఉద్దీపనము. అశ్రువైవర్ణ్యాది సాత్త్విక భావములు గమ్యములు. ప్రాకృతజనునట్లు కర్కశతలమున శయనించుట దైన్యవిషాదచింతాదివ్యభిచారిభావములకు సూచకము.

తల్లియగు కుంతీదేవిదైన్యస్థితిని చూచియు వృకోదరునకు ఆమె ఆభిజాత్యాదులు హృదయమున మెదలినవి. 'ఈ యమ కుంతిభోజాధిపుని కూతురు. వసుదేవుని చెల్లెలు. విచిత్రవీర్యుని కోడలు. కౌరవకులవిభూ షణుడైన పాండుమహారాజు పట్టమహిషి. పరమధార్మికులగు యుధిష్ఠి రాదులకు తల్లి. ఏవైపునుండి చూచినను ఉత్తమక్షత్రిసంబంధము. ఇంతేకాక పుష్పసుకుమారతరమూర్తి. శుచియు, సుకుమారమునగు తల్పమునందు శయనించియు నిద్రవోవనిది. నేడు దప్పిగొని, అలసి ఖిన్నయై కటికనేల మైమరచి నిద్రించుచున్న'దని భీమసేనుడు బాధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడెను. తల్లిశ్రేష్ఠరాజవంశపరంపరాస్మరణ, ఇప్పటి దైన్యవృత్తి కుమారుని శోకమును మిక్కిలి ఉద్దీపింపజేసి దైన్యవిషాదచింతాదులు అధికముగ సంచరించుటకు కారణమైనది. ఖలుడగు ధృతరాష్ట్రుడు సపుత్రికుడై పాపబుద్ధితో ఇల్లు వెడలజేసి లాక్షాగృహమున నుంచె ననుటతో అతనియందు క్రోధముకూడ స్ఫురించుచున్నది.

విరుద్ధావిరుద్ధభావములచే పోషింపబడిన వాయుపుత్త్రుని శోకము కరుణరూపమున ఆస్వాద్యమగుచున్నది.

ఇంతలో హిడింబుడను రాక్షసుడు పైకి రాగా భీముడు వానిని సంహరించి, తల్లియనుమతమున హిడింబను పరిగ్రహించెను. పాండవులు శాలిహోత్రు నాశ్రమముకడ నున్నవేళ వ్యాసమునీంద్రుడు వచ్చి 'కొడుకుమాటలు విని దురాత్ముడై దృతరాష్ట్రుడు మీ కపకారము చేసెను. దుర్జనులవలన అప్రమత్తులై యుండవలెను. పురాకృతకర్మవలన ఈ దుఃఖము కలిగినది. చింతింపవల' దని యోదార్చెను. పాండవులు ఏకచక్రపురమున విప్రునింట నివసించి, జటావల్కలధారులై బ్రహ్మచారి వృత్తి నవలంబించి, వేదము నభ్యసించుచు భిక్షాటనము గావించిరి. రవి తేజులు, రాజ్యార్హులగు వీరల విధాత భిక్షుకుల జేసె నేలకో యని ప్రజలు శోకించిరి. భీముడు బకాసురుని చంపి ఆ నగరమును కాపాడెను. బ్రాహ్మణవేషమున వీరు ద్రౌపది స్వయంవరమున పాల్గొనిరి. అర్జునుడు మత్స్యయంత్రము భేదించెను. ద్రౌపదితో వివాహమై కొంతకాలము ద్రుపదునగరమున నుండిరి. చేసిన పాపప్రక్షాళనకై పాండవుల నాహ్వానించి వారికి అర్ధరాజ్య మొసగుమని భీష్మద్రోణులు బుద్ధి గరపగా ధృతరాష్ట్రుడు పాండవులకు అర్ధరాజ్యము నొసగెను.

పాండుపుత్త్రులు ఇంద్రప్రస్థమును రాజధానిగ చేసికొని కృష్ణాను గ్రహమున జరాసంధుని చంపి, దిగ్విజయమును చేసి రాజసూయ మహాధ్వరమును జగత్పూజ్యముగ నిర్వహించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మా యా ద్యూ త ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాయాద్యూతసన్నివేశము వ్యసనపరాజయపరాభవవిభవనాశము లను శోకవిభావములకు నిధానము. ద్రౌపదీసంత్యాదుల శోకోద్గమమున కాలవాలము. దుర్యోధనుని అసూయాదురహంకారవిజృంభణమునకు మూలము. సర్వకౌరవవిధ్వంసమునకు శకుని సహాయమున నతడు త్రవ్విన మహాగర్తము.

దుర్యోధనుడు ధర్మదృష్టిగల ఉదాత్తనాయకుడు కాడు. అతడు ధీరోద్ధతుడు. అసూయాక్రోధములు రూపుకట్టినవాడు. క్రోధము అర్థ ప్రధానము. అర్థము ధర్మమునకు కట్టువడిననాడే లోకమునకు శ్రేయస్సు. అట్లు కానినాడు వినాశము దాపురించును. ఉద్ధతుడు ధర్మమును సాధించు టకు ఉత్సాహము చూపక వక్రమార్గమున అభిమతార్థమును పొందుటకు యత్నించును. అది చేతి కందకున్నచో ప్రత్యర్థిపై క్రోధము పూనును. *క్రోధమువలన మోహమునకు లోనై యుక్తాయుక్తవిచక్షణత లేక ఉత్తములకు హాని గూర్చి వారికి శోకము కలిగించును. వారు వీరులై ఎదుర్కొన్నచో తాను వినాశము పొందును. దుర్యోధనుని అసూయా ద్వేషములే ఈ ఘట్టమున పాండవులను దుఃఖముపాలు చేసి, ముందు సర్వకౌరవవినాశమునకు దారి తీసెను.

సభాపర్వమందలి రాజసూయయాగము, కపటద్యూతము, ద్రౌపదీ పరాభవము మహాభారతేతివృత్తమున అత్యంతకీలకస్థానమున నున్నవి. రాజసూయయాగము బహువిఘ్నము. అది నిర్విఘ్నముగా ముగిసినచో

* క్రోధాద్భవతి సంమోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశః బుద్ధినాశా త్ప్రణశ్యతి. —భగవద్గీత. II-68.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అఖిలప్రజాప్రళయకారణమైన రణ మగునని నారదుడు ధర్మజుని హెచ్చరించియుండెను. ఈ యాగము వీతవిఘ్నముగ పరిసమాప్తమై పాండవులకు మహావిభూతిని సంతరించినది. ఇది కారణముగ దుర్యోధనునియందలి ఈర్ష్యాద్వేషములు ప్రవర్తింపజేసిన కపటద్యూత వస్త్రాపహరణములు ఇట్టి మహాప్రళయమునకు ఆధారభూతమైనవి.

ఉత్తరకురుభూములు మొదలుగ సమస్తదేశములు తమ్ముల బాహుబలమున,శ్రీకృష్ణుని అనుగ్రహమున ధర్మజునికి వశమైనవి.యుధిష్ఠిరుడు రాజసూయమహాధ్వరము నిర్వహింప దీక్షితుడయ్యెను. ఆమేరుసింహళము నేలు రాజన్యలోకము అనర్ఘములగు మణిరాసులను, చందనాది సుగంధద్రవ్యములను, జవనాశ్వములను, గంధగజములను, దివ్యాంబరాభరణభూషితమైన యోషిత్సహస్రములను, అజావిగోమహిషాదులను ఆ సార్వభౌముని పాదపీఠముకడ ప్రీతిపూర్వకముగ సమర్పించుకొనెను.

'భావిపురాతనాద్యతనపార్థివలక్ష్ములు పాండవేయలక్ష్మీవిభవము'తో నుపమింప నయోగ్యము లైనవి. ధర్మజుని ఈ లోకాతీతవైభవము దుర్యోధనుని అసూయకు విభావమైనది. మయసభయందలి విశేషములు చూచుచు దుర్యోధనుడు పొందిన భంగపాటును గాంచి, పాంచాలి, పాండవులు నవ్వుట తదసూయాక్రోధములకు ఉద్దీపనములైనవి. లజ్జాద్వేషము లావేశించినవి. శరీరము కృశించిపోయినది. ముఖము వివర్ణమైనది పాండవవైభవస్మరణమున వగపు కలిగినది.

'కష్టపురుషు నట్టు లొరుల పేర్మిఁ జూచుచుండఁ బెద్దయు నేనోప' నని తన బాధను దుర్యోధనుడు మామ యగు శకునికి విన్నవించెను. ధర్మజునకు జూద మన్న ప్రాణము. అందలి మెలకువ లత డెరుగడు. అక్షవిద్యయందు నేను దక్షుడను. అతని నశ్రమమున నోడించి తదీయ రాజ్యవిభూతిని నీ కిత్తును. వగవకు'మని శకుని దుర్యోధనుని ఓదార్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శకునిమాటలకు దుర్యోధనుడు ప్రసన్నుడై తండ్రికడకు చేరి అతని పాదములకు మ్రొక్కి శకుని అభిమతమును ఒప్పుకొనవలెనని వేడుకొనెను. నయవిశారదుడైన విదురునితో ఈ విషయము విచారింతమని ధృతరాష్ట్రు డనెను. విదురుడు పాండవపక్షపాతి; శకుని కైతవమును అంగీకరింపడు. నీవు దీనిని ఒప్పుకొనకున్న 'ఈ క్షణమ సర్వభక్షకుచే భక్షితుండ నగుదు. విదురుండును నీవును ముదంబున నుండుడు' అని దుర్యోధనుడు తండ్రిముందు మొండిపట్టు పట్టెను.

ఒకనాడు ఏకాంతమున ధృతరాష్ట్రుడు విదురునకు శకునిదుర్యోధనుల అభిప్రాయము చెప్పగా నతడు విస్మితుడై జూదము అఖిల ప్రజాక్షయకరమని, వీరల దుర్వ్యవసాయము నుడిగించి కురువంశమును కాపాడుమని ధృతరాష్ట్రునకు విన్నవించెను.

'ధర్మాధర్మవిదుడైన విదురున కిది సమ్మతము కాదు. ధర్మజుని సంపదకంటె నీకు ఏడంతలు ధనసంపద గలదు. అతడు చేసిన యజ్ఞము కంటె విశేషముగ దక్షిణ లిచ్చి నీ కిష్టమైన యజ్ఞము చేయుము. భూలోకమున గల రాజులందరును తమ సర్వస్వము నీకు సమర్పింతురు.' అని తండ్రి కొడుకును ఓదార్ప యత్నించెను. 'ధర్మజునితో జూద మాడుటయే నాకు యజ్ఞము ఇదియే సమస్తైశ్వర్యములు పొందుటకు ఉపాయము పరమసుఖోపాయమున శత్రుసంపదలను చేకొనుటకంటె భూనాథులకు సాధింపదగిన పురుషార్థము లేదు అహితవృద్ధి ఉపేక్షితము కాదు. అట్లైనచో అల్పమగు మహావ్యాధివలె అసాధ్యమై ఉపేక్షకుని నిర్మూలించును. కాన పాండవశ్రీ ఉపేక్ష్యము కాదు దాని నెట్లయిన అపహరింపవలెను అట్లు కాకున్న నా హృదయతాపము ఉపశమింప' దనెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉభయసైన్యముల వివిధాయుధఘట్టనారవములు లేక అక్షములచే ప్రతిపక్షసంపదలు నీకు ధారవోయుదును. అన్యమార్గమున పాండవోన్నతి వేల్పులకైన అపహరింప నలవిగాదని శకుని పలికెను. ధృతరాష్ట్రుడు దీనికి ఇష్టపడక విదురుని ప్రసక్తి మరల దెచ్చెను. జూదము పురాణప్రోక్తము. దోషము లేదు. సుహృద్ద్యూతమున దేవసాయుజ్యము పొందుదురు. కావున దీనిని ప్రవర్తింప శకునికి ఆనతిచ్చి ధర్మనందనుని రావింపవలెనని దుర్యోధనుడు కోరెను.

మయసభనుగూర్చి ఈర్ష్యాళువైయున్న దుర్యోధనుని అనునయించుటకై ధృతరాష్ట్రుడు రత్నమండితమైన సభ నొకదానిని శిల్పాచార్యులచే నిర్మింపజేసియుండెను. అతడు విదురుని పిలిపించి ఆపూర్వమైన ఈ సభామంటపమును చూచి ధర్మజుడు సంతసించును. అందు ప్రొద్దుపోక అతడు దుర్యోధనునితో సుహృద్ద్యూతమునకు పూనుకొనును. కావున ధర్మజుని తోడ్కొని రమ్మనెను. విదురుడు విషణ్ణుడై రాబోవు దురవస్థకు చింతిల్లి, ఇంద్రప్రస్థము చేరుకొని యుధిష్ఠిరునకు తన రాకవలని ప్రయోజనము తెలిపెను. 'సభాలోకనసందర్భమున ద్యూతము తగదు. దీనివలన భేదము పుట్టును. అయినను ధృతరాష్ట్రుని అనుజ్ఞ మాకు అలంఘ్యము'అని ధర్మజుడు సపరివారముగ హస్తినాపురము చేరుకొనెను. ధృతరాష్ట్రుడు నిర్మింపజేసిన అపూర్వమగు సభను దుర్యోధనుడు చూపగా నతడు చూచి ప్రశంసించెను. మణికుట్టిమమున సుఖాసీనులై ఇష్టాగోష్ఠి నున్నయెడల దుర్యోధనుడు ధర్మనందనుని ప్రొద్దువోకకై జూదమునకు ఆహ్వానించెను. జూదము క్షత్త్రనీతిక్రమమునకు విరుద్ధము. మాయా ద్యూతము మహాపాతకము ధర్మద్యూతము ధర్మయుద్ధమును జయించిన పుణ్యమని ధర్మజుడు పలికెను. 'ద్యూతకళాకుశలుడు సత్క్షత్త్రియనీతి విదుడు ద్యూతమును నిందింపరాదు. బలహీనులు బలవంతుల నోడుచు నపుడు మాయోపాయముననైన జయించుట కర్తవ్యము. జూదమునకు ఓడుచువేని యుడుగు'మని శకుని సమాధాన మొసగెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'బలవద్ద్యూతార్థము పిలువబడి మగుడ నగునే' యని యుధిష్ఠిరుడు జూదమాడ పూనుకొనెను. నావలన జూదమాడ గాదు; మామ శకుని నా పక్షమున ఆడగలడు. ఇత డొడ్డిన ధనరాసు లెవ్వియైనను నీకిత్తు'నని దుర్యోధనుడు తనచేతి అనర్ఘకటకము లొడ్డెను. ఒకరికై మరియొకరు జూదమాడుట యెంతయు విషమ మనుచు ధర్మజుడు సాగరావర్తప్రభవములైన మణిహారము లొడ్డెను. భీష్మాదులు విచిత్రోచ్ఛ్వాసనష్టులై దానిని చూచుచుండిరి. మాయాద్యూతమున శకుని జయించెను. యుధిష్ఠిరుడు బద్ధమత్సరుడై స్వర్ణరత్నభాండాగారములను, కాంచనసంచితములైన చతుశ్శతనిధులను ఒక్కొక్కసారి యొడ్డి పరాజితుడయ్యెను.

ఇది చూచి విదురుడు ఖలుడీ దుర్యోధనునివలన పవిత్రమైన కురువంశము నశించును. కాన భీమునిచే దుర్యోధనుని నిగ్రహింపజేసి కులమును రక్షింపుమని రహస్యముగ ధృతరాష్ట్రునకు విన్నవించెను. పుత్రస్నేహమున నతడు దుష్టద్యూతమును వారింపక మిన్నకుండెను. విదురుడు దుర్యోధనున కభిముఖుడై 'న్యాయము విడిచి శకుని మాయాద్యూతమున పాపమతివై భుజవిక్రమాఢ్యులు, ధృతిమంతులునైన పాండవుల పరాజితుల జేసితివి. దీనికి ప్రజలు ఛీ యందురు. వారలకు నికృతి సేయ దగ'దని నిందించెను. 'పాండవపక్షపాతివి. ఉత్సంగమున ఉగ్రవిషోరగ మున్నట్లు నీవు మావద్ద నున్నావు' అని అనేకవిధముల అతనిని దుర్యోధనుడు నిందించెను. సపుత్రకుడైన ధృతరాష్ట్రునకు హితుడనై పాండవులతో విగ్రహము ప్రమాదకరమని చెప్పుచున్నానని విదురు డూరకుండెను. ఎల్లధనముల నోటువడితివి. ఇంకేమున్నదో చూపుమని పాచికలు ముందుసు ద్రోచి శకుని ఆడకయున్న ధర్మజుడు బలవద్వ్యసనాభిభూతుడై ధారుణీతలమును, తమ్ములను, తనను ఒడ్డి ఓటువడెను. శకుని నిన్నేల యొడ్డితివి? కమలాక్షి పాంచాలి నీకు ధనము కాదె యనగా-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలయక వెండియుం గడఁగి యక్షరతుం డయి ద్రౌపదీ మహో
త్పలదళచారునేత్రఁ గులభామఁ బణంబుగఁ జేసి యొడ్డి సౌ
బలఖలుచేత నోటువడి పాండుసుతుం డుడిగె ధనంబు ల
గ్గలముగ నొడ్డలేమి గతగర్వమునం గడు దీనవక్త్రుఁడై.

-సభా. II-197.

ధర్మజుడు అక్షరతు డగుట వ్యసనము. వ్యసనము దుఃఖమునకు విభావము. శకుని కైతవమునకు వశుడై రాజ్యసర్వస్వమును, తమ్ముల‌ను, వివశుడై తుదికి ధర్మపత్నిని ఒడ్డుట ఉద్దీపనములు. శకునిమాటలకు దిక్కుతోచక మోహితుడై అతిలోకసౌందర్యవతి, ఉన్నతకులోద్భవ, రాజసూయాధ్వరపునీతయైన కులకాంతను ఓటువడుట ధర్మజునకే కాక సర్వసభ్యలోకమునకును దుఃఖమును గూర్చు సన్నివేశము. దైన్యమోహచింతావిషాదములు వ్యభిచారిభావములు. ధర్మజగతశోకము దైన్యాదులచే పోషింపబడి కరుణరూపమున ఆస్వాద్యమగుచున్నది.

ఎంతటి కితవుడైనను భార్యను జూదమున పణముగ నొడ్డి కోల్పోవుట సామాన్యముగ కనిపించదు. బలవద్వ్యసనాభిభూతుడై స్వామాజ్ఞిని పందెమున నొడ్డుట అతనిని క్రమ్ముకొన్న విషాదమోహముల ప్రభావమున మతివితర్కములు లోపించుటను సూచించుచున్నది

దుష్టులగు శకునిదుర్యోధనుల మాత్సర్యగర్వములు సఫలములై వారికి హర్షము గూర్చినవి. ఉత్తముడు, ధర్మపక్షపాతియగు ధర్మజుని పరాజయపూర్వకమైన దైన్యవిషాదములు సభాసదులను శోకసముద్రమున ముంచినవి. కితవుడు పరాభూతు డగుటలో విశేషములేదు. అన్యాయపరు డగు జూదగాడు ఓడినచో సభ్యులకు హర్షము కలిగెడిది. కాని ఈ ఘట్టము దీనికి విపరీతము ద్యూతము మాయాద్యూతము; ఓడినది ధర్మరాజు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆతనిఁ జూచి ద్రోణాచార్యకృపభీష్మ
  లవిరళస్వేదాంగు లగుచు వృద్ధ
జనులును దారు నిశ్శబ్దనిరంతర
  ముఖు లైరి విదురుండు మొగము వాయ
నిడి తలవాంచి తన్నెఱుఁగక దుఃఖితుం
  డై యుండెఁ దక్కిన యా సదస్యు
లందఱుఁ బ్రబలబాష్పాంబుధారాకులి
  తాక్షులై రత్యుచ్చమై పయోధి

పటురవాభమై సభాక్షోభమయ్యె దు
శ్శాసనుండు గర్ణసైంధవులును
నధికహర్షవికసితాస్యంబు లొప్ప నొం
డొరులఁ జూచి నగుచు నుండి రపుడు. -సభా. II-198.

ధర్మోపఘాతజమైన విభావమువలన భీష్మద్రోణాదికురువృద్ధుల హృదయమున శోక ముద్దీప్తమైనది. వారల శరీరమంతట చెమటలు క్రమ్మినవి. నిశ్శబ్దనిరంతరముఖులగుట స్తంభజాడ్యములను సూచించును. కాని, ఇట పాండవపక్షపాతు లను నింద దుర్యోధనాదులు తమపై మోపుదు రను భయమున వారు దుఃఖమును పైకి పొడసూపనీయలేదు. హృదయమున శోకజలధి ఉప్పొంగినను అవధులు దాటి పొరలనీయలేదు. దుష్టులవలని భయము వారి శోకమునకు చెలియలికట్టయై నిలిచినది. అవిరళస్వేదరూపమైన సాత్త్వికభావముగా మాత్రము పొడచూపినది. వారి శోకము గంభీరరూపము దాల్చినది. మౌనమే ఆ శోకమునకు వ్యాఖ్యానము.

విదురుడు ద్యూతమును వ్యతిరేకించి పాండవపక్షపాతి యనియు, తొడపైనున్న పామనియు దూషణము పాలైనవాడు కనుక శోకమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెల్త్రగక్కక 'మొగమువాయ నిడి' తల వాంచి, తన్నెఱుగక దుఃఖితుడై యుండెను. తలవంచుట అవహిత్థ యనెడు ఆకారగోపనాత్మకమైన వ్యభిచారిభావము. లజ్జాభయాదులవలన మనోగతభావము పొడసూపనీయకుండ తలను దాచి యుంచుట. ఇట ఉప్పొంగు శోకమును కప్పిపుచ్చుట. 'తన్నెఱుఁగకుండుట' యనుట స్తంభమను సాత్త్వికభావమునకు, జడత యను వ్యభిచారిభావమునకు సూచకము. మొగము వాయుట వైవర్ణ్యము. తక్కిన సదస్యుల దుఃఖము వాగ్రూపమున కాకున్నను ప్రబలబాష్పాంబుధారల రూపమున ప్రవహించినది. స్వేదవైవర్ణ్యాశ్రువు లనెడు సాత్త్వికభావములతో వాగనుశాసనుడు కురువృద్ధుల హృద్గతశోకమును సహృదయవేద్యముగ చక్కఁగా ప్రదర్శించెను.

సభాక్షోభమును అత్యుచ్చముగను, పయోధిపటురవాభముగను వర్ణించుటచే హాహాకారాత్మకము, అతితీవ్రమునగు సభాసదుల శోకమున క్రోధముకూడ సంచరించినట్లు ద్యోతకమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వస్త్రాపహరణము

పాండవులు తనకు దాసులైరని భావించి దుర్యోధనుడు తన యిల్లు దుడువ ద్రౌపదిని తోడ్కొని రమ్మని విదురునితో పలికెను. అతడు తన నీ అకార్యమునకు పంపవలదని చెప్పి 'అవనీతలసామ్రాజ్యోత్సవమునకు' తగిన పాంచాలిని అవమానము సేయతగదు. ఆమె అంత దిక్కులేనిది కాదు. మూర్ఖుడవై శకునితోకూడి పాప మాచరించితివి. దీనివలన నీవు సమూలముగ నశింతు'వని దుర్యోధనుని నిందించెను. అతడు విదురుని తూలనాడి ద్రౌపదికడకు ప్రాతికామిని పంపెను. ధర్మజుడు ద్యూతమున సర్వస్వము కోల్పోవుటను వివరించి కౌరవేశ్వరుడు తోడ్కొని రమ్మనగా వచ్చితిని. చనుదెమ్మని ద్రౌపదికి తెలిపెను. ఏ యుగమునందైనను, ఎట్టి దుష్కితవుడైనను భార్యనొడ్డి ఓటువడిన భర్త గలడె! ఇది కడు నపూర్వమని ఆమె సంభ్రమాశ్చర్యవిషాదముల ప్రకటించెను. 'మున్ను తన్నోటువడి మఱి నన్నోటువడెనో, నన్ను మున్నోటువడి తన్నోటువడెనో' తెలిసిన చెప్పుము, లేకున్న ఆ కితవు నడిగివచ్చి నన్ను తోడ్కొనిపొమ్మని పాంచాలి పలుకగా ప్రాతికామి తిరిగివచ్చి ధర్మజునకు ఇది విన్నవించెను. దురోదరపరాజయదుఃఖితుడగుటచే నతడు మౌనము వహించెను. దుర్యోధనుడు వెంటనే ద్రౌపది కడకు ప్రాతికామిని తిరిగి పంపెను. 'దేవీ, నీయడిగిన యర్థము నిర్ణయింప సభ్యులు నిన్ను సభకు రా బంచి'రని ప్రాతికామి తెలుప దుర్యోధనుని దుశ్చేష్టితమునకు, ధర్మరాజు సమ్మతమునకు వెరచి ఆ కోమలి వానివెంట ఏకవస్త్రయు, అధోనీవియు, అవిరళగళితనయనోదకబిందుసందోహసంసిక్త్యమానపీనస్తనపరిధానాంతరయు నగుచు రూపుకట్టిన శోకదేవతవలె సభకు చనుదెంచి కురువృద్ధుల సమీపమున నిలిచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపదిని చూడనోపక లజ్జితులై, దుఃఖాయమానమానసులై తలలు వాంచియున్న పాండవుల వైలక్షణ్యమును గాంచి సంతసిల్లి, దుర్యోధనుడు దుశ్శాసనుని పిలిచి 'ప్రాతికామి వృకోదరునకు వెఱచు; నీవు పోయి ద్రౌపదిని తోడ్కొని ర'మ్మని పంచెను. నిర్దయాత్ముడు, పాపనిరతుడు అయిన దుశ్శాసనుడు వచ్చుట తెలిసికొని మిక్కిలి భయపడి పాంచాలి వేగముగ గాంధారికడకు చేరుకొనెను. ఆమె భయమున విషాదావేగాదులు సంచరించినవి.

తడయక కౌరవానుజుఁడు దాని పిఱుందన పాఱి యింక నె
క్కడ కరుగంగఁ బోలుఁ జులుకం జనుదెమ్మిట సౌబలుండు ని
న్నొడిచె దురోదరంబునఁ గురూత్తము నర్థమవైతి నిన్నునుం
బుడమినిఁ దమ్ముఁ గోల్పడిరి పొల్తి! భవత్పతులైన పాండవుల్.
—సభా. II-214.

పాండవులు రాజసూయయాగసందర్భమున సర్వదేశరాజన్యులను జయించి వారల అర్థములు స్వాయత్తము చేసికొన్నవారు. ఇంతటి వైభవోన్నతుల అర్థములు శకుని కపటద్యూతమున పరాజితులగుటచే పరాయత్తములైనవి. తుదికి ధర్మపత్నియు సామ్రాజ్ఞియు నగు ద్రౌపది దుర్యోధనుని అర్థము కావలసివచ్చినది. ఆమెకు దుశ్శాసనునిచే ఇట్లని పించుకొను గతి పట్టినది. అతిలోకపరాక్రమములు, సర్వసంపదలు పాచికలముందు ఎట్టికష్టములేక చులకనగా శత్రువుల వశమయ్యెను. పాండవుల పరాక్రమహానియు, వారల నిందయు, ద్రౌపదిని హేళన చేయుటయు, పాండవపత్నిని దాసిగా చేసికొను భాగ్యము కలిగినందుకు మదగర్వములును దుశ్శాసనుని మాటలవలన వ్యక్తమగుచున్నవి. ఇవి పాంచాలియందలి శోకభయములు ఉద్దీప్తమగుటకు కారణమైనవి.

దుశ్శాసనుడు తన్ను డాయవచ్చిన పాంచాలి 'రజస్వలను, నన్ను ముట్టకు, ఏకవస్త్రను, గురుబంధుజనాధిష్ఠితమైన సభకు ఎట్లు రానేర్తు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననిన 'నీ వేకవస్త్రవై తేమి, విగతవస్త్రవై తేమి, నిన్నెత్తిన తోడ్కొనిపోదు' నని బలాత్కారమున—

ఆ వనజాననం గురుకులాపశదుండు గడంగి రాజసూ
యావభృథంబునందు వసుధామరమంత్రపవిత్రవారిధా
రావశిఁ జేసి పావనములైన శిరోజములం దెమల్చి పా
పావహుఁ డీడ్చి తెచ్చె సభ కందఱు సంభ్రమ మంది చూడగన్.

—సభా. II-216.

'ఇట్లు వాతావధూతయగు పతాకయుం బోలె దుశ్శాసనాకృష్టయై ద్రౌపది వికీర్ణ కేశయు, వివర్ణవదనయునై కర్ణదుర్యోధనశకుని సైంధవాది దుష్టభూయిష్ఠంబైన సభకు వచ్చి కోపలజ్జాపరవశ యయినది.' (సభా. II-217)

రాజసూయము రాజులందరును ఆచరించు సామాన్యమైన యాగము కాదు. అతిలోకపరాక్రమోపేతులు, మహాతేజస్వులు చేయ దగినది. సర్వద్వీపముల జయించినవాడు మాత్రమే దీని కర్తుడు. హరిశ్చంద్రాదు లేకొద్దిమందిరాజులో దీనిని నిర్వహించియుండిరి. యుగాంతరములం దెప్పుడో ఒకసారి ఇది అనుష్ఠింపబడును. జరాసంధాది యోధులను నిర్జించి జగత్పూజ్యముగ ధర్మజు దీక్రతువును నిర్వర్తించెను. ఈ మహాధ్వరాంతమున సర్వరాజన్యలోకము, ఋషిసంఘము ప్రశంసించుచుండ అవభృథమున బ్రాహ్మణశ్రేష్ఠులు తీర్థరాజములనుండి తెచ్చిన జలమును వేదమంత్రపూర్వకముగ పాంచాలీధర్మజుల శిరముల నభిషేకించిరి. ఇట్లు పవిత్రములైన ద్రౌపదిశిరోజములను బట్టి జరజర సభకు ఈడ్చితెచ్చినవాడు పాపావహుడైన దుశ్శాసనుడు. ఇట్టి అకార్య కరణము దుర్యోధనుని ఆధ్వర్యమున జరిగిపోయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుశ్శాసను డొనర్చిన ఈ మహాపరాభవము లోకమున నెవ్వరును ఇంతవరకు చేసియుండలేదు. అందుకే ఇది సభాసదులను సంభ్రమమున ముంచి యెత్తినది.

పరాభవము విభావముగా ద్రౌపదియందు శోకము స్థాయియై నిలిచినది. రాజసూయావభృథవైభవస్మరణము శోకోద్దీపనము. ఈడ్చి తెచ్చుటవలన ద్రౌపదియందలి విషాదావేగదైన్యత్రాసలు వ్యక్తమగుచున్నవి. వాతావధూతమైన పతాకగా ఉపమించుటచే అబలాత్వవివశత్వములు, దైన్యశ్రమాదులు ధ్వనించుచున్నవి. వికీర్ణకేశ, వివర్ణవదన యను విశేషణములు శోకమును సూచించు అనుభావసాత్త్వికభావములు.

ద్రౌపది ఎట్టి అపచారమును చేయకున్నను అవమానము పాలైనది. దీనివలన ఆమెకు కోపము వచ్చినది. తాను ధర్మపక్షమున నుండుటచేతను, ధర్మజుడు దైవయోగమున ద్యూతమున పరాజితుడయ్యు ధర్మము తప్పువాడు కాకుండుటచేతను ఏకారణమున దుర్మదుడై, విచారదూరుడై ఈ దుశ్శాసనుడు తనను ఈడ్చితెచ్చెనని కురువృద్ధులను నిలదీసి అడిగినది. కురుముఖ్యులు ప్రత్యుత్తర మీయకుండుటచే భరతవీరులవంశము నేడు అధర్మమువలన నింద్యమైపోయినదని పలికి భయమున శ్రీకృష్ణుని స్మరించినది. ధర్మవిదులైన కురువృద్ధులును, సభాసదులును జగత్త్రియవిజయభుజవీర్యసనాథులైన నాథులునుండియు ఆమెకు కలిగిన పరాభవమునుగూర్చి విచారించినవారుగాని, ఆమెను ఆదరించినవారుగాని లేరైరి. కావుననే ఆర్తజనశరణ్యుడైన కృష్ణుని స్మరింపవలసి వచ్చినది.

కపటద్యూతమధుమదోన్మత్తుడైన ధర్మపుత్త్రుని నిమిత్తమున ఉద్గతమైన పాండవపరాజయదహనమును తనరూక్షకటాక్షవీక్షణవచనంబుల ప్రవర్తించుచున్నదాని జూచి భీమసేనుడు ధర్మజునితో నిట్లనెను:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ద్రుపదాత్మజను కపటద్యూతమున పణముగా చేయుట నీకు తగదు. శకునికైతవము తెలిసియు పాపద్యూతమున ప్రవర్తించి అధర్మ ప్రవృత్తుడ వైతివి. కావున భవద్బాహుదాహంబు సేయవలయు'నని క్రోధము వెలిబుచ్చెను. ద్రౌపది శోకపరాభవములు భీముని క్రోధమున కిట్లు విభావములైనవి.

'సుహృద్ద్యూతధర్మయుద్ధములకు ఆహ్వానించినపుడు పోవుట క్షత్రియధర్మము. ధర్మజు డా ధర్మమును పాలించెను. కావున నిది తప్పు గాదు. దైవవైపరీత్యము తప్పింపరానిది. ధీరులు ధర్మపరులను కోపింపరు. ధర్మజుని నిత్యధర్మగౌరవము అధార్మికులచే చెఱుపబడి నంత మాత్రమున చెడ'దని అర్జునుడు అన్నను సమర్థించెను.

దుఃఖితులగు పాండవులను, దుశ్శాసనాపకృష్టయై సభాంతరమున నున్న ద్రౌపదిని చూచి వికర్ణుడు 'సమచిత్తవృత్తులగు బుద్ధిమంతులు ద్రౌపదిప్రశ్నను విచారింపవలెను. అట్లుకానిచో నరకహేతు' వగు ననెను. భీష్మాదికురువృద్ధులు, సభాసదులు మౌనము వహించిరి 'కితవాహూతుడు, వ్యసనలోలుడు, పరాజితుడు అగు ధర్మనందనుడు పాండవులందరకు సాధారణధనమైన పాంచాలిని పణముగా చేసెను కావున ద్రౌపది అధర్మ విజిత. ఆ కోమలిని ఏకవస్త్రను సభకు తెచ్చుట అన్యాయము' అని ధర్మనిర్ణయము చేసెను.

ద్రౌపదీపాండవుల శోకము ఉత్తముడగు వికర్ణుని ధర్మనిర్ణయము చేయుటకు ప్రోత్సహింపగా దుష్టులగు దుర్యోధనాదులకు హర్షాహంకా రముల పెంచినది.

'వృద్ధు లున్నచోట ధర్మమును వల్లించుట చిరుతవాడవైన నీకు తగదు. పాండవులు ద్రౌపదిని విజితగా నొప్పుకొనిరి. ఇది అనేక భర్తృక కావున బంధకి యనబడును. దీనిని విగతవస్త్ర చేసి తెచ్చినను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మవిరోధము లేదని కర్ణుడు వికర్ణుని వచనముల ప్రత్యాఖ్యానము చేసెను. ఇది విని దుర్యోధనుడు దుశ్శాసనుని పిలిచి ద్రౌపదీపాండవుల వస్త్రము లపహరింపుమని ఆజ్ఞాపించెను. దీనులగు పాండవులు ముందే తమ వస్త్రములు తీసియుంచిరి.

ఏనింక నేమి సేయుదు
నీనిర్దయుచేఁత కనుచు హృదయ మదర న
మ్మానిని వణఁకుచుఁ గృష్ణ ద
యానిధి గోవింద కావు మనుచున్నంతన్.

'ఏనింక నేమి సేయుదు' ననుట ద్రౌపది దైన్యమును, ఆత్మ రక్షణ చేసికొనజాలకుండుటను, ప్రతీకారము చేయజాలకుండుటను, విషాదమును, ఆర్తిని సూచించును. నిర్దయుడైన దుశ్శాసనుని వలని ఆసన్నప్రమాదమువలన ఆమె హృదయము భయగ్రస్తమైనది. 'మానిని' యను విశేషణము భయోద్దీపనము చేయునది. ఆపాదమస్తకము భయము వ్యాపించి కంప మను సాత్త్వికభావరూపమున శరీరమున ప్రతిఫలించినది. నిర్దయునివలని ఆపదలు తొలగవలెనన్న 'దయానిధి'యగు గోవిందుని శరణువేడుటకంటె గత్యంతరము లేదు. భగవత్సంబోధనరూపమైన అనుభావమువలన ఆమెయందలి ఆర్తియు, భక్తియు, దైన్యమును, త్రాసయు వ్యక్తమగుచున్నవి.

దుశ్శాసనుడు సద్గర్హితుడై యుక్తాయుక్తవిచక్షణత లేక సభలో ద్రౌపది కట్టిన వస్త్రమును విడిచివేసెను. ఒలువబడియు వస్త్రము ఆ మానిని జఘనమండలమున పాయక ఒప్పుచుండెను. అది గాంచి సభ్యు లెల్లరు 'ఉదితసమ్మదులైరి.' దుశ్శాసనుడు వస్త్రచయము పర్వతోప మానము కాగా ఒలువలేక లజ్జితుడై శక్తి యుడిగి ఊరకుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాంచాలి శోకపరాభవములు భీమునియందు మరల క్రోధమును రేకెత్తించెను. దుర్యోధనుడు చూచుచుండగ ఖలుడైన దుశ్శాసనుని లోక భీకరలీల వధించి, హృదయమందలి రక్తము నాస్వాదింతునని వృకోదరుడు ఘోరమగు ప్రతిజ్ఞ చేసెను. భీముని ప్రతిజ్ఞకు సభాజనులు అద్భుతమంది, ద్రౌపదివాక్యములు విచారింపక వృద్ధరాజు లుపేక్షించి రనుచు సపుత్రి కుడైన ధృతరాష్ట్రుని నిందించిరి.

విదురుడు చేయెత్తి అందరిని వారించి, వికర్ణుని సమర్థించి ద్రౌపది ప్రశ్నకు ధర్మబుద్ధితో సమాధాన మొసగుడని పలువిధముల సభాసదు లకు విన్నవించినను దుర్యోధనునివలని భయమున వారెవ్వరును నోరెత్తకపోయిరి. ద్రౌపది సకలక్షత్రియసంఘము ముందు దుశ్శాసనునిచే పరాభవింపబడి దుఃఖితయై-

అవ్విధంబున నొప్పి యా స్వయంవరము నాఁ
డఖిలభూపతులచే నట్లు సూడఁ
బడి పాండవుల ధర్మపత్నినై గోవిందు
చెలియలనై వీనిచేత నిట్లు
పరిభూత నగుచు సభామధ్యమున మహీ
పతులచేఁ జూడంగఁబడితి నింద
వడుదునె యిపుడు నాపలుకుల కెవ్వరుఁ
బ్రతివచనం బేల పలుకరైరి

ధన్యులార! యే నదాసినే దాసినే
యెఱుఁగఁ జెప్పి పనుపుఁ డెల్లదాని
ననుచు వసరుచున్న నాపగాసుతుఁడు శాం
తనవుఁ డిట్టులనియె దానిఁ జూచి. -సభా. II-244.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రుపదమహారాజు స్వయంవరము చాటినపుడు సకలభూపతులచే ద్రౌపది అపూర్వసౌందర్యనిధి, సర్వశుభలక్షణలక్షిత యని ప్రశంసల నందుకొని గౌరవపాత్రమైనది. అతిలోకపరాక్రమోపేతులగు పాండవులకు ధర్మపత్ని యైనది. కంసశిశుపాలాదిదుష్టులను అంత మొందించిన శ్రీకృష్ణునకు చెల్లెలైనది. ఆభిజాత్యసౌందర్యాది సద్గుణములచే మహిమాన్వితయైన ఇట్టి స్త్రీని ఎంతటివాడైన కన్నెత్తి చూడ వలనుపడకుండవలెను. అంతఃపురమున అసూర్యంపశ్యగ నుండదగిన సార్వభౌముని ధర్మపత్ని రజస్వలయై, ఏకవస్త్రయై యున్నవేళ దుష్టుడగు దుర్యోధనుని అభిమతమున తులువయగు దుశ్శాసనునిచే నిండుసభయందు వలువలొలువబడి మానభంగము పాలైనది. ఒక సామ్రాజ్ఞికి ఇంతకు మించిన పరాభవము మరియొకటి యుండబోదు. ఇంద రుండియు ఆమెప్రశ్నకు సరియైన సమాధాన మొసగనందులకు ఎంతయో చింతించినది. పరాభవాగ్ని ఆమెను దహించివేసినది. తాను దాసియో కాదో తేల్చి చెప్పుడని సభ్యులకు, మిక్కిలి అభిమానవతి యయి, రోషమున విన్నవించినది.

ద్రౌపదిప్రశ్నకు యుధిష్ఠిరుడే ఉత్తర మీయవలెను. ధర్మసూక్ష్మము గహనమైనది. కురుపాంసనులు వేగమే దీనికి ఫలము ననుభవింతురని భీష్ముడు పలికెను.

'తరుణి! యేవురకంటె నొక్కరుడు భర్తయగుట లగ్గు, జూదమున ఆలిని ఓటువడని భర్త నొకని బడయు'మని కర్ణుడు ద్రౌపదిని ఉల్లసమాడెను. మదాంధుడైన దుర్యోధనుడు తన ఊరుతలమున నెక్కగా రమ్మని సంజ్ఞచేసెను. ఈ మాటలు శోకాకులుడైన 'కౌరవకురంగ మృగేంద్రు'డగు భీమునికి ములుకులై తాకి క్రోధము నుప్పొంగునట్లు చేసినవి. 'లయకాలదండధరనిర్దయు'డై ధరణీశులెల్ల తన పలుకులు విస్మయసంభ్రమభయసంభృతులై వినుచుండ-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధారుణి రాజ్యసంపదమదంబునఁ గోమలిఁ గృష్ణఁ జూచి రం
భోరు నిజోరుదేశమున నుండఁగఁ బిల్చిన యిద్దురాత్ము దు
ర్వారమదీయబాహుపరివర్తితచండగదాభిఘాతభ
గ్నోరుతరోరుఁ జేయుదు సుయోధను నుగ్రరణాంతరంబునన్.

సభా. II-249.

అని సర్వజనభయానకక్రోధావేశవివశుడై ఆయుధములున్నవైపు దృష్టి ప్రసరించి ధర్మజునిమొగము చూచుచున్న భీమసేనుని రౌద్రాకారము గాంచి భీష్మవిదురద్రోణాదులు ఇది కోపమునకు అవసరము కాదని ఆతని ప్రశాంతచిత్తుని జేసిరి.

అంత మహోత్పాతము లనేకములు పొడసూపినవి. భీష్మాదులు ధార్తరాష్ట్రులకు కాలము మూడినదని తమలో ననుకొనిరి. ఇదియంతయు తెలిసిన గాంధారి విదురుని తోడ్కొని ధృతరాష్ట్రునికడకు పోయి పాండవపరాజయమును, ద్రౌపదిపరాభవమును, దుర్నిమిత్తోత్పత్తిని గూర్చి చెప్పెను ధృతరాష్ట్రుడు దుర్యోధనుని పిలిచి పరమపతివ్రతయైన పాండవధర్మపత్నిని అవమానించుట తగదు. బాల్యమునుండియు దురాలోచనాపరుడవు; నీవలన పాండవులు దుఃఖము పాలైరని భంగించి, ద్రౌపదికి వరము లొసగి ధర్మజునకు రాజ్యమిచ్చి ఇంద్రప్రస్థమునకు పంపెను. దుశ్శాసనునివలన జరిగినదంతయు తెలిసికొని దుర్యోధనుడు శకునికర్ణసైంధవులతో నీ విషయము విచారించెను. ధృతరాష్ట్రునికడ కేగి పాండవుల కెంతమేలు చేసినను ఇక హితులము కాజాలము. పామును నలిగించి కంఠసమీపమున విడుచునట్లు వారలను వదలుట తప్పైనది. సవ్యసాచి గాండీవము గొన్నను, భీముడు గదను చేపట్టినను, నకుల సహదేవులు కృపాణాదుల ధరించినను వారి కెదురు నిలువలేము. కావున వారల అనుద్యూతమున పరాజితులజేసి నిర్వాసితులచేయుట తగునని చెప్పెను. ధృతరాష్ట్రు డంగీకరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పితృాజ్ఞ ననుసరించి శకునితో జూదమాడి ధర్మజాదులు మరల నోడిపోయిరి. ఒడ్డిన పణము ప్రకారము ద్వాదశవర్షము లరణ్యవాసము, ఒకయే డజ్ఞాతవాసము చేయ వల్కలాజినధరులై విదురాదుల యనుజ్ఞ వడసి తల్లిచరణములకు మ్రొక్కిరి.

అధికలజ్జావనతాస్యుల నపగతా
భరణాంబరుల ధర్మపరుల నజిన
వల్కలధారుల వరమునివేషులఁ
బాండుకుమారుల భానునిభులఁ
జూచి దుఃఖితయయి సుతులార యిట్టి దు
ర్వ్యసనోపహతులైన వారి మిమ్ముఁ
జూడక ముందఱ సురలోకమున కేఁగి
పాండుభూపతి పుణ్యభాగి యయ్యె

భక్తిఁ బతితోన పోవఁ దపంబుసేసె
మాద్రి యేనేల పోవక మందభాగ్య
నయితి నని విలాపించుచు నపుడు గుంతి
యేడ్చె దుఃఖితు లగుచుండ నెల్లవారు. -సభా. II-284.

దిగ్విజయమొనర్చి, దేశాధీశుల నందరను పాదాక్రాంతులను చేసికొని రాజసూయమహాధ్వరము నిర్వర్తించి మహావైభవమున తుల దూగినవారు పాండవులు. వీరిని గాంచి తల్లి యెంతో సంతోషపడినది. గర్వించినది. అకస్మాత్తుగా జూదమున నోడి సర్వరాజ్యవైభవములకు దూరమై, తాపసవేషమున అరణ్యోన్ముఖులై తల్లిని దర్శించిరి. ఇట్టి దైన్యస్థితిలో తల్లికి మొగము చూపుటకైనను వారికి సిగ్గుగా తోచినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమ ఈ ఆకారముల దాచుటకై తలలు వంచిరి. దివ్యాంబరాభరణములు వారల మేనిపై వెలుగుటలేదు. నారచీరలు, అజినములు నామె కంటబడినవి. ఇవి విభవనాశమునకు ప్రతీకలు. విరాగమునకు చిహ్నములు. వారెంత దైన్యముగనున్నను సహజతేజమును విరజిమ్ముచుండుటవలన కుంతిశోక మింకను ఉద్దీప్తమైనది.

పుత్త్రులు దుర్వ్యసనోపహతులైనందుకు తల్లి వారిని దూషింపలేదు. ఇది మాయాద్యూతమని ఆమెకు తెలియును. వీరల కష్టములను చూడలేకయే భర్తతోబాటు తాను మరణించనందులకు కుంతి ఆత్మోపాలంభనము కావించుకొన్నది. మాద్రీపాండురాజులు మొదటనే స్వర్గమున కేగినందున వారలను ప్రశంసించినది. ప్రజలందరును ఆమెతోబాటు శోకించిరి. ధర్మజుడు ద్యూతవ్యసనమున చిక్కుకొన్నను ధార్మికుడు, ప్రజారంజకుడు. అతడు మాయాద్యూతమున పరాజితుడైన సత్యము తెలియుటవలననే సభ్యులు, సామాన్యప్రజలు ఇతనియెడ సానుభూతిని ప్రదర్శించిరి. ఇది దుస్తంత్రమని తెలియకున్నను, అతడు ఎట్టి సద్గుణములులేక కేవలము జూదరియే అయియుండినను సానుభూతియు, ప్రజాదరమును లభింపకపోయెడివి.

పాండవులు విభవము నశించి పరాభూతులగుట కుంతిశోకమున కాలంబనము. వల్కలాజినధారణము, భానునిభత్వము ఉద్దీపనములు. 'సుతులార' యను సంబోధనాత్మకమైన అనుభావమువలన దైన్యవిషాదచింతాదులు వ్యక్తములగుచున్నవి. మరణస్మరణము, ఆత్మనింద ఇట్టి విభిన్నభావములచే పోషింపబడిన శోకము కరుణరసరూపమున ఆస్వాద్యమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీర లిట్టు లనాథులై మునివృత్తి నుండెడివారె హా
ద్వారకాపురనాథ! కేశవ! దైత్యభేది! భవత్పదాం
భోరుహాశ్రితు లైన వీరలఁ బూని కావకయుండఁగా
ధారుణీధర! నీకు ధర్మమె ధర్మనిర్మలమానసా!

—సభా. II-286

కుంతీదేవి శ్రీకృష్ణుని దైత్యభేది, ద్వారకానాథ యను విశేషణ ములతో భక్తిపూర్వకముగ స్మరించినది. దీనివలన కేశవుని దుష్టశిక్షణ. శిష్టరక్షణత్వములు వ్యక్తమై దుష్టులగు కౌరవులకు తగుశాస్తి జరుగ బోవుట సూచింపబడినది. పాండవులు ఆ మహనీయుని చిన్ననాటి నుండియు ఆశ్రయించినవారు. అతని సహాయముననే రాజసూయము నిర్విఘ్నముగ కొనసాగించిరి. వారి కత డాప్తబంధువు. వారి ననేక ప్రమాదములనుండి కాపాడెను. పాండవుల కాపదలు కలిగిన సహింప కుండువాడు కావుననే ధర్మపరులగు తన పుత్త్రిలను ధర్మమానసుడగు నతడు కాపాడకపోయె నెందులకని కుంతీదేవి ఆర్తయై సాధికారముగ ప్రశ్నించి ప్రార్థించినది.

స్వాత్మాట్టు లనాథు లగుటకంటె దైన్యము మరొకటి లేదు. అనాథ లోకమును ఆదుకొని పరిపాలించునాథులే దిక్కులేనివారు కావలసివచ్చి నది. వార్ధకమున రాజ్యము పుత్త్రిల కప్పగించి స్వచ్ఛందముగ వాన ప్రస్థాశ్రమము స్వీకరించి మునివృత్తి నవలంబించుట రాజులకు విధి విహితము. పరాధీనులై, అభాగ్యులై బలవన్మునివృత్తిని చేపట్టుట తేజోవిహీనతకు నిదర్శనము. కనుక కుంతిని శోక మావేశించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమితసత్త్వులు ధర్మమూర్తు లహర్పతిప్రతిముల్ రిపు
ద్రుమహూలాశను లాపగేయుఁడు ద్రోణుఁడును విదురుండు గౌ
తముఁడు నుండఁగ ధర్మమార్గము దప్పఁ బాడియె పాండవో
త్తములు రాష్ట్రనిరాసయోగ్యులె ధార్తరాష్ట్రుల వంచనన్.

-సభా. II-287.

అజ్ఞులు, తేజోహీనులు, ధర్మతత్త్వానభిజ్ఞు లున్నయెడ వంచకులచే వంచితులగుట సహజము. ఆ సభామండపమున మహాశక్తి సంపన్నులు, ధర్మము రూపుకట్టినవారు, పరమతేజస్వులు, శత్రు వినాశకులు అగు భీష్మాదులు అధిష్ఠించియుండిరి. సర్వజ్ఞులగు మధ్య వర్తులు, ఆప్తులు ఉన్నయెడ పరమవంచకులైనను ధర్మపథము తప్పుటకు వీలుండదు. దుర్మార్గులను, అధర్మవర్తులను వంచించుటలో దోషములేదు. ధర్మజాదు లుత్తములు. ఇంతటివారిముందు నిండుసభలో వారు వంచింపబడుట ఆశ్చర్యకరము. పరశురాముని గెలిచిన భీష్ముని వంటి మహనీయులుండియు వంచకులగు కౌరవులకు బుద్ధిచెప్పి పాండవుల నరణ్యముపాలుకాకుండ నివారింపకపోయి రనియే కుంతిదేవి ఆవేదన.

అన్న! సహదేవ! నీవును
నన్నలతో నరిగె దయ్య యట యడవుల కీ
వున్నను సుతులందఱు నిం
దున్నట్టుల నాకుఁ జిత్తమూఱడియుండున్.

—సభా. II-288.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అన్న' యను సంబోధనము ప్రేమవాత్సల్యములను సూచించును. 'అడవుల కరుగుదయ్య' యనుటలో చింతావిషాదములు చోటుచేసికొన్నవి. 'నీవున్నను సుతులందఱు నిందున్నట్టు' లుండు ననుటలో అతిశయ వాత్సల్యానురాగములు వ్యక్తమగుచున్నవి. విభిన్నభావములచే పోషింపబడిన కుంతిశోకము ఇట కరుణరసరూపమున ఆస్వాదగోచర మగుచున్నది.

ద్రౌపది శోకాక్రాంతయైన అత్తగారి పాదములకు నమస్కరించి సెలవు తీసికొనెను. పాండవులు క్రోధాతిరేకమున రాబోవుయుద్ధమునందు ధార్తరాష్ట్రులను హతమార్తుమని భీషణప్రతిజ్ఞలు చేయుచు వెడలిపోయిరి. ద్రౌపది తడిసిన ఏకవస్త్రపరిధానముతో విముక్తకేశయై మహాయుద్ధమున భర్తృమిత్రసుతబాంధవసమూహమును తలచుచు, శోకవేదన ననుభవించుచు కౌరవకాంత లీవిధమున పోవుటను సూచించునదై కదలిపోయెను. ధౌమ్యుడును, పాండవులును వెడలిపోయిన రీతిని విదురునివలన విన్న ధృతరాష్ట్రుడు సమరశూరులు, ఉన్నతచిత్తులు, ఉత్తములగు కౌంతేయులతోడి వైరము ప్రజాక్షయకారణమని భయపడుచు, నిట్టూర్చుచు 'హా' యని పడిపోయెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరణ్యావాసము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వనగమనము

దుర్యోధనుని దుర్ణయమున, శకునికైతవమున కపటద్యూతమున నోడిపోయిన పాండుపుత్త్రులు ఆయుధములు ధరించి ఉత్తరాభిముఖులై అరణ్యమునుగూర్చి వెళ్ళుచుండిరి. ఇంద్రసేనాదులైన భృత్యులు పదు నాల్గువేలరథములతో సుభద్రాభిమన్యుప్రతివింధ్యాదులను తోడ్కొని వారి ననుసరించిరి. అంత పాండవులను జూచి పౌరులెల్లరు పరమదుఃఖితులై-

చనునె యధర్మద్యూతం
బున నిట్టులు పాండురాజపుత్త్రులఁ బ్రభులన్
వనగతులఁ జేయ దుర్యో
ధనధృతరాష్ట్రులకు విగతదయహృదయులకున్. ఆరణ్య I-3.

అని నిందించిరి. పాండవులకు, ధార్తరాష్ట్రులకు మధ్య జరిగిన ద్యూతము అధర్మపద్ధతిని సాగినదని ప్రజలందరకు తెలిసిపోయినది. ధర్మద్యూత మున ఓటమి కలిగినచో ఆడినవారలు ఉత్తములైనను ద్యూతవ్యసనలోలురై పరాజయమును చవిచూచిరని సరిపెట్టుకొనవచ్చును. దుర్యోధనాదులే వినోదార్థమై సుహృద్ద్యూతమున కాహ్వానించిరి. రాజధర్మానుసారము యుధిష్ఠిరుడు జూదమున కంగీకరించెను. తుదికి మాయాద్యూతమున నోడింపబడెను.

పరాజితులై యరణ్యముల కేగు పాండవులు ప్రజలశోకమునకు ఆలంబనము. వారల సచ్చరిత్రము, ప్రజానురంజకత ఉద్దీపనములు. కౌరవనిందాదు లనుభావములు. దయావిషాదచింతాద్యైన్యాదులు వ్యభిచారి భావములు.

వారు కరుణలేనివారని దుర్యోధనాదులయెడ కోపమును ప్రకటిం చిరి. క్రూరుడైన ధార్తరాష్ట్రుని దౌష్ట్యమును దూషించిరి. ధర్మవిదులైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంగేయద్రోణకృపవిదురు లీ దుర్ణయమును వారింపనందులకు కనులెఱ్ఱ జేసిరి.

కర్ణజయద్రథగాంధారు లాప్తులై
యుండంగ లోభి దుర్యోధనుండు
రాజుగా నీతని రాజ్యంబునం దెట్టు
లుండంగ నేర్తు మీ యుర్వి నింక
నేది ధర్మవు ప్రజ నెవ్వారు గాతురు
పరమధార్మికులైన పాండుసుతుల
యరిగిన చోటిక యరుగుదు మనువారి
పిఱుఁదన చని పాపభీతమతులు

వీరులార మమ్ము విడిచి మీ రరుగంగఁ
జనునె మాకు నొండు శరణ మెద్ది
సాధులకు నసాధుసహవాసమునఁ బాప
సంప్రయోగ మగుట సందియంబె. అరణ్య I-5.

కర్ణజయద్రథశకునులు క్రూరులు; పాండవులయెడ మత్సర గ్రస్తులు; పరమలోభియై రాజ్యమంతయు తానొక్కడే హరింపవలె నను దుర్యోధనున కాప్తులు. ఇట్టి రాజ్యమున ధర్మమునకు తావుండదు. ప్రజలకు రక్షణ యుండదు. సాధువులకు దుష్టసహవాసమున కీడుతోబాటు పాపముకూడ సంక్రమించును. పాండవులు పరమధార్మికులు, పాపభీతి కలవారు అని ప్రజలకు సంపూర్ణవిశ్వాసము. అందులకై దుర్యోధనాదులతోబాటు మహానగరమున నుండుటకంటె ఉత్తములవెంట అరణ్యములకు పోయి వారికష్టసుఖముల సహభాక్కులు కాదలచిరి.

అధార్మికరాజ్యమున నుండవలసివచ్చుటవలని శోకము ఆలంబన విభావము. దుర్యోధనుని లౌభ్యము, కర్ణాదుల క్రౌర్యము, పాండవుల ధార్మికత ఉద్దీపనవిభావము. 'ఈ రాజ్యమున నెట్లుండనేర్తుము' 'ఉర్వి నింక ధర్మ మేది' 'ఒండు శరణ మెద్ది' అని విలపించుట అనుభావములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మమ్ము విడిచి మీ రరుగఁగఁ జనునె' వంటి పై అనుభావములచే చింతా విషాదదైన్యదయాకోపాదివ్యభిచారులు ద్యోతకములు. ఇది ధర్మాభిఘాతజమైన కరుణము.

జన్మవిద్యాకర్మముల ప్రశస్తులైన కౌంతేయులతోడనే వా రుండ దలచిరి. దుష్కృతములు చేయకున్నను జనులు దుర్జనదర్శనస్పర్శన సంభాషణములచే ధర్మవిహీను లగుదురట! ఈ భయమే పౌరులు పాండవుల వెంటబడుటకు కారణమైనది.

పౌరులు తమయందు లేని సుగుణములను అనురాగకారణమున తమపై మోపుచున్నారని ధర్మజుడు అవికత్థనత్వము ప్రకటించి, వనవాసక్లేశము ననుభవింపలేరని ఓదార్చి వారలను వెనుకకు సాగనంపెను. వారలు ఆర్తనాదము చేయుచు కరినగరమునకు వెడలిపోయిరి.

కృతప్రస్థానులైన పాండవు లానాడు గంగాతీరమున వసించిరి. మరునాటి ఉదయమున బ్రాహ్మణశ్రేష్ఠు లనేకులు సాగ్నిహోత్రులై, శిష్యసమేతముగ వేదఘోషలు సేయుచు పాండుసూనుల ననుసరింప వచ్చిరి. ధర్మసూనుడు తమతో నిట్లు వనవాసము చేయవచ్చిన విప్రుల గారవించి వారలచే దీవనలు వడసెను. అపహృతసర్వస్వులై సింహ శార్దూలాకీర్ణమైన అరణ్యమున కందమూలములతో జీవనము గడపు తమ వెంట రావలదని దైన్యముతో వారలకు విన్నవించెను. 'ఆశ్రితులను విడుచుట తమవంటి ధార్మికులకు తగదు. మా పోషణమునుగూర్చి మీకు చింత వలదు. వన్యఫలములు మేమే తెచ్చుకొని జపహోమాదులచే మిమ్ములను ప్రీతుల జేయుదు'మని బ్రాహ్మణులు విలపించుచు పలికిరి. అధర్మవర్తులై మీ కపకారము చేసినవారి రాజ్యమున నుండలే మనిరి. ఇష్టమృష్టాన్నముల తృప్తులగు విప్రులు కాననములందు శాకాశనులగుట చూడలేనని ధర్మనందనుడు మూర్ఛితుడై నేల కొరిగెను. శోకభయ స్థానము లనేకములున్నను వివేకవంతుడు వికలుడు కారాదని శౌనకుడను బ్రహ్మర్షి కౌంతేయుని ఓదార్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది కృష్ణునితో తన పరాభవము చెప్పుట

పాండుపుత్త్రులు రాజ్యభ్రష్టులైరని తెలిసి యాదవులు, పాంచా లురు కామ్యకవనముననున్న వారికడకు వచ్చిరి. అపుడు పాంచాలి శ్రీకృష్ణునకు తన పరాభవము నిట్లు విన్నవించినది:

పార్థివప్రభుఁడైన పాండుమహీపతి
కోడలనై యుద్ధకుశలు లయిన
పాండుతనూజుల భార్యనై పూజ్యుఁడ
వైన నీయనుజనై యధికశక్తిఁ
బరగు ధృష్టద్యుమ్ను భగినినై ధృతరాష్ట్రు
పట్టిచే సభఁ దలపట్టి యీడ్వఁ
బడి పాపకర్ముచేఁ బరిధాన మొలువంగఁ
బడి దారుణంబైన పరిభవంబు

పడితి నట్టి నన్నుఁ బాండవుల్ సూచుచు
నుండి రౌరులువోలె నుక్కు దక్కి
యాపగాతనూజుఁ డాదిగాఁగల వృద్ధ
బంధుజనులు సూచి పలుకరైరి. ఆరణ్య. I-136

అసమర్థులు, అభిమానశూన్యులు నగువారు దుఃఖసన్నివేశముల నట్లే యోర్చుకొందురు. కర్తృత్వభోక్తృత్వములు తమవి కావని జరుగ వలసినది జరిగితీరునని రాగద్వేషములకు అతీతముగ నుండినచో సుఖ దుఃఖము లంటవని వీతరాగులు భావింతురు. ద్రౌపది మాత్ర మిట్టిది కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉభయపక్షముల పరిశీలించినను ద్రౌపది యాభిజాత్యము గొప్పది. ఇటు భరతవంశజులును, అటు పాంచాలురును శౌర్యపరాక్రమముల జగత్ప్రసిద్ధులు. భర్తలు దిగ్విజయము చేసి రాజసూయ మహాధ్వరము జగత్పూజ్యముగ నిర్వహించినవారు. ఇన్నింటిని మించి స్వాభిమానముగల గొప్ప రాజసప్రకృతి ఆమెది. కనుక కృష్ణుని చూచి నంతనే ఆమెలో పరాభవాగ్ని ప్రజ్వలించినది. తన మహత్త్వము నంతయు చాటిచెప్పి దిక్కులేనిదాన నైతి నని యేడ్చినది.

శత్రులవలని పరాభవము ఆలంబనము. అభిజాత్యాదులు, విభవ నాశము ఉద్దీపనములు. దైన్యస్థితికథనాదులు అనుభావములు. దుశ్శాసనుడు పరిధానము లొలుచువేళ భర్త లుక్కు దక్కి మౌనము వహించి యుండుటను స్మరించుట కోపవిషాదదైన్యావేగాదిభావములకు ద్యోతకము. ధర్మతత్త్వజ్ఞులు, అతిలోక పరాక్రమోపేతులైన భీష్మాదు లూరకుండుట విస్మయజడతాది సంచారిభావములు.

శరణనినవారిఁ గరుణా
కరు లయి రక్షించు పురుషకారాన్వితులే
శరణని యఱచిన నాలిం
పర భీమార్జునుల బాహుబల మేమిటికిన్. ఆరణ్య. I-137.

అని సమయమునకు పనికిరాని పరాక్రమశరణాగతత్రాణాదిగుణములు వ్యర్థములని యధిక్షేపించినది. భ్రాతృపుత్త్రబాంధవాదిగణ మెంత యున్నను లేనిదాన నైతినని దైన్యమున పొక్కినది.

సభామధ్యమున తనను జూచి కర్ణుడు నవ్వుట లోకగర్హితుడైన దుశ్శాసనుడు చేసిన చేటుకంటె హృదయవిదారక మనినది. సుప్తుడైన భీముని బాల్యమున గంగమడువున ద్రోయుట, విషాన్నము పెట్టి విష సర్పముల గరపించుట, లక్కయిల్లు గాల్చుట, అధర్మద్యూతమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనుడు రాజ్య మపహరించి రాజలోకము నెదుట తమ్ము నిరాకృతుల జేసినను పరాక్రమపరాఙ్ముఖులైన పాండవులు తన పరాభవమును సహించుటవంటి దైన్యఘట్టములను కృష్ణాదియాదవులముందును, ధృష్టద్యుమ్నాదిపాంచాలురముందును వెళ్ళబోసి 'బాష్పధారాస్నపితపయోధరయయి పాణిపల్లవంబున నయనపరిమార్జనంబు' చేసినది. పై దైన్యఘట్టస్మరణకంటెను ఈ యనుభావవర్ణనము మానినియైన ద్రౌపదియొక్క శోకదైన్యమూర్తిని కన్నులకు గట్టునట్లొనర్చి ఎంతటివానినైనను ఆర్ద్రహృదయుని జేయ సమర్థమగుచున్నది. కన్నీరు మున్నీరుగా గారుచుండ తుడుచుకొనుచున్న ద్రౌపది ఈస్వరూపమే ఆర్తత్రాణపరాయణుడైన కృష్ణుని కలచివేయ సమర్థమై అతనిచే నిట్లు పలికించినది :

తనుకుచునున్న నీహృదయతాపనిమిత్తమునన్ సురేంద్రనం
దనుపటుబాణపాతహతిఁ దద్ధృతరాష్ట్రబలంబు మృత్యుసా
దనమున కేఁగుఁ జుమ్మిది యథ్యము నావచనంబు దప్పది
వ్వననిధు లేడు నింకిన దివంబును రాత్రియు సంచలించినన్.

ఆరణ్య. I-141.

ఈ హృదయపరితాపమే కృష్ణుని సంచలింపజేసి రౌద్రవీరములు పొంగి పొరలి శత్రువినాశనమునకు కంకణము కట్టించినది. ఈ శోకమే ధృష్టద్యుమ్నుని సక్రోధు నొనర్చినది.

వినయవిహీనుల దుర్యో
ధనదుశ్శాసనులఁ బవనతనయుఁడు రాధా
తనయుని నరుఁ డేఁ గుంభజు
ననిఁ జంపుదు మేల వగవ నంబుజనేత్రా! ఆరణ్య. I-145

యని చెల్లెలి నోదార్చి కాలాంతరమున తనమాట నిలబెట్టుకొన్నాడు ధృష్టద్యుమ్నుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపదీధర్మజుల సంవాదము

పాండవులు ద్వైతవనమున నివసించుచు మార్కండేయ బక దాల్భ్యాది మునులవలన అనేకధర్మప్రసంగములు వినుచుండిరి ఒకనాడు దుఃఖోపశమనములైన కథలు చెప్పుకొను నవసరమున ద్రౌపది ధర్మజునితో నిట్లనెను : ధృతరాష్ట్రుడు కొడుకు మాటలు విని క్రూరుడై రాజ్యవిభవము గొని మిమ్ముల వెడలగొట్టెను. ధర్మనిధులైన మిమ్ము దూషింపవల దనియు తనపుత్రులకు చెప్పడు. ఇపు డతడు స్వస్థచిత్తుడై యుండు గదా! యని అంధనృపతి కుటిలప్రవృత్తిని గర్హించి పాండవుల దుఃస్థితిని వివరింపదొడగినది.

విమలహర్మ్యంబుల విహరించువారలం
　　బ్రియమహార్హాసనశయనరతులఁ
జందనాగరులిప్తచారుసర్వాంగుల
　　నతనరనాథసేవితుల మిమ్ము
వనమునఁ గ్రుమ్మరువారిఁగాఁ గుశబృసీ
　　శయనాభిరతులఁగా నియతరూక్ష
ఘూరేణుధూసరీభూతవిగ్రహులఁ గా
　　ద్రుతవన్యమృగనిషేవితులఁ గాఁగ

నిట్లు సూచి చూచి యేనెట్లు చిత్తోప
శాంతి సేయుదాన సకలభోగ
విషయవిరతిఁ జేసి విధియును ధృతరాష్ట్రు
నట్లు మీకు నహితుఁ డయ్యె నొక్కొ. 　　ఆరణ్య. I-210.

11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనువంశికమైన రాజ్యభోగములను అలసులవలె ననుభవించుచు గర్వ్యమైన విలాసముల వశమైనవారు కారు పాండవులు. దిగ్విజయ మొనర్చి సర్వరాజన్యుల నతమస్తకుల జేసి రాజసూయాధ్వరము లోక వంద్యముగ నిర్వర్తించిన శౌర్యనిధులు వారు. ఇంతటి వైభవము కపట ద్యూతమున ధార్తరాష్ట్రుల వశమైనది. కౌంతేయు లిపుడు దిక్కుమాలిన వారై, అమాయకులై, ధూళిధూసరితగాత్రులై, మృగనిషేవితులై దైన్యము ననుభవించుచున్నారు. వీరి యీ దయనీయస్థితి తటస్థులగు పౌరజానపదులనే పొక్కునట్లు చేయుచుండగా వీరల ధర్మపత్ని ద్రౌపది కెంత చిత్తవిక్షోభము కలిగించినదో చెప్పలేము.

పాండవుల వీరశృంగారమయమైన గతచరిత్రస్మరణము విభావమై నేటి దైన్యజీవనము ద్రౌపదిశోకము నుద్దీప్తమొనర్చి దైన్యవిషాదచింతా వేగవిస్మయనిర్వేదాదులను వ్యక్తీకరించుచున్నది.

భవదాజ్ఞానిగళంబున
దవిలి పరాక్రమము విడిచి ధరణీశ్వర నీ
యవరజు లిడుమలఁ బడి కడుఁ
జివికిరి చెఱఁబడిన సింహశిశువుల భంగిన్. ఆరణ్య 1-211.

నిండుసభయందు రాజన్యులు చూచుచుండ దుశ్శాసనుడు ద్రౌపదిని మానభంగము చేయునపుడు సహింపక భీముడు తమ ఆయుధములను కన్నెత్తి చూచి అన్న మొగము గాంచెను. భీష్మాదు లా రౌద్రమూర్తిని వారించిరి ధర్మజుని ఆజ్ఞానిగళబద్ధులు పాండవులు కానిచో, విజృంభించి ధార్తరాష్ట్రులను హతమార్చువా రెప్పుడో! పద్యమందలి యుపమ దీన భావము మూర్తమగుటకు కల్పింపబడినది. కోపమిశ్రితమై దీప్తిని సంతరించుకొన్న దైన్య మిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పరనరేంద్రమకుట పద్మరాగద్యుతి' నరుణమగు ధర్మజుని పాదపద్మయుగము పరుషధాతుశిలలపై నిప్పు దరుగుటవలన అరుణ మగుచున్న దన్న ద్రౌపదిపలుకులు తద్దైన్యస్థితికి దర్పణమై విషాద క్రోధముల వ్యక్తీకరించి ధర్మజుని కోపోన్ముఖుని జేయ ప్రయత్నించినవి.

పదివేలగజముల బలముతో నొప్పు భీమసేనుడు కారడవిలో కాయలు గూరలు దిని పేదవడినాడు. దీర్ఘబాహుయుగళుడైన అర్జునుడు బాహుసహస్రవిలసితు డగు కార్తవీర్యార్జునునికంటె బలమున మేటి. ఒకే వేగమున ఏనంబులు ఒక్కబాణము వేసినట్లు వేయగల ధనుర్విద్యా నిపుణుడు, మృగములతో కలిసియున్న దైన్యస్థితిని జూచి నీ మన మెరియ కున్నదా? యని ద్రౌపది భర్తను ప్రశ్నించినది. క్షమయు, తేజమును సకాలమున ప్రయోగింపనేరని రాజునకు ప్రజానురాగప్రతాపము లుండ వని, ఉదితక్రోధుడవు కమ్మని బోధించినది. ఈ ఘట్టమున పాంచాలి ధర్మజునియందు క్రోధప్రజ్వలనమునకై శోకదైన్యముల ప్రదర్శించినది. ధర్మనందనుడు క్షమాధర్మముల తత్త్వ ముపదేశించి ఆమెను శాంత మొనర్ప యత్నించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గంధమాదనగమనము

పాండవులు గంధమాదనము ప్రవేశింపగా ప్రచండమగు ఝంఝా మారుతము వీచినది ఎండుటాకులతో నిండిన దుమ్ము నలుదిక్కుల దట్టముగ క్రమ్ముకొన్నది. మహావృక్షశాఖలు పెళ్ళున విరిగి పడినవి. ఆ చప్పుడునకు ఆకసము భూమిపై విరుచుకొని పడెనో, శైలశృంగములు భగ్నము లయ్యెనో అనుచు ధూళి నెక్కడ చనలేక, ఒండొరుల గానక సంచలనాత్మలై యుండిరి. మహారేణుపటలము దట్టముగా నలముకొన, పడిపోయిన తరులతాగుల్మములు ప్రక్కకు ద్రోయుచు విశాలదృఢతరు మూలము లాశ్రయించి, అగ్నిహోత్రములతో ధౌమ్యధర్మజసహదేవు లొక్కచోట, ఉద్యత్కార్ముకుడైన భీమసేనుడును ద్రౌపదియు నొక్క చోట, రోమశనకులులు బ్రాహ్మణసంఘము మరియొకచోట చిక్కిపోయిరి. అంత ప్రచండమగు వర్షము కురిసెను. ఫెళఫెళార్భటులతో ఉరుము లురిమినవి. విద్యుద్దామములు దిక్కుల వెలిగించుచుండినవి. తీరవృక్షములు నిర్ఝరప్రవాహమున బడి పోవుచుండెను. గాడ్పుతోడి వాన చాల సేపు కురిసి వెలసిన నందరు ఒక చోటికి చేరి ముందుకు సాగగా అతి విషమశిలాసంకటపథమున నడువనేరక ద్రౌపది తొడరిపడి మూర్ఛిల్లెను. పవనతనయుడు ఆ కోమలి నెత్తుకొని అజినాస్తరణములపై బెట్టి కదళీ దళములచే వీచెను. కవలలు పల్లవారుణపాదతలములను కిణీభూతములైన తమ కరతలములతో మెత్తన యొత్తుచుండిరి. అట్టిస్థితిలో ద్రౌపదిని జూచి దుఃఖితుడై ధర్మజు డిట్లనెను:

అరుణసరోరుహదళమృదువులైన యీతన్విరమ్య
చరణతలంబులు గొడిగరాలపైఁ జనుచున్కిఁజేసి
పరుసంబులై కడునెఱ్ఱనైనవి పద్మాయతాక్షి
పరగ నాకారణంబునను నీదుఃఖభారంబు దాల్చె. ఆరణ్య. III-299.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూర్ఛితయైన పాంచాలి ధర్మజశోకమున కాలంబనము. ఎఱ్ఱ బారిన కోమలపాదతలములు ఉద్దీపనములు. స్వేదవైవర్ణ్యప్రళయాదులు అనుభావములు దైన్యచింతావేగవిషాదనిర్వేదాదులు సంచారిభావములు

సముచితంబగు మృదుశయనతలంబున
శయనించు నిత్తన్వి సదమలాంగి
పరుసంపు జాలపైఁ బడి తీవ్రవేదనఁ
బొందినయది మహాపురుషులైన
పాండవులకు ప్రియభార్యయై నాపుత్త్రి
సుఖముండునని మది సోమకుండు
పాయక సంతోషపడియుండుఁ గాకున్నె
యని విలపించు నయ్యమతనూజు

నుచితవచనరచన నూరార్చి రప్పుడు
ధౌమ్యుదొట్టి సకలధరణిసురులు
మూర్ఛ దేరె నంత ముదితద్రౌపది శీత
మందపవనసేవ్యమాన యగుచు. ఆరణ్య. III-300.

కర్కశములైన శిలల యొరపిడికి పాదములు కంది మూర్ఛిల్లుట, మృదుశయనోచితమగు సుకుమారశరీరము తూలిపడుట, మహాపురుషులైన పాండవులకు తనకుమార్తె ప్రియయై సుఖించునని పాంచాలుడు తలంచియుండుట ఉద్దీపనములై ధర్మజుని ఘట్టమున కలతపెట్టినవి. ద్రౌపదికి కలిగిన బాధకంటె ద్రుపదుడు తలంచినది అతని మనస్సున మెదలి లజ్జాభిమానములను మేల్కొలిపి వేధించి విషాదాధిక్యమును కలిగించినది.

దైన్యచింతానిర్వేదావేగములచే పుష్టమైన ఈ కరుణము ఘటోత్కచుని రాకచే ఉపశమించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధృతరాష్ట్రుడు పాండవుల వనవాసక్లేశములకు వగచుట

ద్వైతవనమున పాండవు లున్నయెడ కరినగరమునుండి బ్రాహ్మణు డొకడు వచ్చి వారితో ఉచితసల్లాపము లాడి ధృతరాష్ట్రుని కడకు వెళ్ళెను. ఆ రాజు పాండవుల కుశలము విచారింపగా వారేవురు అనవరతశీతవాతాతపకర్శితాంగులై బహుదుఃఖసాగరమున మునిగి యున్నారనియు, వీరనాథ యయ్యు పాంచాలి అనాథవోలె పరమశోకార్తయై యున్నదనియు చెప్పెను. అది విని ఆంబికేయుడు విషణ్ణహృదయుడై కన్నీరు దొరగ కొంతసేపు పలుకక నిట్టూర్చి గద్గదకంఠుడై యిట్లనెను:

నాచేసిన కీడునఁ గడు
నీచుండగు నా తనూజు నేరమి నిమ్మై
నో చెల్ల పార్థులకుఁ బు
ణ్యాచారుల కెందులేని యాపద వచ్చెన్. ఆరణ్య. V-327.

ఆత్మపుత్రులయెడ విశేషరాగమోహములు ప్రకటించి పాండవుల నుపేక్షించిన ధృతరాష్ట్రునకు అరణ్యమున పాండవుల బాధలు వినుసరికి హృదయము ద్రవించినది. ఇతని పుత్రుని ద్వేషాసూయలకు గురియైన ధర్మజాదులే ఇతని శోకమునకు విభావమైరి. వారికి తాను తలపెట్టిన కీడు, నీచుడగు దుర్యోధనుడు చేసిన నేరములు ఇంతటి దుఃఖములకు దారితీసె నని ఆత్మనింద యొనర్చి నిర్వేదవిషాదములకు గురియయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన పెద్దకొడుకు కాపురుషవిదూరుడు, ధీరుడు, కౌరవకులదీపకుడు అయిన ధర్మనందనుని సంతప్తుని చేసెనని దుర్యోధనుని, దైవమును దూరెను. ఈ దూషణము ధర్మజుని భూషింపజేసినది. శోక మెట్లు ఒక్కొకసారి దుర్జనుల మలినమును ప్రక్షాళన మొనర్చునో ఈ ఘట్టమున కనిపించును. దూషణభూషణ లనుభావములు.

అమలనివాతసౌధములయందు మనోజ్ఞమరాళతూలత
ల్పముల శయించి రేపులు శుభస్థితి మాగధసూతగీతినా
దములఁ బ్రబోధముం బొరయు ధర్మసుతుండు కఠోరభూమిభా
గమున శయించి మేల్కొను సృగాలనినాదవికీర్ణకర్ణుఁడై.

ఆరణ్య. V-329.

ధర్మజుని గతవైభవస్మరణము ధృతరాష్ట్రుని శోకమును ఉద్దీప్త మొనర్చుట ఇందు కానవగును ఉద్దీపనవిభావ మిందు చక్కగా ప్రదర్శింపబడినది. అన్నదమ్ములు, సతి దుఃఖమగ్నులై యుండుట చూచి యుధిష్ఠిరవాక్యబద్ధుడై ఉగ్రపన్నగము క్రియ రోజుచు క్రోధశోక వేగమున తన సుతుని తప్పు లెన్నుచు విజయు డేమనుకొనుచున్నాడో యని ఆంబికేయుడు చింతాభయములను వెల్లడించెను. (V-331).

అర్జునసర్పము యుధిష్ఠిరుని మంత్రమునకు కట్టుబడి బుసలు కొట్టుచున్నదే కాని, ఆ మంత్రబలము లేకున్నచో కీడుచేసిన తన కుమారుని ఎన్నడో కాటువేసి యుండెడి దన్న నిజమును తెలిసికొని కుమారునకు కలుగబోవు ప్రమాదమును స్మరించెను.

అనుపమతేజుఁ డున్నతభుజాగ్రుఁ డుదగ్రుఁడు వైరినిగ్రహుం
డనఘుఁడు వాయుసూనుఁడు నిజాగ్రజు చేసిన సత్యపాశబం
ధనమునఁ జిక్కి తత్సమయతత్పరుఁడై యిటు ఘోరదుఃఖవే
దనములు సైఁచెఁ గాక మది తద్దయుఁ గ్రోధమయంబు వానికిన్.

ఆరణ్య. V-334.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధృతరాష్ట్రుడు భీముని ఈ ఘట్టమున అనేకపర్యాయములు స్మరించెను. భీముని భుజబలపరాక్రమము లన్న చిన్ననాటినుండియు ధృతరాష్ట్రునకు భయము. తన కుమారు లాచరించిన దుర్ణయములకు ప్రతిక్రియ నెన్నడో ఆచరించి చూపువాడు వాయునందనుడు. అన్న వాక్యము లాతని కడ్డుపడినవి. పాంచాలిని నిండుసభలో అవమాన పరచిన సందర్భమున, రాజు లందరు చూచుచుండగా, రణరంగమున దుష్టులైన దుర్యోధనదుశ్శాసనులను మర్దింతునని అతడు ప్రతిజ్ఞ పూని యుండెను. అది ధృతరాష్ట్రుని మనస్సున సర్పమువలె మెదలినది. కావుననే 'తత్సమయతత్పరుఁడై' అని భీమప్రతిజ్ఞను స్మరించి తన కుమారుల నాతడు క్రోధమున కెరజేయునని భయపడెను.

భీమగతమైన దుర్యోధనాదులపైని క్రోధము 'ఉన్నతభుజాగ్రుడు, ఉదగ్రుడు, వైరినిగ్రహుఁడు' మున్నగు విశేషణములచే ఉద్దీపితమై ధృతి ప్రతిజ్ఞాద్యనుభావములచే వ్యక్తమై ఉగ్రగర్వమదావేగోత్సాహాదివ్యభిచారులచే పుష్టమై రౌద్రరసరూపము ధరించినది. పునరావృత్తములైన 'గ్ర'కారమహాప్రాణాక్షరములు ఈ పద్యమున రౌద్రము వ్యంజించుటకు తోడ్పడుచున్నవి.

ఈ రౌద్రమే ధృతరాష్ట్రునిలో భయము నుద్దీపింపజేసి శ్రమాలస్య విషాదావేగశంకాదులను సంచరింపజేసి ముందు కలుగబోవు పుత్త్రవినాశము స్మరణకు తెచ్చి శోకమును కలిగించినది.

'శకునికైతవము, దుశ్శాసనుని దుష్కర్మము, కర్ణుని తులువతనము చిత్తమును గిరిశల్యములవలె నలప, దవాగ్నివలె క్రోధమావేశించి, వనవాసమను వాయుగతుల అంతకంతకు ప్రజ్వలింప అవయవములు మండిపోవుచున్నవాడు' భీముడని అతని భయానకమూర్తిని స్మరించి అంబికేయుడు బెదరిపోయెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

....
మొగము జేవురింప ముడివడు బొమలతో
నవుడు గఱచుచును భయంకరముగ
నున్నరూపు వాయకుండు నామది వాఁడ
మిత్తి నాదు పుత్త్రమిత్రతతికి. ఆరణ్య. V-335.

కౌరవుల దుర్ణయము ఆలంబనము. వనవాసాదు లుద్దీపనములు. గర్వావేగధృతిమత్యుత్సాహములు వ్యభిచారులు. మొగము జేవురించుట, బొమలు ముడివడుట, అవుడు గఱచుట క్రోధమును వ్యక్తీకరించు అనుభావములు. రౌద్రానుభావము లీ పద్యమున చక్కఁగా మలచబడినవి.

పై రౌద్రమూర్తి యెచ్చటిదో కాదు. అంధనృపతి హృదయ ఫలకమున ముద్రితమై ఎల్లవేళల నతనికి భయము గొలిపి బాధించు భీముని రౌద్రమూర్తి. ఈ రౌద్రరూపము శోకమున కుద్దీపనమై చింతా భయదైన్యవిషాదావేగాదిభావములను సంచరింపజేసినది. రౌద్రభయానకములచే పోషింపబడిన ఈ కరుణరససన్నివేశము కావ్యశిల్పమున క్వాచిత్కము. కవిప్రతిభకు నికషోపలము.

పాండవులు వనవాసక్లేశము ననుభవించుచున్నారని బ్రాహ్మణుని వలన విన్నంత వైచిత్రవీర్యుని హృదయ మార్ద్రమై శోక మంకురించినది. ఈ శోకమే వైరివిగ్రహులైన భీమార్జునులచే దుర్యోధనాదులకు మృత్యువు నిశ్చయమను తలంపునకు హేతువై ఆత్మపుత్త్రార్థమైన శోకముగా పరిణమించినది.

ఇది ముందు ముందు ఆత్మవిమర్శకు దారితీసినది. దుర్యోధనుడు వలదన్నను జూదమాడి దుర్ణయము లాచరించెను. వాని దుర్మానమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాను కులనాశమునకు పూనుకొంటి ననియు చింతించి దైవనిర్ణయ మిట్లున్నదని నిర్విణ్ణుడయ్యెను. తుదికి-

"...........ప్రబుద్ధులు ఖేదమోదని
ర్గాళితధైర్యసాగరులు గాక సుఖింతురు సర్వకాలముఁ"

ఆరణ్య. V-341

అని సమాధానపడుటకు ప్రయత్నించినను, అర్జునుడు దివ్యాస్త్రములు సంపాదించుట, సశరీరుడై స్వర్గమునకు వెళ్ళివచ్చుట వంటి విస్మయ ఘట్టములు ధృతరాష్ట్రుని హృదయమున మెదలి శాంతోన్ముఖమైన భయ విషాదకల్లోలముల మరల ఉప్పొంగజేసినవి.

తండ్రి ఈ విధముగా పలువిధముల పొగులుచుండ దుర్యోధనుడు చూచి "ఈ రాజేల యింత భీతుండయ్యె"నని శకునితో పలుకుచు కర్ణ సహితుడై ఏకాంతప్రదేశమునకు వెళ్ళెను. వారు కార్యాలోచనమున నున్నయెడ కర్ణుడు దుర్యోధనుని పొగడి 'మిత్రజనమోదము, శత్రుజన ఖేదమును గదా సంపదలకు గల ఫల'మని పాండవులున్న యడవికి బోవ ప్రోత్సహించెను. ధృతరాష్ట్రుడు భయముచే దీని నంగీకరింపలేదు. ఘోషయాత్ర నెపమున వారు సైన్యముతోబాటు సపరివారముగ అరణ్యములకు కదలిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనుని ప్రాయోపవేశము

ఘోషయాత్రలో దుర్యోధనుడు చిత్రసేనగంధర్వునిచే భార్యా సమేతముగ పట్టువడి అర్జునుని పరాక్రమసాహాయ్యమున ప్రాణములను దక్కించుకొనెను. యుధిష్ఠిరుడు ధార్తరాష్ట్రునకు బంధమోక్షణము గావించి మెత్తనిమాటల నిట్లు మందలించెను:

ఎన్నడు నిట్టి సాహసము లింక నొనర్పకుమయ్య; దుర్జనుం
డన్నన సాహసక్రియలయందుఁ గడంగి నశించుఁ గావునం
గ్రన్నన తమ్ములన్ దొరలఁ గైకొని యిమ్ములఁ బొమ్ము వీటికిన్
సన్నుత దీని కొండొక విషాదముఁ బొందకుమీ మనంబునన్.

ఆర. V - 434

ఈ ఘోషయాత్రాఘట్టమున అర్జునుని అతిమానుషపరాక్రమము, అత్యంతదైన్యాస్పదమైన దుర్యోధనుని పరాభవము, ధర్మజుని దయా స్వభావము వ్యక్తములైనవి 'ఎన్నడు నిట్టి సాహసము లింక నొనర్పకు' మనుట, మనంబున 'దీని కొండొక విషాదము పొందకు' మనుట వంటి మృదూక్తులు శల్యములై దుర్యోధను హృదయమున గ్రుచ్చుకొని విషాదాధిక్యమునకు కారణమైనవి.

ఒవ్వనివారల యెదురన
నివ్విధమున భంగపడితి నే నింక జనుల్
నవ్వంగ నేటి బ్రతుకుగ
నివ్వసుమతి నేలువాఁడ నెట్లు చరింతున్. ఆర. VI - 16

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని దుర్యోధనుడు శత్రువులముందు పరాభవము కలిగినందులకు దైన్యవిషాద లజ్జాదులను వెలిబుచ్చెను "గంధర్వులచే మడిసిన కీర్తియు, ఉత్తమగతులును కలిగెడివి. దురవస్థపాలై అవమానము పొందితిని కాన ప్రాయోపవేశ మొనర్చెదను. పగతురచే శిరస్త్రాడనము చేయబడి, సిగ్గు వడక బంధుజనములలోని కేమని యరుగుదు? ఆంబికేయుని గని ఏమని పలుకుదు? కురువృద్ధులైన భీష్మబాహ్లికులకు, ఆచార్యులైన కృప ద్రోణుల కేమని మొగము చూపింతు?" నని అవహిత్థ ద్యోతక మగునట్లు శోకించెను.

'దుర్వినయాత్ముడు ఉజ్జ్వలసంపదయు, సద్విద్యయు కలిగినను సత్ప్రవర్తన లేక చెనటితెఱంగునం జొచ్చి చెడిపోవు'నని మతినిర్వేద ములు కలిగి-

అకటకట! యిట్టి కష్టము
నకు వచ్చితినయ్య నేను నన్నటె వైరి
ప్రకరము లనిఁ బట్టినఁ గృప
నొకరుఁడు విడిపించె దైవ మోపదె యెట్లుఁ. ఆర. VI-20

అని వాపోయెను. పాండవు లున్న చోటికి ధృతరాష్ట్రుడు వల దని వారించినను కర్ణుని ప్రోత్సాహమున తమవైభవము చూపి పాండవుల నవమానించుటకై ఘోషయాత్రకు వెడలెను. తుదికి తండ్రిభయము నిజమైనది పాండవుల నవమానింప బోయి తా మవమానము పాలైరి. 'కానున్న పని గంధర్వులు దీర్చిరి.' అకటకట యను అనుభావము దుర్యోధనునిలోని అక్కసును, కోపవిషాదావేగదైన్యాదులను వ్యక్తీక రించుచున్నది ధర్మజుని పేరెత్తక 'కృప నొకఁడు విడిపించె' ననెను. దీనినే తనకు పరమశత్రువు, తనచే పరాభవింపబడి అడవులపాలైన వాడు, పేరెత్తదగనివాడు, కష్టపరితుడు అయిన ధర్మజునినే విడిపింప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడుటకంటె అవమానము, పరాభవము, దైన్యము లోకమున మరియొకటి యుండబో దనుట ధ్వనించుచున్నది.

పరాభూతుడై పెద్దలకు మొగము చూపుటకంటె ప్రాణత్యాగమే మేలని తలచిన రాజరాజు దుశ్శాసనుని రాజ్యాభిషిక్తుని కమ్మని చెప్పి, దర్భాసనముపై పరుండి ప్రాయోపవేశమునకు పూనెను. కర్ణాదు లెంత సాంత్వనవాక్యములు పలికినను వినలేదు. శకుని వచ్చి 'పాండవులు నీచే ఓడినవారు కనుక నీకు దాసులు. వారు నిన్ను రక్షించుట కర్తవ్య'మని బహుభంగుల నోదార్చుటచే దుర్యోధనుడు కరినగరోన్ముఖు డయ్యెను.

దుర్యోధనుని శోకమునకు పరాభవము ఆలంబనము. చిత్రసేనుని సైనికులు బంధించుట, ధర్మజుని ఓదార్పు మున్నగునవి ఉద్దీపనములు. లజ్జానిశ్శ్వాసాదులు అనుభావములు. దైన్యవిషాదనిర్వేదశంకావితర్కాల స్యాదులు వ్యభిచారిభావములు. ప్రతినాయకగతమై ఇట్లు నిష్పన్నమగు కరుణము సహృదయునితో సంవదింపక కరుణాభాసమగుచున్నది. ఆభాసము హాస్యమునకు దారితీసినది. ఉత్తమధార్మికులగు పాండవులను విభవగర్వమున పరాభవింప వెళ్ళి తాను సభార్యుడై బంధింపబడుట, ధర్మజుడు దయతలచి విడిపించి మందలించుట, పెద్దలకు మొగము చూపలేక ప్రాయోపవిష్టుడగుట, పాండవులు నీదాసులు కనుక నిన్ను విడిపించుటలో దోషము లేదని శకుని సమర్థించుట వంటివి దుర్యోధనుని శోకమున వికృతచేష్టలై హాస్యమునకు ఉద్దీపనము లగుచున్నవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణుని జననము

కర్ణుని కవచకుండలములను గ్రహింప నింద్రుడు వచ్చుటకు ముందు వైశంపాయను డీ కథను జనమేజయునకు చెప్పెను.

కుంతీదేవి సూర్యసమాగమమున సహజకుండలకవచాభిరాముడు, దీర్ఘబాహుడు. తరుణార్కతేజుడైన కర్ణుని కన్యాత్వమున ప్రసవించినది. లోకాపవాదమునకు వెరచి జన్మించిన శిశువును ఒక మంజూషలో నుంచి, దానిని ఒక ఓడకు దృఢముగా బంధించి అశ్వనదీప్రవాహమున విడిచి సంతప్తయై యిట్లు విలపించినది:

కొడుక నిన్నుఁ గాంచు కోఱఁతనోములె కాని
పెంచి గారవించి పేర్మి నీదు
ప్రోపు గుడువఁ గాంచు పుణ్యంబు దుదిముట్ట
నేల చేయనైతి నేను గుట్టి. ఆరణ్య. VII-342.

ముద్దులకొమరుని కన్న కుంతీదేవి ధర్మభీరు వగుటచే శిశువును చేతులార నదిలో పారవేసినది. ధర్మమునకు, లోకాపవాదమునకు, ప్రేమకు జరిగిన సంఘర్షణలో ధర్మభీతి జయించినది. లోకాపవాదము నుండి బయటపడ్డదే కాని లోపల దాగియున్న పుత్త్రప్రేమను పరిత్యజింపలేకపోయినది. తత్కారణముగా ఆమెలో శోక మావేశించినది. ముద్దులకొమరుని మోము గాంచినంతనే తల్లి ఎన్నికష్టములనైన మరచిపోయి అతనిని లాలించుటలో అతిలోకసుఖమును అనుభవించును. ఆ శిశువును పోషించుటయే పుణ్యముగా భావించును. అది నోచుకోనందులకు ఆమెలో చింతావిషాదము లలముకొన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెఱయం బున్నమచందురుం జెనయు నీ నెమ్మోమునం దియ్యనై
చిఱునవ్వొప్పఁగఁ జూడ నీక పులకల్ చెన్నొందఁ నిన్ గ్రుచ్చి య
క్కఱదీఱం బొరి నక్కునం గరము వేడ్కం జేర్ప నీ కిమ్మెయిన్
వఱుతం ద్రోవఁగఁ జేసెనే యకట దైవం బెందుఁ జొత్తున్ సుతా!
ఆర. VII-343.

భగ్నమైన పుత్త్రవాత్సల్యము కుంతీశోకమునకు ఆలంబనము. పార్వణేందుని బోలు ముఖము, చిరునవ్వు, పులకలు చెన్నొంద గ్రుచ్చి యెత్తుకొనుట, అక్కున జేర్చుట మున్నగు వాత్సల్యానుభావముల స్మరణము ఉద్దీపనములు. దైవోపాలంభనాదు లనుభావములు. ఈమె భావించిన వాత్సల్యానుభావములు అనుభవమునకు రాకుండ అడ్డుపడినది దైవము. కనుక దైవము నుపాలంభించి విషాదదైన్యాదులను ప్రకటించినది. వాత్సల్యభావ మిందు కరుణకు పోషకమైనది.

ఏ పుణ్యసతికి నీవింక నందనుఁడవై
యెక్కడఁ బడియెదో యే నెఱుంగ
నే పుణ్యరాలొకో యెప్పుడు నినుఁ బుత్త్రిఁ
గాఁ గాంచుటకు మేలికలను గాంచు
లలిఁ బాంసుకేళి నల్లన నడయాడుచు
నవ్యక్తమధుర వాక్యామృతంబు
వీనులఁ గురియుచు వెడదకన్నులఁ బిన్న
నవ్వును శుభలక్షణములు నమరఁ

దేజరిల్లు నిన్నుఁ దెఱవ యెవ్వతె యొక్కొ
యదరఁ గ్రుచ్చి యురమునందుఁ జేర్చి
వేడ్క మిగుల వేసవేల భంగులఁ గొని
యాడి నగుచు ముద్దులాడుఁ గొడుక. ఆర. VII-344.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంజూషాగతుడైన తనపుత్త్రుడు ఏ గుట్టకో, చెట్టుకో తాకి ప్రమాదమునకు లోనగునని తల్లి యెన్నడును శంకింపలేదు. శిశువు బాల్యవిచేష్టితములను బహుధా భావించి, అట్టి వాత్సల్యామృతమున కేతల్లి పాత్రమగునో ఆమెయే భాగ్యవంతురా లని తలచినది ఇందు ప్రదర్శింప బడిన పాంసుకేళి నడయాడుట, అవ్యక్తమధురవాక్యామృతము వీనుల గురియుట మున్నగు బాల్యచేష్టలు వాత్సల్యమునకు విభావములు. అదర గ్రుచ్చి యురమున జేర్చుట, ముద్దులాడుట, వేలభంగుల కొనియాడి నగుచు ముద్దులాడుట మాతృగతమైన వాత్సల్యానుభావములు. హర్షావేగ స్మృత్యౌత్సుక్యాదులు వ్యభిచారిభావములు. విషాదముకూడ చోటు చేసికొన్నది.

లాలితయౌవనోజ్జ్వలవిలాసములం దిలకించు సుందరా
భీలవిచేష్టితం బమర భీమమనోభవసింహరేఖమై
వాలవె యింక నీ వెలమి వామవిలోచన లంగజన్మలీ
లాలసలై విపక్షులు భయాలసులై ధృతియేది చూడఁగన్.

ఆర. VII-345.

సుందరము ఉజ్జ్వలమునైన కర్ణునిరూపము వీరశృంగారములకు నిధానము కాగలదని ఉబ్బిపోయి తల్లి పలికిన పలుకు లివి.

లోకసాక్షియై యెచట నున్నను కర్ణుని కన్నులార చూడగాంచు తపసుడు ధన్యుడట! కన్నులముందున్న కొడుకును చేతులార వదలు కొన్న తాను మందభాగ్యురాలట! ఇది యా తల్లి పొందిన నిర్వేదము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినుతశరీరసౌందర్యము, వీనుల మణికుండలములు, వజ్రకవచము కొంత కాలమునకైన ప్రకాశింపకయుండవుగదా! అపుడాతని కన్నులార జూతును, అను ఆశగలదై సూర్యచంద్రరుద్రాశ్వినాదులు శిశువును రక్షింతురు గాక (ఆర. VII-5 43-48), యని ఆశీర్వదించి, అపట నుండి వెరచి సవిషాదముగ అంతఃపురమునకు చేరుకొనెను. ఈ ఘట్టమున వాత్సల్యము కరుణమునకు పోషకమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యక్షప్రశ్నలు

అరణ్యమున నున్న పాండవుల కడ కొక బ్రాహ్మణుడు వచ్చి మృగము శృంగమునకు తగిలించుకొని పోయిన తన యరణిని తెచ్చి యిండని ప్రార్థించిన వారు దానివెంట నురికిరి. చాలదూరము వీరలను వెంటగొనిపోయి ఆ దుప్పి ఘోరవిపినమున అదృశ్యమైనది. అది లభింపమికి చింతించుచు డప్పిగొని ధర్మజానుమతమున వారు దూరమున నున్న సరస్సునకు నీరుదే నరిగి, జలములు గ్రోలి మూర్ఛిల్లిరి. తమ్ములు తిరిగిరానందున ధర్మజుడు భయదారణ్యమున వెదకుచు పోయి కమలాకరతీరమున బడియుండిన వారిని గాంచెను.

కని డెందంబునఁ దల్లడం బడర దీర్ఘశ్వాసవైవర్ణ్యముల్
దనుకం దాల్మి చలింప విస్మయపరీతస్వాంతుఁడై శోకబా
ష్పనిరుద్ధాకులలోచనుం డగుచు మూర్ఛల్ పైకొనఁ గొంతసే
పు నరేంద్రోత్తముఁడుండెఁ జిత్రమున రూపుంబోలెఁ
దా నచ్చటన్. ఆర. VII-407.

మృతులై పడిపోయిన యనుజులు ధర్మజుని శోకమునకు ఆలంబనము అపగతజనశబ్దము, శరభశార్దూలబహుళమగు అరణ్యము ఉద్దీపనము. తల్లడిల్లుట, నిఃశ్వాసవైవర్ణ్యములు, అశ్రుమూర్ఛలు అనుభావములు. తాల్మి చలించుట శ్రమగ్లాన్యావేగాదులకు, మూర్ఛదేలుట మోహాపస్మారవ్యాధులకు 'చిత్రమున రూపుంబోలె' నుండుట స్తంభప్రళయజడతాదిభావములకు, తల్లడిల్లుట దైన్యవిషాదావేగాదులకు సూచకములు. ఈ పద్యమందలి ధర్మజుని శోకానుభావవర్ణనము తదనుకూలమైన సర్వభావముల వ్యక్తీకరింప సమర్థమైనది. వీనిచే కరుణము అభివ్యక్తమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంతసేపునకు కౌంతేయుడు ధైర్యము తెచ్చుకొని అనుజులను చూచి, నలుదెసల పరికించి, అన్యులెవరు ఇటను వచ్చిపోయిన జాడ లేదు; పెనగినట్లును లేమ, వీరల యంగములును అక్షతములు. ఇట్లగుటకు కారణమేమి యని విస్మితుడై చింతింపదొడగెను.

క్రూరుఁడు ధార్తరాష్ట్రుఁ డతికుత్సితుఁ డెంతయుఁ బాపబుద్ధి గాం
ధారుఁడు పెక్కుమాయలకుఁ దావల మక్కట! యద్దురాత్మకుల్
వారక యెద్దియేని యొక వంచనమై యిటు సేసి రొక్కొ! యె
వ్వారలు నాత్మ నమ్ముదురె వక్రవిచారులఁ బాపకర్ములన్.

ఆర. VII-410.

దుష్టచతుష్టయము క్రౌర్యమునకు, పాపబుద్ధికి, మాయలకు నిలయము కావున వారు వంచించియుందురని శంకించి, వక్రవిచారులు పాపకర్ములైన వారిచేతనే యిది నెరవేరియుండునని వితర్కించెను. 'అక్కట' యనుట విషాదావేగదైన్యాదులకు వ్యక్తీకరణ.

మోములపై తెలివియు తొలగలేదు. పాణిపాదములు కాంతి దరుగ లేదు. ఉదకములు విషదూషితమనియు నిశ్చయమగుట లేదు. ఏమి మాయయో యని ధర్మజుడు మతివితర్కశంకలను వెలిబుచ్చెను.

పుడమియు సర్వసంపదలుఁ బొల్పుఱ వైరుల పాలుసేసి యీ
యడవికి వచ్చి భీకరమృగావలి పొందున నున్న వీరి వె
న్నడికొని యిట్లు సేసెనె యనాథులఁ బోలె విధాతృఁ డింక నె
క్కడఁ జనువాఁడ నేది గడగాఁ దరియింతు దురంతదుఃఖముల్.

(ఆర. VII-412)

సువిశాలమైన సామ్రాజ్యమును, సర్వసంపదలను శత్రువుల పాలుసేసి మొదటనే అడవులపాలై మృగములమధ్య వసించి అనేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కష్టములకు గురియైనవారు పాండవులు. ఇంతటితో ఆగక దైవము వారి వెంటనంటి దిక్కులేక కారడవిని గూలునట్లు చేసి ధర్మజునకు అంతులేని శోకము దెచ్చిపెట్టెను. ఇట్టి దైన్యవిషాదస్థితి మరియొకటి యుండబోదు. అరణ్యవాసము, అజ్ఞాతవాసమువలని దుఃఖములు తన్నిర్వహణానంతరము అంతమగునట్టివి. ఇపుడు కలిగిన దుఃఖము దురంతము, అనంతము కావున దరిజేరరానిది.

'కుంతీదేవి తనపుత్త్రులు మరణించినందులకు ఎల్లవేళల పొక్కుచుండును. ఆ పుణ్యచరిత వనవాసానంతరము నా కెదురువచ్చి, కౌగిట జేర్చి నీ తమ్ము లేరి? యని అడిగినప్పుడు ఏమని చెప్పవలె' నను శంక అతనియందలి శోకము నింకను ఉద్దీప్త మొనర్చినది. కన్నతల్లికి గలుగు పుత్త్రవియోగశోకభావన అతని వ్యథను పరాకోటికి కొనిపోయినది. భీష్మద్రోణవిదురాదులు ముదముతో కుశల మడిగినచో నేమని చెప్పవలెనో తోచక చింతామోహనిర్వేదములకు లోనయ్యెను.

ఇట్లు పలువిధముల వగచి ధర్మజుడు దప్పి కోర్వక నీరు ద్రావుటకు సరోవరమున దిగుటయు, యక్షప్రశ్నలకు ప్రత్యుత్తర మొసగి తమ్ముల బ్రతికించుకొనుటయు తరువాత జరిగిన సంఘటన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ఞాతవాసము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజ్యభోగములకు తొలగి అరణ్యవాసము చేయుటయే ఎంతో కష్టము. అజ్ఞాతవాసము సంగతి ఇక చెప్ప నలవికాదు. అరణ్యవాసమున శత్రువుల కంట బడినను తప్పులేదు. అజ్ఞాతవాస మట్లు కాదు. శత్రువులు ఉనికిని కనిపెట్టిరా, ప్రతిజ్ఞమేరకు తిరిగి పండ్రెండు వర్షము లరణ్యవాసము, ఒక యేడు అజ్ఞాతవాసము తప్పవు. అజ్ఞాతచర్యను సామాన్యు లెట్లో గడపవచ్చును. పాండవులవంటి ప్రథితయశోనిధులు ఏమూలకో దాగి యుండి పొక్కకుండుట అసంభవము. చారచక్షువులగు వైరులు దీనిని భంగముచేయ సదా ప్రయత్నము చేయుచుందురు. కావుననే జనమే జయుడు-

మహితసముజ్జ్వలాకృతులు మానధనుల్ జనమాన్యు లంగనా
సహితముగాఁగ నేమిగతి సమ్యగుపాయనిగూఢవృత్తిమై
నహితుల కప్రభేద్యముగ నా పదుమూఁడగు నేడు మత్పితా
మహులు చరించి రంతయుఁ గ్రమంబున నాకెఱిఁగింగఁ జెప్పుమా.

-విరాట-I-44.

అని వైశంపాయనుని ఉత్సుకుడై ప్రశ్నించెను సముజ్జ్వలత్వము ఏ అజ్ఞాతకోణమున దాగియున్నను వెలికివచ్చు గుణము. సూర్యుని మబ్బు లెంత క్రమ్ముకొన్నను వెలుగు బహిర్గతమగుచునే యుండును గదా! పాండవులు అభిమానమే ధనముగా గలవారు. ఈ ధనమును కాపాడుకొనుటకు వా రెంతకైన సిద్ధపడుదురు. మానములేనివాడు ఎన్నడైనను, ఎచ్చటనైన బ్రతుకవచ్చును ఒకనికడ గూఢముగా చేరి, వానిని-తమకంటె అన్ని విధముల తక్కువవానిని-సేవించుచుండుట అభి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవంతులకు కాని పని అభిమానమును చంపుకొన్నగాని ఒకనిని సేవించుటను వీలుపడదు. కౌంతేయులు సుక్షత్రియులు; సార్వభౌములు. వీరి కిట్టిగతి పట్టనున్నచో దుఃస్థితికి అంతు ఉండదు రాజ్యమునుండి తొలగి అరణ్యముల వసించినను స్వేచ్ఛగా విహరించిరే కాని ఒకరికి లొంగి యుండలేదు. ప్రజానురంజకముగ రాజ్యము చేసి జనమాన్యులైరి. ప్రజాభిమానులు ఛద్మవేషమున ఎంతోకాల ముండలేరు. ప్రజలు వారి నెప్పుడు కోరుచునే యుందురు. దుష్పరిపాలకులు ఎక్కడికి వెళ్ళినను ఎవరు పట్టించుకొనరు. వారు లేకుండుటయే లోకమునకు కావలసినది. ధర్మజాదులను ఒక్కడు గుర్తించెనా ఈ చెవిని ఆ చెవిని పడి ఈ వార్త దుర్యోధనుని వరకు పోవును. తక్కువకు ద్రౌపది వారివెంటనుండిన పంచపాండవుల మని తమకు తాము వారు పట్టుబడినట్లగును. ఈ విధముగా వీరు అజ్ఞాతవాసము చేయవలెనన్న అన్నియు ప్రమాదములే. పాండవుల సద్గుణములే వారి శోకమునకు విభావము కావలసిన ప్రమాద మేర్పడినది.

అరణ్యమున అగ్నిహోత్రముల రక్షించుచు తమతోబాటు వసించిన భూసురోత్తములకు తా మాచరింపనున్న అజ్ఞాతవాసమును, దుర్యోధనుడు చేసిన కుటిలచేష్టలను స్మృతికి దెచ్చి, అతిరహస్యముగ, నిరస్త విఘ్నముగ చరించుటకు అనుగ్రహింపుడని వారలను కోరిరి. ధర్మజుడు విషణ్ణుడై ఇట్లు పలికెను :

ఒకనాఁ డేమును నాపద
లకు విడుమర గాంచి విప్రులం జుట్టలఁ బె
ట్టుకొని సుఖముండఁ బడయుదు
మొకొ యిప్పా టెందుఁ గలదె యొరు లెవ్వరికిన్.

విరాట. II-49.

ఇంతకాలము అరణ్యములందు పడిన బాధలు యుధిష్ఠిరుని మనస్సున మెదలినవి. అజ్ఞాతవాసము ముందు స్ఫురించినది. ఇది విభావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతటి కష్టములు పూర్వ మెవరైన యనుభవించిరా యను శంక కలిగినది. వీనివలన విముక్తులై, విప్రబాంధవసహితముగ భవిష్యమున సుఖింతురను నిశ్చయము కుదురక వితర్కమునకు లోనయ్యెను. ఇట్లు శంకా వితర్కవిషాదములచే పోషింపబడి ధర్మజుని శోకము కరుణరసరూపమున ఆస్వాద్య మగుచున్నది. డగ్గుత్తికపడి దుఃఖపరవశుడైన ధర్మజుని ధర్మనిరూపకత్వాదిగుణములను ప్రశంసించి, ఇంద్రాదులకును పూర్వము ప్రచ్ఛన్నవృత్తి తప్పలేదని, ఇది తాత్కాలికమని ధౌమ్యు డోదార్చెను. బ్రాహ్మణు లాశీర్వదించిరి.

పాండవులు సద్ధర్మమూర్తియైన మత్స్యభూపతికడ అజ్ఞాతముగ నుండ నిశ్చయించుకొనిరి. అర్జునుడు సవిషాదముగ యుధిష్ఠిరునితో నిట్లనెను:

మహనీయమూర్తియు మానవైభవమును
సౌకుమార్యంబును సరసతయును
మార్దవంబునుఁ బ్రభుత్వమహిమయు నపగత
కల్మషత్వంబును గౌరవంబు
శాంతియు దాంతియుఁ జాగంబు భోగంబుఁ
గారుణ్యమును సత్యసారతయును
ధర్మమయక్రియాతత్పరత్వంబును
గీర్తి ధనార్జన క్రీడనంబుఁ

గలిగి జనులనేలఁ గాని యెన్నండును
నొరులఁ గొల్చి తిరుగ నెరవులేని
యట్టి నీవు విరటు నెట్టి చందంబున
ననుచరించువాఁడ వధిప చెపుమ. -విరాట. 1-67.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గుణములు సార్వభౌమోచితములు. ధీరోదాత్తధీరశాంతులకు చెందిన లక్షణము లన్నియు ఇందు సమావిష్టములైనవి. ఇట్టి గుణగరిష్ఠు డగు ధర్మనందనుడు ఒకరిని పాలించినవాడుగాని సేవించినవాడు గాడు. ఈ దైన్యస్థితియే అర్జునుని శోకమునకు విభావమైనది. మానవైభవాదు లుద్దీపనములు పరసేవానభిజ్ఞుడు ఇతరుల కొలువవలసివచ్చుట అతనికే కాక అతని ఆప్తులకును దుఃఖహేతువు. 'విరటు నెట్లు అనుచరించువాడ వధిప!'యను సంబోధనాత్మకమైన అనుభావమువలన దైన్యవిషాద వితర్కాది వ్యభిచారులు సూచితములై కరుణము వ్యక్తమగుచున్నది.

ధర్మజుడు తమ్ముని వగపు తెలిసియు లెక్కింపక ప్రస్తుతకార్య నిరూపణదశ మెరయ సన్న్యాసివేషమున తాను విరటుని సేవించు విధ మును తెలియజేసెను. భీముని జూచి, తత్కాలజనితమైన ఖేదమువలని కన్నీటిని నిరోధించి, నిట్టూర్పు లడచికొని, ధైర్యము తెచ్చుకొని యక్షుల మద మడచి సౌగంధికము తెచ్చుట, కిమ్మీరుని నిర్జించి వనము నిష్కంట కము గావించుట, బకాసురుని పరిమార్చి ఏకచక్రపురము రక్షించుట, జటాసురుని పరిమార్చుట వంటి భీముని సాహసకృత్యములు ప్రశంసించి పుట్టిననాటినుండియు నిశకు దర్పమున మెలగు ఉగ్రమూర్తి, అన్యుల మనోనుకూలముగ నెట్లు వర్తించునో యని చింతించెను.

ఖాండవము దహించెను దేవతల కగోచరుడైన ఈశ్వరుని దర్శిం చెను మహాసురుల దర్ప మడచి ఇంద్రుని అర్ధసింహాసనము నధిష్ఠించెను- అని అర్జునుని మహత్త్వము బొగడి ఈతడు మర్త్యు నొకని నెట్లు కొలు చునో యని విషాదపడెను.

లోకోత్తరసౌందర్యము, నాగరకత, అకుటిలత్వము, అహంకార రాహిత్యము, సౌకుమార్యము మున్నగు గుణములతో ప్రకాశించు నకుల సహదేవులు అన్యు లెరుగకుండ ఎట్లు సేవింతురో యని వాపోయెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది మౌగ్ధ్యము, ఉదాత్తత, అతిమృదుత్వము మున్నగు గుణముల స్మరించి కొలువుసేయ నెట్లోర్చునో యని విలపించెను.

భీమాదుల దైన్య మాలంబనము. వారల గుణగణస్మరణ ముద్దీపనము. అశ్రునిశ్శ్వాసాదు లనుభావములు. చింతాదైన్యవిషాదవితర్కాదులు సంచారిభావములు. వీనిచే సంయోగము చెందిన ధర్మజుని శోకస్థాయిభావము కరుణముగ అభివ్యక్త మగుచున్నది.

పాండవులు విరాటునికడ అనుసరింప దలచుకొన్న విధానము నిర్ణయించుకొని మత్స్యనగరమునకు సమీపమున గల అరణ్యమున నడచి వచ్చుచుండిరి. పథిశ్రమమున పాంచాలి డస్సి ఇట్లనెను:

డప్పి జనించె వ్రేళుల పుటంబులు వొక్కఁ దొడంగె గోళ్ళలోఁ
జిప్పిలఁ జొచ్చె నెత్తురులు చిత్తము నాకుఁ గడుఁ వశంబు గా
దప్పుర మిచ్చటచ్చటను నావల వచ్చితి నెంత దవ్వొకో
యిప్పటిభంగి నొక్కడుగు నేఁగెడుదానికి నోర్వ నెమ్మెయిన్.

-విరాట. I-148.

బహుదూరము నడచుట ఆలంబనము. విషమకంటకాకీర్ణమార్గ ముద్దీపనము. డప్పి జనించుట, ఒక్క అడుగు వేయ నోర్వకుండుట యను అనుభావములవలన అత్యంతశ్రమాలస్యములు వ్యక్తమగుచున్నవి. వ్రేళ్ళపుటములు వొక్కుట, గోళ్ళలో నెత్తురులు చిప్పిలుట యను అనుభావములు వ్యాధిగ్లానులను సూచకములు. 'ఎంత దవ్వొకో' యనుట వితర్కౌత్సుక్యములు. చిత్తము వశము కాకుండుట చింతావేగవిషాదములను సూచించును.

మార్గాయాసమున ద్రౌపదికి కలిగిన శోకము ధర్మజునకు కరుణను, ఖేదమును కలిగించెను. అమెను మోసికొని తెండని తమ్ముల కాజ్ఞాపించెను. వారు నగరము చేరుకొని ఛద్మవేషమున విరాటరాజును కొలుచుచుండిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకుడు ద్రౌపదిని పరాభవించుట

పురుషులకంటె స్త్రీలకు కలిగిన పరాభవము లోకనింద కెక్కుడుగా పాల్పడును. దుష్పరిణామముల కలిగించును. అతిలోకసౌందర్యవతి, వీరపత్ని, ఉదాత్తగంభీరస్వభావ యగు యువతికి కలిగిన అవమానమువలని శోకము అతిదారుణపరిణామములకు దారితీయును.

మహావీరులు రాజ్యవైభవము ననుభవించుచు ప్రతాపము ప్రదర్శించువేళ నెవ్వరును కన్నెత్తి చూచుటకు వలనుపడదు. విగత వైభవులైనప్పుడే వారికి కష్టములు దాపురించుచుండును.

ద్రౌపది సైరంధ్రీవేషమున సుదేష్ణను సేవించుచుండెను. మత్స్యపతి మఱది, దండనాథుడు, రూపాభిమాని, బలగర్వితుడు, కీచకాగ్రజుడు అయిన సింహబలుడు తమ యక్క సుదేష్ణ అంతఃపురమున నున్న అపూర్వసౌందర్యవతి యగు పాంచాలిని గాంచి మోహితు డయ్యెను. మదనవికారమునకు వశుడై యున్న వాని స్థితిగతులను ఆమె పసిగట్టినది. వాని దుష్ప్రవర్తన పతివ్రతయగు ఆమెకు వెరపు గొలిపినది.

వెఱవక ననుఁ జూచె వీఁడని యెదఁ గలు
　　షించిన నొండొండ చెమట వొడమ
ననుచితకృత్యంబు లాచరించు విధాతృ
　　బలిమికి నివ్వెఱపాటు దోఁప
నిచ్చట దిక్కులే రెవ్వరు నాకను
　　భయమున మేనఁ గంపంబు వుట్టఁ
జేయంగ నేమి యుపాయంబు లేమి నా
　　ననమున వెల్లదనంబు గదుర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నున్న పాంచాలిఁ గనుఁగొని యన్నరాధ
ముఁడు వివేకవిహీనుఁడై ముదితుఁ డగుచు
మదనవికృతియకాఁ దనమదిఁ దలంచి
రాగసాగరపూరనిర్మగ్నుఁ డయ్యె. -విరాట II-3.

పరపురుషుడు వికారవశుడై కన్నెత్తి ఎగాదిగా చూచుటకంటె పతివ్రతకు అవమానము మరియొకటి యుండదు. ద్రౌపది మారువేష మున సైరంధ్రిగా నుండుట, పరిస్థితిని బట్టి శూరులగు భర్తలుండియు లేనివారగుట అసహాయస్థితికి, దైన్యమునకు కారణమైనవి. హృదయ కాలుష్యమువలన చెమట వొడముట, విధిచేష్టితమునకు చేష్ట లుడుగుట, భయమువలన కంపించుట, అశక్తతవలన వెల్లదనము కలుగుట క్రమ ముగా స్వేదస్తంభవేపథువైవర్ణ్యములను సాత్త్వికభావములు. వీనివలన చింతావిషాదములును, జడతాత్రాసావేగాదులు గోచరించుచున్నవి. వివ శయై యుండుటవలన తప్పించుకొను ఉపాయము లేకుండుటచే మతి వితర్కము లుండియు వ్యర్థములైనవి.

మన్మథావిష్టుడైన సింహబలుడు ఆలంబనముగా, వాని ప్రవర్తన ఉద్దీపనముగా పై సాత్త్వికవ్యభిచారిభావముల సంయోగమున ద్రౌపది యందలి భయశోకములవలన భయానకకరుణరసములు సహృదయునిలో అభివ్యక్తమగుచున్నవి.

సింహబలుని చెడునడతవలన ద్రౌపదికి భయవిషాదములు కలిగి స్వేదవైవర్ణ్యాదిసాత్త్వికభావములు పొడసూపినవి. ఈ సాత్త్వికభావ ములు శృంగారముననుు వచ్చును. కీచకుడు మోహితుడై వివేకహీను డగుటచే స్వేదాదులను ద్రౌపదియందలి మదనవికారములుగా భావించెను. దీనివలన వానికి రాగ మధికమైనది. సైరంధ్రి ప్రతికూల యగుటచే ఏకత్రైవానురాగము వాని వికృతచేష్టలు శృంగారాభాసమై సహృదయు లందు హాస్యరూపమున అభివ్యక్త మగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింహబలుడు పరిజనులును, అక్కయు చూచుచుండ కామ వికారముల వెలిబుచ్చుట, ద్రౌపదితో కలుగజేసికొని మాటలాడుట వాని ఉదాత్తతకు భంగము కూర్చున వగుటచే రసాభాసమునకు అనుభావము లగుచున్నవి.

మదనబాధను తట్టుకొనలేక కీచకుడు ద్రౌపదికి తన అభిలాషను తెలియజేసెను. ఆమె దానికి కలుషించియు దుర్వారపరాభవవికారము తోపకుండ తన్నులా నుపశమించుకొని ఉపాయముగా తప్పించుకొన దలచినది. తాను మలిననని, హీనవంశజాతనని,పతివ్రత నని పలికి, అన్న యని సంబోధించి, తోబుట్టువులు నీకు లేరా? యని, ఇట్లు పలుకదగదని నయమున చెప్పినది. ఆ మనుజాధముడు మదనోన్మాదవశుడై తన్నెరుగక-

నెత్తమ్మిరేకుల మెత్తదనము దెచ్చి
యచ్చున బెట్టిన ట్లంద మొంది... విరా. II-52

అని ఆపాదమస్తకము పాంచాలిశృంగారరూపము వర్ణించి, పర సతీసంగమమువలని పాపమునకైన ఓర్తుగాని మన్మథబాణములను భరింపలేనని వేడుకొనెను. ఈ మాటల కామె కోపించి, నీచుడు కావున బెదరించిన గాని మెత్తబడి పోదని తలచి, "మహాపరాక్రమోపేతులు, గీర్వాణాకృతులు గంధర్వు లేవురు నా పతులు. వారు నీ మానప్రాణముల హరింతు"రని గద్దించినది.

మూడులోకములందును తనతో సమానమైన బాహుబలము గల వారు లేరని వాడు ప్రగల్భము లాడెను. అందని మ్రాకుల పండ్లు గోయుట నీకు తగదు. రావణాదులును పూర్వము ఇట్లే నశింపలేదా యని ద్రౌపది ధిక్కరించి మాట్లాడినది. సింహబలుడు చిన్నబోయి అక్కకడకు చేరి తన కోరికను తెలియజేసెను. సుదేష్ణ వలదని హితము చెప్పినది. వాడు కామాతురుడై-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గండుమీలకుఁ బుట్టి కాముబాణములతోఁ
గలసి యాడెడునట్టి కన్నుఁ గవయు
బిసకాండముల శిక్షఁ బెరిగి లేఁదీఁగల
మెచ్చక యున్నట్టి మృదుకరములు
కలకంఠములచేతఁ గఱచిన విద్య వీ
ణల కిచ్చునట్టి తిన్నని యెలుంగు...

కలికితనము...
నట్టి చెన్నును సైరంధ్రియంద కాక
కలవె యొరులకు నెఱుఁగక పలికి తబల. విరాట. II_67.

అని పాంచాలి రూపరేఖావిలాసములను ప్రశంసించెను. ఇది యంతయు శృంగారవిభావవర్ణనమే యైనను వికృతమై ఆభాసముపాలై హాస్యమునకు దారితీయుచున్నది.

'పరదారాపరిగ్రహము తగదు. సైరంధ్రిభర్తలు బలవిక్రమ సంపన్నులగు గంధర్వులు. వారివలన నీకు ప్రమాదము వచ్చు'నని బహువిధముల సుదేష్ణ తమ్మునికి బుద్ధి చెప్పినది. వాడు మొండిపట్టు వీడలేదు. తదుపరి వచ్చు ఆపదవలననైనను, కాముని నిశాతశరముల నైనను వీడు చావక మానడని ఆమె చింతించినది. ఆసవముకొరకై నీ ఆవాసమునకు సైరంధ్రిని పంపుదును అభిమతము తీర్చుకొమ్మని తుదికి చెప్పివేసినది.

'మిక్కిలి దప్పి గలిగినది, కీచకుని ఇంట బహువిధమైన కమ్మని వారుణి యుండును. కొనితెమ్మ'ని సుదేష్ణ పాంచాలిని కోరినది. దీనికి ద్రౌపది మానము తల్లడిల్లినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉల్లము తల్లడిల్లఁ దను వుద్గతఘర్మ జలంబు దాల్చుచున్
డిల్లపడంగ నా కిది కడింది విచారము పుట్టె నందుఁ బో
నొల్ల ననంగరా దచటి కూరక పోవనురాదు నేర్పు సం
ధిల్లఁగ దీనిఁ బాపికొను దీమస మెట్టిది యొక్కొ దైవమా!

-విరాట. II-91.

సింహబలుని క్రూరచిత్తము ద్రౌపదికి బాగుగా తెలియును. అక్క ముందు, అంతఃపురపరివారము ముందు సిగ్గు విడిచి అసభ్యముగ ప్రవర్తించినవాడు. తన ఇంట ఏకాంతమున అత డెంత దారుణముగ మెలగునో ఆమె గుర్తించినది. ఇట్టి సందర్భమున రాణికడ సేవాధర్మము నిర్వర్తించుట చాల కష్టము. పోకున్న రాజ్ఞిమాట తిరస్కరించినట్లగును. నిర్దేశస్థలము మాత్రము అబలయు, అభిమానవతియు నగు పాంచాలి పోదగినదికాదు. ఇట్లు వితర్కించి డోలాందోళితమానస యైనది. ఇది ఆమెకు అసిధారావ్రతము. ఉపాయముగ తప్పించుకొనుటకు తోచనిదై దైవమును స్మరించి విషణ్ణయైనది.

'ఉల్లము తల్లడిల్లుట' అపారమైన మానసికక్షోభ. ఇం దనేక సంచారిభావములు ఉన్మజ్జననిమజ్జనముల పొందుచుండును. గ్లాన్యావేగ చింతావిషాదదైన్యభయాదులు అందు చేరుచున్నవి. వీని ప్రభావమున తనువెల్ల చెమ్మగిల్లినది.

ద్రౌపది ఎటు తోచనిదై, ఈ పని చేయ తాను అర్హురాలు కాదని, 'దూష్యత్పరివాదయోగ్యపరిచారము' చేయలేనని సుదేష్ణకు విన్నవించి నది. ఆశ్రితుల రక్షించుట పెద్దల బాధ్యత. దీనివలన కీర్తి కలుగును. అపాయము సంభవించిన నింద పుట్టును. నీచపు పనులు చేయనని కొలువున చేరినపుడే చెప్పితినని సుదేష్ణతో పలికినది. సుదేష్ణ ఇది అనుచిత మనుకొన్నను తమ్ముని బాధను తలచి, ఆసవము తెచ్చుటకై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నికృష్టను పంపక నిన్ను నియోగించిన హీనకార్యమనుట తగునా? యన్నది. ఇది అన్యులగృహము కాదు. నీ ఔన్నత్యము అందరకు తెలియ జేసితిని అని వేడుకొనగా పెద్దగా పెనగుట తగదని, సుదేష్ణ యిచ్చిన కాంచనచషకము గ్రహించి, ఆర్తమూర్తియై నీచుడగు కీచకుడు పలికిన కర్ణశూలములగు మాటలు తలచి సుదేష్ణ తనను అనుచితవ్యాపారమున నియోగించుటకు నిర్వేదము పొందినది.

ద్రౌపది ఆపదనుండి తప్పించుకొనుటకై చేసిన ప్రయత్నము ఫలింపలేదు. దుర్విధివలన ఇట్లైనదేమో యని వితర్కించి దైవో పాలంభము కావించినది. దిక్కులేనితనమునకు వగచినది. సంభ్రమించి నది. తన నౌకరు ముట్టవలనుగా దనినది.

ఈ దురవస్థవలన పాంచాలియందు రేగిన మనోవికారములను ఇంకను కవిబ్రహ్మ కన్నులకు గట్టునట్లు వర్ణించెను.

దైన్యంబు తలపోఁత దలకొన్నఁ జెలువ కా
    ననమున వెల్లదనంబు గదిరె
భయరసవేగంబు పైకొని ముట్టినఁ
    గాంతకుఁ దనులతఁ గంప మడరె
బెగ డంతకంతకు మిగిలిన నింతికిఁ
    బదముల నట దొట్రుపాటు బెరసెఁ
దల్లడం బందినఁ దన్వికి నవయవం
    బుల నెల్ల ఘర్మాంబుకళిక లెసఁగెఁ
దలఁకు పుట్టెఁ గొంకు గొలఁదికి మీఱె వె
న్నాటు దోఁచె ముట్టుపాటు దొడరె
వెఱఁగుపాటు దనికె నెఱనాడె నొవ్వు నె
వ్వగలు వగల నీనె దిగులు బొదివె. విరాట. II-106.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది సుదేష్ణను ఆశ్రయించుటయే దైన్యము. ఈ దీనావస్థ వలననే ఇష్టము లేకున్నను కీచకు నింటికి కల్లు తెచ్చుటకై పోవలసి వచ్చినది. దుర్బుద్ధితో కూడిన వాని పూర్వవర్తనము, సుదేష్ణ కోరిక ఆమెలో భయమును ప్రదీప్తము చేసినవి. వెల్లదనము, కంపము, ఘర్మాంబువులు, తొట్రుపాటు అనుభావములు. వీనివలన శరీరమందును, ముఖపాదాద్యవయవములందును భయ మెట్లు క్రమముగా వ్యాపించినదో వ్యక్తము చేయబడినది. బెగడు, తలకు, కొంకు, వెఱగు, దిగులు అను పదములు భయమునకు పర్యాయములు. భయమును వాచ్యము చేసి చెప్పుట వమనాఖ్యదోష మని లాక్షణికు లందురు. విపులముగ ప్రదర్శింపబడిన అనుభావములవలన భయానక మభివ్యక్తమగుచుండుటచే ఈ దోష మంత పరిగణనకు రాదు.

సింహబలుని మందిరమునకు ద్రౌపది పోవలసివచ్చుట భయమునకు ఆలంబనము. అతని దుష్ప్రవర్తనస్మరణ ముద్దీపనము. కంప స్వేదవైవర్ణ్యాదు లనుభావములు. దైన్యవిషాదచింతావేగశ్రమాదులు వ్యభిచారులు వీనివలన భయానకరసము అభివ్యక్తమగుచున్నది.

ద్రౌపది దురవస్థపాలై మహావిపత్తులకు పరిహారము భగవత్స్మరణమని తలచి మనస్సున హరిని నిలిపి, బెబ్బులియున్న పొదను లేడి సొచ్చువిధమున కీచకుని గృహమున ప్రవేశించెను. కీచకుడు ఉత్కట సంభ్రమహర్షములు పెనగొన చిడిముడి పడుచు, హారములు సవరించుకొనుచు దుర్విలాసము ప్రకటించుచుండెను. ద్రౌపది అటకు వచ్చి 'దేవికి తృష్ణగలిగి వారుణి తెమ్మనగా వచ్చితి పోయింపు'డనగా ఆ దుష్టుడు దేవి సహోదరుని తృష్ణను తీర్పుమని పలువిధముల వేడుకొనెను. తన్నులా నెరుగక ద్రౌపదిపై బడి పట్టుకొనెను. ఆమె వానిచెయ్యి విదిల్చి రభసమున వాని మందిరమునుండి వెడలివచ్చెను. ఇట్లు త్రోసిపోగా కీచకు డామెవెంట దగిలెను. పాంచాలి వెనుదిరిగి చూచి భయభ్రాంతయై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎటు పోవుటకు తోచక దైవయోగమున విరాటుడు కొలువు దీర్చి యుండుటచే తత్సభాభాగంబు వైపు పరుగిడగా, సింహబలుడు కామాయత్తచిత్తుడు, గర్వోన్మత్తుడు కావున జనసమూహమును లెక్కింపక ఆమెను వెన్నంటెను.

సమదవారణము జంగమలత వెనుకొని
సరభసంబునఁ బట్టఁ జనువిధమునఁ
గ్రూరదానవుఁడు భూచారి నిర్జరకాంతఁ
బొదువ రయంబునఁ బోవు భంగి
ఘోరగృధ్రము సుకుమారనాగాంగనఁ
బటుగతి నొడియంగఁ బాఱు కరణిఁ
బ్రబలబిడాలంబు బాలశారికమీఁద
నడరి సత్వరముగ నరుగుమాడ్కి
సింహబలుఁ డత్యుదగ్రుఁడై చిగురుఁబోఁడి
పజ్జఁ గడువడిఁ దగిలి కోపంబు గదుర
నొడిచి తలపట్టి తిగిచి మహోగ్రవృత్తిఁ
గొంకు కొస రించుకయు లేక కూలఁ దాఁచె. విరాట. II-128.

సింహబలుడు అన్వర్థనామధేయుడు. ద్రౌపది యెంతటి రాజపుత్రియైన నబలయే. కామాంధుడై ద్రౌపదిని వెన్నంటుచున్న కీచకుడు సమదవారణము. క్రూరదానవుడు, ఘోరగృధ్రము, ప్రబలబిడాలముగా ఉపమింపబడుటవలన వాని క్రౌర్యపరాక్రమములు వ్యక్తమగుచున్నవి. ద్రౌపది జంగమలత, భూచారి, నిర్జరకాంత, సుకుమారనాగాంగన, బాలశారికగా ఉపమింపబడుటవలన ఆమె సౌకుమార్యము, అబలాత్వము సూచింపబడినవి. సమదవారణాదులు జంగమలతాదులకు వినాశము గూర్చునవి. సింహబలుడు పాంచాలిని సత్వరముగ వెన్నంటుచున్నాడు. ప్రాణహానికై కాదు, మానహాని కలిగించుటకు. పతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రతలకు మానహానియే మిన్న. కావున, ఆసన్నపరాభవము గాంచి భయభ్రాంతయై పాండవధర్మపత్ని పరుగిడుచున్నది.

వెన్నంటు కీచకుడు ద్రౌపదిభయమునకు ఆలంబనము. వాని వేగము, పట్టబోవుట ఉద్దీపనము. ద్రౌపది పలాయనము, కంపాదు లనుభావములు. దైన్యశ్రమ విషాదావేగాదులు వ్యభిచారులు. దీనివలన భయానకరస మభివ్యక్త మగుచున్నది.

సింహబలుడు అత్యుద్రగముగ పాండవపత్ని వెంటదగిలి కోపమున తలపట్టి ఈడ్చి తన్నుట మహాపరాభవము. పరాభవము విభావముగా కరుణ మభివ్యక్తమగుచున్నది. భయానకము కరుణ రసమునకు పోషకముగా నున్నది.

ఆస్థానమున నున్న ధర్మజుడు, భీమసేనుడు మనోవల్లభకు జరిగిన అవమానమును, సింహబలుని విజృంభణమును కన్నులార చూచిరి. భీముడు క్రోధోద్దీప్తుడై కీచకుని హతమార్పబూనగా అన్న కనుసన్నచే వారించెను. పాంచాలి భీమధర్మజుల జూచుచు మెల్లగా పైకి లేచెను.

ఎలదీఁగఁ గప్పిన లలితపరాగంబు
　　క్రియ మేన మేదినీరేణు వొప్పఁ
జంపకంబున నవసౌరభం బెసఁగెడు
　　కరణి నాసిక వేడిగాడ్పు నిగుడఁ
దోయజదళముల తుది మంచు దొరఁగెడు
　　గతిఁ గన్నుఁగవ నశ్రుకణము లురల
నిందుబింబముమీఁది కందుచందంబునఁ
　　గురులు నెమ్మొగమున నెరసియుండ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వజనవంద్యయైన పాంచాలి సింహ
బలునిచే నివ్విధంబున భంగపాటు
దనకు వచ్చిన నెంతయు దైన్యమంది
యవ్విరాటుని సభఁజేర నరిగి నిలిచి. -విరాట. II-138

సర్వజనవంద్యయు, కీచకపరాభూతయు నగు ద్రౌపది కరుణరసమునకు విభావము. మేన మేదినీరేణు వొప్పుట, నాసిక వేడిగాడ్పు నిగుడుట, కన్నుగవ నశ్రువులు రాలుట, కురులు నెమ్మొగమున నెరసి యుండుట అనుభావములు. వీనివలన దైన్యశ్రమవిషాదాలస్యములను వ్యభిచారిభావములు వ్యక్తమగుచున్నవి. ఎలదీగపై లలితపరాగము గప్పుట, చంపకమున నవసౌరభ మెసగుట, తోయజదళముల తుది మంచు దొరగుట, ఇందుబింబమున కళంకముండుట - దేహనాసికాద్యంగములకును, అనుభావములకును ఉపమానములు. లతపై పరాగప్రసరణము, సంపంగియందు సుగంధము, కమలదళములపై తుషారకణములు, చంద్రబింబమునందు కళంకము ఆ యా ఉపమాద్రవ్యములకు శోభాధాయకములైనట్లు రేణువు, నిశ్శ్వాసము, అశ్రుపాతము, కురులు పాంచాలియొక్క ఆయా అంగముల అతిలోకసౌకుమార్యసౌందర్యములు వ్యక్తమొనర్ప సమర్థములై కరుణోద్దీప్తికి హేతువగుచున్నవి.

ద్రౌపదియంగము లట్లు ఈ పద్యమందలి పదములును సుకుమార సుందరములు. తద్గతమాధుర్యము హృదయమును ఆర్ద్రమొనర్ప సమర్థము.

కోపించియున్న ద్రుపదపుత్త్రి సమయభంగమును దృష్టియందుంచుకొని మత్స్యాధిపతి, సభ్యులు వినునట్లు గద్గదస్వరమున నిట్లన్నది: 'నిఖిలధర్మాధర్మనిపుణులై, దుష్టశిక్షణ శిష్టరక్షణ మొనర్చి, సకల శస్త్రాస్త్రసంచయముల అభ్యసము సేయు పరిశ్రమ దాల్చి ప్రసిద్ధులైన నా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పతులు గంధర్వులు; నా అవమానము గాంచి మౌనము పూనుట ఆశ్చర్య కరము. ఇక లోకమున నెవ్వరియాండ్రు పరిభవము పొందకుండ బ్రదుక గలరు?' అని నిగూఢముగ భర్తలను విమర్శించినది. రాజాస్థానమున నెవరును ధర్మలోపభయముననైన పల్లెత్తి ఒక్కమాటకూడ అనకపోయి రని చింతించినది. ఇందరు చూచుచుండగా పతివ్రతను, పరమసాధ్విని, అనిందితశీలను కీచకుడు ఎచట నెవ్వరును చేయని అవమానము నాచరిం పగా సభయందొక్కరైన కృప జూపకపోయిరని విషణ్ణయైనది. దేశాధి పతిముందీపరాభవము జరుగుచుండగా నత డూరకయుండుట తగునా యని వాపోయినది.

విరాటుడు కీచకుని కోపింప శక్తిచాలక ద్రౌపదిని ఓదార్చెను. సభాసదులకు ద్రౌపదిభంగపాటు బాధాకరమైనది. శుభలక్షణాంగి యగు ఈ సుందరి సైరంధ్రి ఎట్లయ్యెనో యని కొందరు వగచిరి. శిరీషకుసుమ పేశలమైన ఈమె దేహమునకు ఈ దుర్గతి కూర్చినది మాయదైవమే యని దైవోపాలంభము కావించిరి. రాజు చూచుచుండగ ఈ దుష్టాత్ముడు ఇంత కీడు చేసెగదా యని తిట్టిపోసిరి. రాణి ఉపేక్షవలననే ఇది జరిగి పోయినదని దూషించిరి. సభవా రందరిట్లు గుజగుజలాడుచుండ ఖేదము వారి మోములపై వైవర్ణ్యరూపమున వెలికి వచ్చినదే కాని అన్యాయమును ఎవ్వరును భయమున ఎదిరింపకపోయిరి. దుఃఖమునుకూడ ప్రదర్శింప వారికి వెరపు. సామూహికశోకము ఈ సన్నివేశమున చక్కగా పోషింప బడినది.

అపుడు ధర్మజుని హృదయము కలత నొందినది. ఘర్మవారి ఫాలభాగమున క్రమ్ముకొన్నది. సరోషుడయ్యు ధైర్యము తెచ్చుకొని నిర్వికారుడై 'నీ తెరగు సభ్యులు చూచిరి. సుదేష్ణసదనమునకు పొమ్ము. గంధర్వులు నీ పరాభవమునకు కోపించియు అదను కాకుండుటచే ఊర కుండిరి. నాథులను తిట్టదగ'దని ద్రౌపదితో పలికెను. పాంచాలి అట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండి కదలక ఏమో చెప్పబోవుచుండ 'కులసతులు నాట్యము చూపునట్లు పలువిధముల ప్రవర్తింపదగ'దని మందలించెను. 'నా భర్త నటుడు, కితవుడు వాని యాలికి గౌరవ మెక్కడి'దని పొడుపు మాటలాడుచు పాంచాలి సుదేష్ణకడకు చేరుకొనెను. సుదేష్ణ సంభ్రమము నటించి చిన్న బోయిన ద్రౌపదితో నిట్లన్నది:

ధరణీపరాగంబు వొరసి ధూసరితమై
　　　చేడియ నీమేను చెన్ను దఱిఁగెఁ
జిత్తంబు తలపోఁతచే వాడు వొదవిన
　　　చెలువ నీనెమ్మోము చిన్నబోయెఁ
బ్రస్వేదమునఁ దోఁగి ఫాలంబుతో నంటి
　　　యుగ్మలి నీకురు లొప్పు కుందెఁ
గన్నీరు వఱ్ఱోడి కాంతి యెంతయుఁ గొన్న
　　　వెలఁది నీకనుఁగవ విన్ననయ్యె
నేమి కారణమున నెవ్వ రెచ్చోట నీ
కేమి కీడొనర్చి రెట్టిపాటి
సాహసికులొ వారిఁ జంపుదు నొంపుదు
భంగపఱుతు విదుమపఱుతుఁ జెఱుతు. 　　　–విరాట. ‌I-156.

కవులు సామాన్యముగా అనుభావముల వర్ణించి శోకాదులను వ్యక్తముగునట్లు చేయుచుందురు ఇట ఏ కారణమున ఏ క్రియ జరిగి ఏ యంగము రూపుచెడెనో చూపబడినది. ధరణీపరాగము వొరయుట, చిత్తము తలపోయుట, ప్రస్వేదమున దోగుట, కన్నీరు గారుట కారణములు. ధూసరిత మగుట, వాడు వొదవుట, ఫాలముతో నంటుట, కాంతి గొనుట కార్యములు. వీనివలన క్రమముగా ద్రౌపదిమేను చెన్ను దఱిగినది, నెమ్మోము చిన్నవోయినది, కురు లొప్పు కుందినవి, కనుగవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విన్ననైనది శోకప్రభావమున ద్రౌపది నమగ్రసౌందర్యము కాక ముఖాద్యంగము లెట్లు రూపుసుందెనో కన్నులకు గట్టినట్లు వర్ణింపబడినది.

ద్రౌపది శోకమునకు పరాభవము విభావము. సభాసదులు, విరాటుడు, కంకభట్టాదులు చూచియు మౌనము వహించుట ఉద్దీపనము. మేను చెన్ను దరుగుట, మోము చిన్నబోవుట, ప్రస్వేదము, కురులు చెదరుట, కన్నీరు ప్రవహించుట, కనుగవ విన్ననగుట మొదలగునవి అనుభావములు. చింతాలస్యవిషాదశ్రమావేగదైన్యాదులు వ్యభిచారిభావములు. వీనివలన స్థాయియైన శోకము కరుణరసముగ అభివ్యక్తమగుచున్నది.

సుదేష్ణ దైన్యవిషాదమగ్నయగు ద్రౌపదిని గాంచి తెలియనిదానివలె నీ కిట్లొనర్చినవాడెవడో శిక్షింతునని ప్రగల్భము లాడినది. తెలిసియు తెలియనిదానివలె నున్న నే నే మనగలనని సైరంధ్రి సుదేష్ణతో పలికి 'మద్యము తెచ్చుటకై నన్ను పంపగా సింహబలుడు అవినీతికి జొరబడెను. నేను తప్పించుకొని విరాటుని అస్థానమువైపు పరుగిడగా అతడు వెన్నంటి పట్టుకొని తన్నె. పలుకు లింకేటికి' అని వివరించినది. 'ఖేదము వలదు, కీచకుని దండింతు' నన్నది సుదేష్ణ. 'నీవింత కోపింప నవసరము లేదు. నా పతులు వాని పగ దీర్చికొందు'రన్నది ద్రౌపది. సుదేష్ణ, పరిజనము ఎంతయో ఓదార్చిరి. అయినను వినక సైరంధ్రి మజ్జనభోజనములు మానినది. తల్పమున మేను వాల్చి శోకించుచు, భీము డీ సింహబలుని పరిమార్ప శక్తుడని తలచి, మధ్యరాత్రి భీముని నిదురనుండి లేపి పరాభవమును విన్నవించినది మీ బలపరాక్రమములు వమ్ముకాగా నాడు దుశ్శాసన జయద్రథులును, నేడు సభాసదులు చూచుచుండ కీచకుడును అవమానించినను చెల్లినది. ఇట్టి వగ నాకు వింత కాదని పలికి భీముని క్రోధమును రెచ్చగొట్టినది. భీముడు సింహబలుని పరిమార్ప ప్రతిజ్ఞ పూని దానిని నెరవేర్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపదిని ఉపకీచకులు బంధించుట

భీమసేనుడు సింహబలుని నర్తనశాలకు బలియిచ్చిన తరువాత ద్రౌపది వెలికి వచ్చి, కావలివారల పిలిచి ఈ పాపాత్ముడు నా పతులగు గంధర్వులచే మృతిబొంది దుష్కృతమునకు తగినఫలము ననుభవించెనని తెలిపెను. ఈ వార్త విని ఉపకీచకులు వచ్చి రూపుచెడిన తమయన్న కాయము గాంచి హాహాకారములు చేసిరి. కరము లేవి? శిర మేది? కాళ్ళచ్చట జొచ్చె? గంధర్వులచే చచ్చినవారు ఇట్లే యగుదురో! యని అందరును వితర్కించి చకితులై చూచిరి. ఉపకీచకులు శవమునకు అగ్ని సంస్కారముచేయ ప్రయత్నించుచుండ 'వీరిచేష్టలు చూత'మని ద్రౌపది యచటికి వచ్చినది అది గాంచి పాంచాలిని బట్టి క్రూరముగ పెడకేలు గట్టి, దీనివలననే తమయన్న మడిసెను కాన, ఇతని దేహముపై బెట్టి దీనిని కాల్చుట ఉచితమని భావించి అంగజరాగమత్తుడగు అన్నకిట్లైన ప్రీతిగూర్పగలవారమని హతుని పీనుగుపై పాంచాలిని బంధించిరి. అశుచియు, కష్టుడు, లఘువునైన నిజాగ్రజుని మేనితో నిత్యశుచియు, పుణ్యశీల, ఉదాత్తయగు పాండవధర్మపత్నిని గట్టి, బాంధవుల ప్రలాపములు దిక్కుల మ్రోయగ శ్మశానమును గూర్చి వెళ్ళదొడగిరి. ద్రౌపది భయభ్రాంతయై కన్నీరు మొగముపైగప్ప పెద్దపెట్టున ఆక్రందించెను. 'దిక్కులేసి దాన నైతిని. నా ఆర్తాలాపము లాలకింపుడు. హతుని శవమునకు కట్టి భంగపరచుచున్నా'రని విలపించినది.

ఆనతవైరి! యో జయ! మహాద్భుతవిక్రమ! యో జయంత ! దు
ర్మానవిఘూర్ణమానరిపుమర్దన! యో విజయాభిధాన! తే
జోనిహతాహితప్రకటశూరగుణప్రతిభాస! యో జయ
త్సేన! విరోధిబాహుబలజృంభణభంజన! యో జయద్బలా!

-విరాట. III-21.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుష్టులవలని బంధవిముక్తికై ద్రౌపది తనభర్తయగు గంధర్వుని గూర్చి చేసిన ఆర్తాలాపము లివి ఆనతవైరి, జయ మున్నగు విశేషణము లన్నియు గంధర్వార్జునుల కిరువురకును చెందుచున్నవి. ఈ సంబోధన లన్నియు సాభిప్రాయములు ద్రౌపది ఆపదలో మునిగియున్నది. ఆమెను ప్రమాదమునుండి రక్షించుటకు కావలసినది పరాక్రమోపేతులు. అట్టి విక్రమోన్నతుడగు పతినిగూర్చి ఆక్రందించుచున్నది. కీచకులు దుర్మానవిఘూర్ణమానులగు రిపులు. వీరిని మర్దించు సమర్థులే ఇపుడు కావలసినది. 'విరోధిబాహుబలభంజనుడు' మాత్రమే ఆమె నిపుడు కాపాడగలడు. ఆర్తాలాపరూపములైన ఈ సంబోధనము లన్నియు అనుభావములు. వీనివలన ద్రౌపది చింతావేగవిషాదత్రాసదైన్యాదులు వ్యక్తమగుచున్నవి.

ద్రౌపది ఆక్రందన లింకను ఆ వీరుని చెవిని బడలేదు.

తొడఁగిన పని చలం బెడపక యతిదుష్క-
　　రంబైనఁ గడతేర్చు ప్రభువులార!
పెనఁగిన వైవస్వతునినైనఁ గడిమిమై
　　వ్రేల్మిడిఁ బరిమార్చు వీరులార!
శరణార్థియగు దుష్టశాత్రవు నైనను
　　గరుణ రక్షించు సత్పురుషులార!
యర్థిఁకి బ్రాణంబులైనను డాఁపక
　　తమకించి యిచ్చు నుదారులార!
నాథులార! గంధర్వరత్నంబులార!
నన్ను నుపకీచకులు తమయన్న శవము
నందు బంధించుకొని వెస నరుగుచున్న
వారు రక్షింప వేగ రావలయు మీరు. -విరాట III-22.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని గంధర్వపతు లందరిని బహువచనమున ఎలుగెత్తి పిలిచినది. వీరి విశేషణములన్నియు సందర్భోచితములైన సాభిప్రాయసంబోధనలు. ఎంత దుష్కరకార్యమైనను ఆరంభించి సఫలమగువరకు విశ్రమింపకుండుట ఉత్తమనాయకలక్షణము. పైకొన్న యమునైనను ఎదుర్కొను అద్భుతసత్త్వసంపద, శరణన్న దుష్టశత్రువునైనను రక్షించు కారుణ్యము, వెనుకాడక అర్థికి ప్రాణములనైన అర్పించు వదాన్యత, ఆర్తుల ప్రాణరక్షణకు కావలసిన సద్గుణములు. ఇట్టి గుణములందు గరిష్ఠులు ద్రౌపది పతులగు గంధర్వులు. అందుకే వీరినిగూర్చి పాంచాలి ఆయా విశేషణములతో సంబోధించుచు కేకలు వేసినది. ఇవియన్నియు ద్రౌపదిశోకమున సంచరించు దైన్యావేగవిషాదచింతాభయాదులను సూచించు అనుభావములు.

ద్రౌపది చేసిన ఈ ఆర్తధ్వనులు విని భీముడు ఉపకీచకులు ఇంతపని చేసిరే యని సరోషసంభ్రమమున గుప్తముగ వప్రము లంఘించి, పరేతభూమికి చేరుకొని, మహారౌద్రమూర్తియై, ఉన్నతవృక్షము నొకదానిని పెకలించి కీచకులను హతమార్చి పాంచాలికి బంధవిముక్తి కావించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశిష్టం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of Cost, and with the compliments of the Dept. of Education, Govt. of India, New Delhi."

భీష్ముఁడు యుద్ధమున గూలుట

వ్యాసమహర్షి ధృతరాష్ట్రుని కడ కేతెంచి జరుగబోవు మహాభారత సంగ్రామమును ప్రత్యక్షముగ దర్శించుటకు దివ్యదృష్టిని ప్రసాదింతు ననెను. అన్నలు దమ్ములు ఘోరముగ పోరుటను చూడలేను, వినదలంతు నని ఆంబికేయు డనగా, సంజయుని, యుద్ధవార్తలు సమగ్రముగ తెలియజేయ నియమించి, ఉభయపక్షముల సమస్తవర్తనలు తెలిసికొనుట కతనికి వరమొసగి వెడలిపోయెను. సంజయుడు భారత యుద్ధప్రకారము ననుసంధించి, కొన్నిదినముల కేతెంచి యుద్ధమునకు పోయిన కొడుకు లేమైరో యని చింతించుచున్న ధృతరాష్ట్రునికడకు వచ్చి భీష్ముడు రణరంగమున కూలినది విన్నవించి కరుణానాదమెసగ నాక్రందించుచు ఇట్లు విలపించెను:

ఆత్మ యోధులకెల్ల నాధారమగునట్టి
　　తనకు నస్త్రంబు లాధారమయ్యెఁ
బరశురామునకు మేల్సరియైన తనయందుఁ
　　గలిగె భంగంబు శిఖండిచేత
జనపతి దనువచ్చి మును జూద మొనరించెఁ
　　దాను గయ్యంపు జూదమున నోడెఁ
దనయార్పు బెలుఁగునఁ దలఁకు వైరులు వొంగ
　　నొఱలుచు నేలకు నొఱఁగె నేఁడు
తీవ్రబాణజాలదీప్తులు బరగించి
పాండుతనయసైన్య బహుళతమము
లీలఁ బదిదినంబు లోలి వినోదించి
యధిప! భీష్మభాను డస్తమించె.　　　　—భీష్మ. I-47.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనుడు భీష్మాదియోధులు తన పక్షమున నున్నారన్న విశ్వాసముతోడనే యుద్ధరంగమున దూకెను. భీష్ముడు కౌరవసైన్యమునకే కాదు, అందలి యోధవితతికంతయు ఆధారభూతుడు. రణక్షేత్రమున నీమహనీయుడు పడిపోవుటవలన నితనికి ఆధేయముగానున్న అస్త్రరాశియే వ్యత్యస్తమై ఆధారముగా మారినది. అనగా - ఇతనిచే ప్రయోగింపబడి శత్రువులను చెండాడెడి తీక్ష్ణశరజాలమే ఇతనికి తల్పముగ మారిపోయెను. ఏకవింశతిపర్యాయములు భూమండలమునంతయు గాలించి క్షత్త్రినిశ్శేషము గావించిన పరశురామునే ఎదుర్కొన్న వీరమూర్తి పేడివాడగు శిఖండిచే భంగపడెను. దీనితో జూదమున గెల్చిన దుర్యోధనసార్వభౌముడు యుద్ధద్యూతమున నోడినట్లైనది. తన సింహనాదములకు చెదరి అడగియుండు శత్రువులే నేడు పొంగి పొరల నేల కొరగెను.

ఆటవెలదియందలి రూపకము భీష్ముని శౌర్యప్రతాపములు మూర్తిమంతమగుటకు తోడ్పడుచున్నది. శత్రువుని ప్రతప్తముచేయు భీష్ముని ప్రతాపుడగు సూర్యునిగా రూపించుట అలంకారౌచిత్యము. గాంగేయుడు పాండవసేనాతమస్సును ప్రతాపప్రభలచే పది దివసములు చీల్చి చెండాడి సూర్యునివలెనే 'కాలగతిని' అస్తమించెను. అంత పాండవముఖమండలముల ఆహ్లాదచంద్రికలు విరియగా, తద్గతమైన శోకతమస్సు కౌరవులనాశ్రయించెననుట దీనిచే ధ్వనించుచున్నది. ఈ పద్యమం దొకపాదము వీరమును ప్రతిపాదించుచుండగా మరియొకపాదము కరుణమును స్రవించుచున్నది.

సంజయుని శోకమున కాలంబనము యుద్ధమున గూలిన భీష్ముడు. శరతల్పగతుడగుట, శిఖండిచే గూలుట, శత్రువుల చెండాడుట ఉద్దీపన విభావములు. అతిలోకపరాక్రమము విస్మయమును, రణవిహతుడగుట చింతావేగవిషాదౌత్సుక్యాదులను వ్యక్తీకరించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిఃశ్వాసప్రలాపాదు లనుభావములు. ఇట్లు నిష్పన్నమైన కరుణరసము వీరముచే పోషింపబడినది.

పదివేవురు రాజులు ఈ యోధవరు నెదిరించి మడిసిరి. తుదికి పేడియైన శిఖండిచే నితడు పడుటకు నియతియే కారణమని చింతించి, చాపవక్త్రుడు, భల్లదంష్ట్రావిలానఘోరమూర్తి, నారాచనఖుడు, ఖడ్గ జిహ్వాకాభీషణుడు అగు నరసింహమూర్తిగాక గంగాసుతుడు కేవల నరుడే! (భీష్మ. I-49) యని అతని భయానక రౌద్రరూపమును స్మరించి అది శోకోద్దీప్తికి హేతువు కాగా సంజయుడు విస్మయవిషాద ముల ప్రకటించెను.

సంజయుడు పలవించు పలుకులకు ధృతరాష్ట్రుడు చిత్తము ఝల్లుమన మూర్ఛిల్లి శిశిరోపచారములచే కొంత సేపునకు సేదదేరి కన్నీరు దొరగ గద్గదకంఠుడై ఇట్లు విలపించెను:

అంచిత లాలకేతుకిరణాలి మెఱుంగులు గాఁగ, మౌర్వి మ్రో
యించుట గర్జచందముగ, నేచి విరోధిదవానలంబు మా
యించు శిలాస్త్రవర్షమున నిట్టిది భీష్మమహాభ్ర మెట్లడం
గించె నొకో శిఖండి యను కృత్రిమవాయువు దాఁకి దైవమా!

-భీష్మ. I-52

వీరరసాంబుపూరమును విశ్రుతబాహుమహోగ్రసత్త్వమున్
జారుగదాధ్వజాచలవిశాలము నంబకజాలవీచికా
స్ఫారము నైన భీష్ముఁ డను సాగరముం గడవంగ నీఁదఁగా
నేరిమి యెట్లొకో కలుగనేర్చె శిఖండికి నేమి సేయుదున్.

-భీష్మ. I-54.

14)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రెండు పద్యములందలి మొదటి మూడు పాదములందు వీర రసమును, చరమపాదములందు కరుణమును వర్ణింపబడినవి.

శత్రువులు ఆలంబనమైన భీష్మగతోత్సాహము వైరివిజృంభణాదులచే ఉద్దీప్తమై, శౌర్యధైర్యస్థైర్యాద్యనుభావములచే వ్యక్తమై, మతిధృతి గర్వవిస్మయక్రోధహర్షావేగాదిసంచారులచే పోషింపబడి గాంగేయ మహాబ్ధి సాగరములుగా వీరరసము పొంగి పొరలినది.

'...శిఖండి యను కృత్రిమవాయువు దాఁకి దైవమా!' '...... ఈఁదఁగా నేరిమి యెట్లొకో కలుగనేర్చె శిఖండికి నేమి సేయుదున్' అనుటచే ధృతరాష్ట్రగతశోకము భీష్ము డాలంబనముగా, శరతల్పగతత్వము. తత్పరాక్రమస్మరణము ఉద్దీపనముగా, అశ్రువిలాపములు అనుభావములుగా, విషాదవిస్మయనిర్వేదావేగగ్లాన్యాదులు సంచారిభావములుగా, కరుణ రసరూపమున జాలువారినది. ఇందు భీష్ముని వీరము కరుణమునకు పోషకమగుచున్నది.

వీరకరుణములు విరుద్ధరసములు. శృంగారవీరాదులు స్మృతి రూపమున నున్నచో కరుణమునకు పోషకములగునేకాని బాధకములు కావనుట లాక్షణికోక్తి. పై పద్యములందలి రూపకములు వీరకరుణరసములకు ఉపకారకములు.

అంబకై పూనివచ్చిన జామదగ్న్యుడే భీష్ముని సాధింపలేక పోయెను. 'పాండవులకై పూని వచ్చి ఈ యతిరథశ్రేష్ఠుని సాధించితేరా శిఖండి!' అని ఆంబికేయు డుద్రిక్తుడై అధిక్షేపించెను. అపూర్వమైన సత్యము, అఖిలపరాక్రమము, విశుద్ధవ్రతము నశింపనివని ధార్తరాష్ట్రులు భీష్ముని పెద్దగా నమ్మియుండిరి. అట్టి యాశ లడియాసలైనవి.

గాంగేయుని పతనకారణములను వితర్కించుచు శంకౌత్సుక్యము లుట్టిపడ సంజయునితో నత డిట్లనెను: 'ఆతడు నొచ్చిన తటి అడ్డము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సొచ్చెద మన్న వారెవ్వరును లేరై రే! పూని పోరాడక అక్షౌహిణులన్నియు వెనుకంజవేసెనా? ద్రోణాశ్వత్థామశల్యాదియోధులు ఉపేక్షించి వెడలి పోయిరో! పాండవులు, శిఖండియు చండశక్తి మెరయ నొక్కటియై పైబడ్డ వెరచి, పితామహుని విడిచి నాపుత్త్రులందరు విరిగి అడవి గలసిరాకో!' (భీష్మ I-59.) కావుననే అతడు రణభూమిని కూలవలసి వచ్చినది.

దేవవ్రతుడు తెగినపుడే తక్కినవారందరు తెగినట్లుగా భావించుచు పాండవుల విషయమై ధృతరాష్ట్రుడు తన అంతరంగము నిట్లు బయట పెట్టెను: 'కురుపితామహుని చంపి రాజ్యము సేయ సమ్మతించిన పాండు పుత్త్రులకు దైవము తోడైనది ధర్మమునకు కీడుమూడి అధర్మము పెచ్చుపెరిగి నట్లున్నది. వార లమ్మహనీయుని గూల్చి వసుధను గొన నిశ్చయించుకొనుట కడు నిష్ఠురమైన విషయము ఇంతకంటె పాపము లోకమున మరియొకటి లేదు. సంగరమున అంతటివాడు చచ్చుట కోర్చి, సంపదలకై ప్రాకులాడుట చూడ బెట్టిదమైన రాజకులమున పుట్టరాదు' అని నిర్వేదము పొందెను.

పాండుపుత్త్రుల మాయాద్యూతమున నోడించి అడవులపాలు సేయుట ధర్మము; రాజ్యసాధనకై కౌంతేయులు భీష్మాదులను కూల్చుట పాపము! రాజకులమున బుట్టుట తప్పని చీకురాజునకు నేడు తెలియ వచ్చినది. ఇట్లీతని గూఢకుటిలప్రవృత్తి శోకాతురుడైనవేళ వెలికి వచ్చినది.

'మగడులేని మగువమాడ్కి నాసేన భీష్ముదులేమి గాకున్నె' 'కురుకుమారు లెంత కుందిరో! ఎవ్వరేమైరో! ఇంక నెట్టు లగుదురాకో!' యని శంకించి విషాదము నందెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెట్టన యాపగాసుతుఁడు నేలకు వ్రాలె ననంగ విన్న నా
కట్టిడి వీను లేమి విను కాఁటియ కోర్వవు దుర్వినీతికిం
బుట్టిన యిల్లనై వినకపోవఁగవచ్చునె యింక నాకు నే
దిట్టడ నైతి నెల్లవియుఁ దెల్లముగా విననేర్తు సంజయా!

-భీష్మ. I-65.

లోకోత్తరశౌర్యసంపదగల శాంతనవుడు పడిపోయెనన్న దుర్వా ర్తనే విన్న ఇతనిచెవులు ఎట్టి ఘోరవార్తను వినుటకైనను సిద్ధమే యని, తాను దుర్వినీతుడనని బహిరంగముగ చాటి, పశ్చాత్తప్తుడై, విషాదవిహ్వ లుడై ధృతరాష్ట్రు డాత్మనింద గావించుకొన్నాడు. విషాదనాయకగత మగు అంతస్సంఘర్షణ దీనితో ప్రారంభమైనది. 'నీ యవినీతివల్లనే ధర్మ నిరతులైన పాండుసుతులకు ఇన్నిపాటులు వాటిల్లె. ఇంత దెచ్చికొంటి వంతచేసి' యని సంజయు డతనిని మందలించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్జునవిషాదము

కృష్ణుడు అర్జునుని ఆజ్ఞానుసారము రెండుసేనలమధ్య రథము నిలిపెను. పార్థు డపుడు ఉభయసైన్యములందున్న సుతసోదరమాతులాచార్యాదుల నవలోకించి పరమకృపావేశమున అత్యంతవిషాదము పొంది, దుర్మదాంధుడైన దుర్యోధనుని దుర్వినయమున నింత పుట్టెనని కృష్ణునితో నిట్లనెను:

సరసిజనాభ బంధుజనసంతతిఁ గయ్యపునేలఁ జూడఁగా
విరవిరబోయి మేను నిడువెండ్రుక వెట్టుచుఁ గంప మొందెఁ జే
నిరతముగాదు గాండివము, నిల్వఁగ నోర్వవు గాళ్ళు, నేను ని
ష్ఠురతకుఁ జాలనొల్ల నొకఁడుఁ మహి యేలుట యేటి సౌఖ్యముల్.
-భీష్మ. I-181.

ఇష్టనాశము, అనిష్టాప్తి శోకమునకు హేతువులు. ఇవి రెండు ఇంకను సంభవింపలేదు. ముందిట్టి ఉపద్రవము కలుగునని శంకించి యుద్ధమునకు పూర్వమే శోకాకులుడైనా డర్జునుడు.

ఆప్తవర్గము నశించు ననుకొనుట శోకమున కాలంబనము. భీష్మద్రోణాదుల దర్శనము ఉద్దీపనము. నిడువెండ్రుక వెట్టుట, కంప మొందుట, గాండివము జారుట, కాళ్ళు నిలువకుండుట - క్రమముగా రోమాంచము, వేపథువు, స్తంభము, ప్రళయము మొదలగు సాత్త్వికభావములు. నిర్వేద మోహవిషాదాలస్యగ్లాన్యావేగాదులు సంచారిభావములు. వీనిచే కరుణము నిష్పన్నము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవరికొరకై రాజ్యసుఖముల గోరుదుమో వారే వచ్చి ప్రాణములు, అర్థములు లెక్కింపక యుద్ధమునకు బలియగుటకు పూనుకొన్నారు అట్టి తాతలు, మామలు, అన్నదమ్ములు, తండ్రులు, గురువులను తుచ్ఛ జనులవలె వధియించి రక్తసిక్తమైన రాజ్యభోగముల వడయుట ప్రీతిని పెంపును కలిగింపవు. క్రూరమైన రణమొనర్చి పాపపంకిలమున బడ లేను. నిర్దయుడనై వీరల చంపలేను. కులనాశమున కులధర్మములు నశించును. నష్టకులధర్ములకు దుఃసంకరము కలుగును. కులఘ్నులు నరకము పాలబడుదురు-అని వితర్కించి నిర్వేదపడి ధనంజయుడు శర శరాసనములు విడిచి కన్నీరు గార్చెను. ఇది ధర్మోపఘాతజమైన కరుణము. తుదికి శ్రీకృష్ణోపదేశమున విషాదమోహములు తొలగి అర్జునుడు కర్తవ్యోన్ముఖు డయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీష్మవిజృంభణము

ప్రళయకాలభైరవంబగు వారిదమువలె గర్జిల్లుచు, తీవ్రనారాచములు నిగిడించి, శత్రువులను వెగడుపరచి భీష్ముడు భీషణరూపము దాల్చగా కృష్ణార్జునులును, భీతులగు భీమసేనప్రముఖులును చేయునది లేక చూచు చుండిరి. పాంచాలబలములను గాంగేయుడు చలిచీమలను కాలరాచినట్లు అణగార్చుచుండెను. తాను అస్తమింపకున్నచో పాండవసైన్యము నశించునను కృపనో యన నలినాప్తుడు గ్రుంకెను. ధర్మతనయుడు అతిఘోరమైన సంధ్యాసమయమున పంకనిర్మగ్నమైన గోవును వోలె నున్న తన సేనను జూచి ఒక్కింతసేపు చింతితుడై గాంగేయునిచే భంగపడితి మనుచు వగచు పార్థాదు లనుసరింప విన్నబోయి శిబిరములు చేరుకొని కృష్ణునితో నిట్లు పలికెను:

మనవారెవ్వరు నోర్వ రాతనికి దుర్మానంబునం జేసి యే
మును గార్యస్థితిఁ గావనైతి విను నిర్మూలంబుగాఁ బోరఁ జ
చ్చిన సామ్రాజ్యము గొన్నయట్లగునె నిశ్చింతంబునం గాననం
బునకుం బోయెదఁ దమ్ములం గొని తపఃపూజ్యుండనై యుండెదన్

మున్నును నేఁ గారణముగ
నన్నియిడుమ లనుభవించి రనుజులు వీరిం
గన్నారఁ జూతుఁ గాని జ
గన్నుత! భీష్మునకుఁ గోలుఁగా నీఁజాలన్.

-భీష్మ. III-279, 280.

భీష్ముడు ప్రళయకాలరుద్రునివలె విరుచుకొనిపడుసరికి యుధిష్ఠిరునకు విజయాశ అడుగంటినది. దైన్యము దాపురించినది. యుక్తాయుక్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములు గానక కదనమున దూకినట్లైనదని వితర్కించి, ముద్దుతమ్ములను భీష్మునకు బలియిచ్చుటకంటె ససోదరుడై అడవుల తపమాచరించుటయే మేలని నిర్వేదము వెలిబుచ్చెను.

ధర్మజుని శోకమునకు భీష్మునివలని పరాజయపరాభవములు విభావములు. దైన్యవిషాదనిర్వేదత్రాసాలస్యవాత్సల్యాదులు సంచారి భావములు.

ధర్మజుని యుద్ధవైముఖ్యమునకు దారితీసిన ఈ నిర్వేదము భీష్ముని హతమార్తునని కృష్ణుడు అభయమొసంగుటతో శాంతించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంచనతో పితామహుని చంపవలసివచ్చుటకు ధర్మజాదుల శోకము

దేవవ్రతున కొక్క సమయము గలదు. అతడు కౌరవుల పక్షమున పోరాడినను తనకు హితముగూర్చి రాజ్యమొసగునని ధర్మజుడు శౌరితో పలికి ఆ మహనీయుని చంపవలసి వచ్చుటకు ఇట్లు ఖేదపడెను.

అకట తండ్రి సచ్చినంతనుండియు మమ్ము
నరసి ప్రోచినట్టి యనుఁగుఁ దాతఁ
జంప మది దలంచు తెంపు చూచితె రాజ
ధర్మ మింత క్రూరకర్మ మగునె! -భీష్మ. III-288.

పితామహుని చంపవలసివచ్చుట ఆలంబనము. బాల్యపోషణ స్మరణ ముద్దీపనము. రాజధర్మనిందాదు లనుభావములు. నిర్వేద వాత్సల్యవిషాదాదులు వ్యభిచారులు.

భీష్ముడు మహోద్దామముగ యుద్ధము చేయుటవలన పాండవ పక్షము నిస్తేజమయ్యెను. కృష్ణుడు ధర్మజుని మనస్సెరిగి ఈమహనీయు నడిగిన 'నిజవధోపాయంబు నవశ్యంబు సెప్పు'కనుక నతని జేర బోవుద మనెను. పాండవులు కృష్ణసహితులై పితామహుని దర్శించి ప్రణమిల్లిరి. మీ రాకకు కారణమేమి? దుష్కరమైనదైనను మీ కోర్కె దీర్తు నని యత డనెను. ధర్మసూనుడు దీనాననుడై తమకెట్లు సామ్రాజ్యము సేకూరునో, బహుళసేనావినాశము కాకుండు టెట్లో కరుణించి చెప్పు డనెను. తాను పెనగినచో సైన్యము నశించును, సామ్రాజ్యము దక్కదని గాంగేయుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వక్కాణించెను. 'చిచ్చర కన్ను మూసికొని చేత త్రిశూలము డాచి లీలమై వచ్చిన రుద్రుచందమున వ్రాలుదువు' - నిన్ను గెలువలేమని, గెలుచు నుపాయము చెప్పుమని ధర్మజుడు వేడుకొనెను. "సెడంబు దించినవానిని ... అంగనాపూర్వుని, అంగనాభిధానుని ... గని యేటు పోటుఁ దక్క సమరము సేయ మానుడు. పుట్టినప్పుడు లేక నడుమ దైవం బిచ్చిన పురుషత్వంబు గలవానితోడ కయ్యంబు సేయ నను వ్రతము పూనినాను. కావున మీకొక్క యుపాయము సెప్పెద. ద్రుపదపుత్రి యైన శిఖండి అట్టివా డగుట మీ రెరుఁగుదురు. అర్జునుడు వానిని పురస్కరించుకొని వచ్చి యే నేయుట మానిన యెడ నొప్పించి పడ వైచునది.' అని ఆత్మవధోపాయము చెప్పి, అనంతరము ధార్తరాష్ట్రుల గెలుచుట సుకరమని వచించెను. పాండవులు శాంతనవుని యనుజ్ఞ పొంది శిబిరములు చేరుకొనిరి. తరువాత అర్జునుడు గాంగేయుని పర లోకగతి నిరీక్షించుటయును, కృతకవృత్తిని వంచించి చంపవలసివచ్చుట కును విషాదమంది, లోకమాన్యుని, దయాళుని చంప బుద్ధి పుట్టదని కృష్ణునకు విన్నవించి బాల్యస్మృతులు కన్నులముందు నిలువగా నిట్లు శోకించెను :

నన్నుఁ బాంసుకేళి నున్న సర్మిలి నెత్తి
మేనిధూళి దనదు మేను వారయఁ
బ్రీతిఁ గౌఁగిలించి మాతండ్రిగుణము ల
గ్గించి కన్నునీరు నించు నతఁడు. -భీష్మ. III-306

పాండురాజు ధర్మజాదుల బాల్యముననే గతించెను. బాలుడైన ధర్మసుతుడు మంటిలో ఆడుకొనునప్పుడు దేహమంతయు దుమ్ము క్రమ్మెడిది. పితృహీనుడైన ఆ బాలుడు క్రీడించుచు కంటబడినంతనే మేని దుమ్మును లెక్కింపక కుచ్చి యెత్తుకొని ప్రేమతో కౌగిలించు కొనువాడు భీష్ముడు. బాలుని ఆడించుచు పాండురాజుగుణములు ప్రశం సించుచు, తండ్రిలేని వారలకై కన్నీరు కార్చువాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీష్ముని వాత్సల్యమునకు ఆలంబనము ధర్మజుని పితృ వియోగము. బాల్యవిచేష్టితములు ఉద్దీపనములు కౌగిలించుకొనుట, పితృ గుణప్రశంస, కన్నీరు నించుట అనుభావములు. ప్రేమ, ఔత్సుక్యము, హర్షము, విషాదము వ్యభిచారిభావములు. ఈ వాత్సల్యసన్నివేశస్మరణము ధర్మజుని శోకోద్దీప్తికి కారణమైనది

అర్జునునకు ఇంకను చిన్ననాటి స్మృతులు మనసున మెదలినవి.

అక్కట తండ్రిలేని మము నమ్మెయిఁ బెంచిన తాత నిమ్మెయిం
ద్రెక్కొనఁ గా దతండు సముదీర్ణభుజాబలశౌర్యశాలియై
యిక్కడి సేనఁ జక్కడఁచెనేనియుఁ జాతునకాక ధర్మముం
దక్కుట కోర్వఁ జాలుదునె! ధర్మజుతమ్ములు క్రూరకర్ములే.

-భీష్మ. III-307.

దేవవ్రతుడు తండ్రిలేని తమను ఎత్తి దించి మిక్కిలి గారాబముగా పెంచిన దృశ్యములు ధనంజయుని కన్నులముందు నిలిచి పూనిన ప్రతిజ్ఞలను, క్షాత్రధర్మమును విస్మరింపజేసినవి. కావుననే పితామహుడు తమ సేనను విజృంభించి నశింపజేసినను చల్లగా నిలిచియుండునే కాని అతని నెదుర్కొననని కృతజ్ఞతను ప్రకటించి విషాదనిర్వేదభక్తివినయాదులకు లోనయ్యెను. ఇట భీష్ముడు ప్రదర్శించిన వాత్సల్యస్మరణము కరుణమునకు పోషకము.

ఈ సన్నివేశము పాండవుల ధర్మోన్ముఖము, ఆర్ద్రమునైన ప్రకృతిని ప్రతిపాదించునది. యుద్ధముసేయుట విధినిర్ణయము, రాజధర్మోచితమని కృష్ణుడీతని కర్తవ్యోన్ముఖునిసేయుట విషయాంతరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌరవుల శోకము

అర్జునుడు శిఖండిని మున్నిడుకొని క్రూరనారాచముల ప్రయోగించి భీష్ముని రణరంగమున కూలద్రోచెను. కౌరవసేన యంతయు చూచుచుండ భూమి కంపింప దర్పోజ్జ్వలుడగు గాంగేయుడు అహర్పతి అస్తాద్రి చేరునట్లు క్రింది కొరిగెను. తనువు ధరపై బడకుండ శరము లాతనికి తల్పమట్లు ఆధారమయ్యెను. కృతపుణ్యుడు దేవవ్రతుడు దక్షిణాయనమున మృతిపొందునని దేవతలు వగచిరి. ఇది తలచియే మేనిలో ప్రాణములు నిలిపినాడనని శాంతనవుడు తన స్వచ్ఛందమరణ వృత్తాంతమును వారికి వివరించెను. భీష్మపాటు విని ద్రోణాచార్యుడు మూర్ఛిల్లెను. కౌరవులదెస ఆర్పులు, బొబ్బలు చెలరేగెను. వీరాధివీరు లాక్రందించిరి దేవతల హాహారవములు రోదసిని వ్యాపించెను. పాండవ పక్షము సంతసించెను. కౌరవులు "కాలుసేయార్చుటలు లేక, కన్నుఁగవల నశ్రులొలుకఁగఁ జిత్తము లదలఁ బాండుసూను తతిఁ జూచుచుండి"రే కాని ఇంచుకయును యుద్ధమునకు సన్నద్ధము కాలేదు.

భీష్మ పతనము ఆలంబనముగా స్తంభప్రళయాశ్రువై వర్ణ్యాద్యను భావములచే చింతాలస్యశ్రమవేగజడతాదు లలముకొన్న శోకము కౌరవ సేనయం దిట్లు వ్యక్తమైనది:

నా యుల్ల మరయ వినుమో
జాయో కాకిట్లు రూపఱక వినఁనోర్చెఁ
సాయక సముదయ ఖరభవ
దీయవచనచయము గవియుదేరం దిరమై. -భీష్మ. III-420.

అని బాణజాలకర్కశములైన సంజయుని విషాదపూరితవాక్యములు విని కఠినమైన తన హృదయము భేదిల్లనందులకు ధృతరాష్ట్రుడు స్వావమానాత్మకమైన నిర్వేదము వెలిబుచ్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీష్మునికై కర్ణుని దుఃఖము

భీష్ముడు శరతల్పగతు డగుటవలన విచారగ్రస్తులైన కౌరవ యోధులు కర్ణుని కదనమున దూకుమని ప్రోత్సహించిరి. పతిరహితయైన పత్నివలెను, సింహశూన్యమైన గిరికందరమువలెను కౌరవసేన తోచెను. పాండవులు జృంభితవిక్రమలీల నొప్పిరి. 'కర్ణ! కర్ణ! కావుము. అనాథుల మైతిమి' అను ఆర్తధ్వనులు, విషాదనిర్వేదము లావహిల్లి కౌరవసేనను క్రమ్ముకొనెను. కర్ణు డపుడు పురము వెడలి కురుపతి కడ కేతెంచి, ప్రీతుడగు నతనిచే అభినందితుడై, రాజలోకము నాలోకించి భీష్ముని గూర్చి యిట్లు శోకించెను:

దమమును సత్యముం దపము దానము శీలము నస్త్రవీర్యశౌ
ర్యములును భీష్మునంద కల వట్టి మహాత్ముఁడు పోర నీల్గె నిం
క మనకు నేటి బాహుబలగర్వము లెక్కడి సేన లక్కటా
సమసెను కౌరవేశ్వరుని సంపదయంచు విషణ్ణమూర్తియై.

-ద్రోణ. I-28.

భీష్ముని తపశ్శక్తి, సమరనైపుణ్యము సమగ్రముగా తెలిసినవాడు కర్ణుడు. కనుకనే ఈ యుభయగుణములను చక్కఁగ ప్రతిపాదించి, ఇంతటివాడు కురుసేనలో మరొకడు లేనందున 'సమసెను కౌరవేశ్వరుని సంపద'యని నిజము పలికెను. ఇది వంతుదేర శోకాకులుడు పలికిన పలుకుగాక సూచ్యార్థమును సూచించుచున్నది.

శరతల్పగతుడగు కురుపితామహుడు ఆలంబనము. ఆతని శమ దమాదులు, వీర్యశౌర్యముల స్మరణము కర్ణగతశోకమున కుద్దీపనములు. 'ఎక్కఁడి సేనలు, అక్కటా సమసె...' మున్నగునవి అనుభావములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చింతానిర్వేదవిషాదవేగమతిస్మృత్యాదులు సంచారిభావములు. ఈ పద్యము మాధుర్యగుణగుంఫితమై ఆర్ద్రమైన కరుణమును జాలువార్చుచున్నది.

కన్నీ రొలుకఁగ వగచిన
నన్నరపతులెల్ల నేడ్చి రార్తరవంబుల్
మిన్నంద నశ్రుజాలము
విన్నని వదనంబులందు వెల్లిగొనంగఁ. -ద్రోణ. 1-29.

ఆర్తరవములు అనుభావములు అశ్రువైవర్ణ్యములు సాత్త్విక భావములు. కవి ఈ కందమున అనుభావముల వర్ణించి, దైన్యాలస్యశ్రమ విషాదాదులు ధ్వనింపజేసి కర్ణుని అనుసరించి ప్రలాపించు రాజన్యుల ఉత్కటశోకమును వ్యక్తపరచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రోణుని మరణము : ధృతరాష్ట్రుని విలాపము

కర్ణు డపుడు తన్ను లా నుపశమించుకొని రాజన్యుల హృదయములు ఉమ్మలికము వాయ 'ధర్మజభీమపార్థులను, అచ్యుతానుజాదులను మత్కార్ముకముక్తచండశరఖండితదేహుల జేసి కౌరవేంద్రునకు అభీష్ట రాజ్యరమావిలాసము నిత్తు'నని ఉద్రేకమున పలికెను. రాజరాజు ద్రోణాచార్యుని సేనానాయకునిగా అభిషేకించెను. చాపాచార్యుడు అతిలోక భయంకరముగా పోరి ధృష్టద్యుమ్నునిచే హతు డయ్యెను. ఇది విని ఆంబికేయుడు 'హృదయము ఝల్లని చెదర, వదనము వెల్లనయి మొగుడ, నివ్వెఱగంది, కొండొకప్రొద్దు నిశ్చేష్టితుడై యుండి గద్గదవికలకంఠు' డగుచు సంజయునితో నిట్లనెను :

అస్త్రశస్త్రంబుల నధికుండు వెరవరి
        భుజబలవిక్రమంబుల ఘనుండు
గురుఁ డట్టివానిఁ దేకువ లేక కదిసిరే
        పాంచాలు రతని చాపంబు దునిసె
నో! తేరు విరిగెనో! సూతుండు వడియెనో!
        యేమఱి యలసత నెదిరి సరకు
సేయని మఱి పాటుఁ జెందెనో! హీనాత్ముఁ
        డైన ధృష్టద్యుమ్నుఁ డతనిఁ జంపె
నట్టె! యచ్చెరు విది దైన్య మగ్గలంబు
పౌరుషముకంటె ద్రోణునిపాటు వినియు
వేయి పఱియలై పోవదు వ్రాయి గాఁగ
నోపు నా గుండె యేమని యుమ్మలింతు.   -ద్రోణ. I-80.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అస్త్రశస్త్రంబుల నధికుండు, భుజబలవిక్రమంబుల ఘనుండు' అని వీరరసమునకు విభావముగా ద్రోణాచార్యుని ప్రస్తుతించి, 'కదిసిరే, తునిసెనో, పడియెనో' మున్నగు పదములచేత విస్మయవితర్క శంకౌత్సుక్యవిషాదదైన్యస్మృతిచింతాదులను వ్యక్తీకరించి అస్త్రాచార్యుడు మరణించినందులకు ధృతరాష్ట్రుడు ఘోరమగు శోకమును ప్రదర్శించెను. 'గుండె వేయిపఱియలై పోవదు బాయి గానోపు' నని స్వావమాననాత్మకమైన నిర్వేదమును అతడు వ్యక్తీకరించెను.

ధనురాచార్యుడు సామాన్యవీరునివలె మరణముపాలు కాడని ఆంబికేయుని విశ్వాసము. అది యథార్థముకూడ. కనుక అతడు కూలుటకు కారణాంతరముల వెదకినాడు. ఆ మహనీయుని చాపము విరిగియుండునా? రథము ధ్వంసమయ్యెనా? సూతహననమున ఈ దుర్గతి ప్రాపించెనా? విస్మృతియే ఇందులకు కారణమా? అని బహుధా వితర్కించెను. ద్రోణభీష్మాదియోధులు కూలినపుడును, అసహ్యావేదన ననుభవించునపుడును ధృతరాష్ట్రుడు తన హృదయకాఠిన్యమును నిందించుట కనిపించును. స్వపక్షయోధులు అజేయులని భావించి, వారు పడిపోవుట విని, తద్యుద్ధకౌశలలోపము నేమాత్రము విమర్శింపక దైవచేష్టితమును దూరుటయు ఆయా సన్నివేశములందు కాననగును. 'పౌరుషముకంటె దైవ మగ్గల' మని యెడనెడ వాపోవుచుండును. ఇట్టిచో కొంత దురభిమానము, పాక్షికతయు చోటు చేసికొనుచుండును. ఆచార్యు డీట్టు లగుట 'మేరు వొరుగుట, ఇను డిలమీద బడుట, అబ్ధి యింకుట' యని మఱల విస్మితుడయ్యెను. తరువాత ఈ అతిరథునియెడల కృతజ్ఞత చూపుచు కొంత ఆత్మవిమర్శకు లోనయ్యెను.

అతిలోకపరాక్రమనిధి
మతి సురగురుమిగులుఁ గురుకుమారగురుఁడు దు
ర్మతులగు మత్సుతులకుఁ గా
మృతుఁ డయ్యెఁ బరోపకారమృతియొప్పుఁ గదా! -ద్రోణ. I-84.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతిని బృహస్పతి యంతటివాడు ధుర్మతులైన ధృతరాష్ట్రుని కుమారులకై ప్రాణములు వదలుట ఎంతటి పరోపకారబుద్ధియున్నపుడో సంభవము. ద్రోణుడును యుద్ధము వలదనియు, అజేయులగు పాండు పుత్త్రులకు రాజ్యమీయవలె ననియు దుర్యోధనునకు చెప్పినవాడే. వారా మాటలు వినకున్నను ప్రక్కకు జరుగక ధార్తరాష్ట్రుల ఉప్పు దిన్నందున కృతజ్ఞుడై ప్రాణమున్నంతవరకు పోరాడెను.

ధానుష్క లందరు బెదరిపోవ ద్రోణుని నిలువరించి ధృష్ట ద్యుమ్నుని పంపి అర్జునుడే ఇట్లు చేయించి యుండునని, ఇతరుల కిది అసాధ్యమని పార్థుని చేష్టితము నూహించి ఆంబికేయుడు విలపించెను. ద్రోణమరణము చూడ చీమలచే జిక్కి మహోరగము మడిసినట్లున్నది. సైన్యమునకు ఆదరువెవ్వరు? ధర్మజ భీమ ఫల్గుణుల విజృంభణమును తట్టుకొని నిలుచువారెవరు? అని చింతావిషాదములకు గురియయ్యెను.

గురుఁడు వడిన యపుడ కురుసైన్యములఁ గల
వారణాశ్వ సుభట వర్గములును
బడియెఁ గాక యేల పడకుండు నా ధర్మ
పుత్త్రు భాగ్య మలఁతి బోవు నెట్లు? -ద్రోణ. I-91.

అని, గురునితో సర్వస్వము నశించినదని భావించి, ఆశలులేని వాడై ధర్మపుత్త్రుని భాగ్యము శిథిలముకాక వృద్ధిచెందుచున్నందులకు ఆశ్చర్యము వెలిబుచ్చెను.

నడిఁకెడువాఁడు గాఁడు గురునందనుఁ డక్కట! తండ్రిచావు న
ప్పుడు మొగదప్పి యొండుగడఁ బోరుచునుండెనొ, యడ్డపాటు క
వ్వడి కతనన్ ఫలింపమి నవారణ నా ద్రుపదాత్మజుండు బె
ట్టడరి వధింపఁగా వికలుఁడై దురపిల్లుచుఁ జూచుచుండెనో.
-ద్రోణ. I-92.

15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధృతరాష్ట్రుని మనస్సు గురునినుండి గురుపుత్త్రునిపైకి మళ్ళినది. అశ్వత్థామ తండ్రికి దగిన పుత్త్రుడు. పరాక్రమశాలి. యుద్ధములందు చలించువాడు కాడు. తండ్రిని కాపాడుకొనలేకపోయెనా యని విచారించి కారణాంతరముల వెదకుచున్నాడు. అందతనికి తోచినవి రెండు ప్రబల కారణములు: 1. ఒకచో శత్రువులతో పెనగులాడుటవలన తండ్రి కడ లేకుండుట, 2. కాపాడుటకై వచ్చియు అడ్డుగా నున్న అర్జును నెదుర్కొనజాలకుండుట. ఇవి అతని శంకకు దొరికిన సమాధానములు.

తుదికి కురుపతి తన కొడుకుల గెలుపుపై ఆశలేనివాడై మూర్ఛిల్లెను.

సొమ్మవోయి పడిన సుదతు లాక్రందన
రవముతోడ సత్వరముగ నెత్తి
యా నృపాలు సెజ్జయందిడి మెలపున
శిశిరవిధులు సేయ సేదదేఱె. -ద్రోణ. 1-95.

సొమ్మవోవుట స్తంభప్రళయములను సాత్త్వికభావములు. ఆక్రందనాదు లనుభావములు. దైన్య గ్లాని శ్రమ వ్యాధి జడతాదులు వ్యభిచారిభావములు. సేదదేరుట ప్రబోధమను భావము.

మూర్ఛనుండి తేరుకొన్న తరువాత పాండవపక్ష వీరులందరు అతని స్మృతిపథమున మెదలిరి. '...సౌభద్రుడు రెండవ రుద్రుడు, భుజసారద్యుమ్నుడు ఘటోత్కచుడు, భీమగదాభీషణుడైన భీమసేనుడు, సత్యధర్మాది గుణగరిష్ఠుడు యుధిష్ఠిరుడు, రథిక సారథులు నర నారాయణులు'-అని వారిని వారి గుణగణములను తలచి 'వీరిని గెలువ నశక్యము. నాచే కౌరవులకు చేటు మూడిన'దని నిర్విణ్ణుడై భయావేగ దైన్యాదులను పొంది, ఆత్మనింద గావించుకొనుచు విలపించెను. ధృతరాష్ట్రుని శోకమిట్లు విరుద్ధావిరుద్ధ భావములచే పోషింపబడి కరుణరసముగ వ్యక్తమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిమన్యు మరణము

పద్మవ్యూహమును భేదించుచు అభిమన్యుడు మరణించిన విధము విని ధృతరాష్ట్రుడిట్లు విలపించెను:

చిత్తము వొక్కెడుం బురుషసింహుని, బౌత్రకులాగ్రగణ్యు న
త్యుత్తమతేజు భూరిగుణు నొప్పెడు మెత్తని మేనువాని నె
ట్లుత్తలపెట్టిరో! పలువు రుగ్రమనస్కులు గూడి యక్కటా!
... ...

అభిమన్యుడు పడిపోవుట ఆలంబనము. పురుషసింహుడు, పౌత్ర కులాగ్రగణ్యుడు మున్నగు విశేషణము లుద్దీపనములు. మెత్తని మేనువాని నెట్లుత్తలపెట్టిరో యనుట ప్రేమౌత్సుక్య విషాదాదులు. 'అక్కటా' నిశ్వాసాద్యనుభావముల వ్యక్తీకరణకు చిహ్నము. తన పౌత్రులందరిలో సౌభద్రుడు అగ్రగణ్యుడని ప్రశంసించుట ధృతరాష్ట్రుని పరవీరగుణ గ్రాహిత్వమును వ్యక్తీకరించును. ఉత్తమతేజము, సౌకుమార్యము ఈ వీరునిలో నున్న విరుద్ధధర్మములు, అవి శోకోద్దీప్తికి పరస్పరము సహకరించునవి.

ధర్మజుని ప్రోత్సాహమున వీర రౌద్రములు పురిగొన పద్మవ్యూహమును భేదించుచు కర్ణ సైంధవాదులకు అభేద్యుడు కాగా పెక్కండ్రు కౌరవవీరులు కూడి అభిమన్యుని వధించిరి. దీని నిట్లు సంజయుడు ఆంబికేయునకు తెలియజేసెను :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగము లన్నియును దేజంబున వెలిగించి
యపరాద్రి సేరిన తపను మాడ్కిఁ
దఱచైన కానలు దరికొని నీఱుగాఁ
జేసి యారిన దవశిఖ విధమున
గగనంబుతో రాయు కరడులు గల జలం
బిపురఁ బాటిన మహార్ణవము కరణి
నున్నతగతి సెడి యుర్విపైఁ గడు విన్న
నై పడియున్న సుధాంశు భంగి

వీరమునఁ దమవారికిఁ బెంపొనర్చి
యరుల సమయించి వసమతి యనువు దప్పి
తెగియుఁ జూడ్కికిఁ జాల వేగగుచుఁ బొలిచె
మహిత మూర్తిశోభితుఁ డభిమన్యుఁ డధిప! -ద్రోణ. II-126

శత్రువులు ఆలంబనముగా అభిమన్యునియందు పొడసూపిన యుత్సాహము తద్విజృంభణ వీరాలాపాదులచే ఉద్దీప్తమై, శౌర్య ధైర్యాద్యను భావములచే వ్యక్తమై, మత్యౌత్సుక్య హర్షావేగ గర్వాదులచే పోషింపబడి వీరరసము వ్యక్తమైనది. 'గగనంబుతో రాయు కరడులు గల జలము' మున్నగు ఉపమలచే వ్యంగ్యరూపమున భాసించు మహోత్సాహ విజృంభణము విస్మయావహమై అద్భుతరసమును సృష్టించినది.* 'అపరాద్రి చేరిన తపనుడు, ఆరిన దవశిఖ' మున్నగు ఉపమలచే ఇంతటి వీరాద్భుతములకు నిధానమైన వీరసింహము కూలిపోయెగదా యను వ్యంగ్యార్థము స్ఫురించి కరుణ ముదయించుచున్నది.

ఈ కరుణరస సన్నివేశము వీరాద్భుతములచే పోషింపబడి కవిబ్రహ్మయొక్క అతిలోక రసనిర్వహణ సామర్థ్యమును చాటుచున్నది. ఉపమాలంకారము ద్వారా ఇన్నిరసముల ధ్వనింపజేయుట ఈ పద్యమునకు గల మరియొక విశిష్టత.

* భరతుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మజుని శోకము

ధర్మజుడు అభిమన్యు మరణానంతరము 'బిచ్చవడి' వెనుకంజ వేసిన పాండవబలమును ప్రోత్సహించి ఖండనమునకు పురికొల్పెను. అంత సాయంకాలమైనది. కౌంతేయులు చిన్నబోయిన యాననములతో శోకసంతప్త చిత్తులైరి. ధర్మజుడు స్వీయ నికేతనమున కరిగెను, ధర్మ నందనునితోబాటు అందరును శూన్యాకారములు దాల్చిరి. తమ్ముడగు అర్జునునిపైనున్న మిక్కుటమగు ప్రేమ దుఃఖాధిక్యమును కలిగింపగా ధైర్యము సడలి వివర్ణ వదనుడగుచు నిట్లనెను:

గురు శారద్వత ముఖ్య యోధవర సంగుప్తంబు నిర్భేద్య ము
ద్ధుర మాసైన్యము దానిఁ జొచ్చి ననుఁ బ్రీతుంజేయఁగాఁ
బూని యొ
క్కరుడుఁ గోవులలోన జొచ్చు బలుసింగం బొక్కా నాన్ట్లు సొ
చ్చి రయంబార ననేక వీరశిరముల్ చెండాడె నుద్దండుఁడై.

-ద్రోణ. II-138.

ద్రోణాది ధనురాచార్యులచే రక్షింపబడునది కౌరవసైన్యము. శత్రునిర్భేద్యమైన ఈ వాహిని అభిమన్యుసింహకిశోరము పాలిట గోవుల మంద యైనది. అనగా చొచ్చుటయు, ధ్వంసము చేయుటయు ఎంతో సులువైపోయినది. ఈ ఉత్ప్రేక్ష అలంకార్యమైన వీరమును ఉద్దీపింప సమర్థమైనది.

శౌర్యసార సంపాదిత రౌద్రుడైన సౌభద్రుని పరాక్రమము స్మరించి, అతడు ఈసును, రోసమును గల దుశ్శాసనుని నొప్పించి చతురంగబలముల గాసిచేసినది వివరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొడుకుఁ బొడగాన కర్జునుఁ డడిగెనేని
వానితో నింక నేమనువాఁడ, హరికి
నతని గారాబు చెలియలి కధికదుఃఖ
మేన చేసితి వగవంగ నేమి గలదు -ద్రోణ. II-140.

అభిమన్యు డిదివరకు ఎన్నియోమారులు యుద్ధరంగమున దూకి శత్రుసైన్యముల చిందరవందర చేసినవాడే. ద్రోణుడు పద్మవ్యూహము పన్నగా దానిని భేదించుటకు అర్జునుడు సకాలమునకు అట లేకుండుటచే ధర్మజుడు ఉత్సాహసంపద్దుర్నిరీక్ష్యుడగు సౌభద్రుని కనుగొని, ఇచట నున్న వారిలో పద్మవ్యూహమును భేదింప నెవ్వరు సమర్థులు కారు, నీ వీ వ్యూహమును భేదించి మాకు ప్రియము చేకూర్చుమని పలికియుండెను. తదాజ్ఞానుసారము అతడు ఘోరమగు ఆ మొగ్గరమును చీల్చి చెండాడుచు ప్రాణముల గోల్పోయెను. ఎప్పటివలె తనకు తాను యుద్ధమున దూకి ప్రాణముల కోల్పోయినచో ధర్మరాజు ఈతని మరణమున కంత బాధ్యుడు కావలసిన పనిలేదు తన ప్రోత్సాహము వలననే ఈ యువ యోధాగ్రణి వ్యూహనిర్భేదమునకు పూనుకొని కూలిపోవుటచే ధర్మనంద నుడు ఇంత కుమిలి కుమిలి యేడ్వవలసి వచ్చినది. కుమారుని మరణ ముచే బెదరిపోవు సైన్యమును గాంచి, అభిమన్యుని స్వైరవిహారమును ప్రశంసించి, ఆచార్యాది యోధులనెల్ల నొక్క కొలికికి దెచ్చిన వానిని గూర్చి శోకింప నవసరము లేదని సమయోచితముగ ధైర్యము చెప్పి పురి కొల్పిన యుధిష్ఠిరుడు శిబిరము ప్రవేశించినంతనే దురంత దుఃఖమునకు గురియయ్యెను. కొడుకునుగూర్చి అడిగిన అర్జునునకేమని ప్రత్యుత్తర మీయవలెనో తోచనివాడై లజ్జా త్రాస చింతాదులకు వశుడయ్యెను. ధర్మ జుడు దీనితో మహాభారతయుద్ధమునకు సారథ్యము వహించిన కృష్ణునకు, అతని గారాబు చెల్లెలు సుభద్రకు, తమ్ముడైన ధనంజయునకు ఒక్క సారిగా మితిలేని దుఃఖమును గూర్చినవాడైనాడు. ఇక 'వగవంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేమి గల' దనుటచే తీవ్రమగు నిట్టూర్పు, కన్నీరు కూడ వట్టిపోవునంతటి విషాదమును, నిర్వేదమును వ్యక్తమగుచున్నవి.

బాలుఁడు సుకుమారుఁడు పె
క్కాలములం జొచ్చి యెఱుఁగఁ డనక మొన సొరం
జాలుదు చొరమని పనిచితి
నేలా నన్నాస దోస మెఱుఁగఁగ నిచ్చున్. -ద్రోణ. II-141.

'ఆస దోసమెఱుఁగద'ని సామెత. ఆశ తనలోని దోషములను తెలిసికొన నీయదు. ఆత్మవిమర్శ కందవకాశము లేదు. శత్రువుల నెట్లైన జయింపవలె నను ధర్మజుని ఆశయే 'బాలుడు, సుకుమారుడు, యుద్ధములం దంతగా పాల్గొననివాడు' అని వెనుకముందు లాలోచింపనీయక పద్మవ్యూహమును భేదింప పురికొల్పినది. తత్ఫలముగా చింతా నిర్వేద విషాద వాత్సల్యావేగాదులు ధర్మజుని మనము నాక్రమించినవి.

కుడువను గట్టను బూయను
దొడువను బోఁబనిచికాక తొలుత మొన సొరం
గొడుకుం బనుచుట కెవ్వఁడుఁ
గడఁగునె నాయట్టి పాపకర్ముఁడు దక్కన్. -ద్రోణ. II-142.

తండ్రులు తమ కుమారులు షడ్రసోపేత భోజనము, మణిభూషలు, సుకుమార వస్త్రజాలము, చందనాది సుగంధద్రవ్యములు అనుభవించుచు సుఖముగా నుండవలెనని కోరుదురే కాని ప్రాణఘాతకమైన యుద్ధమునకు, కనిపించినంతనే, పంప నిచ్చగింపరు. తానీ పని చేసెను, కనుక నిర్దయుడనని పలికి ఆత్మనింద గావించుకొన్నాడు. వాత్సల్య మిందు స్వావమాననాత్మకమైన నిర్వేదము నుద్దీప్తమొనర్చినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాని తోడిద లోకమై యేను బోవ
నైతిఁ బోఁగన్నఁ బుత్త్రశోకాతురత్వ
మున నితాంతవివర్ణతఁ బొందుచుండఁ
జూడకుండెడి వాఁడ నర్జును మొగంబు. -ద్రోణ. II-143

పుత్త్రశోకాతురత్వమున వైవర్ణ్యము పొందిన గాండీవి ముఖము చూచుటకంటె మరణమే మేలని యుధిష్ఠిరుని భావన. దీనివలన ఆత్మ శోకము తొలగిపోవును. పుత్త్రశోకాతురుడైన తమ్ముని ముఖదర్శనము వలన కలుగు బాధయు నుండదు. ధర్మజుని ఈ నిర్వేదము ఆత్మ గోపనాత్మకమైన అవహిత్థను వ్యక్తము చేయుచున్నది.

వాసవు నంతవానికిని వచ్చిన యాపద దీర్చుఁ గాలకే
యాసురు లట్టి బల్బగఅనైనను వ్రేల్మిడిఁ ద్రుంచు నాజి న
వ్యాసవి యాత్మజుండు పగవారలచే హతుఁడైన దుర్దశం
జేసి యలంతఁ జేడ్పడఁగఁ జేసె విధాతృని నేమి సేయుదుఽ.
-ద్రోణ. II-144.

అర్జునుని శౌర్యము దేవతల ఆర్తిని హరింప సమర్థమైనది అంత వాని బిడ్డడు శత్రువులచే హతుడయ్యె ననుట విస్మయావహము. ఇట్టి దుర్దశకు లోనగుట పరాక్రమలోపము కాదను జ్ఞానము దైవోపాలంభము నకు దారి తీసినది. అర్జునుని వీరత్వ స్మరణము ధర్మజుని కరుణమునకు ఉద్దీపనము.

కొడుకు వధించిరన్నఁ గురుకోటికి నెట్టన యగ్గి రూపుమా
పెడున కడంగి పార్థుఁడెదఁ బేర్చిన శోకము నార్పఁ జాలునే
పుడమి ధనంబు నాకము విభూతియుఁ జేరినయేని నల్ల న
న్వేడు నభిమన్యు నెమ్మొగము వేయగు పాలును బోల నేర్చునే.
-ద్రోణ. II-145.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణ జయద్రథాది కురువీరులు కొడుకును వధించిరని తెలియగనే రౌద్రమూర్తియై అర్జునుడు వారల రూపుమాపి పగదీర్చుకొనక మానడు. అయినను పుత్రశోకము తీరునది కాదు. అభిమన్యుని చిరునగవు చిందు నెమ్మొగము ముందు స్వర్గ మర్త్యలోకముల వైభవము రాసులు వోసినను గవ్వకు గొరగావని, తమకు లోకాతీతమైన ఆహ్లాదము నొసగు సుందర హసన్ముఖమును ధర్మజుడు స్మరించెను. వాత్సల్య హర్షాదులు ఇట ధర్మజుని శోకమునకు పోషకములు.

ఇట్లు శోకవ్యాకులుడైన కౌంతేయాగ్రజుని వ్యాస నారదు లోదార్చిరి.

అర్జున విలాపము

అట అర్జునుడు సంశప్తకుల వధించి శిబిరమునకు వచ్చునెడ దుర్నిమిత్తములు గని కృష్ణునితో నిట్లనెను:

> కలయఁగ దుర్నిమిత్తములు గానఁగనయ్యె మదీయ చిత్తముం
> గలఁగెడు మేను వ్రానుపడఁగాఁన్ దొడఁగెఁ గురుఁ
> డారయంగఁ గే
> వలుఁడె నృపాలుఁడే దెసకు వచ్చెనొ యన్న నతండు రాజుఁ ద
> మ్ములు సుఖులొందుమై నశుభముం గలదిప్పు డెఱుంగ
> నయ్యెడుఁ. -ద్రోణ. II-226.

దుర్నిమిత్తములు అర్జును శోకమునకు విభావములు. వ్రాను పడుట స్తంభమను సాత్త్వికభావము. చిత్తవిక్షోభము చింతావేగాదులకు సూచకము. 'గురుఁడు ... కేవలుఁడె' 'నృపాలుఁడే దెసకు వచ్చునొ' అనుటతో కౌంతేయుని హృదయమునందలి మతి శంకా వితర్కౌత్సుక్యములు పొడసూపుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దామోదర ధనంజయులు సంధ్యాసముచిత కరణీయము లాచరించి తమ శిబిరములకు చేరిరి. చిట్లిన చిత్రరూపములు గల కుడ్యములట్లు వివర్ణాకారులైన జనులచే పాడఱియున్న ఆ ప్రదేశము గాంచి నరుడు నారాయణున కిట్లనియె :

సైనికులు న్నను గనుగొని
యాననములు వాంచి తొలఁగి యరిగెద రది యే
మో నేఁడు వేణు వీణా
గాన స్వనములును వీటఁ గలుగవు కృష్ణా! -ద్రోణ. II-228.

సైనికులు ఆననములు వంచుట, వేణు వీణా స్వనములు లేకుండుట చింతా దైన్య విషాదావహిత్థాది భావములకు వ్యక్తీకరణ. 'అది యేమో' అనుట శంకా వితర్కములకు సూచన.

అనంతరము ధర్మజ భీమాదుల కేమైన ప్రమాదము వాటిల్లెనేమో యని చింతించెను.

అలరు మొగముతోడ నభిమన్యుఁ డేలొకో
యెదురు రాఁడు నాకు నెట్టి వార్త
చెవులు సోఁకునొక్కొ చేవెట్టి కలఁచిన
భంగిఁ ద్రిప్పికొనఁ దొడంగె మనము. -ద్రోణ. II-230.

'అలరు మొగము...' అను వాక్యముచే అర్జునుని మనమునగల వాత్సల్య శంకౌత్సుక్య త్రాస చింతా విషాదములు స్ఫురించును. 'చేవెట్టి కలఁచిన భంగి...' అనుభావము ఇది గ్లాని శ్రమ వ్యాధ్యాదులకును, విపరీత వేదనకును చిహ్నము.

ఇట్లు కృష్ణునితో పలుకుచు వివర్ణుడై పార్థుడు ధర్మజుని విడిదలకు చేరుకొనెను. అటనున్న బంధు మిత్ర రాజన్యవర్గము మౌనము వహించి యుండెను. వారలలో సుభద్రాసూనుడు లేకుండుట గని, అ డంగులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొట్రుపడ కొలువుకూటము ప్రవేశించి, కలయ గనుంగొని యెలుగు రాల్పడ నిట్లనెను:

ఆననములు వెలువెల్లం
గా నడ లొదవినది మీకుఁ గానఁ దడవ మీ
లో నభిమన్యుఁడు లేఁడే
మో నాకుం జెప్పఁ డేల యూరక యుండన్. -ద్రోణ. II-233.

ధనురాచార్యుఁడు దగఁ బ
న్నిన పద్మవ్యూహ మొరులు నేరరు చొరుమం
చనుమానింప కతనిఁ జొరు
మనరు గదా మీ యుపాయ మాఱడి వోవన్. -ద్రోణ. II-234.

ఆననము వెల్లబోవుట వైవర్ణ్యమను సాత్త్వికభావము. దీనిచే అర్జునుడు వారలయందలి చింతా విషాదముల నవగతము చేసికొనెను. నోరాడకుండుట మోహస్తంభాదుల లక్షణము. వారి మౌనము ఈషత్కోపమునకు దారితీసి వారిని నిలదీసి యడుగునట్లు చేసినది. అంత ద్రోణుడు పన్నిన పద్మవ్యూహము గాండీవికి స్మృతికి వచ్చెను. అన్యోపాయములు తోచక, మీకు తెలియక తద్వ్యూహ భేదనకై అతనిని పంపితిరా యేమని శంకించెను. పద్మవ్యూహము చొరుటయేకాని వెలికి వచ్చుట వానికి తెలియదని తలచి, అందు యోధబృందముచే ద్రుగ్గడు గదా యని విలపించెను. వారి మౌనాది చేష్టలు పుత్త్రమరణమును ధ్రువ పరచినవి.

హరిమేనల్లుఁడు గొంతి కూర్చుమనుమం డస్మత్తనూజుండు సం
గరకేళీ నిపుణుండు దివ్యశర శిక్షాశాలి యవ్వీరు నె
వ్వరొకో నేలకుఁ దెచ్చి రొక్కరునిచే వాఁడేల చిక్కుం బొరిం
బొరిఁ బెక్కండ్రుదురు విచ్చుచుం బొదువుచుం బోరాట గర్జెం జుమీ.
-ద్రోణ. II-236.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌభద్రుడు సామాన్యవీరులలో చేరడు కావున, మొదట అతని మహోన్నతమైన ఆభిజాత్యమును, తరువాత సంగరకేళీ నిపుణత్వమును వర్ణింపబడినవి. అతడజేయమైన పరాక్రమనిధి కావున, ఏ ఒక్కనికో లొంగువాడు కాడు పెక్కండ్రు పొదివియుండురని అర్జునుడు నిశ్చయించెను.

అర్జునగతమైన శోకము అభిమన్యుని ఆభిజాత్య పరాక్రమాది గుణ స్మరణముచే ఉద్దీప్తమై విషాద వితర్క దైన్య చింతావేగ స్మృతి మత్యాదులచే పుష్టమై, అశ్రు నిశ్శ్వాసాద్యనుభావములచే వ్యక్తమై కరుణరూపమున సహృదయ వేద్య మగుచున్నది.

అన్నగుమోమును నత్తెలి
గన్నులు నవ్వెడద యురముఁ గన్నారంగాఁ
గన్నను బ్రదుకుదుఁ గానక
యున్నను బ్రాణంబు లెట్టులుండఁగ నేర్చున్. -ద్రోణ. II-238.

'అన్నగుమోము' మున్నగు అంగసౌందర్య స్మరణము అపరిమిత వాత్సల్యమును వ్యక్తీకరించి శోకోద్దీప్తికి తోడ్పడినది. చేతులార పెంచి విద్యాబుద్ధులు గరపిన కుమారుడు మట్టిపాలగుట మితిలేని వేదనను గూర్చి మోహావేగ నిర్వేదాదులకు దారితీసినది.

హంసతూలిక పాన్పునందుఁ బొందెడు మేను
కఠినంపు నేలతోఁ గదిసె నేఁడు
గొడుగుల నీడ పైనడరఁ జెన్నగు మోము
పొరిఁ బర్వు పెంధూళి గ్రుంగె నేఁడు
లలనలు లీలమైఁ గొలువ నుండెడు భోగి
వఱుకలలో నున్నవాఁడు నేఁడు
నానాజనములకు నాథుఁడై శోభిల్లు
దొర యనాథత్వంబుఁ బొరసె నేఁడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినయరతుఁడు హృదయవిదుఁడు సుభద్ర గా
రాబుపట్టి మగలరాజు మాన
ధనుఁడు దివిజరాజు మనుమఁడు నా చెలి
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు. -ద్రోణ. II-239.

హంసతూలికాతల్ప శయనము, ఛత్రచ్ఛాయనుండు ముఖము, లలనలు లీలమై కొలువుండెడు భోగము అభిమన్యుని శృంగారమయ జీవనమును, నానాజన నాయకత్వ శోభను, వీరోచిత జీవనమును స్ఫురింప జేయుచున్నవి.

అర్జునుడు తన కుమారు డనుభవించుచుండిన ఇట్టి వైభవము స్మరించి, యుద్ధరంగమున పడిపోయి నక్కలు మున్నగు అమంగళ కరములైన వానిచే నతడు చుట్టబడియుండుటను తలచి శోకించుచున్నాడు. సీసపాద పూర్వార్ధములు సౌభద్రుని వైభవమును చాటుచుండ, ఉత్తరార్ధములు శోచనీయ స్థితిని వ్యక్తపరచుచున్నవి. ఉజ్జ్వల వైభవ స్మరణము శోచనీయ స్థితికి ఉద్దీపనము. ఆటవెలదియందలి విశేషణములు సౌభద్రుని వినయరతత్వాద్యవిస్మరణీయ గుణములను, ఆభిజాత్యమును, వాత్సల్యాదులను వ్యక్తీకరించుచున్నవి. దైన్యావేగ స్మృతి వాత్సల్యాదులు ఇందలి కరుణమునకు సంచారి భావములు.

అక్కట మందభాగ్యునకు నట్టి తనూభవరత్న మెవ్విధిన్
దక్కు విధాత నిర్దయుఁ డొడంబడునే కడుమేలి వస్తువుల్
పెక్కుదినంబు లున్కి; యరిబృందము పిల్చిన పోటుబంటనై
యక్కడ కేల పోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్.
-ద్రోణ. II-240.

'పాపీ చిరాయుః సుకృతీ గతాయుః' అని ఆర్యోక్తి. శ్రేష్ఠ వస్తువులు చిరకాలము మననీయదని దైవము నుపాలంభించెను. అభాగ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డైన తనకు పుత్రరత్నము దక్కుట అసంభవమని నిర్వేదపడెను. వీరత్వము చాటుకొనుటకై సంశప్తకులపైకి ఉరికినందులకే తనకీ పుత్త్రి వియోగము జరిగిపోయినదని చింతించెను.

అనంతరము చదికిలబడి

హాయను ధర్మరాజతనయా యను నన్నెడఁబాయ నీకుఁ జ
న్నే యనుఁ దల్లి నేపఁ జనునే యనుఁ గృష్ణుఁడు వీఁడె వచ్చె రా
వే యను నొంటిపోవఁ దగవే యను నేగతిఁ బోవువాఁడ నే
నో యభిమన్యుఁడా యనుఁ బ్రియోక్తుల నుత్తరఁ దేర్పవే యనున్.

-ద్రోణ. II-242.

హా యనుట నిట్టూర్పు. 'ధర్మరాజ తనయా!' సంబోధనాత్మకమైన విలాపము. ఇవి అనుభావములు. 'కృష్ణుఁడు వచ్చె రావే' మున్నగు ఆక్రోశములు దైన్యావేగ మోహౌత్సుక్య వాత్సల్యాది సంచారుల వ్యక్తీకరణము.

ఇట్లు విలపించు పార్థుడు యుద్ధసన్నివేశమువైపు మరలి 'భీముడచటికి సమయమునకు చేరియుండలేదా? ద్రుపదుని మరియొక వైపునకు పంపితిరే? సాత్యకి యుద్ధమునకు రాలేకపోయెనా? విరాటుడెక్కడ వెళ్ళియుండెను? యుధిష్ఠిరుడవు నీవు వానిని రక్షింపలేకపోయితివా? మహాయోధు లిందరుండియు సౌభద్రుడు తెగుటకు కారణమేమి?' యని శంకించుచు వికల్పము లనేకములు వెలిబుచ్చెను. పలువురు శత్రువులు చుట్టుముట్టి బాణ కృపాణాద్యస్త్ర శస్త్రములచే నొంపగా సహాయమునకై తనను పిలువలేదా యని ప్రశ్నించి, ఇట్లు తాను తలచుట తప్పనియు మిన్ను విరిగి మీద పడినను కృష్ణుని యల్లుడు పోర స్రుక్కువాడును, బాహాగర్వము తక్కువాడును కాదని తన కొమరుని నిర్వక్ర పరాక్రమమును కొనియాడెను. ఇది శోకోద్దీపికింకను సహకరించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిన్న నగవుతోడఁ జెన్నెసలారు సౌ
భద్రు మొగము సూడఁ బడయకున్న
వాఁడ నా మనంబు వ్రయ్యలై పోదిది
జాతఁ జేసినది యొకో తలంప. -ద్రోణ. II-249.

చిరునగవుతో నొప్పు సౌభద్రుని మొగము చూడగోరుట అతిశయ వాత్సల్యమునకు ప్రతీక. తద్దర్శనాభావము విషాదమునకు దారితీసి స్వావమాననాత్మకమైన నిర్వేదము ప్రకటించుటకు కారణమైనది. అపుడాతడు అసహ్యమైన పుత్త్రవియోగముకంటె మరణమే మేలనుకొనెను.

పిదప నతడు పెన్నెత్తుట జొత్తిల్లియున్న పుత్త్రుని మేను చూపువారెవ్వరు లేరా ? చూచెద నని తహతహలాడెను. పడియున్నవాడు ఉదయించిన చంద్రునట్లు ఆ చోటును వెలగింపకుండునా యని కుమారుని మేనికాంతిని కొనియాడెను.

సుభద్ర పుత్త్రుని గానక తనతో నేమని పలుకునో యని అర్జునుడు దిగులుపడెను. పగతుర నిర్జించి మొగముపోటుల నొచ్చిన కొడుకును తలచి తా నా పోటుల ననుభవించుచున్నట్లు బాధపడెను, అడలున తల్లడిల్లు ద్రౌపది వంత మాన్ప నెవ్వరికి వశ మగునని వివశుడయ్యెను.

ఇట్లనేక విధముల పలవించి, ధర్మజుని ఆననము వీక్షించి డగ్గుత్తికపడ అర్జును డిట్లనెను: "నేను సంశప్తకులతో పోరునపుడు సింహనాదములు వినిపించెను. యుయుత్సుడు కౌరవులతో ఎలుగెత్తి ఇట్లు మాటలాడుటను వింటిని. 'మీరు పెనగజాలరు. బాలుని పలువురు కూడి చంపితిరి. ఇది మీకు సంతోషకాలము కాదు. హరికి, అర్జునునకు అప్రియ మొనర్చిన భవునకైనను ప్రాణములుండవు సుమా! మీ పాప ఫలము మిమ్ముల చెఱచును.' ఇది వీనులార వినియు తెలియనైతిని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శత్రువు లీ కుమారుని ఆక్రమించినపుడు నాకు దెలిపియుండిన వారల దునుమాడకుందునా?" యని తన దోషమును, అలసతను నిందించి అన్నను మందలించెను.

శోకమగ్నుడైన పార్థుని తనకరముల పొదవికొని 'శత్రుల దునిమి, కీర్తి పొంది దివికేగిన వానికై కోవిదుడవైన నీవు శోకింపరాదు. నీ బాధను జూచి నీవారలందరు దీనులైరి. వీరిని దేర్పవలదె' యని కృష్ణుడు పలుకగా, అత్యంత శోకాక్రాంతుడై అర్జునుడు సోదరులతో నిట్లనెను: "మనసిజ మూర్తియైన అభిమన్యుని వేడ్కతో సమయించిన వారిని అతనితోబాటు స్వర్గమున విహరించునట్లు చేసెద"నని క్రోధోద్దీప్తుడయ్యెను. శౌర్యము, అస్త్రమహత్త్వము గల వీరవరులిందరుండగా ప్రచండ దోర్బల విభవాభిరాముడైన అభిమన్యుడు రుద్రునిచేనైన చచ్చుటకు వీలులేదు. ఎన్ని విధముల విచారించినను ఇది యెట్లు జరిగెనో తెలియవచ్చుట లేదని విచారగ్రస్తుడయ్యెను.

మిమ్మును బాంచాలుర గడు
నమ్మి చెడితి వాని రక్షణమ్మున బ్రౌఢ
త్వమ్మిట్లు లేమి యెఱిగిన
నెమ్మెయి గాచికొననేరనే యబ్బాలున్.

ఉక్కును నస్త్రబలము మీ
కెక్కుడియది సాలరైతి రిందరు నని న
య్యొక్కరు గావగ మీరీ
తక్కువ కోర్చితిరి మిమ్ము దక్కననేలా. -ద్రోణ. II-264, 266.

పుత్త్రవియోగమున ఆవేగ విషాదములు పొంగి పొరల సోదరులను, పాంచాలురను వారి అశక్తతకు నిందించి, మీరలిందరుండియు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యర్థమని పలికి కోపోద్రిక్తు డయ్యెను. వీరు బలహీనులు, సంగరభీరువు లని తెలిసియు కొమరుని వదలి ఒంటరిగా మెలగినందుకు తనను మరల దూషించుకొనెను.

మానుసులు వోలె నున్నార లేసు లేని
తఱి మహాగుణశాలి నా తనయుఁ గాచి
కొనఁ గడంగర! సింగారమునకుఁ గాక
మఱువులును గైదువులును మీకు మానమునకె?

- ద్రోణ-II - 269.

యని మర్మభేదముగ నెత్తిపొడిచి ధర్మజాదుల నిందించెను. కోప నిందాది మిశ్రితమైన దీప్తకరుణము పై మూడు పద్యములందు కాన నగును.

ఇట్లు 'భంగించి యూర్పులు సందడింప, మొగంబు బిగువారం గ్రోధ శోకంబులు మనంబునఁ బెనఁగొనఁ గన్నీ రొలుక నూరకుండెను.' అచటివా రందరును అతనితో మారు పలుకను, తేరిచూడను వెరచిరి. అచ్యుతుడు ఓదార్చుచుండ పాండవాగ్రజుడు 'కపిశాఖండల నిభు'డగు సవ్యసాచితో "పద్మవ్యూహమున ప్రవేశించి అభిమన్యుడు ద్రోణుని అతిక్ర మించి సైన్యమును కలచివేసెను. కుంభజాదులు పొదువగా మేము తోడ్పడ వెళ్ళితిమి. సైంధవుడు మమ్ము చొరనీయక అడ్డుపడెను. సౌభద్రుడు కర్ణప్రముఖుల లెక్కసేయక బృహద్బలాదుల జంపి, దుశ్శాసనుపుత్రుతో ఘోరముగ పోరెను. తుదికి వారు పరస్పరము నిహతులైరి. ఇట్లు రణ క్రీడ సలిపి అందరికి కీర్తి దెచ్చి తాను స్వర్గ మలంకరించెను" అని సౌభద్రుని మరణసన్నివేశమును వివరించెను. ఇది విని-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెల్లముగ సుతుపడుట విని
జల్లని డెందంబు సెదర సంధులు ప్రిదులం
దల్లడ మగ్గలమై మూ
ర్ఛిల్లె నరుఁడు బంధులెల్లఁ జేష్టలు దక్కన్. -ద్రోణ. II-274.

డెందము చెదరుట, తల్లడిల్లుట, చేష్టలు దక్కుట మున్నగునవి అనుభావములు. వీనిచే విషాదావేగ గ్లాని శ్రమ త్రాస మోహ జడతాది వ్యభిచారి భావములు అర్జునునియందు వ్యక్తములై శోకతీవ్రతను ప్రకటించుచున్నవి.

ఇట్లు వశముదప్పిన యర్జునుని కృష్ణ యుధిష్ఠిరులు చేతులపై నెత్తుకొన, కొంతసేపున కతడు సేదదేరి సైంధవుని దలంచి-

అవుడు గఱచి యెఱ్ఱనగు నాననంబుతో
బొమలు ముడిచి, చెమట పొడమ, మేను
కంపమొందఁ గనలు గదిరిన కటికి న
వ్వొసక మెసగ నన్న కిట్టు లనియె. -ద్రోణ. II - 276.

అభిమన్యుని మరణమునకు కారణమైన సైంధవుడు గాండీవి క్రోధమునకు ఆలంబనము. పాండవవీరులు పద్మవ్యూహమును చొరకుండ అడ్డుకొనుట మున్నగునవి ఉద్దీపన విభావములు. ఆననము ఎఱ్ఱనగుట, చెమట పొడముట, మేను కంపించుట క్రమముగా వైవర్ణ్య స్వేద వేపథువులను సాత్త్వికభావములు. వీనివలన స్మృతి ధృత్యావేగోత్సాహ హాస మదాదులు వ్యక్తము లగుచున్నవి. వీని యన్నిటివలన రౌద్రరసము అభివ్యక్త మగుచున్నది.

పద్మవ్యూహమును భేదింపజొచ్చిన అభిమన్యునకు సహాయముగా వెళ్ళు ధర్మజాదులను సైంధవుడు నిరోధించెనని వినినంతనే అర్జునుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శోకమంతయు క్రోధ రూపమును ధరించినది. తన పుత్త్రిమరణమున కితడే కారణమని నిశ్చయించి,పొద్దు గ్రుంకు లోపుగ క్రూరుడైన ఆ సైంధవుని హతమార్తునని ఘోరమగు ప్రతిజ్ఞ చేసెను.

సుభద్ర శోకము

ఉత్తరా పాంచాలీ సుభద్రలు ఒకనాడు శిబిరములకు వచ్చిరి. అర్జునుడు వారల నోదార్చుటకై కృష్ణుని పంపెను. అతడును తన మనమున శోకానలము క్రొత్తగా చెలరేగగా, చెల్లెలి కడకేగి పురపుర బొక్కుడు నామెను గారవమున నోదార్చెను. ఎన్ని సాంత్వన వచనములు విన్నను గోవిందుని చూచినంతనే ఆమెలో శోకోత్కటత్వము పెల్లుబికినది. కాన ఆకులత పొంది ఈ విధముగ విలపింప దొడగెను:

> అక్కట పుత్త్రి! నిన్ను గనినంతయ పుణ్యము కాని నాకు నీ
> వెక్కుడు భక్తిసేసి నను నెప్పుడు నారయ నీ కుమారకు
> ల్మక్కువ నాకడం దిరుగ లాలనసేయుచు నుండునట్టి యా
> మిక్కిలి నోము లేద యిట మీఁదికి నెవ్వరు దిక్కు సెప్పుమా?
>
> -ద్రోణ. II-332.

సుభద్ర మహావీరుడైన పుత్రరత్నమును కన్న పుణ్యమే కాని వానిచే సేవల నందుకొను భాగ్యమును నోచుకొనలేదు. తమ పుత్రులకు సంతతి కలిగిన ఆప్యాయతతో లాలించుచు పెంచవలె నను కోరికయు తల్లులకుండును. ఈ రెండును సుభద్రకు దక్కలేదు. వివాహమైన కొద్ది కాలముననే యుద్ధము దాపురించినది. సంతతి లేకయే అభిమన్యుడు మరణించెను. స్త్రీని బాల్యమున తలిదండ్రులు, యౌవనమున భర్తయు, వార్ధకమున పుత్త్రిలును పోషింతు రనుట ఆర్యోక్తి. వార్ధకమున పుత్త్రిడు భక్తితో సేవించు అవకాశము జారిపోయినది. తుదికి మనుమల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొగము చూచుకొని శోకము దిగ్రమింగుకొందమనుకొన్నను - అది యును లేదు. కావున స్త్రీ సహజమైన రీతిలో తనకింక దిక్కెవ్వరని నిట్టూర్చినది.

అభిమన్యుడు ఆలంబముగా గల సుభద్రశోకమున దైన్య వాత్సల్య విషాద చింతాది వ్యభిచారులు చోటు చేసికొన్నవి. అక్కటాదు లనుభావములు.

'బాలుడవైన నీవు అపూర్వ పరాక్రమమున కర్ణ ద్రోణాది ప్రౌఢ వీరుల నెదుర్కొని వారిని నేలకుఁ గోలకు తెచ్చితివి. వా రిట్లు పరాభ వింపబడి వంత బొందుచు నీ రూపరేఖా సౌందర్యములకు ముగ్ధులై ప్రేమతో నిన్ను చూడలేకపోయిరే' యని తనవలెనే శత్రువులు తన కుమారుని భావింతురనుకొని మోహమున అమాయికముగా విలపించినది.

మేను మృదుశయ్య సగము నా మేనిమీద
సగముఁగాఁ జేర్చుకొని ముద్దు మిగుల నిద్ర
సేయునట్టి నీ విప్పుడు చెనటి నేలఁ
దనువు వొందుట కోర్చితే తండ్రి చెపుమ! -ద్రోణ. II-334.

'మేను మృదుశయ్య...' అనుట మిక్కుటమగు వాత్సల్య మును వ్యక్తీకరించు అనుభావము. 'నేలఁ దనువు వొందుట...' శోకాను కూలములైన విషాద చింతా దైన్యాది భావములకు ద్యోతకము. వాత్సల్యము ఇట కరుణమునకు పోషకముగా నున్నది.

వంది మాగధుల స్తుతి పాఠములు విన్న నీ చెవులిపుడు చుట్టు తిరిగెడు క్రవ్యాదముల సవ్వడిచే దనులు వోవుట లేదా యని కుమారుని దయనీయమైన స్థితికి వాపోయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనిలతనూజు లావుగలఁడందురు సాత్యకి శౌర్యశాలినాఁ
జను ద్రుపదుండు సంగరవిశారదభావము పూనియుండు మా
త్స్యుని బటువిక్రమాఢ్యుఁ డని చూతురు పాండవు లిందరుండి యొ
క్కనికిఁ గడంగలేర! నినుఁ గావఁగ నేమన నేర్తుఁ బుత్త్రికా!
-ద్రోణ. II-336.

సుభద్ర పేర్కొన్న వారందరు వీరాధివీరులు. అతిరథ మహా రథులు. ఇందరుండగ తన పుత్త్రునకు ప్రమాదము వాటిల్లునని యామె కలనైన దలచి యుండదు. దీనికి విపరీతము జరిగినది. వీరు లింద రుండియు అభిమన్యుని ఒక్కరైన గావకుండుట ఆమెకు విస్మయము కలిగించినది. యోధుల సమర్థతను శంకించి ఆక్రందించినది.

'ఈ లోకమెల్లఁ బాడిల్లును బోలెనై యున్నది నీవు లేకునికిఁ జేసి...' అని వాపోవుట ఆమె శూన్య హృదయయై నిర్వేదమునకు వశముకానున్న స్థితిని తెలుపును.

అకట యుత్తర యొప్పెదునది మనంబు
దీని కెంతయు మెత్తన యేను నిన్ను
వేఁడికొనియెద వచ్చి యివ్వేలఁది వంత
దీపి దళుకొత్తు పలుకులఁ దీర్పవన్న. -ద్రోణ. II-337.

కోడలికి కలుగు బాధను తలచి నిట్టూర్చి, అతి సుకుమారమైన మనసును స్మరించి, ఉత్తరకొరకైన వచ్చి, ఆమె శోకమును మాన్పి ముదము గూర్పుమని ప్రేమానునయ మోహములు స్ఫురింప విషాదమున ఎలుగెత్తి పిలిచినది. సుకుమార మనస్క యనుటచే అభిమన్యుడు కని పింపకున్న ఆమె ప్రాణమునకు ప్రమాదము దాపురించు ననుట సూచింప బడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుదికి కుమారుని తపోదాన వ్రతశీలురగు మహనీయులు చేరు రమణీయ విశ్రుత పదములకంటె ఉజ్జ్వలమగు సద్గతిని బడయుమని ఆశం సించినది. ఇట్లు విభిన్నములగు విభావానుభావ సంచారుల సంయోగమున కరుణము నిష్పన్నమైనది. సుభద్ర ఇట్లు బహువిధముల పలవించుచున్న వేళ పాంచాలి వచ్చి ఉత్తరా సుభద్రలను చేతుల బొదవికొని, తానును వారును భూమిపై బడి వశము దప్పి ఆక్రందించుచుండగా కృష్ణుడు శోకసంతప్తుడగుచు వారల నూరడించి అనంతరము పాండవులకడకు చేరుకొనెను. —ఉత్తర శోకము స్త్రీ పర్వమున వర్ణింపబడినది.

కర్ణునికై ధృతరాష్ట్రుని వగపు

కర్ణుడు పాండవ సమూహము నించుకేనియు సరకుగొనక వియ చ్చరులకు వేడ్కసేయ భుజసారము, శౌర్యము ప్రదర్శించి కలచివేసెను.

తుదికి-

తనకు బిమ్మిటియైన యర్జునుని బాహు
లీల నిమ్మెయిఁ ద్రోవంగలేక తెగియె
నధిప! యాఁబోతు బెబ్బులి కగ్గమైన
పగిదియై పాండవులకును పగ యడంగె -కర్ణ. I-7

యని సంజయుడు ధృతరాష్ట్రునకు జరిగిన ఘోరమును వివరించుచు నిట్టూర్పు విడిచెను. 'అది యొకటియే కాదు, కౌరవుల జయాశ అడుగంటి పోవ భీమసేనుడు దుశ్శాసనుని దుర్మద మడగించి, పేరురము వ్రచ్చి మహోగ్రత రక్తము ద్రావెను. తుది కిట్టి అపద వాటిల్లునని ఆప్తులు పలికినను నీ కొడుకులు రాజ్యమును గొన శక్తులనెడు దురాశచే వారల యవినయము నుపేక్షించితివి' అని సవిషాదముగ ధృతరాష్ట్రుని మంద లించెను. ఇది విని ఆంబికేయుడు మోహావేశ విస్మృతులకు లోనైనందున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనుడు తెగెనని తలచి విహ్వలుడై మూర్ఛిల్లెను. అటనున్న వనితా జనము తల్లడిల్లి ఆర్తరవములు సేయుచు వివశమై భూమిపై నొరగెను. అంతకు ముందే వచ్చియుండిన విదురుడును, సంజయుడును శీతలోదకములు చల్లి, వీవనలు వీచి ఆ నరనాథుని, నారీసముదయమును సేద దేర్చిరి. అపుడతడు కూర్చొని, దీర్ఘముగ నిశ్వసించుచు, అంతర్గతముగ దైవమును గర్హించి, పాండవుల నగ్గించి తన బుద్ధిని శకుని వెరవును నిందించి తనను తానే ఉపశమించుకొని ధైర్యము చిక్క-బట్టుకొని-

తెలియ విన నీవు చెప్పిన
పలుకులు దుర్యోధనుండు వడఁడు గదా వై
రుల విక్రమమున సంజయ!
కలరూపెరుగంగఁ జెప్పు క్రమ్మర నాకున్. -కర్ణ. I-12

అని సంశయ నివృత్తికై మరల ప్రశ్నించెను. కర్ణ దుశ్శాసనులు కూలిరని సంజయుడు మరల విన్నవించెను. విభ్రాంతి గొలుపు ఈ పలుకులు వినినంతనే స్తంభించిపోయి, కొంతసేపునకు సేదదేరి ఆ సూత నందనున కిట్లనెను:

నా దుర్నయమునఁ జేసియు
నా దుర్యోధనుని బుద్ధిహీని వలననుం
గాదె యిటులగుట! మర్మ వి
భేదనమగు శోకమింత పెల్లయి యున్నె. -కర్ణ. I-8

ధృతరాష్ట్రున కిప్పుడు జ్ఞానోదయమైనది ఇంత కాల మతని బుద్ధి దురాశా మత్సరోపహతమై యుండుటచే ఆత్మదోషములు స్ఫురింపలేదు 'నా దుర్నయమున...దుర్యోధనుని బుద్ధిహీని వలన...' అనుటచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మఱియు, ఆత్మనిందాత్మకమైన నిర్వేదమును విషాదాదులును వ్యక్తము లగుచున్నవి. తరువాత ఆంబికేయుని కోరికపై సంజయుడు ఉభయ పక్షములందు పడిపోయిన భీష్మ, ద్రోణ, విరాట, ఘటోత్కచాదులను గూర్చియు, కౌరవ పక్షమున మిగిలిన అశ్వత్థామ శల్య కృతవర్మాదులను గూర్చియు వివరించెను. 'వీరల గొని యనికి నుత్సహించి పొనుగువడ్డ యగ్గి వేడిమి వోని వాడిమితో దుర్యోధనుడు ధైర్య మవలంబించి, జయార్థియై యున్నవా' డనిన విని కొడుకు కడిమికి వెడ వెడ యూర డిల్లిన యుల్లమున తనవారు పెక్కండ్రు వాలసిన యలమట మునిగి యొక్కింత ప్రొద్దూరకుండెను.

కర్ణుని స్మరించి-

ఆలలోని యాఁబోతును బోలె నొప్పు
గురుబలంబులలో నున్మద ద్విరదమూర్తి
సింహసంహననుండు నిస్సీమ విక్ర
మాభిరాముండు వోయెనే యక్కటకట! -కర్ణ. I-18

యని అతని అద్వితీయ శక్తి సామర్థ్యములు పొగడి విషణ్ణుడయ్యెను.

మురభంజనుని ధనంజయుని లెక్కింపదు, దేవతల కధిపతియైన ఇంద్రునైనను గెలుతు నను వాడు కయ్యమున బలి యయ్యెనే! యని విస్మితుడయ్యెను.

పాండుసూనులతోడి పగకోర్చె నెవ్వని
యుత్సాహ మూది సుయోధనుండు
వైదేహ పౌండ్రాది వసుధేశు లెవ్వని
కడిమి సొంపున నరిగాపులైరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన మూక లెవ్వని పెనుఁబ్రాపు గాంచి గ
  ర్వితములై సంగరక్రీడ సలుపు
నద్భుతం బొనరించు నమరుల కెవ్వని
  యసమాన వివిధ దివ్యాస్త్రమహిమ

యట్టి కర్ణుఁ డీల్గెనట్టె! యింకెక్కడి
బ్రదుకు మనకు నేటి ఖండనంబు!
దీని వినియు నాదు మానసం బేమియుఁ
గాదు వజ్రమయము గాగ నోపు. -కర్ణ. I-21.

ధృతరాష్ట్రుడు సంజయునితో పలికిన పలుకులివి. సీసపాదము లందు కర్ణుని వీరత్వమును, ఆటవెలదియందు అతనినిగూర్చి ధృతరాష్ట్రుడు శోకించుటయు నిబంధింపబడినవి.

పాండుసూనులు, వైదేహాదులు కర్ణుని యుత్సాహమునకు విభావము. శౌర్య ధైర్యాదులు అనుభావములు. ధృతి మతి గర్వౌత్సుక్య విస్మయాదులు వ్యభిచారి భావములు. వీనిచే వీరము నిష్పన్నమైనది.

'అట్టి కర్ణుఁ డీల్గె' ననుటచే ధృతరాష్ట్రగత శోకము కర్ణుని అజేయ పరాక్రమ స్మరణచే ఉద్దీప్తమై, చింతా, విషాద, విస్మయావేగ దైన్య నిర్వేదాదులచే పుష్టమై కరుణరస రూపమున నభివ్యక్తమగుచున్నది. వీరరస మిందు కరుణమునకు పోషకముగా నున్నది.

పోరి బంధు మిత్ర పుత్రుల
పరిభవములు వించు నిట్లు ప్రాణముతో నె
వ్వరు నుండుదురే! యే నా
క్కరుఁడను దక్కంగ నింత కష్టంబగునే! -కర్ణ. I-23.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుఃఖమును పట్టలేక తాను బ్రతికి యున్నందుకు ధృతరాష్ట్రుడు ఆత్మనింద గావించుకొనెను. అతితీవ్రమగు పరాభవము పొందియు ప్రాణములతో నుండుట ఎంతటి కఠిన హృదయునకోగాని వలనుపడదు. బంధు మిత్రులలో నే యొక్కరికో కలిగిన వినాశము కాదిది! విదురాదులు ముందు కలుగబోవు ఈ మహాప్రమాదమును గూర్చి హెచ్చరించినను కర్ణాదుల బాసట చూచుకొని తమకు విజయము లభించునని ధార్తరాష్ట్రులు యుద్ధమునకు దిగిరి. తలచినదంతయు తలక్రిందైనది. బంధు మిత్ర పుత్రాదులకు కలిగిన పరాభవముకంటె బ్రతికియున్న ధృతరాష్ట్రునకు కలిగిన పరాభవము మిక్కుటమైనది. విదురాదుల ముందు తల యెత్తి కొనుటకును శక్తి చాలక పరాభవ మూలకమైన శోకమును పొందినాడు అంబికేయుడు.

అంతటితో ఆగక మరణోద్యుక్తుడై జలాగ్ని విష ప్రాయోపవేశాదులు ఉగ్గడింప, సంజయుడాతని కుల శీల తేజః కీర్తులను ప్రశంసించి ధైర్యముగా నుండుమని ఉపదేశించెను. శోకపారావారము పొంగులో నతనికి ఉపదేశము మదికెక్క లేదు.

శోకవారిధి పారంబు నాకుఁ బొంద
నేల వచ్చుఁ జిత్తంబునఁ గీలుకొని య
సహ్యమై కర్ణమరణోపజనితమైన
పరిభవంబను శల్య మాతురతఁ జేయ. -కర్ణ. I-27.

అని సంజయునకు ప్రత్యుత్తర మొసగెను. దోఃసార నితాంతోజ్జ్వలుడైన రాధేయుడు మడియుట పౌరుష లోపమువలన కాదు - దైవ దుర్విలాసము వలననే యని నిర్విణ్ణుడయ్యెను. పురావైభవము మరల స్మరించి, తన వారందరు మరణింపగా దుర్దశాధీనుడనై శోకించుచు జీవించియుండుట అశక్యమని వగచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీష్మ ద్రోణులు, కర్ణుడు యుద్ధరంగమున కూలుటచే శోక పరంపర ధృతరాష్ట్రుని ముంచుకొని వచ్చినది. కర్ణుని మరణము ఇంకను శోకాతిశయమునకు హేతువైనది. ఏడుగడయైన రాధేయుడు ఈ లోకము వీడుటతో 'దుర్యోధనుని ఆశలు అడుగంటినవి. ఇక అతనికి దిక్కెవ్వరు? మన బలము చేవయు, వైరి సైన్యము భయమును తొలగినవి' అని సంజయునితో పలికి-

విను పిచ్చుకకుంటతిరయ
మునఁ బోకకుఁ బడుట పేదముదుకఁడు వేశ్యా
జనముం గోరుట దుర్యో
ధనుఁ డింక జయంబు గొనగఁ దలచుట యరయన్.

-కర్ణ. I-32.

అని జయాశ లేశమైన లేనివాడై విషణ్ణుడయ్యెను. తర్వాత ధర్మజ భీష్మాదులు ఉభయ పక్షములు కయ్యమున కియ్యకొనుట తగదని పలికిన పలుకులు స్మరించి పశ్చాత్తప్తుడయ్యెను.

మనలోఁ గయ్యం బేటికి
నని ధర్మసుతుండు సెప్పె నది మీ పతి గై
కొనఁడయ్యె రోగి పథ్యా
శనమునకుం జొరనిభంగి సంజయ యెట్లున్. -కర్ణ. I-33.

శాంతనవుడు శరతల్పగతుడై "పాండుసుతులతో బాంధవంబు నడపుము, సిరి పంచి కుడుచుట మేలు, ఇంతటితో కయ్యముడిగి శాంతుడవు గమ్ము, బ్రతుకుము నీవన్న పనుపు సేయఁడు సుయోధనుఁ డిపుడు శోకాగ్ని మునుగకున్నే" యని పుత్రుని విమర్శించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడుచు లీకలూడ్చి పట్టి యాడెడు నట్టి
పులుగు చందమయ్యెఁ దలప నా య
వస్థ, యెందుఁ జొచ్చువాఁడ నీ యలమట
దీర్ప నెవ్వరింక దిక్కు గలరు? -కర్ణ. I-34.

అని విషాద చింతా దైన్య నిర్వేదాదులు హృదయము నలముకొన విలపించెను.

ఇందలి యుపమ ధృతరాష్ట్రుని అత్యంత దైన్యస్థితికి రూపకల్పన. ఆంబికేయుని శోకము పరిపరి విధముల పయనించినను మరల రాధేయుని వైపే పరువులు తీయుచున్నది.

విజయుం దాకి పెనంగుచో నతని దోర్వీర్యంబు సైరించెనో!
భుజదర్పోద్ధతిఁ జూపనోపెనొ! చలంబుం జేవయున్ సైన్యయు
గ్మ జనంబుల్ వినుతింపఁ బేర్చెనొ! తొలంగం బాటెనో తెంపు న
క్కజపుం బెంపును దీఱడింపఁడుగదా! కర్ణుండు దీనాకృతిన్.
-కర్ణ. I-36.

ఇందు కర్ణుని శక్తి సామర్థ్యములను గూర్చి శంకా వితర్కౌత్సుక్యములు ప్రదర్శింపబడినవి.

'కర్ణుని యుద్ధ రంగమున నొక్కని దిగవిడిచి సైన్యము పారెనో! శౌర్యాదులను చూపి యతనికి తోడ్పడి అందరు పీనుగు పెంటలై పడి పోయిరో! శిఖండిని ముందిడుకొని యర్జునుడు భీష్ముని క్రమందించినట్లే పన్నాగము పన్ని క్రమందించెనో! మాయోపాయమున భీష్మ ద్రోణులు తెగిరి గాక! రణన్యాయము తప్పక ఆ యిరువుర నోర్వ నెవరికైన శక్యమా?"యని వికల్పము లనేకములు తడవి, తుదికి భీష్మ ద్రోణ కర్ణుల నిష్కలంకమైన యుద్ధ నైపుణ్యమును కొనియాడెను. అతిలోక పరాక్రమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డైన కర్ణుడు కూలిపోవుట ధృతరాష్ట్రునకు మాటిమాటికి అసహజముగనే తోచుచుండినది. సర్వ క్షత్ర సంఘమును తన కుఠారమునకు బలిచేసిన పరశురామునిచే బ్రహ్మాస్త్రమును, సర్పముఖాస్త్రమును బడసినాడు. అట్టి దివ్యాస్త్రములు వ్యర్థము లగునా? యని వితర్కించి, 'అభిమన్యుని విల్లు ఛేదించెను. నాగాయుతప్రాణుని భీముని అవమానపరచెను. సహదేవుని చులుకన మర్దించి విడిచెను. మాయావియైన ఘటోత్కచుని గీటడచెను. అట్టి జగజెట్టికి చావెట్లు గల్గె? తేరికి, సూతునకు అంచితాస్త్రములకు దైవోపహతి చేటు మూడె నొక్కొ! అని కర్ణుని శత్రుభీకరమైన పరాక్రమమును స్మరించి తన్మరణమునకు విస్మితుడై దైవోపహతిని శంకించి నిర్విణ్ణుడయ్యెను.

> రథ మవితథమైనను, సా
> రథి పని నెఱపిన మహాస్త్రరాజి విధికృతిన్
> వృథ గాకున్నను, గర్ణుని౯
> బ్రథనంబున గెల్వ దేవపతికిన్ వశమే! -కర్ణ. I-43

అని కర్ణుని మరణమునకు దారిదీసిన కారణములను వక్కాణించి, దేవపతి కతీతమైన ఆ వీరాగ్రేసరుని శౌర్యమును కీర్తించి, దానిచే శోకోద్దీప్తిని పొంది నిట్టూర్చెను.

కర్ణుడు ధర్మజుని పరాభవించుట

కర్ణునకు ధర్మజునకు మధ్య ఘోరమైన యుద్ధము జరిగినది. పాండవపక్ష యోధులైన సాత్యకి, శిఖండి, ద్రౌపదీసుతులు చూచుచుండగా కర్ణుడు ధర్మజుని సూత హయ ధ్వజములను పడగొట్టి తీవ్రబాణజాలముల పొదవి పరాభవించెను. దీని నతడు అర్జునునితో నిట్లు చెప్పుకొనెను:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదుమూఁడు వర్షముల్ పగలును రేయును
కర్ణు దర్పంబెట్లు గడతునొక్కొ!
యను చింతఁజేసి యాహార నిద్రలు లేక
పరితాప మందితిఁ బశువుఁజేయ
విప్రులు పట్టి రా వెఱసొచ్చి యెదిగెడు
గవయంబు చాడ్పున గర్ణభీతి
నుల్లల నుడుకుచు నుండుదుఁ గర్ణుండు
విడువక మోమున వ్రేలు నాకు

సురనదీసుతు చేతను గురునిచేతఁ
బడని పరిభవమున వాఁడు వఱిచె నన్ను
నంతయును నీఁగఁ గాంచి నీయట్టి యనుజు
వలనఁ దేజంబు వడసితి నలఘు చరిత. -కర్ణ. III-33.

ధర్మజుని పరాభవమున కాలంబనము కర్ణుని పరాక్రమము. పదమూడు వర్షములు నిద్రాహారములు లేక కర్ణుని శౌర్యమును గూర్చి చింతించుట ధర్మజుని శోకమునకు ఉద్దీపనము. ఉల్ల ముడుకుట, మోమున వ్రేలాడుట అనుభావములు. చింతా విషాద గ్లాన్యౌత్సుక్య దైన్య త్రాసాదులు సంచారి భావములు.

కర్ణుని వలన పొందిన యవమానముచే హతప్రభుడై, దిక్కు తోచక విచారగ్రస్తుడై యున్న ధర్మరాజునకు అర్జునుడు కనిపించి నంతనే అతడు కర్ణుని హతమార్చి వచ్చినాడను తలపు గలిగినది. దానితో నతని దుఃఖమంతయు పటాపంచలు కాగా తేజస్వంతుడయ్యెను.

సీసము కొనవరకు శోకవర్ణన సాగి, గీతమందలి తుది రెండు చరణములందు హర్షోత్సాహములు ఉబికి వచ్చి ధర్మజుని మనోభావము లొక్కసారిగా వ్యత్యస్తములైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాభూతుడవైన నీ క్షేమ మరయ వచ్చినాను. ఇపుడు వెళ్లి కర్ణుని భంజింతును - అని అర్జునుడు పలికినంతనే ధర్మసూనుని యందు హర్ష మొక్కుమ్మడి వైదొలగి దైన్య నిర్వేద కోపములు ఆవేశించినవి.

విను కర్ణున కే నోడితి
నన నేటికి నీవు నోడి తనిలజ మాద్రీ
తనయులు మున్నె యోడిరి
మనతో గూడంగ కంసమర్దనుఁ డోడెన్. -కర్ణ. III-53

అని తమ వర్గమంతయు పరాభూతమైనటుల చెప్పి-

కావున మనమిక ననికిం
బోవం బనిలేదు విపిన భూమికిఁ జని య
చ్చో వెలవు దక్కి తపసుల
మై విచ్చలవిడిఁ జరింత మందరము దగన్. -కర్ణ. III-54

అని ఆత్మనిందాపూర్వకమైన కోపమిశ్రిత నిర్వేదమును ప్రకటించెను.

తర్వాత ధర్మజుని కృష్ణుడోదార్చుట, కృష్ణార్జునులు యుద్ధ రంగమున ప్రవేశించుట, భీముడు దుశ్శాసనుని హృదయము చీల్చి రక్తమానుట, ఇది విని ధృతరాష్ట్రుడు వెలవెలబోవుట జరిగిపోయినవి.

కర్ణ వధ

కర్ణుడు విషస్ఫురద్భుజంగ భంగికమైన బాణమును రౌద్రమంత్ర సహితము చేసి అర్జునుని ప్రాణముల గొనుటకై సంధించెను. అంత రథ చక్రము క్రుంగి కుండవరకు దిగబడెను. దానికై రాధేయుడు రోష విషా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దముల కన్నీరు గార్చెను. రథము దిగి కర్ణుడు చక్రమును పైకెత్తుచుండ అర్జునుడు యుద్ధమునకు పూనెను. ఇది రణనీతికి విరుద్ధమని అతడాక్షేపించెను. కర్ణాదులు అధర్మపరులై పాండవులను బాధించినది జ్ఞప్తికి తెచ్చి కృష్ణుడు కర్ణుని ఎత్తిపొడిచెను. కర్ణార్జునులు అతిఘోరముగ పోరిరి. రాధేయుడు పార్థునిపై అతిరయమున తీవ్ర విశిఖముల పదింటిని కురిపించెను. తేజోధనుడైన ధనంజయుడు మండిపడి రత్నఖచితమైన కర్ణుని కేతనమును బల్లెమున పడవేసెను. ఇది చూచి కౌరవులు నిజ యశోబల దర్పములు పడిపోయినట్లు భావించి హాహాకారములతో రాధాతనయుని దెస నిరాశులైరి.

కేతనము పడిపోగా కోపించిన కర్ణుడు అతి నిశిత నారాచములను కృష్ణార్జునులపై కురిపించి వెగడుపరచెను. తన రథము పిరింది కొమ్ము క్రిందికి మూపు సొనిపి బలమున పైకెత్తెను. రథముతోబాటు భూమియు పర్వత కానన సముద్ర సహితముగ ఆరంగుళములు పైకెగసెను. కర్ణుడు రథము నిలిపి మీదికెక్కి బాణము సంధింప మరల చక్రము క్రుంగెను. తిరిగి రథము దిగి యెత్త ప్రయత్నింపగా అర్జునుడు వజ్రాయుధము నపహసించు ప్రభాచ్ఛటలు గలిగి కృతాంతు వక్త్రమివలె నుగ్రమైన అంజలికాస్త్రమును కర్ణునిపై ప్రయోగించెను. ఆ మహాస్త్రము రోదసీ కుహరమున మెరుగులు నించుచు ఉభయపక్షములను గాఢమగు మూర్ఛలో ముంచెను.

నినద సముద్భట స్ఫురణ నింగి వగుల్పఁగ సర్వభూత కం
పనమగు చమ్మెయిన్ నిగిడి పార్థివసత్తమ! యేమి సెప్పుదున్
దునిమె శిరంబు రక్తమునఁ దోగుచుఁ గర్ణుని యట్ట వజ్ర ఘో
రనిహతిఁ గూలు గైరిక ధరాధరముం దలఁపింపఁ బట్టుగన్.

-కర్ణ. III-361.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బీభత్సుని లోకాతీతోత్సాహముచే వ్యక్తమైన యుద్ధ వీరమువలన సర్వభూత సంఘమును భయమావేశించినది. సంజయాది కౌరవ వర్గమును శోక మాశ్రయించినది.

సర్వభూతముల భయమునకు ఆలంబనము అంజలికాస్త్ర ప్రయోగము. తత్ప్రయోగమున నింగి వగులుట, తీవ్ర ధ్వనులు చెలరేగుట భయానకమునకు ఉద్దీపనములు. భూతజాతము కంపించుట అనుభావము. విస్మయ త్రాసావేగ జడతా విషాదాదులు సంచారులు. వీనివలన భయానక రసము నిష్పన్నమగుచున్నది.

ఈ ఘట్టమందలి కర్ణుని దైన్యస్థితి, మరణము కౌరవుల శోకమునకు ఆలంబనము. రథము క్రుంగుట, రాధేయుడు దానిని మాటిమాటికి లేవనెత్తుట, కేతనము పడుట, శిరము తెగుట, రక్తమున మొండెము దొగుట మున్నగునవి ఉద్దీపనములు. దైన్యావేగ శ్రమ విస్మయ త్రాసాదులు సంచారులు. వీని సంయోగమున కరుణ మభివ్యక్తమై సహృదయవేద్యమగుచున్నది. విస్మయ మిశ్రితములైన వీర భయానక రసములిందు కరుణమునకు పోషకములు. కరుణగతమగు విభావమును కన్నులకు గట్టినట్లు చిత్రించుటయే "వజ్ర ఘోరనిహతి..." అను ఉపమానమునకు గల ప్రయోజనము.

దారుణాస్త్ర జాలాంశుల వైరిసైన్య
తాప మొనరించి యా సూతతనయ తరణి
పార్థ దుస్తరకాల వైభవము గడవ
ననువులేమి నవ్విధమున నస్తమించె. -కర్ణ. III-366.

'సూతతనయ తరణి' నిక్కముగా తరణి పుత్రుడే. అస్త్రజాలాంశువులచే వైరి సైన్యమును తపింపజేయుట అతనికి సహజము. సూర్యుని గతినిబట్టి కాలము ప్రవర్తించును. కర్ణుని గతిని బట్టియే మహాభారత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధము ప్రవర్తిల్లినది కల్పాంతమున ఈ చండకిరణుడును ప్రతాపాదులు కోల్పోయి దైవస్వరూపమైన కాలగతిని లీనమగును. పార్థున కిపుడు వైభవకాలము వచ్చినది. కర్ణు డీ కాలగతికి వశమై ప్రతాపము కోల్పోయి అస్తమింపవలసి వచ్చెను!

అంత సాయంకాలమైనది.

నిర్గతప్రాణు రాధేయు నిజకరములఁ
గరుణ పెంపున నంటుట కారణముగఁ
బావనస్నాన మొనరింపఁ బోవునట్టు
లపరజలనిధి లోనికి నరిగె నినుఁడు. -కర్ణ. III-369

కర్ణతరణి అస్తమించుటతోబాటు లోక చక్షువైన తరణియు అస్తమించెను. ఆత్మపుత్రుని నిజ కరముల నంటుటచే సూర్యుడు అశుచి యయ్యెను. తదాశౌచ పరిహారార్థము పావన స్నానమాచరించుటకు పశ్చిమ సముద్రమునకు వెళ్ళెను.

అలంకారౌచిత్యమునకు ఇది చక్కని యుదాహరణము.

సాయంకాల ప్రకృతి దృశ్యమును కవిబ్రహ్మ ప్రకృతకథాంశ మునకు చక్కగా నిట అనుసంధించెను.

దుర్యోధనుని మరణము: ధృతరాష్ట్రుని శోకము

పొరిపొరి మోము బాష్పజలపూరము గ్రమ్మఁగ నూర్ధ్వబాహుఁడై
చరణయుగంబు తొట్రుపడ సంభృత శోకత రాజవీథి నె
వ్వరిఁగనియైన హా! మహితవైభవ! హా ధృతరాష్ట్రపుత్ర! హా
కరిపురనాథ! యంచెలుగు గద్గదికం దగులంగ నేడ్చుచున్.
-శల్య. I-6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది దుర్యోధనుని మరణానంతరము సంజయుడు కురుక్షేత్రము నుండి కరిపురమునకు వచ్చునప్పటి స్థితి.

సంజయుడు రాజనీతికుశలుడు. ధృతరాష్ట్రునకు సన్నిహితుడు, ఆశ్రితుడు. యుద్ధవార్తలు సమగ్రముగ ధృతరాష్ట్రునకు తెలియజేయుటకు వ్యాసభగవానునిచే నియుక్తుడైనవాడు.

ఏకచ్ఛత్రముగ భారత వర్షమును పరిపాలించినవాడు దుర్యోధన సార్వభౌముడు. అతని పదకొండు అక్షౌహిణుల సైన్యము కురుక్షేత్ర రణరంగమున నిశ్శేషముగ తెగిపోయినది. అతడును భీముని గదాఘాతముచే తొడలు విరిగి దిక్కులేనివాడై అతి దైన్యముగ నేలకొరిగెను. ఈ విషయము ఆంబికేయునకు తెలియజేయుటకై సంజయుడు నగర మార్గమున వచ్చుచున్నాడు.

కన్నీరంతయు అతని మోమునిండ క్రమ్ముకొన్నది. బాహువులు పైకెత్తి శోకించుటలో మహా విపత్తు వ్యక్తమగుచున్నది. కాళ్ళు తడబడుచుండినవి. రాజవీథిపై కనిపించు ఆబాలగోపాలము అతని శోకోద్దీప్తి కింకను తోడగుచుండెను. 'హా కరిపురనాథ! హా మహితవైభవ!' యని దుర్వార్తను చాటించువానివలె గద్గద స్వరమున ఎలుగెత్తి యేడ్చుచు రాజప్రాసాదమువైపు అతడు వెళ్లుచుండెను.

ఊరుభంగము పొంది నేల కొరిగిన రాజరాజు సంజయుని శోకమునకు ఆలంబనము రాజవీథినిగల ప్రజలు ఉద్దీపనము. హాహాకారములు చేయుట, ఊర్ధ్వబాహువగుట మున్నగు క్రియలు శోకాధిక్యమును వ్యక్తీకరించు అనుభావములు. విషాదావేగ శ్రమ మోహ గ్లాన్యాదులు వ్యభిచారి భావములు వీనివలన కరుణ మభివ్యక్తమగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనోవాక్కాయ కర్మలద్వారా వ్యక్తమగు కరుణము ఇందు చక్కగా ప్రతిపాదింపబడినది.

'జననయన చకోరానందనుడగు నృపచంద్రుడు' అనుచిత విధమున నస్తమించె ననుచు సంజయుడు విషాదముతో ధృతరాష్ట్రుని మందిరము ప్రవేశించెను. గాంధారియు, కోడండ్రును, విదురుడును పరివేష్టింప కర్ణుని లేమికి విషణ్ణుడైయున్న నరనాథునకు పాద ప్రణామము చేసి విలపించుచు నిట్లు విన్నవించెను:

శల్యుడు, సౌబలుడు, సంశప్తకులు గడచిరి. కాంభోజ శతానీకములు, యవన పార్వతేయ మ్లేచ్ఛ బలములు నశించెను. కర్ణ పుత్రులును మడిసిరి.

......
...వృకోదరు పలుకు దప్ప
కుండఁ దద్గదా దండ ప్రచండనిహతి
రెండు దొడలును విఱిగి ధరిత్రిఁ బెలుచఁ
గూలి రూపఱి రారాజు ధూళి గ్రుంగె. -శల్య.I-9.

నని మహా సార్వభౌమోచితమైన వైభవ మంతయు నశించి అతి దైన్యమున రాజరాజు దుమ్మున గలిసిన విధము తెలియజేసెను. ధృష్టద్యుమ్నుడు, శిఖండి మున్నగు పాంచాలురు, చేది మాత్స్య ప్రభద్రక ప్రభృతి బలములు లోనుగా నవశిష్ట జనములు, ప్రతివింధ్యాది ద్రౌపదేయులును సకల రథ సామజ ఘోటక సుభట సమేతముగా మృతి బొందిరి. ఇట్లు కౌరవ శిబిరములును, పాండవ స్కంధావారమును విధి వశమున వనిలావశేషము లయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు కృప కృతవర్మలు అశ్వత్థామయు, అందు పాండవులైదుగురు కృష్ణ సాత్యకు లిరువురును, భవత్సుతుడైన యుయుత్సుడును శేషించిరి. ఇట్లు పదునెనిమిది యక్షౌహిణులు నిశ్శేషము లయ్యెను- అని సంజయుని వలన విని ధృతరాష్ట్రుడు మూర్ఛిల్లెను. విదురుడు వివశుడై యొఱగెను. గాంధారియు కోడండ్రును భూమిపై బడిపోయిరి. తక్కిన చుట్టములును మొగములు మొగుడగా చిత్రగత రూపముల వలె నిశ్చేష్టులైరి. సంజయుని ప్రయత్నమున నందరు క్రమముగా తేరుకొనిరి.

అపుడు మేను కంపింప ధృతరాష్ట్రుడు నలుదిక్కుల మోము దిప్పి విదురు నుద్దేశించి, 'పుత్రహీనుడను, అనాథుడను అనుట తెలిసినది. తమ్ముడా! నీవే నాకు గతి' యనుచు మరల మూర్ఛాతిశయమున పరవశుడయ్యెను. సంజయుడును, వనితాజనమును చన్నీరు మొగమున చిలుకరించి, వీవనలు వీచి కొంతసేపునకు సేద దేర్పగా కూర్చొని ఆ కురువిభుడు 'కుంభ నిక్షిప్త భుజంగము' విధమున నిశ్వసించుచు ఊరకుండెను. అది చూచి కౌరవకాంతలును సంజయుడును రోదనము చేసిరి.

అనఘు వశముగాదు మనసు గోడండ్ర మీ
వదినెఁ జుట్టములను సదనములనుఁ
బుచ్చుమనియెఁ బలుకు లచ్చుపాటడఁచు గ
ద్గదిక దైన్యమెసగ విదురు తోడ. -శల్య. I-11

భానుమతీదేవి మున్నగు నతని కోడండ్రను, గాంధారియు, బంధువులును తీవ్రముగ నేడ్చుచుండిరి. అది అతనికి అసహ్యమైనది. ఉత్తమ నాయకుడు కావున ధృతరాష్ట్రుడు పుత్ర మరణవార్త విన్నంతనే పెడబొబ్బలు పెట్టలేదు. స్తంభ ప్రళయ రోమాంచ స్వేద వైవర్ణ్యాశ్రువులను సాత్త్వికభావములచేతనే అతని శోకము వ్యక్తమగుచు వచ్చుచున్నది. స్త్రీలందరు ఒక్కపెట్టున గొల్లున ఏడ్చుసరికి అతని హృదయ వేదన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిక్కిలి ఉద్దీప్తము కాదొడగినది. కావున వారి శోకమునకు తాళలేక వారిని పరోక్షమునకు కొనిపొమ్మని దైన్యగద్గద స్వరమున విదురునితో చెప్పెను. విదురుడు మెలకువతో సూచింప స్త్రీలు ఆంబికేయుని స్థితిని గమనించి సదనమునకు వెడలిపోయిరి.

సంజయుడు మాత్రము అచటనే ఏడ్చుచుండెను. ఆ రాజు ఏది గతియని దిక్కుతోచక దుఃఖాతిశయమున చేతులు విదిల్చి, సూతనందనుని దిక్కు మొగమునుంచి.-

చావరు నొవ్వరు పాండవు
లేవురునని నీవు చెప్ప నిప్పలుకులు దుః
ఖావేశకరములై చే
తోవృత్తి దహింపఁజొచ్చె దుర్భరభంగిన్. -శల్య. I-14.

చీకురాజు 'కుంభగత భుజంగంబు చందంబున నిశ్వసించుచున్నాడ'నుట ఇటకు అన్వయమగును. పామువలె బుసకొట్టుటయేకాక పాండవుల యెడ విషముకూడ క్రక్కుచున్నాడనుట పై పద్యమందలి వైఖరి వలన తెలియుచున్నది. ధృతరాష్ట్రుని ద్వేషాసూయా క్రోధ దూషితమైన శోకోద్వేగ మానసమున కిది అద్దము పట్టినట్లున్నది. ఈ కంద మాతని శీలచిత్రణమునకు మూలకందము.

తరువాత, తనయులందరు మరణించిరని విని హృదయము ఖండ ఖండములు గాక యుండుట చూడ అది వజ్రమయమై యుండనోపు నని వితర్కించి ఆత్మ నిందాత్మకమైన నిర్వేదమును, మోహమును ప్రకటించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధను నుద్దేశించి-

ఇటు రమ్ము నన్నుఁ గౌగిటఁ జేర్పు కొడుక! మీ
యమ్మ నూరార్ప రావయ్య! వృద్ధు
లగు మమ్ము విడుచుట దగునె! యేగతిఁ బోవు
వారము సెప్పుము కౌరవేంద్ర!
అంధత్వ వికలుల నరయక యిట్లుపే
క్షించితి నామీద గృపయుఁ బ్రియము
నెక్కడఁ బోయె! భూమీశులు గొలువంగ
నుండు దీ వట్లొంటి నున్న వాఁడ

వధికబల దుర్నివారుండవైన నీకుఁ
బాండుపుత్రులచేత నప్పాటఁ జావు
వచ్చె నిచ్చలు భక్తిమై వచ్చి కొలిచి
గారవింప నింకెవ్వరు గలరు నాకు? -శల్య. I-18

అని ధృతరాష్ట్రుడు అతి దయనీయముగ విలపించెను.

ఈ పద్యమున ప్రధానముగా వ్యక్తములగు భావములు దైన్య వాత్సల్యములు, విషాద మోహములు. వాత్సల్యముతోబాటు దుర్యోధనుని పురావైభవ స్మరణము, వార్ధక్యము కూడ ధృతరాష్ట్రుని శోకోద్దీప్తికి తోడ్పడుచున్నవి.

భీష్మ ద్రోణులు, కృపాశ్వత్థామలు, దృష్టద్యుమ్నజావ్యాపారుడైన కర్ణుడును, బాహువిద్యా పారీణుడగు శల్యుడైనను పాండవుల నైదుగురను గెలువ సమర్థులమని యుద్ధ విషయము ప్రసక్తమైనపుడు తండ్రి ముందు ప్రగల్భములాడి అతనిని ఓదార్చువాడట దుర్యోధనుడు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని యూరడిల్లఁ బలికిన
విని భవదీయానివార్య విక్రమమునఁ బాం
డునరేంద్రసుతులు దెగుదుర
యని తలచితి, నీవె తెగితె! యవ్వీరులచేన్. -శల్య. I-23.

పై సాంత్వన వాక్యములవలన ఆంబికేయుడు ధైర్యము దెచ్చుకొని పుత్రుని అనివార్య విక్రమమున విశ్వాసము కలవాడై పాండవులే తెగుదురని నమ్మియుండెను. దీనికి విపరీతము జరిగి ఆశలు అడియాసలైనవి. శాశ్వత విషాదము దాపురించినది కాన అప్పటి మాటలు స్మరించి పొక్కుచున్నాడు.

అమరనదీతనయుఁడు సిం
హము గాక నరుండె, పార్థుఁ డట్టి మహాత్మున్
సమయించె నట్లు జంబుక
సముని శిఖండిఁ గొని విధి కసాధ్యము గలదే. -శల్య. I-24.

తన కుమారుడు పరాక్రమ లోపమువలన గాక విధి వైపరీత్యము వలననే పరాజితుడయ్యెనని తలచి, శిఖండిచే భీష్ముడు కూలుట నక్కచే సింహము చచ్చినట్లున్నదని నిర్విణ్ణుడయ్యెను.

అస్త్రాచార్యుడైన ద్రోణుని యంతటి యోధాగ్రేసరుడు మరి యొకడు లేడు. అతడును చచ్చెనని నిట్టూర్చెను. ప్రత్యర్థియే లేని సింధురాజు దొరగాని వానిచే మడిసెనని పెదవి విరిచెను. అనివార్యులైన బాహ్లిక సోమదత్తులను శత్రువులు అవలీలగా సమయించిరి. ఇది యంతయు దైవ దుర్విలాసమని చింతించెను.

దుర్యోధనుడు యుద్ధమున నమ్ముకొన్నవారలలో భూరిశ్రవుడు సుప్రసిద్ధుడు ఇతని హస్తమును సాత్యకి త్రుంచివేసెను. ఇట్టి దుర్దశనేమందునని ఆంబికేయుడు వికల మనస్కుఁ డయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నచ్చిన కర్ణ విక్రమమునం బరవీరులయం దొకండునుం
జచ్చుట లేదు, దుర్దమము శల్యు భుజావిభవంబు, లోకముల్
మెచ్చినయట్టి దందు నొక మేలు వినంబడ, దమ్మహాత్ములన్
ముచ్చుల జంపినట్టులు పరుల్ దెగటార్చిరి దైవమిచ్చినన్.

-శల్య. I-27

కర్ణ శల్యులు అతిలోక పరాక్రమము కలవారు. వీరి పరాక్రమము పాండవులను చంపుటలో విఫలమైనది. తుదికి వారే యుద్ధమునకు బలియైరి. ఇది ధృతరాష్ట్రునకు విస్మయము గొలిపినది. విధి వైపరీత్యముగ తోచినది.

కదిసి పవనజుడు బెట్టుగ
గద వేసిన, దొడలు విరిగి కయ్యపు నేలన్
మదమఱి పడినప్పుడు నీ
మది నేమని తలచితో కుమార! యెఱుంగన్. -శల్య. I-29

భీముని గదాఘాతమున తొడలు విరిగిన దుర్యోధనుడు కులిశధారాహతమైన పర్వతమువలె యుద్ధభూమిపై కూలిపోయెను. అతనితో బాటు అతని చతుఃసముద్ర ముద్రితమైన సామ్రాజ్య మంతయు కూలిపోయినది. అతి దారుణము దైవోపహతము శత్రువిజయోద్ఘోషమునైన ఆ చరమ క్షణము మహాభారత సంహితారచనోద్దేశమునకే ఫలశ్రుతి! అట్టి క్లిష్ట సమయమును స్మరించి ధృతరాష్ట్రుడు వాపోవుట మిక్కిలి సమంజసము. సంక్లిష్టము, మాత్సర్య దూషితము, అహంకార విమూఢము, బాధాగ్రస్తము అయిన దుర్యోధన సార్వభౌముని మానస సముద్రమున ఆ సమయమున రేగిన భావ తరంగముల లెక్కింప నెవరి తరము! అట్టి అతి దయనీయమైన పుత్రుని మరణాయాసమగ్నమైన దీన మానసమును గూర్చి ఊహింపలేని స్థితిలో తండ్రి పలికిన విషాదవాక్యమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తలపఁగ భాగ్యవంతుల కుదాత్తశుభం బగుఁగాక పుణ్యహీ
నుల కది గల్గనేర్చునె! తనూభవు లారడిఁబోయిరింకఁ గా
నలఁ జరియింపఁ బోవుటయ నా కుచితంబటుగాక చండినై
నిలిచితినేని మాటలనె నిచ్చలు భీముఁడు చూఁడుచుండడే.

-శల్య. I-31

ధృతరాష్ట్రు డిపుడు పుణ్యహీనుడైనాడు. పాండవులకు ఉదాత్త వైభవము సంప్రాప్తించినది. ఇతని నూర్వురు పుత్రులును యుద్ధభూమికి బలియైనారు. ఈ వినాశము భరింపలేక అరణ్యమునకు పోవుట ఉచిత మనుకొన్నాడు. ఇతడిట్లనుకొనుట తత్త్వ జ్ఞానము కలిగియుండుటవలన కాదు - భీముని పొడుపు మాటలకు భయపడి. వార్ధకమున తాను మొండికి తెగి పొట్టబోసికొనుటకై పాండవులకడ పడియుండినను ధర్మజాదులు తన కెట్టి లోటు రానీయరని అతనికి తెలియును. దుర్యోధనాదులు చిన్ననాటి నుండియు తమకు కలిగించు ఆపదలను భీముడు మెలకువతో నెదుర్కొనువాడు. సమయానుసారము ధృతరాష్ట్రుని కుటిలప్రవృత్తిని యెత్తిచూపి దూషించువాడు భీముని భుజబలము వలన తన పుత్రులకు ప్రమాదమున్నదని యెల్లవేళల ఈ ముసలిరాజు శంకించువాడు. ఆ శంక యథార్థమైనది. తాను దుర్యోధన దుశ్శాసనులను వధించినది గురుతు చేయుచు వాయుపుత్రుడెక్కడ తన దుష్కార్యముల నెత్తిచూపి, మొదలే పుండువలెనున్న తన మానసము మీద నెక్కడ కారము చల్లునోయని ధృతరాష్ట్రునికి అనుమానము. ఇట్లీతని హృదయము వ్రీడా భయ వితర్క విషాద నిర్వేదాదులకు తావలమైనది.

"మును విదురుండు సెప్పె నతిమూర్ఖ మనోగతియైన యీ సుయో
ధను చరితంబు గీ డఖిల ధాత్రి జనంబులకుం బొనర్చు నా
శన మని, దానిఁ గొంద ఱవిచారులు పాటిగఁ బట్టరైరి, నా
కును మది వారికెట్లటుల కుత్సితమయ్యె విధాత త్రిప్పునన్.

-శల్య. I-36

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంబికేయుడు దుర్యోధనుని ఛలమును భావించి, ధర్మవిదుడైన విదురుడు ద్యూతాది సందర్భములందు హితోక్తులు గరపినను దుష్ట చతుష్టయము పెడచెవిని బెట్టెననియు, దైవ వశమున తన బుద్ధియు వారలనే అనుసరించెననియు పశ్చాత్తాప పడెను. తాను దుర్యోధనాదుల ననుసరించిన తప్పును సూటిగా తనపై మోపుకొనక దైవముపై మోపు చున్నాడు ధృతరాష్ట్రుడు.

తన పుత్రుడు విధి వైపరీత్య కారణముగ పరాజితు డయ్యెనని పలికి, శల్యుని నాయకత్వమున గడచిన యుద్ధ క్రమమును విని-

మద మడగి యొక్కరుండును
గద చేకొని రాజరాజు కాల్నడ నెటవో
మది దలఁచి తొలఁగె నొకో! యా
పద లిట్టివి కలవె! మనుజపతులకు నెందున్? -శల్య. II-3

అని విషాదమగ్ను డయ్యెను.

దుర్గర్వమున కన్ను మిన్ను గానక సువిశాల భరత సామ్రాజ్యము నేలినవాడు దుర్యోధన చక్రవర్తి. అతడు కాలు కదిపిన చాలు-రాజరాజు ఎటు వెళ్లునో! ఏ వాహనము నధిష్ఠించునో! యని రథ గజ తురగాది వాహన సందోహము వాకిట వచ్చి నిలుచుండెడిది పాండవులపైనున్న ద్వేషముతో ప్రారంభించిన మహా యుద్ధమున చతురంగబలము నిశ్శేషము కాగా, మదమడగిన రాజరాజు కాలినడకన గమ్యము లేక పలాయన మంత్రము పఠింపవలసి వచ్చినది.

దుర్భరమైన ఇట్టి ఆపదలు రాజన్యుల కెందైన కలుగునా? యనుటలో ధృతరాష్ట్రుని యందలి అంతులేని దైన్య విషాదములు వ్యక్త మగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుత్రనాశ పరాజయ పరాభవ విభవనాశాది విభావములచే పొడ సూపిన ధృతరాష్ట్రుని శోకము స్తంభ ప్రళయ స్వేద వైవర్ణ్యాది సాత్త్విక భావములచేతను, విలాపాద్యనుభావముల చేతను వ్యక్తమై, నిర్వేద గ్లాన్యాలస్య స్మృత్యావేగ జడతా విషాద చింతా దైన్యాది సంచారులచే పుష్టమై కరుణరసముగా అభివ్యక్త మగుచున్నది.

దుర్యోధనుని అంత్యదశ

దిక్కులేనివాడై యుద్ధభూమి నుండి పలాయనము చెప్పిన దుర్యోధన సార్వభౌముడు ద్వైపాయన హ్రదమును సమీపించి ఇట్లు చింతింప దొడగెను:

......
...విదురుని మాటలు మది దలంచి-
అధికమతి నృపాలు ననుజుండు సెప్పె న
ట్లకట దానిఁ గొనన యనుచు శోక
తప్తచిత్తుఁడయ్యె, దైవ మెవ్వరి నెట్లు
చేయఁజాల దేమి సెప్పఁగలదు. -శల్య. II-5

శోకము ఎంతటి నృశంసునిలోనైన ఆత్మవిమర్శను పశ్చాత్తాపమును కలిగించి తద్గతమైన ఆర్ద్ర ప్రకృతిని వెలికి లాగును. దుర్యోధనుడు తన దైన్యస్థితికి వగచి, మహాజ్ఞానియైన విదురుని యుపదేశము పెడచెవిని బెట్టినందున ఇంతటి వినాశము దాపురించె గదా! యని పశ్చాత్తప్తు డయ్యెను. దైవమును స్మరించెను.

సంజయుడు ద్వైపాయన హ్రదము కడనున్న ధార్తరాష్ట్రుని గాంచుటకు వెళ్ళినప్పటి విషయమును ధృతరాష్ట్రున కిట్లు తెలిపెను:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతనిఁ గాంచితి నతఁ డశ్రులడర నడలు
చూడ్కి నా మోము చక్కఁగాఁ జూడకోర
వోవఁ జూచుచు దీనతఁ బొంది యునికి
గని మనంబున శోకంబు గదుర నేను. -శల్య. II-9

సంజయుని చూచుసరికి దుర్యోధనుని కంట నీరు గ్రమ్మినది. చక్రవర్తిగా నున్నప్పుడు చూపిన మొగమును ఈ స్థితిలో చూపుటకు మనస్సొప్పలేదు కావున సంజయుని ఆతడు ఓరగా చూచెను. దీనివలన వ్రీడా దైన్యముల వలని ఆకార గోపనాత్మకమైన అవహిత్థ యను భావము ద్యోతకమగుచున్నది.

శోకాకులుడైన సంజయుడు పలుకు వెలువరింపలేక ఒక్కింత సేపు ఊరకుండెను. తర్వాత తాను వ్యాసుని దయవలన ప్రాణములు దక్కించుకొన్నట్లు అతనికి తెలియజేసెను. నిశ్చేష్టితుడై యుండిన కౌరవేశ్వరుడు కొంత తడవునకు తమవైపు బ్రతికియున్న వారెవరని ప్రశ్నించెను. కృప కృతవర్మాశ్వత్థామలు జీవించియున్నట్లాతడు తెలిపెను. దుర్యోధనుడు నిట్టూర్చుచు సంజయునిపై చేయివేసి, 'స్వపక్షమున నందరు మడిసిరి కావున యుద్ధమునుండి తొలగితిని. కౌంతేయుల చేజిక్కి వారొసగు కూడు తినలేను. ఇదివరకు అనుభవించిన సిరి చాలును. నావారినందరిని చంపిన పాండవులను చూడజాలను. ఈ మడుగున దాగి తనుపరి యెచటికైన నేగి పగదీర్చుకొందును' అని తండ్రికి తెలుపుమనెను.

దుర్యోధనుని అశ్వత్థామాదులు దర్శించుట

ఊరుభంగము పొందిన కురుసార్వభౌముని గాంచినంత కృప కృతవర్మాశ్వత్థామలకు శోకము పొంగి పొరలినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడు బెట్టిదంబగు గాలిచేఁ గూలిన
మహనీయ సార భూరుహము పోల్కి
బ్రబల కిరాతమార్గణములఁ ద్రెళ్ళిన
రాజిత వన్య వారణము మాడ్కిఁ
గల్పాంత వాయుసఖ స్ఫురణంబున
నివిరిపోయిన మహార్ణవము కరణిఁ
గాలపర్యయమునఁ దూలి మేదిని మీఁదఁ
బడిన పూర్ణేందుబింబంబు పగిది

ధరణిఁ బడియుండియును నొప్పు దఱుఁగకున్న
యన్నరేశ్వరుఁ గనుగొని యడలు నెడల
తోడ మేనులు దూలఁగఁ ద్రొట్రువడుచుఁ
జేరి యాతని చుట్టు నాసీనులైరి. -శల్య. II-369.

తొడలు విరిగిన రాజరాజు కృతవర్మాదుల శోకమునకు ఆలంబనము. పురావైభవ స్మరణము ఉద్దీపనము దుర్యోధనుని విభవనాశము కాల విపర్యయమునకు కూలిపోయిన సారభూరుహము, పూర్ణేందు బింబము మున్నగు నుపమానముల ద్వారా చక్కఁగ వ్యక్తము చేయబడినది. మహార్ణవ పూర్ణేందుబింబాదులు వాని స్వీయ దోషములవలన కాక కల్పాంతాగ్ని, కాల విపర్యయాదుల వలన వినాశము పొందె ననుటచే ఉపమేయమైన కురుసార్వభౌముడును ఆత్మదోషమువలన కాక దైవదుర్విలాసము వలననే వినాశము పొందెనని అశ్వత్థామాదులు భావించిరనుట స్పష్టము. ఫల పుష్ప పత్ర భరితమైన మహావృక్షము కూలిన వెంటనే వాడిపోక కొంతసేపటివరకు పచ్చగ నిగనిగలాడుచుండును. అట్లే ధరణిపై బడిపోయిన దుర్యోధన మహారాజుకూడ వారలకు ఒప్పు దరుగక కనిపించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేనులు దూలుట, తొ్ట్రుపడుట మున్నగునవి అనుభావములు. విషాద దైన్యావేగ స్మృత్యాదులు సంచారులు. వీని వలన కరుణము నిష్పన్నమగుచున్నది.

అశ్వత్థామ ఇట్లు విలపించెను:

అక్కట! యెప్డుఁ బల్వురు ధరాధిపతుల్ గొలువంగ నుండు నీ
వొక్కరుఁ డున్నవాఁడవు, మహోన్నతపీఠ మలంకరించు నిన్
దెక్కలిఁ దాఁకి ధాత యిలఁ ద్రెళ్ళెడునట్లుగ జేసె, నీ బలం
బెక్కడఁ బోయె! సైన్యపతు లేరొకో! యిక్కడ రారు భూవరా!
-శల్య. II-401.

మహోన్నత పీఠ మలంకరించుట, ధరాధిపులు చుట్టుజేరి కొలుచుట, ఛత్ర చామరముల సేవలు గొనుట సార్వభౌమ లక్షణములు-చతురంగ బలములు కనుసన్నల మెలగుట, సేనానుల రాకపోకలు, *చక్రవర్తి ఎటు కదలిన నటు వెల్లగొడుగుల సందడి సార్వభౌమత్వము నందలి చలనధర్మమును కన్నులకు గట్టునట్లు చేయు వర్ణనలు. దీనికంతయు దూరమై ధూళి ద్రుంగితివి గదా! యని యశ్వత్థామ శోకించుటతో దుర్యోధనుని పురావైభవ స్మరణమంతయు కరుణమునకు ఉద్దీపన మగుచున్నది.

ఇట్లు విలపించు ద్రౌణిని గని కురువిభుడు కన్నుగవ నశ్రువులు రాల కరపుటముల దుడిచికొనుచు డగ్గుత్తికను సవరించుకొనెను. సుఖ దుఃఖములు పర్యాయమున ప్రాప్తించుట సృష్టి స్వభావము. పురుషుడిది తెలియవలెను. ఆపత్సముద్రమున మునిగియు ఉత్సాహ మెడలక బంధు మిత్ర పుత్రవర్గము భండనమున ప్రాణములు కోల్పోవగా తానొక్కడు బ్రతికి బయటపడుట తగదనెను. బాహు వీర్యమున, మహిత ధైర్యమున

* శల్య. II-402

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శత్రువులు సంగరము చేయజాలక తనను వంచించినది తెలిపి ప్రాణముతో తాను కృపాచార్యాదులను గాంచుట భాగ్యమనెను. విధివిలాసము ఇట్లున్నదని నిర్విణ్ణుడై వారలతో వగవ వలదని చెప్పెను.

ద్వైపాయన హ్రదమున తాను పొంచియున్నది మొదలు అధర్మ పద్ధతిని భీముడు తనను గదాయుద్ధమున కూలనేసి తలను కాలదన్ను వరకు జరిగిన వృత్తాంతము వారికి వివరించెను.

భీముడొనర్చిన దారుణ కృత్యము వినినంతనే శోకోద్విగ్నుడైన అశ్వత్థామయందు శత్రువుల విషయమై ద్వేషాసూయలు పొంగి పొరలినవి. మొగము జేవురింప పెదవి గరచుచు, ద్రోణుని, రాజరాజును పాపవిధిని తెగటార్చినందులకు పాండుసూనులను ఘోరాస్త్ర వహ్నిచే దహించి వేతునని క్రోధోద్రేకమున దుర్యోధనుని యెదుట నాతడు ప్రతిజ్ఞ చేసెను.

ఈ ఘట్టాంతమున కరుణమును రౌద్ర మాచ్ఛాదించినది.

సౌప్తిక వధ

పాండవ శిబిరములపై బడి ప్రతీకారము తీర్చుకొనబోవుచు కృప కృతవర్మాశ్వత్థామలు సాయంకాలమున నొక వృక్షము క్రింద నాసీనులైరి.

వారి ముఖమండలములతో వారిజములు
మొగిడె, శోకతమంబుతో నిగిడెఁ దిమిర
పటలి, బహు విచారములతోఁ బరగఁ జొచ్చె
భూత బేతాళ గణములు భూపవర్య! —సౌప్తిక. I-13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు సహోక్తి సహకారమున సాయంప్రకృతి దృశ్యములు కథా సన్నివేశమునకు అనుగుణముగా మలచబడినవి. ముఖ మండలములు మొగుడుట వైవర్ణ్యమను సాత్త్వికభావము. దీనివలన వారిని క్రమ్మకొన్న చింతా విషాదాదులు సూచింపబడినవి. రాత్రులందు అమంగళమునకు, రౌద్ర బీభత్స భయానకములకు ప్రతీకలగు భూత బేతాళ గణములు సంచరించుట ప్రసిద్ధము. 'బహు విచారములతో భూత బేతాళ గణములు పరగఁజొచ్చె' ననుటచే రథిక త్రయ క్రూర మానసిక స్థితియు, అశ్వత్థామచే ముందు నిర్వహింపబడు రౌద్ర బీభత్స భయానక కృత్యములును సూచింపబడినవి.

కృప కృతవర్మలతో కూడి అశ్వత్థామ పాండవ శిబిరములందా రాత్రి ప్రవేశించి, అందు సుప్తులైయున్న ధృష్టద్యుమ్నాది పాంచాలురను ఉపపాండవులను, గజాశ్వాదులను ఖండ ఖండములుగ నరికి, శిబిరములను బీభత్సము పాలుజేసి, దుర్యోధనుని కడకేతెంచి -

రక్త సంసిక్తమైన ధరాతలమున
నార్తిఁ బొరలుచు నూర్పులందంద సంద
డింప జీవంబు వెడల నుంకింపఁ జేష్ట
లొయ్యనొయ్యన యడగంగ నున్న యధిపు. -సౌప్తి. -I-213

జూచెను.

సౌప్తిక వధము నిర్వర్తించుటకు పూర్వము ఈ ముగ్గురు రథికులును దుర్యోధనుని దర్శించియుండిరి. అప్పుడాతడు 'ధరణి గూలియు నొప్పు దరుగనివాడై' యుండెను. ఇపుడాస్థితి మారినది. విరిగిన తొడల వలన రక్తము స్రవించి భూమియంతయు తడిసినది. బాధను సహింపలేక దానిపైబడి అటునిటు పొరలుచున్నాడు. ఊర్పుల సవ్వడి వినిపించు

18)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నది. దేహమునుండి జీవము వెడల నుంకించుచున్నడి. చేష్టలుడిగి జడరూపము పొందనున్నాడు. ఇట్టి మరణాయాసమున చిక్కిన సార్వభౌముని వారలిపుడు దర్శింపవలసి వచ్చినది.

ఊరుభంగమై మరణోన్ముఖుడైన దుర్యోధనుడు అశ్వత్థామాదుల శోకమునకు విభావము. రక్తసిక్త ధరాతలము ఉద్దీపనము. పొరలుట, ఊర్పులందంద సందడించుట, మెల్లమెల్లగా చేష్టలు దక్కుట దుర్యోధనుని తీవ్రాయాసమును సూచించు అనుభావములు. ఇవి వారి శోకోద్దీప్తికి కారణమైనవి.

మహాస్రగ్ధర :

"కని శోకం బాత్మలం దగ్గలముగ రథముల్ గ్రక్కునన్ డిగ్గి భూమిన్
ధనువుల్ వోవైచి బాష్పోద్గమము నొదువు వక్త్రింబులన్ విప్రలాపం
బును దైన్యం బావహిల్లం బొరలుచుఁ బొరి నా భూవిభున్ శాంతదృష్టిం
గనుఁగొంచుం జేరి కేలంగముపయి నిడుచుం గౌగిటం జేర్చు కొంచుః. -సౌప్తిక. I-214.

ఇందలి చర్య లన్నియు అశ్వత్థామాదుల హృదయముల నుండి తరుముకొని వచ్చు శోకమును వ్యక్తీకరించు అనుభావములు. గ్రక్కున డిగ్గుట ఆవేగౌత్సుక్యములకు సూచన. ధనువులు పడవేయుటవలన అనేకములగు ఉగ్రాస్త్రములుండియు, అతిరథ మహారథులుండియు రాజరాజును కాపాడుటలో విఫలమగుటయు, నిర్వేదమును వ్యక్తమగుచున్నవి. బాష్పోద్గమము అశ్రువను సాత్త్వికభావము. ప్రవిలాపములు సేయుట, పొరలుట విషాద మోహ శ్రమ గ్లాన్యాదులు. 'శాంత దృష్టితో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జూచుట' క్రోధోపశమమునకు, దైన్య నిర్వేదాదులకు చిహ్నము. కౌగిట జేర్చుట ప్రేమ వాత్సల్య సాంత్వనముల వ్యక్తీకరణము

విషాదముననున్న రథికత్రయము అవసాన దశలోనున్న నృపతి పుంగవుని చుట్టుముగి,'సమస్త ధరణీచక్రము భవదుదార మహాజ్ఞకు లోను జేసి తుదికి దీనత్వమునకు భాజనమైతివి. విధాతకు దుష్కరమైనది లేదు గదా! కౌరవనాయకా! మమ్ము గుర్తింపవే!' యని విలపించెను.

వీరి పలుకులు విని భూవిభుడు కన్ను విప్పెను. అతని గాంచి అశ్వత్థామ ఇంకను ఇట్లు విలపించెను:

సీరి యనారతంబుఁ దన శిష్యులలోపల నెల్ల నిన్ను దు
ర్వార పరాక్రమాఢ్యుఁడని వర్ణనసేయుట గేలిచేసి యా
మారుతికిన్ జయం బొసగె మాలవిధాతృఁడు వాని గెల్పుకో
లేరికి సమ్మతంబగునె! యట్టిది దీనను పెంపు గల్గునే!

సౌప్తిక. I-219.

బలరాముడు తన శిష్యులందరిలో గదాయుద్ధమున దుర్యోధనుడే మేటియని ప్రశంసించియుండెను. ఇది కాదని నీచుడగు విధాత భీమునకు జయమొసగెను - అని గురుపుత్రుడు దైవోపాలంభము చేసెను.

యుద్ధనీతికి విరుద్ధముగ తొడలు కూల్చి అధర్మ మార్గమున విజయము సాధించుట శిష్ట సమ్మతము కాదనియు, దీనివలన వారికి కీర్తి దక్కదనియు పాండవ పక్షమును దూషించెను.

కురురాజు బాహుబల పరాక్రమములే అర్జునుని బెదిరించి, కేశవుని కలచి అధర్మవృత్తికి చొరుడని పంచెను. కృష్ణార్జునులంతటి యోధులే అతని పరాక్రమమునకు జడిసిరి కావున ఇది కౌరవనాయకుని కీర్తికి వన్నె బెట్టుటయే యని అతని తాత్పర్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గదచే తొడలు కూల్చుటను, కాల శిరము దన్నుటను దేవతలు చూచిరి కావున పాండవుల అధర్మ ప్రవృత్తి, దుర్యోధనుని ధర్మ ప్రవృత్తి స్వర్గమునకు ప్రాకినదని ప్రశంసించి ద్రోణపుత్రుడు విషణ్ణు డయ్యెను.

ధర్మజుడు పరమ ధార్మికుడని శత్రువుల చేతను మెప్పు వడసిన వాడు. భీముడు ధర్మము వీడి ఊరుభంగము సేయుటయే కాక నిర్లక్ష్యముగా ఎడమ కాల చక్రవర్తి శిరమును దన్నెను. ధర్మజు డీ తప్పునకు తమ్ముని దండింపక మౌనము పూనెను. పైకి ధార్మికుడుఁగా కనిపించినను ధర్మసూనుడు 'అంతర్మద దుష్టుడు' అని దూషించి ద్రోణ సుతుడు క్రోధోద్వేగమును వెలిబుచ్చెను.

కుడువఁగఁ గట్ట బంధులకుఁ గోటి విధంబులఁ బెట్ట, జన్నము
ల్నడుప, ననేక ధర్మవిధులం బొగడొందఁగఁ జాలునట్టి యె
క్కుడు సిరి యిచ్చి, పేర్మి నొక కొండగ మన్చిన నీవు సావఁగా
నొడలిటు లోమితిం గురుకులోత్తమ! యేనొక సేవకుండనే!

-సౌప్తిక. I-324

తన ఔన్నత్యమునకు సర్వవిధముల కారణమైన రాజరాజు వదాన్యతను స్మరించి అశ్వత్థామ ఇంకను నిట్లు విలపించెను:

ద్రోణాచార్యుడు అస్త్రవిద్యయందు అప్రతిము డనిపించుకొన్నను మొదట మిక్కిలి దారిద్ర్యము ననుభవించి యుండెను. బాల్యసఖుడైన ద్రుపద మహారాజును ఆశ్రయించియైన పొట్ట బోసికొందమని గంపెడాశతో వెళ్లి యతనిచే అవమానింపబడెను. తర్వాత పాండుపుత్రులకు ధార్త రాష్ట్రులకు గురువై, దుర్యోధనుని పక్షమున నిలిచి దివ్య వైభవము ననుభవించెను. అశ్వత్థామయు రాకుమారులతోబాటు విద్య నభ్యసించి దుర్యోధనునకు సన్నిహితుడయ్యెను. తిన తిండిలేనివాడు కురునృపతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాపకమున ధన ధాన్య సమృద్ధి కలవాడగుటయే కాక స్వీయ బంధు వర్గమును కూడ పోషింపగలిగెను. యజ్ఞ యాగముల నాచరింప నవసర మగు సిరి సంపదల పొందెను. అణువంతవాడు కొండంతవా డయ్యెను. కావుననే గురుపుత్రుడు కృతజ్ఞుడై, 'కురుకులోత్తముడు తనువు చాలించు చుండగా తాను ప్రాణములతో నుండుట సేవాధర్మ నిర్వహణము కాజాలద'ని తనను తాను నిందించుకొనెను.

అమృతంబు నింపు కర్ణములకు నొసఁగెడు
మాట లాకర్ణింపు మనుజనాథ!
శాత్రవ శిబిరంబు సౌప్తికవేళఁ బ్ర
వేశించి నీచుఁ గిల్బిషమయాత్ముఁ
దొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచితిఁ బశుమర
ణంబుగాఁ, దదనంతరంబ కవిసి
వాని బంధులనెల్ల వరుస గీటడఁగించి
ద్రౌపదీసుతుల నందరను బొదివి

మిడుక మిడుకంగఁ జంపి, యప్పుడమి యెల్లఁ
దునియ పెంటగఁ గరి వాజి మనుజతతుల
నెల్ల నటికితిఁ బాండవు లేవురును ము
రారియును సాత్యకియును నా బారిఁబడరు.

-సౌప్తిక. I-229.

అని తాను చేసిన ఘోర సాహస కృత్యమును దుర్యోధనునకు వివరించి, 'ధర్మదూష్య సంగ్రామ విధంబుల జయము గల్గియు నది వారికి దక్కదయ్యె'నని, సౌప్తిక వధము నిర్వహించి సార్వభౌమునకు హర్షము కలిగించిన భాగ్యము తనకు దక్కినదని విన్నవించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుణ్యలోకమునకుఁ బోయిన యప్పుడు
ద్రోణు గాంచి నీకు ద్రోహియైన
జనవినింద్య చరితుఁ జంపె ధృష్టద్యుమ్ను
ననఘ! నీ తనూజుఁ డనుము తొలుత. -సౌప్తిక. I-227.

యని, తన మారుగా నమస్కరించి తన తండ్రిని కౌగిలించుకొనుమని స్వర్గముననున్న తండ్రియగు ద్రోణునకు దుర్యోధనుని వెంట వర్తమానము పంపెను.

ఈ మాటలకు ప్రియమంది, 'నీవును ఈ యోధవరులును శత్రువులను పరాభవించి నాకు ప్రియము గూర్చినట్టు భీష్మ ద్రోణులును కర్ణ శల్యులును కూర్చినవారు కారు మీరు కృతకృత్యులరు సుఖులై యుండు'డని అశ్వత్థామాదులను ప్రశంసించి, పునర్దర్శనంబు త్రిదివంబున నయ్యెడు గాక! వగపుమాని పొండని దుర్యోధనుడు ప్రాణములు విడిచెను. వారలా రాజును కౌగిలించుకొని ప్రదక్షిణము చేసి మరలి మరలి చూచుచు రథములెక్కి వెడలిపోయిరి

సౌప్తిక వధము : పాండవుల శోకము

అంత సూర్యోదయ మయ్యెను. భీమాది సోదరులును, కృష్ణ సాత్యకులును పరివేష్టించియున్న ధర్మజుని కడకు ధృష్టద్యుమ్నుని సారథి వచ్చి దండప్రణామము లొనర్చి, కృప కృతవర్మలు తోడురాగా అశ్వత్థామ నడిరేయి శిబిరముల ప్రవేశించి ధృష్టద్యుమ్నుని ద్రుంచి తత్సోదర తనయాది పాంచాలురను, చేది మాత్స్య ప్రభద్రకులను, శిఖండిని, ద్రౌపదేయులను, కరి తురగ నికరములను అన్యాయవిధిని రూపుమాపెనని తెలియజేసెను. యుధిష్ఠిరుడా ఘోరవార్త విని శోకవేగ సంతప్తుడై సొలసి వ్రాలగా సాత్యకి భీమసేనులు సంభ్రమమున కరతలముల బట్టిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంతసేపునకు సేదదేరి, 'ఎట్టివారికైనను శత్రువుల కార్య గతులు, ఉపాయములు తెలియరావు. పగవారల బంధు మిత్రామాత్య సహితముగ తెగటార్చితిని. విజయము గైకొని యిటకు వచ్చితిని. అట నా బలగము నెల్ల శత్రువులు ముట్టడించి అతి దారుణముగ హతమార్చిరి. జయము అస్థిరమైనది. పరాజయమే ధర్మజుని వరించినదని లోకమెల్ల తలంచు'నని ధర్మజుడు వాపోయెను.

లా నొకటి తలచిన దైవ మొకటి తలచినట్లైనది ధర్మజునకు. విజయము చేజిక్కినదని ఆనందముతో మైమరచి నిద్రించిన పాండవ వర్గమంతయు వినాశము పాలైనది. సాధించిన విజయలక్ష్మిని అనుభ వింపవలసిన పుత్రామాత్యాది సంఘమంతయు దుర్మరణమునకు గురి యయ్యెను. పైకి విజయము కనిపించియు పరాజయమే చేజిక్కినది. ధృష్టద్యుమ్నుడు మహాయోద్ధ. సంగ్రామమున ఆద్యంతము పాండవ సేనకు ఆధిపత్యము వహించినవాడు. మాత్స్యులు, పాంచాలులు ఆత్మ బంధువులని వేరే చెప్ప నవసరము లేదు. ఇన్నింటిని మించి ఆత్మ పుత్రులు ప్రతివింధ్యాది ద్రౌపదేయులు ఉపాంశువధ పాలైరి. కావున ఈ దుర్వార్త వినినంతనే శోకము భరింపలేక ధర్మసూనుడు మూర్ఛబడి పోయెను. తుదకు పరాజయము కలిగినటుల లోక మనుకొనునను మఱి యొక బాధయు అతని పీడించినది.

మహాస్రగ్ధర:

శరదంష్ట్రా భీషణంబై చటుల రిపుమృగ స్వైర విధ్వంసలీలా
స్ఫురణ శోభిల్లు రాధాసుతుఁడను పులి విస్ఫూర్జితంబున్
సహించెన్
వెరవున్ దర్పంబు గగ్గెన్, వికలరిపులచే వీఁటి బోయెం గుమారో
త్కర మింకేమందు నాపత్పరికలన ప్రమాదంబునన్
గాకయున్నే. -సౌప్తిక II-15

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరదష్టాగ్ని భీషణమైన కర్ణశార్దూల విజృంభణము ప్రతివింధ్యాది వీరుల దర్పోత్సాహ ప్రదర్శనమునకు విభావమగుట యుద్ధ వీరము. నిద్రితులగు వీరు మృత్యువు పాలబడుట ధర్మజుని శోకమునకు ఆలంబనము. వారల వీరకృత్య స్మరణము ఉద్దీపనము. విషాదావేగ చింతా దైన్య స్మృత్యాదులు సంచారులు. దీనిచే కరుణ మభివ్యక్తమగుచున్నది. మహోద్దామమైన కర్ణుని పరాక్రమము స్ఫురింపజేయుట కీ రూపకము ప్రయుక్తమైనది. కర్ణ శార్దూలము పాండవసేన యను లేళ్ల గుంపును నిర్లక్ష్యముగా తరిమికొట్టి హింసించుచుండినది. దీని ధాటికి తట్టుకొనలేక సైన్యము చెల్లాచెదరగుచుండెను. ప్రతివింధ్యాదులును లేళ్లవంటి వారే. రాధేయుని ముందు వారు బాలకులు. వారికి కర్ణుడను పులికి గల వాడి కోరలు లేవు. సుకుమారులు. అయినను అపూర్వ ధైర్యము ప్రదర్శించి కర్ణు నెదుర్కొనిరన్నచో వారల అతిలోక సాహస పరాక్రమములు వ్యక్తమగుచున్నవి. వీరమిందు కరుణమునకు పోషకము.

జనకుని లేమికిం గడు విషాదము నొందెడు కృష్ణ యిమ్మెయిం
దనయులు భ్రాతలుం దెగుట దా విని మూర్ఛమునుంగు నెమ్మనం
బును నవశంబు మేను నయి భూస్థలిఁ ద్రెళ్లకయున్నె త్రెళ్లదే
నిని బటు శోక వేగమున నిర్భరవేదనఁ జెందకుండునే.

-సౌప్తిక. II-18

మున్నిట్టి తెఱఁగు శోకం
బెన్నడు దాననుభవించి యెఱుగ దకట! నేఁ
డన్నెలత యలత పెల్లున
నెన్ని యవస్థలకు వచ్చి యెట్లయ్యెడినో! -సౌప్తి. II-19

యుద్ధమున ద్రుపదమహారాజు మృతుడయ్యెను అతనికై ద్రౌపది ఇదివరకే ఎంతగానో శోకించుచున్నది. ఇపుడు శ్రుతసేనాదిపుత్రులు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధృష్టద్యుమ్నాది భ్రాతలు నిద్రితులై యున్నవేళ అశ్వత్థామ ఖడ్గమునకు ఆహుతియైరి వీరలు యుద్ధమున మరణించినచో వేరుగా నుండెడిది. విజయలక్ష్మి వరించువరకును వీరందరు క్షేమముగా నున్నారు. యుద్ధానంతరము వీరు మరణము పాలబడుదురని కలలోనైన నెవ్వరు తలచి యుండరు. ఈ దుర్వార్త విని పాంచాలి తప్పక మూర్ఛిల్లును. భూమిపై అవశయై కూలిపోవును. అట్లుకాకున్న శోకవేగమున భరింప నశక్యమైన వేదన ననుభవించును. 'ఎట్లయ్యెడునో!' అనుటలో ప్రాణాపాయాదులను ధ్వనించుచున్నవి.

ధర్మజు డిట్లు ద్రౌపదిశోకమును భావించి తాను పరివారమును రక్షించుటలో వివశమైనందులకు చింతాగ్రస్తుడయ్యెను. పాంచాలి ఇది వరకు పుత్రశోకము నెరుగదు కావున ఇది ఆమె నెంత ప్రమాదమున కీడ్చునోయని భయపడెను. ఆ పుత్రులైనను సామాన్యులు కారు వారు 'ద్రోణాచార్యాగ్ని'ని చల్లార్చినవారు! భీష్మవారాశిని కలత పెట్టినవారు! తనకు కలిగిన బాధకంటె తన ప్రియకు కలిగిన ఆపద అతనికి ఎక్కుడు శోకము గూర్చినది.

ద్రౌపది ఆ సమయమున అచట లేదు. ద్రుపద విరాట పత్నులను ఓదార్ప బయలుదేరి ఆమె అప్పటికి మత్స్యనగరము చేరుకొనియుండెను. ద్రుపద మత్స్యపతుల పక్షీయులగు స్త్రీలను తోడ్కొని రమ్మని ధర్మసూనుడు నకులుని పంపెను.

తమ్ములును, కృష్ణ సాత్యకులును అడలుచు తనను పొదవికొని రాగా ధర్మరాజు శిబిరములను చేరుకొనెను. అందలి జనమంతయు అతని చుట్టుముట్టి శోకించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాస్రగ్ధర :

"స్ఫురదశ్వత్థామ చంచద్భుజలసదసి విస్ఫూర్జితక్రూరధారా
పరికృత్తావ్యక్త గాత్రప్రకరుల సఖులన్ బంధులన్ బుత్రులందాఁ
గరుణం బుప్పొంగ నార్తిం గనుఁగొని వికలాంగత్వముం బొంది
మూర్ఛా
పరతంత్రుండై ధరిత్రిం బడినఁ బడిరి తద్భ్రాతలుం గేశ
వుండున్." -సౌప్తి. II-21.

'స్ఫురదశ్వత్థామ...ప్రకరుల...'అను ఓజోబంధము, అందలి మహాప్రాణ ద్విత్వాక్షరములు రౌద్రాభివ్యక్తికి సహకరించునవి. 'మూర్ఛా గతులగుట' ఉత్కట శోకమును వ్యక్తీకరించు అనుభావము. గ్లాన్యావేగ ప్రళయాపస్మారాదులు దీనిచే వ్యక్తమగును.

రౌద్రమూర్తియైన అశ్వత్థామ ఖండించివేసిన పాండవుల ఆప్త వర్గము పీనుగుపెంటలై చిందరవందర పడియుండెను. ఆ దారుణ బీభత్స దృశ్యమును చూచినంతనే భరింపలేక ధర్మజుడు కుప్పయై కూలి పోయెను. అది గాంచి అతని తమ్ములును శ్రీకృష్ణుడును మూర్ఛితులై భూమిపై నొరిగిరి.

కేశవుడు మూర్ఛితుడైన సన్నివేశము మరియొకటి కనిపింపదు అతడెప్పుడును శోకగ్రస్తులైన పాండవుల నోదార్చుటయే కాననగును. పాండవ పక్షము వహించి వారల విజయమున కాతడు హేతువయ్యెను. అంతులేని కష్టనిష్ఠురముల కోర్చి సంపాదించిన సామ్రాజ్యమును అనుభవింప పుత్రరత్న మొక్కడును మిగులలేదు. పాండవుల సన్నిహితు లందరు ఊహింపని విధమున హతులై పోగా వారలకు శాశ్వతమైన మనో వేదన మాత్రము మిగిలినది. విజయము వమ్మైనట్లైనది. ఇది మనస్సున మెదలినంతనే విషాద నిర్వేద జడతాదులు క్రమ్ముకొని శ్రీకృష్ణుడును మూర్ఛాగతుడయ్యెను.

సాత్యకి ప్రయత్నమున వారందరును మూర్ఛనుండి తేరుకొనిరి. ధర్మజుడు వెడవెడ దెలిసియు, మాటిమాటికి కలుగు నడలున మన ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునుగ వెగడొంది, నందనుల తనువులపై బాష్పాంబుధార లొలుకగా పలవించుచుండెను. కృష్ణార్జునాదులు సముచిత భాషణముల నతని నోదార్చిరి. కొంతసేపునకు ఆ విభుడు రోదనము దక్కి, పుత్రులకు బంధువులకు దహన సంస్కారము చేసి ఒకచో నాసీనుడై యుండెను.

ద్రౌపది ఉపప్లావ్యమున నకులునిచే సుత సోదర మరణవార్త విని-

అలఁత గదిరి నోరెండఁగఁ
బలవించుచుఁ దోడు తోడ బాష్పజలం బ
గ్గలమై క్రమ్మగ సొలయుచుఁ
దెలియుచు నాతనికి నడలు దీపింపంగన్. -సౌప్తి. II-25.

అరుగుదెంచి అంతంత ధర్మజుని గాంచి అధిక శోకాక్రాంతయై ఆక్రందన సేయ నకులుడు మెల్లగా నామెను రథమునుండి దింపెను. ఉచిత వాహనములనున్న వనితాజనమును దిగి ఆమె ననుసరించెను.

నోరెండుట, శ్రమ గ్లానులు, బాష్పములు సాత్త్వికభావము. పలవించుట అనుభావము. సొలయుచు, తెలియుచు అనునవి ఒకదానివెంట నొకటి వచ్చు మూర్ఛాప్రబోధములు. విషాద దైన్యాదులును చోటు చేసికొన్నవి.

'పెనుమంచున చెలువేదిన వనజంబును బోలె' అశ్రుపరీతాననము చెలువుదప్పు, కొడుకులకై పనవుచు, చరణములు తొట్రువడ కొన్ని యడుగులు వేసి వసుధాతలమున వ్రాలినది పాంచాలి. భీముడు వేగమున వచ్చి, ద్రుపదనందనను గ్రుచ్చియెత్తి ధర్మజుని కడకు తెచ్చెను. ఆయమ మహీపతి ఆననము నాలోకించి, దైవ మానుషములు అనుకూలించుటచే నతనికి సామ్రాజ్య లాభము కలుగుటను గూర్చి చెప్పినది.

కలిమికి నొప్పుగాఁగ బలగంబయి నీకడ నా తనూభవుల్
మెలగఁగఁ జూడ గానన యమేయ భుజాబలశాలి విక్రమో
జ్జ్వలుఁడు సుభద్రపట్టియును వమ్మయిపోయె, ననూన భోగముల్
గలిగెన యేనియున్ మఱవఁగా వశమే మనకా కుమారులన్.
-సౌప్తి. II-29.

అని విలపించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభవము నశించి అడవుల పాలైనప్పుడు అభిమన్యుడు మున్నగు పాండవ కుమారులు భోగ భాగ్యములు లేక దైన్య జీవనము గడపవలసి వచ్చెను. సామ్రాజ్య లాభమునకై దాయాదులతో పోరిన విక్రమోజ్జ్వలు డగు అభిమన్యుని యుద్ధము పొట్టబెట్టుకొన్నది. యుద్ధానంతరము శ్రుత సేనాది ద్రౌపదేయులు దక్కిరి. సంతసించమనుకొన్నను అశ్వత్థామ ఖడ్గమునకు వారును బలియై పోయిరి. సామ్రాజ్య భోగములు కలిగిన వేళనో పుత్రులు లేరైరి. సార్వభౌముడైన ధర్మజునితోబాటు తన సుతులు రాచకార్యములు నిర్వహించుచుండగా కన్నులపండువుగా చూచు కొను భాగ్యమునకైన ఆ తల్లి నోచుకొనలేదు. కావుననే ఆమెలో విషాద చింతా నిర్వేదాదులు గూడు గట్టుకొన్నవి.

శోకభారమున తూలిపోయి భీమునిచే క్రుచ్చి యెత్తుకొని తేబడి నను, విజయానంతరము ధర్మజుని మొదటిసారిగా దర్శించుట వలన లబ్ధసామ్రాజ్యుడయిన అతని నభినందించి తర్వాత పుత్రవియోగమునకై వగచినది. వీరపుత్రియు వీరపత్నియు వీరప్రసవయునైన ఆమె రాజస ప్రకృతికి ఇది అనువుగా నున్నది.

అశ్వత్థామ యొనర్చిన క్రూరకర్మ చిత్తమును కలచివేయగా కోపోద్దీపితమానసయై-

అది యారని పెనుచిచ్చై
మదిఁ గాల్పఁ దొడంగె దీని మాన్ప నుపాయం
బు దలంప నొండు లేద
య్యదయుని ముట్టుకొని నామ మడచుట దక్కన్

-సౌప్తి. II-32.

అని ధర్మజునకు నొక్కి చెప్పినది. వాయుపుత్రుని బంపి, ఆ పాపాత్ముని సమయించి తద్గత సహజ శిరోమణిని తనకు తెచ్చియిచ్చినచో బ్రతుకుదుననియు, లేకున్న ప్రాయోపవేశమున ప్రాణములు కోల్పోదు ననియు ప్రతిజ్ఞ చేసినది.

ఇట శోకము వలన క్రోధము జనించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధ పర్యవసానము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీపర్వము

రౌద్రము యొక్క క్రూరక్రియ వలన కరుణము ఉదయించునని భరతముని నిర్వచనము. రౌద్రము మూర్తీభవించిన సౌప్తికపర్వానంతరము కరుణమునకు నిలయమైన స్త్రీపర్వము నిర్వహింపబడుట భరత లక్షణమునకు అనుకూలముగ నున్నది.

మహాభారతము సర్వ రస భావములకు నిధానము. ఏ యే పర్వములందు ఏ యే రస భావములు ప్రాధాన్యము వహించునో పర్వ సంగ్రహమున వ్యాసభగవానుడు వచించెను.

"స్త్రీపర్వ కరుణోదయమ్[1]"

అని స్త్రీపర్వము కరుణరస ప్రధాన మనుటను సూచించెను. స్త్రీపర్వమున కరుణమును పోషింపదలచియే సౌప్తిక పర్వాంతమున-

సురనికరానందకరా!
సురారి కాంతావిలాస శోభాపహరా !
కరుణాసక్త మనస్కా!

అనియు,

స్త్రీపర్వారంభమున-

శ్రీ సాంగత్యవిధాయి వి
కాసోల్లాసితకటాక్ష! కరుణామయమూర్తీ!

1. మహాభారతమ్. పుట-17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనియు కవిబ్రహ్మ హరిహరనాథుని సంబోధించి సూచ్యార్థ సూచన గావించినాడు.

పాండవులకు ఆనందము కలిగించుటకై కౌరవకాంతల విలాస శోభల నపహరించుట, పాండవులకు సంపత్సమృద్ధి కలిగించుట యను వస్తువుతో తాను సూచింపదలచిన విషయము సూచించి శబ్దసామ్యముచేత స్త్రీపర్వమున పోషింపదలచిన రసమును గూడ కవి వ్యంగ్యముగా దెలిపెను.[1]

కరుణోదయమైన ఈ పర్వమును గూర్చి వ్యాస మహర్షి ఇంకను ఇట్లు తెలిపియున్నాడు:

విలాపో వీరపత్నీనాం యత్రాతి కరుణః స్మృతః
క్రోధావేశః ప్రమోహశ్చ గాంధారీ ధృతరాష్ట్రయోః
ప్రణీతం సజ్జనమనో వైక్లబ్యాశ్రు ప్రవర్తనమ్.[2]

స్త్రీ పర్వమున ప్రధానమైనవి గాంధారీ ధృతరాష్ట్రుల శోక క్రోధ మోహములు. వీరపత్నుల విలాపముల రూపమున స్త్రీపర్వమున పోషింపబడిన కరుణము రెండు విధములు: 1. గాంధారీ ధృతరాష్ట్రుల క్రోధ మిశ్రిత శోకము వలన కలుగు దీప్త కరుణము. 2. వీరపత్నుల కేవల శోకము వలన కలుగు మధుర కరుణము.

భారత కథాపరిణామము వలన కలిగిన విషఫలమును అనుభవింపవలసిన గాంధారీ ధృతరాష్ట్రులు స్త్రీ పర్వమున ప్రధానవ్యక్తులు. ప్రథమాశ్వాసమున ధృతరాష్ట్రుని విలాపము, ద్వితీయాశ్వాసమున గాంధారీ

1. కవిబ్రహ్మ కరుణరసపోషణము : డా॥ పాటిబండ మాధవశర్మ: కృష్ణాపత్రిక - తేది. 24-5-'68

2. మహాభారతమ్ : పర్వ. సం ప. అధ్యా. II. 23.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విలాపము నిబంధింపబడినవి. ఈ యాశ్వాసమునకు ప్రాధాన్యము సూచించుటకే ఈ పర్వమునకు స్త్రీపర్వ మన్న నామకరణము కౌరవ కాంతలు ఎవరి శోకమును వారనుభవించుచుండగా గాంధారి తన శోకముతో కలిపి ఎల్లర శోకమును కూడ తానే యనుభవించుచుండును. సర్వ కాంతల శోకములు గాంధారియందు కేంద్రీకృతములై వారి వారి విలాపము లన్నియు గాంధారి ముఖముననే నిర్గతము లగుచుండును. వ్యాస మహర్షి గాంధారియందు ఆరోపించిన ఈ బాధ్యత ఆయన కావ్యశిల్ప ప్రౌఢిని చాటుచున్నది. శిల్పమున పారగుడగు తిక్కన ఆ మహర్షి తీర్పును చక్కగా అనువర్తించెను.

కావ్యము నాట్యాయమానమైనపుడే రస ప్రస్రవణము జరుగును. కావ్యార్థము కన్నులకు గట్టినట్లుండును కావున రసప్రవణుడైన తిక్కన ఇతిహాసమును నాటకీయముగ తీర్చెను. స్త్రీపర్వము నొక ఉత్సృష్టికాంకముగ నొనర్చెను.

ఉత్సృష్టికాంకమను రూపక భేదము కరుణరసప్రధానము. 'ఉత్క్రమణోన్ముఖమైన జీవితముగల స్త్రీలు ఉత్సృష్టికలు. శోకగ్రస్తలగు నిట్టి స్త్రీలు గల రూపక మిది. మహాభారతాది యుద్ధ జన్యమగు కరుణేతివృత్తము గలది, అనుశోచనపరాయణలగు స్త్రీల వాగ్యుద్ధ బహుళము, వధ బంధాదులు సంభవించుట వలన ఇష్టవియోగాదిజన్యమైన స్త్రీ విలాపములు గలది. నిత్యానిత్య వస్తు వివేకాత్మక నిర్వేదవాక్య బహుళము. భారతీవృత్తి ప్రధానము.'[1]

1. నాట్యదర్పణము. పుట. 130-131

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీపర్వ మిట్టిది. మహాభారతమును 'ప్రబంధ మండలి'గా భావించినచో స్త్రీపర్వము కరుణరస నిర్భరప్రబంధము. యుద్ధమున మరణించిన భర్తృ పుత్ర బంధుజనముల గూర్చి కురువంశనారీజనము కావించిన నానావిధ విలాపములు, శోకావిష్టలైనవారి రూప చేష్టాదులు ఇందు వర్ణితములు ఇట్టి విశేష దుఃఖసన్నివేశమును దర్శింపజేయుటకే తిక్కన ఈ పర్వమున విశేషవృత్తము లనేకము వాడియుండును.

ధృతరాష్ట్రుని శోకము

తరల:

ధరణినాయక! యట్లు పుత్రశతంబు వైరికులంబుచే
నిరవశేషత నొందుటన్ మహనీయ గౌరవహీనతం
బొరసి కొమ్మలు దున్న మ్రోడ్పడు భూరుహంబునుబోలె ని
ర్భర విపద్వికలాత్ముఁడై ధృతరాష్ట్రుఁ డుల్లము వెమ్మగన్.

-స్త్రీ. I-4.

ధృతరాష్ట్రుని వంశము మహావృక్షమువలె సువిశాలము. వృక్షము శాఖోపశాఖలుగ బహుముఖముల విప్పారి ఆకాశమునకు దూసికొని పోవును. పత్ర పుష్ప ఫలభరితమై సంపన్నమగును. భూత సంతతికి ఆశ్రయమగును భూభాగము నాక్రమించును. ధృతరాష్ట్రుని సంతతియు శతధా విస్తరించినది. నూర్గురు పుత్రులకు పుత్రులు. మరల వారికి పుత్రులు. వీరిని ఆశ్రయించి బ్రతుకువా రనేకులు. విశాలసామ్రాజ్యమును వారు స్వాయత్తము చేసికొనిరి. తుదికి మహాభారత యుద్ధమున వైరివర్గముచేత సపుత్ర శక్తి పరివారముగ హతులైరి. మహావృక్షము కూడ కుఠారముచే శాఖోపశాఖలు నరికివేయబడిన తరువాత కాండము మాత్రము మిగిలియుండును. శోభయంతయు తరిగిపోయి నిరాశ్రయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగును. ఆంబికేయుడును కాండమాత్రావశిష్టమైన తరుపునవలె పుత్రుల నందర కోల్పోయి ఒక్కడే మిగిలినాడు.

ఈ సార్వభౌముని దురంతమైన దైన్యమును కన్నులకు గట్టునట్లు చేయు ఉపమానము ఇంతకంటె మరియొకటి యుండదు.

చింతాభరమున మునిగి ఊరకయున్న ధృతరాష్ట్రుని గాంచి సంజయు డిట్లనెను:

'పదునెనిమిది యక్షౌహిణులు సమసె. పితామహ పితృ భ్రాతృ పుత్ర పౌత్ర సుహృత్సహాయులుం దెగిరి. అందు వగపునకు బనిగాని వారలు గలరే! ఏది కాలందిగా వగచెదు. అందరకు అగ్నికార్యము నిర్వర్తింపను, తగిన వారలకు తిలోదక ప్రదానములు సేయను పౌలి కలనికి వేంచేయుము.'

సంజయుడు బోధించిన ఈ కర్తవ్యము అసహజమైనది. తేలికగ నిర్వర్తింపదగినది కాదు పుత్రశోకము దుఃఖములన్నింటికంటెను మిన్న. పుత్రులకు ఔర్ధ్వదైహికక్రియలు సలుప ప్రేరేచిన ఈ పలుకులు ధృతరాష్ట్రుని శోకము నింకను ఉద్దీప్తమొనర్చెను. తత్ఫలముగ ఆ భూవల్లభుడు ధృతిహీనుడై 'చండపవన పతితంబగు పాదపము'వలె నేలగూలెను. పడియుండియు తల వ్రాల్చుకొనుచు నిట్లు వాగిలెను:

వసంత తిలకము:

హా పుత్రవర్గ మిటు లారడిఁబోవ దీప్త
వ్యాపార మేది మరివందుచు దీనవృత్తిం
బ్రాపించి యన్యుల కృపం బరికింప నింకే
నోపన్ భవంబెడలియుండగ జీవితోదన్. స్త్రీ. I-10.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొడుకులందరు నశింపగా దిక్కులేనివాడైనాడు ధృతరాష్ట్రుడు. వెలుగుచుండిన అతని జీవన దీపము ఒక్కసారిగా కొడిగట్టినది. దర్పము తొలగి దైన్యమావేశించినది. ఇంతవరకు భరతసామ్రాజ్యమంతయు కనుసన్నలలో మెలగుచుండినది. పరమ శత్రువులై తన బంధువర్గము నంతయు యుద్ధభూమికి బలివెట్టిన పాండుపుత్రులచే జిక్కి వారి దయకు పాత్రము కావలసిన గతి పట్టినది. లోకమున ఇంతకంటె దైన్యస్థితి మరి యొకటి యుండదు. కాన దేహము వికలము కాగా జీవముతో నుండలేనని విలపించెను.

'ఎఱకలు విరిగిన గరుడుని తెఱగున, తేజంబు సెడిన దినకరు గతి' బంధు వర్గమంతయు తెగి విభవము నశించి వెలవెలబోవు ధృతరాష్ట్రుడు తనది యొక బ్రతుకా యని నిట్టూర్చి నిర్వేదము వెలిబుచ్చెను. తదుపరి గత విషయములు స్మరించి ఇట్లు పశ్చాత్తప్తుడయ్యెను:

సంధికిఁ గృష్ణుండు సనుదెంచి పెక్కు భం
　　గులఁ జెప్ప భీష్ముండు గుంభజుండు
నట్లు హితార్థులై యంతయంతలు మాట
　　లాడిరి జామదగ్న్యాదులైన
మునివర్యు లవ్విధంబున నొత్తి చెప్పిరా
　　బుద్ధులన్నియు దుర్బుద్ధినగుట
బాటింపనైతి లోభమునఁ బాండునృపాలు
　　పాలు తత్సుతులకుఁ బంచియీని

నా కతంబునఁ బొలసిరి నందనులును
జెలులుఁ జుట్టంబులును సహాయులును ధైర్య
మెట్లు కలుగు వైదికములకెట్లు మనసు
గొలుపుఁ బ్రాణంబుతో నెట్లు నిలువవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనదు దుర్బుద్ధికారణముగ భీష్మాదులు హిత ముపదేశించినను ధృతరాష్ట్రునకు చెవి కెక్కలేదు. అతని లోభబుద్ధియే అతని సర్వనాశమునకు హేతువైనది. తాను చేతులార పెంచి పెద్దజేసిన పుత్రపౌత్రాదులకు తన చేతులమీదుగా పరలోకక్రియలు చేయవలసిన దుర్గతి పట్టినది. ముసలితనమున దేహము చాలించి పుత్రులచే వైభవముగా పితృకర్మలు చేయించుకొనవలసిన తల్లిదండ్రులు పుత్రనాశము కన్నులార జూచి, వారికి తిలోదకములొసగు మహాఘోరము నాచరింపవలసి వచ్చినది. అందుకే 'వైదికముల కెట్లు మనసు గొలుపు. ప్రాణంబులతో నెట్లు నిలువ వచ్చు'నని వాపోయెను.

సంజయుడు ఆంబికేయుని దుష్కృత్యములను వివరించి, తన్మూలమున దుఃఖము దాపురించినదని నిందించుచు వగవ వలదని నుడివెను. శోకము నాపుకొనలేక అతడు నేలబడి పొరలుచుండ విదురుడు వచ్చి, 'నీ సుతులు సంగ్రామకేళి సలిపి ఇంద్రుని కతిథులై చనిరి. దాన విద్యా తపోలబ్ధ మాననీయగతులు సమరానివర్తన మృతుల యరుగునట్టి గతులకు సాటిగావండ్రు బుధులు' కావున వారికై వగవ వలదని ఓదార్చెను.

యౌవనంబును రూపంబు జీవితంబు
ద్రవ్యసంచయములు ననిత్యములు గావె!
వీని హానికి వగ పవివేకమనుటఁ
బండితులు వగఁ గూరరు పౌరవేంద్ర! -స్త్రీ I-27

యని సృష్టితత్త్వమును తెలియజేసెను. ఇది విని ఆంబికేయుడు కొంత ధృతిగలవాడై 'నీ సుభాషితముల కతంబున శోకంబు డిందుపడియె. పండితులు ప్రియాప్రియ వస్తు వియోగ సంయోగంబుల వలన జనించు మానస దుఃఖంబుల నేమిటంజేసి పొరయకుందురది సెప్పు' మనుటయు నమ్మనుజపతి కతం డిట్లనియె:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక యింటిమండి వేరొక యింటి కరిగిన
విధమును వస్త్రంబు విడిచి యొండు
వస్త్రంబు గట్టిన వడువును నైయుండు
నొడలు దొఱంగి యొండొక్క యొడలు
గైకొంట నృప! విను కడవకు సారెపై
నమర మృత్తిక యిడునపుడు విరియు
టయు వెరవారలఁ బట్టగరాక చెడుటయు
వాని యెత్తుడు యెడ వ్రయ్యుటయును

నెత్తి యొకచోట దించిన నెడలుటయును
నెండి యవియుటయును నావమిడినఁ బగిలి
పోవుటయు వాడు జనులచేఁ బొలియుటయును
గలుగు గతి మేనికెట్లును గలుగుఁ జేటు. -త్రి.I-34

'అది యెట్లంటేని, గర్భధారణ వేళయందును, పిండావస్థ యందును, ప్రసూతి మాత్రంబునను, బాల్యంబునను, యౌవనంబునను, ప్రౌఢ సమయంబునను, వార్ధకమునను కర్మానురూపమగు నాశము శరీరమునకగు. ఇది కొలది యని యెఱుగరాదు. అట్లగుట తమ తమ సుకృత దుష్కృతముల తెఱువులబోయిన నీ తనయాదులవలని వగలఁబొగుల ప్రయోజనంబు లేదు. ప్రాజ్ఞులు వివేకమున సంసారము దుఃఖబహుళమని యెఱిగి, తద్రూపగహనంబు గడచి, శాశ్వతసుఖము వడయుదురు.'

ఈ తత్త్వ జ్ఞానోపదేశము వలన అంబికేయునకు జ్ఞాన జన్యమైన నిర్వేదము కలిగినది. అయినను ఈ నిర్వేదము ఎంతో కాలముండలేదు. ఆర్యులు జనన మరణాదుల వలని భయము నుజ్జగించి పరమ సుఖము పొందురు. పుత్రాది జ్ఞాతులకు ఔర్ధ్వదైహికములు చేయించి సుఖివి కమ్మని విదురుడు ఉపదేశించినంతనే, ఆ మాటలన్నియు పోవిడిచి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుదిని చెవి సూడినట్టిదయిన పుత్ర పరలోక క్రియా విషయమగు మాటకు శోకమతిశయిల్ల మూర్ఛనందెను.

అంత కృష్ణ ద్వైపాయన మునీంద్రుడు అటకు వచ్చెను. విదుర సంజయాదులు అతనికి ప్రణతులై, ధృతరాష్ట్రునకు శిశిర జలసేచన మొనర్చిరి. అతడు సేదదేరి ఆ మహాత్మునకు దండ ప్రణామము చేసి గద్గద స్వరముతో-

దోధకము :

మానుష జన్మము మాన్య వివేకా
మానస దుఃఖ సమాజము నెల్లం
దాన ఘటించును దైన్యము దెచ్చుం
గాన భవంబిది గాల్పనె తండ్రీ! -శ్రీ. I-62

అని సర్వ మానస దుఃఖములకు పాత్రమైన జన్మమును నిందించి నిర్విణ్ణుడయ్యెను. నిర్భాగ్యుడనై బ్రతికి యుండుటకంటె మూర్ఛ యందే మరణింపక పోయితినని వాపోయెను.

పుత్రనాశము వలన జనించిన దుఃఖ పారావారమును తరింప జేయుటకు తాను వచ్చినటుల చెప్పి, అధ్రువమైన జీవలోకమున జనన మరణములు సహజములు, కావున వివేకివై పుత్ర మరణమునకు వగవ వలదని ఉపదేశించెను. 'నీ వెఱుంగకయుండఁగా వచ్చెనే వైర బంధంబు కౌరవ పాండవులకు, నీ పుత్రకుండ దీనికి కారణంబు' అని మందలించెను.

దుర్యోధనుని మూలమున కురుక్షేత్ర రణరంగమున భూభారము వాయునని భూదేవికి నారాయణుడు బ్రహ్మసభ యందు చెప్పిన దానిని తాను వినినట్లు వచించి, సర్వ సంక్షయము విధి విహితమని యోదార్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ హిత వాక్యము వలన ధృతరాష్ట్రుడు శాంతచిత్తుడై 'పురుషోత్తము లైన పాండుపుత్రుల దెస నిర్భర బాంధవంబు నొందెద'నని పలుకఁగా వ్యాస మునీంద్రుడు అంతర్ధానమయ్యెను.

ఇట్లు ప్రబోధితుడైన ఆంబికేయుడు కొంత ప్రౌఢ్ధారకుండి, ప్రయాణమునకు సిద్ధము చేయుమని సంజయునకు చెప్పెను. గాంధారిని, కుంతీదేవిని, కౌరవ వధూ వర్గమును పౌలికలనికి తోడ్కొని రావలయు నని విదురు నాదేశించెను. వారిరువురును అతని ఆజ్ఞానుసారము అందరను తోడ్కొని వచ్చిరి.

స్త్రీల విలాపములు

ఆరంగూరిన శోకము
భారంబున మేను దూలఁ బరవశగతి గాం
ధారి చనుదెంచె నవ్వసు
ధారమణుని కడకు జనవితానము వొగులన్. -స్త్రీ I-96

గాంధారి కడుపారగన్న నూర్వురు పుత్రులు యుద్ధము పాలైరి. బాంధవకోటి నిశ్శేషమయ్యెను. దిక్కులేని అంతఃపుర నారీవర్గము, తాను, తన భర్తయైన ధృతరాష్ట్రుడును మిగిలిరి. వీరల పురస్సరముగా అందరి శోకము ననుభవించుచున్న గాంధారి కరుణమును విశేషముగా భావించుటకు ఆలంబనమైనది. జనవితానము వొగులుటచే ఆమె శోకము ఉద్దీప్తమైనది. పౌలికలనికి చేరుటకై ధృతరాష్ట్రుని కడకు మూర్తీభవించిన శోకదేవతయో యన తూలుచు చనుదెంచినది. 'మేను దూలుట', 'పరవశ గతి' అనుభావములు. వీనివలన చింతా మోహ శ్రమ దైన్య గ్లాని జడతాదులు వ్యక్తమగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధారి ననుసరించి కుంతీప్రముఖమైన కురువృద్ధ నారీజనము పరివార వనితాజన సమేతముగ అరుగుదెంచెను.

చేతులు నడుదల సేర్చు టుత్కటశోక
మాకారములు దాల్చినట్టు లుండ
విరిసిన వేనలుల్ వెన్నుల ప్రక్కల
నెఱసి చూపఱదృష్టి నీఱుసేయ
నందంద దొరగెడు నశ్రుజలంబుల
పెంపున మోములు ముంపఁబడఁగ
నేమియు దొడవులు లేమిఁ బాడఱియున్న
యంగంబులందు దైన్యంబు నెరయఁ

బతుల నన్నల దమ్ముల సుతుల హితులఁ
దేరుకొని వాతులెండంగఁ బ్రేముడించి
పనవు పలుకులు వినువారి వనటఁ దేల్పఁ
గురుకుమార నారీజనకోటి వచ్చె. -శ్రీ. I-98

దివ్యాంతఃపురములందు సకలవైభవముల ననుభవించుచు విలాస జీవనము గడపుచుండిన కురుకుమార నారీజనము నేడు చేతులు నడుదల జేర్చి శోకమే రూపుదాల్చి వచ్చుచున్నట్లున్నది. సుగంధ తైల ధూప వాసితమునై, వివిధాలంకారబంధురమునై యుండెడు వారల కబరీభరములు చెల్లాచెదరై వెన్నులప్రక్కల నెఱసి చూపఱదృష్టిని నీఱుసేయుచున్నవి. హేమంత సమాగమవేళ తుషారవర్షముచే ముంపబడి రూపు చెడిన కమలముల వలె మోముదమ్ములు కన్నీరు కురిసి శోభాహీనములైనవి. కంకణ కేయూర మేఖలా మంజీరాది భూషలచే మెరయుచుండెడు కరచరణాద్యవయవములు అలంకార హీనములై దైన్యమునకు నిలయములైనవి. నోట తడియారగా భ్రాతల, సుతుల, హితుల మాటిమాటికి పేర్కొని పనవు పలుకులు వినువారిని దుఃఖసముద్రమున ముంచుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌరవ కాంతల శోకమునకు మృతులైన పతి పుత్ర బాంధవాదులు విభావము. శోకార్తలగు వారలనుండి వెలువడు చేష్టలు అనుభావములు. శ్రమ గ్లాని మోహ దైన్య విషాదాదులు సంచారిభావములు. వీనివలన కరుణము అభివ్యక్తమై సహృదయవేద్య మగుచున్నది.

చెలులైనఁ జూడఁ బయ్యెద
దొలగుటకును సిగ్గుపడు వధూజనతతి య
త్తల నెదుర నేకవస్త్రం
బులతో నంగమును వికృతిఁ బొందగ నడచెన్. -స్త్రీ. I-99.

అంతఃపురాంగనల మేనులు సుకుమారములు. వారి మనసులు అంతకంటెను కోమలములు; ఏ భావము ఈషద్దీప్తమైనను సహింపవు. చెలుల యెడ నింత సిగ్గును ప్రదర్శించు నీ మానినులు అత్తలయెడ నెట్లు ప్రవర్తించుచుండిరో! పూజ్యురాండ్రగు అత్తలయెడల భక్తి గౌరవ వినయములు గలవారై నానా విధములగు వస్త్రోత్తరీయాదులను అచ్ఛాదించుకొనియు లజ్జచే వారి ముందు నడవకుండిరి కాబోలు! వివశలై, ఏకవస్త్రలై, వ్రీడావిహీనలై, సహజ విలాస శూన్యలై నేడు అత్తలముందు నడవవలసి వచ్చినది వారలకు అపచారము చేయవలెనని కాదు-అలము కొన్న విషాద దైన్య చింతా మోహ నిర్వేదాదులు వారిని అంతపని చేయించినవి.

కొండొక వగపున కేనియు
నొండొరువులఁ దెల్పునట్టి యువిదలు చిత్తం
బొండొండ వనట మునుఁగఁగ
నొండెవ్వరుఁ దెలుపలేక యుండి రవశలై. -స్త్రీ. I-100.

ఏ కొలది దుఃఖము కలిగినను ఒకరి కొకరు తెలుపుకొను యువతులు శోక పారావారమున మునిగియుండియు నిపుడు తెలుప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేకున్నారు. దీనివలన స్తంభ ప్రళయములు, మోహ జడతాదులు సూచింపబడినవి.

అట్టి యెడ నగరమున అచటచ్చట-
విపుల హర్మ్యతలంబుల వెడలునట్టి
వెలది మొత్తముల్ వొల్చె బల్వేటకాఱు
పతులఁ జంపిన గిరిగుహా ప్రతతి వెడలఁ
బాఱు సింగంపుఁ బెంట్లకుఁ బాటియగుదు. -స్త్రీ. I-102

విశాలములగు హర్మ్యములు వీర సింహములకు ఆవాసమైన నాడే శోభ. వారలు కురుక్షేత్ర రణరంగమున కఱకుటమ్ములకు గురియైరి. వారి కాంతలు దైన్య విషాదచ్ఛాయలు మొగముల నలముకొన సౌధముల నుండి వెడలుచుండిరి. వారు వేటకాండ్రు పతుల జంపగా గిరి గుహల నుండి వెడలు ఆడ సింగములతో పోల్పదగి యుండిరి. అలంకార్యమైన కరుణమున కిది చక్కని యలంకారము.

ఇంతవరకీ యంగనలు అసూర్యంపశ్యలు. అంతఃపురములనుండి వెడలు వీరిని పురజనులు నేడు నిలిచి నిలిచి చూచుచున్నారు. వారి దుఃఖస్థితిని చూచు చెలులకు కన్నులు కమరినవి. కురు వీరాగారము లందు హాహాకారము లెసగ వనితా వ్రాతము ఆక్రందనలు సేయుచు ధృతరాష్ట్రుని చుట్టు నిలిచెను. విదురుడు డగ్గుత్తికపడుచు వారల నోదార్చుచు ఉచిత వాహనముల పైకెక్కించెను. ఆంబికేయుడును వాహనము నధిష్ఠించెను. విదురుడు గాంధారీ ప్రభృతుల తోడుకొని సంజయునితోబాటు ముందుకు సాగెను పిల్లలు, పెద్దలనక సర్వ పౌర లోకము రోదన ప్రణాదములు సేయ దిక్కులు పిక్కటిల్లెను. అది ప్రళయకాల జ్వలన జ్వాలల పొదువబడు జంతువులు ఆక్రోశించునట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోచెను. నగరమందలి వైశ్య శూద్ర శిల్పి కర్మారాది సంఘము ఆ మహీపతిని చుట్టి వెడలెను.

మార్గమధ్యమున అశ్వత్థామ కృప కృతవర్మలు ఎదురుపడి, రథము దిగి, శోకార్తిని అంగములు దూల, బాష్పములు దొరలుచుండ ధృతరాష్ట్రుని గాంచి, గద్గద కంఠులగుచు, నీదు తనయుడు భుజ బల దర్పము మెరయ యుద్ధము చేసి, ఇంద్రాదుల మెప్పించి పరమ సుఖమున దగిలెనని చెప్పిరి. తాము పాండవ శిబిరముల ప్రవేశించి క్రౌర్యము మీర ద్రౌపదీపుత్రులలో నొక్కడును మిగులకుండ హతమార్చి పాండవ విజయము వితథ మొనర్చినది తెలిపిరి. కృపాచార్యుడు గాంధారి నూరార్చెను. తామొనర్చిన ఘోరకృత్యము కారణముగ ధర్మపుత్రాదుల బారి నుండి తాము తప్పించుకొనవలెనని చెప్పి, ధృతరాష్ట్ర గాంధారులకు ప్రదక్షిణ మాచరించి, దైవకృతము అలంఘనీయమని యోదార్చి రథిక త్రయము వెడలిపోయెను.

పాండవులు శోకార్తులగు ధృతరాష్ట్ర గాంధారులను దర్శించుట

ధృతరాష్ట్రుడు పొలికలనికి వచ్చుచున్న వార్త విని పుత్రశోక తప్తుడై వచ్చు నాతని నెదుర్కొన ధర్మజు డటకు ఏతెంచెను. భీమాదులును, సాత్యకియు అతని ననుసరించిరి. బాంధవస్త్రీలు చుట్టిరాగా ద్రౌపది సంభృతశోకయై చనెను. ఉభయపక్షము లట్లు సమరభూమి చేరుకొనెను.

ధృతరాష్ట్రుని ముందున్న వనితాజనము ధర్మజుని జూచి, చేతులెత్తి యేడ్చుచు నెదుర్కొని-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మవేదిత్వమీ ధరణీశ్వరునకు నె
క్కఁడియది కృప యెందుఁగలదు తలఁపఁ
దండ్రుల మామలఁ దాతలఁ గొడుకులఁ
దోడఁబుట్టువులను ద్రుంచివైచెఁ
గ్రూరత మెఱయంగ గురుజనంబుల గూల్చె
సఖుల సంబంధులఁ జంపె నదయుఁ
డని పల్కుదురు కొంద ఱప్పార్థుఁ జేరి గాం
గేయుని ద్రోణునిఁ గెడయఁ బొడువఁ

బనుప నెట్లు నేర్చె తని పల్కుదురు గొంద
ఱకట సింధురాజు, ననుజమగనిఁ
దునిమితేటి రాజ్యమని పల్కుదురు గొంద
ఱతఁడు మోమువాంచి యరుగుచుండ. -స్త్రీ. I-121.

కౌరవకాంతల హృదయములందు పొంగుచుండిన శోకము వారలు అంతఃపురములను వీడి పొలికలనికి వచ్చువరకు ఆంగికములైన అనుభావముల ద్వారా ప్రధానముగా వ్యక్తమగుచుండినది. పతి పుత్రాదులను పేర్కొని విలపించుట క్వాచిత్కము. ధర్మజార్జునాదులను గాంచినంతనే వారల శోకాగ్ని ఉద్దీప్తమై వాగ్జ్వాలల రూపమున బహిర్గతమైనది. వారి శోకము మొదట చింతా విషాద నిర్వేద గ్లాన్యాలస్యాదులచే పోషింపబడి మధుర కరుణముగ జాలువారినది. ఇపుడు నిందా క్రోధాసూయావేగ మోహాదులచే ప్రజ్వలింపబడి దీప్తరూపమును సంతరించుకొన్నది. కావున యుక్తాయుక్త విచక్షణ లేక, ఉభయ పక్ష వినాశమునకు కౌంతేయులే కారణమని వీరపత్నులు ఉపాలంభింప దొడగిరి.

ఒకని సద్గుణములు నిందాసందర్భమున అవగుణములుగా ప్రతిపాదింపబడుట లోక సహజము వీరపత్నులు ధర్మజునిపై పతి పుత్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పితృ పితామహ హననదోషము మోపి యతని ధర్మజ్ఞతా కృపాపరత్వము లను ఖండించిరి. అర్జునుడు ద్రోణునకు పట్టశిష్యుడు కావున అతనిని గురుహంత యనిరి. చెల్లెలి భర్తయైన సైంధవుని గూల్చినందుకు క్రౌర్యము నంటగట్టిరి. చేతులార పెంచిన గాంగేయుని నిర్ఘృణుడై చంపి నందులకు నిందించిరి.

ఇందఱ జంపితి నని యు
బ్బం దీఱద ద్రుపదతనయ పట్టుల నభిమ
న్యుం దెగటార్చితి మఱదుల
నందఱ ద్రింగితి విభూతి యన నీకెద్దీ? -స్త్రీ. I-123

ఇందర జంపితినన్న సంతోషము తీరలేదా! సుగుణోత్తరుడైన అభిమన్యుని, ప్రతివింధ్యాదులైన ద్రౌపదేయులను పొట్టబెట్టుకొంటివని ధర్మజునకు ఆత్మపుత్ర హనన దోషముకూడ నంటగట్టిరి. మరదుల ద్రింగితి వనుటలో రాక్షసత్వారోపము గోచరించుచున్నది.

ఈ దూషణమంతయు విని, పుత్రశోకాతురుడైన ధర్మజుడు మౌనము వహించి, పుత్రశోకమున పొగులు ధృతరాష్ట్రుని సమీపించి ప్రణతుడయ్యెను. ఆంబికేయుడు శోకము పెల్లుబుక దీనవక్త్రుడై పాండు పుత్రుని గౌగిట జేర్చుకొనెను. భీమాదులు తమను వేరు వేర అతని కెరింగించిరి.

భీముడను మాట చెవిని బడినంతనే ధృతరాష్ట్రుడు క్రోధోద్రిక్తుడై అతనిని తన బిగికౌగిట జేర్చి నులిమి చంపుటకు ఉద్యమించెను. శ్రీకృష్ణు డది తెలిసి, అయోమయమైన భీమ ప్రతిరూపమును అతనిముందు నిలిపి వాయుపుత్రుని కాపాడెను. ధర్మజుని శపింపబూనిన గాంధారిని వ్యాసుడు ఊరడించెను. భీముడు దుర్యోధన దుశ్శాసనులను సంహరించిన విధము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నధిక్షేపించుచు గాంధారి యతనిని కోపించెను. దయమాలి ఏకవస్త్రను పుణ్యకాంతను ద్రౌపదిని కొలువునకు ఈడ్చితేర బంచి ఊరువులు చూపుటచే తత్ప్రతీకారమునకై పూనిన ప్రతిజ్ఞ మేరకు దుర్యోధనుని ఊరుభంగము గావించితిననియు, సభలోని కట్టు ద్రుపదాత్మజను కసిదీర నీడ్చి వలువలొలువ కినుకంజేసిన బాసకై దుశ్శాసనుని శోణితము పెదవి జేర్చితిననియు భీముడు గాంధారికి కోపోపశమన మగునట్లు ఉత్తర మొసగెను.

అపుడు గాంధారి,

అంధులకు నూఁతకోలగా నకట! యొకని
నైన నిలుపక నూర్వుర నదయవృత్తి
ద్రుంగి తందెవ్వఁడేనియు మీకు నెగ్గు
లాచరింపనివాఁడు లేఁడయ్యెనయ్య! త్రి.I-170.

అని దైన్య విషాద దయాదులు ఉట్టిపడ భీముని హృదయమున సూదులు గ్రుచ్చినట్లు మెత్తగా మందలించినది. ప్రతీకారము అవసరము కంటె నెక్కువ జరిగినదనియే ఆమె బాధ.

యుద్ధరంగమున దూకినవాడు అపరాధి నిరపరాధి యను విచికిత్స లేక యెదిరించిన వానిని కూల్చివేయునే కాని, ప్రత్యర్థి గుణావగుణముల నెంచి యథార్థమైన దండనమే విధింపవలెనని న్యాయమూర్తి వలె యోచింపడు గదా!

ఒక్కరుని నీవు సంపక
తక్కిన నంతటనె ప్రతిన తప్పునె! విభవం
బెక్కఁగ మీ యన్న నతం
డెక్కటి రాజ్యంబు సేయ నీఁడె కుమారా! -త్రి. I-171.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనాదుల దుశ్చేష్టితములే వారల వినాశమునకు దారి దీసినవి, పాండవుల దిండు తప్పేమియు లేదని వ్యాస భగవానుడు ఓదార్చుట చేతను, కోపోపశమనముగా భీముడు ప్రత్యుత్తరమిచ్చుట చేతను గాంధారి ఉపశమిత క్రోధ యైనదేకాని ఆమె మాతృహృదయము మాత్రము పుత్ర శోకమును తట్టుకొనలేక భీముని ఇంకను సున్నితముగా నిందించుచునే యుండినది.

తర్వాత ధర్మనందనుని దెస మనస్సు నిగుడ, పుత్ర పౌత్ర వధ సంపీడిత స్వాంతయగు గాంధారి క్రోధ పరుషాక్షరముల 'ఆ మహారాజెచ్చట నున్నాడ'నెను. 'మహారాజ' శబ్దమిట గురుహంత, భ్రాతృహంత, కులనాశకుడు, నీచుడు అను నింద్యార్థములను ధ్వనింపజేయుచున్నది. ధర్మజుడు భయకంపిత గాత్రుడగుచు చేతులు మొగిచి సవినయముగా మెత్తని మాటల 'ఇదె వచ్చితి దేవీ! యేను పాండవాగ్రజుడ' ననుచు చేరబోయి-

నీ పుత్రులఁ జంపించిన
పాపాత్మునిఁ గ్రూరచిత్తుఁ బరివాదార్హున్
శాపంబునఁ బొలియింపుము
భూపాలక వల్లభాభిపూజిత చరణా ! -స్త్రీ. 1-173.

యని, తత్పుత్ర హననమునకు కారణమైన పాపాత్ముని, క్రూరుని శాపాదులచే నెంత హింసించినను తప్పులేదని తనను దూషించుకొని గాంధారిని భూషించెను.

"జీవమేటికి రాజ్యమేటికిఁ జెలులఁ జుట్టల బిడ్డలం
జావఁజూచిన యట్టి ద్రోహికి సర్వభోగము లేటికిన్."-స్త్రీ. I-175.

అని ఆత్మనింద గావించుకొని నిర్వేద విషాదములను వెలిబుచ్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్వ ప్రకృతులు ఒకరి బాధకు తాము ఈషణ్మాత్రము కారణ మైనను సర్వము తమ పైననే మోపుకొని బాధపడుదురు. యుద్ధము సంభవించినచో ఉభయ పక్షములకు వినాశము తప్పదని రక్తపు కూడు తినజాలనని, ఐదూళ్లిచ్చిన చాలునని యుధిష్ఠిరుడు ధార్తరాష్ట్రుల కడకు రాయబారము నంపి యుండెను. అది విఫలమైనది. కురుక్షేత్ర మహా హవమున చెలులు, బిడ్డలు, భ్రాతలు, బంధువులు మృతులగుచుండుట కన్నులార గాంచినాడు. అటు ధృతరాష్ట్ర గాంధారులకును, ఇటు తనకును తీరని వేదన దక్కినది. ఈ బాధ్యత తనపై మోపుకొని ద్రోహినని చాటుకొని ధర్మజుడు విలపించెను.

ధర్మజుని ఈ పలుకులు విన్న గాంధారి మారుమాటలాడగ నాలుకాడక దీర్ఘము పరుషమునైన నిట్టూర్పు నిగిడ్చి యూరకున్నది. యుధిష్ఠిరు డపుడా ధృతరాష్ట్రమహిషికి ప్రణమిల్లెను. ఆమె క్రోధము దక్కి ధర్మ పుత్రాదులయెడ మాతృభావము ప్రదర్శించి సాంత్వన స్వర మున 'కుంతీ సందర్శనము సేయరన్నా!' యని పలికినది.

కుంతీ దర్శనము

పాండవులు కుంతీదేవిని సమీపించిరి. పెద్దకాలము గడచిన తర్వాత వారలను చూచినది కావున ఎనలేని వాత్సల్యమును వెలిబుచ్చి నది. పాండుపుత్రులు ఇంతకాలము దుర్భర విపద్దశ నందుటను, స్వీయ పక్షీయులు మరణించుటను స్మరించి కన్నీరు గార్చినది. అది చూచి ధర్మజాదులు ఆర్తులై అడుగులు తొట్రిలగా మాతృమూర్తి పాదములపై బడి విలపించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏడ్వ నందఱపైఁ జేతు లిడుచుఁ బెలుచ
నేడ్చి యద్దేవి వారల నెత్తి, వేఱు
వేఱ మేనులు నివురుచు వివిధ దారు
ణాస్త్ర శస్త్ర వ్రణప్రచయములు గాంచి. -స్త్రీ. I-179.

అచ్చోటు లంటి చూచుచు
వెచ్చని యూర్పుల నిగుడ్చు, వేఁగుచుఁ బొగులున్
గ్రుచ్చి కవుంగిటఁ జేర్చును
వచ్చితిరే నృపకుమార వరులార! యనున్. -స్త్రీ. I-180.

కన్నకొడుకులపై చేతులు వేసి కుంతీదేవి మరల బిగ్గరగా నేడ్చినది. వేరువేర మేనులు నిమిరినది. వివిధ దారుణాస్త్ర శస్త్రములు తాకుట వలని గాయములు గాంచి, ఆయా చోటుల నంటిచూచి వెచ్చని నిట్టూర్పులు విడిచినది. మరల పొగిలినది. వారల కౌగిట హత్తుకొన్నది. వచ్చితిరే రాకుమారులారా! యని ప్రేమమీర బలికినది.

యుద్ధానంతరము పుత్రుల దర్శనము కుంతి శోకమునకు ఆలంబనము. వారిపైనున్న దారుణాస్త్ర శస్త్రవ్రణములు ఉద్దీపనము. మేనులు నిమురుట, వ్రణముల స్థానములంటి చూచుట, ఊర్పులు నిగుడ్చుట, కౌగిట చేర్చుట మున్నగునవి అనుభావములు. వీనివలన వాత్సల్యావేగ విషాద దైన్యాదులు వ్యక్తమగుచున్నవి. వాత్సల్యమిందు కరుణమునకు పోషకముగా నున్నది.

ఆ సమయంబున నప్పాండుభూపాల
పత్నికి శోకాగ్ని ప్రజ్వరిల్లఁ
దత్సమీపమునకు ద్రౌపది విన్నని
మోముపైఁ గన్నీరు ముసుగువడఁగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
"Forwarded free of Cost, and with the compliments of the Dept. of Education, Govt. of India, New Delhi."

బదముల నట దొట్రుపాటు వాటిల్లంగ
దైన్య మాకారంబు దాల్చినట్టి
తెఱఁగునఁ జనుదెంచి దేవి! సౌభద్రాదు
లైన నీ మనుమ లెందఱిగి రెంత

యేనిఁ గాలంబు నినుఁ జూడరిప్పు డిచ్చటి
కేల రారంచు నడుగుల మ్రోల నేల
వ్రాలె వికలాంగియై త్రెంచివైవ నెండ
దాఁకి వందిన తీఁగ చందంబు దోఁప. -త్రి. I-181.

ద్రౌపదిశోకమునకు యుద్ధమున మరణించిన అభిమన్యు ప్రతి వింధ్యాది పుత్రులు ఆలంబనము. కుంతీదేవి దర్శనము ఉద్దీపనము. విన్నని మోము, అశ్రువులు, పదముల తొట్రుపాటు మున్నగునవి అనుభావములు. చింతావేగ విషాద గ్లాన్యాలస్య జడతా మోహాదులు సంచారులు. వీనిచే కరుణ మభివ్యక్తమగుచున్నది.

'త్రెంచివేయ నెండదాఁకిన తీఁగ విధమున' అను ఉపమానము స్తంభ వైవర్ణ్యాది సాత్త్వికములను, జడతా గ్లాని వ్యాధ్యాదులను మూర్త రూపమున ప్రత్యక్ష మొనర్చుచున్నది.

కుంతీదేవియు కోడలిపై బడి విలపించి అక్కునజేర్చి ఊరడించినది. అత్తయు భర్తలును వెంటరాగా ద్రౌపది గాంధారి పాదములకు మ్రొక్కి వెక్కివెక్కి యేడ్చినది.

'నీ వలన పాండవులు కుంతీదేవియు దుఃఖసంతప్తులగుదురు కాన శోకము మానుము. నిన్ను నే నూరార్చెదను. నీవు నన్ను ఓదార్పుము. పుత్రశోకమున ఇరువురము సమానము. విదురుడు ముందు రాబోవు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహోపద్రవమును నిండు సభలో చెప్పిననాడు పెడచెవిని బెట్టితిని. తత్ఫలము అనుభూతమైనది. కాలవశమున అవశ్యంభావియైనది యయ్యె; ఉపశమింపు'మని గాంధారి ద్రౌపదిని ఓదార్చినది.

యుద్ధభూమి దర్శనము: గాంధారి శోకము

పతివ్రతాశిరోమణి, సత్యవచనయునగు గాంధారికి వ్యాసమహర్షి వరప్రభావమున తాత్కాలికమగు దివ్యదృష్టి లభించి విధ్వస్తమైన కురుక్షేత్రరణరంగము అధిక విస్తార దూరప్రాప్తమయ్యు ఆలోకగోచరమైనది.

లయగ్రాహి :

రావుతుల తుండములు మావతుల నుగ్గు దుర
గావలి శవంబులు గజావయవ రాశీ
భావభయదస్థలులఁ బ్రేవులును గండలును
బ్రోవులై పెన్మెదడుపై విరిసి రక్త
స్రావమునఁ బెల్లయిన తేవమునఁ జూడఁ గడు
నేవమగు పట్టు మృతభావ గతులయ్యున్
జీవములఁ బాయరొకొ నా వికచ వక్త్రిముల
తో వఱలు రాజులు మనోవికృతి సేయన్. -స్త్రీ. II-5

హారరుచులన్ హృదయ హారితర మూర్తులగు
వారు, హరినీల మణిభార విలసత్కే
యూర బహులాంశుచయ చారుతర రేఖలగు
వారు ... ...
... ... బోరఁబడి నెత్తురులఁ
గూరుటఁ గరంబెడఁద కారటము సేయన్. II.6

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
అమ్ములును విండ్లుఁ బరిఘమ్ములును దోమరచ
యమ్ములును ... ...
... ... మహోగ్రా
ప్రమ్ములును గండలును నెమ్ములు కపాలములు
సమ్మిళిత రూప శకలమ్ములయి సంగ్రా
మమ్మతుల దారుణమ్మగుట II-7

కుత్తుకలబంటియగు నెత్తురులు దోయిళుల
నెత్తి చవిగ్రోలుచును జిత్తములు దృప్తిన్
జొత్తిలి నితాంతమద మత్తములుగాఁ జటుల
నృత్తములు సేయుచుఁ జలత్తనువికారో
ద్వృత్త పటుహాసముల రిత్తలగు దుర్వచన
వృత్తులను నొండొరుల నొత్తికొని మాంసం
బత్తి తినుటన్ వికృతవృత్తులగు రాక్షసుల
మొత్తము పరిక్షుభితచిత్తత యొనర్పన్. II-8.

ప్రేవులు గండలు పెటికి పేటాడి యం
గదఁగొని మెదళు లగిల్చికొనుచు
రాగిలి రక్తంబు ద్రావుచు లోచన
గుళికల నొలిచి మ్రింగుచును గుండె
కాయలాదట మెయిఁ గబళించుచును గ్రొవ్వు
దెమలిచి నములుచు నెముకయూట
చవిగొని యానుచుఁ జావకయున్న రూ
పులు సచ్చుటకుగాఁగఁ బెలుచఁ దన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొనిన వెఱఁబాయఁ బాఱుచుఁ జెనకి తొడరి
కాటులాడుచునున్న సృగాలములను
గాకములు రాపులుఁగులును గ్రద్దలును వృ
కంబులును మానసము వికలంబు సేయ. -స్త్రీ.II-9.

గాంధారికి పొలికలనియందు కనిపించిన జుగుప్సావహమైన దృశ్యమిది. గుఱ్ఱముల శవములు, గజావయవ రాసులు, రాజుల సైనికుల ప్రేవుల కండల కుప్పలు, మణిమయ కిరీటములు ధరించిన నృపతులు నెత్తుట కూరుకొనిపోవుట, అమ్ములు విండ్లు మహోగ్రాస్త్రములు తునాతునలై కండలు నెమ్ములు కపాలములతో సమ్మిశితములై యుండుట జుగుప్సకు ఆలంబనము. కుత్తుకల బంటియగు నెత్తురులు దోయిళుల నెత్తి చవిగ్రోలుట, మదించి నృత్తములు సేయుట, మాంసంబత్తితినుట వంటి రాక్షస కృత్యములు, ప్రేవులు, కండలు పెరికికొని తినుట, మెదళ్లు చీల్చి రక్తము త్రాగుట, లోచన గుళికల నొలిచి మ్రింగుటవంటి నక్కల, రాపులుగుల గ్రద్దల చేష్టలు ఉద్దీపనములు. ఎడద ఆరాటపడుట, మనస్సు వికృత మగుట, వికలమగుట, పరిక్షుబ్ధమగుట అనుభావములు. త్రాసాలస్య దైన్య విస్మయావేగ విషాదాదులు సంచారులు. రోమాంచ నేత్రనిమీలనాదులు ఆక్షిప్తములు. దీనివలన బీభత్సరసము అభివ్యక్తమగుచున్నది.

ఏవగింపు గలిగించు నీ పొలికలను దృశ్యమంతయు తమ బలగమునకు చెందినదే కనుక తద్దర్శనము వలన గాంధారిగతమైన శోకము ఉద్దీప్తిని పొందినది.

బీభత్స మీసందర్భమున కరుణమునకు పోషకముగ నున్నది.

యుద్ధరంగమున వీరుల ఉత్సాహము నుద్దీపింపజేసిన రథ గజ తురగాది చతురంగ బలము, తద్గత చ్ఛత్రచామర ధ్వజాదులు, అతిరథ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహారథులు, వారల మకుటాద్యలంకరణములు, శస్త్రాస్త్రాదులు విధ్వస్త ములై బీభత్సమునకు విభావముగా మారిపోయినవి.

అంత సాత్యవతేయుడు పాండవులను రావించి కాలోచితాచారాను సారము బంధు శవములకు అగ్నిసంస్కారము చేయుడని చెప్పి వెడలి పోయెను. ధర్మజాదులు ధృతరాష్ట్రుని పొదవికొని, కృష్ణుడు తోడురాగా అగ్నిసంస్కారము నిర్వర్తింప వెడలుచు కౌరవకాంతల నా ప్రదేశము నకు నడిపించిరి పతులు, సుతులు, సోదరులు, పౌత్రులు, మిత్రులును, బంధువులును కుణపములై పడియున్న జూచి-

"క్రియలు దక్కి మేదిని నొఱగువారును, వావిడిచి యఱచు వారును, పురపురం బొక్కువారును, పడి పొరలుచు పొగులువారును, పేర్కొని యగ్గించు వారును, క్రమ్మపడువారును మోములుం దలలును మోదుకొనువారును నైరి."

ఈ చేష్టలన్నియు శోకార్తలైన వీరనారుల అనుభావములు. మేదిని నొఱగుట మూర్ఛావ్యాధులు. వావిడిచి యరచుట విషాదము. వేనలులు వీడి వెన్నుల విరియుట నిర్లజ్జా నిర్వేదాదులకు సూచకము. క్రమ్మపడుట జడతా మోహములు. తలలు మోదుకొనుట అతి తీవ్ర దుఃఖ మునకు, ఆత్మావమానమునకు సంకేతము.

ఆ సమయమున దుర్యోధనుని జనని జనార్దనుని చేరబిలిచి పరమశోకార్త యగుచు-

చూడుము ధృతరాష్ట్రు కోడండ్రఁ గన్నార
  వీరె కన్నీరు పై వెల్లిగొనఁగ
దీనతఁ బొందెడు నాననంబుల విప్ర
  లాపంబులైన సల్లాపములను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడలు చొండొరులకు నన్నలఁదమ్ముల
రూపించి వేర్వేరఁ జూపుటయును
బొరి మొగంబులు సూచి పురపురఁ బొక్కుచుఁ
దలలల్ల దూలంగ నిలుచుటలును
గలిగి యలిగెడు వారి కన్నులకుఁ బండు
వగుచు నున్నారు కాకులు మగల తనువు
లెక్కియున్నను చేష్టలు దక్కి కొంద
అడువఁ జేయాడకున్నవా రంబుజాక్ష! -స్త్రీ. II-11.

అసూర్యంపశ్యలై రాజ సౌధములందు విహరించు ధృతరాష్ట్రుని కోడండ్రు నేడు పీనుగు పెంటలకు నెలవైన పొలికలనిలో తమ భర్తల కుణపముల వెదకికొనుచు గాంధార రాజపుత్రికి కనిపించిరి. కోడండ్రు ఈ స్థితిలో కనిపించుటతో ఆమెలోని శోకాగ్ని తీవ్రతరముగ ప్రజ్వరిల్లినది. వారల దైన్యస్థితిని 'కన్నార' జూడుమని శ్రీకృష్ణునకు చెప్పినది. శత సంఖ్యాకములైన ఆ యన్నదమ్ముల కళేబరములు అటు నిటు చెదరి పడియున్నవి; చితికి పడియున్నవి. వానిని జూచి తలలు తూలగా నిలచి యుండిరి. కాకులు మగల తనువు లెక్కినను శోకాతిరేకమున వాని నదల్ప వారికి చేయాడుట లేదు.

కౌరవ కాంతల శోకమునకు మృతులైన ఆప్తులు ఆలంబనము. రూపులు మాసి చెదరి పడ్డ కుణపములు ఉద్దీపనములు. అశ్రుపాతము, భర్తల ముఖముల రూపించి చూపుట, తలలు దూలి నిలుచుట, చేష్టలు దక్కుట మున్నగునవి అనుభావములు. వీనివలన విషాద దైన్య శ్రమాలస్య గ్లాని నిర్వేద జడతాదులు స్ఫురించి కరుణము వ్యక్తమగుచున్నది.

గాంధారి శోకమునకు శోకార్తలైన కౌరవాంగనలు ఆలంబనము. భర్తల ముఖములు వేరు వేర నిరూపించుట వంటి చేష్టలు ఉద్దీపనములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌరవ స్త్రీల అనుభావములే గాంధారి శోకమునకు ఉద్దీపనములుగ పరిణమించినవి. నిశ్వాస నిర్వేద శ్రమ విషాదములు ఆక్షిప్తములగు భావములు. వీని సంయోగమున కరుణము నిష్పన్నమగుచున్నది.

సమరాంగణమున కూలియు కాంతి యిగుర్పక, తేజము కుందక క్రూర శిఖాజాల మణగియు ప్రకాశించు వహ్నులవలె శల్య పాంచాల భూపతులు, భీష్మ ద్రోణ కర్ణులు ఆమె కంటబడిరి. సౌభద్రుని గాంచి, నిజమునకు వీరందరి ప్రభలసు మించిన వా డితడని ప్రశంసించినది. ఈ ప్రతిపక్ష వీర ప్రశంస వలన గాంధారి ఉదార హృదయము అవగతమగుచున్నది.

'భీష్మ ద్రోణ కర్ణార్జునాదుల దివ్యాస్త్రముల తాకిడికికూడ వికారము పొందని వీరయోధుల సుందర శరీరములు పౌలికలనిలో కంక శివా గృధ్ర కాకాది క్రవ్యాదులు పీకు పీకాడుట వలన ఎంగిలి పడిపోయె' గదా! యని నిర్విణ్ణయై గాంధారి విస్మయ జుగుప్సా విషాదముల వెలిబుచ్చినది.

హంస తూలికా తల్పములందుఁ బొందు
భోగి జనముల మృదు గాత్రములు ముకుంద!
కంటెఁ బరుసని ధరణి భాగమునఁ గూలి
యున్నయవి సూచు వారల యుల్ల ముడుక. -స్త్రీ. II-14

వీరుల విభవనాశము కరుణమున కిందు విభావము. గత వైభవ స్మరణము శోకోద్దీప్తికి కారణమగుచున్నది.

కర్ణపేయముగా వీణాగానములు వినుచు నిత్యోత్సవములు చేసికొను రాజులకడ నక్కలు ఊళలువేయుచుండిన దృశ్యమొకటి యామెకు దృగ్గోచరమైనది. సారచందన చర్చితులు, హృద్య కస్తూరిలేపనాలిప్తులు శోణిత పంక దిగ్ధాంగులగుట కమలనాభునకు చూపి వాపోయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందుకు సాగుసరికి ఒరిగిన భటవర్గము కన్నుల బడినది వారు ప్రాణములు విడిచియు కృపాణములు విడువక సమరభూమికి భూషణ ములై ఒప్పిరి.

ప్రాణంబులు విడిచియును గృ
పాణాచ్లు విడువకున్న భటు లారయ స
ప్రాణుల పోలెం బ్రధన
క్షోణికిఁ దొడవగుచు నున్కి చూడుము కృష్ణా! -స్త్రీ. II-18

వారలా వీరమాతకు శోకము నుద్దీపింప జేసిరి.

చచ్చియు ధైర్యపరాక్రమములకు నెలవుగానున్న భటులు విస్మయమును విషాదమును ఇనుమడింప జేయుచున్నారు అపృథగ్యత్న నిర్వర్తితమైన 'ణ'కార పునరావృత్తి భావానుగుణమై భావుకుల ప్రాణము లను మిక్కిలి ఆర్ద్రిముచేయ సమర్థమగుచున్నది.

వంది మాగధులు చుట్టుముట్టి జయ జయ ధ్వానముల నభినందింప నొప్పు మహీశులు రోదనపరాయణమైన నారీజనముచే చుట్టబడిన సన్ని వేశ మొకటి గాంధారి చూపుల బడినది.

అతీత వైభవ స్మరణము అద్యతన శోకమును విశేషముగా భావిం చుట కది కారణమైనది.

ఇట్టి హృదయ విదారకములైన దృశ్యముల గాంచి శోకమును భరింపలేక 'ఇది యంతయు నీచే సాధితంబైన కార్యంబు' అని గాంధారి సక్రోధయై శ్రీకృష్ణుని నిందించినది.

అంతట కురు పాంచాల వీరాంగనలు బంధు మిత్ర పుత్రాదుల మృత దేహములు వెదకికొనుచు కనిపించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్టలకడ నుత్తమాంగముల్ గానక
యలమట నలుగడ లరయువారుఁ
దలలు చేతులఁగొని తనువు లత్తలమునఁ
దఱచు పీనుగలలోఁ దడవువారు
శిరములు మేనులఁజేర్చి భావించి ని
జాస్యముల్ వేసికొంచఱచువారు
తునియలు పెక్కైనఁ బనివడి కూర్చి రూ
పులు గనుంగొని మూర్ఛ మునుగువారు
నైన కౌరవపాంచాల మానినీ జ
నముల నచ్యుత చూడుము నాథ జనక
పుత్ర సోదర శవముల పొంతకేగి
పెక్కు దురవస్థ లొందెద రక్కటకట! -స్త్రీ. II-22.

వీరుల ఆయుధముల వ్రేటునకు తలలు తెగి మొండెములనుండి తొలగి దూర దూరములకు ఎగిరి పడిపోయినవి. అట్టి శిరములకై నలుదిక్కుల కొందరు వనితలు వెదకుచుండిరి. కొందరకు తమవారల తలలు, చేతులు మాత్రమే దొరకినవి. మొండెములకై పీనుగు కుప్పలలో దేవులాడవలసి వచ్చినది. దొరకిన తలలను మొండెములపై మోపి సరిచూచుకొని వానిని మొగములపై వేసికొని శోకము పట్టలేక ఆక్రందించువారు కొందరు. కొన్ని దేహములు తునాతునకలై చెల్లాచెదరైనవి. ఆ ఖండములను ఒకచో సంధించి రూపములను కనుగొని కొంద రబలలు మూర్ఛదేలుచుండిరి. ఇట్లు పితృ పుత్ర పతి సోదర శవములకడ దురవస్థ పాలగుచున్న ఉభయ పక్ష వీరాంగనల దుఃఖమును తా ననుభవించుచు కృష్ణునకు చూపుచుండినది గాంధారి.

ఆప్తుల వినాశము వీరాంగనల శోకమునకు ఆలంబనము. అంగములు అస్త్రాఘాతములకు తెగి చెదరిపడియుండుట ఉద్దీపనము. నలుగడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లరయుట, పీనుగలలో అంగకములకై తడవుట, మోములను కొట్టుకొనుచు ఆక్రందించుట, మూర్ఛ మునుగుట అనుభావములు. శంకా వితర్క వ్యాధ్యాలస్యాపస్మార విషాద దైన్య జుగుప్సా స్మృత్యాదులు సంచారులు. వీనివలన కరుణ మభివ్యక్తమగుచున్నది.

గాంధారికి విషణ్ణలగు వనితల చేష్టలు శోకోద్దీపకములు.

శీర్ష కబంధాద్యంగములు చెదరి దూరమున పడియున్నను ప్రయత్న పూర్వకముగా వెదకి దొరకించుకొని సంధానము చేసి ఆత్మీయుల నిర్జీవాకారములనైన చూచుకొనగలిగినవారు పై వనితలు. అట్టి భాగ్యము నైన నోచుకొనని అభాగినులును కొందరున్నారు.

అవయవములు రూపఱఁగ గ్రవ్యాద భక్షి
తంబులై యున్కిఁ గొన్ని శవంబు లువిద
లెంత సూచియు నవి గొందఱెఱుఁగఁజాల
రయ్యెదరు సూడు తమ బంధులగుట కృష్ణ -స్త్రీ. II-23

అని వారల దుర్భరవేదనను భరింపలేక -

ఇట్టివి యెల్లను కనుఁగొను
కట్టడితన మొందునట్లుగా నేమొకొ తా
ల్పుట్టువునం జేసితి నీ
చుట్టల నిటు సూడకుండఁ జొప్పడదయ్యెన్. II-24

అని తనను నిందించుకొని తీవ్రమైన నిర్వేదము పొందినది గాంధారి.

సమూహ రూపమునన్నున్న వీరులు సైనికులు వీరాంగనలు ఇది వరకు గాంధారి దర్శించిన కరుణరస విభావములు. ముందు రాబోవునవి దుర్యోధన కళేబరాది రూపమునన్నున్న వైయక్తిక విభావములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనుడు

అంత గాంధారరాజపుత్రికి దుర్యోధనుని కళేబరము కనిపించినది. వెంటనే ఆమె 'నఱికిన యనటి క్రియ' భూమిపై బడిపోయినది. కొంత సేపునకు తెలివినంద పరిచారిక లామెను లేవనెత్తిరి. అపుడాతల్లి పుత్రుని శవము కడకు చేరి-

తరల :

విపులవక్షముమీఁద నశ్రులు వెల్లిగొల్పుచు వ్రాలి యో
నృపతి కుంజర! కౌరవేశ్వర! నేల నిమ్మెయి నీ యుదా
త్తపు శరీరముఁ బొందఁబాడియె! తల్లివచ్చిన భక్తితో
నుపచరింపక లాఁతివై యిటు లూరకుండుట యుక్తమే.

-స్త్రీ. II-27.

యని మోహవశమున వివశయై పలికినది. కన్నీరు మున్నీరై ప్రవహింప విశాలమైన దుర్యోధనుని హృదయముపై వ్రాలిపోయినది. 'నఱికిన యనటిక్రియ పడిపోవుట' యను ఉపమానము వలన గ్లాని మూర్ఛాదులను వ్యక్తీకరించు అనుభావ తీవ్రత ప్రత్యక్షము కావింపబడి నది. వక్షము మీద వ్రాలుట యను అనుభావము వలన వ్యాధ్యపస్మార జడతాదులు గాంధారి శోకసముద్రమున ఉన్మగ్న నిమగ్నములగుట సూచింపబడినవి.

'కౌరవేశ్వర! నృపతికుంజర!' యను సంబోధనలు దుర్యోధనుని చతుఃసముద్ర ముద్రితమైన భూమండలాధిపత్యమును ద్యోతకము చేయు నవి. ఇది గతవైభవ స్మరణము. గాంధారి శోకమునకు నిది ఉద్దీపకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఉదాత్త శరీరము నేలనిమ్మెయిఁ బొందఁ బాడియె' యనుట వ్యాయామ ధనుర్విద్యాభ్యాసములచే సౌష్ఠవము, కుంకుమ కస్తూరి చందనాది చర్చితము, దివ్యతల్పోపభోగ్యము నైన శరీరము కాక గృధ్ర వృకావృతమై పొలికలనిలోబడి అతిదైన్యమును పొందదగునా! యనుటను చాటుచున్నది.

మాతృదర్శనమైనంతనే దుర్యోధనుడు వినయమున దండప్రణామము నాచరించువాడు. సార్వభౌముడు మోకరిల్లుటతో గర్వవాత్సల్యములు గాంధారి హృదయమున నుప్పొంగెడివి. ఇపుడు తల్లి సమీపించి మీదికి నొరిగినను మందలింపక రాజరాజు జడుడై పడియున్నాడు కావున ప్రకృతి కృపణయై చేతనాచేతన పరిజ్ఞానశూన్యయైన గాంధారి పుత్రుడు గౌరవింపలేదని మోహమున వాపోయినది.

అనేక ప్రకారముల దుఃఖించుచు, హాహాకారము లెసగ నాక్రోశించుచు ప్రక్కనున్న ఉపేంద్రునితో గాంధారి ఇట్లనెను:

మంగళ మహాశ్రీ :

"ఈతఁడు రణంబునకు నెత్తి చనుచుండియును నెంతయును
భక్తిఁగని నాకుం
బ్రీతి యెసఁగం బలికి ప్రేమమొలయం బొగడి పెద్దయు వినీతి
నిరతుండై
చేతులు మొగిడ్చి జయసిద్ధియుఁగ దీవన విశిష్టదయ నిమ్మనిన
ధర్మం
బేతల ననూనమగు నిద్ధజయమా తలకు నెట్లయిన సిద్ధమగు
నంటిన్." -స్త్రీ. II-29.

యుద్ధసన్నాహ వ్యగ్రుడై యుండియు కురుసార్వభౌముడు మాతృదేవిని మరచిపోలేదు. తల్లిని దర్శించి, భక్తిప్రపత్తుల ప్రదర్శించి, అతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినయమున చేతులు జోడించి, తనకు జయము సిద్ధించునట్లు ఆశీర్వదింపుమని వేడుకొనెను. ధర్మాధర్మ విచక్షణ యగు గాంధారి అతని వినయాతిశయమునకు ముఖస్తుతికి లొంగలేదు.

"యతో ధర్మ స్తతో జయః" అని స్పష్టముగా చెప్పివేసినది. ఇది స్మరించి కృష్ణుని ముందు విషణ్ణయైనది గాంధారి.

'సత్యవచన, మహాభాగ' యని గాంధార రాజపుత్రిని గూర్చి కవి ప్రయోగించిన విశేషణములు ఇట్టి పట్టులందు సార్థకమగుచున్నవి.

జూదము నాడే, కౌరవ కోటిని మృత్యువు కబళించి తీరునని ప్రజలందరు అనుకొని యుండిరి. కుమారుడు తనకు యుద్ధమున విజయము కలుగునట్లు ఆశీర్వదింపుమని వచ్చినప్పుడును ప్రజలన్న మాటలే గాంధారి బుద్ధికి తోచిన సత్యమట! కొడుకని ప్రియోక్తులు పలికిన పెంపు చెడునని కృష్ణునితో చెప్పినది[1] క్లిష్ట సమయమునందును శోకమునందును సత్య ధర్మకీర్తులయెడ గాంధారికిగల అపూర్వమైన భక్తి శ్రద్ధలు దీనివలన వ్యక్తమగుచున్నవి. కుమారునకు విజయము కలుగునట్లు దీవింపక పోయితి గదా! యని పుత్ర శోకమున మునిగినప్పుడు చింతింపక ఉదాత్తతనే నిలుపుకొనుచున్నదా మహానుభావురాలు!

'వినుము, దీవనకుం జొరక మధ్యస్థపు మాటలాడుటయ కాదు మఱి నే నప్పు డతనితోడ-

ఆహవంబున యందు నీ వోహటించి
పోవ సడివచ్చు సడికంటెఁ జావు మేలు
శస్త్ర జీవితఁ బరలోక సౌఖ్య మనుభ
వింపు మమరత్వ సంపద వెలయుమంటి. -స్త్రీ. II-33.

1. స్త్రీ. II-31

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేదనయందును ఇట్టి గభీర విషయమును స్మరించుటతో గాంధారి వీర మాతృత్వము, అపూర్వ క్షాత్ర ధర్మ ప్రవృత్తి, ధృతి, ఉదాత్తత వ్యక్తమగుచున్నవి.

సుయోధనుడు తల్లిమాటను నిలబెట్టినాడు. అతనికై గాంధారి శోకింప నవసర మేమున్నది? దీని కామె యొసగిన ప్రత్యుత్తరము:

"ఇట్లడలున మును౯గు టరయ గడుపు శోకమున
పెంపు సుమీ!"

యని.

ఇది సర్వసాక్షియైన జనార్దనుని ముందు గాంధారి విప్పి చూపిన మాతృ హృదయము. ఇది యాతల్లి వెలిబుచ్చిన విస్మయావహమైన శోకము!

అరివిమర్ది యితనికై వగ పేటికిఁ
బుణ్యలోకమునకుఁ బోయెననుచు
నుండ నోపెనేని నుల్లంబు ధృతరాష్ట్రు
దిక్కులేమి దలచి పొక్కకున్నె. -II-35.

ధృతి మత్యాది భావములు మనస్సున మెదలినను అంధుడు, వృద్ధుడు, మృతపుత్రుడు, నష్ట విభవుడు, దీనుడు నైన ధృతరాష్ట్ర సార్వభౌముని వివశము నిస్సహాయమునైన దురవస్థను గాంచుసరికి గాంధారి యెడదలో విషాదచ్ఛాయలు వెల్లివిరిసినవి.

మణిమయ మకుటములు ధరించిన భూమీశులు దేవేంద్ర నిభులై కొలుచుచుండ, భువన వినుత వైభవము పొందుచుండిన దుర్యోధన చక్రవర్తి దారుణ దైవముచే నిట్లు కూలెగదా! యని కటకట పడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృగాక్షులు ఆలవట్టము లిడగా రత్నఖచిత పీఠమున ప్రకాశించు కౌరవేంద్రుడు పెనునేల 'కంకపక్ష పవన హతుడగుట'ను జూచి అంతులేని విషాదమున మునిగినది. విదురాదు లెన్ని విధముల హితము చెప్పినను పాటింపడని వాని దుర్మదమును తెగడినది. దైవోపహతుడు ఉచితోక్తుల వినడని పెదవి విరిచినది.

పదునొకం డక్షౌహిణు లే
పొదవంగ నలిం గొలువ నొప్పు నుర్వీశ్వరుండే
తుది నిష్పరివారుండై
గదం జేకొని యొంటి పోరి కలనిం బడియెన్. -II-41.

మొదటి రెండు పాదములందు దుర్యోధనుని సామ్రాజ్య వైభవము, శౌర్య ధైర్య పరాక్రమములు స్మరింపబడినవి. తుది పాదము లందు విభవనాశ, పరాజయ, పరాభవం వథలు పేర్కొనబడినవి. ఇవి విభావములుగా గాంధారి శోకమున విషాద దైన్య చింతా స్మృత్యాదులు సంచరించి కరుణరసము అభివ్యక్తమగుచున్నది.

భానుమతీదేవి శోకము

అంత దుర్యోధనుని వల్లభయగు భానుమతీదేవి కనిపించినది.

కొడుకు చావుకంటెం గోడలి యడలునం
బెరిగి శోకవహ్ని దరికొనంగ
నంతరంగ మిప్పు డగ్గల మెరియంగం
దొడగె దీని కేమి తుది యుపేంద్ర! -II-44.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుత్రుడు మరణింపగా గాంధారి శోకించినది. ఆ శోక మంతటితో ఆగలేదు. కోడలగు భానుమతికి వైధవ్యము ప్రాప్తించినది. దీనయై ఎల్లవేళల వగచుచుండు కోడలు పుత్రుని స్మృతికి తెచ్చుటతో బాటు శోకదేవత వలె కన్నులముందు నిలచి యుండును. ఇట్లు కొడుకు చావు కంటె కోడలి దుఃఖము గాంధారియందు అంతులేని శోకవహ్నిని రగుల్చుటకు హేతువగుచున్నది.

చూడు మిమ్ముద్దియ సుతుఁ జూచి వదన మ
ల్లార్చుచు బ్రాణేశు నాననంబు
పైఁ జూడ్కి యదరించి పాణితలంబున
నందంద నెమ్మొగ మడచికొనుచు
మరలఁ బుత్రుని దెస కరిగిన మనసు పే
రడలున మునుఁగంగ నతని చెన్ను
మోమునఁ దనమోము మోపి మూర్ఛిల్లుచుఁ
దెలిసి వల్లభు నురస్థలము గ్రమ్మ

నుడుకుఁ గన్నీరఁ దడియంగ నొఱగుచును వి
చేష్టయై యూరకుండుచుఁ జెలుల తోఁడ
దిరిగి పొగులంగ వేనలి విరియ మేన
నవులఁ దిరుగుచున్నది యక్క టకట! II-45.

భర్త కళేబరము కడజేరి భానుమతీదేవి శోకించు విధము ఇందు వర్ణింపబడినది.

మృతుడైన భర్త ఆలంబనము. సార్వభౌముడైనవాడు తొడలు విరిగి నేలపై పడియుండుట, ముద్దు కుమారుడు సమీపగతుడగుట ఉద్దీపనములు. భానుమతీదేవి చేష్టలు అనుభావములు. ఈ అనుభావ ప్రకటనమున ఒక క్రమము కనిపించుచున్నది. ఇవి మొదట పుత్రుని గూర్చియు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్వాత భర్తను గూర్చియు, అనంతరము ఆత్మను గూర్చియు ప్రయుక్త మైనవి. ఇట్టివి రెండుసార్లు ఆవృత్తమైనవి. మొదటి ఆవృత్తి యందు దైన్యము ప్రధానముగా గోచరించును. ఈ దైన్యమునకు కారణము: పుత్రుడు యువరాజు కాదగినవాడు. భర్త సార్వభౌముడు. తాను పట్ట మహిషి. భర్తృ మరణముతో ఈ వైభవమంతయు వమ్మగుట. రెండవ ఆవృత్తియందు దైన్య విషాదావేగ గ్లాన్యాదుల తీవ్రత మూర్ఛకు దారి దీసినది మూర్ఛ స్తంభ వ్యాధి జడతాదులకు సూచకము. మూర్ఛనుండి తేరుకొనుట ప్రబోధము. చెలులతో పొగలుట విలాపము. వేనలి విరియుట నిర్లజ్జాలస్య వివశతలకు చిహ్నము.

ఇందు ప్రదర్శింపబడిన వన్నియు ఆంగికానుభావములు, సాత్త్విక భావములు. ఉత్తర మున్నగువారల శోకమున వాచికానుభావ ములు అధికముగా వ్యక్తమగుచుండును.

ఈ పద్యమందలి అనుభావ వర్ణనము ఆంగికాభినయమునకు చక్కని నిదర్శనము. కవిబ్రహ్మ శిల్పపారగత్వమునకు, ప్రత్యక్ష కల్పసంవేద నకు, ఆంగికాభినయ ముఖమున రసభావ ప్రదర్శనమునకు ఈ సన్ని వేశము నిధానము.

ఈ సుమధ్యమ ఆ మహీశ్వరుని బాహుతలమున లలితోపలాల నము పొంది ప్రేమమీర నుండెడిది. కుమారుడు, పౌత్రుడు ధూళి ధూసరితమైన నేలపై పడియుండుట గాంచి గాంధారి అవశయైనది. ఇనుప గుండె గల పాపజాతి ఇంకను అంతమొందక బ్రతికియుండుట క్రూర నిర్ణయమని తలంచినది. ఇంతటి దుఃఖమున కోర్చి ఇంతవర కెవరైన జీవించి యుండగలరా? యని ఆత్మనింద గావించుకొన్నది. తల్లిని, భార్యను నట్టేట వదలి తాను పుణ్యలోకము చూచుకొనుట భావ్యమా? యని కొడుకు స్వార్థప్రవృత్తిని మోహావేశమున నిందించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరువాత భీముని గదాఘాతమునకు కూలిపోయిన పుత్రశతము చుట్టు మూగిన కోడండ్రు గాంధారికి కనిపించిరి. చందనార్ద్ర కుట్టిమముల చరణతలము లుంచుటకు నేవగించుకొనువారు భర్తల నెత్తురులు ద్రావిన నేలపై పడి పొరలుచున్నారు. ఈ దృశ్య మామె కెంత పరితాపము కలిగించెనో చెప్పలేము. తల్లిదండ్రులు పూర్వజన్మమున చేసిన పాప కర్మ వలననే నూర్వురు పుత్రులు నశించిరని ఆత్మజన్మల నిందించి, ధర్మజు డనఘుడని ప్రశంసించి నిర్వేదము పొందినది.

దుశ్శాసను కళేబరము

అచ్యుత! వీఁడె మహాభీలభుజుఁడగు
భీము గదాహతి భూమిఁ గూలి
యాతనిచేత సర్వాంగంబులందును
గలుగు గ్రొన్నెత్తురు కాంక్షఁ ద్రావఁ
బడి మఱి తెగటారి పడియున్నవాఁడు దు
శ్శాసనుఁ డీతండు సభకు ద్రుపద
పుత్రి నీడిచి తెచ్చి పొలువతనమ్మునఁ
బతులసన్నిధిఁ గురుక్షితి విభునకుఁ

గర్ణునకుఁ జిత్తసంప్రీతి గాఁగఁ దూల
పుచ్చెఁ, బెక్కువిధంబుల నొచ్చి యా మృ
గాక్షి యప్పుడు మారుతి యంతరంగ
మేర్పఁ దలఁపించు దానన యింత వుట్టె. -స్త్రీ.II-56.

దుశ్శాసనుని కళేబరము గాంధారి కంటబడినది. దుర్యోధనునిపై బడి అతి దీనముగ విలపించినట్లు ఈతని దేహముపైబడి విలపింపలేదు. గత చరిత్రయంతయు నామె మనస్సున ఒక్కసారిగా మెదలినది. కర్ణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్యోధనుల మనఃప్రీతికై పలువతనమున ద్రౌపదిని పరాభవించినందు లకే భీమునివలన దుశ్శాసనున కీ శాస్తి జరిగినదని నిజము వెలిబుచ్చి పుత్రుని నిందించి వాపోయినది.

'హరిచేత రక్షితయైన ఈ పాంచాలిని పరాభవింపదగదు. శత్రు భీకరుడైన భీముని మాటలు పెడచెవిని బెట్టక వేగమే విడిచి వంశ పవిత్రయైన ద్రౌపదిని గారవింపుమ'ని దుశ్శాసనునితో తల్లి పాంచాలి వస్త్రాపహరణ సందర్భమున హితము పలికినదట! ఇంతేకాక, క్రూరుడు నీచుడు నైన శకుని సహవాసము వదలి పుణ్యప్రారంభులైన పాండు పుత్రులతో కలిసియుండి, వంశమునకు వన్నె దెమ్మనియు ఉపదేశించి యుండినది. వాడు దీనిని వినక దుర్గతి పాలాయెనని, దైవగతి యిట్లున్న దని నిర్విణ్ణయైనది.

భీముడు నెత్తురు ద్రావి దుశ్శాసనుని పగదీర్చుట ఘోరమనియు, ఈ క్షుద్రవర్తన మాతనికి పెంపు గూర్పదనియు తగని విధమున పగ దీర్చుకొన్నందులకు నిందించినది.

దుశ్శాసనుని చేష్టలు గాంధారికి శోకమును గాక కోపమును పెంచినవి. కర చరణములు సాగి వికీర్ణమైయుండుట, ఉరము వికృత ముగా నుర్వి ద్రెళ్ళి 'కేసరి నఖంబుల వ్రవ్వఁబడ్డ గజంబు చాడ్పున' నుండుట ఆమె హృదయమును కలత పెట్టినవి.

ఈ ఘట్టమున గల తొమ్మిది పద్యములలో తుది పద్యమున గల దుశ్శాసనుని దురవస్థయే గాంధారికి పుత్రశోకము కలిగించినది. మిగిలిన పద్యములందు గత విషయ స్మరణవలన కలిగిన కోపమిశ్రిత విషాదము గోచరించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికర్ణుడు

వీఁడె వికర్ణుండు వాఁడి మెఱుంగు మే
ఘంబుల గముల మధ్యంబునందుఁ
దేజరిల్లెడు మాడ్కి రాజిల్లుచున్న వాఁ
డతి సాంద్ర హస్తికాయములలోనఁ
కార్ముకజ్యాకిణ కఠినమైయున్న యి
బ్బాలుని ముంజేయి బాల గృధ్ర
మోపదు కబళించియును జంచుపుటమునఁ
జీరంగఁ జూచితే శౌరి యితని

రమణి పొరిఁ బొరి గన్నీరు గ్రమ్మఁ జుట్టు
మెలగి కాకుల గ్రద్దలఁ దొలఁగ నడుచు
చున్నయది పాసి యవి వోవకున్న నిట్టు
సూతురే తల్లులెందును సుతుల నకట ! -స్త్రీ. II-65.

వికర్ణుడు ధర్మ తత్త్వజ్ఞుడు. ధైర్యవంతుడు. నిండు సభలో ద్రౌపది యవమానింపబడునపుడు భీష్మద్రోణాదులు మౌనము పూనినను తాను ధర్మ నిర్ణయము చేయబూనినవాడు. ద్రౌపది అధర్మ విజిత యనియు, కులకాంత నవమానించుట తగదనియు గట్టిగా వక్కాణించి యుండెను.

ఈ వీరుడు గుణోజ్జ్వలుడే కాడు, సౌందర్యోజ్జ్వలుడు కూడ. గుట్టలవలె ప్రోగైయున్న ఏనుగుల కాయముల మధ్య విరాజిల్లు వికర్ణుడు నీలమేఘముల నడుమ మెరయు మెరుపువలె గాంధారికి తోచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార్ముక జ్యాకిణ కఠినమైన వీని ముంజేయిని బాల గృధ్రము కబళించియు చీల్చలేకున్న దనుట వలన నితని ఉజ్జ్వల హస్తము బీభత్సమున కెట్లు పాత్రమైనదో తెలియుచున్నది. అతని ప్రియ, కన్నీరు గార్చుచు కుణపము మీద వ్రాలుచున్న కాకుల గ్రద్దల నదల్చుచున్నది. అయినను అవి తొలగక అంగములను లాగ యత్నించుచునే యుండినవి.

ఈ వర్ణనమున సౌందర్య, బీభత్స, శోక దృశ్యములు కనిపించుచున్నవి. ఇవి గాంధారి శోకమునకు ఉద్దీపనములై చింతా విషాద దైన్య జుగుప్సా నిర్వేదాదులను సంచరించునట్లు చేసి, కరుణమును వ్యక్తము చేయుచున్నవి.

దుర్ముఖుడు

ఇంతలో భీముని గదాఘాతమునకు బలియైన దుర్ముఖుడు కంట బడెను. వాని దేహము దుమ్ములో కూరుకొనిపోయి యుండినది. నక్క, తోడేలు కలసి వాని ముఖమును సగము తినివేసినవి. అయినను, భావించి చూడ సప్తమినాటి చంద్రునివలె వెలుగుచున్నాడట!

బీభత్స సౌందర్యము లందు పెనవేసికొనిపోయి శోకోద్దీపనము కలిగించుచున్నవి.

దేవతలు పానము చేయగా మిగిలిన కృష్ణపక్ష సప్తమినాటి అర్ధేందు బింబ సౌందర్యము ఆమె దృష్టిలో మెదలి యుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివింశతి: దుష్ప్రహుఁడు

అంగంబు కోమల మంతరంగంబు చా
        తుర్య నిరూఢంబు శౌర్యఘనుఁడు
వీడె గోవింద! వివింశతి, యీతండు
        సొబగుండు మెలతలు సుట్టు నెపుడు
నప్సరోగణ మమరాధిపుఁ గొలిచెడు
        చాడ్పునఁ బాయక సమ్మదంబు
చిగురొత్త నుండుదు రగరు కస్తూరికా
        చందనా ద్యనులేపశాలి యిపుడు

గ్రద్దలును గాకులును జుట్టుఁ గదిసి యుండఁ
దఱచు నెత్తుటఁ దోగిన తనువుఁ దాను
నున్నవాఁడు గానాకర్ణనోత్సుకుండు
నక్క లఱచెడు చేరువ నక్కటకట! -స్త్రీ. II-70

శృంగార బీభత్సములు కరుణ రసమునకు పోషకములుగా నిందు వర్ణింపబడినవి.

అనంతరము గాంధారికి దుష్ప్రహుడు కనకపుంఖ శరావృత గాత్రుడై కనిపించెను.

కనకపుంఖ శరావృత గాత్రుఁడైన
దుష్ప్రహుడు చచ్చియుండియుఁ దోయజాక్ష!
వికచ నవకర్ణికార సంవేష్టనంబు
గలుగు శైలంబు తెఱగునఁ బొలిచెఁ జూడు. -స్త్రీ.II-71

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వర్ణపుంఖములుగల శరములను శత్రువులు వెనువెంట ప్రయోగించుటచే అవి దుష్ప్రహునిచుట్టు దట్టముగా నాటుకొని ప్రకాశించు చుండినవి. ఆ దృశ్యము గాంధారికి వికసించిన కర్ణికార పరివేషముగల శైలమువలె తోచినది. పర్వతోపమానము మరణించియు దుష్ప్రహుడు గాంభీర్యౌన్నత్యసౌందర్యములు కోల్పోలే దనుటకు సూచించు చున్నది, ఇది గాంధారికి శోకము గూర్చినది.

అభిమన్యుడు

"అభిమన్యుడు శత్రుసైన్యము పెద్దయని తలపక, నిర్లక్ష్యమున మహోగ్రమైన ధైర్యోత్సాహములను ప్రదర్శించి పద్మవ్యూహమున ప్రవేశించెను. దుర్యోధనుడు చతురంగబలముతో నతని గవిసెను. అత డావిజృంభించిన సైన్యమును రూపుమాపెను. అపుడు మహాయోధులైన కర్ణుడు, ద్రోణుడు, అశ్వత్థామ, మద్రేశుడు, కృపాచార్యుడు ఒక్కపెట్టున పైన విరుచుకొని పడగా దేవతల ప్రశంసల నందుకొనుచు మన అర్జున పుత్రుడు పడిపోయెను" అని గాంధారి కృష్ణునకు నివేదించినది. పాండవు లెంత శత్రుపక్షము వారైనను గాంధారికి మరదికొడుకులు. అభిమన్యుడు కృష్ణుని చెల్లెలి కుమారుడు సరే సరి అందుచే ఆమె 'మన నరతనయుఁ డొప్పెన్' అని ఆ బాలుని పరాక్రమము ప్రశంసించి వాపోయినది.

పాడిమాలి తన్నుఁ బలువురు పొదివినఁ
బోరి తద్ద దప్పిఁగూరి నిదుర
పోయెనొకొ! సుభద్రపుత్రుండు మృతుడైనఁ
జెలువమింత యేల కలుగనేర్చు. -స్త్రీ. II-74.

'పాడిమాలి పొదవి'నందుకు గాంధారి ఆత్మపక్షీయులను గర్హించినది. పడిపోయిన అభిమన్యుని సౌందర్యమునకు ముగ్ధయై, విషాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున నాతడు బ్రతికియున్నట్లుగనే వితర్కించినది. శృంగారమునకు విభావము కాదగిన ఈతని అతిలోక సౌందర్యము కరుణమునకు విభావము కావలసివచ్చినది.

ఉత్తర శోకము

ఉత్తర యిక్కుమారోత్తము నురమున
    వ్రాలి మోమునఁ దన వదన కమల
మందంద సేర్చుచున్నది మున్ను గన్నంత
    మెలగంగ నేరక చెలుల మాటు
గొను సిగ్గు పెంపున వనట నిట్లయ్యె ని
    ప్పుడు మాటిమాటికిఁ బొలఁతి ప్రియుని
గనుఁగొని బిగియారఁ గౌఁగిలించుచు శిర
    మూరుతలంబున నునిచి పాణి

పల్లవంబున నాననమల్ల నల్ల
దొడయుచును నిన్నుఁ జూచుచుఁ దోడుతోడఁ
బొడము పెల్లగు కన్నీరు దుడిచికొనుచు
నలత పెనువెల్లిఁ దేలెడు నంబుజాక్ష! -స్త్రీ. I-75.

ఉత్తరాభిమన్యుల వివాహము యుద్ధముకంటె ఆరేడు నెలల ముందు జరిగియుండెను. ఉత్తర మేనినుండి ఇంకను వివాహమంగళ చిహ్నములు తొలగలేదు. ఇంతలోనే వైధవ్యము ప్రాప్తించినది. అకాల భర్తృ మరణము సహింపలేక శోకించుచు ప్రియుని నిర్జీవమైన హృదయముపై వ్రాలిపోయినది. ప్రేమ, విషాదములు మీర అతని మోమున తన వదనారవిందము నటనట అద్దుకొన్నది. పూర్వము భర్తను చూచినంతనే సిగ్గుచే చెలుల మాటున దాగెడు ఉత్తర లజ్జావిహీనయై జడుడై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడియున్న ప్రియుని మాటిమాటికి ఆలింగనము చేసికొనుచున్నది. శిరమును తొడలపై నుంచుకొని చిగురుకేల నాతని మోముపై ప్రేమతో మెల్లమెల్లగ రాయుచున్నది. ఇది మోహమునకు చిహ్నము.

ఉత్తర కృష్ణుని చూచుచుండినది. ఇట్లు చూచుటలో 'నీ చెల్లెలి కుమారున కెంత ఘోరము దాపురించినది! మీ రెవ్వ రాతనిని కాపాడక పోయితిరి. నాకెంత దైన్యము కలిగినది' అని విన్నవించుట వ్యక్తమగును.

ఇందు ఉత్తర యొక్క ఆంగికానుభావములు ప్రదర్శింపబడి వానిద్వారా ఆమెయందలి శోకతీవ్రత వ్యక్తీకరింపబడినది. తర్వాతి పద్యములందు వాచికానుభావములు శత్రునిందాది రూపమున వర్ణింపబడుట కాననగును. అశ్రు వైవర్ణ్య స్వేదాదులు సాత్త్వికములు. మోహస్మృత్యాలస్య, రత్యావేగాదులు సంచారి భావములు.

ఉత్తరనుండి వెలువడిన యనుభావములు గాంధారి శోకమునకు ఉద్దీపనములుగా పనిచేసినవి.

భద్రచారిత్ర! సుభద్రను నిర్జర
ప్రతిమానులగు పాండురాజసుతుల
బాసి యెందరిగితి, పార్థునిపట్టి న
చ్యుతుని యల్లుని సమరోర్వి జెనసి
పరిమార్పజాలిరెవ్వరు! పెక్కు భంగుల
మాటలాడగ మారుమాట లేల
యాడవు నాతోడ నస్త్రగురుండుఁ ద
త్తనయుండుఁ గృపుడు రాధాసుతుండుఁ
బాడి మానుసులంద్రు నిబ్బాలు నొకనిఁ
బొదివి రిస్సిరొ! పెక్కండ్రు ప్రోదలిదియు
మగటిమియె క్రించు పనికిట్లు దెగినయప్పు
డుల్లములు వారలకు నెట్టులుండె నొక్కొ! -స్త్రీ. II-77.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరులు మరణానంతరము దేవతలుండు స్వర్గమును చేరి సుఖము లనుభవింప గోరుదురు. పాండవులే దేవసములైనప్పుడు వారున్నదే స్వర్గము కదా! వారలను వదలి యెం దరిగితివని ప్రశ్నించినది ఉత్తర. సర్వ దిగ్విజయము గావించినవాడును, సర్వలోకముల జయింప సమర్థుడును అయిన ధనంజయుని పుత్రుడు అంతమొందింపబడుట ఆమెకు, విస్మయము కల్గించి, 'ఎవరీపని చేసినద'ని వితర్కించినది. 'అచ్యుతు' డని సాభిప్రాయముగ పేర్కొని అతని యల్లునకు చ్యుతి గూర్చిన వాడెవ్వడని గద్దించినట్లు పలికినది. వీనికి ప్రత్యుత్తరము లీయనందు లకు మోహమున అభిమన్యుని మందలించినది యుద్ధ ధర్మము సమగ్ర ముగ తెలిసిన ద్రోణాచార్యాది ప్రౌఢులు బాలుని పొదవి చంపుట అన్యాయమని నిందించినది. వారీ నీచ కార్యమునకు పూని రెట్లని విస్మ యమున వితర్కించినది.

తాను లేనిచోట తన పుత్రుని పలువురు పొదివి వధించిన వంచ నకు ధనంజయుని 'మన మెమ్మెయి నురియు నొక్కొ' అని అతని బాధను భావించినది పాండవులు విజయము పొందియు నిను గోల్పోయి మోదము పొందరని విషణ్ణయైనది.

వీరస్వర్గ మలంకరించువారు దేవ వనితంతో కూడి యుందురను ప్రసిద్ధి ననుసరించి, స్త్రీ సహజమైన మనోభావముల నిట్లు వ్యక్తీకరించి ఉత్తర తపన పడుచున్నది.

'ఓ యర్జునపుత్రా! నాకలోకమున నీవిపుడు అనురాగ వచనముల దేల్చి, కురులు సవరించుచు నన్ను లాలన చేసినట్లు ఏ వనితను లోలాత్మగా జేయుచున్నావు! సౌందర్యము, నైపుణ్యము మెరయునట్లు అప్సరాంగనల మనస్సులు కలచి క్రీడింతువు గాక! అంగనాగోష్ఠి నున్నప్పుడు నా నడవడి బుద్ధి దలంతువా?'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు స్వర్గతుడైన ప్రియుని పర్తనను ఊహించి విషణ్ణయైనది ఉత్తర.

సీ .... నీ పొందుగాంచి
యాఱు నెలలు వోయె నంతియ యింతియ
కాని లేదె తొంటి మేనఁ జేసి
నట్టి మేలు మోహనాకార! యభిమన్య
వీర! నిర్వికార! వినుతసార! -స్త్రీ. II-82.

ఉత్తర ప్రియుని పొంది ఆరు నెలలైనదట. అంతకంటె నెక్కుడు ఫల మనుభవించుటకు తనకు పూర్వ జన్మమున చేసిన పుణ్యము లే దనుచున్నది. అజ్ఞాత వాసాంతమున ఉత్తరాభిమన్యుల వివాహము జరిగినది. అప్పటినుండి సమరోద్యోగము ప్రారంభమైనది. ప్రియాసహితుడై అభిమన్యుడు లీలోద్యానములందు విహరించు ప్రాయమది. శౌర్య ఘనుడగుటచే తండ్రులతోబాటు సమర సన్నాహమున గడపెను. పసుపు బట్ట లింకను మాయని ఆ సుమంగళికిపుడు వైధవ్యము ప్రాప్తించినది. పూర్వ స్మృతులు మాత్ర మామెకు మిగిలినవి. ప్రకృతి మధురములైన ఇట్టి పూర్వ స్మృతులు ఉత్తర శోకమునకు ఉద్దీపకములై సామాజికుల హృదయములను కరుణరసాప్లావితము సేయుచున్నవి.

ఉత్తర శోకమున తొంగిచూచుమౌగ్ధ్య చాపల్యములు ప్రౌఢలగు అన్యకాంతల శోకమున కనిపింపవు.

విరాటుడు

ద్రోణుని శరఘాతమునకు నేలగూలిన విరాటరాజు మేను పేరిన నెత్తురున మునిగియుండినది. వాయువతని మోమునిండ తెరలు తెరలుగా దుమ్మెత్తిపోయుచుండెను. ఎంత అదల్చినను గృధ్ర కాకాది పక్షిజాతములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతనిచుట్టు మూగుచునేయుండినవి. ఈ దృశ్యమును గాంచిన స్త్రీ జనము మిన్నుముట్ట హాహాకారములు చేయుచుండెను.

కర్ణుడు

పాండుపుత్రుల భుజాబలమున కులుకక
యెవ్వీరు ప్రాపున నెదురునడచె
దుర్యోధనుడు; గొంతి తొలిచూలికెవ్వడు
హృదయశల్యంబటు నిదుర సెరచు;
నట్టి కర్ణుండు మరాంధ సింధురము బ
లోద్ధత ద్విరద మహోగ్ర విక్ర
మమునఁ గీ టడఁగిన మాడ్కి నర్జును బలు
గడిమిచేఁ దెగటార్పఁబడియె; వీని

బాహు విలసనమునఁ బడిన మహాయోధ
వరులనేకు లితడవార్య రోష
దూషితుండు పరుషభాషణశీలుండు
ధైర్యధనుఁడు దానశౌర్యశాలి. -స్త్రీ. II-౭౭.

కుమారాస్త్రవిద్యా ప్రదర్శనమునాడు అర్జునుని అతిలోక విక్రమ ప్రదర్శనమునకు ఎదురునిలిచి కర్ణుడు తన ప్రతాపమును చూపెను. నాటినుండి దుర్యోధనుడు పాండుపుత్రుల భుజవీర్యమున కులుకక కర్ణుని ప్రాపున వారల కెదురు నిలువ గలిగెను. కర్ణుని పరాక్రమము ధర్మసూనునకు సింహస్వప్నము. ఇతడు ధైర్యధనుడు, దానశౌండుడు. ఇట్టి కర్ణుని ఉదాత్త గుణముల స్మరణము గాంధారి శోకమును తీవ్రతర మొనర్చెను. శౌర్యోన్నతుడైన ఈతడు మదాంధసింధురము బలోద్ధత ద్విరద మహోగ్రవిక్రమమునకు గీటడగినటుల బీభత్సుని విజృంభణమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెగటార్పబడెనని దైన్య, విషాద చింతాదులు మనమున గ్రమ్మ ధృత రాష్ట్రుని పత్ని వాపోయినది.

విజితుడు సింహముగను, పరాజితుడు గజముగను ఉపమింప బడుట సామాన్యముగ కన్పట్టును. కర్ణార్జును లుభయులును పరాక్రమ మున దీటైనవారగుటచే ఇరువురును గంధ సింధురములుగ పోల్చబడిరి.

ఇత డవార్య రోషదూషితుడు, పరుషభాషణ శీలుడని రాధేయుని అవగుణములను వెలికిబెట్టినది గాంధారి. ఈ సన్నివేశమున వీరము కరుణమునకు పోషకము.

కర్ణపత్ని శోకము

కర్ణుని రమణీరత్నము నేలపైబడి పొరలుచు-
పరశురాముని శాపంబు బాణశక్తి
గ్రాఁప బ్రాహ్మణ శాపంబు రథము సిక్క-
వఱప గాండీవధరుచేతి మెఱుఁగుటమ్ము
మన్నిగొనియెనె యో కర్ణ! మగలరాజ! -స్త్రీ. II-91.

అని, వీరాధివీరుడైన కర్ణుడీ దుర్దశకు చేరుకొనుటకు గల కారణ ములు స్మరించి, అవి విభావములు కాగా విషాద నిర్వేదములు ప్రక టించినది.

పుడమిని బడి యేడ్చుచుండినది లేచి-
కాకులును గ్రద్దలును దిన్నఁ గడును ద్రెస్సె
యపరపక్ష చతుర్దశి యమృతకరుని
కరణి నొప్పెడు కర్ణు మొగంబుమీద
వనిత యందంద మోపెడుఁ దన మొగంబు. -స్త్రీ. II-93.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకులు గ్రద్దలు పొడిచి తినుటచే రాధేయుని మొగమంతయు ఖండితమై పోయినది. ఆప్తుల కాహ్లాదము గూర్చు నాతని ముఖ మండలము, షోడశ కళావిలాసము వికలమై కళామాత్రావశిష్టమగు కృష్ణపక్ష చతుర్దశి నాటి చంద్రరేఖ[1] వలె నున్నది. అట్టి భర్తృ ముఖముపై ఆతని పత్ని తన మోము నందంద మోపుచుండినది. ఈ యను భావము ఆయమ శోకమున సంచరించు మోహ విషాద దైన్యోన్మాదము లకు సూచనము.

మహాదాతమైన కర్ణుని కుణపముకూడ పక్షుల కాహారమై అతని దాతృత్వమును చాటుచున్నది.

బాహ్లీకుడు

ఆనంతరము కురువృద్ధుడైన బాహ్లీకుని మేను గాంధారి కంట బడెను. కంక గృధ్రాదులు కబళింపలేదు కాబోలు! ప్రాణము పోయినను ముఖ కాంతులు తగ్గలేదు. ఆననము పూర్ణిమనాటి చంద్ర బింబమట! నిద్రపోవు వాలు మృగమువలె నున్నవాడీతడని ఆమె శోకింప దొడగినది.

సైంధవుడు

గాంధారి పుత్రికయైన దుస్సలకు భర్త సైంధవుడు దుర్యోధ నాదులు ఎంద రడ్డుపడినను లెక్కింపక అర్జునుడీతని శిరమును ఖండించి తన ప్రతిజ్ఞ నిలుపుకొనెను, అరణ్యవాసము సలుపునపుడు పాండవులు

1. కళాశేషశ్చన్ద్రః సురతమృదితా లాలవనితా
తనిమ్నా శోభన్తే గళిత విభవాశ్చార్థిషు...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేనిది చూచి వీడు ద్రౌపదిని బలవంతముగ లాగుకొని పోయెను. నాడే పాండవులచేత తెగదగినవాడు. చెల్లెలు దుస్సలను దలచి కరుణించి, వారు వీనిని వదలివేసిరి. దైవకృతము తప్పింపరానిదగుటచే వారికి దుస్సల యెడగల కరుణ తొలగిపోయినదిపుడని నిట్టూర్చినది గాంధారి.

హృదయమున వగలేని యట్టిట్టు నట్టుఁ
దిరుగుచున్నది దుస్సలవరుని శిరముఁ
గానకీకూతు నిమ్మెయిఁ గనుటకంటెఁ
దలపనెక్కుడు దుఃఖంబు గలదె కృష్ణ! -స్త్రీ. 11-97.

విజయుని అస్త్రఘాత తీవ్రతకు జయద్రథుని శిరమెచ్చటనో దూరమున పడిపోయినది. అది దొరకక దుస్సల ఉన్మత్తయై అటునిటు తిరుగుచుండినది. చింతావేగ మోహ విషాద దైన్యాదుల ప్రజ్జ్వలనముచే అశ్రువు లింకిపోవ ఆమె హృదయము శూన్యమైనది. ఇట్టి బిడ్డను చూచుట కంటె నెక్కుడు దుఃఖము మరియొకటి యుండబోదని కృష్ణునకు చెప్పి గాంధారి వాపోయినది. 'అట్టిట్టు తిరుగుట' యను అనుభావము ఉన్మాద విషాద దైన్యములకు వ్యక్తరూపము. ఇది గాంధారి శోకమునకు ఉద్దీపనము.

పుత్రశోకార్తయైన ధృతరాష్ట్రపత్ని హృదయము మొదలే బాధతో నిండియుండినది. కుమార్తె శోకావతారము ప్రత్యక్షమగుటతో నామె శోకము హృదయమును భేదించి వరదలై పారినది.

నాటిరాత్రి అర్జునుడు చేసిన ప్రతిజ్ఞను వేగులవలన తెలిసికొని దుస్సల సైంధవునకిట్లు బుద్ధి చెప్పినదట :

22)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయు ప్రతిజ్ఞకు త్రిజగంబు లోపల
నడ్డంబులేదు సుమ్మధికుడంటి
కురురాజు సైన్యంబు బిరుదు నమ్మకుమంటి
గురుడు పార్థునకు మార్కొనడయంటి
నరుడాయ నొకనికైనను బుద్ధి గొనదంటి
సమరంబు నీకు నసాధ్యమంటి
ధర్మపుత్రుడు నిన్ను దయ(గాచు(బొమ్మంటి
నా మాట విన(గదె నాథ యంటి
రాజతిలక! రాజ! రాజ కంఠీరవ!
రాజరత్న! దివసరాజతేజ!
రాజరాజ యనుచు రాజన్య సైంధవ
రాజు(బనుపుచుండె నాజిలోన. -స్త్రీ.II-99.

అర్జునుని ప్రతిజ్ఞయందలి తీవ్రత, దుర్యోధనుని సైన్య దౌర్బల్యము సమగ్రముగా తెలిసిన దుస్సల భర్తను యుద్ధమునకు వలదని అతి దైన్యముగ వేడుకొన్నది. వాడు వినక యుద్ధరంగమున దూకి దుష్ఫల మనుభవించెను. దుస్సల మాటలు నిజమైనవి.

గత సన్నివేశ స్మరణము ఉద్దీపనము. రాజతిలకాది సంబోధన రూపమైన విలాపము లనుభావములు. విషాదావేగ స్మృతి దైన్యాదులు సంచారి భావములు. కుమార్తె విలాపములు తల్లి శోకమునకు తీవ్రతను గూర్చినవి.

తోడ(బుట్టువు విధవయై తొల(గి యునికి
కోర్చి చలమున(బతి(దెగటార్చి సంత
సించితిరె తండ్రులార మీరంచు(బాండు
పుత్రకుల దూఱుచున్నది పొల(తి వింటె. -స్త్రీ. II-100.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీకి వైధవ్యమును మించిన దుఃఖము మరొకటి లేదు తోబుట్టువు శోకము ఆత్మశోకముకంటె నెక్కుడు కనుక అన్నదమ్ము లామె భర్త తప్పులు చేసినను సహింతురేకాని అతనికి కీడు కలుగనీయరు.

అరణ్యమున నున్నప్పుడు సైంధవుడు తమ కపచారము కావించి నను చెల్లెలి భర్త యని చంపక పాండవు లతనిని కరుణించి వదలిపెట్టిరి. అర్జును డీతని చంప ప్రతిజ్ఞ పూనినపుడు వలదని దుస్సల వారించినను అతడు వినలేదు. అపుడామె 'ధర్మపుత్రుడు నిన్ను దయగాచు పొమ్మ' న్నది. రెండవసారికూడ పాండవులు కరుణింతురని ఆశించినది. అది జరుగలేదు. కావున పతిని తెగటార్చి, చెల్లెలికి వైధవ్యము కూర్చి సంత సించితిరా! అని వారిని నిందించినది.

శోకమునందును గాంధారి సత్యము వైపు మొగ్గు చూపును. భర్త యైనందులకేమో దుస్సల సైంధవుని దుర్మార్గమును స్మరింపలేదు.

అభిమన్యుని కర్ణాదు లెందరో కలిసి పొదవి చంపిరి. సైంధవుడు మాత్రము ధర్మజాదులను పద్మవ్యూహమున చొరకుండ అడ్డుపడెను. ఇది సౌభద్రుని మృతికి హేతువుకాదు. కనుక తప్పు సైంధవునిపై పెట్ట దగునో! తగదో! యని వితర్కించి, పార్థుని ప్రతిజ్ఞకు మాత్ర మిత డొక్కడే పాత్రుడయ్యెనని గాంధారి చింతించినది.

శల్యుడు

అంత శల్యుని దేహము త్రోవలో నెదురయ్యెను.

బోరగిలఁ బడ్డవాడుఁ గపోల మొకటి
పుడమి మోచినయది, మోపు పొలుపు సెడదు
వీడె చూచితె శల్యుండు, వెడలియున్న
జిహ్వ దినియెడు వాయసశ్రేణి కృష్ణ! -శ్రీ. II-10౩.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని గదాయుద్ధమున అప్రతిముడు, కౌరవసేనానియునైన శల్యుని గూర్చి దైన్యావేగ జుగుప్సా విషాదాదు లలముకొన విలపించినది.

శల్యుడు మాద్రికి తోబుట్టువు. ఆ బాంధవ్యమైన చూడక ధర్మజుడు చంపెను. కావున-

'చుట్టపుతనమేల రాజసుతులకు గలుగున్'

అని రాజపుత్రుల కఠిన మనస్కతను గర్హించినది. కర్ణునీతడు భాషాస్త్ర పంక్తితో సంక్షుభితుని చేసిన విషమ ఘట్టమును స్మరించినది. బురదలో చిక్కుకొనియున్న ఆబోతును పొదవియున్న మొదవు కదుపుల వలె ముఖముల దైన్యము తాండవింప శల్యుని చుట్టు అతని ప్రియు రాండ్రు మూగి విలపించుచుండిరి. ఇది యామె శోకాధిక్యమునకు హేతు వయ్యెను.

భీష్ముడు

భీష్మునివలె బల శౌర్యములు ప్రదర్శించువా రీ లోకమున మరి యొకరు కాన్పింపరు. రణమున మార్కొని తన నెవ్వరు గెల్వలేరని తెలిపి, చంపుకొండని, పాండవులపైగల కరుణచే తన మరణ మర్మమును చెప్పిన మహోదారు డీతడు. తండ్రికై రాజ్యము త్యజించి బ్రహ్మచర్యమును పూనెను. కురువంశము వికలమగువేళ ఉపాయమున రక్షించి కురునికరముతోడనే మడిసెను. ఇవి భీష్ముని దర్శింపగనే గాంధారి ప్రశంసించిన విస్మయావహములగు ఆ 'పురుషార్థ సారభూషణుని' గుణములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరశయనమున గంగకు
మారు(డు కల్పక్షయమున మార్తాండు(డు సం
చారమెడలి ధర(బడి యొ
ప్పారెడు చందమున వెలిగె నంబురుహాక్షా! -శ్రీ. II-117

భీష్మని అతిలోకమైన చరితము గాంధారి విస్మయమునకు ఆలంబనము. లోకాతీత పరాక్రమము, బ్రహ్మచర్య దీక్షాదులు ఉద్దీపనములు. ఔత్సుక్యావేగ స్మృతి విషాదమత్యాదులు సంచారి భావములు. బొమలు పైకెత్తుట, రోమాంచము మున్నగునవి ఆక్షిప్తములగు అనుభావములు. వీనిచే అద్భుతము అభివ్యక్తమగుచున్నది.

కల్పాంతమున సూర్యుడు కాలము దప్పి భూమిపై బడుటయు అద్భుత విషాదావహము. భీష్ముడు భూమిపై కూలుట కౌరవవంశ కల్పాంతమునకు సూచకము.

ఇంతటి మహనీయ చరితుడు అస్తమించె గదా! యని గాంధారి చింతావిషాద దైన్యాదు లుట్టిపడ విలపించినది.

అద్భుతము కరుణమునకు పోషకముగ నిచట నిబంధింపబడినది.

ద్రోణాచార్యుడు

ద్రోణుడు శత్రు వనమునకు దావాగ్నివంటి వాడు. ఎన్ని అస్త్రములందు ఇంద్రుడు పరిజ్ఞాతయో అన్ని యస్త్రములందు ఈతడు పరిణత ప్రజ్ఞుడు. పరశురామునకు వలె ధనుర్వేద మీమహనీయునకు సంవిధేయము. సర్వ వేదములు సుపరిచితములు. ఈ తేజస్వి శిక్షణ వలననే అర్జునుడు కార్ముక విద్యయందు సిద్ధహస్తుడు కాగల్గెను. తక్కిన కౌరవ వర్గము, సాత్యకి ప్రభృతులు ఈ సువిశాల బుద్ధిని ఆశ్రయించుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలననే మహాస్త్ర విదులైరి. ఇతనికి దీటైన యోధుడు లోకమున మరొకడు లేడు. ఇట్టి గురుని నమ్ముకొనియే కౌరవులు పాండుపుత్రులను యుద్ధమునకు ఆహ్వానించిరి. తుదికి పగతురు ఇమ్మహాత్ముని నరకి వేయగా దిక్కులేక పడియున్నాడు! అని గాంధారి దైన్య, విస్మయ, విషాద, చింతాదులు హృదయము నాశ్రయింప శోకించినది.

తోటకము :

సతతంబును శిష్యులు సద్వినయా
న్వితులై ప్రణమిల్లెడు వీరి పద
ద్వితయంబుఁ గడుంజెడఁ దిన్నవి సూ
చితె నక్కలు దైవము చెద్దిఁ గదా! -స్త్రీ. II-122.

రాజాధిరాజులు శిష్యులై వినయమున నీతని పాద ద్వయమునకు మ్రొక్కుచుండువారు. నేడవి నక్కల పాలబడి జుగుప్సకు లోనగుట దైవ ఘటనమని వాపోయినది.

కృపి శోకము

కృపుని తోఁబుట్టువు కృపి తన భర్త ద్రో
ణాచార్యపాల దైన్యంబు గదుర
వేణియు మొగమున వెంట ముసుంగు వ
డంగ రాల్పడిన యెలుంగుతోడఁ
బలవించి పలవించి బహుశిష్యులయ్యతి
రథవర్యు నస్త్ర శస్త్రములు రథము
నవయవంబులును జిలాకలనంబు సే
యుచు సామగాన సంయుక్తవదను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లగుట సూచి సామ మతికరుణంబుగాఁ
దాను బాడఁజొచ్చె మానిలాగ్ని
సౌదనమర్చి యవ్విశుద్ధాత్మ నొండొక
యగ్నివోలెఁ బెట్టి రందుఁ గృష్ణ! -త్రి. II-124.

కృపి శోకమున కాలంబనను ద్రోణాచార్యుని మరణము. పాదములు నక్కలు దినుట, అస్త్ర శస్త్రములు, అంగాదులు అగ్ని యందుంచుట మొదలయినవి ఉద్దీపనములు. కేశములు మోముపై ముసుగు వడుట, విలపించుట, సామ మతికరుణముగా పాడుట మున్నగునవి యను భావములు. దైన్యాదులు వ్యభిచారులు. వీనిచే కృపి శోకము కరుణ రస రూపమున అభివ్యక్తమగుచున్నది.

కృపి మున్నగు శిష్యులు సౌద
యపసవ్యము గాగఁ దిరిగి యరిగిరి శోకా
ర్తపు టొడళులతో గంగకు
నపగత శరవిద్య యయ్యె నవని కటకటా! -త్రి. II-125.

ధనుర్వేదాచార్యుడైన ద్రోణునితోబాటు శరవిద్యయు లోకమును వీడిపోయెనని గాంధారి పొందిన విషాదము ఇంతంతనరానిది. పాండు పుత్రులు, తమ పుత్రులును చిన్ననాట అస్త్ర విద్యాభ్యాసము చేసినది మొదలుకొని, మహాభారత సంగ్రామము ముగియువరకును ద్రోణాచార్యుని అస్త్రవిద్యాప్రభావము కన్నులార చూచినది. దానికి విస్మితయైనది. ఆ మహనీయుని కడ అపూర్వములైన ఘోరాస్త్రముల ప్రయోగోప సంహారములు తెలిసినవారును ఆ మహా యుద్ధమున ప్రాణములు గోల్పోయిరి. భరత వర్షము క్షాత్ర శూన్యమైనది. అర్జునుని వంటివారు ఒకానొక రున్నను ఆ విద్య నభ్యసించువారు లేరైరి. శస్త్రాస్త్రముల వలని విషమ ఫలమును తాము ప్రత్యక్షముగా ననుభవించువారు కావున నిర్వేదాపన్ను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లైన అర్జునాదులు తమ నెవరైన ఈ విద్యను గూర్చి ఆశ్రయించినను వారలకు అందలి రహస్యములు చెప్పుటకు సిద్ధముగ లేకుండిరి కాబోలు!

యుద్ధ విద్య నేర్పిన గురువులు, విద్య నభ్యసించిన శిష్యులు దైవవశమున పరస్పరము ఘోరాస్త్రముల ప్రయోగించుకొని యుద్ధ జ్వాలకు ఆహుతి కావలసి వచ్చినది. దీనితో ధనుర్వేదమునకు గురు శిష్య పరంపర నశించి ప్రచారమునకు అవరోధ మేర్పడినది.

మహాభారత యుద్ధానంతరము మన దేశముపై జరిగిన విదేశీయ దుర్రాక్రమణల పరంపరను తలచుకొన్నచో అస్త్రవిద్యా వినాశము వలన కలిగిన దుష్ఫలము అవగతము కాగలదు.

ఇట్లనుకొన్నచో 'అపగత శరవిద్య యయ్యె'నని గాంధారి పొందిన విషాదమున సహృదయులందరు సహభాక్కులగుదురు.

భూరిశ్రవసోమదత్తులు

కురువృద్ధుడైన బాహ్లికుని పుత్రుడు సోమదత్తుడు భూరిశ్రవుడు ఈతని కుమారుడు. భూరిశ్రవుడు తన తండ్రికంటె ముందే అర్జునునిచే చేయి నరకబడి యుద్ధభూమియందే ప్రాయోపవిష్టుడై ప్రాణాయామ పరాయణుడయ్యెను. తన నవమానించిన కారణమున సాత్యకి కృష్ణార్జునులు వారించినను వినక ఆ యోగనిష్ఠుని శిరమును దునిమెను.

భూరిశ్రవుడు చేయి తెగినను లెక్కింపక అపసవ్యకరమున శరములు పరచుకొని యోగమార్గమున ప్రాణత్యాగమునకు సిద్ధపడెను. ఆత్మదుఃఖము నేమాత్రము లెక్కింపక రణ రంగమున ఆసీనుడై మోక్షము నందుకొనబూనిన ఈ స్థితప్రజ్ఞునివంటివాడు మరొకడు కన్పింపడు. కావుననే గాంధారి ఈతనిని సుకృతపరుడని ప్రశంసించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాత్యకిని కోపించినది. గ్రద్ద లొలిచి తిను జుగుప్సావహ స్థితిలో భూరి శ్రవుని చూడవలసివచ్చెగదా! యని వాపోయినది క్రోధమిశ్రితమైన ఈ శోకము ఇట దీప్తిని సంతరించుకొన్నది.

సోమదత్తుడు మృతుడైనను, మొగమున సాత్యకిని గర్హించిన విధము తోచుచున్నదట

మాతృశోకము

భూరిశ్రవుని తల్లి గద్గదకంఠముతో సోమదత్తు నుద్దేశించి-

ఓ రాజ! కల్పవృక్షయోపమానంబగు
కౌరవజాతి సంక్షయము చూడ
కున్నాఁడ వధికదానోజ్జ్వలు బహు మహా
ధ్వరకర్త భూరిశ్రవసుఁడు నీదు
గారాబుపట్టి సంక్రందన నందను
దుర్విక్రమంబునఁ దునుమఁబడిన
బాహువు సాత్యకి పాపకర్మంబున
సంఛిన్నమైన మస్తకమునైమ

హీతలమునఁ బడియె నిష్పుణ్య సంతతి
దిక్కు సూడవేల యొక్కమాటు
కొడుకు చుట్టు నేడ్చు కోడండ్ర యలమట
యరయ విట్లు దగునె యధిప నీకు? -శ్రీ. II-128.

ఈ తల్లికి భర్తృ మరణము, పుత్రు దారుణ నిధనము, కోడండ్ర విలాపము ఒక్కసారి కన్నులముందు సాక్షాత్కారించినది. చేతనాహీనమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భర్తృ కుణపము నుద్దేశించి, ఒక్కమాటైన పుణ్యసంతతిని చూచుకొమ్మని మోహమున వేడుకొనుచున్నది.

పదకొండక్షౌహిణుల సేనగల రాజరాజు పక్షమున తమవారు పోరుటచే వారికి గెలుపు నిశ్చయమని ఆమె భావించియుండును. అది వ్యత్యస్తమై కౌరవజాతి యంతయు నశించినది. ఆ దారుణ సంఘటనను చూడకపోయితివని భర్తను గూర్చి బాధతో పెడబొబ్బలు పెట్టినది. తన పుత్రుని స్థితికి అంగలార్చినది.

ఈమె శోకానుభావము లన్నియు వాగ్రూపమున వెలువడి దైన్య మోహ చింతాక్రోధ విషాదావేగాదులను వ్యక్తీకరించి కరుణాభివ్యక్తికి చక్కగా తోడ్పడుచున్నవి.

> వీరేవురొంటి చీరలుఁ
> దారును విరిదలలతోడఁ దద్దయు నడలుం
> గూరి పలవించెదరు నిను
> సారసికల భీతిరుతుల చందము దోపన్. -స్త్రీ. II-129.

భూరిశ్రవునకు ఏవురు ప్రియురాండ్రు. వారందరును ఏకవస్త్రలై, వికీర్ణ కుంతలలై మితిమీరి పరిదేవనము చేయుట కరుణాభివ్యక్తికి అనుగుణమైన అనుభావ వర్ణన, విలాప వైశిష్ట్య ద్యోతనమునకై 'సారసికల భీతిరుతుల' ఉపమానము ఈ యనుభావములు భూరిశ్రవుని తల్లి శోకమునకు ఉద్దీపనములు.

శోకానుభవమున కిచట ఒక విచిత్రమైన వ్యూహము గోచరించును.

1. భూరిశ్రవుని మరణమున భార్యల శోకము.
2. భర్తను, కుమారుని గూర్చియు, కోడండ్ర దీనావస్థను గూర్చియు భూరిశ్రవుని తల్లి శోకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. వీరందరి దైన్యస్థితి గాంచి గాంధారి శోకము.

4. విభావాదులచే పోషింపబడినదై కరుణ రూపమున అభివ్యక్తమై సహృదయునిచే ఆస్వాదింపబడు శోకము.

యుద్ధమునకు వెడలు భూరిశ్రవుడు 'లసిత వైభవుడు' కావలెనని అతని తల్లి స్వర్ణచ్ఛత్రము నొసగినదట! అది ఇప్పుడు దిక్కులేక రథమున పడియుండుటగాంచి విలపించినది.

శోకించు తల్లిని, ఆమె కోడండ్రను కృష్ణునకు చూపుచు ఘనుడగు నర్జునుడు భూరిశ్రవుని హస్తమును ఖండించు నీచ కర్మమున కెట్లు సొచ్చెనో! యని కోప మిశ్రితమైన శోకమును ప్రకటించినది గాంధారి.

భార్య శోకించుట

భూరిశ్రవుని ప్రియురాండ్రలో అపూర్వ సౌందర్యవతి యొకతె ఖండింపబడిన భర్తృ హస్తమును తన తొడపై నిడుకొని ఇట్లు విలపించినది:

మెలుపారఁగాఁబట్టి మొలనూలి మణులు గ
దల్చుచుఁ దిగుచుచుఁ దగులొనర్చుఁ
జనుగవమీది కల్లనవచ్చి లలిత వి
మర్దనంబున లజ్జ మరలఁద్రోచు
నాభియూరులు జఘనము మెత్తమెత్తన
యొత్తి ముదంబున నుల్లమూన్చు
ననయంబుఁ దిన్నని యనువున గనయంబు
ప్రిదులంగ మెలఁపి సొక్కాడవఁజేయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిక్కరంబు నెయ్య మెక్కింప నేరంగ
దగిలి సంతతంబు దలచునట్టి
భంగి మెఱయ గీడువఱుపంగ గొనియాడ
వలతి నీఱుసేయ వలసె దీని. -స్త్రీ. II-125.

"అయం స రసనోత్కర్షీ పీనస్తన విమర్దనః
నాభ్యూరు జఘనస్పర్శీ నీవీ విస్రంసనః కరః"

అను వ్యాస రచితమైన సుప్రసిద్ధ శ్లోకము ఈ పద్యమునకు మూలము. స్మృతిరూపముననున్న శృంగారము కరుణమునకు బాధకము గాక పోషకమని చూపు సందర్భాదులందు ఆనందవర్ధనాది లాక్షణిక మూర్ధన్యులు ఈ శ్లోకము నుదాహరించిరి.

ఈ హస్తము సంభోగ సమయమున మేఖలయందలి మణులను కదల్చుచు దానిని పైకి ఆకర్షించును; కుచములమీదకి చేరి మెల్లగా వత్తి సిగ్గును పోగొట్టును; నాభ్యూరు జఘన భాగములను మెత్తమెత్తన యొత్తి రత్యుద్దీపన మొనర్చి మానసికోల్లాసము గూర్చును. అనువు జేసికొని నీవీ బంధము విప్పి పారవశ్యము కలిగించును. ప్రేమాతిశయమును గూర్చి యెల్లవేళల తనను స్మరించునట్లు చేయును. అట్టి ఈ కరమును చేతులార భస్మీపటలము చేయవలసి వచ్చెగదా! యని భూరిశ్రవుని పత్ని శోకించినది.

వ్యాసుడు ఆ కర మాచరించు నాభి స్పర్శాది క్రియలను మాత్రమే చెప్పగా, కవిబ్రహ్మ ఆ క్రియలవలని ఫలమైన హర్షాదులను కూడ వాచ్య రూపమున వర్ణించెను.

ఈ హస్తమొనర్చు చేష్టలన్నియు శృంగారమున కుద్దీపనములు. వీనిచే హర్షాదు లనుభవమునకు వచ్చినవి. ఇంతటి ప్రశంసాపాత్రమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరమును బూడిద చేయవలసి వచ్చెగదా యని ఆ యువతి శోకించుటతో స్మృతి రూపమున నున్న శృంగారోద్దీపకములైన చేష్టలన్నియు కరుణ మున కుద్దీపకములుగా పరిణమించుచున్నవి. తత్ఫలముగా దైన్యావేగ విషాద స్మృత్యాదులామె హృదయమున సంచరించి కరుణ రసము అభి వ్యక్తమగుచున్నది.

శకుని

'శకునుల పాలబడ్డ ఈ శకుని' మేనల్లుడైన సహదేవునిచే యుద్ధ మున కూలిపోయెను. మాయాజాలమున కితడు ఆచార్యుడు. వీని మాయ లన్నియు నీ మాయచే మడిసెను. దుర్ద్యూతమున ధర్మజుని రాజ్య మప హరించి తనకు తగ్గ ఫల మనుభవించెను. ఇతని దుర్బోధలే కురువంశ వినాశనమునకు కారణము. పాండునందనులతోడి వైరమునకు కర్త ఇతడే యని గాంధారి శత్రువులచేతనేగాక పక్షులచేతను చీల్చబడుచున్న శకుని కళేబరమును కృష్ణునకు చూపి నిందాక్రోధముల ప్రదర్శించినది.

హిత మొనరించెద నంచున్
ధృతరాష్ట్రి తనూభవునకు దెక్కలికాఁడై
మృతి యొనరించెం దానును
మృతుఁ డయ్యెను భ్రాతృపుత్ర మిత్రయుతముగన్.

-స్త్రీ. II-138.

దుర్యోధనునకు హితము గూర్తునని మృతిని గూర్చినవా డీ వంచ కుడు. ఒకని వంచించి తాను బాగుపడ్డదియు లేదు తానును సర్వనాశన మయ్యెను-అని తమ్ముని కసిదీర తిట్టిపోసినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మత్తకోకిల: ... ...

... ... వారి నల్పవిచారులన్
బోరికెత్తెడునట్లుగాఁ దగఁబొంది వెఱ్ఱులఁజేసె నీ
క్రూరుఁ డందును నన్నదమ్ములకున్ విరోధము సేయఁడే.

-స్త్రీ. II-139.

యని గాంధారి తన కుమారులను వెఱ్ఱులుగ, నవిచారులుగ భావించి, మహా యుద్ధమునకు గల కారణమంతయు నీతనిపై మోపి పరమ క్రూరుడగు శకునిని నిందించినది. పుత్రుల అమాయికతకు విషాద పడినది

కోసలాధిపతి

కోసలనాథుండు భాసురమూర్తి బృ
హద్బలు చుట్టుఁ బ్రియాంగనాజ
నంబులు సేరి కంపంబుతోడఁ జెమర్చు
కరముల నభిమన్యు కరవిముక్త
శరములఁ బెఱుకుచుఁ బొరి మూర్ఛఁ బొరయుచు
నప్పటికప్పటి కతని ముఖముఁ
దేఱి చూచుచు విధిఁ దిట్టుచు శోకాగ్ని
నుల్లంబు లెరియంగ నున్నవారు

తునిమివైవ నెండఁ దనికినఁ బెద్దయు
వంది చూడ్కి దిగువ వలను కలిమి
దొఱఁగకున్నయట్టి తోయజంబుల చంద
మయ్యెఁ జూడ వీరి యాననములు.

-స్త్రీ. II-143.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బృహద్బలుని చుట్టు చేరి యతని ప్రియాంగనలు విలపించు చుండిరి. అభిమన్యుడు వేసిన బాణములు ఈతని దేహము నిండ నాటు కొన్నవి. క్రీడాపరాయణులై యున్నవేళ ప్రియుని మేన పులకాంకు రములనైన చూచిరో లేదో! నేడీ దురవస్థను చూడవలసి వచ్చినది! కంపముచే చెమర్చిన చేతులతో నీ యబలలు ప్రియుని మేన నాటిన శరములను పెరకివేయుచుండిరి. అతని మోమును మాటిమాటికి తీరిచూచి విధిని ఉపాలంభించుచుండిరి.

తునిమివేయగా ఎండకు వాడియు, క్రిందికి వంగి యుండుటచే సౌందర్యమును వీడని పద్మముల విధమున, శోకాగ్నిచే వాడియు శోభా విహీనములు కానివై అంగనల మోములు ఒప్పుచున్నవి. ఇవి గాంధారి శోకము నుద్దీపింపజేసినవి.

గాంధారి క్రోధము

శాంతనవుండు నాచార్యుండుఁ గర్ణుండు
భూరిశ్రవుఁడు గురు పుత్రకుండుఁ
గృపుడు సైంధవుఁడును కృతవర్మయును గురు
రాజు నమానుష రథికవరులుఁ
గలయంగ నెన్నెడు కొలఁదుల వారె వా
రలిగినఁ జెడుదురయ్యమరులైన
నట్టి వీరుల జారి కగవడి యుండియు
నేమియుగారైతి రీవు బాండు
తనయులందఱు నీ కూర్మి తమ్ముఁడును మ
హాద్భుతమ్మిది దలఁప భీష్మాదులైన
వారినటు పోర నిర్జింపవచ్చు నెట్టి
పనియు ధరమె దైవమునకుఁ బద్మనాభ! -స్త్రీ. II-156.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవతలైన కన్నెత్తి చూడరాని ప్రతాపశాలురగు భీష్మాది కురు వీరులందరు మడియుట; కృష్ణుడు, పాండవులు, సాత్యకి బ్రతికి యుండుట విస్మయావహమని పలుకుచు వారలపై అసూయాద్వేషములు వెళ్లగక్కి, దైవమునకు అశక్యమేదియు లేదని విషాద నిర్వేదములను వెలిబుచ్చినది గాంధారి.

దైవము దుర్యోధనాదులగు నూర్వురు పుత్రులకు నొక్కొక్కొత్తున నిట్లగుటకు చింతించి, కృష్ణుడును, భీష్ముడును, విదురుడును వేయి విధముల హిత ముపదేశించినను విననైతివి గదా యని, అవివేకుల చూపేల వృథ పోవునని తన దోషమును తెలిసికొని పశ్చాత్తాపము నందినది.

పశ్చాత్తాప దుఃఖ తీవ్రతచే మూర్ఛిల్లి, తేరుకొని చిత్తమున స్థిర ముగానున్న పుత్ర శోకము అంతులేని వేదనను కలిగింపగా గాంధారి కృష్ణుని కనుగొని కోపోద్దీపితయై "ధార్తరాష్ట్రులు, పాండవులు సమరము నకు పూనిన నీ వడ్డుపడవైతివి. మాననీయ వాక్యుడవు, శక్య సమస్త కార్యుడవయ్యును ఉపేక్షించితివి. కురురాజును చెఱుప తిరిగితివి. నిఖిల రాజవర్గము నామ మడచితివి. ఎల్ల భూములు పాడయ్యె. దానికి తగిన ఫలము నీ వనుభవింపుము. శాపానల జ్వాలల నిన్ను దగ్ధమూర్తిని చేయుదును. మీ జ్ఞాతిజనులు అన్యోన్య ఘాతుకులై పొలియుదురు. నీవు దిక్కులేని చావున బడుదువు. మీ వధూజనములు పతుల, సుతుల, బాంధవుల గూర్చి పనవి పనవి ఏడ్వగలరు" అని పలికెను.

గాంధారి యిట్లు పాతివ్రత్య వ్రత ఫలము నంతయు వెచ్చించి శోక సముద్రమున క్రోధ బడబాగ్నిని ఉప్పెనవలె లేపి శాప రూపమున కృష్ణునిపై కురిపించినది. కరుణోత్సేకమున ఇట రౌద్ర మావిర్భ వించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజేయులగు యాదవులకు పూర్వమే శాపమున్నది కావున గాంధారి శాపము వమ్మయ్యెనని నవ్వుచు, శాప వచనములకు ఉత్తరముగా 'నీకొడుకు దుర్నయంబు లెరుగవా? భీష్మాదులకును, తలిదండ్రులగు మీకును మాన్పరాని దురహంకారమున బడి యిట్లయ్యె. మీ యపరాధమున కలిగిన కీడునకు ఇంత నొవ్వగ నను బలుక దగునే'యని కృష్ణుడు గాంధారిని విమర్శించెను. అపుడామె నిరుత్తరయయ్యెను.

ఔర్ధ్వ దైహికక్రియలు

తర్వాత ధర్మజుడు భరతకులులకు దక్క అనాథులైనవారందరికి విధ్యుక్తముగా అగ్నిసంస్కారము చేయుడని విదుర సంజయులను నియమించెను. చందనాగురు కస్తూరి ఘృత తైలాది వస్తువుల తెప్పించి దుర్యోధన దుశ్శాసన కర్ణశల్యాదులకు, అభిమన్యు ఘటోత్కచ విరాట ధృష్టకేతు ప్రముఖులకు, పేరెరుకపడు నానా దేశాధీశులకును ప్రచుర కాష్ఠ సంచయములను, భగ్నరథావయవ ధ్వజ, శర, కుంతాదులను సొదలు పేర్పించి పితృమేధ క్రియలు నడుపుచు చిచ్చున జొనిపిరి. అనాథులైన భూకాంతుల ననేక సహస్ర సంఖ్యల ప్రోవులుగా బెట్టించి, సమగ్ర దారు సముదయములు అమర్చి అగ్ని వెట్టిరి. అపుడు ఋగ్యజుః పఠన రవంబులును, సామగానంబులును, రమణీరోదన ధ్వనులును రోదసీ కుహరమున నిండెను ధూమమున దిక్కులు పిక్కటిల్లెను. చేతన భూతంబులకు విషాదమావహిల్లెను.

ధర్మజుడు ధృతరాష్ట్రాది పురస్సరముగా స్త్రీ బంధు సమూహములు వెంటరాగా గంగా స్నానమాచరించి సర్వ కౌరవ సంఘమునకు తిలోదకములిచ్చెను. ఆ సమయమున వికల మనస్కయగు కుంతీదేవి

23)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నీరు మొగమున నిండుకొన, అందరు వినునట్లు కర్ణుడు భాస్కర ప్రభావమున తనకు కల్గినవాడని రహస్యము బయలు చేసెను. మరియు-

"మీకు నగ్రజుండు నాకు భాస్కరుదయ
లలిత కవచ కుండలముల తోఁడఁ
బుట్టినాడు గానఁ బోయంగ వలయుఁ ది
లోదకంబు లమ్మహోన్నతునకు" -స్త్రీ. II-177.

అని వివశయై పలికినది.

దుఃసహములగు ఆ మాటలు చెవుల గ్రుచ్చినట్లు కాగా పాండవులు పరమ శోకము ననుభవించిరి. భీమాదులు నివ్వెరపడి యుండ ధర్మ నందనుడు తల్లడిల్లుచు తల్లితో నిట్లనెను:

అనిలజార్జునుల మార్కొన నేర్చె నెవ్వని
యుత్సాహమూది సుయోధనుండు;
వైదేహ పౌండ్రాది వసుధేశు లెవ్వని
కడిమి సొంపున కరిగాపులైరి;
మన సైన్యకోటి యెవ్వని బాహువీర్య సం
పదకోడి యంతంత నొదిగియుండు;
నద్భుతం బొనరించె నమరుల కెవ్వని
యసమాన వివిధ- దివ్యాస్త్ర మహిమ;

మమ్ము నందఱ నెవ్వని మహిత శక్తి
యెక్కుడై సంగరమ్మునఁ జిక్కుపఱిచె,
నట్టి కర్ణుని కొంగున నగ్నిదాఁచి
నట్టు లెమ్మెయి డాఁచితో యమ్మ! చెపుమ? -స్త్రీ. II-179.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులు, వైదేహాదులు ఆలంబనముగా కర్ణుని యందు పొడ సూపిన యుత్సాహము ధైర్య శౌర్యాద్యనుభావములచే వ్యక్తమై, హర్ష గర్వ ధృత్యావేగాది సంచారులచే పుష్టమై, వీరరస రూపమున అభివ్యక్త మైనది. అంతేగాక, విషాద వితర్క దైన్యావేగ స్మృత్యాములు సంచరించుటకు కారణమై కరుణమును వ్యక్త మొనర్చెను. వీరమీ సందర్భమున కరుణమునకు పోషకము. 'కొంగున నగ్ని డాచుట' 'ఆత్మ వినాశ కారి' యను నర్థమునిచ్చు సామెత.

"ఆతడు మాకు నన్నయని మున్న యెఱుగంగఁ
గన్నఁ గురుకులంబు గలగఁ బడక
మనుదు మట్టులైన మనుజ లోకమునకు
గలుగ దడలు, మాకుఁగలుగ దడలు." -స్త్రీ. II-133

ఈ రహస్య గోపనమువల్ల కౌరవ పాండవ రూపమైన భరత కులమంతయు నశించుటయే గాక సర్వ మానవ లోకమును విధ్వంస మైనది. అట్లు కాకున్న కర్ణ మూలకమైన ఘోర యుద్ధము సంభవింప కుండెడిదని దైన్య విషాద చింతా నిర్వేదము లలముకొన విలపించుచు, గోత్ర నామములు పేర్కొనుచు ధర్మనందనుడు కర్ణునకు తిలోదకము లొసగెను. తక్కిన పాండవు లన్ననుసరించిరి. రాధేయుడు పాండవాగ్రజుడని తెలిసి కురువధూజనము ఆర్తనాదములు చెలగ ఆక్రందించెను, ధృతరాష్ట్రుడును, కుంతీ గాంధారులును ఆ విక్రమోన్నతునకు ఉదక కర్మ లాచరించిరి.

స్త్రీపర్వమొక కరుణ జలధి. అందు కౌరవకాంతల మధుర స్మృతులు శృంగార బుద్బుదముల లేపుచుండును. యోధుల ఉత్సాహ స్మరణమున వీరాద్భుత వీచికలు లేచుచుండును. యుద్ధభూమి యందలి జుగుప్సాకరమైన కంక గృధ్ర పిశాచ స్వైర విహారమున బీభత్స

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భయానక హాస్యావర్తములు తిరుగుచుండును. గాంధారి శాప ప్రదాన ప్రవృత్తయైనపుడు రౌద్ర తరంగములు వ్యాపించుచుండును. వ్యాసాదుల ఉపదేశమున శాంతరూపము దాల్చును.

ధర్మజు నిర్వేదము

కురుక్షేత్ర రణరంగమున ప్రాణములు కోల్పోయిన సకల బంధు మిత్రాది జనములకు ఔర్ధ్వ దైహిక క్రియలు నిర్వర్తించి పాండవులు పావన గంగాతీరమున అశుచిత్వము నపనయించుటకై ధృతరాష్ట్ర విదురుల తోడను, సర్వభరత భార్యా సమేతముగను పట కుటీరమున మాసమాత్రము నిలిచిరి. అపుడు కృష్ణద్వైపాయన నారద దేవలాదులు ధర్మజుని అభినందింప వచ్చిరి. 'కృష్ణార్జుల సహాయమున ధర్మ పథమున నీవు విజయము సాధించితివి, దీనివలన నీ మనస్సునకు ప్రీతి కలిగెనా?' యని నారదుడు మునిసంఘము పక్షమున ధర్మజుని కుశలము విచారించెను. దీనికి ధర్మరాజొసగిన ప్రత్యుత్తరము:

కృష్ణుఁడు మామీదఁ గృప సేయుటయు బ్రాహ్మ
        ణానుగ్రహంబున ననిల పుత్ర
పార్థుల పటు బాహుబలమున మేదిని
        యంతయుఁ జేకురునట్టిదయ్యె
నైనను నతి ఘోరమగు నఖిలజ్ఞాతి
        వధ మొనరించుట వలన నధిక
గుణుని సౌభద్రునిఁ గులభూషణంబుఁ బాం
        చాలీ తనూజ పంచకంబుఁ గోలు

పోకఁ జేసియు గెల్పు గెల్పుగ మదీయ
బుద్ధి గైకొనదయ్యెడు సిద్ధముఖ్య!
యదియుఁగాక వేఱొక్కండు మదిఁగలంచు
చున్నయది దాని నేర్పడ విన్నవింతు. -శాంతి. I-౮.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘనభుజ విక్రమోన్నతుఁడు, కౌరవకోటికిఁ బట్టుకొమ్మ, మ
మ్మనిమొనఁ దూలపుచ్చిన మహాత్ముఁడుఁ కర్ణుఁడు,గొంతి తొల్లిమా
లని యుదక ప్రదాన సమయంబున నాయమచేత వింటి, నా
తని కుదకంబులిచ్చుటకుఁ దా మముఁ బంచుటఁగోరి
చెప్పినన్. -శాంతి. I-7.

శ్రీకృష్ణుని కృపవలనను, బ్రాహ్మణానుగ్రహమునను, తమ్ముల బాహుబలమునను విజయము చేజిక్కి సమగ్ర భూమండలము వశమైనను ధర్మనందనునకు ప్రీతి కలుగలేదు దీనికి కారణము: తాను అతి ఘోరమగు జ్ఞాతివధ మొనర్చుట, గుణభద్రుడైన సౌభద్రుని, పాంచాలీ తనూజ పంచకమును కోల్పోవుట, అన్నిటిని మించి ఉదక ప్రదాన సమయమున కర్ణుడు తమకు అగ్రజుడను రహస్యము తల్లి ద్వారా తెలియవచ్చుట.

వంచకులగు జ్ఞాతులతో యుద్ధము సేయుట, తద్వధము గావించుట రాజ ధర్మానుసారము సమంజసమే. రణరంగమున దూకి నపుడు ఆత్మపక్షీయులగు పుత్రాదులు శత్రువులచే మడియుటయు సహజమే కాని, తమచే చేతులార చంపబడిన అతిలోక పరాక్రమోపేతు డగు కర్ణుడు తమకు అగ్రజుడను ఘోరమగు సత్యము మాతృముఖమున వెలువడిననాడు ఎంతటి నృశంసునకైన హృదయము ద్రవింపక మానదు. ధర్మజుడు అందునను సత్య ప్రవృత్తి కలవాడు. ఆర్ద్ర హృదయుడు. అతని ప్రోత్సాహముననే అభిమన్యుడు పద్మవ్యూహమును భేదించుచు మరణించెను యుద్ధానంతర మెట్టి ప్రమాదము నూహించుటకు తావు లేకున్నను, నిద్రావశులైన ప్రతివింధ్యాది ద్రౌపదేయులు నిర్దాక్షిణ్యముగ, అతి క్రూరముగ నరుకబడిరి. ఇట్టి ఘోర దృశ్యములు మనస్సున మెదలినంతనే విజేతయైన ధర్మజునకు విజయము విజయముగా తోప లేదు - చిత్తము శోకావిలమైనది. కర్ణు డగ్రజుడని తెలిసినంతనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుధిష్ఠిరుని యంతరంగము 'నిప్పులం బొరలిన ట్లై'నది. ఇట్లు కౌంతే యాగ్రజుని మనమున శోకము స్థాయియై నిలిచినది.

భ్రాతృవధము, జ్ఞాతిహననము ధర్మోపఘాతజమైన శోకముగా నతనిని వెన్నంటెను. ఆ శోకమునకు ''ఘనభుజ విక్రమోన్నతుడు", "మమ్మనిమొనఁ దూలపుచ్చినమహాత్ముఁడు" మున్నగు కర్ణాదుల గుణగణ స్మరణము ఉద్దీపనమయ్యెను. వాత్సల్య, విషాద, గ్లాన్యావేగ, స్మృతి, నిర్వేద మోహాదులు అతని శోక జలధిని కలత పెట్టినవి.

పాండవ ధార్తరాష్ట్రుల కలహము మాన్పుటకై కుంతి కర్ణున కేకాంతమున నతని పుట్టువు తెలుపుట, అతని తమ్ములలో చేరు మనుట, దాని కతడు కృతఘ్నత వాటిల్లుననుట, అర్జుని దక్క మిగిలిన సోదరుల చంపనని యాత డభయమిచ్చుట మున్నగు విషయములు ధర్మజుడు నారదాదులకు విన్నవించి-

తొల్లి తాన దాఁచెఁ దల్లి; పదంపడి
యతడు సెప్ప వలవదనఁగ దాఁచె;
నిట్లుగాగ నెఱుగ మేవురమును నతం
డిట్టిఁడగుట దాన నింత పుట్టె. -శాంతి. I-10.

నని విలపించెను.

కుంతీదేవి కర్ణుని జన్మమును తొల్లి గోప్యముగా నుంచినది. కర్ణున కా రహస్యము స్వయముగా నివేదింప నతడీ విషయము బయలుసేయ వలదన్న దాచియుంచినది. కుంతి మొదటనే పాండవులకు కర్ణుని జన్మ వృత్తాంతము చెప్పియుండినచో కర్ణుడు దుర్యోధనునితో చేతులు కలుపు వాడు కాడు ఇది తెలియకుండుటచేతనే కర్ణు నాధారముగా గొని దుర్యోధనుడు యుద్ధమునకు దిగెను. యుద్ధ సందర్భముననైన కర్ణుని మాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినక కుంతి ఈ రహస్యము తెలిపియుండినచో యుద్ధనివారణమైన జరిగియుండి, బాంధవకోటియు ఆత్మపుత్రులును, అగ్రజుడును యుద్ధ భూమికి బలిగాక యుండువారు. ఇట్లు జరుగకుండుటచేతనే "ఇంత పుట్టె" నని పై సర్వ గాథయు గర్భితమైన వాక్యము పలికి, సర్వవినాశము సంభవించినందులకు, మాతృ రహస్యగోపమునకు చింతిల్లి యుధిష్ఠిరుడు వాపోయెను.

కర్ణుని మేను కుంతి యట్టుల నుండుట కేమి కారణమో? యని వితర్కించువాడట ధర్మజుడు. తల్లిచేసిన రహస్యోద్భేదము వలన సంశయ వితర్కములు తొలగినవాడై, సత్యము తెలిసి ''ఇంక నేమి సేయు వాఁడ"నని విషాదచ్ఛాయ లలముకొన నిట్టూర్చెను:

కౌరవులు సేయు నవమతి
కారణముగఁ గోపమెత్తుఁ, గర్ణుని వదనాం
భోరుహముం గనుఁగొన శమ
మారున్ నా వశము గాక యంతన బుద్ధిన్ -శాంతి. I-13.

అని గత చరిత్రము స్మరించి, కోప భావోదయము కోపశాంతి కెట్లు దారి తీసెడిదో నే డవగతము చేసికొని పొక్కుటతో ధర్మజునియందు స్మృతి, మతి, మోహ విషాదాదులు చోటుచేసికొన్నవి.

"కర్ణుని చంపక వచ్చితేని తమ్ముండవుగావు నాకు" అని గాండీవిని నొవ్వబలికిన సన్నివేశమును స్మరించి "మూర్ఖత సోదరఘాతినైన కష్టుండ, మనంబునం బెరుగు శోకమునెట్లు సహింతు"నని ఆత్మావమానాత్మకమైన నిర్వేదము వెలిబుచ్చుచు ధర్మజుడు అపార శోకపారావారమున మునిగెను. తల్లి యోదార్పయత్నింప, "భవదీయ మంత్రకార్య గోపనమున కాదె యింత పుట్టె" నని యామెను మందలించి, అంగనాజన్ములకు ముల్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కములందు రహస్యము రక్షించు శక్తి నశించు గాతమని శపించెను. తన కారణముగ మృతిబొందిన ఉభయపక్షవీరుల దలచి యమ్మలించి, కర్ణుని మరణమునకు విశేషించి వగచి, విహ్వలుడై అర్జును నాలోకించి యిట్లనెను:

మనకేటి రాజ్య మొండొక
జనపదమునకేగి భైక్షచర్యావిధి జీ
వనము నడిపికొని యుండుద
మనఘా! యట్లయిన సుఖులమపుదము సుమ్మీ! -శాంతి. I-43.

బంధు, మిత్ర, పుత్రాది సమృద్ధి యున్నగదా రాజ్యానుభవము! యుద్ధరంగమున నందరును మడిసిరి. ఈ జానెడు పొట్టను పోషించు కొనుటకై రాజ్య మవసరములేదు, భిక్షాటనము చేసి జీవనము గడపవచ్చు నని ధర్మజుడు విరాగము ప్రకటించెను.

అతడింకను పశ్చాత్తాపము నిట్లు వ్యక్తీకరించెను: "జ్ఞాతుల నంద ఱను చంపితిని. ఇది ఆత్మవధ కంటె వేరుకాదు. రాజవర్తనము హేయ మైనది. అహింస, సత్యము, క్షమ, మాత్సర్య వివర్జనము వనవాసులకు ఆగమ విహితములు. అసుఖదమైన రాజ్యామిషమునకు కుక్కలభంగి తమలోన కాటులాడి వంశమును నశింపజేయ కుత్సితమైన బ్రతుకు బ్రతుకుట తగదు. శోకాకులునకు త్రైలోక్య రాజ్యమైనను ప్రమోదము కల్గింపదు. మహిని మీరే పాలింపుడు" అని నిరాశా విషాదములు క్రమ్మ కొన తమ్ములతో పలికి, ధృతరాష్ట్రాదులను గూర్చి ఇట్లనెను: "ధృత రాష్ట్రుడు కుమారుని, మమ్ము సమబుద్ధితో చూడక, ఆ నీచుడెట్లు వర్తిం చినను ఊరకుండెను. నిరాకృతశీలుడగు నా సుయోధనుడు కులమును నశింపజేసెను. అతని మరణముతో కోపముపశమించినను తుదికి, మనస్సు శోకాక్రాంతమైనది"[1] అని వ్యాకులపడెను. 'ఆ దుర్జనుడు కర్ణంబెరుంగక

1. శాంతి: I-45,46

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధుర్మానంబు పాటించిన సైరించి తొలంగనైతి'నని తనపై కొంత తప్పు మోపుకొనెను.

"రాజ్యపరిగ్రహ పరత్వంబు మచ్చిత్తంబునం గలిమింజేసి కిల్బిషం బత్యంతంబు నాచరింపవలసె. పరిగ్రహ దోషంబు పరిగ్రహ త్యాగంబునంగాని పోదు. పరిత్యాగశీలుండు జన్మ మరణ దుఃఖంబుల బొరయండని శ్రుతులు సెప్పెడు. ఒకనికి సకల ధర్మంబులు ననుష్ఠింప శక్యంబగునే, అపరిగ్రహం బొక్కటన శుద్ధుండనయ్యెద"నని నిశ్చయించుకొని తమ్ములను భూమిపాలనము సేయుడని చెప్పెను.

క్షత్రియోచితము కాకున్నను శోకము వలన ధర్మజునియందు ఆవిర్భవించిన ఆపన్మూలకము, స్వావమానాత్మకము అయిన నిర్వేదము క్రమక్రమముగా తృష్ణాక్షయరూపము, తత్త్వజ్ఞాన జన్యమునైన నిర్వేదముగా పరిణమింపదొడగినది.[1]

అర్జునుడీ విషాద నిర్వేదములు పార్థివోచితములు కావని ప్రమాణ వచనము లనేకము చూపి అన్నను ఓదార్ప యత్నించెను. అశ్వమేధ మొనర్చి, అకిల్బిషుడవై అవభృథంబున పరిపూతాత్ముడవు కమ్మని వేడుకొనెను. ఇంత వినియు నడలువడిన చిత్తమున అర్జునునితో ఇట్లనెను:

"సారహీనమైన సంసార సుఖములు త్యజించి, యడవియందు తాపస వాక్యామృతము గ్రోలి, భిక్షగొని, ద్వంద్వాతీతుడనై యుండుటయే మేలు. అటుగాక కర్మగతి లంపటుడ నగుదునేని మోక్షనికట వృత్తికి బాహిరుండనగుదును"

1. "యచ్చ కామసుఖం లోకే యచ్చ దివ్యం మహత్సుఖం
తృష్ణాక్షయ సుఖస్యైతే నార్హతః షోడశీం కలామ్" —ధ్వన్యాలోకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్వాత నకులుడును, ద్రౌపదియు, దేవస్థాన, పారాశర్య కృష్ణాదులు ఓదార్చి హితముపదేశించినను అతనికి తాపోపశమనము కలుగలేదు.

పతులు మృతులైనఁ బొగిలెడు
సతుల విలాపములు శోకసంతాపం బు
త్థితముగఁ జేయఁగ నే వసు
మతి యేలిన కలచు కలఁక మానునె బుద్ధిన్? -శాంతి. I-183.

అని, తనను తీవ్రమై వెన్నంటు శోక స్వభావమును గూర్చి పారాశర్యునకు వివరించెను. అనంతరము కృష్ణద్వైపాయనుడు సేనజిత్తు వాక్యము లుపన్యసించి, క్రతు నిర్వహణమునకు అతనిని పురికొల్పి, అనేక విధముల అనునయించెను. అయినను శోకోపశాంతి పొందని యుధిష్ఠిరుడు ఆ మహనీయునితో తన హృదయమున రేగు తాపతీవ్రతను, తత్కారణమును ఇట్లు వెలిబుచ్చెను:

మఱవవచ్చునె నా కభిమన్యు ద్రౌప
దేయులను, కర్ణు; మత్స్య భూనాయకుండు
ద్రుపద నృపతియు ధృష్టకేతుండు మాన
సమునఁ బాయుదురే! యెట్లు శాంతి గలుగు? -శాంతి. I-195.

పుత్రశోకము, భ్రాతృశోకము, సన్నిహిత బాంధవ మరణము ఒకవైపు వేధించుచుండ పర పక్షమునందున్న పితామహాచార్యాది ఆప్త వర్గము మరొకవైపు ధర్మజుని మనస్తాపమును ఉద్దీప్తమొనర్పదొడగినది.

తొడలపై నర్మిలి నిడుకొని నన్నుప
లాలించుచుండు బాల్యమున నట్టి
భీష్మునిఁ జంపితి, బీభత్సుభల్లముల్
దనువు సెక్కంగ నాతఁడు శిఖండిఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జూచుచునుండుటఁ జూచితి నదియుల్ల
మలమటఁ బెట్టెడి నట్లుగాక
యాభంగి నున్నప్పు డాతడా ద్రుపదజు
నేయమి దలచిన నెఱియు మనసు

పరశురాముని నోర్చిన బల్లిదుండు
కాశిరాజకన్యలకుఁ గాఁగఁ బుడమి
నరపతులనెల్ల గెలిచిన బిరుదు గలన
నాఱడియ పడు టూహింప నడలు గదురు. -శాంతి. I-196.

అల్పకాలభోగ్యమైన రాజ్యమునకుఁ
గా ననల్పకీర్తి ఘనుని జరఠ
సింహకల్పు వంశ శేఖరజన్ముఁ ద్రుం
చితి మనంబు వగలఁ జివుకకున్నె. -శాంతి. I-197.

కురుపితామహుడు భీష్ముడు అధర్మ పద్ధతిని కూల్చబడుట ధర్మజుని శోకమునకు ఆలంబనము. బాల్యమున నుపలాలించుట, శిఖండిచే కూలుట, పరశురాముని ఓర్చుట మున్నగువాని స్మరణము ఉద్దీపనములు. ప్రేమ దయా దైన్య విషాద స్మృతి చింతావేగ మోహాదులు సంచారి భావములు. గమ్యములగు బాష్పోచ్ఛ్వాస వైవర్ణ్యాదులు అనుభావములు. వీనివలన కరుణరస మభివ్యక్తమగుచున్నది.

జనసంపూజ్య పదారవిందుఁడగు నాచార్యుండు శోకించి నం
దను చొప్పారయ వేఁడి పెద్దయు నమం దా నమ్మి యర్థింపఁ జా
వని వానిం గరిచావు బుద్ధినిడి యశ్వత్థామ సచ్చెన్ నిజం
బని యే బొంకితి, మేదినీభరణ మర్థంబే గురుద్రోహికిన్!
-శాంతి. I-198.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురుద్రోహము ధర్మాభిఘాతముగ భావించుటచే ధర్మజుని చిత్తస్థాయియైన శోకము విచిత్ర పరిణామముల పొందదొడగినది. దీనికి తోడు విషాదావేగ, నిర్వేద, చింతా పాపభీతులు అతని యెడద నావరించినవి. కావున రాజ్యలోభరతుడయి, పాపపు బొంకులనాడి గురుని గూల్చ నేర్చినట్టి క్రూరాత్ము డేగతి బోవువాడొ సెపుమ! యని యెడద విప్పి శోకపు విశ్వరూపమును పారాశర్యుని ముందు ప్రదర్శించెను.

"భ్రాత, మహాత్ముడునైన కర్ణుని చంపి యేలు రాజ్యము ఆతురత సేయుగాక, సుఖాతిశయము గూర్చునా" యని దుఃఖితుడయ్యెను. తాను అభిమన్యుని పద్మవ్యూహము భేదింప బంచిన విషయము స్మరించి-సుభద్రార్జునులు నేనొనర్చిన క్రౌర్యమును సహించిరే కాని ఒరులెవ్వరైన లోకమున దీనిని సహింతురా? ఇట్టి దుష్కృత్య మొనర్చిన క్రూరుడు రాజ్యార్హుడెట్లగునని తనను ధర్మజుడు మరల నిందించుకొనెను.

శోకానర్హయైన ద్రౌపది మేరుకల్పులైన పుత్రరత్నముల పోగొట్టుకొని విలపింప నెట్లోర్చును? ఆమె గృహస్థాశ్రమము నెట్లు నెమ్మదిగా నిర్వహింపగలదు? అని విషణ్ణుడయ్యెను తుదికి ధర్మజుడు ప్రాయోపవేశ మొనర్ప సిద్ధపడెను. వ్యాస మహర్షి మరల అనేక దృష్టాంతముల ద్వారా ధర్మాది స్వరూపము నుగ్గడించి హితముపదేశించినను, బంధుమిత్ర పుత్రాదులును, పవిత్రులగు ధాత్రీపతులును నాచే మడిసిరి. తదీయ స్త్రీ జనములు పతి, సుత, సోదర పితృ మరణ సంతాపాతిశయమున పలవించి, పలవించి ప్రాణములు విడుతురు. కావున దీనిని సూక్ష్మముగ విచారించిన వనితావధ పాపము చేకూరును. 'దేనివలన నిష్కల్మషుడ నగుదునో! వెగడున మునిగిన మనంబు మహీభరమున కెట్లు గాచు? ఉగ్రంబైన తపంబున తనువు దొలంగుట దక్కనొండు విధంబు జూడలేకున్న యది'[1] యని శంకావితర్క విషాదములు పెనగొన మరల శోకోపహతుడయ్యెను.

1. శాంతి- I-281.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపుడు పారాశర్యుడు-

విడువు ముమ్మలికంబు; వినుము, నీచెప్పిన
యందఱు భూముల కాసపడియుఁ
బెంపును తేజంబుఁ బేరునుఁ గోరియు
నీసున సమరంబు సేసి చచ్చి;
రాపని కిల్బిషంబగునె నీకట్లును
గాక వారలకెట్టి కర్మగతులు
మృతులఁ గావించెనో మతి నెఱుంగుదె? వాని
నెఱుఁగుఁ గాలుడు; చావ నేరి కెద్ది

తటి యతండప్డు తెగటార్చు; దాని నీవు
సేసినాడవుగా మదిఁ జింత సొనిపి
యుడుకుటొక వెట్టి; దీనిపై నొల్ల గృహము
విడుతుఁగా కనుటిది పెద్ద వెట్టి యధిప! -శాంతి. I-282.

అని ధర్మనందనునకు నిపుణముగ బుద్ధి గరపెను. ఇంతియేగాక ఇంద్రుడు తోబుట్టువులైన దైత్యులను క్రొన్నెత్తురు లేరులై పార తునిమెను. మును లతని భజించి క్రతువులు చేయించిరి. ఊర్ధ్వలోకమైన స్వర్గము నత డేలెను-అని దృష్టాంతము చూపి దేవేంద్రునివలె నీవును ధర్మవిరోధులైన జనకానింద్యాత్ములను పుణ్యమార్గమున నృప వంశాచారమొప్ప సమయించితివి. వలయునేని వాసవువలె క్రతువు లాచరింపుము, రాజధర్మానుసారము భూమి నేలుమని బోధించెను.

ఇది విని యుధిష్ఠిరుని డెందము అంకిలిదేరెను. మహనీయుల ఆశీః ప్రభావమున ధర్మసింహాసనమును అధిష్ఠించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతరము ధర్మలోపభీతి వలన ధర్మజిజ్ఞాస ఆ చక్రవర్తియం దంకురించినది. అపుడు కృష్ణానుమతమున గాంగేయుడు రాజ ధర్మములు, ఆపద్ధర్మములు, మోక్షధర్మములు అతనికుపదేశించెను.

ధర్మజుని చిత్తతాపోపశాంతికై దేవవ్రతుడు ఎన్ని ధర్మము లుప దేశించినను అతని మనస్సునందలి కలంక తొలగలేదు.

అనఘ! నాదగు చిత్తమునకు శమంబు గా
 వించుటకై నీవు వివిధ విశద
భంగుల పరమ కృపానిరతుండవై
 సకల ధర్మోపదేశములుఁ జేసి
తిమ్మెయిఁ జెప్పగా నించుక యేనియు
 శమము లేకున్నది, చలముగొని య
నేక బంధుల వధియించితినది యొక్క
 తలయు నీ కలిగిన దారుణత్వ

మొక్కతలయునైన యుగ్ర కర్మంబులు
చిత్తవృత్తి దగిలి యుత్తలంబుఁ
జేయ శాంతి యెట్లు సిద్ధించు మునిమాన
నీయ! యింక నేమి సేయువాఁడ? -అనుశా. I-3.

అని తన బాధను ఆ మహనీయునితో విన్నవించుకొనెను. ధర్మపుత్రుని శోకము తొలగకుండుటకు రెండు ప్రధాన కారణములు గలవు. ఒకటి బంధు వధము, రెండు తద్వధము వలన కలిగిన పాపము. ఇది నిర్వేదము నకు దారితీసి విరాగమును కలిగించెను.

"దుర్యోధనుండతి లోభంబున నాతోఁబంచి కుడువ నొడంబడడు, యేనును నాగ్రహంబున నతనికి రాజ్యంబిచ్చి తొలంగి నిలవను. మా యిద్ద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకతంబున నింత పుట్టె. పశ్చాత్తాపం బెప్పాటనుం ద్రోపువడదయ్యెడు" నని పూర్వమువలె మరల చింతా విషాదముల వెలిబుచ్చెను. ఇది చూచి పితామహుడు గౌతమీ, లుబ్ధక, సర్ప, మృత్యు, కాల సంవాదము దృష్టాంతముగా నుడివి, బాంధవ మరణమునకు నీవును, దుర్యోధనుడును కారణము కారు. వారు వారల కర్మంబులు హేతువులు కాగా ఇట్లయిరి. నీవు శోకింప పనిలేదని ఓదార్చెను. ధర్మజుడు భవదుపదేశామృతమున తెలివొందెనని వ్యాస మహర్షి గాంగేయుని ప్రశంసించెను.

ధర్మనందనుడు పూజ్యులవలని బహుముఖములైన తత్వోపదేశములను ఆస్వాదించి రాగద్వేషాది ద్వంద్వాతీతమైన అనాసక్త కర్మయోగమున బుద్ధి నిలిపి, రాజధర్మము ననుష్ఠింప ప్రవృత్తుడయ్యెను. లోకసంగ్రహార్థమై స్థితప్రజ్ఞుడు అవలంబించు ప్రవృత్తిమార్గమిది. కాషాయాంబరములు ధరించి అడవిని సంచరించు వైరాగ్యపద్ధతి కాదు - అసిధారా వ్రతమిది!

తమ్ములును, కృష్ణుడును ప్రమోదమున దేల ఆ మహీశ్వరుడు ప్రసన్నచిత్తుడై, మహావైభవముగ పట్టాభిషిక్తుడై సామ్రాజ్యమును చేపట్టెను.

స్వచ్ఛంద మరణము

అంత ఉత్తరాయణము ప్రవేశించెను. కృష్ణాదుల గూడి ధర్మజుడు వీర శయనస్థుడై యున్న భీష్మపితామహుని కడకు చేరుకొనెను. స్వచ్ఛంద మరణుడగు కురుపితామహుడు అందరి యనుజ్ఞ బడసి, యోగ విధిని బ్రహ్మరంధ్రము భేదించుకొని, కృష్ణాది సకలజనులు ఆశ్చర్యమగ్నులై చూచుచుండ ప్రాణత్యాగమొనర్చి దివమున కరిగెను. రాజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాంఛనములతో నమ్మహనీయుని దేహమును శౌలాగ్నికి ఆహుతిచేసి, పితృమేధము ననుష్ఠించి, కృష్ణద్వైపాయన నారదాదులు అనుసరింప పాండవులు భాగీరథికి జని సర్వభరత భార్యాసమేతముగ ఆ గాంగేయు నకు తిలోదక ప్రదానము చేసిరి.

అంత గంగాదేవి ఉదకముల నుండి లేచి శోకవిహ్వలత్వమున వికలగమన యగుచు, మోమున అశ్రులు క్రమ్మగా చనుదెంచి, భీష్ముని మహత్వము మీరు ఎరుగనిది కాదని పలికి, ఆతడు పితృభక్తిధుర్యుడు, విద్యాపరిశ్రమ సంవేది, జామదగ్న్యునితో పోరిన వీరుడు - అని బహు ముఖముల కీర్తించెను. అంతటివాడు శిఖండిచే నిట్టులగుటకు మిక్కిలి వగచి, పుత్ర మరణముచే తన డెందము బ్రద్దలు కానున్నది కదా![1] యని శోకింపదొడగెను. కృష్ణుడును, వ్యాస మహర్షియు వికల మనస్కయగు భాగీరథిని ఊరడించిరి.

అశ్వమేధ సంకల్పము

భీష్మునకు ఉదక కర్మము నాచరించి, ధృతరాష్ట్రి పురస్సరముగా భాగీరథి నుత్తరించిన యనంతరము కౌంతేయాగ్రజుని మనము శోక భరమునకు నెలవైనది. తూలిపడుచున్న యుధిష్ఠిరుని భీముడు వేగ మ్మున పట్టి, తన ఉత్తరీయమును క్రింద పరచి పరుండబెట్టెను. వికల మనస్కులైన అర్జునాదుల పొదివెను. కృష్ణు డుచితవచనముల నా భూపా లుని ప్రబోధించెను. ధృతరాష్ట్రు డతని కదిసి కూర్చొని విదుర హితా లాపములు తాను వినకుండుటయు, దుష్టబుద్ధియైన సుయోధను ననుసరించు టయు నింత విపత్తునకు హేతువని తనను నిందించుకొనెను. గాంధారిని,

1. అను. V-474; 477.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనను ఓదార్చి వంత దీర్పుమని యుధిష్ఠిరునితో పలికి ఊరకుండెను. కృష్ణుడు ధర్మజునితో, భవదీయ జ్ఞాతులు వీరస్వర్గము నలంకరించిరి. వారికై శోకించిన తిరిగి వత్తురే? యని సాంత్వన వచనములాడెను; శాంతనవు వలన సర్వ ధర్మములు తెలిసియు దుర్మతివోలె వగచుట యుచితమే? యని మందలించెను. వ్యాసాదుల బోధలను స్మరించి "అతులిత దక్షిణాన్విత మహాధ్వరకర్తవు గమ్ము దేవతా పితృనివహంబు లంగరము ప్రీతియు భక్తియు నుల్లసిల్ల నర్చితములు సేయు"మని ఆదేశించెను. ఇది విని సాత్యవతేయు మొగము కనుగొని ధర్మజుడు, "దేవా! భవదీయ ప్రేమాదరములు నాపై నత్యంత గాఢములు. నన్ను మీరు రక్షించితిరి. ఇటమీద వనమున కరుగ ననుజ్ఞ యిచ్చుట నాకు ప్రియము. కాకున్న పితామహ, కర్ణుల జంపిన క్రూరకర్మనకు శాంతి యెట్లు కలుగును? ఆ మహాపాపము తొలగునదెట్లు? అట్టి యనుష్ఠానము విధింపు" డని వేడుకొనగా, ఆ ధర్మధుర్యునకు పారాశర్యుడు "నిష్ఠతో నీకు మేము చేసిన ఉపదేశములు వఱద గలిసిపోయెనే?" అని మందలించి, "నీ మది పాపశంక కలిగినచో యాగములచేతను, దానములచేతను వాపికొనుము, యాగములందు శ్రేష్ఠమైన అశ్వమేధము ననుష్ఠింపుము, భవదీయ చిత్తానుతాపము తొలగును." అని ఉపలాలించెను.

"అశ్వమేధయాగమున భూపాలుడు గత కల్మషుడగునని మున్ను వింటిని. మీ యాజ్ఞానుసారము దానిని నిర్వర్తింతు"నని ధర్మనందనుడు పలికెను.

పరీక్షిజ్జననము

యుధిష్ఠిరుడు అశ్వమేధము చేయు వార్త విని యదుసింహుడు బంధు సహితముగ కరినగరమునకు విచ్చేసెను. అంత ఉత్తరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గర్భమున మగ శిశువు జన్మించెనను వార్త అందరకు సంతోషము గూర్చెను. బాలుడు మృతజాతుడని తెలిసినంతనే రోదన ధ్వనులు చెలరేగెను. సాత్యకి తన్ననుసరింప విషాద వేదనాయత్త మనస్కుడైన శౌరి సత్వరముగ కుంతీదేవి కడకు చేరుకొనెను. కుంతీ ద్రౌపదులు, సుభద్ర ఆర్తరవములు సేయుచు నెదురుపడ వారల గాంచి యదువీరుడు శోకాకులుడయ్యెను. కుంతి డగ్గుత్తిక పడ నెలుగెత్తి నాకును నా సంతతికిని గతి నీవే. అశ్వత్థామ ప్రయోగించియుండిన ఇషీకాస్త్ర వహ్నిచే దగ్ధుడై మృతుడైన పుత్రుని ఉత్తర గన్నది యని పురుషోత్తమునితో సవిషాదముగ విన్నవించినది.

దేవకీపుత్ర! సంజీవితుఁ జేయవే
యబ్బాలు నద్దారుణాస్త్ర సంప్ర
యోగంబునపుడు కృపాగరిష్ఠుండవై
చేసితి ప్రతిన గాచెద నవశ్య
మును నుత్తరాగర్భజనితు నేనని బాలు
బ్రతుకుతోడిద నాదు బ్రతుకు ద్రుపద
తనయా సుభద్రలు ధర్మజుండనుజులా
శిశువు సంజీవితుఁ జేయకున్న

బ్రదుక రన్వయమున కుదకపిండ ప్రదా
నంబులెడలు మత్స్యనందనయును
నూలడింపబడియె నొకనాడు నీచేత
దాని యార్తి కరుణఁ దలుఁగవయ్య! -అశ్వ. III-170.

మహాభారతయుద్ధ పర్యవసానము అతిదారుణమైనది. విజేతలైన పాండవుల పుత్రసంతతి రణమునకు బలియైపోయెను. లోకాభిరాముడు అభిమన్యుడు పద్మవ్యూహమున నిహతుడయ్యెను. ప్రతివింధ్యాది ద్రౌప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేయులు యుద్ధావసానమున సుప్తావస్థలో క్రూరుడైన అశ్వత్థామ దారుణ కృత్యమునకు ఆహుతులైరి. శేషించిన ఉత్తరాగర్భము నృశంసుడైన గురుపుత్రుని ఇషీకాస్త్రముచే కుతకుత ఉడికి పోయినది. తుదికా గర్భమునకు కృష్ణభగవానుని అభయ హస్తము మాత్రము ఆశారేఖవలె నిలిచి పోయినది. సమస్త కురు వంశమునకు ఆశాజ్యోతిగా, వంశవర్ధనుడుగా మిగిలినవాడు ఉత్తరాగర్భజాతుడొక్కడే! వాడు శ్రీకృష్ణునిచే సంజీవితుడు కాకున్న ధర్మజ భీమార్జునాదులు, ద్రౌపదీ సుభద్రలు ఉత్తరా గర్భముపై పెట్టుకొన్న ఆశలు అడుగంటి బ్రతుకజాలరు. భరతవంశమునకు ఉదకపిండ ప్రదానములు చేయువారుండరు కావున తద్వంశీయులకు ఊర్ధ్వగతులుండవు. వంశాంకురము సమసిపోవ పూరు, భరత, కురు ప్రముఖులు కర్తలుగా నున్న వంశము నిర్వంశము కావలసివచ్చును. పాండవులకు ఇంతకంటె మహావిపత్తు మరియొకటి యుండబోదు—అని విషాద దూయమాన మనస్కయై కుంతి కృష్ణుని ప్రాధేయపడినది.

మృతజాతుడైన ఉత్తరాపుత్రుడు కుంతీశోకమునకు ఆలంబనము. సుభద్రాదుల విలాపములు, నిర్వంశమగునని తలచుట, ధర్మజాదులు జీవింపరనుట ఉద్దీపనములు. అస్త్ర దగ్ధమైన గర్భ రక్షణకై శ్రీకృష్ణుడు ప్రతిజ్ఞ పూనుటను స్మరించుట స్మృతి మత్యాదులకు సూచకము. ధర్మజాదులు బ్రతుకరనుట చింతావేగ విషాదముల వ్యక్తీకరణము. దేవకీపుత్ర! యను సంబోధనాత్మక విలాపము అనుభావము. అశ్రు వైవర్ణ్యాదులు గమ్యములు. కుంతీగత శోక మీవిధముగ పోషింపబడి కరుణరస రూపమున అభివ్యక్తమగుచున్నది.

కుంతీదేవి కృష్ణు నిట్లు దయ దలపుమని వేడుకొని, శిశువును బ్రతికించి కులమును ఉద్ధరించిన వాడవు కమ్మని పలుకుచు పుడమిపై పడిపోయెను. గోవిందుడామెను అనునయించి పైకెత్తెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీ మఱది యాకొడుకుపైఁ
బ్రేమం బెప్పుడును బెంపఁ బ్రేలెడు మనుమం
డీమెయి వమ్మై పోయిన
నేమి యగునొ యెఱుఁగ నీవ యెఱుఁగుదు దీనిన్.

-అశ్వ. III-173.

అని సుభద్ర విలపించుచు, శిశువు వమ్మైపోయినచో అర్జునునకు గలుగు విపత్తును గూర్చి అతి గంభీరముగ అన్న హృదయమునకు తాకునట్లు వక్కాణించినది. ఈ మాటలు బాలుడు జీవింపకున్నచో వారలకు కలుఁగబోవు మోహ, మూర్ఛా, ప్రళయ, మరణములకు సూచకములు.

ధర్మజుఁడీ వగపును భరించునదెట్లు ? భీమ నకుల సహదేవులు ఎట్లుపశమింతురు? అశ్వత్థామ అస్త్రమును ప్రయోగించినపుడు నీ వతనిని యదలించి 'కుత్సిత! నిను మోఘాస్త్రుని జేసెద' నంటివి. మహత్త్వము తెలిసి ఆ మాట మాకాయువుపట్టైన డిరడిల్లితిమి. సత్యదయాశ్రితాభి రక్షలు నీకు నైజములు శిరఃప్రణతి చేసి వేడెద, కరుణతో ఈ వంశమును కాచికొనుమని దైన్య విషాదములు ఉట్టిపడ శ్రీకృష్ణుని వేడికొని, సుభద్ర యతని యుజ్జ్వల తేజమును ప్రస్తుతించినది. భువనము లెల్ల నొక్కపెట్టున మృతి పొందినను జీవము లావహించు సామర్థ్యము కలవాడవు. గుణగూఢుడు నీ మేనమరది మనుమని విడుతువా? శోకముచే మోహితులమై వెఱ్ఱివారివలె ప్రలపించితిమి కాని నీ మహత్త్వ మెరుగక కాదని భక్తవత్సలుడగు గోవిందునిపై విశ్వాసము ప్రకటించినది. కృపా శోకములు అగ్గలింప పిన్నవానిని బ్రతికింతు వగవ వలదని శ్రీకృష్ణుడు మేఘ నిస్వనమున యెల్లరును ప్రమోదమునంద చెల్లెలితో పలికెను. ధవళ కుసుమ, సిత సర్షప, లాజా, పూర్ణకుంభ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రముఖ మంగళ వస్తువులను, ప్రజ్వలిత పావక ప్రదీప్త శస్త్ర పిచుమంద పల్లవాది భూతపరిహారక పదార్థములను, చతుర వృద్ధాంగనా చికిత్సక దక్ష పరిచారికా ముఖ్య హితకారి పరివారజన ప్రవర్తనంబులను పరిశోభితంబైన సూతికాగృహమున ప్రవేశించెను. ద్రౌపది అడలుబడిన ఉత్తరతో 'మాధవుడు వచ్చెను, సవినయముగ చూడు'మని పలికెను.

....

....
అనవుడు నుత్థితయై వికీర్ణ
వేణీభరంబుతో వినతి యొనర్చి భ
క్త్యార్తి వాపుట నీకు నతి దృఢ వ్ర
తంబు కదే దేవ! దయ వెలుగంగ నీ
శిశువు సంజీవితుఁ జేయవయ్య

నీవు గూర్తేని మేనల్లునికిఁ దదీయ
పుత్రు ద్రోణుని పుత్రుండు బొలియఁజేయు
వాఁడె పతిహీనయగు పాపవతికిఁ బుత్ర
హీనతయును బాటిల్లిన నెట్లు బ్రదుకు? -అశ్వ. III-180.

ఇందు కవిబ్రహ్మ అనుభావ వర్ణనముద్వారా ఉత్తర శోకమూర్తిని కన్నులకు కట్టునట్లు చిత్రించి రస శిల్పమును వెలయించెను. అడలున బడుట, వేణీభరము వికీర్ణమగుట, వినతులొనర్చుట అనుభావములు. వైవర్ణ్య, వైస్వర్యములు సాత్త్వికభావములు. వీనివలన శ్రమ, గ్లాని, త్రాసాలస్య, మోహావేగ, దైన్య విషాదాదులు అభివ్యక్తములు. అభిమన్యుడు మరణించుటతో ఉత్తరకు వైధవ్యము ప్రాప్తించినది. ఆమె పుత్రుని జూచియైన ప్రాణములు నిలుపుకొందమనుకొన్నను గర్భముపై పెట్టుకున్న ఆశ నిరాశకు దారి తీసినది. పతిహీనయగు తాను పాప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వతినని నిందించుకొనుచు నిర్వేదము పొందినది. దీనికితోడు పుత్ర హీనయు నైనది కావున బ్రతుకుటెట్లని విలపించినది. భర్తృశోక, పుత్రశోకంబులు ఈమె యెడద నిట్లు పెనవేసికొని పీడించినవి.

పద్మనాభుండు వచ్చిన బాలుఁ జంకఁ
బెట్టికొనిపోయి మ్రొక్కింతుఁ బ్రీతి యెసఁగ
నని తలంచుచు నుండితి నమ్మనోర
థంబు విఫలంబుగాఁ జేసె ద్రౌణి పేర్చి. -అశ్వ. III-182

పెద్దలు, మహాత్ములు వచ్చినపుడు శిశువులను వారల పాదముల మ్రోల పడవేసి మ్రొక్కించి, యాశీస్సుల పొందుట ఉత్తమ సంప్రదాయము. 'మీ పాదములకడ పడి బ్రతికిన చాలు' నని పూజ్యభావముట్టి పడ పలుకుటయు ఆచారము. ద్రౌణిచే ప్రయుక్తమైన అస్త్రము ఉత్తరా గర్భమును ఛేదించునపుడు అది వమ్మైపోవ నభయ మొసగినవాడు శ్రీకృష్ణుడు. విచ్ఛేదమగు గర్భమును కాపాడిన గోవిందుని యెడల ఉత్తర యెంతటి కృతజ్ఞత కలదియో చెప్పజాలము! ఆ పూజ్య భావము తోడనే ప్రేమమీర బాలుని చంక నెత్తుకొనిపోయి పద్మనాభుని మ్రొక్కింతునని ఉబలాట పడుచుండినది. మృతపుత్రుని కనుటతో ఆయమ పొందిన వైఫల్యము, నిరాశ పరాకాష్ఠ నందుకొన్నవి. ఉదయోన్ముఖములైన ప్రేమ గౌరవ రూపములగు సుఖాత్మక భావములు ఒక్కసారిగా అస్తమించి నైరాశ్య విషాదములు ఆమెయందు పొడసూపుట కవి ప్రదర్శించు విరుద్ధ భావ నిర్వహణ సామర్థ్యమునకు చక్కని ఉదాహరణము.

ఉత్తర పలికిన దైన్య వాక్కులు కమలనాభుని ప్రతిజ్ఞ వమ్మగుటను అతిగూఢముగ ధ్వనింపజేయ సమర్థములు. అవి యమ్మహనీయుని హృదిలో నెట్టి భావముల తరంగిత మొనర్చెనో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అంత నిలువని వలవంత పెంపున బాలశవంబు నెత్తుకొని తదాననంబాలోకించి,

తాత లోకగురుఁడు దామోదరుఁడు వచ్చి
యుండ లేచి మ్రొక్క వుజ్జ్వలాంగ!
ధర్మవేదియైన తండ్రికిఁ బుట్టి య
ధర్మపరుఁడ వగుట తగునె నీకు?' -అశ్వ. III-184

ప్రాణము లేమిచే శిశువునందు నిశ్చలత్వమేకాని ఉజ్జ్వలత్వము కానరాదు. ఉత్తర గావించిన పుత్రనింద వలన ఆమె యందలి మోహ, విషాదావేగాదులు ఉట్టిపడుచున్నవి.

కను విచ్చి గొంతిఁ జూడుము
ననుఁ జూడుము ద్రుపదనృపతనయఁ జూడుము నీ
జనకునితల్లి సుభద్రం
దనయా! చూడు తల యెత్తి దరహాసముతోన్.
-అశ్వ. III-185.

శిశువులు కనులు విచ్చి ప్రక్కలకు చూచునపుడు ముద్దు లొలికింతురు. మాతృస్వభావానుసారము, ప్రేమమీర తాతతల్లి యగు కుంతీదేవిని, నాయనమ్మలను చూడుమని పలుకరించుచున్నది ఉత్తర. ఈ పలుకులు మోహ విషాద వాత్సల్య భావ గర్భితములు.

ఇట్లు పలవించి ఉత్తర మూర్ఛమునిగి నేల వ్రాలెను. కౌరవాంగనలు కరుణాకలితలై కన్నుల నీరుగార, మోములు వివర్ణత బొంద పొంగి పొరలు శోకమున మునిగిరి.

కొంత సేపునకు తెలివొంది విరాటరాజనందన ధరాతలమున పడియున్న భంగిన ఫాలతలమున కేలుమొగిచి గోపాలదేవునకు మ్రొక్కుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరణు శరణని దైన్యముగ పలికినది. ఆ పరమ కరుణామయుడు ఓడ కోడకుమనుచు, పాద ప్రక్షాళనోపస్పర్శము లాచరించి, అశ్వత్థామ ప్రయోగించియుండిన బ్రహ్మశిరోనామకాస్త్రమును ఉపసంహరించి, బాలుని శవము శయ్యాతలమున బెట్టించి, అచటివారల కలయ గనుగొని, అందరును ఆనందమున దేల ఇప్పుడే ఈ బాలుని బ్రతికింతునని ప్రతిజ్ఞ జేసి-

మహిత సత్యంబుఁ బరమధర్మంబు గాఢ
నిర్మల బ్రహ్మచర్యంబు నిత్య సుప్ర
తిష్ఠితంబులై నాయందుఁ దేజరిల్లు
నేని నిబ్బాలునకు జీవమిపుడ వచ్చు. -అశ్వ. III-194.

నని పురుషోత్తముడు పలికినంతనే-

బాలుని మేనికిఁ బ్రాణముల్ వచ్చిన
నల్లన కదలెఁ దదంగకములు
మఱి కను విచ్చె నత్తెఱఁగు తెల్లంబుగాఁ
గని గొంతి మొదలైన కౌరవాంగ
నలు మనంబులు నిండి యలువులఁ బాఱెడు
నానందపూరంబు లనగఁ బొల్చు
హర్ష బాష్పములు రోమాంచ కంచుకిత దే
హంబులునై యలరార నఖిల

జన సమూహమ్ములును సంతసమునఁ దేల
గగనమున దివ్యవాణి యక్కమలనాభుఁ
బొగడె మీ తండ్రి యున్న యప్పుణ్యగృహము
కరము శోభిల్లెనప్పుడు కౌరవేంద్ర! -అశ్వ. III-196.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మృతజాత శిశువు సజీవుడగుట విస్మయమునకు ఆలంబనము. అంగములు చలించుట, కనులు విచ్చుట మున్నగు చేష్టలు ఉద్దీపనములు. కుంతి మున్నగు కౌరవ స్త్రీలు హర్షబాష్పరోమాంచాదులు ప్రకటించుట, దివ్యవాణి ప్రశంస అనుభావములు. ఆవేగౌత్సుక్య, వాత్సల్య, ధృతి, మతి, హర్షాదులు వ్యభిచారి భావములు. వీనివలన అద్భుత రసము వ్యక్తమై సహృదయ వేద్య మగుచున్నది.

పరీక్షిజ్జనన గాథ కరుణముతో పోషింపబడి అద్భుత పరి సమాప్తిగా నిర్వహింపబడినది.

అశ్వమేధము

వ్యాసాది మహనీయుల ఆజ్ఞానుసారము ధర్మజుడు అశ్వమేధా ధ్వరము నిర్వర్తింప బూనుకొని ఒక సుముహూర్తమున యజ్ఞదీక్షితు డయ్యెను. వ్యాసమహర్షి చేత శాస్త్రోక్త ప్రకారము యజ్ఞాశ్వము వదల బడినది. అర్జునుడు అన్న యనుమతిని గాండీవపాణియై, కవచొనలు ధరించి తేజో విశేషమున ఆ యశ్వరత్నము ననుసరించెను అది భూప్రదక్షిణము చేయుచు త్రిగర్త దేశము చేరుకొనెను. త్రిగర్తాధిపతులు ఆ యశ్వమును బట్టి ససైన్యముగ వచ్చిరి. 'ధర్మజు నశ్వమేధమునకు అపచార మొనర్చుట పాపము. మీరు మాకు బంధువులు. భారత యుద్ధమున రాజ సమూహము అంతయు తెగినది. బాలురగు రాజులను వధింపరాదు. వారి యెడ కృప జూపవలెను. అవినయ వృత్తి నశ్వమును అడ్డుకొన్నచో బాంధవ మొప్ప బలికి, సమరమునుండి తప్పింపవలెనని యుధిష్ఠర సార్వభౌముల యాజ్ఞ. కావున యుద్ధము సేయనొల్లను. మీకు ప్రాణములు ప్రియము కావా?' యని గాండీవి వారల హెచ్చరించెను. వారీ హిత వచనములు లెక్కింపక అతనిపైకి దూకిరి. ధనంజయుడు వారలకు బుద్ధి చెప్పెను త్రైగర్తులు శరణు వేడ వారల కాపాడెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్వాత యజ్ఞాశ్వము ప్రాగ్జ్యోతిషము దాటి సింధు దేశము చేరెను. భారత రణనిహతులైన సైంధవ యోధుల పుత్ర పౌత్రులు పూర్వ వైరము పాటించి క్రీడిపై బడిరి. వారు కురిపించిన శస్త్రాస్త్రముల తాకిడికి అర్జునుడు పెనుదప్పికి సోలెను. గాండివము జారెను. అని మిషులు, మునీశ్వరులు శోకమున మునిగి, అర్జును జయము గోరినవారై సవీర్య మంత్ర సాధనపరులైరి. బీభత్సుడు తెప్పిఱి అతి ఘోరముగా విజృంభింప యుద్ధభూమి పీనుగు పెంటయయ్యెను. హతశేషమైన సింధురాజ కుమార సైన్యము దైన్యమునంది నలుదిక్కులకు పారెను. అట్లు పారియు వివ్వచ్చుడు రణధరణిని నిలుచుట జూచి మిగిలిన సేన మరల యుద్ధమునకు పూనుకొనెను. గాండీవి రథిక ముఖ్యులతో తమ యన్న సెప్పిన వాక్యము లుపన్యసించి, 'ప్రాణములు మీకింత చేదయ్యెనే' యని పలికినను వారు నిలువక అతనిపై బడిరి. అతడు నవ్వుచు నారాచముల నావీరుల బొలియించెను.

అంత దుస్సల నెవ్వగతో తన మనుమని వెంట నిడికొని-

వచ్చి కన్నీళ్లులు వదనంబుపై వెల్లి
    గొన రోదనంబు చేసిన నతండు
దయ నిలనిడియెఁ గోదండ మప్పడఁతుక
    పౌత్రునిఁ జూపి యిబ్బాలుఁ గావు
మితఁడు మీ యల్లుని సుతుఁడన్న నప్పార్థుఁ
    డిప్పుడు నా యల్లుఁ డెచట నున్న
వాఁడని యడిగిన వనిత వెక్కుచు నతఁ
    డాత్మీయ జనకుఁ డుగ్రాహవమున

ననఘ! నీచేతఁ దెగుట దా విని నితాంత
శోకమగ్నుఁడై యుండి నీరాక బిట్టు
వినుట బెగ్గిలి ప్రాణముల్ విడిచె ననుచు
నెలుఁగు గడలుకొనంగఁ బెల్లేడ్చె నధిప! -అశ్వ. IV-45.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుస్సల దుర్యోధనుని చెల్లెలు. సింధురాజగు జయద్రథుని భార్య. అభిమన్యుని మరణమునకు సైంధవుడు కారణమని కోపించి, ప్రతిజ్ఞ పూని ధనంజయు డాతనిని హతమార్చియుండెను. సైంధవుని పుత్రుడు తన తండ్రి కురుక్షేత్ర రణరంగమున గాండీవిచే హతుడైనది విని నితాంత శోకమగ్నుడైయుండి, అర్జునుడు తమ నగరమునకు వచ్చెనని విని నంతనే బెదరి ప్రాణములు గోల్పోయెను. విజయుని పరాక్రమము సమగ్రముగ తెలిసిన దుస్సల సైంధవాన్వయము నిశ్శేషము కాకుండ కాపాడుమని శోకించుచు వేడుకొన్నది.

వంశాంకురమగు జయద్రథ పౌత్రుడు నశించునని తలచుట దుస్సల శోకమునకు ఆలంబనము. అర్జున పరాక్రమ స్మరణము, పుత్ర మరణము ఉద్దీపనములు. అశ్రువులు రాల్చుట, విలపించుట, కావుమని మనుమని జూపుట అనుభావములు. వీనివలన దుస్సల యందలి విషాద, త్రాస, చింతావేగ, కరుణా, వాత్సల్య, దైన్యాది భావములు వ్యక్తము లగుచున్నవి.

చెల్లెలు మనుమని ముందిడుకొని వచ్చుటతో అర్జునుడు సకరుణ ముగ గాండీవమును భూమిపై నుంచెను. ఇది అతని ఆర్ద్ర హృదయము నకు, శరణాగతత్రాణ పరాయణతకు, వాత్సల్యమునకు తార్కాణము. తన రాక విని దుస్సల కుమారుడు ప్రాణములు కోల్పోయెనను మాట చెవిబడినంతనే భారతయుద్ధ ఘోర పరిణామము గాండీవి కన్నులముం దొకసారి మెరుపువలె మెరిసెను విషాద, లజ్జా, కరుణలు అతని హృద యము నావరింప, శోకముచే మోము వాంచియుండ, దుస్సల అతనిని ఉద్దేశించి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధార్తరాష్ట్రుల కీడు దలపక సైంధవు
కొఱగాము లెల్లను మఱచి, తండ్రి
లేని యీ శిశువుపై మానితంబైన నీ
యక్కటికంపుఁ జూపదరఁజేయు
మాశ్రిత వత్సల! యనుచు నబ్బాలుని
చరణానతునిఁ జేసి శరణు శరణు
కృప నన్ను రక్షింపు కీర్తియు ధర్మంబుఁ
జేకొను మనవుడుఁ జిత్తమడల

రాచకొలమిది గాల్పనే క్రౌర్యమూల
మని తలంచుచు నాతఁడయ్యతివతోడ
నధమవృత్తి సుయోధనుఁ డంతకంటె
నేముఁ గొఱగాము మాచేత నింత పుట్టె. -అశ్వ. IV-47.

పాండవులకు ధార్తరాష్ట్రులొనర్చిన కీడు సుప్రసిద్ధము. అరణ్యవాసము చేయు సమయమున ధర్మజాదులు లేనిది చూచి ద్రౌపదిని బలవంతముగ హరించుకొని పోవుట, పద్మవ్యూహమున యుధిష్ఠిరాదులు చొరకుండ నడ్డుపడి అభిమన్యుని మరణమునకు హేతువగుట సైంధవుని కొఱగాములు వీనిని స్మరించి అర్జునుడు తనకెంతటి కీడు వాటిల్లజేయునో యని బెదరిపోయినది దుస్సల అందులకే అతిదైన్యమున గాండీవి పాదములపై మనుమని పడవేసినది. అనేక విధముల ప్రాధేయపడినది. ఈ సన్నివేశమంతయు కిరీటిశోకము నుద్దీపింప జేసెను. క్రౌర్యమునకు నిదానమైన రాచకొలముపై అతనికి కోపము కలిగినది. సుయోధనుని యధమ వృత్తిని పేర్కొని, అంతకంటెను తాము వ్యర్థులమని ఆత్మనింద గావించుకొని పార్థుడు నిర్వేదము ప్రకటించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు చింతాగ్రస్తుడైన అర్జునుడు చెల్లెలినోదార్చి ఆమె మస్తకమును తన యక్కున జేర్చి, ప్రేమను ప్రకటించి అభయ మొసగెను. దుస్సల తన మనుమని, తక్కిన సైన్యమును వెంటనిడికొని ప్రియమున నగరికి వెడలిపోయెను.

బభ్రువాహనార్జునుల యుద్ధము

యాగాశ్వము అనేక దేశములు సంచరించుచు మణిపూర పురము చేరుకొనెను. ఆ నగరాధిపతి బభ్రువాహనుడు నిజ జనకుడైన అర్జునుని రాక తెలిసి ఆర్యజనసేవితుడై వచ్చి తండ్రిపాదములకు నమస్కరించెను. అయినను తండ్రి పుత్రుని ఆదరింపలేదు, కారణము తెలియని బభ్రు వాహనుడు విచారగ్రస్తుడయ్యెను.

'యాగ విముక్తమైన హయమును బట్టుట రాజధర్మము. అట్లు గాక మెత్తబడి రణోద్యోగము లేక భయపడు రాజు రాజగునా? గుణ హీనుడవైన నీవు ఇటనుండి తొలగిపొమ్మ'ని అర్జునుడు కొడుకును తిరస్కరించెను. నగరవీథిని పుత్రుడు పోవుచుండ తల్లియగు ఉలూచి కనిపించి, దివ్య బోధమున నతని స్థితిని తెలిసికొని 'మీ తండ్రితో రాజయోగ్యమైన యుద్ధము సేయుము. తనతో పెనగుట అతనికి సంతోషము కూర్చును' అనెను. నీవును తెలిసి పలికితివి. పితృపాదులు దీని కనుమతి నొసగిరి. మీ యిద్దర కఖండ ప్రియము చేసెదనని యతడు యుద్ధమునకు దిగెను. ఉభయులు నతి ఘోరముగ పోరిరి. కుమారుని యుద్ధ నైపుణ్యమునకు మెచ్చి 'ఔరా! ఇమ్మడి' యని కిరీటి అతనిని పొగడెను. 'తీవ్ర శరములు నిగుడింప మంచి బంటవై యోర్వవలయుఁ జుమ్మురా' యని పలికి బాణసారమును బభ్రువాహనునిపై కురిపించెను. వాని నతడు తునిమివైచెను. మత్సర గ్రస్తుడై యతడు పుత్రు గాత్రమున మెరుగు నారసముల నించెను. వానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లొంగక ఉదగ్ర పరాక్రమమున వజ్రకీలా నిభమగు బాణమును పార్థుని హృదయమున ప్రయోగించెను. ఆ బాణము హృదయమునఁ జొచ్చి, వీపున వెడల గాండీవి త్రెళ్లి పడెను. బభ్రువాహనుడును పార్థుని శరాఘాతమున నేల కొరిగెను. తన పతియు, సుతుడును రణమున బడి పోవుట విని చిత్రాంగద శోకాక్రాంత యగుచు ఉలూచి తోడ నటకు వచ్చెను. నేలకొరిగిన ఆ యిరువురును జూచి ఉల్లము ఝల్లుమన తల్లడిల్లి, మూర్ఛ మునిగి మేదిని నొరగెను. కొంత వడికి ఆమె మేల్కాంన్నదై ఉలూచితో యిట్లనెను.'నీ కారణముగ పతి నా కుమారునిచే యుద్ధమున గూలెను నీవు ధర్మజ్ఞవు, పతివ్రతవు ఏ కారణమున ఈ బాలుని తండ్రిపైకి పురికొల్పితివి? కొడుకు విషయమై చింతింపను. వరునకై పొక్కెదను. ఇమ్మహనీయు నెటులైన సంజీవితుని జేయుము. నాథు నేయబనిచి, చావు చూచియు వగవవు నీ సాహసమున కొలది లేదు. కుల పవిత్రీ! నిన్నేమందును?' ఇట్లు దైన్య విషాద చింతాదులు అలముకొన శోకోపహతయై చిత్రాంగద పార్థుని చేరబోయి-

మహిత కీర్తిలోల! మత్ప్రాణ వల్లభ!
యన్య జనుల ప్రాణ మరసికావఁ
జాలునట్టి నీకు నేల ప్రాణంబుల
నిట్లు వదలిపోవనిచ్చి యుండ? -అశ్వ. IV-68.

అని సంబోధించెను. సర్వ ప్రాణి లోకమును కాపాడ సమర్థుడైన తన భర్త ప్రాణము కోల్పోవుట చిత్రాంగదకు విస్మయము కల్గించెను. భర్తను గూర్చి యామె చేసిన సంబోధనలు అనుభావములై శోక వేగమును తెలుపుచున్నవి.

నాథ! నీవెప్పుడు నన్ను మన్నింతువు
కను విచ్చి చూడక యునికి దగునె!
హయమున కెవ్వరు నడ్డంబు రాకుండ
నాగితి వగ్రజు నధ్వరంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వమ్మయిపోకుండ లెమ్మి త్తురంగంబు
వెనుకొన వలవదే! యనఘ! నీకు
నని యార్తిఁ బలవించి, యహిపుత్రి దెసఁ జూచి
సుతు డెట్టులుండినఁ బతికి నిమ్ము
జీవ మాంద్రుఁర బెక్కండ్రఁ జేసికొనుట
పురుషులకుఁ దప్పె భార్య లి త్తెరువునంచు
నడవరే యొర్చి నీదు మనమున నింత
యెఱిగి కలిగింపు వరు వేయునేల తల్లి! -అశ్వ. IV-69.

చిత్రాంగద శోకవేగమున మోహమునకు లోనై, పతి లేవకుండుట తిరస్కారముగ భావించినది. తనకై కాకున్నను యజ్ఞము వమ్ముగాకుండ ఉత్సహింపుమని వేడుకొన్నది. తన కొడుకునకు జీవ మొసగకున్నను పతికైన నిమ్మని అపూర్వమైన పతిభక్తిని ప్రదర్శించినది. తుదికి కొడుకుచే చచ్చిపడియున్న కురుకుల వరేణ్యుని ఉలూచి కరుణించి బ్రతికింపకున్న ప్రాయోపవేశము చేయ సాహసించినది. పతి చరణములకు శిరము సోక మ్రొక్కి ఆసీనయై ఊరకుండినది.

బభ్రువాహనుడపుడు తెప్పరిల్లి లేచి తల్లిని జూచి సర్వశత్రు సంహర్త, మహాపరాక్రముడు అయిన విజయుడు తనచే పడిపోవుటను గాంచి శోకించుచున్నదని తెలిసి, అకిల్బిషచిత్తుడు ఇట్లయ్యెగదా! యని చింతించి-

గాదిలి తనయుఁడ నగు నేఁ
గాదన కిక్కురుకులాగ్రగణ్యుని నిమ్మై
మేదిని గూల్చితి మణికిర
ణోదాత్తంబైన మకుట మువ్విం బొందన్. -అశ్వ. IV-74.

అని తాను గొప్ప ప్రత్యవాయ మొనర్చితినని బాధపడెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్రసిద్ధుని, ఆత్మీయుడు కానివానిని ఇట్లు చేయుట క్షంతవ్యము కావచ్చును కాని పితృపాదుని, కురువంశశ్రేష్ఠుని అవమానించుట తగదని విషణ్ణుడగుటలో ఆత్మనిందాత్మకమగు నిర్వేదము, గురుజనుల యెడ పూజ్యబుద్ధియు వ్యక్తమగుచున్నవి.

అధ్వరతురగానుసారులై వచ్చిన యాజ్ఞవల్క్యశిష్య ప్రభృతుల గాంచి-

అధ్వరహయ విషయంబుగా వీరేమి
పని చేయు వారొక్కొ! పార్థుఁ డిట్లు
పడియున్నవాఁడని పలవించి జనకుని
నిట్లు చేసిన పాపుఁ డెవ్విధమున
నాచరించునొకొ ప్రాయశ్చిత్తమని పల్కి
పంద్రెండు వర్షముల్ భైక్ష్యవృత్తి
నిమ్మహాత్ముని కపాలమ్మున నడపంగ
వలయుగా కొండెద్ది గలుగనేర్చు

నని యులూచిదిక్కు కనుఁగొని నీవు వ
న్నుంగఁ దండ్రి నిట్లు భండనమున
విగత జీవితుఁడుగ దెగఁ జేసితిని నింక
నెలమిఁ బొందు భరతకుల పవిత్ర! -అశ్వ. IV-76.

అని విలపించెను. పితృవధము, యజ్ఞ విధ్వంసము జరుగుట వలన కలిగిన ఈ శోకము ధర్మాభిఘాతజము. పితృమరణము, యజ్ఞహాని ఆలంబనము. కురు కులాగ్రగణ్యత్వాది ప్రశంస, యాజ్ఞవల్క్య శిష్యాది దర్శనము ఉద్దీపన విభావము. ప్రాయశ్చిత్తామల స్మరణము అనుభావములు. చింతా, విషాద, నిర్వేద, స్మృతి, మతి, శ్రమాలస్యాదులు సంచారులు. వీనిచే కరుణమభివ్యక్తమైనది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనకుని తెగటార్చిన పాపికి ప్రాణమున్నంతవరకు విషాదము తొలగదు. కావున ఆ మహనీయుడు చనిన సద్గతికి తాను చేరుకొనుట మేలని బభ్రువాహనుడు దుఃఖించెను.

"మా తండ్రి లేకునికి నిజంబగునేని ప్రాయోపవేశంబు ఉత్తమ కృత్యంబు. వీర వధంబు, అంతకంటెను రాజవధం బెక్కుడు. అంత కంటెను కడునగ్గలంబు ధార్మిక వధంబు. జనకవధ పాతకం బింతయని కొలంది యిడరాదు. ఇట్లుండ వీరుండును, రాజును, జనకుండునునైన యిమ్మహాత్ముని వధియించిన మహాపాతకుని కేతద్వ్రతానుష్ఠానంబు దక్కనొండుమెయి నిష్కృతి గల్గునే!"

అని ఆత్మసంఘర్షణలో చిక్కుకొని నిర్విణ్ణుడై ఆ పరమ నియతుడు ప్రాయోపవేశము సేయ ఉపస్పర్శన మాచరించి పలుకులుడిగి కూర్చొనెను. వీరల దుఃఖస్థితిని గాంచి ఉలూచి సంజీవమణిని దెచ్చి "నీశక్తి పరీక్షకై నీతో యుద్ధము చేయదలచిన ఈ వీరుని తలంపు సిద్ధింపజేయుటకు ఇట్లు చేసితిని. మాయా ప్రభావము వలన నీ తండ్రితో రణమొనర్ప బుద్ధి పుట్టించితి"నని కుమారునితో పలికి మణి సహాయమున అర్జునుని బ్రతికించెను.

ఇట్లు గోట బోవునది గొడ్డలితో బోయినది. యుద్ధ వినోదము వినాశ శోకములకు దారి తీసినది. అద్భుత నిర్వహణమున కథ మంగ ళాంతమైనది.

ఆశ్రమవాసము

పాండుపుత్రులు పితృపితామహక్రమ ప్రాప్తమైన సామ్రాజ్యమును జగత్పూజ్యముగ గైకొని ఆంబికేయుని, గాంధారిని భక్తి వినయములతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సేవించుచుండిరి. దుర్యోధనాదుల గత కృత్యములు తలపకుండిరి. ధృత రాష్ట్రుడును ఎల్లవేళల వాత్సల్యపూర్వకముగా ధర్మజాదులకు ఆయుః శ్రీ విజయములు కలుగునట్లు ఆశీర్వదించుచుండెను. భీముడు తనకడకు వచ్చినప్పుడు మాత్రము తనూజులను తలచి సంతాపము పొందుచుండెను. పవనతనయుడును దుర్యోధనాదులు పెట్టిన బాధల దలచి అలుగు చుండును. అయినను వీరలు పైకి స్నేహముగా నుండిరి. గాంధారీ ధృత రాష్ట్రులు ఏకాంతమున నున్నవేళ, 'అంధుల కొడుకుల నొకరినికూడ తప్పిపోనీయక నా బాహుబలమున ద్రుంచితి, యుద్ధమున దుర్యోధ నాదుల నిశ్శేషముగ తెగటార్చిన నా దోర్దండములను పూజింతును' అని వారలకు వినిపించునట్లు భీముడు పలుకువాడు. ఈ పొడుపు మాటలు వినుటతో వృద్ధుల మర్మములెల్లయు భేదిల్లెడివి. కవలలీ మాటలు విని ఒక్కొక్కసారి లోలోన సంతసించెడివారు. ధర్మజార్జునులు, కుంతీ ద్రౌపదులు ఈ విషయము లెరుగరు. ధృతరాష్ట్ర గాంధారులు కాల విపర్యయము గని హృదయములు కందిపోవ నూరకుందురు. ఇట్లు పదు నైదు వత్సరములు గడచినవి.

'నా కతమున కౌరవులకు నాశము కలిగినది. క్రూరుని, అతి లోభిని, జ్ఞాతిద్రోహిని రాజు చేసితిని. పెద్దల హితవాక్యములు విన నైతిని, కావున అంతరంగము శల్యమై యున్నది. సుతులగు మీరు సమరమున వెనుదిరుగక క్షత్ర చరితము నిలిపితిరని, ప్రీతితో నుండెద' నని ధృతరాష్ట్రుడు ధర్మనందనుని ప్రశంసించెను. తుదికి వార్ధకాభి లీఢమైన తన శరీరమునకు సంస్కారము కూర్చుటకు తప మాచరింప తమను వనమునకు పంపుమని ధృతరాష్ట్రుడు ధర్మజుని కోరెను.

'తల్లియు, దండ్రియు, గురుడును, దైవము నీవే. నీవు కానన మునకు పోయిన నా మనస్సు కుందును. యుయుత్సునకు పట్టము గట్టుము. నేనును నీవెంట వత్తును' అని ధర్మజుడతని చరణములపై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాలెను. ధృతరాష్ట్రు డాతనిని కౌగిట జేర్చి, 'మీరింత కాలము నాకు శుశ్రూష జేసితిరి. వృద్ధుడనైతిని, తప మాచరింపవలదా?' యని పలికి, విదుర సంజయుల నుద్దేశించి, తనకు నోరెండినదనియు, తనువునకు గ్లాని కలిగినదనియు చెప్పి నాలుక తొట్రువడ, మీరలు అనునయ వచనములతో అజాతశత్రుని తెలివొంద జేయుడని పలికి, తానును మూర్ఛబొందెను. 'ఎందు కిట్లయ్యెనో!' యని చింతించి ధర్మజుడు వైచిత్ర్యవీర్యునకు శీతలోపచార మొనర్చెను. విదుర సంజయులును, అఖిల భరతాంగనలును దుఃఖించిరి. యుధిష్ఠిరుడు చల్లనిచేత నతని కన్నుల నిమిరెను. మూర్ఛదేరిన ధృతరాష్ట్రుడు కొమరుని కౌగిట జేర్చి వాత్సల్యమున మూర్ధాఘ్రాణము చేసెను. అంత వ్యాసభగవానుడు వచ్చి తపోవనమునకు బోవ ధృతరాష్ట్రునకు అనుమతి యొసగెను.

పౌరులందరు ధృతరాష్ట్రుడు అడవుల కేగనున్నాడని విని శోకించిరి. గాంధారీ సమన్వితుడై, వల్కలాజినములు ధరించి, గృహమును పూజించి, సర్వ పదార్థముల పరిత్యజించి యాజకులు అగ్నులను, ఉపకరణములను ధరించి ముందు నడవగా నతడు నగరు వెడలెను. అంత కుంతి మొదలైన కౌరవ కాంతాజనము దుఃఖించెను. పాండవాగ్రజుడు 'హా! మహారాజ' యనుచు చదికిలబడెను.

భీమసేన నకుల సహదేవులును, కృప, యుయుత్సు, సంజయులును, ధౌమ్యాది ధరణీసురులును శోకవ్యాకులులైరి. పాంచాలీ సుభద్రలు, ఉలూచీ చిత్రాంగదలు, సపుత్రయగు ఉత్తరయును పెద్ద పెట్టున విలపించిరి. కుంతి యడలుచు గాంధారి కరమును తన భుజ స్కంధమున నిడికొని నడవ, అంధ నృపతి గాంధారీ స్కంధ కలిత బాహుడై పోవుచుండెను. ఎండ కన్నెరుగని పురంధ్రులు ఆ కురు వృద్ధులను జూడ హర్మ్యతలములపై నిలిచి శోకింపదొడగిరి. వీరల ఆక్రందనల జూడ జూదమునాడు పాండవులు పురము వెడలిన దశను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్ఫురింపజేయుచుండెను. విదుర సంజయులును ధృతరాష్ట్రు నను సరించిరి.

ధర్మజుడును పెదతండ్రిని సేవింప నేగుదునని కుంతీదేవితో ననెను. అజాతశత్రుని నివారించి, తాను వారి ననుసరింతునని కుంతి పలికినది. సహదేవునిపై తనకు గల మిక్కుటమగు ప్రేమను ప్రకటించుచు, అతని నేమరక నరయుమని జ్యేష్ఠపుత్రుని ఆదేశించినది. కర్ణుని స్మరింపుమని చెప్పి, ఆ దేవసముని పుట్టువును తాను కపటమున డాచి యుండుట పాపకార్యమని వగచినది. అనుజులు ప్రేమతో మెలగి ధర్మ పద్ధతిని రాజ్యము సేయుడని హితము సెప్పి, తన నిర్ణయమునకు తిరుగు లేదని నుడివినది. పాండవాగ్రజుడు విషణ్ణుడై ఊరకుండెను. భీమాదులు మనోవేదనచే అశ్రులొలుక తలలు వాంచిరి. 'ఈ మాట నీవెత్త దగదు. నేను నిన్నడవికి పంపుదునా? పాంచాలిని బాసి అడవియం దెట్లుందు'వని ధర్మజుడు చింతించుచు పలికెను. ఆమె కన్నీరు నించి ఊరకపోవు చుండెను. 'నీ పనుపున కయ్యముచేసి యుధిష్ఠిరుడు రాజాధిరాజుల హత మార్చి రాజ్యలక్ష్మిని చేపట్టెను. దీనిని నీ వనుభవింపక పరిత్యజించుట పాడిగా'దని భీముడు తల్లికి నొక్కి చెప్పెను. 'వనమున మాద్రీసుతులు పొందు బాధలకు పొగిలితివి. వీరల నిపుడు శోకమున ముంచి పోదగునా' యని చెప్పి ఆమెను మరల్ప యత్నించెను.

ద్రోవదియు సుభద్రయు శో
కావేశంబడర మోము లశ్రులఁ దోఁగం
గా వెక్కి వెక్కి యేడ్చిరి
భూవర! పాండుక్షితీశ పుత్రులు నేడ్వన్. -ఆశ్రమ. I-163.

పాండవ వర్గము భక్త్యనురాగములు పురిగొన విషాద చింతాదులు ద్యోతకమగునట్లు అశ్రులు రాల్చిరి. పరిజనము కన్నుల నీరుగార వారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోడ నడిచిరి. పుత్రులు మరలిపోకున్న చూచి, తెగనాడకున్న వారు పోరని తలచి కన్నీరు తుడుచుకొని తల్లి వారితో నిట్లనెను: "ధార్తరాష్ట్రు లచే సర్వవిధములైన బాధలను, అవమానములను పొంది, వానిని సహింపజాలక సంధి చేసికొని అందరు నవ్విపోవ తలలు వంచి కౌరవు లతో వర్తింపనేలయని కృష్ణునితో పౌరుషమున పలికితిని. తత్ఫలముగ యుద్ధమున విజయము చేకూరెను. ఉదాత్త దానమండితమైన అశ్వమేధ మును కన్నులార జూచితిని. నాకిక కొరతలేదు. మాననీయుడగు ధర్మ సూనుడు, నాగాయుతబలుడు భీముడు, శత్రుభంజనైకశీలుడు అర్జునుడు, శౌర్యలోలురగు కవలలు ఇట్టి సమయమున దైన్యము నొందుట సరికాదు. తపమునకు ఫలమైన ఉత్తమ గతిని పొందగోరుదును. మీరలు వెనుకకు మరలిపొండు."

హృదయములు తలర నందరు తల్లికి ప్రదక్షిణము చేసి, పాదము లకు మ్రొక్కి, రోదనధ్వనులు మిన్నుముట్ట తూలిపడిరి. తర్వాత మాతృ దేవిని పంప ముందుకు సాగి, ధృతరాష్ట్ర గాంధారులతో కలిసి, జనని లేకున్న మీరు వెడలిపోయిన మాకు కాలము గడచున దెట్లని పాండవులు వాపోయిరి. కుంతి వారల ప్రార్థన నంగీకరింపలేదు. కౌంతేయులు తుదికి తల్లికిని గాంధారీ ధృతరాష్ట్రులకును ప్రదక్షిణ ప్రణామములు చేసి, అశ్రుప్లావిత వదనములతో నగరమునకు మరలిరి.

గాంధారీ ధృతరాష్ట్రులు, కుంతీదేవి తపోవనమున నివసించుచు, ఉపవాసాదుల నాచరించుచు నొకనాడు గంగాద్వారమున కృతస్నానులై ఆశ్రమమునకు వచ్చుచుండగా ఘోరదవాగ్నిలో బడి దగ్ధులైరి. నారదుడు ఈ దుర్వార్తను పాండవాగ్రజునకు తెలియజేసెను.

సీ. ....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ. ......శోకమొదవి యాతఁడు బాహు
లెత్తి యెలుగు సెలగ నేడ్వఁ దమ్ము
లడలు గదిరి యేడ్చి రవ్వార్త నంతఃపు
రమున రోదనార్తరవము లెసగ. -ఆశ్రమ. II-156.

బాహువులెత్తి ఏడ్చుట మున్నగు అనుభావ వర్ణనము ద్వారా విషాద, మోహ, చింతావేగ విహ్వలులైన పాండవుల శోకమూర్తులను చిత్రించి కవిబ్రహ్మ తన కరుణరస నిర్వహణ పారగత్వమును చాటు కొనెను.

యాదవ క్షయము

ధర్మనందనుడు పట్టాభిషిక్తుడైన ముప్పది యైదు వత్సరముల తర్వాత ద్వారకానగరమున భయము గొలుపు మహోత్పాతములు పుట్ట దొడగినవి. అరుణ ఘూర్ణిత నయనుడై, మహోగ్ర దండము ధరించి యముడు అటనట కనిపించుచుండెను. మునుల శాపము ప్రేరేప నీల పింగళదేహుడై వృష్ణిభోజాంధకుల కబళింప జూచుచుండెను. చిలుకలు, గూబలు దివారాత్రములు అరచుచుండెను. మేకలు నక్కలవలె కూసెను. ఆవులకు గార్దభములు పుట్టెను. హోమకాలమున అనలములు నానాభూత వర్ణములతో, వామావర్త మందోగ్ర గంధరౌద్రములగు శిఖలతో తిరుగు చుండెను. అన్నము, కూరలు పొయ్యినుండి దింపి చూడగ అందు మిల మిల పురుగులు మెదలుచుండెను.

ఈ అమంగళ శకునములు గాంచి శ్రీకృష్ణుడు, గాంధారి పుత్ర శోకమున ఒసగిన శాపానుసారము ముప్పది యారవయేట సర్వ యాదవ క్షయము కలుగునని నిశ్చయించి, యాదవుల అన్యోన్య హననము తీర్థ స్థలమున జరుగుట మేలని జాతర నెపమున అందరను సముద్రతీరము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నకు తరలించెను. విలాసభాసురమైన యాదవసంఘ మంతయు నటకు జేరెను. సాత్యకి కృతవర్మాది సకల యదు వృష్ణి భోజాంధకులు కల్లు త్రాగి పరస్పరము వృథాకలహమునకు లోనై హతులైరి.

కృష్ణుడు యాదవ క్షయ వార్తను అర్జునునకు తెలియజేసెను. బలరాముడు అనంతుని యందు లీనమయ్యెను. దుర్వాసుని శాపమున తన యరకాల కీడు వాటిల్లునని తలచి గోవిందుడు గాఢ సమాధిస్థుడై ఒకచో శయనించెను. వేటకాడొకడు ఆ మహనీయుని పాదమును దవ్వున గాంచి, ఏణమని భావించి తీవ్రాస్త్రమును ప్రయోగించెను. యదుసింహుడా వ్రేటున మానుషదేహము చాలించెను. దారుకుడు వచ్చి, సకల యాదవ క్షయము తెలిపి, అర్జునుని తోడితెమ్మని అచ్యుతుడు పంపవచ్చితిననెను. ద్రౌపదీ ప్రముఖులైన అంతఃపురాంగనలు ఈ దుర్వార్త విని అతి కరుణముగ విలపించిరి. యాదవ సంక్షయవార్త తన నచట నిలువ నిచ్చుటలేదని చెప్పి అర్జునుడు ద్వారకానగరము చేరుకొనెను.

అరిగి మగండు సచ్చిన కులాంగనయున్ శశి గ్రుంకినట్టి శ
ర్వరియును బోల్పఁ బట్టగుచు వారిజనాభుఁడు లేని దీనతం
బొరసి కృపైక భాజనతఁ బొందిన యప్పురిఁ జూచి మానసం
బెరియగఁ జొచ్చె నేటి కెదురీదిన చాడ్పున నేమి సెప్పుదున్?

-మౌసల. I-99.

విగత భర్తృక కాగా, మంగళమయము, విలాసభాజనము అయిన కులాంగన జీవితము ఒక్కపెట్టున విషాదగ్రస్తమైనటుల, జ్యోత్స్నా ప్రసారమున సర్వత్రకాంతులను విరజిమ్ము చంద్రుడు అస్తమింపగా చిమ్మచీకటులు క్రమ్మిన రాత్రివలె అచ్యుతుడు లేని ద్వారకాపురి చిన్న బోయి దిక్కులేనిదై తోచినది. అర్జునుని హృదయమున పూర్వస్మృతు లన్నియు మెదలినవి. ధనంజయుడెప్పుడు ద్వారవతికి వచ్చినను ఎంతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్సవముగ నుండెడిది. దేవకీనందనుడు సాత్యకి ప్రభృతులతో నెదురేగి విజయుని కౌగిలించుకొనువాడు. రుక్మిణీ సత్యభామాదులు ప్రేమమీర పలుకరించువారు. వైభవమునకు కొదువ యుండెడిది కాదు. కృష్ణార్జునులు అన్యోన్యము ఇష్టసల్లాపములలో ప్రొద్దుపుచ్చువారు. నేడో! ఆ నగరమున నెవ్వరు లేరు. అంతయు శూన్యమయము. దైన్యము తాండవించున్నది. ఉత్తుంగ తరంగములచే భయానకముగ నుప్పొంగు సముద్రము నెదురీద వలసినపుడు కలుగు బాధా విషాదములు అతని అంతరంగమును కలచి వేసినవి.

సకల యాదవ వినాశము అర్జునుని శోకమునకు ఆలంబనము. ఆతనికి సర్వస్వమగు యదుసింహుడు లేని, దైన్యమునకు నిలయమైన ద్వారకాపురి ఉద్దీపనము. ముఖశోషణ నిశ్వాసాదులు అనుభావములు. గ్లాన్యావేగ, విషాద చింతాలస్యాదులు సంచారి భావములు.

చనుటయుఁ గ్రొత్త పేరడలు సైఁపగలేక మురాంతక ప్రియాం
గనలు పదాఱు వేలును మొగఁబులఁ గప్పగ బాష్పవారి రో
దనరవముల్ చెలంగగఁ బదఁబులు దొట్రుపడంగ దైన్యముల్
తనువులు దాల్చినట్లు దెరలం జనుదెంచిరి పార్థు పాలికిన్.

-మౌసల. 100.

గోవిందుని పదియారు వేల ప్రియాంగనలు ప్రియా వియోగమునకు, యదుకుల వినాశమునకు వెక్కి వెక్కి యేడ్చి అలసి యుండిరి. అర్జునుని చూచిన వెంటనే వారలలో అణగి యుండిన దుఃఖము మరల నొక్క సారిగా నుద్దీప్తమైనది. బాంధవులు, ఆప్తులు కనిపించినంతనే దుఃఖము పెల్లుబికి వచ్చుట సహజము మొగముపై బాష్పములు కప్పుట సాత్త్విక భావము. రోదనము చెలగుట, పదములు తొట్రుపడుట అనుభావములు. వీనివలన శ్రమ గ్లాన్యాలస్యములు, విషాదావేగ చింతాదులు వ్యక్తము లగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారల గాంచి శోకమనివారణఁ జిత్తము పెల్లగింప న
క్కారవసత్తముండెలుగు గద్గదికం దగులంగ నేడ్చుచుం
దేరొక భంగి డిగ్గి యిల ద్రెళ్లిన యద్దురవస్థఁ జూచినన్
వైరులకైన డెందములు వ్రయ్యలుగా వగదాకు భూవరా!
-మౌసల 101.

"అక్కారవసత్తముండు" అని తచ్ఛబ్ద పూర్వకముగ విజయుడు పేర్కొనబడుటచే శ్రీకృష్ణునితో అత్యంత భక్తి స్నేహములు కలిగి కలిసిమెలసి యుండి, ఖాండవ దాహమొనర్చి, అన్నచే రాజసూయము చేయించి, పాశుపతాస్త్రము సంపాదించి, మహాభారత యుద్ధము నిర్వర్తించి అరిలోక విజయ పరంపరలను సాధించిన 'ఆ గాండీవి'యని ధ్వనించును. అంతటివాడు తుదికి శోకోపహతుడై దైన్యమున త్రెళ్లి క్రింద పడిపోవు దుర్దశకు లోనగుట-తత్సన్నివేశమును భావించు సామాజికుల హృదయములేగాక వక్తయైన వైశంపాయనుని హృదయము కూడ కరుణమున ద్రవించి పోయినది. అంతేగాక, వైరుల గుండెలును వ్రయ్యలై పోవునని యీ ఘట్టమునందలి ఆర్ద్రతను జనమేజయునకు స్ఫురింపజేయుచున్నాడతడు.

యదువీరుల వినాశమును గూర్చి శోకించు కృష్ణుని ప్రియాంగనలు అర్జునుని శోకమునకు విభావము. బాష్పజలము మొగముల గప్పగా రోదన ధ్వనులు చేయుట, పదములు తొట్రుపడుట, దైన్యమూర్తులై పార్థునికడకు వచ్చుట వంటి వారల క్రియలు ఉద్దీపనములు. అనగా వారల యనుభావములే విజయుని శోకమునకు ఉద్దీపనములగుచున్నవి. 'చిత్తము పెల్లగించుట' అతిశయమైన బాధకు సూచకము. 'గద్గదిక' వైస్వర్యమను సాత్త్విక భావము. ఎలుగెత్తి యేడ్చుట, తేరొక భంగి డిగ్గుట, ఇల ద్రెళ్లుట అనుభావములు. ఎలుగెత్తి ఏడ్చుటలో అత్యంత విషాదము ద్యోతకమగును. గాండీవపాణియై మహావీర భంగిమలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రథావతరణము సేయక దైన్యాది భావములు గోచరించునట్లు దిగుటను 'తేరొక భంగి డిగ్గుట' యను అనుభావము సూచించుచున్నది. 'ఇల ద్రెళ్లుట' స్తంభ, ప్రళయ, కంపములను సాత్త్విక భావములకు, గ్లాని జడతాఽపస్మారాది సంచారి భావములకును వ్యక్తీకరణము.

రోదనధ్వను లెసగంగ రుక్మిణియును
సత్యభామయు నప్పుడ సవ్యసాచి
కడకు నేతెంచి పుడమిపై బడిరి వనట
వెల్లి మునిగి యుల్లంబులు వెగడునొంద. -మౌసల. 102.

తక్కనుగల మహిషీ జను
ల కుంతీతనయుచుట్టు నవని నొఱగి లో
నెక్కొనిన వగలఁ బొగిలిరి
దిక్కెవ్వరు మాకు ననుచు దీనత దోపన్. -మౌసల. 103.

రోదన ధ్వనులు చేయుట, పుడమిపై నొరగుట మున్నగు అను భావముల ద్వారా శోకోత్కటత్వము చక్కగా వ్యక్తీకరింపబడినది. వనట, వెల్లిమునుగుట, ఉల్లములు వెగడు నొందుట అత్యంత విషాదావేగ చింతాగ్లాన్యాదులకు సూచకములు, 'దిక్కెవ్వరు' అనుటతోడనే దైన్యము ధ్వనించుచున్నది. 'దీనత దోపన్' అని మరల నదియే వాచ్యరూపమున చెప్పబడినది.

అంత ధనంజయుడు తనంత తాను తేరుకొని తరుణులనెల్ల నూరడించెను. దారుకు డాతనిని వసుదేవునికడకు కొనిపోయెను. యాదవ సంఘమంతయు సమసిపోయెనని కాంతాజనము ఒక్కపెట్టున శోకింప అర్జునుని హృదయమున దుఃఖము పెల్లుబికినది. కృష్ణుని దశ చెప్పువా రెవ్వరట లేకుండుటచే నతడు చింతాక్రాంతుడయ్యెను. తదుపరి వసుదేవుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడవచ్చెను. వసుదేవుడు దుఃఖమున మునిగి, సెజ్జపై మేనిడి తెరలుగట్టి కన్నీరు నించెను.

లేచి యదలి సవ్యసాచిఁ గౌగిటఁ జేర్చి
గద్గదిక నెలుంగు గడలుకొనఁగ
నదరి పెలుచనేడ్చె నాఅడివోయిన
ప్రజలఁ బేరుగ్రుచ్చి పనవి పనవి. -మౌసల. 107.

ఆప్తుల దర్శనమైనంతనే యెడదలో దాగిన శోకమునకు ఉద్దీప్తి కలుగును. వసుదేవుడు బాధను పట్టలేక వివశుడై పూర్వ స్మృతులు మనమున మెదలి అర్జునుని బిగ్గరగ కౌగిలించుకొనెను. ఆలింగన రూపమైన ఈ అనుభావ వర్ణనము ఆంగికాభినయము. ఎలుగెత్తి ఏడ్చుట, మరణించిన భోజాంధక, యాదవ వీరుల స్మరించి పేరుపేర పనవుట వాచికాభినయము. వేషభూషారాహిత్యమగు ఆహార్యాభినయము గమ్యము. 'గద్గదిక' వైస్వర్యమను సాత్త్వికాభినయము ఇట్లు అర్జునాగమనముచే ఉద్దీప్తమైన వసుదేవుని శోకము చతుర్విధాభినయముల ద్వారా విషాదవేగ చింతాదైన్య గ్లాన్యాది భావములచే పోషింపబడి, కరుణ రూపమున అభివ్యక్తమై సహృదయ వేద్యమగుచున్నది.

వసుదేవుని అర్జునుడు ఓదార్చదొడగెను. మనుజుల మాత్రమ కాక సురల ప్రశంసలకును పాత్రమై, దనుజుల పరిమార్చుదర్పమున పేరుమోసిన బిడ్డలు అకారణ రోషమున పరస్పరము హతులగుట దైవమలుగుట వలననేయని వసుదేవుడు నిట్టూర్చి నిర్విణ్ణుడయ్యెను.

విను నీ శిష్యులు సాత్యకి
యును ప్రద్యుమ్నుండు నిమ్మహోగ్రపు సమరం
బునం దొలు పీనుగు లైరని
వినియుఁ బ్రదికినాఁడ నేన వీరుఁడ జగతిన్ -మౌసల. 110.

అని తనను నిందించుకొనెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రద్యుమ్నుడు శ్రీకృష్ణుని కుమారుడు. వసుదేవునకు మనుమడు. సాత్యకి తన పరాక్రమముచే కురుక్షేత్ర రణ జలధిని తరించినవాడు. వీరిరువురును గాండీవి శిష్యులు. వీరల స్మరణము వసుదేవార్జునులకు ఉభయులకును శోకమును దీప్తమొనర్చెను. మనుమని ముందు తాత మరణించుట సామాన్యముగ జరుగుచుండును. ఇట దీనికి విపరీతము జరిగినది. అందును అర్జునుని శిష్యులు అవక్రపరాక్రమోపేతులే మొదట హతులైరి. ఇది అతనికి అంతులేని విషాద చింతలను గూర్చినది. 'నేన వీరుఁడ జగతిన్' అను వాక్యము నందలి అవధారణ పూర్వకమైన వీర శబ్దము. భీరువును, అశక్తుడను, దుఃఖసహిష్ణుడను అను అనేక నీచార్థములను ధ్వనింపజేసి వసుదేవుని యందలి ఆత్మనిందాత్మకమైన నిర్వేదమును వ్యక్తీకరింప సమర్థమగుచున్నది.

సాత్యకి, కృతవర్మలు రేపగ ఈ కలహము పుట్టెనని వివరించుచు, మునిశాపము వలన ఈ వినాశము సంభవించినది. వారల దూరనేల యని వసుదేవుడు కొంత సమాధానపడెను. ఎట్టి కార్యమునైన నిర్వహింప సమర్థుడు శౌరి మృతజాతుని పరీక్షితుని వాత్సల్యమున బ్రతికించెను. యాదవులు పెనగగా ఉపేక్షించెను-అని చింతించి, ఈ వినాశము అవశ్య భావ్యమని అతడు తలచి యుండునని నిట్టూర్చెను. విధివశమున జరిగిన దానికి విలపింప నవసరము లేదను వివేకము కలుగనందులకు విచారగ్రస్తుడయ్యెను. కృష్ణుని ఉపేక్షయే చెప్పెనుగాని అతనికై ఇతడు శోకింపడు. అతనికై సంశయింప పనిలేదని అర్జును డనుకొనెను.

అనంతరము వసుదేవుడు యాదవ నాశము నిట్లెరిగించెను:"సమస్త యాదవులు ముసలాయమానమైన తుంగచే అన్యోన్యము హతమార్చుకొనిరి. కృష్ణుడు స్త్రీలను, రథములను, అశ్వములను కొనివచ్చెను. అతడు విచారగ్రస్తుడైనను నన్నూరార్చుచు 'విధివశమున వృష్ణి భోజాంధకులు మరణించిరి. అర్జునునకు చెప్పిపుచ్చినాడను. అతడు వచ్చి నీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెడల భక్తి గలవాడై నీ చెప్పిన పని చేయును మాతంగ తురగాదిక మును, బంధు సంఘమును కాచుకొమ్ము. అతడతి ప్రయత్నమున వనిత లకు, బాలురకు కలిగిన ఆపదలను బాపును. కొలది దినములలో సముద్రము ఈ నగరమును ముంపగలదు. యాదవులు యుద్ధమునకు దిగుటకు మొదలే బలరాముడు తపోనిష్ఠకు పూనుకొనెను. ధనంజయుడు నీ ఆజ్ఞానువర్తియై యాదవులకు అగ్ని సంస్కారము చేయును' అని తెలియజేసెను.

మరల వసుదేవుడు హృదయ విదారకమైన తన బాధను ఇట్లు వెలిబుచ్చెను:

పీనుగు పెంటగాఁబడిన బిడ్డల నెల్లఁ దలంచుటెప్పుడున్
మానగరామి తెల్లమిది మానసముం గలఁగింప నన్నముం
బానము నెమ్మెయిన్ రుచికిఁ బట్టగు నట్లునుగాక యిద్దెసం
దాను సహించి యేమిగతిఁ దావికొనునున్ మెయిఁ బ్రాణ మర్జునా!
-మౌసల. 122.

మనుమలు, చుట్టములు, ఆప్తులు పీనుగుపెంటలై పడిపోవుటను మాటిమాటికి స్మరించుట వలన వసుదేవుని మానసము చింతా విషాదావేగ, గ్లాని, వ్యాధి, దైన్య నిర్వేదాదులచే పీడింపబడుచుండినది. అన్నపానములు అసహ్యములైనవి. హృదయము అతి సుకుమారమైనది. ఇట్టి దుఃస్థితిలో ప్రాణము దేహమున నిలుచున దెట్లని నిట్టూర్పు వదల దొడగెను. వనితలను ప్రజలను గజములను అరసికొమ్మనెను.

అర్జునుడు కృష్ణుడు లేని దేశమున తానుండలేనని పలికి, స్త్రీ బాల ధనాదులను ఇంద్రప్రస్థమునకు కొనిరమ్మని యుధిష్ఠిరుని ఆజ్ఞయనియు మీరును దత్పురస్సరులై రావలెననియు విన్నవించి, దైవ కృత్యమునకు విచారింప వలదనియు వసుదేవుని ఓదార్చెను. అమాత్యాదులను, పౌరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను పిలిచి, సముద్రమున ఏడవనాడు నగరము మునిగిపోవునని చెప్పి, ఇంద్రప్రస్థమునకు ధన ధాన్యాది యుక్తముగ తరలుటకు సిద్ధము కండనియు, ధర్మజుడు కలడు, వసుదేవుని మనుమడు వజ్రదేవుడు ఇంద్రప్రస్థమును ఏలుచు శేషజనమును కాపాడుననియు వచించెను. మరునాటి ఉదయము వరకు వసుదేవుడు యోగనిష్ఠుడై యుండి శరీరము త్యజించెను. అతని భవనమున రోదన ధ్వనులు మిన్నుముట్టెను.

ద్వారకావాసులెల్లరు మోముల బాష్పములు గప్ప తల్లడిల్లుచు హాహాకారములు సేయుచుండ, దేవకీ రోహిణీ ప్రభృతులు వెంట రాగ, చందనాగురు కాష్ఠములతో చితి పేర్పించి, అర్జునుడు వసుదేవుని పితృమేధ విధిని అందు బెట్టించి అగ్ని దీప్తమగునట్లు చేయించెను. దేవకీ ప్రభృతులగు నాతని నల్వురు భార్యలు ప్రజ్జ్వలించు ఆ చితిని ప్రవేశించిరి. వజ్రుడాదిగా గలవారు ఉదకప్రదాన విధిని నిర్వర్తించిరి. మరునాడు అర్జునుడు వృష్ణి భోజాంధకులు కూలిన సమర భూమికి బుధజన సమేతుడై వెళ్లెను.

అపర దినంబున కరిగె నప్పుడు వృద్ధ
    బాలకాంతాజన ప్రకరములకు
నని నిర్గతప్రాణులై పడి యున్న భో
    జులను నంధకుల వృష్ణులను గలయఁ
జూపంగ నుత్కట శోకంబు గదిరిన
    నఱిముఱి మేదిని నొఱగువారు
విప్రలాపంబు నానాప్రకారంబులఁ
    జేయువారును నిరుచేతులెత్తి

యలఁత నాక్రందనములు హాహారవములొ
నర్చువారునునైన ధనంజయుండు
తద్దయడలి దారుకు భాషితములఁదేటి
యఖిల జనులకు నుపశమ మాచరించె. -మౌసల. 151.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వృద్ధ బాల కాంతాజనము యొక్క శోకమునకు మరణించిన భోజ వృష్ణ్యంధకాదులు ఆలంబనము; చెదరి పడియున్న వారల అంగాదులు ఉద్దీపనములు; మేదిని నొరగుట, విప్రలాపములు చేయుట, చేతులెత్తి హాహాకారములు చేయుట అనుభావములు. మేదిని నొరగుట స్తంభ ప్రళయములకు సూచకము. 'చేతులెత్తుట' మొదలగునవి విషాదావేగ దైన్యములకు వ్యక్తీకరణము. ఇట్లు పై విభావాదులవే కరుణ మభివ్యక్త మగుచున్నది.

యాదవులకు పరమ బాంధవుడైన అర్జునుడు అనల సంస్కారమును, ఔర్ధ్వదైహిక క్రియా కలాపమును బహుముఖముల విలపించుచు నిర్వర్తించెను. తర్వాత యాదవ భామినీ, బాల, వృద్ధ జనమును కనుగొని వారలతో పురమునకు వెళ్లుడని మృదువుగా బలికి, తాను రామకృష్ణులు తపోవృత్తినున్న వనమునకు చేరి వారిని దర్శింతునని చెప్పి వారల శోకము నుపశమింప జేయుటకు దారుకుడు మున్నగు వారిని పంపెను. కొందరు ఆప్తులు అర్జునుని వెంట వెళ్ళిరి.

అర్జునుడు తపోనిష్ఠుడైన కృష్ణునకు వసుదేవుని మరణము తెలియజేసి అతని మనసున మెరమెర బుట్టించుట యేటికనుకొనెను. ఆ మహనీయుడు పంచిన పనిని వినయ పూర్వకముగ ఆచరించుటయే మేలని తలచెను. ఈ విధముగ పలు విధముల చింతించుచుండ గాంధారి శాపము అతని స్మృతికి తగిలినది. ఆయమ దిక్కెవ్వరు లేనిచోట తెగ గలవని కృష్ణుని శపించుటను తాను వినియుండుటచే "నిప్పును చెద లంటు నొక్కొ" యని నిరాశోపహతుడై కలకనొందిన మతితో వలయు దిక్కు నరయకయే సాగిపోవుచుండెను. అనుచరులును మార్గమును నిర్దేశింపకుండిరి. వారల నిట్లు చింతామోహము లావేశించినవి. దిక్కు దప్పి అడవిలో కొన్ని దినములు ఇటునటు తిరుగ, ఒక బోయ వారిని చూచి యెటు పోయెదరని ప్రశ్నించెను. హరి తపము చేయు కడకని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారుత్తర మొసగిరి ఒకచో కృష్ణుని కనుగొంటిని, నేడట అత డున్నాడో, లేడో యెరుగ ననుచు వారలను వెంట గొనిపోయెను. ఒకచో కృష్ణుని బోలు దేహము పడియున్న జూచి అర్జునుడు తన యనుచరులు అడలుపడ మూర్ఛిల్లెను.

మఱి కొంత సేపునకుఁ దె
ప్పఱి లేచి ముకుందు మేను పెద్దయునుం బ్రౌ
ద్ధిరియం గౌఁగిటఁ జేర్చెం
బఱివోయిన లాల్మి నూష్మ బాష్పములురలన్.

-మౌసల. 163.

ధీరోదాత్తుడైన అర్జునుడు కృష్ణ నిర్యాణము గాంచి పెదబొబ్బలు పెట్టలేదు. శోకమంతయు హృద్గతమై జ్వరించుచున్నను వెలికి దాని ఛటల నంతగా వెడల నీయలేదు. ఆ మహనీయుని మృతదేహమును మాత్రము బిగ్గరగా 'పెద్దయుం బ్రొద్దు' కౌగిలించుకొనెను. దుర్భరమైన వేదనా విషాద చింతా దైన్య మోహ జాడ్యాదులు పైకి విజృంభించి అను భావ రూపమున ప్రకటము గాక ఆ కౌగిలింతలోనే ఒదిగి యుండినవి. స్వాత్త్వికములైన అశ్రువులు మాత్రము రాలినవి. అత్యంత స్నేహము, అపారమైన భక్తి, వియోగాసహిష్ణుత, ఇక దిక్కెవ్వరను దైన్యము, చెప్పనలవిగాని ఆవేగ వేదనలు దీర్ఘాలింగనము ద్వారా ధ్వనించు చున్నవి.

వెంటనున్న భూసురులు అనునయ వచనముల నతనిని తేర్చిరి. కలతదేరిన మతితో వెనువెంట క్రమ్ముచుండిన కన్నీటిని కరతలముల నొత్తుచు నతడు చూచుచుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏమిట నిట్టులయ్యెనొకో! యమ్మహితాత్మకుడంచు నున్మిష
ద్ధామములైన యంగములఁ దాఁ గలయం బరికించి యోగి హృ
ద్ధ్యామల పాదపద్మగతమైన విశేషము చూచి రుద్రతే
జోమయుఁడైన సంయమి వచోగతి గాంచి సవిస్మితాత్ముఁడై.

-మౌసల. 165.

యదుసింహు డిట్లగునని అర్జునుడు కలనైన నూహించి యుండడు. ప్రాణ శూన్యములైన ఆ మహితాత్ముని అంగములు వెలుగుల విరజిమ్ముచుండినవి. ఎందుకిత డిట్లయ్యెనో! యని విస్మయ ప్రేమ గౌరవ వితర్కములు మీర నతని అంగము లన్నింటిని నిమిరెను. సమాధిస్థులైన యోగులు ధ్యానించు పవిత్ర పాద పద్మమునందలి శంఖ చక్రాది దివ్య చిహ్నములను సభక్తికముగ దర్శించెను. అందే బోయవాడు వేసిన వ్రేటును కనిపించినది. దానిని చూచినంతనే, దుర్వాసుడు కృష్ణుని తన అవయవ సమితికి పాయసము పూయుమనుటయు, కృష్ణుడట్లు చేసి అరకాలికి మాత్రము పూయకుండుటచే, అదేచోట నీకు అపాయము కలుగునని ముని వచించినదియు మనస్సున మెదలుటచే అర్జునునకు విస్మయము కలిగినది. అవికృతము, రుచిరమునైన ఆ దేహము నిదుర వోయినప్పు డున్నట్లుండుటచే విజయుడు కన్నులప్పగించి రెప్ప వాల్పక మోహితుడై చూచుచు మౌనము వహించెను. ఇట్టి దృశ్యములన్నియు అర్జునుని శోకోద్దీప్తికి కారణములైనవి.

అనుయాయు లర్జునుని ఓదార్చి, ఉపేంద్రుని శరీరమును ద్వారకకు కొనిపోదమా? బంధు సంఘము నిటకు దెత్తమా? యని ప్రశ్నించిరి. మరునాడే ద్వారక సముద్రమున మునుగుననుట నతడు స్మరించి సమయాభావమున ఈ దుర్వార్త ద్వారకావాసులకు చెప్ప వలదని అనుచరులతోబాటు నిర్ణయించెను. బలరాముని దేహమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడ వెదకి తెచ్చి చితి పేర్చి దృఢ భక్తితో వారలుభయులకు పితృమేధ మొనర్చెను.

అర్జునుడు అనుయాయులతో నాటిరేయి ద్వారక చేరుకొని ప్రొద్దు పొడుచుసరికి అతి ప్రయత్నమున ఆబాలగోపాలమును నగరమునుండి వెడలించెను. అంత సముద్ర మానగరమును ముంచివేసెను. రెండవ సముద్రముగ దోచు ప్రజాసమూహమును అర్జునుడు ముందునకు నడిపించి పంచవటమున విడియించెను. ప్రభూతములైన వీరల ధనముం గాంచిన చోరులు ధనము లపహరించి, స్త్రీలను పొదవుదమని నేల యీనినట్లు పైబడిరి ధనములు దోచిరి. అంగనలను హరించిరి. అర్జునుడు వారల నెదుర్కొన నెంచెను. గాండీవము నెక్కుపెట్టి ప్రచండములైన బాణములను ప్రయోగించెను. కిరాతులు చర్మ సంవృత గాత్రులై తిరిగి వివిధ సాధనములచే బీభత్సు నాక్రమించిరి. గాండీవి దివ్యాస్త్రములను వారిపై ప్రయోగింప సిద్ధపడగా నతనికొక్క మంత్రమైనను స్ఫురింప దాయెను. ఇది దైవ విరోధమని తలచి బాణాదులను కురిపించెను. అంత తూణీరములన్నియు వట్టిపోయెను; కాల విపర్యయమునకు విషాద విస్మయములు పొంది, బాహుబలము చేతను, కోదండమునను కొంత వరకు బోయల మదమడచి, శ్రీకృష్ణుని అగ్రమహిషు లెనమండ్రను, బలదేవుని పత్నులను, యాదవాంగనలను కొందరను కాపాడగలిగెను. తక్కిన స్త్రీ సంఘమును చోరులెత్తుకొని పోయిరి. మిగిలిన యాదవ సమూహమును అతిదైన్యమున కురుక్షేత్రమునకు తెచ్చి, కనిపించిన బంధువులకు కాలవశమున కలిగిన దుర్దశను శోకాకులుడై తెలియజేసెను. వజ్రుడు మున్నగు వారలకు ఇంద్రప్రస్థాదుల పట్టము గట్టి యాదవుల కాశ్రయమిచ్చెను. కృష్ణుని యాజ్ఞ శిరసావహించి, కృతజ్ఞులై పాండవు లిట్లు యదుసింహుని ఋణము తీర్చుకొనిరి.

అర్జునుడు రుక్మిణి మున్నగు యాదవ స్త్రీలకు కృష్ణ నిర్యాణమును తెలియజేసెను. రుక్మిణీ, జాంబవతీ ప్రభృతులు విధివిలాసము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్మరించి, నిర్వేదము నొంది అగ్నియందు ప్రవేశించిరి; సత్యభామాదులు తపమొనర్ప వనమునకు వెడలిరి.

అఖిల బంధుజనులను, ఆప్తులను, అర్థ్వ వాక్యముల నూరడించి అర్జునుడు గంగా తీరాశ్రమమున ఏకాంతమున ఆసీనుడైయున్న వ్యాస మహర్షి కడకు శోకాకులుడై వెళ్ళి సాష్టాంగప్రణామ మొనర్చెను. ఆ మహితాత్ము డతనిని సమీపమునకు పిలిచి- 'నిన్నెరుగరాదు. వెడమొగ మైనదేమి? ఎట్టకేలకు విజయుడవని గుర్తింపగలిగితి'నని చెప్పి, 'అయోగ్యుని వధించితివా? పరాజితుడవైతివా? ఇట్లుంటివేమి?' యని ప్రశ్నించెను. అర్జునుడు కృష్ణ నిర్యాణమును, సముద్రమున ద్వారక మునుగుటను తెలియజేసి, బోయలు యాదవ కాంతల నెత్తుకొనిపోవ తాను రక్షింప జాలకుండుట, మహాస్త్రములు ప్రయోగింపబూన మంత్రములు స్ఫురింపకుండుట - ఆదిగాగల దైన్య పరాభవ ఘట్టములను చెప్పి విలపించెను. 'ఆప్తులకు ఆత్మశోకమును విప్పి చెప్పినచో తద్వేదన సహింప వీలగు' నను కాళిదాస వాక్యము ఇట స్మరింపదగినది.

కృష్ణద్వైపాయనుడు అర్జునున కిట్లు సమాధానము చెప్పెను: "మునిశాపమున యాదవులు సమసిరి. కాలము మూడినచో నడ్డుపడనేల యని హరి ఉపేక్షించెనే కాని భువనముల నన్యథాత్వముసేయు నతడు కణ్వాదుల శాపము మరల్ప నశక్తుడై కాదు. అవనీభారమును వాపుటకు హరికి తోడై కృతార్థములైన అస్త్రములు నిన్ను వదలిపోయెను. ఆ పోరున సురలు నీ వరిష్ఠాచరణమునకు సంతసించిరి-

ధరణిభరంబు వాప నవతారము నొందిన విష్ణు డత్తెఱం
గరుదుగ నిర్వహించి యజరామర నిష్కల నిర్వికార భా
స్వర నిజసత్పదంబు నుపశాంతిపరుండయి పొందె దానికిం
గురుకులవర్య శోకమునఁ గుందుదురే మిముబోఁటి బోధనుల్."

-మౌసల. 219.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసభగవాను డుపదేశించిన ఇట్టి సృష్టితత్త్వ, భగవత్తత్త్వముల నాకర్ణించి, సర్వము కాలవశము, దీనికి విచారింపక ఉత్తమగతికి వెడలు దని అతడిచ్చిన ఆదేశము మననము చేసి అర్జునుడు శోక మోహములు తొలగినవాడై, వినయమున ఆ మహాత్ముని వీడ్కొని కరిపురమున కరిగెను.

మహాప్రస్థానము

అర్జునుడు కృష్ణాది యాదవ క్షయ వృత్తాంతమును, కిరాతుల నెదుర్కొనునెడ తనకు కలిగిన పరాభవమును, వ్యాస మహర్షి పలికిన సాంత్వన వచనములను యుధిష్ఠిరునకు విన్నవించెను. ఇది విని నిర్విణ్ణు డైన ధర్మజునకు మహాప్రస్థాన మాచరింప మనస్సు కల్గినది. కాలము సర్వమును లయింపజేయును కావున కర్మత్యాగము చేయుట ఉచితమని అతడు తమ్ములకు తత్వజ్ఞానము ఉపదేశింప వారందరు దాని కంగీక రించిరి. పరీక్షితుని సామ్రాజ్యమున అభిషిక్తునిజేసి, సర్వాలంకరణము లను త్యజించి వల్కలాజినములు ధరించి ద్రౌపదీసహితులై దివ్యసౌధము లను వదలిరి. నగరమందలి ఆబాలగోపాలము ధర్మజుని అనుసరించెను. ధర్మజుడు ప్రజలెంతదూరము తనను వెన్నంటినను వలదనక తలవంచి ముందునకు సాగిపోవుచుండెను.

తనువులు దూల నందఱుఁ బ్రదక్షిణముల్ వినుతప్రణామముల్
వినయసమేతులై నడపి వీడ్కొనిరా నృపతిం గ్రమక్రమం
బున నిటు లుమ్మలంబు మనముల్ పొగిలింపగ వచ్చి చొచ్చి ర
జ్జనములునుం బరీక్షితుఁడు సామజపట్టణ మస్ఫురద్గతిన్.

-మహాప్ర. 21.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మజాదుల మహాప్రస్థాన గమనము పౌరుల శోకమునకు ఆలంబనము; వారల సద్గుణస్మరణము, సత్పరిపాలనము, వల్కలాజినాదులు ఉద్దీపనములు; 'తనువులు దూలుట' యను అనుభావము గ్లాని, జాడ్యాదులకు సూచకము; ప్రదక్షిణ ప్రణామములు ఆచరించుట భక్తి భావ ద్యోతకము; 'అస్ఫురద్గతిని జనుట' శ్రమాలస్యముల వ్యక్తీకరణము; మనము పొగలుట విషాద చింతా దైన్యాదులు. పాండవ వియోగజన్యమగు శోకము పై విభావాదులచే సంయోగమునంది కరుణరస రూపమున అభివ్యక్తమైనది.

పాండవులు ఉపవాసవ్రతులై భాగీరథిని జేరి యోగబలమున పర్వతారణ్య నదీసముదయము దాటి, హిమవంతమును అతిక్రమించి మేరునగ ప్రాంతమును చేరుకొనిరి. మార్గమధ్యమున క్రమముగా ద్రౌపదీ సహదేవ నకులార్జునులు పడిపోయిరి. భీముడది చూచి శోకించెను. తదుపరి యతడు విగతప్రాణుడయ్యెను. ధర్మనందనుడు నిర్వికారుడై ముందునకు సాగుచుండెను. అంత దేవేంద్రుడేతెంచి ధర్మజుని దివ్యస్యందన మెక్కుమని కోరెను. దాని కతడు శోకసంతప్తుడై ఇంద్రున కిట్లనెను:

తోడంబుట్టువులందఱుం బడిన యా దుఃఖంబు చిత్తంబు సం
పీడం బెట్టెడు, సౌకుమార్యవతి దప్పింగూలె బాంచాలి, వా
ర్డోడై వచ్చిరి వారు లేక యిటు మీతో రాను వారెల్ల నా
తోడంగూడఁగ వచ్చునట్లుగఁ గృపాధుర్యాత్మ కావింపవే!
-మహాప్ర. 50.

పత్నియు, భ్రాతలును ఒకరివెంట నొకరు పడిపోవుచుండినను, నిర్వికారుడై ముందుకు సాగుచుండిన యుధిష్ఠిరుడు ఇంద్రుడు వచ్చి స్వర్గమునకు ఆహ్వానించినంతనే వికారమునకు లోనయ్యెను. జన్మప్రభృతి తనకు ప్రాణసములై యున్న ఆత్మీయులను వదలి తాను స్వర్గసుఖము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లనుభవింప నిచ్చగింపలేదు. వియోగదుఃఖము ఆలంబనముగా, సౌకు మార్యవతి దప్పింగూలుట ఆ యార్ద్ర హృదయుని శోకము నుద్దీపింప జేసెను. చింతా విషాదములు అలముకొనగా నతడు భ్రాతృ పత్నీ యుతము గనే దేవలోకమునకు పోదలచెను. అట్లు కాకున్న దివ్యసుఖ పరిత్యాగ మునకైనను సిద్ధపడెను. ఈ విధముగ ఏదో ఒక రూపమున తుదివరకు శోకము ధర్మజుని వెన్నంటుచునే యుండినది.

భీమాదు లనుభవించిన దుఃఖము యమేంద్ర మాయాకల్పితమని చివరకు తెలిసినవాడై, ఆకాశనదీ సలిలముల మునిగి, వైర మత్సర స్నేహ గర్వ శోకాదులైన హృద్గత వికారములు నశింప ధర్మజుడు పావకుడు వోలె వెలుగొందెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపాఖ్యానములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రధాన కథతో ప్రత్యక్షముగానో, పరోక్షముగనో సంబంధము కల్గియుండి ధర్మాది విషయములను సులభశైలిని బోధించు నుపాఖ్యానములు మహాభారతము నందనేకములు గలవు. వీనిలో కొన్నింట కరుణరస ఘట్టములు చోటు చేసికొన్నవి. నలచరిత్ర, రామాయణము మున్నగు ఉపాఖ్యానములు భారత కథా భాగమందలి వ్యసన పరాజయ పరాభవ విభవనాశ వధ బంధాది విభావములకు నిలయములగుట వలనను, ఏతద్విభావ వర్ణనము ప్రధానాఖ్యానమందలి విభావ వర్ణనము కంటె భిన్నముగా లేకుండుట వలనను చర్విత చర్వణమగునని భావించి విస్తరించి చూపలేదు విశేషముగల సన్నివేశములు కొన్ని మాత్రమిట ప్రస్తావింపబడుచున్నవి.

వసిష్ఠుని పుత్రశోకము

ఇక్ష్వాకు వంశజుడగు కల్మాషపాదుడను రాజన్యుడు వేటకై మహారణ్యమున సంచరించి, అలసిపోయి వసిష్ఠాశ్రమమునకు వెళ్ళుచు తపోధనుడు వసిష్ఠపుత్రుడు నగు శక్తిని గని దురభిమానమున మార్గమునుండి తొలగిపొమ్మని పలికెను. 'ఎట్టి రాజులైన మహీసురోత్తము లెదురగునప్పుడు భక్తిని ప్రదర్శించి ప్రక్కకు జరుగుదురు. ఇట్లనుట నీకు ధర్మము కా'దని శక్తి ప్రత్యుత్తర మొసగెను. ధర్మపథమున నున్న నేనేల తొలగుదునని కోపించి కల్మాషపాదుడు కశకోలతో ఆ మహామునిని కొట్టెను. అవమానితుడైన శక్తి కోపారుణ నేత్రములతో 'నీవు రాక్షస భావమున అకారణముగ నన్నవమానించితివి. కావున రాక్షసుడవై మనుష్యమాంసము నశనముగా గ్రహించుచుండు' మని శపించెను. కల్మాషపాదుడా మహాముని వసిష్ఠ తనయుడని తెలిసి శాపమోక్షణము కావింపు మనుచున్నంత విశ్వామిత్రాదేశాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారము రాక్షసు డొకడు కల్మాషపాదు నావేశించెను. రాక్షసాధిష్ఠితుడైన కల్మాషపాదుడు బ్రాహ్మణున కొకనికి నరమాంసముతో భోజనము పెట్టుటచే నాతడు దీనిని దివ్యదృష్టిచే తెలిసికొని, నరమాంస భోజనము పెట్టినవాడవు కావున మనుష్యాదుడవు కమ్మని శపించెను.

కల్మాషపాదుడు మానుష భావము వదలి రాక్షసుడై శక్తి కడకు వచ్చి, నీ కారణమున నాకిట్టి శాపము కలిగినది. దీని ఫలము ముందు నీవనుభవింపుమని శక్తిని అపగత ప్రాణుని జేసి, విశ్వామిత్రుని ప్రేరణచే వసిష్ఠ పుత్రుల నందర వధించెను. సుతులు రాక్షసునిచేత హతులగుట గాంచి వసిష్ఠుడు పరమయోగియయ్యు పుత్త్రశోకమున వివశాత్ముడై ఆత్మఘాత దోషము తలపక విషాదమున దవాగ్ని మధ్యమున దూకెను. వసిష్ఠ తపః ప్రభావమున ఉగ్రశిఖానలము వెంటనే చల్లబడిపోయెను.

పంబిన శోకభారమునఁ బ్రాణవిమోక్షముఁ గోరి కంఠదే
శంబున రాయి గట్టికొని సమ్మునినాథుడు నిశ్చలాత్ముఁడై
యంబుధిఁ జొచ్చినం గడు భయంపడి వార్ధి లసత్తరంగ హ
స్తంబుల నెత్తిపట్టె నుచితస్థితిఁ దీరముఁ జేర నమ్మునిన్.

-ఆది. VII-120

సుతశత వర్జితాశ్రమము చూడఁగ నోపక మేరు పర్వతో
న్నత పృథుశృంగ మెక్కి పడినన్ మునివల్లభు దేహబంధ మ
క్షతమయి తూల సంచయ నికాశత నొప్పె ననంత సంతత
వ్రత నియమ ప్రభావులగు వారలఁ బొందునె దేహదుఃఖముల్.

-ఆది. VII-121.

పుత్త్రవధ వసిష్ఠుని శోకమునకు ఆలంబనము. సుత శత వర్జితాశ్రమాదులు ఉద్దీపనములు. కంఠమున రాయి గట్టికొని సముద్రమున జొచ్చుట, మేరుశృంగమెక్కి దూకుట శోకతీవ్రతను తెలుపు అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావములు. వీనివలన విషాద నిర్వేదావేగాదులు వ్యక్తమై కరుణము నిష్పన్నమగుచున్నది.

వసిష్ఠ మహర్షి ఆత్మహత్యకు పూనుకొన్నప్పుడు తపఃప్రభావ మేదియు కనిపింపక అంగవైకల్యాదులు సంభవించియుండిన రసాభాసమై హాస్యము స్ఫురించియుండెడిది కాని ఈ సందర్భమున అట్లు జరుగలేదు.

శోకాధిక్యమున నితడు అంబుధిలో ప్రవేశించుటవలన సముద్రుడు భయపడి తరంగహస్తములచే తీరమునకు చేర్చుట, మేరుశృంగమునుండి దూకినంత దేహము అక్షతమై దూదిపింజవలె తేలియాడుట యను కృత్యములు మహాముని లోకోత్తర తపశ్శక్తిని వ్యక్తమొనర్చి, అద్భుత రసోదయమునకు కారణమగుచున్నవి.

వసిష్ఠు డింకను ఆత్మహత్యా ప్రయత్నము మానక భయంకరములగు మకరములకు నిలయమైన నదిలో ప్రవేశింపగా ఆ నది నూరు పాయలుగా చీలిపోయి శతద్రు నామమున సార్థకమైనది. సర్వాంగములకు పాశములు బంధించుకొని ఆ తపస్వి నదిలో మునుగగా ఆ నది చింతించి తన దివ్యశక్తిచే పాశవిమోక్షణము కావించి విపాశ యను పేర ప్రసిద్ధమైనది.

వసిష్ఠు డిట్లు పలువిధముల ఆత్మపరిత్యాగమునకై ప్రయత్నించి విఫలుడై ఆశ్రమమునకు వచ్చుచుండ నతని వెంట వచ్చు శక్తిమహాముని భార్యయగు అదృశ్యంతి ఉదరమునుండి షడంగాలంకృతమైన వేదధ్వని వినిపించెను. ద్వాదశవర్షములు గర్భమునమండి, అవతరింపబోవు సకల వేదధరుండైన పౌత్రుని ముఖదర్శనమున కృతార్థుడ నగుదునని యెంచి అతడు మరణ ప్రయత్నము మానుకొనెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నలోపాఖ్యానము

పాండవులు అరణ్యావాసము చేయునప్పుడు బృహదశ్వుడను మహాముని వారిని జూడ వచ్చెను. ధర్మజు డాతని పూజించి తమకు కలిగిన కష్టముల నతనికి తెలిపి రాజ్యమును, బంధువులను విడిచి మృగములతో నరణ్యమునందుండి బాధల ననుభవించిన నృపులెవరైన కలరా యని ప్రశ్నించెను. నిషధాధిపతియైన నలుడు జూదమున వైభవమంతయు కోల్పోయి యరణ్యము పాలయ్యెనని అతడు కథ చెప్ప నారంభించెను. తమకంటె మహిమాన్వితులైనవారే తమకంటె కఠోరము లగు దుఃఖము లనుభవించిరని ఉపదేశించి పాండవులకు చిత్తోపశాంతిని కలిగించుట కీ కథ చెప్పబడినది. ద్యూత వస్త్రాపహరణ వనవాసాజ్ఞాత వాసాదులు రెండింటను సమానమగుటచే అరణ్యపర్వమందలి కథలలో పాండవుల జీవితముతో నింతగా పోల్పదగిన కథ మరియొకటి కానరాదు.

నిషధాధిపతి యగు నలుడు కలిప్రభావమున పుష్కరు డను వానిచే ద్యూతమున పరాజితుడై దమయంతీద్వితీయుడై అరణ్యము పాలయ్యెను. ఆకలిబాధ సహింపలేక హిరణ్యపక్షములతో తనముందు విహరించు పక్షులను గాంచి, అవి భక్ష్యము లగునని పట్టుకొనబూని నలుడు తన కట్టిన పుట్టము వానిపై వైచిన నవి వస్త్రముతో ఆకాశమున కెగిరిపోవుచు 'నీ ధనమును, రాజ్యమును గొన్న అక్షములము మేము; నీ వస్త్రమపహరింప పక్షి రూపమున వచ్చితి'మని పలికెను. ఈ యక్షముల వలన తమ కిట్లయ్యెనని తలచి నలుడు దమయంతి కట్టిన చీర చెరగును కట్టుకొనెను. నాటిరాత్రి ధూళిధూసరితప్రదేశమున శయనించి, దుఃఖమున కన్ను మొగుడకున్న లేచి, తన పాదములకడ క్లేశపరవశయై నిద్రించెడు భార్యనుగాంచి, 'తొల్లి మృదుశయనమున మెలతలు మెలపుతో నడుగులొత్త నిదురించు కోమలి ఇపుడు కరకునేలపై శయనించుచున్నది. నాకు భార్యయైనందులకు ఈ తరుణి ఇంత దుఃఖము ననుభవింపవలసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చినది. దీని దుఃఖము చూడనోప ఎటకేనియు బోయెద. ఇది నన్ను గానక తన బంధువుల జేరి దుఃఖమును పొందకుండు'నని విచారించి, దమయంతి మేలుకొనకుండ మెల్లన ఆమె వస్త్రమును సగము చించి తనకు పరిధానము చేసికొని, కొంత దూరమేగి, దమయంతి యందలి స్నేహమున మరల తిరిగివచ్చి, తుదికి కలిచే నాకృష్టుడయి, విగతకరుణుడై ప్రియను అరణ్యమధ్యమున విడిచిపోయెను.

దమయంతి మేలుకొని పతిని గానక తన వస్త్రార్ధ నికృంతనమును చూచి, నలుదిక్కుల పరికించి శోకభయవ్యాకులచిత్తయై 'మహారాజ! దండితారాతి ! సుకృతవ్రత ! నేనెందు వోదు ? నిన్నెట గాంతు'నని శోకించుచు, అడుగడుగున నెదురగు కంటక మృగ పన్నగ భయమునకు వగవక, నిజనాథుని అసహాయతకు, దుస్సహ క్షుత్పిపాసా శ్రమాకులత్వమునకు వగచుచు, అలయుచు, పక్షుల రవమునకు భయపడుచు, త్రెళ్ళుచు, లేచుచు సంచరించుచు వెళ్ళుచుండగా ఆహారార్థమామె నొక అజగరము పట్టుకొనెను. ఇకనైన నన్నేల ఆదుకొనవని నలుని గూర్చి ఆక్రందించెను. ఎరుక యొకడీ యార్తరవము విని పెనుబామును వ్రయ్య దరిగి ఆమెను రక్షించెను. సుస్నాతయై యామె రాగా, ఎఱుక యామెను మోహించెను. దమయంతి కోపమున వానిని శపింపగా వాడు మరణించెను.

దమయంతి నలుని హృదయమున నిలిపి, దుష్టోరగ శార్దూలాదులకు భయపడక అన్వేషింప నారంభించెను.

సహకార! మత్ప్రియసహకారుఁ బున్నాగ!
  పున్నాగుఁ దిలక ! భూభువన తిలకుఁ
జందన! బుధహారిచందనుఁ బుష్పితా
  శోక! సుహృజ్జనశోకదమను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వకుళ! కులైకదీపకు విభీతక! భయో
పేతార్తిహరు నలుఁ బ్రీతితోడఁ
గానరే కానలలోన లోకోత్తరు
నని మ్రానిమ్రానికి నరిగి యరిగి

యడుగు నడుగులెండఁ బొడవాడఁ బొక్కఁగ
నిర్ఝరాంతరముల నిలుచుఁ బిలుచు
గిరుల దరుల యెడల నురుగుహాగృహములఁ
దొంగి తొంగి చూచుఁ దోయజాక్షి. -ఆరణ్య. II-95.

భర్తృవియోగమున శోకపరవశయైన దమయంతి మోహమున చేతనాచేతన జ్ఞానశూన్యయై చెట్టుగుట్టల దిరిగి భర్తను గూర్చి అడుగుచున్నది. నలుని భూభువన తిలకత్వము, సుహృజ్జన శోక దమనత్వము, కులైకదీపకత్వము, భయోపేతార్తిహరత్వము మున్నగు సద్గుణస్మరణము శోకోద్దీపకములు; పాదములు ఎండకు పొక్కుట, గిరుల దరుల బిలుచుట, గుహాగృహముల తొంగితొంగిచూచుట అనుభావములు. వీని వలన మోహము, శ్రమ గ్లానులు, ఆవేగౌత్సుక్యములు వ్యక్తమై, కరుణము స్ఫురించుచున్నది

రామోపాఖ్యానము

ద్రుపదనందన క్రియఁ గడు దుఃఖపడిన
నృపవధూటియు నాయట్ల నియతశోక
వనధి నిర్మగ్నుఁడైన భూవరసుతుండు
గలఁడె వినఁ జూడ ననఘ! యెక్కాలమునను?
-ఆరణ్య. VI. 263.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ధర్మజుడు ప్రశ్నింప నతనికి మార్కండేయు డిట్లనెను :

కడు దుఃఖము నొందితినని
యుడుగక యిటు వగచెదేల యుర్వీశ్వర! నీ
పడు టేటిది రఘురాముఁడు
గడఁగి యిడుమ వడఁడె తొల్లి కాఱడవులలోన్.

అని రామచంద్రు డనుభవించిన దుస్సహములగు కష్టములను వివరించి వానర ప్రకరము సహకరింప నతడు వారధి గట్టి, రావణుని వధించి సీతాదేవిని పరిగ్రహించి రాజ్యము చేసిన విధము చెప్పి ధర్మజుని ఓదార్చెను.

శోకార్తయై అశోకవనమున నున్న సీతాదేవి-

కన్నీరు జడిగొని క్రమ్మఁ బ్రాకెక్కిన
　　కప్ర కపోల భాగములు గలిగి
యవశమై యొఱగిన యంగవల్లిక పొంత
　　నున్న భూమీరుహం బూతగాఁగ
వెడలు నిట్టూర్పుల వేడిమిఁ బగిలిన
　　యధరపల్లవము గారాకుఁ బోలఁ
దలఁపుల సందడి దందడించిన తాల్మి
　　గదిరి శిరఃకంప గతుల బెరయ

నున్న పుణ్యమూర్తి నుత్తమ సౌందర్య
నవనతాస్య నార్తయైన దానిఁ
గని విదేహతనయఁగా నెఱింగితి నేను
హా రఘుప్రవీర యనుచు నడల. -ఆరణ్య. VII. 28.

ఒక పాత్రపైనగాని ఒక ప్రదేశమునగాని నిరంతరము నీరు కారుటవలన మాలిన్యము పేరుకొనును దీనికే ప్రాకు అని పేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుడు చెఱపట్టుట వలనను, భర్తృ వియోగము వలనను సీతాదేవి సర్వదా దుఃఖించుచుండినది. నిరంతరము అశ్రుధారలు కారుచుండుట వలన చెక్కుటద్దములు ప్రాకువట్టినవి. ఇట అశ్రువను సాత్త్విక భావము రూపుకట్టినట్లు వర్ణింపబడినది.

వడగాలికి వాడి సన్ననై చెట్టుపైకి ఒరిగిన లేదీగకువలె వేదనాతిశయమున వశము దప్పిన ఆ పుణ్యమూర్తి అంగవల్లికకు ప్రక్కన గల వృక్షము ఊతమై నిలిచినది. దీనిచే స్తంభ జడతా గ్లాన్యాదులు సూచితములు. నిట్టూర్పు వేడికి పగిలిన అధరపల్లవము సౌకుమార్యారుణిమలు నశించి కారాకువలె శోభాహీనమైనది. ఇది వైవర్ణ్యము.

విచారాధిక్యము వలన ఓర్మి చిక్కి శంకా వితర్క మత్యాది భావములకు సూచనగా తల అటు నిటు కదలుచుండినది. చింతాభరమున తల వంకించి, విషణ్ణయై 'హా రఘువీర' యని విలపించినది. ఈ లక్షణముల వలన వైదేహి పాతివ్రత్య సౌందర్యాదులు ద్యోతకమైనవి. ఇవి హనుమంతు డామెను గుర్తించుటకు సహకరించినవి.

లుబ్ధ కపోతోపాఖ్యానము

పూర్వము పాపాత్ముడైన బోయవాడొకడు పక్షుల వధించుచు జీవిక సాగించుచుండెను. వాడొకనాడు వేటకై మహారణ్యమున తిరుగుచుండ పెను వానగాలి వీచి సకలజీవులు వినాశము పొందెను. అడవి యంతయు జలమయమయ్యెను. దీనికి జడిసి బోయవాడొక మిట్టపై గల వృక్షముకడ తల దాచుకొని, శిలాతలము సెజ్జగా చలికి కంపించుచుండెను. ఆ వృక్ష కోటరమున నుండు కపోతము తన వల్లభ మేతకు వెళ్ళి ఎంతసేపటికి తిరిగి రానందున శోకాక్రాంత యయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎచట నున్నదియొక్కొ యింత ప్రొద్దాకచోట
నుండునే నను(బాసి యుజ్జ్వలాంగి
యే కారణంబున నేమయ్యెనో వాన
యేపున(దెగియె(గానోపు నకట!
యమ్మేను లేకున్న నిమ్మేని కలిమి ని
రర్థకం బధికానురాగయుక్త
యగు సతి గుణముల యైహికాముష్మిక
సుఖసాధనంబులు సువ్వె పతికి

నేమి సేయుదు మందిరం బిపుడు పాడు
వారుచున్నది యన(గ నప్పలుకులెల్ల
బోయవలలోన నున్న కపోతి విని మ
నంబు సంతోషపూర మగ్నంబు గా(గ. -శాంతి. III-310.

వల్లభవలని వియోగము కపోత శోకమునకు ఆలంబనము. వియోగాసహిష్ణుత, ఆలసించుట, గూడు పాడువడుట, జంఝామారుతముతో కూడిన వర్షము ఉద్దీపనములు. ఏ కారణమున నేమయ్యెనో యనుట శంక. వాన యేపున తెగియె కాబోలు ననుట వితర్కము. అమ్మేను లేకున్న నిమ్మేని కలిమి నిరర్థకమనుట ఆత్మనిందాత్మకమైన నిర్వేదము. అధికానురాగయుక్తయగు సతి గుణములే పతికి ఐహికాముష్మిక సుఖసాధనము లనుట మతి. ఏమి సేయుదు ననుట చింత. అక్కటా యనుట విషాద సూచకమగు అనుభావము. ఈ భావముల సంయోగము వలన కరుణరసము నిష్పన్నమగుచున్నది.

ప్రియుని ఈ పలుకులన్నియు బోయవలలోనున్న కపోతి విని 'పతి మదికి నింత యెక్కిన యతివ గదా పుణ్యసతి' యని సంతసించి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జన్మము సఫలమైనట్లు భావించి, విధికృతమునకు వగచి, తనకై విషాదము పొంద పనిలేదని పతితో పలికినది. మరియు శరణుజొచ్చినవానిని రక్షించుట పరమధర్మము, కావున ఈ బోయను కాపాడుమని కోరినది.

ఇది విని శోకము వదలి ఆ విహగము పుల్లలు ఏర్చి మంటచేసి బోయను కాచికొమ్మని పలికినది. లుబ్ధకుడు ఆ మంటవలన చలి తొలగిన వాడై కడుపులోని ఆకలిమంటను గూర్చి గువ్వకు తెలియజేసెను. అతిథిసేవయే పరమ కర్తవ్యమని భావించి తన శరీరమును ఆహారముగ నిచ్చెదనని వచించి పక్షి అగ్నిప్రవేశము చేసెను ఈ అద్భుత త్యాగమునకు చకితుడైన బోయ, కారుణ్యముచే నీ పులుగు తనకై ప్రాణము లర్పించినందులకు ఆత్మనింద గావించుకొని, పక్షి గురువై సద్బోధచేసె గావున నిక ఘోరకృత్యములు మానుదునని ప్రతిజ్ఞచేసి వైరాగ్యసంపన్నుడై వలలోని పక్షుల విడిచిపుచ్చెను.

కపోతి ప్రాణనాథు డగ్నికాహుతియైనందు కశ్రువులు రాల్చి, నా యాకలికి ఓర్వవు, నన్ను వదలి పోదగునా యని విషణ్ణయై—

ఇగురు జొంపంబుల నింపారు విరులను
బొలుపైన పొదల క్రేవలకుఁ దార్చి
సెలయేఱులందలి తెలినీటఁ దనుపు సొం
పెలసిన గిరుల తెప్పలకుఁ జేర్చి
మావిమ్రోకల నెలదీవలఁ జెన్నొందు
తోటలకడ నలితోడఁ జెంది
యలరు నెత్తమ్ముల కలిమిఁ జెల్వాగు డిగ్గి
యల తీరభూముల నల్లఁ బొంది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నన్ను మనమునఁ దేల్చి యానందమొందఁ
గేలి సలిపెడు నీదగు లీల మఱవ
నా వశంబె ప్రాణేశ! ప్రాణంబు లిపుడు
నిన్నుఁగూర్చి యేతెంచు నీ చన్నకడకు. -శాంతి. III-332.

అని ప్రియుడు పూర్వము మిక్కిలి ఆప్యాయముతో లాలించి ఆనందమున దేల్చిన మధుర సన్నివేశములను ఆర్ద్ర హృదయముతో స్మరించి భర్తతోడిదే సర్వస్వమని యెంచి, తాను సహగమనము చేసి అతిలోకమైన త్యాగమును, ఆదర్శమును చాటినది. కరుణముతోబాటు శాంతాద్భుత రసములు క్షీర నీరములవలె కలిసి జాలువారుటకు విభావమై నిలిచినవి.

దేవ సంఘము చుట్టు మూగియుండ, రత్నభూషణములు ధరించి దివ్యమూర్తియై విమానముపై వెలిగెడు వరునితోగలిసి కపోతి, అప్సరసలు అభినందించుచుండ పరమ వైభవముతో నుండెను.

పుణ్యవర్తనుడగు నా బోయ ఈ దృశ్యమంతయు చూచి తాను నట్లు కాదలంచి మేనెల్ల ముండ్లతో గీరికొని రక్తము కారుచుండ సంప్రమోదచిత్తుడై దవానలమునబడి దేహము చాలించి దేవత్వము పొందెను.

శాంతరస ప్రధానమగు నీ యుపాఖ్యానమున కరుణ మంగ రసముగా పోషింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంగాంగి రస పోషణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాభారతము శాంతరస ప్రధానమైన మహేతిహాసము తత్కథా నాయకుడైన యుధిష్ఠిరుడు ధీర ప్రశాంతుడు.[1] శమదమాది సద్గుణ సంపదచే నతడు శ్రీకృష్ణుని యొక్కయు, భీష్మద్రోణాది మహనీయుల యొక్కయు ఆదరాభిమానములను చూరగొనెను. ప్రజాభిమానమున్నను ధృతరాష్ట్రుని కుటిలాభిమతము ననుసరించి, పితృభక్తి పెంపున హస్తినాపురము వదలి ఇంద్రప్రస్థము చేరుకొనెను. లాక్షాగృహ దహనాదులు సహించెను. కపట ద్యూతమున పరాజితుడయ్యు, మహా పరాక్రములగు తమ్ములు విజృంభింపకుండ వారించి, అరణ్యాజ్ఞాత వాసములను, కష్టములకోర్చి, అతినిష్ఠతో ఆచరించెను. యుద్ధము వలని మహోపద్రవము నూహించి, ధార్తరాష్ట్రులు తమకు ఐదూళ్ళు ఇచ్చిన చాలునని దౌత్యము నెరపు శ్రీకృష్ణునకు విన్నవించెను. విధిలేక కృష్ణ సారథ్యమున ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమున ఘోర రణరంగము నుత్తరించి విజయము సాధించెను.

ధర్మజుడు భీమార్జునాదులవలె శౌర్యైక ప్రవృత్తి కలవాడై విజయానంతరము మహోత్సాహమున సింహాసనము నధిష్ఠించి రాజ్య చక్రమును ప్రవర్తింపజేసి యుండినచో మహాభారతము వీరరస మంగిగా గల మహాకావ్యముగ ప్రసిద్ధమయ్యెడిది. కాని అట్లు జరుగలేదు.

అతి ఘోరమగు జ్ఞాతివధ మొనర్చుట వలనను, గురు పితా మహులను కపటవృత్తిని దునుముట వలనను ధర్మోపఘాతజమైన శోకము కౌంతేయాగ్రజుని వెన్నంటెను.

1. దాన ధర్మ వీర శాస్త్ర ప్రధానో ధీర ప్రశాన్తః.

—ధ్వన్యాలోక లోచనము : పుట-౩౪౦.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమ చేతులార చంపబడిన అతిలోక పరాక్రమోపేతుడగు కర్ణుడు తమకు భ్రాత యను ఘోర సత్యము మాతృముఖమున వెలువడినంతనే అతనికి 'నిప్పులం బొరలిన'ట్లైనది.

కులభూషణమైన అభిమన్యుడు, నిద్రావశులై ప్రతివింధ్యాది ద్రౌపదేయులు శత్రువులచే అతి క్రూరముగ నరుకబడిరి. ఇట్టి దుర్ఘటన మనస్సున మెదలినంతనే ధర్మజునకు విజయము విజయముగ తోపలేదు. హృదయము శోకావిలమైనది.

'మూర్ఖత సోదరఘాతినైన కష్టుండ'నని కర్ణునకై విశేషించి వగచి, 'జ్ఞాతులనందర జంపితి; ఇది ఆత్మవధముకంటె వేరుగా'దని ఆత్మావమానాత్మకమైన నిర్వేదము ప్రకటించెను. 'రాజ్యము మన కేటికి? జనపదమున కేగి భిక్షగొని జీవనము గడపుకొందము. అట్లైన సుఖుల మగుదు'మని తమ్ముల ముందు విరాగము వెలిబుచ్చెను.

రాజవర్తనము హేయమైనది. అహింస, సత్యము, క్షమ, మాత్సర్య వివర్జనము వనవాసులకు ఆగమ విహితములు. అసుఖదమైన రాజ్యానుభవమునకు కుక్కల భంగి తమలో కాటులాడి, వంశము నశింప, కుత్సితపు బ్రతుకు బ్రతుకుట తగదు. శోకావిలునకు త్రైలోక్యరాజ్య మైన ప్రమోదము నొసగదు. మహిని మీరే పాలింపుడని తమ్ములకు చెప్పెను.

'రాజ్య పరిగ్రహపరత్వంబు మచ్చిత్తమున కలిమింజేసి కిల్బిషం బత్యంతంబు నాచరింపవలసె. పరిగ్రహదోషంబు పరిగ్రహత్యాగంబునం గాని పోదు. పరిత్యాగశీలుండు జనన మరణ దుఃఖంబుల బొరయండని శ్రుతులు సెప్పెడు. అపరిగ్రహం బొక్కటన శుద్ధుండ నయ్యెద'నని నిశ్చయించుకొనెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దురంతమైన ఈ శోకమువలన సార్వభౌమోచితమైన మహోత్సాహమంతయు ధ్వస్తమైపోయి ధర్మజునియం దావిర్భవించిన ఆపన్మూలకము, స్వావమానాత్మకము అయిన నిర్వేదము క్రమక్రమముగా తృష్ణాక్షయ రూపము, తత్త్వజ్ఞాన జన్యమునైన నిర్వేదముగా పరిణమింప దొడగినది.

అర్జునాదులును, దేవస్థానాదిమునులును ఇట్టి విషాద నిర్వేదములు పార్థివోచితములు కావని ధర్మజునకు పలువిధముల బోధించిరి.

'సారహీనమైన సంసార సుఖములు త్యజించి, అడవియందు తాపస వాక్యామృతములు గ్రోలి, భిక్షగొని ద్వంద్వాతీతుడనై యుండుట మేలు. అటుగాక కర్మఫల లంపటుడ నగుదునేని మోక్షనికట వృత్తికి బాహిరుండ నగుదు'నని కౌంతేయాగ్రజుడు తత్త్వజ్ఞానోన్ముఖుడయ్యెను. పారాశర్యుడు, కృష్ణుడు, ఋషిసంఘము కర్మతత్త్వమును, లయస్వరూపమును ధర్మజునకు బహుముఖముల బోధించి, రాజధర్మానుసారము భూమి నేలుమని వచించిరి.

ఇది విని ధర్మజుని డెందము కుదుటబడెను. మహనీయుల ఆశీః ప్రభావమున ధర్మసింహాసనము నధిష్ఠించెను. సమధిగత సామ్రాజ్యుడైన ధర్మజుడు ధృతరాష్ట్ర గాంధారీవిదురులకు రాజ్యము సమర్పించి, మహోన్నతమైన త్యాగమును, వినయమును ప్రదర్శించెను. కృష్ణానుమతమున భీష్మాచార్యుడు ఆ చక్రవర్తికి రాజధర్మ మోక్షధర్మాదుల నుపదేశించెను.

ధర్మజుడు పూజ్యులవలన జ్ఞానోపదేశము నాస్వాదించి రాగద్వేషాది ద్వంద్వములకు అతీతమైన అనాసక్త కర్మయోగమున బుద్ధి నిలిపి లోక సంగ్రహార్థము రాజధర్మము ననుష్ఠించెను. కాషాయాంబరములు గట్టి అరణ్యమున సంచరించు వైరాగ్య మార్గము కంటె విశిష్టమైనదీ పద్ధతి. ఆసిధారావ్రత మిది.

ధృతరాష్ట్రాదులు ఆశ్రమవాసమునకు వెళ్ళుచుండ ధర్మజుడు వారి ననుసరింపబూన వ్యాసుడు వారించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాదవనాశ కృష్ణనిర్యాణానంతరము 'కాలమూలంబు సర్వంబు గాన దీని కొండుదలంపు దక్కి యుత్తమంపు గతులఁ జనుఁ'డని వ్యాస భగవాను డాదేశింపగా ధర్మజుడు రాజ్యము త్యజించి మహాప్రస్థాన మాచరించి, వ్యోమగంగా స్నాతుడై -

వైర మత్సర స్నేహ సంవాస లౌల్య
గర్వ శోకాదులైన హృద్గత వికార
ములు తొలగి, పావకుడు వోలె వెలఁగొందెను.

నాయకాశ్రయమైన తృష్ణాక్షయ రూప నిర్వేదము ఇట్లు విరుద్ధ భావములచే పోషింపబడి సహృదయులచే శాంతరస రూపమున ఆస్వాదింపబడుచున్నది.

మహాభారతమున కరుణము శాంతమునకు ప్రధానమైన అంగముగా పోషింపబడినది దుర్యోధనుడు పాండవుల అభ్యుదయము గాంచి మత్సరగ్రస్తుడైన నాటినుండి వారికి కష్టములు మొదలైనవి. మాయా ద్యూత వస్త్రాపహరణములు, అరణ్యాజ్ఞాతవాసములు, యుద్ధాదులు వారి జీవితమున శోకనిర్భరములైన సన్నివేశములు.

యుద్ధమున జరిగిన సర్వపక్ష వినాశము, కౌరవ కాంతల విలాపములు ధర్మజుని శోక సముద్రమున ముంచివేసినవి. ఈ శోకమే స్వావమానమునకు దారితీసి, ధర్మజునకు తత్త్వజ్ఞాన జన్యమైన నిర్వేదము కలిగించినది. మహాప్రస్థానాంతము వరకును ఈ శోకము ఏదో రూపమున ధర్మనందనుని వెనుదగులుచునే యుండినది.

మహాభారత మిట్లు శాంతమున పర్యవసించుటకు ప్రధానకారణము కరుణమేయని నిశ్చయమగుచున్నది.

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకేతముల వివరణము

నామము	సంకేతము
అభినవ భారతి	అ.భా.
ఆదిపర్వము	ఆది.
అనుశాసనికపర్వము	అనుశా.
ఆరణ్యపర్వము	ఆరణ్య.
అశ్వమేధపర్వము	అశ్వ.
ఆశ్రమవాసపర్వము	ఆశ్రమ.
ఉత్తర రామచరితము	ఉ. రా. చ.
ఉద్యోగపర్వము	ఉద్యోగ.
ఋగ్వేదము	ఋ.
కఠోపనిషత్తు	కఠ. ఉ.
కర్ణపర్వము	కర్ణ.
కామసూత్రములు	కా.సూ.
కావ్యాలంకార సూత్రవృత్తి	కా.సూ.వృ.
ఛాందోగ్యోపనిషత్తు	ఛాందోగ్య. ఉ.
తైత్తిరీయోపనిషత్తు	తై.ఉ.
దశరూపకము	ద.రూ.
ద్రోణ పర్వము	ద్రోణ.
నాట్య శాస్త్రము	నా.శా.
భీష్మ పర్వము	భీష్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాప్రస్థాన పర్వము	మహాప్ర.
విరాట పర్వము	విరాట.
మౌసల పర్వము	మౌసల.
శల్య పర్వము	శల్య.
శాంతి పర్వము	శాంతి.
సరస్వతీ కంఠాభరణము	స.కం.
సౌప్తిక పర్వము	సౌప్తిక.
సభాపర్వము	సభా.
స్వర్గారోహణ పర్వము	స్వర్గా.
స్త్రీ పర్వము	స్త్రీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథములు

1. అభినవభారతి : అభినవగుప్తుడు - ఢిల్లీ విశ్వవిద్యాలయము, హిందీ విభాగము. 1960.
2. ఉత్తర రామచరితము: భవభూతి - ఆం.ప్ర. సాహిత్య అకాడమీ ప్రచురణ. 1977.
3. ఋగ్వేదము: వైదిక సంశోధన మండలము - తిలక్ విద్యా పీఠము - పూనా.
4. కఠోపనిషత్తు: గీతా ప్రెస్. వి.శ. 2019.
5. కామ సూత్రములు: వాత్స్యాయనుడు.
6. కావ్యాదర్శము: దండి.
7. కావ్యానుశాసనము: హేమచంద్రుడు
8. కావ్యాలంకార సూత్రవృత్తి: వామనుడు - ఆత్మారామ్ అండ్ సన్స్ - ఢిల్లీ. 1954.
9. ఛాందోగ్యోపనిషత్తు: గీతాప్రెస్, వి.శ. 2019.
10. తైత్తిరీయోపనిషత్తు: గీతాప్రెస్, వి.శ. 2016.
11. దశరూపకము: ధనంజయుడు - నిర్ణయ సాగర్ ప్రెస్- బొంబే. 1923.
12. ధ్వన్యాలోక లోచనము: (జగన్నాథ పాఠక్ హిందీ అనువాద సహితము) చౌఖంబా-కాశీ. 1965.
13. నాట్య దర్పణము : రామచంద్ర గుణచంద్రులు - బరోడా ప్రచురణ. 1929.
14. నాట్య శాస్త్రము: (బాబూలాల్ శుక్లా హిందీ అనువాద సహితము) Vol I. చౌఖంబా-కాశీ. 1972.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15. భావ ప్రకాశనము: శారదాతనయుడు. (భావాలోక సహితము) ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రచురణ-1973.
16. మహాభారతమ్-గీతాప్రెస్, వి.శ. 2015
17. రామాయణమ్-గీతాప్రెస్, వి.శ. 2020
18. రత్నాపణము: కుమారస్వామి సోమపీథి.
19. రస తరంగిణి: భానుదత్తుడు.
20. రస గంగాధరము: జగన్నాథుడు. చంద్రికావ్యాఖ్య- చౌఖంబా-కాశీ. 1970
21. వాగ్భటాలంకారము:
22. సరస్వతీ కంఠాభరణము: భోజుడు.
23. సాహిత్య దర్పణము: విశ్వనాథుడు.
24. ఆంధ్ర మహాభారతము: ఉస్మానియా విశ్వవిద్యాలయ సంశోధిత ముద్రణము.
25. ఆంధ్ర మహాభారతము: ఆం.ప్ర. సాహిత్య అకాడమీ ముద్రణము.
26. తిక్కన కావ్యశిల్పము: డా॥ కేతవరపు రామకోటిశాస్త్రి.
27. నన్నయ భారతము: డా॥ దివాకర్ల వేంకటావధాని.
28. మహాభారతము - మానవ స్వభావ చిత్రణ: డా. అప్పజోడు వేంకట సుబ్బయ్య.
29. వీర రసము: డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం.
30. శబ్ద రత్నాకరము: బహుజనపల్లి సీతారామాచార్యులు.
31. రససిద్ధాన్త - డా॥ నగేంద్ర: నేషనల్ పబ్లిషింగ్ హౌస్, ఢిల్లీ. 1969.
32. రససిద్ధాంత్ కా పునర్వివేచన్: డా॥ గణపతి చంద్రగుప్త, ఢిల్లీ. 1971.
33. రససిద్ధాన్త - స్వరూప విశ్లేషణ్: డా॥ ఆనంద ప్రకాశ దీక్షిత్, రాజకమల్ ప్రకాశన్, ఢిల్లీ. 1960.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

34. రససిద్ధాన్త్ ఔర్ సౌందర్య శాస్త్ర: డా॥ నిర్మలా జైన్.
35. రస మీమాంసా: ఆచార్య రామచంద్ర శుక్ల, నాగరీ ప్రచారిణీ సభా-కాశీ.
36. హిందీ త్రాసదీ - సిద్ధాన్త్ ఔర్ పరంపరా: కైలాపతి ఓఝా-సాహిత్యసదన్, డెహరాడూన్. 1968.
37. Butcher, S.H : Aristotle's Theory of Poetry and Fine Arts - Kalyani Publishers - Ludhiana 1972.
38. LUCAS, F L : Tragedy - Allied publishers, New Delhi. 1966.
39. Richards, I A.: Principles of Literary Criticism-Allied Publishers, New Delhi.
40. Woodworth: Psychology-1937.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సవరణలు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	18	ఆరస	అరస
5	18	వంశ	వంశ్య
26	17	తర్క	వితర్క
28	3	మనస్తత్త్వ	మనస్తత్త్వశాస్త్ర
29	13	నది	నది.
30	24	రసస్వరూ	స్వరూ
32	6	రూపమగు	రూపమున ప్రతీతమగు
34	1	అనుభవ	అనుభావ
40	5	దీని	వీని
46	5	అనుస	అనుక
47	19	సహచారుల	సహచారులగు
48	16	నటన ననుస	నటుని అనుస
50	4	అను సంవేద్యమాన తత్త్వము రసము యొక్క	అనుసంవేద్యమానతత్త్వము. రసము సద్యః
52	17	అంతకరణ	అంతఃకరణ
63	2	వాక్య	కావ్య
72	7	నైఘంటుకు	నైఘంటికు
81	6	వలన	వలని
88	4	జన్యము- మాత్రా.... లు.	జన్యము. మాత్రా.... విభేదములు:
95	16	భిన్నదైన	భిన్నదైన
156	23	వలని శోకము	శోకమునకు
159	8	ఆలంద	ఆలంబ
170	6	అర్షునుడు	అర్జునుడు
186	18	దహచె	దహించె
191	17	అసవ	ఆసవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
195	21	భూచారి, నిర్ఝర	భూచారి నిర్ఝర
208	18	శత్రువుని	శత్రువును
215	17	యిడమ	యిడుమ
220	17	మైనది:	మైనది.
246	17	జరిగిస	జరిగిన
310	5	జుగుప్సాప	జుగుప్సావ
313	7	ప్రభలసు	ప్రభలను
313	28	దిగ్గాంగుం	దిగ్గాంగు
321	12	పరాభవం	పరాభవ
322	10	నెమ్మగ	నెమ్మోగ
327	16	లందు	లిందు
332	17	వనితంతో	వనితలతో
336	20	తాల	బాల
343	11	మున్నగు	మున్నగ
346	17	వర్ణన, విలా	వర్ణన. విలా
351	6	తీరి	తేరి
357	19	సత్య	సాత్త్విక
363	20	నమం	ననుం
364	22	గాచ్చు?	సొచ్చు?
366	23	నిలపను	నిలువను
370	8	విపాద	విషాద
380	21	నిదాన	నిధాన
382	8	యిట్లనె	నిట్లనె
382	11	వరునకై	నరునకై
394	14	వనట,	వనట
395	17	ఓదార్చ	ఓదార్ప
395	23	బునం	బునఁ
398	15	వృద్ద	వృద్ధ
419	10	నిలిచినవి	నిలిచినది
424	21	శాస్త్రు	శాస్త్ర
426	8	విరుద్ధ	విరుద్ధావిరుద్ధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదాహృత పద్య సూచిక

పద్యము	పుట
అ	
అంగంబు	328
అంగి	391
అంచిత	207
అకటకట	172
అకట తండ్రి	217
అకట యుత్తర	245
అక్కట తండ్రి	249
అక్కట మంద	237
అక్కట పుత్ర	243
అక్కట యెప్డు	271
అచ్చోటు	306
అచ్యుత	324
అట్టల	315
అతని గాంచి	261
అతఁడు	355
అతిలోక	224
అదియార	284
అంధుల	303
అధిక	148
అధ్వర	354
అనఘ నా	366
అనఘు	261
అనవుడు	373
అనిల	245
అనిలజా	354
అని యూర	264

పద్యము	పుట
అనుపమ	167
అన్న	151
అన్నగు	236
అపర	398
అమర	264
అమల	167
అమిత	151
అమృత	277
అమ్ములు	309
అరివిమర్ది	320
అరుణ	164
అలయక	136
అలరు	234
అలత	288
అల్పకాల	363
అవయవ	316
అవుడు	242
అవ్విధ	145
అసమయ	306
అస్త్రశస్త్ర	223
ఆ	
ఆతని	137
ఆత్మ	207
ఆనత	201
ఆనన	235
ఆరం	296

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యము	పుట
ఆలలోని	248
ఆ వనజా	141
ఆహవ	319
ఇ	
ఇగురు	418
ఇటురమ్ము	263
ఇట్టివి	316
ఇందర	302
ఇప్పాండు	123
ఈ	
ఈతఁడు	318
ఉ	
ఉక్కును	240
ఉత్తర	330
ఉపాంశు	120
ఉల్లము	192
ఎ	
ఎచట	417
ఎన్నడు	171
ఎలఁదీగ	197
ఏ	
ఏద్వ	306
ఏనింత	144
ఏ పుణ్య	177
ఏమిటి	401
ఒ	
ఒకనాఁడే	184
ఒకయింటి	294

పద్యము	పుట
ఒక్కరుని	303
ఒవ్వని	171
ఓ	
ఓ రాజ	345
క	
కడుబెట్టి	270
కడు దుఃఖ	415
కదిసి	265
కనక	368
కని డెంద	178
కని శోక	274
కన్నీరుజడి	415
కన్నీరా	222
కనువిచ్చి	375
కర్ణ	156
కలయఁగ	233
కలిమి	283
కాకులు	335
కావున	255
కుడువగ	276
కుడువం	231
కుత్తుక	309
క్రూరుఁడు	179
కృపి	343
కృపుని	342
కృష్ణుండు	356
కొడుక	174
కొడుకుం	230
కొడుకు వధిం	232
కొడుకు చావు	321

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యము	పుట
కొండొక	298
కోసల	350
కౌరవులు	359
గ	
గండు	191
గాలిచి	383
గురుఁడు	225
గురుశార	229
ఘ	
ఘనభుజ	357
చ	
చనునె	155
చనుట	392
చావరు	262
చిత్తము	227
చూడుము	311
చూడుమి	322
చెలులైన	298
చేతులు	297
జ	
జగము	228
జనకు	280
జనసం	363
జీవమే	304
డ	
డప్పి	187
త	
తక్కను	394
తడయక	140
తనకు	246
తనువులు	404
తనకుచు	160

పద్యము	పుట
తలపగ	266
తాత	375
త్రిభువన	127
తెలియ	247
తెల్లము	242
తొడల	262
తొడగిన	202
తొల్లి	358
తోడఁబుట్టవు	338
తోడంబుట్టు	405
ద	
దమము	221
దారుణాస్త్ర	257
దేవకీపుత్ర	370
దైన్యంబు	193
ద్రుపద	414
ద్రోవది	388
ధనురాచార్య	235
ధరణీపరాగ	199
ధరణీనాయక	290
ధర్మవేది	301
ధరణీభర	403
ధారుణి	147
ధార్తరాష్ట్ర	380
న	
నచ్చిన	265
నదికెడు	225
నన్ను	218
నాచేసి	166
నాదుర్జయ	247
నాథ	382
నాయుల్ల	220

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యము	పుట
నినద	256
నిర్గత	258
నీ పుత్రు	304
నీ పొందు	333
నీ మది	372
నెట్టన	212
నెత్తమ్మి	190
నెఱయ	175
ప	
పంచిన	410
పడుచు	252
పతులు	362
పదుమూడు	254
పదునాక	321
పద్మనాభు	374
పరశు	335
ప్రబుద్ధు	170
పాడిమాలి	329
పాండుసూను	248
పాండు పుత్ర	334
పార్థివ	158
ప్రాణంబు	314
పిన్న	239
పీనుగు	397
పుడమి	179
పుణ్య	273
ప్రేవులు	309
పౌరబంధు	249
పౌరిపౌరి	258
బ	
బలవంతు	125
బాలుఁడు	231

పద్యము	పుట
బాలుని	376
బోరగిల	337
భ	
భద్ర	331
భవదాజ్ఞ	162
మ	
మదమడగి	267
మనకేటి	330
మనవారె	215
మనలో	251
మరికొంత	400
మఱువ	362
మహనీయ	185
మహితకీర్తి	382
మహితసత్య	376
మహితసము	183
మానువ	295
మానుసుల[illegible]	24[illegible]
మిమ్ము[illegible]ను	240
[illegible]	354
[illegible]	28[illegible]
ము[illegible]	266
మున్నును	213
మెలుపార	347
మేను	244
మొగము	169
య	
యౌవన	293
ర	
రక్త	273
రథ	253
రాపుతు	308

गुरुकुल कांगड़ी पुस्तकालय 07481

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యము	పుట
రోదన	394
ల	
లాలిత	176
లేచి	395
వ	
వచ్చి	378
వానితో	232
వారల	393
వారినల్ప	350
వారిముఖ	272
వాసపు	232
విజయు	348
విజయుం	252
విడువు	365
వినయ	160
వినుసీ	395
విమల	161
విపుల న	317
విపుల హ	299
విదురు	268
వినుకర్ణు	255
విను పిచ్చుక	251
వీర రసా	209
వీరలిట్టు	150
వీరశయ	341
వీడె వికర్ణు	326
వీరేవు	346

పద్యము	పుట
వృకోదరు	260
శ	
శరణని	159
శరదంష్ట్రా	279
శాంతనవు	351
శోకవారిధి	250
శోక మొదవి	390
స	
సంధికి	292
సతత	342
సమద	195
సముచిత	165
సరసిజ	213
సీరి	275
సుత	410
సైనికు	234
సౌమ్మ	226
స్ఫురదశ్వ	282
హ	
హంసతూలిక	326
హంసతూలికా	313
హరిమేన	235
హాపుత్ర	291
హాయను	238
హారరుచు	308
హితమొన	349
హృదయ	337

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Acces on
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ గంగాపురం హరిహరనాథ్ మంచి వ్యుత్పన్నుడు. కీ॥ శే॥ పూజ్యులు గుండేరావు హర్కారేగారి అంతేవాసిత్వము అతని ప్రతిభా పాండిత్యములకు వన్నెలు దిద్దినది. ఈ గ్రంథము సారస్వత వ్రతులందరకు ఉపాదేయము కాగలదని ఆశించుచున్నాను.

—ఆచార్య బి. రామరాజు

డా॥ హరిహరనాథ్‌గారు అలంకారశాస్త్రం క్షుణ్ణంగా చదువుకొన్నవారు. చదవటమే కాకుండ గాఢమైన అవగాహనను పెంచుకొన్నవారు. చెప్పేదాన్ని స్పష్టంగా ప్రతిపాదించే ప్రజ్ఞను సాధించినవారు. ప్రాచ్య పాశ్చాత్య దృక్పథాల సమన్వయాన్ని సాధించాలనే సాహసదృష్టి ఉన్న సహృదయ పండితులు వారు. వారి రచన ప్రామాణికంగా ఉంటుందనడంలో విప్రతిపత్తి లేదు.

—డా॥ జి వి సుబ్రహ్మణ్యం

The thesis is learned, informed by genuine scholarly commitment to the subject of study. Every student of the great epic in Telugu would find this work as an invaluable aid to study and recognise it as a model of impeccable research.

—Dr. S. Laxmana Murthy

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar